శ్రీరస్తు

శతకముల ప్రథమ సంపుటము.

ఇయ్యది

శ్రీ చెలిక్కాని లచ్చారాయ ప్రకటితము.

చిత్రాడ:

శ్రీరామవిలాస ముద్రాక్షరశాల,

1921.

వెల రు 2—8—0

[illegible]. [illegible] స్త్రులు అండ్ సన్స్,

పీఠిక.

శతకంబులు సత్పథంబులకు మూలంబులు, సద్బోధనల కాలవాలంబులు, నిగూఢముగ ధర్మార్థకామమోక్షము లనెడు చతుర్విధ పురుషార్థములను అంతరంగమునకుఁ దెలుపునట్టి అతివిచిత్రములు, సముచితభాషణంబులు, లోకోపకారభూషణంబులు, పండితపామరజనైకవేద్యములు, ఐహికాముష్మిక సౌఖ్య సాధనంబులు, భక్తి, జ్ఞాన, వైరాగ్యమతాదిబోధనంబులు, సాంఘిక, రాజకీయాదివిమర్శనంబులు, మహనీయుల సద్భావంబులు, వారిస్వచ్ఛమైన ఆదర్శంబులు, వారి సత్సంకల్పసిద్ధిప్రభావంబులు, పూర్వుల యమలవాక్యంబులు, శతకరాజంబులందావిర్భూతంబులై యున్నయవి. శతకంబులు జనుల యున్నతసాధనంబులనుట నిస్సందేహము. ఐహికసౌఖ్యంబులు, మానవదేహంబులు జలబుద్బుతప్రాయంబులని గ్రహించి నిత్యానందపదవి కనువగు ఆధ్యాత్మికతత్త్వంబు నీశతకరాజంబు లందమర్చి కృతార్థులైరి. ఇందు పారమార్థికచింతనంబుముఖ్యంబు. కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాదుల మీఁది కప్రియత్నంబుగ ను అలుమనస్సు నరికట్టి, శమ, దమ, తితీక్షా, భక్తి, జ్ఞాన, వైరాగ్యంబులవైపునకు మఱలించు మహాశక్తి యిందుఁగలదు.

"శ్లో॥ మనఏవ జగత్సర్వం మనఏవ మహారిపుః। మనఏవహి సంసారో మనఏవ జగత్త్రయమ్॥" (ఋభుగీత) యనునట్లు మనస్సే మనకు శత్రువును అదియే మిత్రునును సమస్తమైయున్నది. మనయింద్రియమహిమలెల్ల మనసు చేతిలోనివై యున్నవి. యని పంచమవేదంబనఁబరగు మహాభారతవచనమునై యున్నయది. ఇట్టి మనస్సును పరిశుద్ధముగఁ జేయఁగలశక్తి యున్నప్పుడు యింకఁ గావలసినదేమి? ఇట్టి లోకోపకారమైన, మహత్తరంబైన గుణరత్నాకరం బగుటంబట్టియే తిక్కన పోతనాదికవి చక్రవర్తులుగూడ నీశతకరచనా ప్రకటనార్థమునం పాల్గొనిరి. వీని మహత్తరవిషయంబులలో రెండుదాహరణంబులు

చూపి విరమించెద. ఆంధ్రదేశంబునకు ముఖ్యాలంకారంబగు సింహాచలదేవాలయంబుఁ గలదు. అయ్యది యొకప్పుడు మహమ్మదీయులచే నాక్రమింపఁబడి దోపుడుకు సిద్ధమైన స్థితియందున్నప్పుడు గోగులపాటి కూర్మనాథకవి తన భక్తివిశేషముచే వరాహలక్ష్మీనరసింహ (లేక సింహాద్రినారసింహ) శతకంబొండు నాదేవునిపైఁ జెప్ప తత్క్షణంబ నాదేవళంబునుండి తుమ్మెదలగుంపు బయలువెడలి చెలరేఁగి నాయున్మత్తులఁ బొడిచి బాధించిఁ దఱిమివేసినట్లు పురాణప్రసిద్ధంబయ్యె. మఱకవియు దుర్భర దీర్ఘజాడ్య పీడితుండై సూర్యశతకంబొండుఁ జెప్ప నాతం డాబాధా విముక్తుండై సుఖంబుఁ గాంచినట్లు చెప్పఁబడుచున్నది. ఇట్లెన్నియోఁ గలవు. గ్రంథవిస్తరభీతిచే విరమించితి.

పాఠకమహాశయులారా !

ఈ సద్గ్రంథంబుల యందుండెడి ప్రాశస్త్యంబును గ్రహించి సత్ప్రథానువర్తనులై, లోకాదర్శకప్రాయులై కృతార్థులయ్యెదరుగాక యని గోరుచున్నాఁడ. నేనీ సద్గ్రంథంబుల (ముద్రితాముద్రితంబుల)ను నెంచి కొన్నికొన్ని యొకచోఁ జేర్చి చదువరులకు సులభముగా నుండునట్లు సంపుటములుగా ముద్రించుచున్నవాఁడ. ఈ ప్రథమ సంపుటమునందు దోషములు దెల్పిన ద్వితీయ ముద్రణంబున సవరించుకొనియెద.

ఇందుపచ్చు శతకంబులు కవులుగుఱించి కొంత ముచ్చటించి విరమించెద:—

(1) కుక్కుటేశ్వర శతకము.

ఇది కూచిమంచి తిమ్మకవి ప్రణీతము:—వేణుగోపాలరామలింగేశ్వరశతకముల మాదిరి ప్రజలను ప్రభువులను సన్మార్గమునఁ బెట్టుట కుద్దేశించిన శతకరాజము. ఈకవి యనేక ప్రబంధములు, లక్షణగ్రంథములును వ్రాసిన గొప్ప పండితుఁడు. ఈతని, శతక మీతని ప్రబంధములకంటె నుపజ్ఞ సహితముగ నున్నది. ఈతని చారిత్రము కవులచరిత్రమున వర్ణితము. 17 వ శతాబ్దము వాఁడు. సీసపద్యసంకలితము.

(2) శ్రీకాళహస్తీశ్వర శతకము.

ధూర్జటి ప్రణీతము:—ఇతఁడు కృష్ణరాయుని కాలమువాఁడని కుమారధూర్జటి కృష్ణరాయ విజయమున వ్రాసియున్నాఁడు. ఈశతకము వృత్తసమన్వితము. ఈకవి శైవుఁడగుట కావలయును. రాజునకుం గృతి యీయలేదు. ప్రౌఢవయస్సున వ్రాసిన శతకమునందు రాజులకుం దిట్లు పెక్కులు. ఈతఁడు జారుఁడనియు, అందువలన మన దేశమున భక్తికి నీతికి సంబంధము పూజ్యమనియుం గొందఱనిరి. ఈయుపవాదమునకు నిదర్శనములు లేవు. కవియుద్రేకమున నీశతకము వ్రాసెను. ప్రతి పద్యము రసమొలుకుచుండును. ఇతని జీవితము కవుల చరిత్రమున వర్ణితము.

(3) సీతాపతి శతకము.

ఇది సాహేబురాణాగ్రామకవి ప్రణీతము:—భక్తిప్రతిపాదకముగ నున్నది. భావసంపూరితమగు వృత్తములు. వీరన్న రాజమాంబల పుత్రుఁడు. కవిమిక్కిలి పూర్వుఁడు కానట్లున్నది. ఎప్పటివాఁడో తెలియదు.

(4) భాస్కర శతకము.

ఇది 'మారన వేంకన' వ్రాసెనని:—'బ్రౌనుదొరగారు' వ్రాసిరి. ఆనందముద్రాలయ ప్రతిలో నీశతక విషయమగు కథలు కొన్ని యున్నవికాని యవియెల్ల శతక ముఖమునన్న ప్రథమ పద్యమువలన నసత్యములని వెల్లడియగును. భాస్కరుఁడు ప్రభుఁడు కాఁడు. మంత్రి కాఁడు. "మర్దురుమూర్తి భాస్కరా!" యనుటవలన దైవము నారాధించు నొక కవియే యిది వ్రాసెననవోపును. పూర్వార్థము నుత్తరార్థము నుపమానోపమేయములతో విరాజిల్లుచుండును. కవి వివరములు లేవు.

(5) రామలింగేశ్వర శతకము.

ఇది అడిదము సూరకవి ప్రణీతము:—ఇతఁడు ప్రబంధ కర్త. కవుల చరిత్రమున నాతని చరిత్రము వర్ణ్యము. ఈతనిజీవితము వేఱు

గఁ బ్రకటించిరి. ఇతని రామదండకమును జిరకాలము క్రితమే ముద్రితము.

(6) కవిచౌడప్ప శతకము.

ఈతఁడు 17 శతాబ్దము వాఁడు. ఇతని జీవితము ప్రొద్దుపోదు పుఁబుప్వులలో వర్ణితము. హాస్యరసపూరితమగు పద్యములు.

(7) ఇందు శతకము.

ఇది పుసులూరి సోమరాజామాత్యకవి ప్రణీతః—మని పలువురు చెప్పుచున్నారు. ఈతని పేరనే సోమరాజు. "ఇలిందప్రపట్టి"ను గ్రామము తణుకుతాలూకాలో నిప్పటికి నున్నది. ఇతఁడు 200 సం॥రముల కుఁ బూర్వము చాల ప్రసిద్ధుఁడు. ఇతఁడే వ్రాసిన బాలగోపాలశతకము, కృష్ణలీలామృతము నను గ్రంథములు భక్తిరసపూరితములు, మనోహరములు. ఈతని వంశమువా రిప్పటికి నున్నారు. దీనికి 'చంద్రధూత'యని మాఱుపేరు.

(8) దేవకీనందన శతకము.

వెన్నెలకంటి జన్నయ:—దీనిని వ్రాసి యుండవచ్చునని జక్కన విక్రమార్కచరిత్ర పీఠికవాక్యము సాక్ష్యమిచ్చుచున్నది. [చూడుఁడు. ఆంధ్రవాఙ్మయచరిత్రము పుట 356.]

(9) నృసింహ శతకము.

ఇది శేషప్పకవి ప్రణీతము:—నైజాము మండలమునందలి ధర్మపురియందున్న నరసింహామూర్తి నుద్దేశించి వ్రాసిన భక్తి, నీతి, వైరాగ్యముల బోధించును. కవి కాలము తెలియదు. సీసములు.

(10) ప్రసన్న రాఘవ శతకము.

ఇది వంగూరి నర్సకవి వ్రాసిన శతకద్వయము:—రామాయణకథ శతకరూపమునఁ జెప్పెను. కవికాలము తెలియదు.

(11) సచ్చిదానంద రామ శతకము.

మండలేముల వేంకయ కృతము:—వేదాంత ప్రతిపాదకము. కవికాలము తెలియదు.

(12) వరాహలక్ష్మీనరసింహశతకము.

దీనికే సింహాద్రినారసింహశతకమని మాఱుపేరు. తురకలను తుమ్మెదలచే దోలించిన గోగులపాటి కూర్మనాథ విరచితము. మృత్యుంజయవిలాస మితఁడు వ్రాసినదే. కవి 150 సం॥ల నాఁటి వాఁడు.

(13) జగన్నాయకశతకము.

వరాహగిరి కొండ్రాజుప్రణీతము:—భక్తిసంపూరితము. వృత్తపద్యములు. మనోహరములు. కవికాలము తెలియదు. ప్రతిపద్యము రసనంతముగ నున్నది.

(14) దాశరథీశతకము.

బందిఖానా రామదానను కంచర్ల గోపన్నకవి విరచితము. ఆంధ్రదేశము నా బాలగోపాల మెఱిఁగినది. కవి నూఱు సంవత్సరముల కుఁ బూర్వుఁడు. భద్రాచలరామదాసు చరిత్రమున వివరములున్నవి.

(15) ప్రసన్నాంజనేయశతకము.

చిత్తూరిపురాంజనేయస్తుతి. వేదాంతబోధ. నరసింహకవి ప్రణీతము. కవికాలము తెలియదు.

(16) ఆంజనేయశతకము.

చల్లా కోటయ్యకవి ప్రణీతము:—సింకిందాపుర వాసియైన యాంజనేయుని గుఱించి వ్రాసిన స్తుతిప్రతిపాదకములగు పద్యములు.

(17) లావణ్యశతకము.

పోలిపెద్ది వేంకటరాయకవి విరచితము:—కవిత్వము మిగుల రసవంతము.

(18) నారాయణశతకము.

బమ్మెర పోతనామాత్య ప్రణీతమని:—గద్యమునఁ దెలియును. ఈశతకము పోతన విరచితమని వడ్డాది సుబ్బారాయుఁడుగారు, వీరేశలింగముపంతులుగారు, డి. ఏ. నరసింహము ఎం. ఏ. గారు మున్నగు పండితు లంగీకరించియున్నారు. కడపవాదమువారు కాదనిరి. పోతన జీవితము సుప్రసిద్ధమైనది. కవి 1480—1520 నడుమ వాఁడు కానో

వునని శతకకవులచరిత్రమునందు వంగూరి సుబ్బారావుగారనుచున్నారు. సాహిత్యపరిషత్తునందు భోగినీదండకముతో నీశతకముకలిపి యొక లేఖకుఁడు వ్రాసియున్నాఁడు.

(19) మహిజామనోహరశతకము.

ఇది ఆర్వేల గోత్రజుఁడగు రేమెళ్ల రామదాసుచే రచింపఁబడినది. ఈయన తనయుదంతమును కొంతవఱకు తన శతకంబునఁ జెప్పుకొనియున్నాఁడు. కవిత్వము చక్కగానుండి హృదయాకర్షకముగా నున్నది. ఇతఁడు ప్రాచీనుఁడు.

(20) నమశ్శివాయశతకము.

నీతిబోధకమైనది. ఇందలి పద్యములు మిగుల హృద్యములై సులభశైలిని వ్రాయఁబడి సుబోధకములై సత్పథమార్గదర్శకములై యున్నవి. ఇది చామర్తి శేషగిరికవికృతము ప్రాచీనము.

ప్రసిద్ధ ప్రాచీనశతకములను గుఱించియు, రచయితలం గూర్చియు 'శతకకవులచరిత్రము' వ్రాయుటకు మాపరిశోధకులగు వంగూరి సుబ్బారావుగారు పూనుకొని 4, 5 సం॥లనుండి తత్సాధన సమీకరణమునను్న పరిశ్రమయత్నములు మాప్రకటనమువలన దెలియఁగలవు. ఇయ్యవి [illegible] ము, కొన్ని యితరగ్రంథములును, ముద్రితాముద్రిత శతకంబులును నాధారంబుగ గైకొని వ్రాసితి.

28—7—21 ఇట్లు,

చిత్రాడ. చెలికాని లచ్చారావు.

శ్రీ ర స్తు.

కు క్కు టే శ్వ ర శ త క ము.

సీ. శ్రీకరధవళాంగ ! • శ్రితజనావనసంగ !
శరనివిష్టశరంగ ! • పురవిభంగ !
తరణిచంద్రరథాంగ ! • ధరణీశకలితాంగ !
విదళితానంగ ! గో • వృషతురంగ !
వలయీకృతభుజంగ ! • విలసితఖట్వాంగ !
ధృతినభోగంగ ! వా • ర్నిధినిషంగ !
మునిమనోంబుజభృంగ ! • ఘనసమరాభంగ !
అతిదయాపాంగ ! పు • ణ్యాంతరంగ !
గీ. శైలజాసంగ ! నీకొక • శతక మిపుడు
గూర్చి యర్పింతుఁ ! గైకొమ్ము • కోర్కె లిమ్ము
భూనుతవిలాస ! పీఠికా • పురనివాస !
కుముదహితకోటిసంకాశ ! • కుక్కుటేశ ! 1

సీ. కొక్కొఁజొక్కొవ యాళిజక్కి • నెక్కెడివేల్పు
మినుసిక యెకిమీని • యనుఁగుఁబట్టి
మేల్కడాని పసిండి • మేని జేజేమిన్న
యిద్దఱుతల్లుల • ముద్దుఁగొడుకు
గుజ్జుదేవర పేరిలు • బొజ్జ మేటిమగండు
కులుకఁ బూవులపూజ • నలరువలంతి
చిలువ జన్నిదముల • చెలువుండు సికను తేఁ
బొగవిందుతునె పూను • సొగసుకాఁడు
గీ. నగుగజాననుఁ డెపుడు నిన్ • బొగడుకృతులఁ
శరకృపాస్ఫూర్తి సంపూర్తి • సేయుచుండు, భూ. 2

సీ. గురుతర కౌండిన్య • గోత్ర పవిత్రుండ
గంగన మంత్రికి • ఖ్యాతి సుతుఁడ
కూచిమం చ్యన్వయా • కూపార చంద్రుండ
పతితతావక కృపా • వీక్షణాప్త
సత్కవితా మహా • సామ్రాజ్య భాండా
రేశుండ బుధజన • ప్రియసచివుఁడ
ఘనదెందులూరి లిం • గన గురూత్తమదత్త
సార శైవాచార • సంగ్రహుఁడను
గీ. తిమ్మకవిచంద్రుఁడను నేను • దివిరి నీకు
శతక మర్పింతుఁ గైకొమ్ము • సంతసమున, భూ. 3

సీ. కౌశిక కౌండిన్య • కపిల కశ్యప కణ్వ
కౌత్స కాత్యాయన • కలశజులును
జహ్ను జరత్కార • జాబాలి జమదగ్ని
జలజభవాత్మజ • జైమినులును
మందపాల మతంగ • మౌద్గల మార్కండ్య
మాండవ్య మైత్రేయ • మంకణులును
వల్మీకభవ వత్స • వాలఖిల్య వసిష్ఠ
వరతంతు వామదే • వ ప్రముఖులు
గీ. సక్రమముగ నిన్ను వర్ణింప • నేరరనఁగ
నెంతవారింక నరులు ని • న్నెఱిఁగి పొగడ, భూ. 4

సీ. దండ ముద్దండ కో • దండ కోదండ వి
ఖండిత చండ వే • దండ ! నీకు
జోహారు హారామ • రాహార నీహార
గోహార గోహార • దేహ ! నీకు
నతి శతక్రతుముఖా • దితి సుతాతతకృతి
స్తుతివృతామిత హిత • కేతుక ! నీకు
జేజే పరాజితో • గ్రాజ విరాజిత
వ్యాజదితిజ స • మాజ ! నీకు

గీ. వందన ముదారదారుకా • వన మునీంద్ర
సుందరీబృంద మానసా • నంద! నీకు, భూ. 5

సీ. పవననందన భటో • ద్దండ చండభుజంగ
మౌఘ భీషణ విహం • గోత్తమంబు
బహుజన్మసంచిత • బ్రహ్మహత్యాముఖో
గ్రాఘకాలాభ్రఝం • ఝానిలంబు
భూతవేతాళ ప్రే • భూత [illegible]జ్వరా
ద్యామయారణ్య దా • వానలంబు
ఘోరదారిద్ర్య వి • కార భారోదగ్ర
వారణోత్క కం • ఠీరవంబు
గీ. నైనపంచాక్షరిని భక్తి • యతిశయిల్లఁ
దవిలి జపియించువారె పో • ధన్యతములు, భూ. 6

సీ. అమరమస్తక కిరీ • టాంచితమణి విభా
నీరాజితాంఘ్రి పం • కేరుహునకు
శైలకన్యాఘన • స్తనవిలిప్త మృగీమ
దాంకితవిపుల బా • హాంతరునకు
గగనతరంగిణీ • కల్లోల మాలికా
శోభితపటుజటా • జూటునకును
మదదీశ నీలోప • మాన మానితమహా
కాకోలరుగ్జాల • కంధరునకు
గీ. నీకు నతులు సమర్పించి • నిష్ఠతోడఁ
గొల్చునారలె శమనుని • గెల్చువారు, భూ. 7

సీ. అభవు నక్షయు నాద్యు • నవ్యక్తు నవ్యయు
నఘు ననంతు నా • ద్యంతరహితు
నప్రమేయు నజేయు • నకలంకు ననమాను
నానందమయు నాఢ్యు • నాత్మరూపు
నచలు ననామయు • నఖిలేశు నద్వయు
నార్తరక్షాచణు • ననఘహృదయు

సమలాత్మ సభా గురు • సనవద్య సభయుదు
ననహాయు సతిపుణ్యు • నగ్రిగణ్యు
గీ. సహారవాంబును విను భక్తి • పాత్మ్రఁ దలఁచు
పుణ్యమతులకుఁ గడు సుల • భుఁడవు నీవు, భూ. 8

సీ. సర్వసర్వంసహా • స్థలి శతాంగము గాఁగ
రవిసుధాకరులు చ • క్రములు గాఁగ
వాణీవిలాసినీ • వరుఁడు సారథి గాఁగఁ
బ్రాహ్మిన్కగములు బా • బాలు గాఁగ
రత్నసానుధరాధ • రము కార్ముకము గాఁగ
నాగాధినాథుండు • నారి గాఁగ
పంకజాతాక్షుండు • కంకపత్త్రము గాఁగ
బ్రహ్మార్మ్ముఖులు వీర • భటులు గాఁగ
గీ. కూర్చి పోరులుదీర్చి బి • ట్టార్చి పేర్చి
యోర్చి పురదానవులఁ దెగ • టార్చి తీవు, భూ. 9

సీ. రక్షించితివి గదా • రవిసూనుఁ బడఁ దన్ని
చిరకృపామయబుద్ధి • శ్వేతకేతు
భక్షించితివి గదా • బ్రహ్మాండనివహ కో
లాహల భయదహా • లాహలంబు
శిక్షించితివి గదా • శితఖడ్గ ధారాంచ
లమున దక్షాంధక • ప్రముఖ ఖలుల
వీక్షించితివి గదా • వితత ఫాలానల
జ్వాలచే మరుని భ • స్మంబు గాఁగ
గీ. నిగ్రహానుగ్రహాప్తోర్ధి • నీకె కాక
కలదె తక్కిన చిఱుతవే • ల్పులకు నెల్ల, భూ. 10

సీ. పలుకుఁ గొప్పిన్నఁబోఁడి • తుల తుఫీణయ మీట
వేయుఁగన్నుల వేల్పు • వేణు వూఁదఁ
గలుములతొఁగకంటి చెలఁగి • గానము సేయ
నలువ కైతాళ ధ్వని • ప్లుర వేర్చియు

మధుదైత్య మథనుండు • మద్దెల వాయింప
వికల పారిపడు • తెచ్చరిక సేయ
నందిభృంగీశు లం • దంద నందడి దీర్ప
మొనసి దేవతలెల్ల • మ్రొక్కి కొలువ
గీ. సంతసము మీఱఁ • గేరి సాయంతరముఁ జేఁ
దాండవం బాడు నీహారాయల్ • దలఁపవశమె, భూ. 11

సీ. అబ్జగర్భునకు లో • కానీకనిర్మాణ
చాతుర్య మేరీతి • సంభవించె
జలజాక్షునకు నిశా • చరశిక్షణోపాయ
పాటవం బేలీల • నాటుకొనియె
పురుహూతునకు దివ్య • భోగభాగ్యాస్పద
స్వర్లోకపదవి యే • సరణి నబ్బె
దిననాథునకు జగ • జ్జనలోచనదురాప
ఘనవిభాస్ఫూర్తి యే • కరణి నొదవె
గీ. నహహ తావకపదసరో • జార్చనావి
ధానమునఁ గాదె కలిగెన • నూనమహిమ. భూ. 12

సీ. ధననాయకుఁడు నిత్యం • తముఁ బ్రియమిత్త్రుండు
సిరులు పైఁదలిగేస్తుఁ • డరిది తూపు
కలధౌత శైలంబు • కాఁపురంబు విహార
కాంచనాహార్యంబు • కార్ముకంబు
రత్నాధివాసంబు • రహియించు తరకసం
బఖిలసర్వమంగళ • యనుఁగురాణి
వంటలపువుఁబోఁడి • బాళి మీఱఁగఁ దేరు
కళ లీను రాజుకీ • ల్గంటి పువ్వు.
గీ. గాఁగ నణిమాదిభూతులు • గల్గు నీకుఁ
బ్రహ్మకోత్తుంగ, వేరిలేఁ • బోవఁగానయ్యె. భూ. 13

సీ. చెలిమి నోగిరమిడ్డ • చిరితొండబత్తుని
కొడుకుఁ జంపించుట దురుసుగాదె

పరకాంత యని మది • నరయక భల్లాణు
నిల్లాలిఁ గోరుట • యోగ్య గాదె
మాలనివెంగిలి • మాంసంబు రోయక
తవిలి మెసంగుట • తప్పుగాదె
మొనసి సూఁడుది పంపు • పనులకై కినియక
కుంటెనల్ దిరుగుట • కొఱతగాదె.
గీ. శివ శివా! నీవె యిటువలెఁ • జేయునప్పు
డవని నరులకు నింకేమి • యడ్డు గలుగు. భూ. శ. 14
సీ. దశశతాబ్జముల నిన్ • దవిలి పూజించిన
మెచ్చి చక్రికిఁ జక్రి • మిచ్చినావు
తరలక నినుఁ గూర్చి • తపమొనర్చిన క్రీడి
కెసఁగఁ బాశుపతాస్త్ర • మొసఁగినావు
మిత్తిచే బడి నిన్ను • హత్తి పత్తిఁ దలంచు
మునిపుత్రుఁ జేబట్టి • మనిచినావు
కాలకూటాగ్ని చేఁ • గ్రాఁగి కుయ్యిడుచున్న
దివిజుల నాపదల్ • దీర్చినావు
గీ. భళిర! జగముల నీవంటి • భక్తసులభుఁ
డైన దైవంబు గానఁడె లో • నరసి చూడ. భూ. 15
సీ. పుఱియలుఁ బుసుకలు • నెఱియఁ బేర్లుగ వైచి
కత్తుక గరళంబు • కుసుకుకొల్పి
కడఁగి పెన్పాములు • తొడవులుగాఁ బెట్టి
పచ్చియేనుఁగుతోలు • పైనిగప్పి
నెమ్మేన శవభస్మ • మిన్నుమీఱ నలంది
బికిరంబు చలికూడు • పేర్మిఁ దినుచు
భూత పిశాచముల్ • ప్రీతిఁ గొల్వఁగఁ బ్రేత
భూములయందు న • బ్బురము మీఱ
గీ. మెలఁగుచుండియు భువనమం • గళపలాన
లీలఁ జెలఁగుదువఁట! మేల్! భ • ళీ! యహాహ 16

సీ. జంభాహితుని భుజా • స్తంభనం బొనరించి
విష్ణుని చక్రంబు • విఱిచి పుచ్చి
బ్రహ్మదేవునిఁ బటా • పంచలుగాఁ గొట్టి
భగుని కన్నులు నేలఁ • బడఁగ దిగిచి
పూషార్కు దంతముల్ • పొడిపొడిగాఁ దన్ని
సోముని నఱకాల • భూమిఁ జమరి
దక్షుని తలఁగొట్టి • తవిలి వేల్పుల నెల్లఁ
దఱిమి నేఁటాడిన • తావకీన
గీ. వీరభద్రావతార వి • హారలీలఁ
దలఁచినప్పుడె యాపదల్ • దలఁగు శౌర ! 17

సీ. బాపని కొకస్వయం • పాకాన కిడులేక
చుట్టాలకును గూడు • పెట్టలేక
పిడికెఁడుబిచ్చ మె • న్నఁడు నొసంగఁగలేక
కడుపార నన్నంబు • గుడువలేక
పైమీఁద నొక గట్ట • బట్ట గప్పఁగలేక
సదనముఁ గాపాడ • వదలలేక
కడుపైనఁ దప్పుడైన • విసిచి పెట్టఁగలేక
మాడైన మక్కువ • మానలేక
గీ. ఖలుఁడు విత్తంబు గూర్చిన • గట్టి కొట్టి
పట్టి బాధించి నృపు లది • బలిమిఁ గొంద్రు, భూ. 18

సీ. జారచోరులకు గం • జాయి కల్లులకును
దొంతర్లకగ్గికి • దొమ్మరులకు
కుంటెనకత్తెలకును • వెలకాండ్రకు
నల్లమందానను భూ • వల్లభులకు
తప్పుదండుగలకు • దబ్బరగాండ్లకు
నంజుటికిని గోడి • పూజలకును
మందులవాండ్రకు • మాలదాసరులకు
నాటపాటలవాండ్ర • కౌను గాని

గీ. సుకవిజనదేవతాగృహ • సూరివరులఁ
జేర దింతయుఁ దులువగూ•ర్చినధనంబు, భూ. 19

సీ. విధవాకుచంబుల • విధమున నసి చెడ్డ
పాడింట నిడినదీ•పంబువగిదిఁ
గానవాంతరమునఁ • గాయు వెన్నెలరీతి
షండున కబ్బిన • చానపోల్కి
గోత్రంతిచే నొదవిన • గొబ్బరికాయ రు
ట్లంబుధిం బడ్డతో • యంబుమాడ్కి
ముసిడిఁ బంపినపూ•మ్మ్రలచందమున దుష్ట
ఫణిశిరంబున వెల్గు • మణివిధమున

గీ. ధరణిఁ బరమనికృష్టుని • దండ నున్న
ధనము వృథ యగు నేరికిఁ • బనికి రాక, భూ. 20

సీ. వేదశాస్త్రపురాణవిద్య • లక్కఱ గావు
పరిహాసవిద్యలు • పనికి వచ్చు
గద్యపద్యవిచిత్ర • కవితలు కొఱ గావు
గొల్లసుద్దులకతల్ • పెల్లు మీఱు
దేవతాభాషల • తీరు లేమియుఁ గావు
పారసీకోక్తులు • ప్రబల కెక్కు
శైవవైష్ణవమతా•చారంబు లొప్పవు
పాషండమతములు • బాళి నలరు

గీ. నౌర ! యిక్కలికాలమ•హాత్మ్య మెంతొ
వింతలైె తోఁచుఁ గద ! ధరాభ్యంతరమున, భూ. 21

సీ. కాఁపుఁ బీశ్వరుల్ • కంచరియోగులు
సాతానివైష్ణవుల్ • సాలెభటులు
కోమటిదాతలు • కొంటెభాగోతులు
మాలవెజ్జులు బోయ•మావటీలు
గొల్లపౌరాణికుల్ • పల్లెదైవజ్ఞులు
భావినవేశ్యలు • జైనబాఁపలు

లాఁడునేర్పరు లగ్రి • యవన ధరాధీశ్వ
రులు వైదికప్రధా • నులును మిగుల
గీ. భూతలంబునఁ గలిదోష • హేతుకమునఁ
బ్రబలులై రింకనేమి చె • ప్పంగవలయు, భూ. 22
సీ. బొగ్గులఁ దైలంబు • పుట్టింపఁగా వచ్చుఁ
ధట్టించి జలరాశి • దాఁటవచ్చుఁ
కీలరేఁగి ఘనదవా • నలము మ్రింగఁగ వచ్చు
భుజగులఁ బేర్లుగాఁ • బూనవచ్చు
బెబ్బులి నఖచేతఁ • బెనఁగి పట్టఁగవచ్చుఁ
దివిరి జాతిని నార • దీయ వచ్చుఁ
గోదమసింగమును న • ర్కనఁ జేర్పఁగావచ్చు
గాలి పో గిడి మూటఁ • గట్టవచ్చుఁ
గీ. గాని తులువలడెందంబుఁ • గరఁగఁ జేయ
వశము గాదయ్య భువిని నె • వ్వరికి నైన, భూ. 23
సీ. నల్లఁగా మాలదా • సర సటారయగారి
తిర్నామములు సాన • తేవ లింటి
గొల్లమారసబోయ • దెల్లఁగా నతికితే
బొల్లేవు పోట్లాట • లెల్ల యింటి
జియన వెంకటబొట్లు • నబ్బందు సారాలు
పూరాంధములు సెప్పఁ • గోరి యింటి
సరవయ్య బయినీడు • జమిలికతోఁ బాడు
నంకమ్మపాట లె • న్నైన యింటఁ
గీ. గాని నీ యెద్దుమూంసుల • కయితకంబు
లంద మదిపించు కాయల • యంద మంద్రు, భూ. 24
సీ. అబ్బబ్బ! కిందటేఁ • డప్పయ్యతీర్థాన
జోలెజంగముకి స్తి • సోలెఁ డుప్పు
సాతాని జియరయ్య • నతికితే పోయిస్తి
కొల్లఁగా గుల్లెఁడు • నల్లబొట్లు

లంక సత్తెలవాఁడు ♦ పొంకాన పోగిడితే
మాలదాసరి కిస్తి ♦ మానెఁ దూద
లేదాలు వాగితే యెల్లుబొట్లయ్యకు
కొలకుండ దోసెఁడు ♦ కొట్టులిస్తి
గీ. నోర! తమకన్న కూసుగాఁ ♦ డవల నింకఁ
గలఁడె యనుమూర్ఖుఁ డిద్ధరఁ ♦ గామవైరి! భూ. 25

సీ. ఆసన బేదంబు ♦ లనుకొంట సేవియా
దులు సాల రచ్చింప ♦ వలె నటంట
కైసవరుఁడ నంట ♦ నాసారపుసుకుఁడ
నంట యేదాంతుఁడ ♦ నంట పెద్ద
[illegible]ద్దమాంసుఁడ నంట ♦ సిద్ధాంతుఁడ నటంట
వాసిపేగుళ్ళంట ♦ దోసి నంట
సోమాదిగుల నంట ♦ సామిపాకా లంట
సంతుకుతంబులు ♦ సతుకుకుంట
గీ. యెంటఁ బట్టెరి యబ్బబ్బ! ♦ యేమిసేతు
బాఁపనపిసాసు లనుచోట్లఁ ♦ బలుకఁ దరమె, భూ. 26

సీ. మోటబొల్లెద్దుకు ♦ ముకుదాడు గట్టిన
ట్లెద్దెరా మొగమొల్ల ♦ సుద్దపట్టె
లద్దించుకొని వచ్చి ♦ అయగారు యేంచేసె
తడియాకుఁ గావలె ♦ తయ్యడాఁడు
బళ్ళంట ఆమీఁద ♦ పరపామదంట మం
గలదాని జొందంట ♦ గనడమంట
ముత్తి గలుగు నంట ♦ ముదరిదానము గమ్మ
టండ దాసరికొయ్య ♦ యెంటఁ బట్టి
గీ. పట్టి బుజములు గాలస ♦ బట్టె ననెడు
చెనఁటుల తెలుఁగు లేమని ♦ చెప్పనేర్తు, భూ. 27

సీ. బోలెఁడు గందంబు ♦ బొమలదాఁకా మెత్తి
మొంటెఁ డీబూడిద ♦ ఒంట బామి

రుసురాక పేర్లు జ • న్నిదములు మోఁకాలి
లావున దిగవేసి • యావుపాస
నాఁకి నేతిదా • నైరెనను దెమ్మంట
దాఁదల్కునెడ సమే • ద్యాలటంట
పబ్బాలు మాలయ్య • పచ్చాఁలవనుకొంట
సంకలో కబ్బాలు • సప్పుకొంట
గీ. సెకుగుబాఁపఁడు నాబంటు • కొడుకబ్బ!
యెంటఁబడె ననుమూర్ఖుల • నెన్నఁ దరమె, భూ. 28

సీ. బట్టమ్యగాళ్ళంట • బబ్బాయి వంటను
బొజ్జయుంబనుకొంట • బోజనాలు
గావలెనంట తే • గాలు దెమ్మనుకొంట
సేరి బూసురటాలు • సీసుకొంట
యెల్లని కొడుకంట • మల్లని కొడుకంట
పోయిన పెతరుల • పొగుడుకొంట
తలయిసుపు లెట్టి తొం • దర గాఁగ దండకాల్
సతకాలు సోకాలు • సతుకుకొంట
గీ. ఎంటఁ బట్టిరి గదరబ్బ! • యనెడు మూర్ఖ
కష్టచిత్తుల కిఁక మఱె • క్కుడి యశంబు, భూ. 29

సీ. పాఁత పొత్తపుకట్ట • సేతపట్టుక వచ్చి
దోపి బాఁపఁడనంట • దోసిలొట్టి
జలము సందుగ్గిఁడటంట • సని సాలదనుకొంట
సెమగు ౘ సారుఁలు • సెప్పకుంట
తిండికిఁ దెమ్మంట • దేయిరింపుచు తూపె
తూపెను సేతులు • సాపు గాని
మఱంద లెన్నఁడు పెద్ద • మన్నిసైన దంటేను
తప్పక మూతగింబె • సెప్ప లేఁడు
గీ. సీ! యితనికంటె సొకల • సెల్లిగాఁడు
మేలనెను మోటకొయ్యల • నేల దెలుప, భూ. 30

సీ. కరణాల టంటను ♦ కైలకట్టల యిప్పి
పాతికలంటను ♦ పరిగలంట
కాన్లంట గీన్లంట ♦ కలయి లేనియి కొన్ని
సెల్లులు బాకీలు ♦ సెప్పాకొంట
బిరబిర గంటాలు ♦ గిరగిర దిప్పాతా
నాకు లన్నియు సెడ ♦ గోఁకుకుంట
మొగరాసి దిగరాసి ♦ సగమేసి మొగదొబ్బి
కొంపలు పడదోసి ♦ సంపుతారు
గీ. దయ్యమా ! కాయకసరైన ♦ దక్కనియ్య
రేమిసేయుదు మనుమోటు ♦ లిలను గలరు, భూ. 31

సీ. ఎద్దుమందునుగూర్చి ♦ మొగసాయ మిడితేను
తూద నది యదికారి ♦ దోసుకొనియె
దావుదప్పాలకంట ♦ దర్మకర్చులకంట
కాసువీసము లాగె ♦ కరణపయ్య
సల్లమిత్ర సవకమిత్ర ♦ సిల్లర దాసితే
కోమటి నాబంటు ♦ కొడుకు దొబ్బె
కళ్లము కంకులు ♦ గాలిఁ బట్టఁగఁ బోతె
బట్టుబాపనవోళ్లు బతగనీయ
గీ. రహహా ! దందర మిటులయ్యె ♦ సనెడిమోటుఁ
బెద్ద దొక్కుడుగాళ్లఁ జె ♦ ప్పెడి దిఁకేమి, భూ. 32

సీ. కాకంబునకు రత్న ♦ ఖచితపంజర మేల
పందికి ముత్యాల వంది రేల
యీపిటీఁగకు మేటి ♦ తీపుఁదేనియ యేల
శ్వానంబునకుఁ బట్టు ♦ జాల రేల
మహిషంబునకు మృగ ♦ మదవిలేపన మేల
కోఁతికి బంగారు ♦ గొలుసు లేల
గర్ధభంబునకు బం ♦ గారు పల్లంబేల
షండున కంద మౌ ♦ జాణ యేల

గీ. వరమలోభికి నృపసభా • ప్రథితమహిత
సుకవికృతభవ్య కావ్య వి స్ఫురణ యేల, భూ. 33

సీ. పొడవైన కారెను • బోతుఁ గన్గొని తేంట్లు
మదగజేంద్రుఁబని • పోమువునట్లు
దళమైన యెండమా • వులు సూచి నీళ్లని
చెలఁగి జింకలు దాడి • సేయునట్లు
మలయుదవాగ్ని ధూ • మముఁ గాంచి మొగులని
చాతకంబులు డాయఁ • జనినయట్లు
బూరుగ చెట్టుపైఁ • బూవు లుండుట చూచి
చిలుకలు ఫలముకై • చేరినట్లు
గీ. ధరణి నధముల దాంభిక • త్వములు చూచి
చేరి యాచింపఁ దలఁతురు • సూరిజనులు, భూ. 34

సీ. ఇల జొన్నఁబడుగుడ్డి • యెద్దుచాడ్పున మృదు
పదగతు లరయక • పరువుకొనుచు
బెనఁకున నోడిన • పిరికి బంటును బోలె
వడి లేక ప్రాసంబు • విడచివైచి
సారెఁ గొక్కెరరీతి • జడధుల నెరసుల
నెమకుచు మిగుల భం • గములఁ దోఁగి
పెంటలపైఁ బొర • లెట్టురా సభమట్లు
పలుమఱు నపశబ్ద • ములె పలుకుచు
గీ. తస్కరుని చందమునఁ బదా • ర్థములు మ్రుచ్చి
లించుచుఁ జరించు కుకవుల • నెంచ నేల, భూ. 35

సీ. దేశాటనంబును • దేవతోపాస్తియుఁ
బండిత స్నేహంబు • బహుపురాణ
శోధకత్వము పరి • శుద్ధతయును మహా
ప్రతిభయుఁ గల్పనా • పాటవంబు
ఛందోముఖాశేష • శాస్త్ర వేదిత్వంబు
సంగీత సాహిత్య • సౌష్టవంబు

నిఖిల కలానైపు • ణియు నహంకార రా
హిత్యంబు జనహిత • కృత్యములును
గీ. గలిగి కవిరాజరాజశే • ఖరులు మెచ్చ
కబ్బములు గూర్చువాఁడె పో • కవి యనంగ, భూ. 36

సీ. అలికులవేణి సిం • హ కిశోరనిభమధ్య
పరిపక్వ బింబోష్ఠి • పద్మగంధి
రాకేందువదన శ • రచ్చంద్రికాహాస
కోకిల కలవాణి • కుందరదన
పల్లవపాణి శం • పాలతా విగ్రహ
లికుచవక్షోజ నా • ళీకనేత్రి
ముకురకపోల చం • పక పుష్పసమనాస
భుజగరోమావళి • పులినజఘన
గీ. యనఁగ నెన్నికఁ గన్న లే • యన్నుమిన్న
దొరికె మనునిన్ను మతిఁగొన్న • పురుషుఁడు హాహా, భూ. 37

సీ. పతిని దైవమ యంచు • మతినెంచి యరయుచుఁ
గలనైనఁ గ్రోధంబు • నిలుపఁ బోక
యతిథులఁ జుట్టాల • నతిభక్తిఁ జూచుచు
సత్యవాక్యని రూఢి • జరపుచుండి
యుభయ వంశములకు • నెనరుకీర్తి నించుచు
నిమ్ముగా నగుసుచి • త్తమ్ము పూని
యత్తమామల మాట • కెదురు దాఁటఁగఁ బోక
మానమాభరణంబు • గా నమర్చి
గీ. మెలఁగుచుండెడి యిల్లాలు • గలుగవలయు
మహిత భాగ్యాన్వితుండైన • మానవునకు, భూ. 38

సీ. తనయింటి యర్థంబు • తానె ముచ్చిలుదాని
తనయంబుఁ గొరకొర • లాడుదాని
కయ్యంబునకు నెప్డు • గాలు దువ్వెడుగాని
నెడపక యేవేళ నేడ్చుదాని

పోరుగిండ్ల వెంబడిఁ • దిరుగుచుండెడిదాని
ధట్టించి శిశువులఁ • గొట్టుదాని
పరహితశీలయై • పరఁగుచుండెడుదాని
గయ్యాళియై పతిఁ • గలఁచుదాని
గీ. తవిలి పదుగురుబిడ్డల • తల్లియైన
విడువవలె నండ్రు పెద్ద లి • ప్పాడమియందు, భూ. 39

సీ. జగడాలచీరి వే • సాలవెల్లి బిసాళి
తిండిపోతు గయాళి • మొండికట్టె
హేయభాజనము ప • ల్మాయల పుట్టిల్లు
కంతుల రాకాసి • పంతగత్తె
యవలక్షణముల తా • వవివేకముల ప్రోవు
చెరపన చేఁటమా • స్కికలమూట
నిక్కులబండి బం • దెలమారి కల్లల
పాతర సోమరి • పోతనంగ
గీ. నెన్నఁబడు బేరజపురండ • నేలుచుండు
పురుషుని యభాగ్య మేమని • పొగడవచ్చు, భూ. 40

సీ. కిలకిల నగుచు ము • ద్దులు గుల్కు నొకవేళ
నొకవేళఁ గురకొర • లూని మెలఁగు
మలితవిచార బా • ములఁ గుందు నొకవేళ
నొకవేళ దృఢపరు • షోక్తులాడు
రతికళాకౌశలో • న్నతి నూపు నొకవేళ
నొకవేళ మొగమీక • యూరకుండు
లలిఁ బెక్కురీతుల • లాలించు నొకవేళ
నొకవేళఁ జెమవంత • నొందఁ జేయు
గీ. నారి! వింతలు భూమిపై • నాఁడుదాని
మనసు దెలియంగ రాదు ప • ద్మజుని కైన, భూ. 41

సీ. ఒరులభాగ్యము నూచి • యోర్వఁ జాలనివాఁడు
బుధజనద్వేషంబు • పూనువాఁడు

చెలిమిమైఁ దల్లిదం ♦ డ్రులను బ్రోవనివాఁడు
పరకామినుల కాస ♦ పడెడువాఁడు
శివవిష్ణుదూషణల్ ♦ సేయుచుండెడివాఁడు
పలుమఱు కొండెముల్ ♦ పలుకువాఁడు
భూసురక్షేత్ర ♦ ములు మ్రింగఁ జూచువాఁ
డాడినమాట లే ♦ దనెడువాఁడు
గీ. ప్రోదిచేసినవానితోఁ ♦ బోరువాఁడు
చేరు దుర్గతి నిహపర ♦ దూరుఁడగుచు, భూ. 42

సీ. బహుపుత్రసంపత్తిఁ ♦ బ్రబలుచుండెడివారు
నిక్షేపములు ధాత్రి ♦ నిలుపువారు
క్షితి శివోద్వాహముల్ ♦ సేయుచుండెడివారు
కొంచక గుళ్లుగ ♦ ట్టించువారు
ఘనతటాకమ్ములి ♦ మ్మనరఁ దవ్వెడువారు
విరివిగాఁ దోఁటలు ♦ వేయువారు
కవిబుధోత్తములకుఁ ♦ గామితార్థము లిచ్చి
యందంబుగాఁ గృతు ♦ లందువారు
గీ. సప్తసంతానకర్తలై ♦ సదమలాత్ము
లెపుడు నిహపరసుఖముల ♦ నెనయుచుంద్రు భూ. 43

సీ. వలవని చెలువతో ♦ మెలఁగువాఁ డొకకూళ
వాసి డించి చరించుఁ ♦ వాఁడు కూళ
సిరిగల్గి కుడువక ♦ చిక్కువాఁ డొకకూళ
వనిత కుంకువ చెప్పు ♦ వాఁడు కూళ
చెడి బంధునింటికిఁ ♦ జేరువాఁ డొకకూళ
వసుధేశుఁ జెడనాడు ♦ వాఁడుకూళ
ధనికుతోఁ బగవెట్టు ♦ కొనెడువాఁ డొకకూళ
వడిలేనిదొరఁ గొల్చు ♦ వాఁడుకూళ
గీ. కూడదనఁగను గవితలఁ ♦ గూర్చి బలిమిఁ
గుమతులకుఁ నిచ్చువాఁ డొక్క ♦ కూళసుమ్ము భూ. 44

సీ. ఆరకూటములోన • నపరంజి యిడినట్లు
చెరువులోఁ బన్నీరు • చిలికినట్లు
చౌటినేలను మంచి • సస్యం బిడినయట్లు
వెలిమిడిలో నెయ్యి • వ్రేల్చినట్లు
పందున కంద మా • సకిని గూర్చినయట్లు
పేడలోఁ గస్తూరి • పెట్టినట్లు
పాడింటిలోన దీ • పంబు నిల్పినయట్లు
వార్ధిలోఁ గురిసిన • వానయట్లు
గీ. తొడరి సుజనులు ధరణిలో • దుర్జనులకు
జేయునుపకృతి వ్యర్థమై • చెడుఁ గదయ్య, భూ. 45

సీ. పరమలోభిని దివా • కర తనూభవు డంచు
ఛద్మచిత్తుని హరి • శ్చంద్రుఁ డనుచు
నిర్దయాత్ముని రామ • నృపశిఖామణి యంచుఁ
గడుకురూపిని రతి • కాంతుఁ డనుచు
పాపకర్ము నభంగ • పాండవాగ్రజుఁ డంచు
సమరభీరుని సవ్య • సాచి యనుచు
కుండబీదను మరు • న్మండ లేశ్వరుఁడంచు
మతివిహీనుని భోగి • పతి యటంచు
గీ. కవులు కక్కుర్తి నిసుమంత • కడుపుకొఱకు
పొగడు చుందురు రపివేక • బుద్ధు లగుచు. భూ. 46

సీ. పూఁదోటఁ గారెను • బోతు దూఱినయట్లు
పైరులోఁ బెనుగాబు • బలసినట్లు
గుడిమీఁద మత్తిమార్జిన్ • గుదురు మీఁటినయట్లు
చెదపుర్వునకు ఱెక్క • లొదవినట్లు
వైరవొప్పఁ జెలుకున • వెన్ను పుట్టినయట్లు
తులసిలో గంజాయి • మొలచినట్లు
నట్టింట గడితంపు • పుట్ట పుట్టినయట్లు
గందమ్ములోఁ బేడఁ • గలిపినట్లు

గీ. వంగడంబున నొక క్రూర ♦ వర్తనుండు
పొడమి తత్ప్రాభవం ♦ బెల్ల నుడుగఁ జేయు, భూ. 47

సీ. కాకిమూఁకలలోనఁ ♦ గోకిలం బున్నట్లు
కొంగలలో నంచ ♦ గూడినట్లు
సైరిభంబులోన ♦ సామజం బున్నట్లు
నక్కలలో జింక ♦ చిక్కినట్లు
ధుత్తూరములలోనఁ ♦ దులసి చెట్టున్నట్లు
ఱేఁచులలోఁ బులి ♦ రేఁచినట్లు
గ్రద్దలలో విహం ♦ గ ప్రభుం డున్నట్లు
ఖరములలో వాజి ♦ దొరలినట్లు
గీ. ధరణిఁ బెక్కండ్రు నీచవ ♦ ర్తనులలోన
ఘనుఁ డొకఁడు చిక్కి యేమియుఁ ♦ గాకయుండు, భూ. 48

సీ. చక్కెరలోఁ బిప్పి ♦ సంగతం బైనట్లు
మొగిలిపువ్వున ముండ్లు ♦ మొలచినట్లు
మావిపంటికి జీడి ♦ మట్టు మీఱినయట్లు
కనకంబునకుఁ గాము ♦ గలిగినట్లు
గొనబు ముత్తెమునకు ♦ గొగ్గి పుట్టినయట్లు
చంద్రమామకుఁ గందు ♦ పొందినట్లు
పాలలోఁ దోడుఁ బా ♦ ల్మ్రశనం బైనట్లు
గంగలోపల నాఁచు ♦ గలిగినట్లు
ఘనున కొకనేర మించుక ♦ కలిగెనేని
గొఱంతగాఁ జూచి యెగ్గెన్ను ♦ కొనరు బుధులు, భూ. 49

సీ. కొఱగాని పంచమ ♦ కులు నైన నడిగించుఁ
బరదేశముల వెంట ♦ దిరుగఁ జేయుఁ
గులములో వన్నె త ♦ క్కువయై మెలంగించు
మదిని హింసాంభోధి ♦ గుదురు పఱచు
సభ నాడుమాట హా ♦ స్య రసాస్పదము సేయు
తెలివి యొక్కపుడైనఁ ♦ గలుగనీదు

తివిరి సాధులఁ బట్టి ♦ తెరవాట్లు గొట్టించు
గడలేని యిడుమలఁ ♦ గుడుపఁ జేయు
గీ. ధరణిలోపల నకట! వే ♦ దఱిక మెంత
కాని దదివద్దు సుమ్ము పగ ♦ వానికైన, భూ. 50

సీ. కులమునకెల్ల మి ♦ క్కిలితనం బొనగూడు
నాడినమాటయే ♦ పాడి యొసఁగు
నిఖిల విద్యాభ్యాస ♦ నిపుణత లభియించుఁ
జేసినపను లెల్ల ♦ వాసికెక్కు
మనుజేశ్వ రాస్థాన ♦ మాన్యత సమకూడుఁ
గడలేని తేజంబు ♦ గలిగియుండు
కవిబుధ వందిమా ♦ గధుల చెల్మి ఘటించుఁ
బగరయైనను వెంటఁ ♦ బడి చరించుఁ
గీ. గలియుగంబున నబ్బబ్బ! ♦ కలిమివంటి
మంచివస్తువు కలదె యో ♦ జించిచూడ, భూ. 51

సీ. బంధుజనములోన ♦ బహుమాన మొసలించు
సభలలో మాటాడఁ ♦ జనవు లేదు
పరమైన విజ్ఞాన ♦ పరత సిద్ధింపదు
కుమతులు గగ్గెర్లఁ ♦ గొట్టుచుండ్రు
పరభూమి కేఁగినఁ ♦ బాటింప రెవ్వరుఁ
బ్రతిభా విశేషంబు ♦ పట్టువడదు
ధారుణీపతు లొక్క ♦ దానమే నొసఁగరు
కులసతి యతనిఁ ద ♦ క్కువగఁ జూచు
గీ. నకట! విద్యావిహీనత ♦ యంతకీడు
లేదుగద! మర్త్యులకు ధాత్రి ♦ మీఁద నరయ, భూ. 52

సీ. కడుపార ఘృతమాంస ♦ ఖండముల్ కడు మెక్కి
పుక్కిటఁ దమలంబు ♦ తుక్కు ద్రొక్కి
లా వగుగడితంపు ♦ తీవి గన్గొని నిక్కి
విటువలె గేస్తుల ♦ మొసలు నొక్కి

కూర్చు రొక్కము చందు ♦ గులఁ గ్రిక్కిఱియఁ గ్రిక్కి
కసరుచు జనులపై ♦ విసము గ్రక్కి
కవిబుధవరుల ధా ♦ కలకు మూలలఁ జిక్కి
తక్కుచుఁ బల్లకీ ♦ కుక్కి నెక్కి
గీ. నెక్కి మిక్కుట మైనయా ♦ దొక్కి బొక్కి
లొక్కరి నృపాలకుల కీర్తి ♦ దక్కు నొక్కొ, భూ. 53

సీ. అనయమ్ము రాజ్యాం ♦ తమున నరకము ధ్రువ
మ్మనిస్మృతుల్ వచియింప ♦ వినఁగ లేదొ
మును హరిశ్చంద్రాది ♦ మనుజేంద్రు లనఘులై
చని రన్న సత్కథల్ ♦ వినఁగ లేదొ
దండధరుండు మీఁ ♦ దట దురాత్ములఁ బట్టి
వెతఁ బెట్టుననుమాట ♦ వినఁగ లేదొ
మహిలోన జాతస్య ♦ మరణం ధ్రువ మ్మని
విబుధులు వలుకంగ ♦ వినఁగ లేదొ
గీ. కాని దుర్మతు లయి ప్రజఁ ♦ గలఁచి ధనము
గూర్పఁ జూతురు బేలలై ♦ కూళ దొరలు, భూ. 54

సీ. మరుమరీచికలు తా ♦ మరసపత్త్రాంతర
సలిలబిందువులు చం ♦ చలలు హస్తి
కర్ణాంతములు దీప ♦ కళికాశిఖలు బుద్బు
దములు మంగలిచేతి ♦ దర్పణములు
మిణుఁగురుఁ బురువుల ♦ మెఱుపు లభ్రచ్ఛాయ
లైంద్రజాలికు నాట ♦ లంబురాశి
వీచులు చలదళ ♦ వృతిపలాశముల్
తృణాహుతాశముల ♦, తెఱఁగు లిట్టి
గీ. సిరులు నిలుకడ లని నమ్మి ♦ చెనఁటు లుంక
చెడుదు రెన్నఁడు ధర్మంబు ♦ సేయలేక, భూ. 55

సీ. భోగియై ప్రతిదిన ♦ త్యాగియై పుణ్యసం
యోగియై సుజనుఁడు ♦ రాగి యగుచు

దాతయై బుధజన • త్రాతయై నిఖిలవిజ్ఞా
తయై కుశలసం • ధాతి యగుచు
ధీరుఁడై రణరంగ • వీరుఁడై నిర్మలా
చారుఁడై నిరుపమో • దారుఁ డగుచు
శాంతుఁడై సదమల • స్వాంతుఁడై కీర్తిది
గంతుఁడై పటుబల • వంతుఁ డగుచు
గీ. రాజ్య మేలంగఁ గలవాఁడె • రాజు గాక
హీనమతియై చరించువాఁ • డేటిరాజు, భూ. 56

సీ. ఘూకంబు తెఱగున • గొందుల నిఱుకుచు
భుజగంబు చాడ్పున • బుస్సనుచు
బెబ్బులికరణిఁ గం • పిల డాక సేయుచు
భేకంబుగతి మేని • పెంపు గనుచు
భల్లూకమట్లు చొ • ప్పడ విఱ్ఱవీఁగుచు
నాఁబోతుకైవడి • నాము కొనుచు
గోమాయువట్ల యె • న్నో మాయ లూనుచుఁ
గ్రోడంబువలెఁ గొర • కొర నెగపుచు
గీ. దసరుకూర్మిర నృపాలకా • ధముల నమ్మి
సిరుల కాపించువాఁ డొక్క • చెనఁటిగాఁడె, భూ. 57

సీ. కోప మెక్కువ తాల్మి • కొఱఁత శౌర్యము సున్న
నిలుకడ నాస్తిదు • ర్నీతి ఘనము
కనికరంబిల్లదు • ర్గర్వ మగ్గము సత్య
శౌచముల్ కల్లమ • త్సరము హెచ్చు
కాపట్య మురుపహం • కారంబు గాటంబు
పొగరు దట్టము ద్రోహ • బుద్ధి దళము
పరధనాపేక్ష ని • బ్బరము లోభము పెల్లు
పరహితచింత ని • ష్పచ్చరమ్ము
గీ. ధర్మమతి తొట్టు సీ ! యిట్టి • దుర్మదాంధ
నృపకులాధము లేరి కే • మియ్యఁగలరు. భూ. 58

సీ. అందలం బెక్కుట • యవనిఁ బ్రశస్తమా
మఱి నెక్కఁ డెక్కఁడే • మర్కటంబు
తొడవులు దొడుగుట • దొడ్డ సౌభాగ్యమా
కడు సొమ్ము లూనదే • గంగిరెద్దు
విత్తంబు గూర్చుట • విమల ప్రచారమా
బహువిధుల్ గాఁడే • భైరవుండు
ప్రజల దండించుట • పరమ సంతోషమా
ప్రాణుల నెల్ల నే • పఁడే జముండు
గీ. దొరతనంబున కివి గావు • గరుస లరయ
సాహసౌదార్య ఘనశౌర్య • మహిమలు గాని, భూ. 59

సీ. దానవైఖరిని రా • ధాతనూభవుఁ బోలి
చిరభోగమున శచీ • వరునిఁ బోలి
కారుణ్యమున రఘు • క్షత్రవరేణ్యునిఁ బోలి
సత్యంబునను హరి • శ్చంద్రుఁ బోలి
న్యాయమ్మునందుఁ గాం • తేయాగ్రజునిఁ బోలి
సాహసంబున సవ్య • సాచిఁ బోలి
భూరివిద్యాప్రౌఢి • భోజరాజునుఁ బోలి
హరిభక్తినియతిఁ బ్ర • హ్లాదుఁ బోలి
గీ. సర్వసర్వంసహాభుజా • ధూర్వహుఁడు న
భంగుఁ డగువాఁడె పో నృప • పుంగవుండు, భూ. 60

సీ. న్యాయంబు దప్పక • నరులఁ గాపాడుచు
వసుమతిఁ బాలించు • వాఁడె రాజు
దుష్టశిక్షణ మహా • శిష్టరక్షణకళా
వైఖరిఁ జెన్నొందు • వాఁడె రాజు
శరణని వేఁడిన • శాత్రవజను నైన
విదలక చేపట్టు • వాఁడె రాజు
కవివందిమాగధ • గాయకార్థుల కెల్ల
వాంఛితార్థము లిచ్చు • వాఁడె రాజు

గీ. గాక తనపుట్టకే పగిదిఁ • గలఁచు దూరిత
రతుఁడు వాఁ డేఁక రాజా! త • రాజు గాఁక, భూ. 61

సీ. మరుదనంగుఁడు శిబి • మాంధాత భరతుండు
రంతిదేవుఁడు భగీ • రథుఁడు పృథుఁడు
శశిబిందుఁడు గయుండు • జామదగ్ని దిలీపుఁ
డంబరీషుండు యయ • యాతి దాశ
రథిసుహోత్రుఁడు పురూ • రవుఁడు నాభాగుండు
కార్తవీర్యార్జున • క్షేత్రపతియును
దుష్యంతుఁ డతని పు • త్త్రుఁడు నలుండును బురు
కుత్సుండు మొదలైన • కుతలపతులు
గీ. ధర్మపద్ధతి నిల యేలి • తారమైనఁ
గొనక చనుటెల్ల వినలేమొ • క్రూర నృపులు, భూ. 62

సీ. మొదవులఁ బదివేలు • కదుపులు గూర్చిన
దూడ యొక్కటియైనఁ • దోడ రాదు
మాడ లసంఖ్యముల్ • మూటుగా నించినఁ
బసిఁడి వీసమును వెం • బడిని రాదు
కోకలు మేట్లుగాఁ • గోట్ల నిండించిన
గుడ్డ యొక్కటియైనఁ • గూడ రాదు
గొలుసులు రాసులు • బలుపాతరల నిడ్డ
గింజ యొక్కటియైనఁ • గెలువ రాదు
గీ. గావున నొడళ్లు నిల్కడల్ • గా వటంచుఁ
జెలఁగి సుజనులు ధర్మంబు • సేయుచుంద్రు, భూ. 63

సీ. కొండంత విత్తంబు • గూడఁబెట్టిన నైనఁ
బొదలు ధనాపేక్ష • వదలి పోదు
స్వర్గాధిపత్యంబు • సంభవించినయేని
బహురాజ్యకాంక్ష యొ • ప్పటికిఁ జనదు
పదివేలు పుత్త్రులఁ • బడసి నప్పటికిని
పుత్త్రోదయభ్రాంతి • పోవ దెపుడు

చతురంగబలము ల • సంఖ్యముల్ గూర్చిన
సేనాభిలాష • మింతైనఁ దీర
గీ. దహహా ! డెందంబులోపల • నంతకంత
కధికమగు నాస యిం • కేమి యనఁగవచ్చు. భూ. 64
సీ. నిరతాన్నదానవై • ఖరిఁ జెలంగెడువారు
నెనరొప్ప దీనుల • మనుచువారు
గోవిప్రబాంధవ • గురుభక్తి గలవారు
శివు విష్ణుఁ బూజలు • సేయువారు
పరధనపరవధూ • పరతఁ జెందనివారు
పరహితాచరణులై • పరఁగువారు
సుజ్ఞాన సహితులై • సొబగు మీఱెడివారు
సత్యవచోరూఢి • సలుపువారు
గీ. తలఁపులోపల ననయంబు • ధర్మకార్య
నిష్ఠ గలవార లందఱు • నీకుఁ బ్రియులు, భూ. 65
సీ. న్యాయపద్ధతి భూష • ణము ధరాధిపునకుఁ
బాలఁతికి మానంబు • భూషణంబు
శమదమంబులు భూష • ణములు నిశ్చలునకుఁ
బొసఁగ నింటికి సతి • భూషణంబు
నరునికల్మికి భూష • ణము దానవైఖరి
భూసురునకు విద్య • భూషణంబు
నలినబంధుఁడు భూష • ణము నభోవీధికిఁ
బుడమికి సస్యంబు • భూషణంబు
గీ. బుధుల కెప్పుడు నీపదాం • భోజ యుగళ
పూజనాసక్తి వెలలేని • భూషణంబు, భూ. 66
సీ. అంభోధి కభిషేక • మాచరించినయట్లు
గంగకు బాద్య మొ • సంగినట్లు
మేరువునకు నలం • కారంబు లిడినట్లు
లినునకు నారతు • లెత్తినట్లు

మలయాచలమునకుఁ ♦ గలప మిచ్చినయట్లు
తిల వసంతునకుఁ బూ ♦ విడినయట్లు
భూపముఖ్యునకుఁ దాం ♦ బూల మిచ్చినయట్లు
సోమున కద్దంబు ♦ సూపినట్లు
గీ. నిఖిలలోకైక భర్తకు ♦ నీకు నొక్క
బిల్వదళ మార్యవర్యు ల ♦ ర్పించుచుంద్రు, భూ. 67

సీ. నడచి పోవఁగ జవం ♦ బడర కుండుటఁజేసి
పుణ్యతీర్థము లాడఁ ♦ బోవ రాదు
కాసువీసము చేతఁ ♦ గల్గ కుండుటఁజేసి
దానధర్మక్రియల్ ♦ దలఁప రాదు
తనువున రుగ్బాధ ♦ తరల కుండుటఁజేసి
స్నానజపాదులు ♦ సలుపరాదు
గడితంపుటాఁకలి ♦ విడువ కుండుటఁజేసి
యుపవాసములు నిష్ఠ ♦ నుండ రాదు
గీ. గాని నిన్నొక్కమారైనఁ ♦ గడఁగి తలఁప
రాదె యెన్నరు గాఁక దు ♦ ర్మతులు మదిని, భూ. 68

సీ. శతవత్సరంబులు ♦ జనులకుగా నాయు
వంబుజాసనుఁడు మ ♦ ర్యాద చేసె
నందులో సగమేఁడు ♦ లరుగు నిద్రలచేత
శైశవక్రీడల ♦ జరుగుఁ గొన్ని
తారుణ్యమున మహా ♦ మారభూతము సోఁక
సంగనాసక్తిచే ♦ నరుగుఁ గొన్ని
వార్ధకంబున బహు ♦ వ్యాధి పీడలచేతఁ
గడమయేఁడులు రిత్త ♦ గడచు చుండుఁ
గీ. గటకటా ! యెన్నఁడును దేవ ♦ గలిగి నిన్నుఁ
జేరి భజియింపకే ప్రాణి ♦ చెడుఁగదయ్య, భూ. 69

సీ. ప్రకృతిగుణంబులఁ ♦ బాపి షడ్వర్గంబు
నడఁచి జితేంద్రియు ♦ లైనయంచి

తాష్టాంగయోగ క్రి • యాచార్యధుర్యులై స్థా
వరజంగమ ప్రపం • చంబు మిథ్య
యని తలంచుచు స్వమ • స్వాంతరస్థాయులై
నువ్వుల లోపల • నూనె పోలెఁ
బూసలో దార • మును బోలి యొడపక
నిండారి యుండెదు • నిన్ను నెపుడు
గీ. లోనిచూపునఁ దగఁ ద్రిమ • లోనఁ గాంచి
సౌఖ్యమును వారె సంతతో • త్సాహమతులు, భూ. 70

సీ. వాయుభక్షణ చేసి • వసటఁ గుందదె పాము
గుహాలలోఁ దూఱదే • గూబపులుఁగు
వృక్షశాఖలమీఁద • వ్రేలుచుండదె పక్షి
కానలఁ దిరుగదే • వానరంబు
చెలరేఁగి కూయదే • ఝిల్లికాకూటంబు
గహ్వరి దిరుగదే • గంగిరెద్దు
నీట మునుంగదే • మాటిమాటికిఁ గప్ప
యాకులు మెసఁగదే • మేకపిల్ల
గీ. యెన్ని తెఱఁగులఁ బొరలు చు • న్నన్న నిన్ను
లీలఁ గొలువని ఖలునకు • లేదు ముక్తి, భూ. 71

సీ. పరుసంబువలన న • బ్బురముగా లోహంబు
మేల్మి బంగారమై • మెఱసినట్లు
భ్రమరంబువలన వి • భ్రమమూఢి యగు కీట
శలభంబు భ్రమరమై • చెలఁగినట్లు
మలయభూజాతంబు • వలన నింబము పటీ
రావనీజాతమై • యలరినట్లు
కతకంబువలన ను • గ్రపంకోదకం
బతినిర్మలోదకం • బైనయట్లు
గీ. సద్గురుకృపాకటాక్ష వీ • క్షణము వలనఁ
బ్రాకృతుఁడు జ్ఞానియై ముక్తి • పదముఁ గాంచు, భూ. 72

సీ. మణిభూషణములు చా • మరములు ముత్యాల
గొడుగులు పడిగలు • గుజ్జుపటపు
మిద్దెటిళ్లు మెఱుంగు • టద్దముల్ గద్దియల్
చంపకల్ చందువాల్ • చందనములు
పూలపాన్పు లుశీర • తాళవృంతములు తేల్
కలపముల్ తూఁగుటు • య్యేలలు పసిఁడి
పల్లకీలు గుఱ్ఱాలు • బంట్లు బానిసలును
ధనధాన్యపసస గో • దంతితతులు
గీ. కులుకుప్రాయంపు ముద్దు గు • మ్మలును గలిగి
పొలుచువారలె మును నిన్నుఁ • గొలుచువారు, భూ. 73

సీ. దానహీనుండైన • మానవాధము కల్మి
తెరలెడు జంటీఁగ • తేనెపట్టు
చుట్టాల నతిథులఁ • జోరనీని ఖలునిల్లు
పెనుబాము వసియించు • పెద్దపుట్ట
సభలఁ బ్రసంగింపఁ • జాలని జనుప్రవి
హృత్వసాహితి సాన • క్రిందివన్నె
పతివాంఛఁ దీర్పని • పడఁతి చక్కదనంబు
కాననాంతర చంద్రి • కాప్రసక్తి
గీ. చిత్త మిగురొత్త నినుఁ బూజ • సేయలేని
నరునిజన్మము మహిమజ • న్మము గదయ్య, భూ. 74

సీ. కుంభికుంభస్థలా • క్రమదాప్రమిషము మెక్క
సింగంబు కప్పల • మ్రింగఁ జనునె
సారభూరుహఫలా • హారలీలఁ జెలంగు
కీర ముమ్మెత్తలఁ • జేరఁగొనునె
యభ్రాపగాహాట • కాబ్జవ్యాళముల్
గొనుసంచ బురదపాఁ • గులకుఁ జనునె
ప్రబలవర్షాంబుధా • రలు గ్రోలు చాతకో
యులు ములు మాచునీ • రలకుఁ జనునె

గీ. ప్రభుభుజాసీత భూరివై • భవనిమగ్న
విద్వదవలంబ పల్లుల • వేఁడఁ జనునె, భూ. 75

సీ. అడిగినప్పుడ తన • యొడలిచర్మం బూడ్చి
కర్ణుఁ డీయండె యా • ఖండలునకు
నుడివినప్పుడ యొప్పి • పుడమి మూఁడడుగులు
వైరోచనుం డీఁడె • వామనునకు
శర ణన్నయప్పుడ • పరఁగ గువ్వను బ్రోచి
శిబి మేనిపాల నీఁడె • శ్యేనమునకు
ప్రార్థించినప్పుడే • బ్రాహ్మణుఁ గాచి ఖే
చరుఁడు ప్రాణము లీఁడె • సురవిరోధి
గీ. కరయ వితరణశూరు లై • నట్టి ఘనులు
కొంచ కేమైన ఘనుల క • ర్పించుచుండ్రు, భూ. 76

సీ. పురుషోత్తమము భద్ర • గిరి యహోబలము శ్రీ
శైలంబు వేంకటా • చలము కాంచి
సింహాచలంబును • శ్రీరంగమును బ్రయా
గంబు కేదారంబు • కాళహస్తి
కుంభకోణంబు శ్రీ • కూర్మంబు కాశి సు
బ్రహ్మణ్యమును జిదం • బర మయోధ్య
భీమేశ్వరంబును • రామేశ్వరంబును
గోకర్ణమును హిమ • క్షోణిధరము
గీ. మొదలుగాఁగల పుణ్య భూ • ములకుఁ జనఁగ
వలవ దరపేక నినుఁగొల్చు • నలఘుమతికి, భూ. 77

సీ. లవణాబ్ధి లంఘించు • పవనాత్మజునకొక్క
తోఁటకాలువ పూని • దాఁటు టెంత
జగమెల్ల ముంచు వ • ర్షము నించుకాలాంబు
ధరమున కొకపాముఁ • దడుపు టెంత
బహులోకవాంఛిత • ఫలద మౌ సురశాఖి
కొకయణుమాత్రఫలం • బొసఁగు టెంత

చెడుగు రక్కసిమూఁకఁ • జెండుచక్రమునకుఁ
బుడమి నొక్కరుని జం • పుట యదెంత
గీ. సకలబ్రహ్మాండ భాండ ర • క్షణ కలాభి
రామునకు నీకు ననుఁబ్రోచు • టేమివింత, భూ. 78

సీ. నదులలో జాహ్నవి • నరులలో విప్రుండు
గ్రహములలోనఁ బం • కజహితుండు
తృణములలో దర్భ • మృగముల సింగంబు
వ్రతముల ద్వాదశి • లతల జాజి
దానమ్ములం దన్న • దానమ్ము లోహజా
తమ్ములలోనఁ గా • ర్తస్వరంబు
గిరులలో మేరువు • పురములలోఁ గాశి
తరువుల రావి సం • తతులఁ గృతియు
గీ. నెట్లు పూజ్యములయ్యె న • ట్లెల్లవేల్పు
గములయందును నీవె కా • ఘనుఁడ వరయ, భూ. 79

సీ. నటునిపోల్కి ననేక • నామరూప విభేద
ములు పూని శుభలీలఁ • జెలఁగువాని
తవిలి పూసలలోని • దారంబుకైవడి
జగదంతరాత్ముఁడై • నెగడువాని
నైంద్రజాలికుకీతి • నఖిలంబు నుద్భవ
స్థితిలయంబులు నొందఁ • జేయువాని
విమలాంబువులఁ బ్రతి • బింబితుం డా హేళి
వలె సర్వసాక్షియై • వెలుఁగువాని
గీ. నిన్ను సేవింతు భావింతు • సన్నుతింతుఁ
బ్రేమ యేపార సాక్షాత్క • రింపుమయ్య, భూ. 80

సీ. సాలెపురుగునకుఁ గుం • జరమున కహికిని
ముక్తి యొసంగిన • భక్తసులభ!
జముని దక్షుని బరా • శరతనూజుని గర్వ
దూరులఁ జేసిన • భూరిశౌర్య!

హాటకపించన పురజ • దహన శిఖండవై
భవములో సంగిత • భువనజనక !
నందిభృంగీశ ము • ఖ దశాననులకున్
వరముములఁ జేసిన • విమలచరిత !
గీ. నీమహత్త్వంబు పూని వ • ర్ణింపఁ దరమె
నాలికిని వేయిమోములు • వానికైన, భూ. 81

సీ. అరకూటమన్త్రబం • గారమై యొప్పినే
నగరము జ్వలకళ • ధౌతమగునె
గాజుపూస యనర్ఘ్య • గారుత్మత మగునె
జిల్లేడు దేవతా • క్షితిజ మగునె
కాసరం బతిదర్ప • కంఠీరవ మ్మగునె
కాకంబు పరపూన • సౌక మగునె
మతకరి జోరీఁగ • మదపుటేనుఁగ యగునె
ఘునబిడాలము చిత్ర • కాయ మగునె
గీ. రాజగునె జాగ్రిదుడు దుర • గ్రహామాచేతఁ
బ్రజల బాధించు ఘోర ద • ర్పాధ్వజుండు, భూ. 82

సీ. జింకబొడ్డుసఁ దావి • జిల్లుకస్తురి వోలె
జంబాలమున నీర • జంబు వోలె
మొరవ మంచిహారంగు • మెఱుఁగు వజ్రము వోలెఁ
గప్పచిప్పను ముత్తె • కంబు వోలె
సరఘోగ్రరమునందు • సితదేనియలు వోలె
నెండుగడ్డికి గృశాన • నొండు వోలె
వనబిడాలమునందుఁ • గన జవాదినిబోలెఁ
బ్రకటింపఁ గ్రిమియందుఁ • బట్టు వోలె
గీ. జగతిలోపలఁ గారణ • జన్ములొక్కొ
కానిమెడఁ బుట్టియుఁ బ్రసిద్ధిఁ • గాంచుచుంద్రు, భూ. 83

సీ. సిరికిఁ దోబుట్టువౌ • జ్యేష్ఠామహాదేవి
దీనత నింటింటఁ • దిరుగఁ జొచ్చె

హరికిఁ గూరిమిపట్టి • యగుచు మకరకేతుండు
మేనులేక పోఁకఁడై • పొలయుచుండె
మృడునకు గాదిలి • కొడుకైన వినాయకు
డుప్పటికిని జొల్లి • దొంగయై దయ్యె
నలినాసనునకు మా • నసపుత్త్రుఁడైన
దక్షుఁ డుబ్బుక సెడి తల • గొట్టఁబడియె
గీ. నిలను దుష్కర్మరహితుల • కెట్టిగట్టి
బంధుజనులున్నఁ గీడు రా • కుండ వేరు, భూ. 84
సీ. గజముపై మక్షికపంబు • గాలు ద్రివ్వినయట్లు
కొండతోఁ దగరు డీ • కొనినయట్లు
కార్చిచ్చుపైఁ బతం • గము వాలఁబోయినయట్లు
మృగరాజుపై నక్క • మొఱిగినట్లు
బెబ్బులితో జింక • పెనఁగఁబోయినయట్లు
ఎనుబోతుపైఁ గప్ప • యెగిరినట్లు
పిల్లితో నెలుక దా • బింకంబు దూర్కొనినట్లు
తోఁడేలితో మేక • దొడరినట్లు
గీ. కూళ్లు లోకకంటకు లవమానవైరమానులు • వైరమానసులు
పోరుచుందురు ఘనులతో • బుద్ధిమాలి, భూ. 85
సీ. పొద్దుపొద్దుకు వచ్చి • పోలిశోల్లయ్య దా
పంచాంగమిచ్చి పై • ప్రశ్న చేసి
సాతిబూదారంబు • సాతినప్పుత్త్రరా
తుపిలేటికాలితే • యల్లకలికి
గాందారిపొద్దన • గావి వర్చిజ్ఞాలు
కాల్ప మీఁదాత్మలా • కాకి నీకు
నూరీడు సందుడు • సుఖయుండు సని బూర
స్వపతి పద్ద నక్కొంట • సాగినాడు
గీ. మంచిదని సెప్పి నవ్వకలు • మానెద్దున్న
కొల్లగొనిపోవు తని షాహ్వ • కోటి వలుకు, భూ. 86

సీ. నింబభూజమునకు • నిర్మలోదక మిడి
మనిచినఁ దనచేఁదు • మానఁ గలదె
పాపకూనకు మంచి • పాల్వోసి పెంచిన
నిజ గుణంబైన విషం • బుడుగఁ గలదె
ఉల్లిగడ్డకుఁ దుషా • రోదకం బిడి ప్రోది
యిడినను దనకంపు • విడువఁ గలదె
కందమునకుఁ బాన • కముపోసి పెంచినఁ
గోదలేని తనదూల • వదలఁ గలదె
గీ. దుర్గుణున కెన్నిమంచి వ • స్తువులు వెట్టి
మనుపఁ జూచినఁ దనయోజ • మానఁ గలఁడె, భూ. 87

సీ. ఎనుబోతునకు విద్దె • లెన్నింటి నేర్చిన
మడుఁగున్న కేఁగుటల్ • మానఁ గలదె
శునకంబునకు నెన్ని • నూడిద ల్వెట్టినఁ
బుల్లెలు నాకక • మళ్లఁ గలదె
గాడిద కెన్ని సిం • గారముల్ దిద్దిన
బూడ్దెలోఁ బొరలక • పోవఁగలదె
యూరఁబందికి నెన్ని • తీరుల మేఁపినఁ
బరగళ్ల కేఁగక • బ్రతుకఁ గలదె
గీ. హీనుఁ డగువాని సత్ప్రభు • లెన్నిగతుల
నునిచి మనిచినఁ జెడుజాడ • లుడుగఁ గలఁడె, భూ. 88

సీ. నోరు చేఁదై కూడు • గూరలు చవి దప్పు
గడగడ నొడలెల్ల • వడఁకుచుండుఁ
జెవుడున నేమియుఁ • జెవులకు వినరాదు
తెగులును జింతయుఁ • దగులుకొనును
కన్నులఁ బొఱగప్పి • కాన రా దెద్దియు
సిగ్గొకించుక యైనఁ • జేరఁ బోదు
కాలు రందఱుఁ గూడి • గేలి గావింతురు
మగువలు పకపక • నగుచునుంద్రు

గీ. మదిఁ దలంపగఁ గటకటా! • ముదిమియంత
రోఁత లేదుగదా! ధారు • ణీతలమున, భూ. 89

సీ. బావిలోపలఁ బడ్డ • పామును వెడలింపఁ
జనువానిఁ గఱువక • చనఁగఁగలదె
చిచ్చులోఁ బడెడు వృ • శ్చికమును వెడలింపఁ
జనువాని మీటక • సడలఁగలదె
పెనువెల్లిఁ బడిపోవు • బెబ్బులిఁ బరికింపఁ
జనువాని మ్రింగక • మునుపఁగలదె
బురదగోఁతను బడ్డ • పోట్లావు లెగనెత్తఁ
జనువాని బొడువక • జరగఁగలదె
గీ. అవనిలోపల ఖలుని నె • య్యంబు మీఱ
మనుపఁ జనువానిఁ జెఱుపక • మానఁగలఁడె, భూ. 90

సీ. ఘనగహనాంతరో • ద్గత తృణానీకంబు
ధేనువయందుఁ బా • లైనయట్లు
వితతదుర్వర్ణరా • పిత లోహపిండంబు
రసమునఁ బసిఁడియై • యొసఁగినట్లు
సాంద్రాభ్రవారిపృ • షత్కదంబము శుక్తి
యందు ముక్తామణి • యైనయట్లు
భూరికుల్యానీత • వారి రసాల మూ
లమునఁ బానకమై చె • లంగినట్లు
గీ. కరిహయాందోళి కారత్న • కాంచనాదు
లగుచు నిజవక్త్రమున నిడ్డ • హార్యమొప్పు, భూ. 91

సీ. అన్నంబు నాలుక • కరుచియై కనుపట్టు
నిలిచినచో నిల్వ • నలవి గాదు
మనుజేంద్రుతో నైన • మాటాడ సైపదు
బనులయం దేమియు • మనసు లేదు
నడుచుచో నడుగులు • తడఁబాటు గైకొనుఁ
దగఁ బంధువుల నైన • సగవు రాదు.

తెవులు పుట్టినరీతి • దేహంబు కృశియించుఁ
గల్లైన నిద్దుర • గలుగఁ బోదు
గీ. శివశివా! ధాత్రిఁ దా వల • చినవధూటిఁ
బాయువేళ వద్దు సుమ్మిట్టి • పలవక్కైన
భానుతవిలాస పీఠికా • పురనివాస
కుముద హితకోటిసంకాశ • కుక్కుటేశ. 92

గద్యము. ఇది శ్రీమదుమారమణ కరుణాకటాక్ష సిరీక్షణాసం
లబ్ధసరసకవితాసామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర
కౌండిన్యగోత్రపవిత్ర కూచిమంచి గంగనామాత్య
పుత్త్ర బుధజనవిధేయ తిమ్మయనామధేయ ప్రణీ
తంబైన కుక్కుటేశ్వర * శతకము

సంపూర్ణము.

---

* ఇందు 92 పద్యములుమాత్రమే కలవు. తక్కిన పద్యములు లభించినవి కావు. ఏతత్పాఠక మహాశయుల కెచ్చటనైనను లభించినచో వెంటనే మాకుఁ బంపుదురని నమ్ముచున్నారము

శ్రీరస్తు.

శ్రీ కాళహస్తీశ్వరశతకము.

శా. శ్రీవిద్యుత్కలితాజవంజవ మహా • జీమూత పాపాంబుధా
రావేగంబున మన్మనోబ్జసముదీ • ర్ణత్వంబుఁ గోల్పోయితిన్
దేవా మీకరుణాశరత్సమయ మిం • తేఁ జాలుఁ జిద్భావనా
సేవం దామరతంపరై మనియెదన్ • శ్రీకాళహస్తీశ్వరా.

శా. వాణీవల్లభదుర్లభం బగు భవ • ద్ద్వారంబున న్నిల్చి ని
ర్వాణశ్రీఁ జెఱపట్టఁ జూచిన విచా • రద్రోహమో నిత్యక
ల్యాణక్రీడలఁ బాసి దుర్దశలపా • లై రాజలోకాధమ
శ్రేణీద్వారము దూఱఁజేసె దిపుడో • శ్రీకాళ... 2

శా. అంతామిథ్య తలంచిచూచిన నరుం • డట్లౌ టెఱింగిన్ సదా
కాంతల్పుత్రులు నర్థమున్ తనువు ని • క్కంబంచు మోహార్ణవ
భ్రాంతిం జెందిచరించుఁగాని పరమా • ర్థంబైన నీయందుఁదాఁ
జింతాకంతయుఁ జింత నిల్పఁడుగదా • శ్రీకాళ... 3

శా. నీనా సందొడఁబాటుమాట వినుమా • నీచేత జీతంబు నేఁ
గానిం బట్టక సంతతంబు మదివే • డ్కన్గొల్తు నంతస్స్వ
త్త్వానీకంబున కొప్పగింపవలయు న • న్నాపాటియేచాలుఁ దే
జీనొల్లం గరినొల్ల నొల్లసిరులన్ • శ్రీకాళ... 4

మ. భవకేళీమదిరామదంబున మహా • పాపాత్ముఁడై వీఁడు న
న్ను వివేకింపఁ డటంచు నేను నరకా • ర్ణోరాశిపాలైనఁ బ
ట్టవు బాలుండొకచోటనాటకమిడో • డన్మాతఁ గూలంగఁదం
డ్రి విచారింపక యుండునా కటకటా • శ్రీకాళ... 5

శా. స్వామిద్రోహముఁ జేసి యే నొకనిఁ గొ • ల్వంబోతినో కాక నే
నీమాట న్విన నొల్లకుండితినొ ని • న్నే దిక్కుగాఁ జూడనో

యేమీ యిట్టివృథాపరాధి నగు న • న్నీ దుఃఖవారాశివీ
చీమధ్యంబున ముంచి యుంచఁ దగునా • శ్రీకాళ... 6

మ. దివిజక్ష్మారుహధేనురత్నఘనభూ • తిప్రస్ఫురద్రత్న సా
నువు నీవిల్లు నిధీశ్వరుండు సఖుఁ డ • ర్ణోదాశికన్యావిభుం
డు విశేషార్చకుఁ డింక నీకెన ఘనుం • డుం గల్గునే నీవు చూ
చి విచారింపవు లేమి నెవ్వఁ డుడుపున్ • శ్రీకాళ... 7

శా. నీతో యుద్ధముఁ జేయ నోపఁ గవితా • నిర్మాణశక్తి న్నినున్
బ్రీతుం జేయఁగలేను నీకొఱకుఁ దం • డింపంగాఁ జాల నా
చేత న్రోకట నిన్ను మొత్త వెఱతుం • జీకాకు నా భక్తి యే
రీతి న్నాకిఁక నిన్నుఁ జూడఁగలుగున్ • శ్రీకాళ... 8

శా. ఆలుంబిడ్డలుఁ దల్లిదండ్రులు ధనం • బంచు న్మహాబంధనం
బేలా నామెడఁ గట్టినాఁడ విఁక నే • న్నెవ్వేళఁ జింతింతు ని
ర్మూలంబైన మనంబులోనఁ గదుదు • ర్మోహాబ్ధిలోఁ గ్రుంకియీ
శీలామాలపుఁజింత నెట్లుడిపెదో • శ్రీకాళ... 9

శా. నిప్పై పాతకతూలశైల మడఁచు • న్నీనామము న్మానవుల్
తప్పన్ దవ్వుల విన్న నంతకభుజా • దర్పోద్ధతక్లేశముల్
తప్పందారును ముక్తులౌదురని శా • స్త్రంబుల్ మహాపండితుల్
చెప్పంగాఁ దమ కింక శంక వలెనా • శ్రీకాళ... 10

శా. వీడెం బబ్బినయప్పుడుం దమినుతు • ల్వేర్నప్పుడుం బొట్టలోఁ
గూడున్నప్పుడు శ్రీవిలాసములు పై • కొన్నప్పుడుం గాయకుల్
పాడంగా విను నప్పుడుం జెలఁగు దం • భప్రాయవిశ్రాణన
క్రీడాసక్తుల నేమి చెప్ప వలెనో • శ్రీకాళ... 11

మ. నిను సేవింపఁగ నాపద ల్పొడమనీ • నిత్యోత్సవం బబ్బనీ
జనమాత్రుం డననీ మహాత్ముఁ డననీ • సంసారమోహంబు పై
కొననీ జ్ఞానము గల్గనీ గ్రహగతుల్ • కుందింపనీ మేలువ
చ్చిన రానీ యవి నాకు భూషణములో • శ్రీకాళ .. 12

శా. ఏ వేదంబుఁ బఠించె లూత భుజగం • బే శాస్త్రములు జూచెఁ దా
నే విద్యాభ్యసనం బొనర్చెఁ గరి చెం • చే మంత్ర మూహించె బో

ధారిత్వావ? దానముల్ చదువు ల • య్యా! కావు! మీపాదసం
సేవాసక్తియె కాక జంతుతతికిన్ • శ్రీకాళ... 13

శా. కాయల్గాచె వధూనఖాగ్రములచేఁ • గాయంబు వక్షోజముల్
రాయన్ రాపడె ఱొమ్ము మన్మథవిహా • రక్లేశవిభ్రాంతిచేఁ
బ్రాయం బాయెను బట్టఁగట్టెఁ దల చె • ప్పన్ రోఁత సంసారమేఁ
జేయంజాల విరక్తుఁ జేయఁగదవే • శ్రీకాళ... 14

శా. నిన్నే రూపముగా భజింతు మదిలో • నీరూపు మోకాలో స్త్రీ
చన్నో కుంచమొ మేకపెంటికయొ యీ • సందేహముల్ మాన్పి నా
కన్నారన్ భవదీయమూర్తి సగుణా • కారంబుగాఁ జూపవే
చిన్నీ రేజవిహారమత్తమధుపా • శ్రీకాళ... 15

మ. వినుమా వాఁకిలి గాపుమంటివొ మరు • న్నిల్పంక భ్రాంతిఁ గుం
టెన పొమ్మంటివొ యెంగిలిచ్చి తినుమం • టేఁ గాని కాదంటినో
నిను నమ్మం దగ విశ్వసించు సుజనా • నీకంబు రక్షింపఁ జే
సిన నా విన్నపమేల కైకొనవయా • శ్రీకాళ... 16

శా. ఱాలన్ ఱువ్వఁగఁ జేతులాడవు కుమా • రా రమ్మురమ్మంచు సేఁ
జాలన్ జంపఁగ నేత్రముల్ దివియఁగా • శక్తుండ నేఁగాను నా
శీలం బేమని చెప్పనున్న దిఁక నీ • చిత్తంబు సౌభాగ్యమో
శ్రీలక్ష్మీపతిసేవితాంఘ్రియుగళా • శ్రీకాళ... 17

శా. రాజుల్ మత్తులు వారిసేవ నరక • ప్రాయంబు వారిచ్చు నం
భోజాక్షీ చతురంతయానతురగీ • భూషాదు లాత్మవ్యథా
బీజంబుల్ తదపేక్ష చాలుఁ బరితృ • ప్తిం బొందితిన్ జ్ఞానల
క్ష్మీజాగ్రత్పరిణామ మిమ్ము దయతో • శ్రీకాళ... 18

శా. నీరూపంబు దలంపఁగాఁ దుదమొద • ల్నేఁగాన నీవైనచో
రా రా రమ్మనియంచుఁ జెప్పవు వృథా • రంభంబు లింకేటికిన్
నీర న్ముంపుము పాలముంపు మిఁక ని • న్నే నమ్మినాఁడం జుమీ
శ్రీరామార్చితపాదపద్మయుగళా • శ్రీకాళ... 19

శా. నీకు న్మాంసమువాంఛ యేని కఱవా • నీచేత లేఁడుండఁగాఁ
జోకైనట్టికుఠారముండ ననల • జ్యోతుండ నీరుండఁగాఁ

బాకం బొప్ప ఘటించి చేతిపునుక • న్భక్షింప వా బోయచేఁ
జేకొం టెంగిలిమాంస మిట్లు దగునా • శ్రీకాళ... 20

శా. రాజై దుష్కృతిఁ జెందెఁ జందురుఁడు రా • రాజై కుబేరుండు దృ
గ్రాజీవంబునఁ గాంచె దుఃఖముఁ గురు • క్ష్మాపాలుఁ డా మాటనే
యాజిం గూలె సమస్తబంధువులతో • నా రాజశబ్దంబు చీ
చీ జన్మాంతరమందు నొల్లనుజుమీ • శ్రీకాళ... 21

శా. రా జర్థాతురుఁ డైన చో నెచట ధ • ర్మంబుండు నేరీతి నా
నా జాతిక్రియ లేర్పడున్ సుఖము మా • న్యశ్రేణి కెట్లబ్బు రూ
పాజీవాళికి నేది దిక్కు ధృతి నీ • భక్తుల్ భవత్పాదనీ
రేజంబుల్ భజియింతు రే తెఱఁగునన్ • శ్రీకాళ... 22

మ. తరఁగల్ పిప్పలపత్రముల్ మెఱుఁగుట • ద్దంబుల్ మరుద్దీపముల్
కరికర్ణాంతము లెండమావులతతుల్ • ఖద్యోతకీటప్రభల్
సురవీథీలిఖితాక్షరంబు లసువుల్ • జ్యోత్స్నాపయఃపిండముల్
సిరులందేల మదాంధు లౌదురు జనుల్ • శ్రీకాళ... 23

శా. నిన్ను న్నమ్మినరీతి నమ్మ నొరులన్ • నీకన్న నాకెన్న లే
రన్నల్దమ్ములు తల్లిదండ్రులు గురుం • డాపత్సహాయుండు నా
యన్నా యన్నఁడు నన్ను సంసృతివిషా • దాంభోధి దాఁటించియ
చ్ఛిన్నానందసుఖాబ్ధిఁ దేల్చదొకదే • శ్రీకాళ ... 24

శా. నీపంచం బడియుండఁగా గలిగిన • న్భిక్షాన్నమే చాలు ని
క్షేపం బబ్బిన రాజకీటముల నే • సేవింపఁగా నోప నా
శాపాశంబులఁ జుట్టి త్రిప్పకుము సం • సారార్థమై బంటుగాఁ
జేపట్టం దయ గల్గెనేని మదిలో • శ్రీకాళ ... 25

శా. నీపేరున్ భవదంఘ్రితీర్థము భవ • న్నిష్ఠ్యూత తాంబూలముల్
నీపళ్ళెంబుప్రసాదముం గొనికదా నే బిడ్డనైనాఁడ న
న్నీపాటిం గరుణింపు మోపనిఁక నే • నెవ్వారికిం బిడ్డఁగాఁ
జేపట్టం దగుఁ బట్టి మానఁదగదో • శ్రీకాళ 26

శా. అమ్మా యయ్య యటంచు నెవ్వరిని నే • నన్నన్నివా నిన్ను నే
సుమ్మీ నీమదిఁ దల్లిదండ్రు లవటం • చున్ జూడఁగాఁబోకు నా

కిమ్మైఁ దల్లియుఁ దండ్రియున్ గురుఁడు నీ • వే కాక సంసారపుం
జిమ్మంజీకటిఁ గప్పినన్ గడపుచున్ • శ్రీకాళ... 27

మ. కొడుకుల్ పుట్ట రటంచు నేడ్తు రవివే • కుల్జీవనభ్రాంతులై
కొడుకుల్ పుట్టరె కౌరవేంద్రున కనే • కుల్ వారిచే నేగతుల్
వడసెం బుత్రులు లేని యాశుకునకున్ • బాటిల్లెనే దుర్గతుల్
చెడునే మోక్షపదం బపుత్రకునకున్ • శ్రీకాళ... 28

మ. గ్రహదోషంబులు దుర్నిమిత్తములు నీ • కల్యాణనామంబు ప్ర
త్యహముం బేర్కొను నుత్తమోత్తముల బా • ధం బెట్టఁగా నోపునే
దహనుం గప్పఁగఁజాలునే శలభసం • తానంబు నీసేవఁజే
సి హతక్లేశులు గారుగాక మనుజుల్ • శ్రీకాళ... 29

మ. అడుగంబో నీక నన్యమార్గరతులం • బ్రార్థింపనోత్సాహినై
యడుగంబోయినఁ బోదు నీదు పదప • ద్మారాధక శ్రేణియు
న్నెడఁద న్నిన్ను భజింపఁగాఁ గనియు నా • కేలా పరాపేక్ష కో
రెడి దింకేమి భవత్ప్రసాదమె తగున్ • శ్రీకాళ... 30

మ. మదమాతంగములందలంబులు హరు • ల్మాణిక్యముల్పల్లకుల్
ముదితల్ చిత్రదుకూలము ల్పరిమళం • బుల్మోక్షమీఁజాలునే
మదిలో వీని నపేక్షసేసి నృపథా • మద్వారదేశంబుఁ గా
చి దినంబుల్ వృథపుచ్చు రజ్ఞులకటా • శ్రీకాళ... 31

శా. రోసీ రోయదు కామినీజనుల తా • రుణ్యోరు సౌఖ్యంబులన్
బాసీ పాయదు పుత్రమిత్రజన సం • పద్భ్రాంతి వాంఛాలతల్
గోసీ కోయదు నామనం బకట నీ • కుం బ్రీతిగా సత్క్రియల్
చేసీ చేయదు దీని త్రుళ్లణఁపవే • శ్రీకాళ... 32

శా. ఎన్నే ళ్లుండితి నేమిగంటి నిఁక నే • నెవ్వారి రక్షించెదన్
నిన్నే నిష్ఠ భజించెద న్నిరుపమో • న్నిద్రప్రమోదంబు నా
కెన్నం డబ్బెడు నెంతకాల మిఁక నే • నిట్లున్న నేమయ్యెడిం
జిన్నం బుచ్చక నన్ను నేలుకొనవే • శ్రీకాళ... 33

శా. చావం గాలము చేరువౌ టెఱిఁగియుం • జాలింపఁగా లేక త
న్నే వైద్యుండు చికిత్సఁ బ్రోవఁగలఁడో • యేమందు రక్షించునో

యేవేల్పుల్ కృపఁజూతురో యనుచు ని • న్నింతైనఁ జింతింపఁడా
జీవశ్రాద్ధముఁ జేసికొన్న యతియున్ • శ్రీకాళ... 34

మ. దినముం జిత్తములో సువర్ణముఖరీ • తీర ప్రదేశామ్రకా
ననమధ్యోపల వేదికాగ్రమున నా • నందంబునం బంకజా
సననిష్ఠ న్నినుఁ జూడఁ గన్న నదియో • సౌఖ్యంబు లక్ష్మీవిలా
సిని మాయానటనల్ సుఖంబు లగునే • శ్రీకాళ... 35

శా. ఆలంచు న్మెడఁగట్టి దానికి నప • త్యశ్రేణిఁ గల్పించి త
ద్బాలవ్రాతము నిచ్చి పుచ్చుకొను సం • బంధంబుఁ గావించి యా
మాలర్మ్యంబున బాంధవం బనెడి ప్రే • మం గొందఱం ద్రిప్పఁగా
సీల న్సీలయమర్చిన ట్లొసఁగితో • శ్రీకాళ... 36

మ. తనువే నిత్యముగా నొసప్పు మదిలో • దాఁ జచ్చి జన్మింపకుం
డ సుపాయంబు ఘటింపు మీగతుల కేం • టన్నేర్పు లేకున్న లే
దని వాకిప్పుడె చెప్పు చేయఁగల కా • ర్యంబున్న సంసేవఁ జే
సి నినుం గాంచెదఁగాక కాలమున నో • శ్రీకాళ... 37

మ. పెనునాళ్లెల్ల మహాయుగంబు లొక భూ • పాలుండు ; చెల్లించె న
భ్యుదయాస్తాచలసంధి నాజ్ఞ నొకఁడా • యుష్మంతుఁడై వీరియ
భ్యుదయం బెవ్వరు చెప్పఁగా వినరొయు • ర్వ్యుల్మత్తులై యేలచ
చ్చెదరో రాజుల మంచు నక్కటకటా • శ్రీకాళ... 38

శా. రాజన్నంతనె పోవునా కృపయు ధ • ర్మం బాభిజాత్యంబు వి
ద్యాజాతక్షమ సత్యభాషణము వి • ద్వన్మైత్రి సంరక్షయున్
సౌజన్యంబు కృతం బెఱుంగుటయు వి • శ్వాసంబుగాకున్న దు
ర్బీజశ్రేష్ఠులుగాఁ గతంబుగలదే • శ్రీకాళ... 39

మ. మును నీచే నపవర్గరాజ్యపదవీ • మూర్ధాభిషేకంబు గాం
చిన పుణ్యాత్ములు నేను నొక్కరుఁడనో • చింతించి చూడంగ నె
ట్లనినం గీటఫణీంద్రపోతమదవే • దండోగ్రహింసా విచా
రినిఁ గాఁగా నినుఁ గానఁగాక మదిలో • శ్రీకాళ... 40

మ. భవదూనాశనభూషణాభరణము • ల్బద్ధోర్ధ్వచర్మంబు నా
టవికత్వాంబు వినీతంబులై భుజగముం • ఫాలాటవీచాయలన్

భవదుఃఖంబులఁ బాపు టొప్పఁ గొలంబో ◆ పాటించి కైవల్యమి
చ్చి వినోదించుట కేమికారణమయా ◆ శ్రీకాళ... 41

మ. ఆకాశస్థితిఁ బొందినం జెడదు మో ◆ హంబింతయుం బ్రహ్మప
ట్టము సిద్ధించిన నాసదీఱదు నిరా ◆ ఘాటోద్ధతిన్ సర్వలో
కములం గ్రుమ్మరఁగిన మానదిందుఁ గల సౌ ◆ ఖ్యంబొల్ల నీసేవఁ జే
సి మహాపాతకవారిరాశిఁ గడతున్ ◆ శ్రీకాళ... 42

మ. చనువారింగని యేడ్చువారు జముఁడా ◆ సత్యంబుగా వత్తుమే
మనుమానంబిఁక లేదు నమ్ముమని తా ◆ రానేర నారేవునన్
మునుఁగంబోవుచు బాసచేయుటసుమీ ◆ ముమ్మాటికిన్ జూడఁగా
చెనఁటుల్గానరు దీనిభావ మిదియో ◆ శ్రీకాళ... 43

మ. భవదుఃఖంబులు రాజకీటముల నేఁ ◆ బ్రార్థించినం బాయునే
భవదంఘ్రిస్తుతిచేతఁగాక విటస ◆ ద్బాలక్షుధాక్లేశదు
ష్టపిపాసార్తిని చూడ మేఁకమెడచం ◆ టందల్లి కారుణ్యదృ
ష్టివిశేషంబున నిచ్చుచంటబలెనో ◆ శ్రీకాళ... 44

మ. పవి పుష్పంబగు నగ్ని మంచగు నకూ ◆ పారంబు భూమీస్థలం
బవు శత్రుండతిమిత్రుఁడౌ విషము ది ◆ వ్యాహారమౌ నెన్నఁగా
నవనీమండలిలోపలన్ శివశివే ◆ త్యాభాషణోల్లాసికిన్
శివ నీనామము సర్వవశ్యకరమౌ ◆ శ్రీకాళ... 45

శా. లేవో కానలఁ గందమూలఫలముల్ ◆ లేవో గుహల్ తోయముల్
లేవో యేఱులఁ బల్లవాస్తరణముల్ ◆ లేవో సదా యాత్మలో
లేవో నీవు విరక్తుల న్మనుప జా ◆ లింబొంది భూపాలురన్
సేవల్ సేయఁగఁ బోదు రేలొకొ జనుల్ ◆ శ్రీకాళ... 46

మ. మనుజుఁడై పుట్టిన పుట్టులెన్ని గలవో ◆ మోహంబుచే నందుఁ జే
సినకర్మంబులప్రోవు లెన్ని గలవో ◆ చింతించినం గాన నీ
జననంబే తుదిగాఁ గన్నవాఁడ నిదియే ◆ చాలింపవే నిన్నుఁ గొ
ల్చినపుణ్యంబునకుం గృపారతుఁడవై ◆ శ్రీకాళ... 47

మ. తనువెందాఁక ధరిత్రినుండు నను నం ◆ దాఁక న్మహారోగదీ
పనదుఃఖాదులఁ బొందకుండ ననుకం ◆ పాదృష్టి వీక్షించి యా

వెనుక న్నీపదపద్మముల్ దలఁచుచు న్విశ్వప్రపంచంబుఁ బా
సినచిత్తంబున నుండఁజేయఁగదవే శ్రీకాళ... 48

మ. మలభూయిష్ఠమనోజధామము సుషుమ్నాద్వారమో యారుకుం
డలియో పాదకరాక్షియుగ్మములు షట్కంజంబులో మోముదా
జలజంబో నిటలంబు చంద్రకళయో సంగంబు యోగంబుగా
సిలిసేవింతురు కాంతలన్ భువిజనుల్ శ్రీకాళ... 49

మ. జలకంబుల్ రసము ల్ప్రసూనములు వాచాబంధము ల్వాద్యము
ల్కలశబ్దధ్వను లంచితాంబర మలంకారంబు దీప్తు ల్మేలిం
గులు నైవేద్యము మాధురీమహిమగాఁ గొల్తున్నినున్ భక్తిరం
జిలదివ్యార్చన గూర్చి నేర్చినక్రియన్ శ్రీకాళ ... 50

శా. ఏలీల న్నుతియింపవచ్చు నుపమోత్ప్రేక్షాధ్వనివ్యంగ్యశ
బ్దాలంకార విశేషభాష్యకల భవ్యంబైన నీరూపముం
జాలుం జాలుఁ గవిత్వము న్నిలుచునే సత్యంబు వర్ణించుచో
చీ! లజ్జింపరుగాక మాదృశకవుల్ శ్రీకాళ... 51

శా. పాలుం బువ్వయుఁ బెట్టెదం గుడువరా పాపన్న రాయన్న లే
లేలెమ్మన్న నరంటిపండ్లుఁ గొనితే లేకున్న నేనొల్లనం
చేలాలింపరె తల్లిదండ్రులపుడ క్కేతెంచి వాత్సల్య ల
క్ష్మీలీలావచనంబులం గుడుపరా శ్రీకాళ... 52

మ. కలలంచు న్శకునంబులంచు గ్రహయోగంబంచు సాముద్రికం
బులటంచుం దెవులంచు దిష్టమనుచు న్భూతంబులంచు న్విషాదు
లటంచు న్నిమిషార్ధజీవనములం దుంబ్రిత్తిఁ బుట్టించి యీ
సిలుగుల్ ప్రాణులకెన్ని చేసితివయా శ్రీకాళ... 53

మ. తలమీఁదం గుసుమప్రసాదమలికస్థానంబుపై భూతియున్
గళసీమంబున దండ నాసికతుద న్గంధప్రసారంబు లో
పలనైవేద్యముఁ జేర్చు నేమనుజుఁడా భక్తుండు నీకెప్పుడుం
జెలికాఁడై విహరించు రౌప్యగిరిపై శ్రీకాళ... 54

శా. ఆలుం బిడ్డలు మిత్రులున్ హితులు నిష్టార్థంబు లీనేర్తురే
వేళన్ వారి భజింపఁ జాలిపడ కా విఖ్యాత మోహంబునం

గాలంబెల్ల సుఖంబు నీకు నిక భ • క్తశ్రేణి రక్షింపకే
శ్రీ లెవ్వారికిఁ గూడఁబెట్టెదవయా • శ్రీకాళ.... 55

మ. సులభుల్మూర్ఖులు నుత్తమోత్తములు రా • జుల్గల్గి యేవేళన
న్నలఁతం బెట్టిరి నీపదాబ్జములఁ బా • యంజాల నేమిచ్చినం
గలధౌతాచలమేలు టంబునిధిలోఁ • గాపుండు టబ్జంబుపైఁ
జెలువొప్పన్సుఖియింపఁగాంచుట సుమీ • శ్రీకాళ... 56

మ. కలధౌతాద్రియు నస్థిమాలికయు గో • గంధర్వమున్బుఱ్ఱయుం
బులితోలుం భసితంబుఁ బాఁపతొడవు • ల్పోకుండఁ దోఁబుట్లకై
తొలి నేనారలకోడఁ బుట్టఁగల వా • దుర్లగ్గె మేలయ్యో నా
సిలువు ద్దారముచేసి కొం టెటుఁగియే • శ్రీకాళ... 57

మ. శ్రుతులభ్యాసము చేసి శాస్త్రగరిమ • ల్శోధించి తత్త్వంబులన్
మతినూహించి శరీర మస్థిరము బ్ర • హ్మంబెన్న సత్యంబుఁగా
చితి మంచున్ సభలన్ ప్రధానచనము • ల్చెప్పంగనేకాని ని
ర్జితచిత్తస్థిర సౌఖ్యముల్ దెలియరో • శ్రీకాళ... 58

మ. గతి నీవంచు భజించు వార లప • వర్గం బొందఁగా నేల సం
తతమున్ గూటికినై చరింపఁవిన లేదా • యాయురన్నంప్రియ
చ్ఛ్రుతియుంచు న్మొఱవెట్టఁగా శ్రుతులు సం • సారాంధకారాభిదూ
షిత దుర్మార్గులు గానఁగాంచఁ బడవో • శ్రీకాళ... 59

మ. రతిరాజుద్ధతిమీఱ నొక్కమఱిగో • రాజాశ్వ నిన్నొక్కఁబో
నతఁడాదర్పకు వేగనొత్తఁగవయుం • బాఁబోతునుం దాఁకియు
గ్రితఁ బోరాడఁగనున్న యన్నమిషలేఁ • గల్వాలె శోకానల
స్థితిపాలై మొఱవెట్టినన్ మనుపవే • శ్రీకాళ... 60

శా. అంతా సంశయమే శరీరఘటనం • బంతా విచారంబె లో
నంతా దుఃఖపరంపరాన్వితమె మే • నంతా భయభ్రాంతమే
యంతా నంత శరీరశోషణమె దు • ర్వ్యాపారమే దేహికిన్
జింతన్నిన్నుఁ దలంచి పొందరు నరుల్ • శ్రీకాళ... 61

శా. సంతోషించితిఁ జాలుఁజాలు రతిరా • జద్వారసౌఖ్యంబులన్
శాంతిం బొందితిఁ జాలుఁజాలు బహురా • జద్వారసౌఖ్యంబులన్

శాంతిం బొందెదఁ జూపు బ్రహ్మపదమున్ • సజ్ఞానసౌఖ్యంబుని
శ్చింతన్ శాంతుఁడ నౌదు నీకరుణచే • శ్రీకాళ... 62

శా. స్తోత్రం బన్యులఁ జేయనొల్లని వ్రత • స్థుల్వోలె వేసంబుతోఁ
బుత్రీపుత్రకళత్ర రక్షణకళా • బుద్ధిన్ నృపాలాధమున్
బాత్రంబంచు భజింపఁబోదు రివియు • న్భాగ్యంబెయవ్వారి చా
రిత్రం బెన్నఁడు మెచ్చనెంచ మదిలో • శ్రీకాళ... 63

మ. అకలంకస్థితినిల్పి నాదమను ఘం • టారావమున్ బిందు దీ
పకళాశ్రేణి వివేకసాధనములొ • ప్పన్బూని యానంద దా
పకదుర్గాటవిలో మనోమృగము గ • ర్వస్ఫూర్తి వారించు వా
రికిఁ గా నీపశుభోగబంధలతికల్ • శ్రీకాళ... 64

మ. ఒకయర్థంబును నిన్ను నే నడుగఁగా • నూహింప నేలైనఁబో
ముత్రైకసత్వంబులు నాకుఁ జెంద నివియే • మోయంటివా నాదుః
ఖ్వాకరు నైసర్గిక కృత్యమింతయుసుమీ • ప్రార్థించుటే కాదు కో
రికల న్నిన్నను గాన నాకు వశమా • శ్రీకాళ... 65

మ. శుకము ల్కింశుకపుష్పముల్గని ఫల • స్తోమంబటంచు న్సము
త్సుకతం జేరఁగఁబోవ నచ్చట మహా • దుఃఖంబు సిద్ధించుఁ గ
ర్మకళాభాషలకెల్లఁ బ్రాపులగు శా • స్త్రంబుల్విలోకించు వా
రికి నిత్యత్వమనీష దూరమగుచున్ • శ్రీకాళ... 66

మ. ఒకరింబంపి పదస్థులై బ్రతుకఁ దా • మొక్కొక్క రూహింతురే
లోకో తామెన్నఁడుఁ జావరో తమకుఁబో • వో సంపదల్ పుత్రమి
త్రకళత్రాదులతోడ నిత్యసుఖమం • దం గందురో యెన్నవా
రికి లేదో మృతి యెన్నఁడుం గటకటా • శ్రీకాళ... 67

శా. నీకారుణ్యముఁ గల్గినట్టినరుఁ డే • నీచాలయంబుం జొరం
డే కార్పణ్యపుమాటలాడ నరుగం • డెవ్వారితో వేషముల్
గైకోఁ డేమతము ల్భజింపఁ డిల నే • కష్టప్రకారంబులన్
జీకాకై చెడిపోఁడు జీవనదశన్ • శ్రీకాళ... 68

శా. జ్ఞాతుల్ ద్రోహులు వారు సేయు కపటే • ర్ష్యాదిక్రియాదోషముల్
మాతండ్రాన సహింపరాదు ప్రతిక • ర్మం బించుకేఁ జేయఁగాఁ
బోతే దోసముగాన మాని యతినై • పోఁగోరినన్ సర్వదా
చేతఃక్రోధము మానదెట్లు నడుతున్ • శ్రీకాళ... 69

మ. చదువుల్నేర్చిన పండితాధములు స్వే • చ్ఛాభాషణక్రీడలన్
వదరన్ సంశయభీకరాటవులఁ ద్రో • వల్దప్పి వర్తింపఁగా
మదనక్రోధకిరాతు లందుఁ గని భీ • మప్రౌఢిచేఁ దాఁకినం
జెదరుం జిత్తము చిత్తగింపఁగదవే • శ్రీకాళ .. 70

శా. రోసిం దేటిది రోఁత లేటివి మనో • రోగస్థుఁడై దేహి తాఁ
బూసిం దేటిది పూఁత లేటివి మదా • పూతంబు లీదేహముల్
మూసిం దేటిది మూఁత లేటివి సదా • మాయాతత్త్వమెఱింగి తాఁ
జేసిం దేటిది చేఁత లేటివి వృథా • శ్రీకాళ... 71

శా. శ్రీశైలేశు భజింతునో యభవుఁ గాం • చీనాథు సేవింతునో
కాళీవల్లభుఁ గొల్వఁబోదునొ మహా • కాళేశుఁ బూజింతునో
నాకీలం బెఱుకైన కరుణామూర్తిన్ • రక్షింపవే నీకృపా
శ్రీశృంగార విలాసహాసములచే • శ్రీకాళ... 72

మ. అయవారై చరియింపవచ్చుఁ దనపా • దాంభోజ తీర్థంబులన్
దయతోఁ గొమ్మనవచ్చు సేవకుల న • ర్థప్రాణదేహాదు ల
న్నియు నాసొమ్మనవచ్చుఁ గాని పరుల • న్నిందించి నిర్వాత్మని
ష్క్రియతం గానఁగరాదు పండితులకున్ • శ్రీకాళ... 73

శా. మాయాజాండకరండకోటిఁ బొడిగా • మర్దించిరో విక్రమం
జేయుం గాయజుఁ జంపిరో కపటుల • శ్రీమన్మహామాయఁ బాసిరో
యాయుష్మాభుజంగమృత్యువు ననా • యాసంబునన్ గెల్చిరో
శ్రేయోదాయకు లౌదు రెట్లు యితరుల్ • శ్రీకాళ... 74

మ. సిరిగాఁ జూడవిసంగ వాకొన్న దనూ • సంఘగ్రాస్వాద రోజం
డి విరిచ్చిం చెడ వేల జంతువుల నే • తత్క్రియ దలే పాతక
వ్యవహారంబులఁ జేయునే విరతికిన్ మా • యావిద్య చేఁ బ్రోద్భుల
చ్చి వినోదింపఁగ దీన నేమిఫలమౌ • శ్రీకాళ... 75

మ. వెనుకం జేసిన ఘోరదుర్దశలు భా • వింపంగ రోఁతయ్యెడున్
[illegible] న్ముందటవచ్చు దుర్మరణము • లీక్షింప భీతయ్యెడున్
నను నేఁ జూచియు నావిధుల్దలఁచియు • న్నాకే భయంబయ్యెడుం
జెనకుం జీఁకటి నాయెఁ గాలమునకున్ • శ్రీకాళ... 76

మ. పరిశీలించితి మంత్రతంత్రములు చె • ప్పన్వింటి సాంఖ్యాది యో
గరహస్యంబులు వేదశాస్త్రములు వ • ర్ణించితిన్ శంకవో
దరయం గుమ్మడికాయలోని యవగిం • జంతైన నమ్మించి సు
స్థిరవిజ్ఞానము త్రోవఁ జెప్పఁగదవే • శ్రీకాళ .. 77

మ. మొదలం జేసినవారి ధర్మములు ని • ర్మూలంబుగాఁ జేసి దు
ర్మదులై యిప్పుడు వారధర్మగుణులొన • ర్పం దమ్ము దైవంబు న
వ్వదె తా మున్న దురాత్ములెల్లఁ దమతో • వం బోవరే యేలచే
సెదరో మీఁదుఁ దలంచి చూడ కథముల్ • శ్రీకాళ... 78

శా. కానంతైనసుఖం బొనర్చునొ మన • శ్శాంతంబు లీడేర్చునో
వీసంబైనను వెంటవచ్చునొ జగ • ద్విఖ్యాతిఁ గావించునో
దోసంబు ల్చెడఁ బాపునో వలసినం • దోడ్తో మిముం జూపునో
ఛీ! సంసారదురాశయే లుడుపవో • శ్రీకాళ... 79

మ. ఒకపూఁటించుక కూడు తక్కువగునే • నోర్వంగ లేఁ డెండకో
పక నీడ న్వెదకుం జలిం జడిసి కుం • పట్లొత్తుకోఁ జూచు వా
నకు నిండ్లిండ్లును దూఱు నీతనువు దీ • నన్వచ్చు సౌఖ్యంబులో
సి కడాసింపరు గాక మర్త్యులకటా • శ్రీకాళ... 80

శా. కేదారాదిసమస్తతీర్థములు కో • ర్మిం జూడఁబో నేటికిన్
గాదా ముంగిలి వారణాసి కడుపే • కైలాసశైలంబు మీ
పాదధ్యానము సంభవించునపుడే • భావింప నజ్ఞానల
క్ష్మీదారిద్ర్యులు గారె లోకులకటా • శ్రీకాళ... 81

మ. తమకంబొప్పఁ బరాంగనాజన పర • ద్రవ్యంబులన్ ముచ్చిలం
గ మహోద్యోగము సేయు నెమ్మనము దొం • గం బట్టి వైరాగ్యపా
శములం జుట్టి బిగించి నీదుచరణ • స్తంభంబునన్ గట్టివై
చి ముదం బెప్పుడుఁ గల్గఁ జేయఁగదవే • శ్రీకాళ... 82

శా. వేషం బిట్టిఁగ రాముగాని భువిలో • విద్యాంశులం జేయనే
లా ధీచాతురిఁ జేసెఁ జేసినగులా • మ•పాతనే పోక త్తు
ద్బాధాదుల్ కలిగింపనేల యదిక్ర • త్యంబైన దుర్మార్గులం
జీ! ధాత్రీశులఁ జేయనేటికకటా • శ్రీకాళ... 83

మ. పుడమి న్నిన్నొకబిల్వపత్రమునఁ నేఁ • బూజించి పుణ్యంబునున్
బడయన్నేరక పెక్కుదైవములకున్ • బప్పుల్ ప్రసాదంబులుం
గుడముల్ దోసెలు సారెసత్తులడుకుల్ • గుగ్గిళ్లునుం బెట్టుచుం
జెడి యెందుం గొఱగాక పోదురకటా • శ్రీకాళ... 84

శా. విత్తజ్ఞానము పాదు చిత్తము భవం • బీశంబు రక్తాంబువుల్
శుక్లాంబుల్ తదంకురం బనృతముల్ • మాయాకులత్వంబు దు
ర్వృత్తుల్ పువ్వులు పండ్లు మన్మథముఖా • పఖ్యాతదోషంబులుం
జిత్తాభ్యున్నతనింబభూజమునకున్ • శ్రీకాళ... 85

శా. నీపైఁ గావ్యము చెప్పుచున్న యతఁడు • న్నీ పద్యముల్ వ్రాసియి
మ్మాపాఠం బొనరింతునన్న యతఁడున్ • మంజుప్రబంధంబు ని
ష్ఠాపూర్తిం బఠియించుచున్న యతఁడున్ • సద్బాంధవుల్ గాఁక చీ
చీ వృష్టాగతబాంధవంబు నిజమా • శ్రీకాళ... 86

శా. సంపద్గర్వముఁ బాఱఁదోలి రిపులన్ • శంకించి యాకాంక్షలన్
దంపుల్వెట్టి కళంకము ల్వఱికి బం • ధక్లేశదోషంబులం
జంపుల్సేసి వయోవిలాసములు సం • క్షేపించి భూతంబులం
జెంపల్వేయక నిన్నుఁ గానఁ గనునా • శ్రీకాళ... 87

శా. రాజశ్రేణికి దాసులై సిరులఁ గో • రం జేరఁగా సౌఖ్యమో
యీజన్మంబు తరింపఁ జేయఁగల మీ • మ్మత్రోద్ధు సేవించు ని
ర్వ్యాజాచారవు సౌఖ్యమో తెలియ లే • రౌ మానవుల్ పామరా
జీజాతాతి మదాంధబుద్ధు లగుచున్ • శ్రీకాళ... 88

శా. నిన్నుం జూడరొ మొన్నఁ జూడరొ జనుల్ • నిత్యంబుఁ జావంగ నా
పన్నుల్ గన్నిధాన మయ్యెడి ధన • భ్రాంతి న్వసర్జింప లే
కున్నా రెన్నఁడు నిన్నుఁ గందు రిఁక మ • ర్త్యుల్ గొల్వరే మానిను
న్విన్నం బోవరె ప్రేతకుంభునెడలన్ • శ్రీకాళ... 89

శా. ఎన్నే తేజి గుఱ్ఱములు దప్పెటలు బూ ♦ ది గ్గ కాలకూటంబు చే
గిన్నె బ్రహ్మకపాలముగ్ర మగు భో ♦ గి కంఠహారంబు మే
ల్మి న్నీలాగున నుంటయుం దెలిసియు ♦ న్నీపాదపద్మంబు చే
ర్చె న్నారాయణుఁ డెట్లు మానసుఁడవా ♦ శ్రీకాళ... 90

శా. ద్వారద్వారములందుఁ గంపెకిఁ బడన్ ♦ వాకిండ్లు దండంబులన్
ద్రోరంతస్థలి బగ్గనం బొడుచుచుం ♦ దుర్భాషలాడన్ మదిన్
వారిం బ్రార్థనచేసి రాజులకు నే ♦ వర్తింపఁగాఁ బోరు ల
క్ష్మీ రాజ్యంబును గోరి నీ పరిజనుల్ ♦ శ్రీకాళ... 91

శా. ఊరూరం జనులెల్ల భిక్ష మిడరో ♦ యుండంగ గుహల్ గల్గవో
చీరానీకము వీధులం దొరకదో ♦ శీతామృతస్వచ్ఛవాః
పూరం బేఱులఁ బాఱదో తపసులం ♦ బ్రోవంగ నీవోపవో
చేరం బోవుదు రేల రాజుల జనుల్ ♦ శ్రీకాళ.. 92

మ. దయసేయుండని గొంత కాలము మఱి ని ♦ త్యంబు న్నసుం గొల్చుచున్
నియమం బెంతొ ఫలంబు సంతతియ కాదా ♦ నీవి యుపిండేంతొ యెం
తయు కాఁ జూప్పటికిం దళం బకోసబు ♦ ద్ధిం జూడ నేలబ్బు స
త్క్రియల న్నిన్ను భజింప కిష్టసుఖముల్ ♦ శ్రీకాళ... 93

శా. ఆకాశం బదియించు తారకముగా ♦ నాత్మాభిప్రాయ సత్రపా
కారోంకారమకారయుక్త మగుమో ♦ కారాభిధానంబు చె
న్నారు న్వర్ణము నంగ దీప్తమహిమచే ♦ నానాదబిందుల్ సుఖ
శ్రీ రంజిల్లఁ గడంగ నీవ దెసనుండా ♦ శ్రీకాళ... 94

శా. నీ భక్తు ల్పదివేలభంగుల నిను ♦ సేవింపుచున్ వేడఁగా
లోభం బేటికి వారికోర్కులు కృపా ♦ లుత్వంబునం దీర్పరా
దా భవ్యంబు దలంచి చూడు పరమా ♦ ర్థం బిచ్చి పొమ్మన్న నీ
శ్రీభాండారములోఁ గొఱంతపడునా ♦ శ్రీకాళ... 95

మ. మొదలం భక్తుల కిచ్చినాఁడవు గదా ♦ మోక్షంబు నేఁ డేమయా
ముదియంగా ముదియంగఁ బుట్టె ఘనమౌ ♦ మోహంబు లోభంబున
న్వదలంజాలను కృపం దలంప వకటా ♦ న్యాత్మత్వముందు విన్నాతర్కగో
ల్పి దినంబు న్నొత్తిఁ బెట్టఁగాఁ గటకటా ♦ శ్రీకాళ...

శా. కాలద్వారకవాటబంధనము దు ♦ ష్కాలప్రమాణక్రియా
లోలాజాలకచిత్రగుప్తముఖవ ♦ ల్మీకోగ్రజిహ్వావ్యథా
వ్యాళవ్యాళవిరోధి మృత్యుముఖదం ♦ ష్ట్రాహార్యవజ్రంబు ది
క్చేలాలంకృత నీదునామ మరియున్ ♦ శ్రీకాళ... 97

మ. పదివేలైనను లోకకంటకులచేఁ ♦ బ్రార్థించి సౌఖ్యంబు సా
మదికిం బథ్యముగాదు సర్వజనులన్ ♦ మధ్యస్థుఁడై సత్యదా
నదయాయుక్తులరాజు సోఁకనగు మ ♦ న్న స్వామినీయట్ల జా
చిదినంబు న్మదమొందుచుం గడపటన్ ♦ శ్రీకాళ... 98

శా. కాలెల్ తల్లియుఁ దండ్రియు న్మతియుఁ బె ♦ ద్దల్సెప్పఁగా జూడరో
భీతిం బొందఁగనేల చావునకుఁగాఁ ♦ బెండ్లాము బిడ్డల్ హితా
రాత్రంబు న్మలపింప జంతువులకున్ ♦ స్వాలాయమై యుండఁగా
జేతోవీథి నరుండు సిగ్గులుడఁడో ♦ శ్రీకాళ... 99

శా. జాతుల్సెప్పుట సేవసేయుట మృషల్ ♦ సంధించు టన్యాయవి
ఖ్యాతింబొందుట కొండెకాఁడవుట హిం ♦ సారంభకుండౌట మి
థ్యాతాత్పర్యములాడుటన్నియుఁ బర ♦ ద్రవ్యంబు నాశించియా
శ్రీ తానెన్నియుగంబు లుండఁగలదో ♦ శ్రీకాళ... 100

మ. చెడుగుల్ కొందఱు కూడి చేయఁగఁ బనుల్ ♦ చీకట్లు దూటంగఁ బా
ల్పడితింగాని చరింపరాని నిను నా ♦ ల్గంజాలుఁ బోమ్మంచు ని
క్కడలందొప్పినఁ జూపపట్టుకొను నే ♦ వేలాడుదుం గోర్కెఁ గో
రెడియర్థంబులు నాకు నేఁ గలుగవో ♦ శ్రీకాళ... 101

మ. భసితోద్ధూళనధూసరాంగులు జటా ♦ భారోత్తమాంగుల్ తపో
వ్యసనుల్ సాధితపంచవర్ణరసనుల్ ♦ వైరాగ్యవంతుల్ నితాం
తసుఖస్వాంతులు సత్యభాషణసము ♦ ద్యద్రత్నరుద్రాక్షరా
జిసమేతుల్ తుదనీశ్వరైనఁ గొలుతున్ ♦ శ్రీకాళ... 102

మ. జలజశ్రీగల మంచినీళ్ళు గలవా ♦ చట్రాతిలో బాపురే
వెలివాడ న్మతిబ్రాపనిల్లు గలదా ♦ వేసాలుగా నక్కటా
నలి నాకేందుగుణంబు లెంచిమదిలో ♦ నన్నేమికోయంగన్
చెలువంబైన గుణంబు లెంచుకొనవే ♦ శ్రీకాళ... 103

మ. గడియల్ రెంటనొ మూటనో గడియకో ◆ కాదేని నేఁడెల్లియో
కడనేఁడాదినొ యెన్నఁడో యెఱుఁగ మీ ◆ కాయంబు లీభూమిపైఁ
బడఁగా నున్నవి ధర్మమార్గ మొక ◆ టిం బాటింపరీ మానవుల్
చెడుగుల్ నీపదభక్తియుం దెలియరో ◆ శ్రీకాళ... 104

మ. క్షితిలో దొడ్డతురంగసామజము లే ◆ చిత్రమ్ము లాందోళికా
తతు లేలెక్క విలాసినీ జనుల వ ◆ స్త్రశ్రీ విభూషాకళా
పతనూజాదిక మేమిదుర్లభము నీ ◆ పాదమ్ము లర్చించుచో
జితపంకేరుహపాదపద్మయుగళా ◆ శ్రీకాళ... 105

మ. సలిలమ్ముల్ జలుకం బ్రసూన మొకపు ◆ ష్పమ్మున్ భవన్మౌళి ని
శ్చలభక్తిం బ్రతిపత్తిఁ జేసి నరుఁడు పూ ◆ జల్సేయఁగా ధన్యుఁడౌ
నిలఁ గంగానదిఁ జంద్రఖండమును దా ◆ నిం ముందు దిగ్గాంచు నీ
చెలువం బంతయు నీమహత్త్వమిదిగా ◆ శ్రీకాళ... 106

మ. తమనేత్రద్యుతిఁ దామె చూడ సుఖమై ◆ తాదాత్మ్యముం గూర్పఁగా
విమలమ్ముల్ కమలాభము ల్ఘనకలస ◆ ద్దివ్యమ్ము లాలాస్యముల్
సుమనోబాణజయప్రదమ్ము లనుచు ◆ న్జూచున్ జనం బూని హా
రిమృగాక్షీనివహమ్ము కన్నుఁగవలన్ ◆ శ్రీకాళ... 107

మ. పటవద్రజ్జుభుజంగవద్రజతవి ◆ భ్రాంతిస్ఫురచ్ఛుక్తివ
ద్ఘటవచ్చంద్రశిలాజపాకుసుమరు ◆ క్సాంగత్యవత్తం చు వా
క్పటిమల్ నేర్తురు చిత్సుఖం బనుభవిం ◆ పన్ లేక దుర్మేధసుల్
చిటుకన్నం దలపోయఁజూతు రధముల్ ◆ శ్రీకాళ... 108

మ. నిను నిందించిన దక్షుపైఁ దెగవొ వా ◆ ణీనాథు శాసింపవో
చనునా నీపదపద్మసేవకులఁ దు ◆ చ్ఛం బాడు దుర్మార్గునిన్
బెనుపన్నీకును నీదుభక్తతతికిన్ ◆ భేదంబు గానంగవ
చ్చెనొ లేకుండిన నూరకుండఁగలవా ◆ శ్రీకాళ... 109

మ. కరిదైత్యుం బొరిగొన్న శూలము కర ◆ గ్రస్తంబు గాదో రతీ
శ్వరుని న్గాల్చినఫాలలోచన శిఖా ◆ వర్గంబు చల్లారెనో
పరనిందాపరుల న్వధింప విదియున్ ◆ భావ్యంబె వా రేమిచే
సిరి నీకు న్బరమోపకార మరయన్ ◆ శ్రీకాళ... 110

మ. దురముస్దుర్గము రాయగౌరవము మఱిన్ ◆ దొంగిర్కము న్నవ్యమున్
నరనాథాశ్రిమ మోడబేరమును బె ◆ న్మంత్రింబు సిద్ధించినన్
అరయన్ దొడ్డఫలంబుగల్గు నదిగా ◆ కా కార్యమేతప్పినన్
సిరియుం బోవును బ్రాణహానియు నగున్ ◆ శ్రీకాళ ... 111

మ. తనయుం గాంచి ధనంబు వాడి దివిజ ◆ స్థానంబు గట్టించి వి
ప్రుల కుద్వాహముజేసి సత్కృతికిఁ బా ◆ త్రుండై తటాకంబునే
ర్పునఁ ద్రవ్వించి వనంబువెట్టి మననీ ◆ పోలేఁడు నీసేవఁజే
సిన పుణ్యాత్ముఁడు పోవులోకమునకున్ ◆ శ్రీకాళ 112

మ. క్షితినాథోత్తమ సత్కవీశ్వరుఁడు వ ◆ చ్చెన్ మిమ్ముఁ జూడంగా
నతఁ డేమేటి కవిత్వవైఖరిని న ◆ ద్యఃకావ్యనిర్మాత త
త్ప్రతిభల్మంచివి తిట్టుపద్యములు చె ◆ ప్పం డాఁ డైనన్ మముం
గ్రితమేచూచెను బొమ్మటందు రథముల్ ◆ శ్రీకాళ... 113

శా. నీకుంగాని కవిత్వ మెవ్వరికి నే ◆ నీనంచు మీఁ దెత్తితిన్
జేకొంటిం బిరుదంబు కంకణము ముం ◆ జేఁగట్టితిం బట్టితిన్
లోకుల్ మెచ్చ వ్రతంబునాతనుపుకీ ◆ లున్ నేర్పులుంగావు చీ
చీ కాల్పంబులకీతి దప్పెడుఁ జుమీ ◆ శ్రీకాళ... 114

శా. నిచ్చల్ నిన్నుభజించి చిన్మయమహా ◆ నిర్వాణపీఠంబుపై
రచ్చల్సేయక యార్జవంబు కుజన ◆ వ్రాతంబుచేఁ గ్రాఁగి భూ
భృచ్చండాలురఁగొల్చి వారుదనుఁగో ◆ పింపంబుధుండార్తుఁడై
చిచ్చారం జమురెల్లఁ జల్లుకొనునో ◆ శ్రీకాళ ... 115

శా. దంతంబు ల్పడనప్పుడే తనువునం ◆ దారూఢి యున్నప్పుడే
కాంతాసంఘము రోయనప్పుడె జరా ◆ క్రాంతంబు గానప్పుడే
వింత ల్మేనఁ జరింపనప్పుడె కురు ◆ ల్వెల్వెల్లఁ గానప్పుడే
చింతింప న్వలె నీపదాంబుజములన్ ◆ శ్రీకాళహస్తీశ్వరా 116

శ్రీకాళహస్తీశ్వరశతకము

సంపూర్ణము.

శ్రీరస్తు.

సీతాపతిశతకము.

శా. శ్రీమద్భూమిసుతామనోహర దశ • గ్రీవాది నక్తంచర
స్తోమారణ్యకుఠార సర్వవిబుధ • స్తోత్రైకసత్పాత్ర వి
శ్వామిత్ర క్రతువిఘ్నకృద్దనుజతీ • వ్రక్షేమ సంహారదే
వా మాంపాహియటంచు సంతతము ని • న్వర్ణింతు సీతాపతీ॥ 1
శా. కళ్యాణప్రద సచ్చరిత్ర మునిహృ • త్కంజాతసంచార కౌ
సల్యాగర్భసుధాబ్ధిశీతకర పా • షాణ స్వరూపయుతా
హల్యాశాపవిదూర సేవకనికా • యాధార రక్షింపవే
కళ్యాణాచల చాపసన్నుత నమ • స్కారంబు సీతాపతీ. 2
శా. లీలామానుషదేహ ఘోరరణకే • ళీసంతతోత్సాహ ది
క్పాలవ్రాతకిరీట సంఘటిత శుం • భద్దివ్యరత్న ప్రభా
జాలాలంకృత పాదవారిరుహ సం • సారౌఘ గాఢస్ఫుర
త్కాలాంభోధరగంధవాహ హత • దైత్యవ్యూహ సీతాపతీ. 3
మ. పురుహూతోపలనీలగాత్ర వికచాం • భోజస్ఫురన్నేత్ర ని
ర్జరసందోహవిరోధియాతుకుల దు • ర్వారాటవీ వీతిహో
త్ర రతీశప్రతిపక్షముఖ్యమరబృం • దస్తుత్యచారిత్ర వా
నరనాథాత్మజమిత్ర నీకిదె నమ • స్కారంబు సీతాపతీ. 4
మ. ప్రమదంబొప్పఁగ నీశుభాకృతిని హృ • త్పద్మస్ఫురద్రత్న పీ
ఠమునందుంచి నిరంతరంబు మదభీ • ష్టప్రాప్తిఁ బూనన్లు సా
త్కుసుమజాలంబులఁ బూజసేసెదను గై • కో వేదకూపాంధ్ర దై
త్యమదోద్రేక హరోగ్రసాయకసమూ • శ్రీరామ సీతాపతీ. 5
మ. తమినా నేర్చు తెలుంగు తేటపడ సం • దంబొప్పఁగా కావ్యసూ
క్తములన్ బొందికఁగూర్చి నీకొసగెదన్ • మత్తేభశార్దూలవృ

త్రమ్మలింపారెడు పుష్పమాలికల చం • దంబొప్పంగాఁ గాన్క నే
య్యామునన్ గైకొని ప్రోవుమీపలుకుతో • డైవేగ సీతాపతీ. 6

మ. పదసంధుల్ గణవృత్తభేదవిరతి • ప్రాసాదులూహించియున్
బదపద్యంబులు చెప్పఁజొప్పడుఁగ నీ • పాదాంబుజధ్యాన మా
స్పదమున్ జేసి రచించెదన్ శతకమూ • చంద్రార్కమై ధాత్రిం
బాదవంజేసియుఁ జిత్తగింపు కృపఁ గాం • పొందంగ సీతాపతీ. 7

మ. పరుసంబించుక సోఁకలోహమపుడే • బంగారమైనట్లు నీ
వర కళ్యాణగుణస్తవంబగుటనే • వాక్రుచ్చ శబ్దంబులం
దరయందప్పులు గల్గియున్న నవి యో • గ్యంబౌచు నెల్లప్పుడున్
ధరఁ జెన్నొందును గాక భక్తజనహృ • ద్యంబౌను సీతాపతీ. 8

శా. కన్యావిక్రయులై ధనంబున కపే • క్షించెంచి లోకంబునం
దన్యాయం బొడిగట్టుకోఁదలఁచి దు • ర్వ్యాపారులూహింపసా
మాన్యప్రాభవ మిచ్చియుంచిరకటా • మర్త్యాళి శిక్షింపలే
రన్యుల్ నీవునహించి యుండుటకు చో • ద్యంబయ్యె సీతాపతీ. 9

మ. తనయుల్ గల్గినఁ గల్గుసద్గతులు త • థ్యంబంచుఁ బుత్రార్థులై
మనుజన్ముల్ మదిఁగోరియుందు రిపుడీ • మూర్ఖాళి సత్కన్యకా
జననంబైనను విక్రయించెద మభీ • ష్టప్రాప్తిగా ద్రవ్యమా
ర్జనఁగావించెదమంచు నెంతురిదిమే • రా చూడ సీతాపతీ. 10

మ. అఘుల్ తొల్లిజగత్ప్రసిద్ధముగు క • న్యాదానసత్పుణ్యమం
దనురక్తిం ధరజేయుచుండి రిపుడ • ర్థాపేక్షచే దుష్కృతం
బనిడెందమ్మున లేక యాత్మభవక • న్యావిక్రయోల్లాసులై
మనుదుర్మార్గులశిక్షసేయ విధిధ • ర్మంబౌనె సీతాపతీ. 11

శా. పాపంబుల్ దరుచయ్యె సజ్జనుల ప్రా • బల్యంబు లేదయ్యె దు
ర్వ్యాపారాభిరతుల్ ధరన్ బొసిర • న్యాయంబు హెచ్చయ్యె నీ
వేపాలింపకయున్న నెవ్వరికి ను • ర్వీందీనున్ బ్రోచునా
రాపన్నావన ప్రోవవేతడవుసే • యంవద్దు సీతాపతీ. 12

మ. తలిదండ్రుల్ సుతులన్నదమ్ములు కళ • త్రంబంచు నేవేళ మా
ర్త్యులు భ్రాంతిని జెంది నిన్ మఱచి ప్రా • ప్త సంపత్తురయ్యో యముం

డంగకన్ బాహులఁ బెట్టగా నవ్వుదు దా • యుక్వచ్చి వారింపఁగాఁ
గలరా వారెవరైన పట్టిభ్రమయాఁ • గాఁజూడ సీతాపతీ. 13

మ. బలుపై తోఁచ నసాధ్యమైనపని నీ • పైఁ బెట్టఁగా లేదు నీ
వరకాస్సైన ధనంబులో వ్యయము నే • యన్వర్దు నాకార్యమి
వ్వరితోనైనను జెప్పు సేయమనదే • చ వాగ్వ్యంబాటకే
జలుపన్ జొచ్చెద వెట్లొసాగెదవు మో • దుంబింక సీతాపతీ. 14

మ. బలుపై తోఁచెనొ లేక నాదురితముల్ • పాటించి చూడన్ మదిన్
వెలిపైయుండెనొ వేళగాగొమది నీ • వేదిక్కుగా నమ్మి నే
దెలుగన్ లేదుకొ యేమికారణము నా • దీనత్వమున్ బాపవీ
వలుకైన న్వనజాసనప్రముఖ దే • వస్తుత్య సీతాపతీ. 15

మ. ధరఁ జేసిన ఘోరపాపములనం • తం బొందఁగాఁ జేయదే
వరనికన్నను లేరు వేరొకరు గీ • ర్వాణాళిలో నన్ను నా
దరణన్ దండధరోగ్రకింకరులచే • తం జిక్కఁగానీక నీ
చరణాబ్జంబుల చెంతఁ జేర్పుము నమ • స్కారంబు సీతాపతీ. 16

మ. ధర్గపై బట్టకుఁ బొట్టకే పరకరి చెం • తం జేరి యాచింపుచున్
దిరుగన్ జేయకు రోగవేదనలనా • ర్తిన్ బొంతగా నీయకీ
వరముల్ నాకిహమం దొసంగి పిదపన్ • వాత్సల్యమొప్పన్ భవ
చ్చరణాబ్జంబులు చూపు నమ్మితి నమ • స్కారంబు సీతాపతీ. 17

మ. వలదన్నన్ వెనువెంటనే దిరుగుచున్ • వారేమి వంచించి న్
దలవంపై మదిగుంది పొట్టకొఱకై • తప్పొప్పులొప్పన్ సిరుల్
గలవారిం బతిమాలుచున్ దిరిగితిం • గష్టాత్ములైనట్టి బి
దలఁ బుట్టింపఁగ నేల ధాత పనిలే • దా వేర సీతాపతీ. 18

మ. అడవుల్ దిమ్మరవచ్చు కాల్నడను రే • లందు, న్నదిందాల్మి చే
మడుకైనన్ జొరవచ్చు బెబ్బులులదా • మొండొంటితో బోరుచో
నడుమన్ల్లన్గవచ్చు దిట్టముగ నె • న్నన్ గిట్టిదా లేమిచేఁ
గడగండ్లం బడరాదు మర్త్యులకు లో • కంబందు సీతాపతీ. 19

మ. సొగసౌ వేలుపుఁ జేనిజా నిగనిగల్ • జూపట్టు నెమ్మేనితో
నగవొప్పారెడు ముద్దునెమ్మొగముతో • నాడెంపుహొంబట్టుశా

ల్జిగి మేసన్ వశేవాటుతో పుడమిం దూ • లింగూడి తమ్ముండు గొ
ల్వఁగ నీవెం్వ డువచ్చి నిర్చెదవు మా్తి • లందండిరి సీతాపతీ. 20

మ. అడవుల్ దిర్రిమ్మరఁబోతివో, గదుసులో • న్పారక్కసుల్ మాయలన్
బాడకట్టం దెగటార్చ జేగితివో నే • డ్వెల్ మీఱఁగా భక్తు తె
క్కడనిన్నా చినవారిచే మునలచే • కేచిక్కితో కాకయే
క్కడనున్నా వదియేమిం కిల్వబలుకం • గారాదె సీతాపతీ. 21

మ. దరిజేర్పంగలవాఁడ వీవనికదా • త్రైలోక్యములం దౌ్రపదీ
తరుణీరత్నము మత్తసింధురము పం • చాస్యాంబుధిన్ మున్గు నై
మొఱపెట్టం గరుణించివాఁడ వనుటల్ • ముఖ్యంబుగా నమ్మి నీ
చరణాబ్జంబుల చెంతఁ జేరితి నను • న్సాకంబు సీతాపతీ. 22

మ. అడవింగూరలుగా యొలుందిని యనే • కాబ్దంబులన్ సృష్టిచే
బెడిదంపుం దపమాచరించి నిరు పెం • పింపన్ సమర్థుండఁగా
నడి యూసంబడియుంటిఁ బో్రియమని, కా • దన్నన్ నరేకాని, చొ
ప్పడ నీమీఁద భవత్ప్రతిజ్ఞ యని నే • భావింతు సీతాపతీ. 23

శా. గోటుల్ త్రుటుగవచ్చు నట్టిపని కై కొం • డంతగాఁజేసె దీ
పాటింకన్ వనునీకు మోపిన నొప • ర్పన్నేని మున్ జేటము
న్నీటుం గొండలు దేల్చు కన్న బలు వే • నే వేఁడు కార్యంబు నా
మాటన్న స్వవశ్యై కుదింత తెలిపె • నత్యర్థంబు సీతాపతీ. 24

మ. ధరపైబట్టువుఁ బొట్టకై యొకని వెం • తంజేరి యాచింపుచుం
దిరుగం జేసితి వింకెపద్దతిని వెం • దే మార్గమైన నా
కెఱుఁగం జెప్పక పోతి వీవఱకయో ! • యేమందు నాకర్మమో
కరుణే లేదో మొఱాలకింపవు వరా • కాయింత సీతాపతీ. 25

శా. సిన్నన్నాళ్లని నేఁడుకొండెదవొ తో • నేడెల్లఁగాఁబోదు తే
రెవ్వన్ దీనశరణ్యు లెవ్వరిల నీ • యారేడు లోకంబులం
దన్నా ! యెన్నటికింక దుర్దశలఁ బా • యంబో్రిదియున్నన్ను నం
పన్నుం జేసెద వేమొ తోఁచదిఁకఁ దె • ల్పవా్రిదె సీతాపతీ. 26

శా. కాయల్పండ్లును మొక్కకాన లిరువు • ల్గాంభీర్యవేషాను ను
ల్లాయంబో యిది బాలుకో్రతిటు మె • ట్లుంగె ప్రాకానులం

ఖాయంబౌలని మూర్ఖవారలను జే • పట్టంగనేలాక, ము
న్నేయంబౌలికి వారలింతటివనుల్ • చింతింప సీతాపతీ. 27

మ. తనయుల్సోదరులాప్తబంధులు సమ • స్తంబైన వారుండియుం
దనయంబాల్పడు కర్మమెవ్వరయినం • దప్పింపఁగాలేరు; కా
ర్యాంధుల్పాండవులుండి యాద్రుపదక • న్యారత్న మానిందు కో
ల్వనఁ బ్రత్యర్థులచేత సిగ్గుపడు గో • ల్పోలేదె సీతాపతీ. 28

మ. అడుగం బోవుటకన్న లాఘవము క • న్యాదానముం బోలి చా
ప్పడ దానం బనృతంబుకన్న ఘనపా • పం బర్థియాచించిన
న్నడిదానిచ్చుటకన్నఁ గీర్తియును నె • వ్వల్పొందుకన్న న్వాశ
ల్పడమిన్నేపు తలంపనీకు సరివే • ల్పుల్లేరు సీతాపతీ. 29

మ. ఎలమిందుర్జనుఁ డున్న చోటెఱిఁగి తా • మే తెంతురెంతే దురా
త్మలు పొందొల్లరు సజ్జనోత్తమునితో • ముఖ్యంబుగా ధాత్రి నీఁ
గలు దుర్గంధయుతప్రదేశమున కే • గంజూచునేగాక సొం
పలరం గస్తురి చెంత కేల చనుయో • గ్యంబెంచి సీతాపతీ. 30

మ. అవివేకేమి యెఱుంగు సజ్జనుని మ • ర్యాదల్ రసజ్ఞుంబలె
న్నవిపద్యోగ్యమృత శాకసూప మధురా • పూపాది సద్వస్తు యో
గవిచారమ్మబది జిహ్వకే తెలియుఁగా • క నెద్దుకెట్లబ్బునా
చవిఁదానెంతయుఁ గూడియుండినను గా • సంతైన సీతాపతీ. 31

మ. జగముగ్బ్బచెడు పోత్రివై ననిను ని • చ్చల్గొల్చు నేనిట్లు నీ
చగతివ్వట్టఁ బోట్టకై యొకరి పం • చం జేరఁగా నైతి నే
నుఁగుపై నెక్కియు దిడ్డిదూరెడుగతి • న్నమ్మాత్రటికాగొప్ప కో
ద్దిగణింపన్బనిలేదు నాకిఁకను నీ • దేకాని సీతాపతీ. 32

మ. తురగస్యందన గంధసింధురభట • స్తోమాతిదివ్యాంబ రా
భరణామూల్య సువస్తుసంపదలపై • భ్రాంతుల్దలంప న్భవ
చ్చరణాంభోరుహ చింతనామృత రసా • స్వాదోల్లసచ్ఛ్రీపరం
పరచేనొప్పెడు పుణ్యశాలికిఁ దృణ • ప్రాయంబు సీతాపతీ 33

మ. అరవిందాననుఁ డాదిగాఁగఁ దృణప • ర్యంతంబు నీవైభవ
త్కరుణాపాంగ విలోకంబునను లో • కంబు లమింబోర్చు నే

ర్వరివై యుండియు నన్ను మాత్ర మకటా • రక్షింపవేవా! యనా
దరణం బాచిన బ్రోచువా రెవరు భ • క్తత్రాణ సీతాపతీ 34

శా. చోరవ్రాతసమూహచో రిపుజన • స్తోమంబు బాధించుచో
ఘోరంబౌ గ్రహచారదోషములపై • గొన్నట్టిచో భీతిచే
శ్రీరామాయని పల్కుమాత్రమున నా • ర్తింబాసి పుణ్యాత్ముఁడై
చేరుంమోక్షము దండహస్తుని బురి • జేరండు సీతాపతీ. 35

శా. లేములొందినవేళ రోగములు జా • లింబెట్టుచో ఘోరసం
గ్రామంబౌ తతి సర్పవృశ్చిక మహో • గ్రవ్యాఘ్రభల్లూకము
ల్సామీప్యంబగునప్పు డొంటిని పిశా • చవ్రాతముల్ గ్రన్న నీ
నామోచ్చారణగాదె మానవులకె • న్నన్ దిక్కు సీతాపతీ 36

మ. ఒకమాఱించుక సేవ నీవిభుల నా • మోచ్చారణాసక్తతా
పకలంకాత్ముల ఘోరదుష్కృత సమూ • హంబెల్ల వేగంబె శా
పికలై పోవుఁ దొలంగుఁ దుర్దశతతు • ల్పొడగాంచేరమా
నకలైస్వర్యములం బొలుంగుదురు భా • స్వత్కీర్తి సీతాపతీ 37

మ. నెనరావంతయు లేని వాఁడవుగదా • నీవాజగన్మాత నీ
తనుదప్పించక యగ్నిదూఱుమన డెం • దంబొప్పియున్నట్టి నీ
మనసున్ బల్కెడ గుండ్లపాల్పఱచుట • ల్గొప్పౌనె నిన్నివ్వచే
సిన మేలేమిక నేటికిం దెలియు వ • చ్చెన్నట్టు సీతాపతీ. 38

మ. శ్రితకల్పద్రుమ నీదుచర్యలు మహా • చిత్రంబు లాభారతీ
పతికైనన్ ఫణిరాజుకైనను నుతిం • పన్నశక్యమా దీనిఁజే
సితివా వేఁడిన శత్రుమిత్రులనకన్ • జేపట్టి రక్షింప; మా
కతఁడేసాక్షి విభీషణుండదె నిజం • బైతోచె సీతాపతీ. 39

మ. శరణన్నన్ గరుణింతునన్న పలుకు • ల్సత్యంబులం చెంచి నీ
మఱుగుంజేరితిఁ గల్లలాడ్పనిపుడా • మాటల్మిథ్యలైన బ
ల్కులు నేవేఁడిన మాఱుకుండెదవు రే • లాసేయఁగా లేని వె
ద్దతికిం బుంచను లిట్లుపూనవలె భ • క్తత్రాణ సీతాపతీ. 40

శా. జాలింబొంది యొకప్పుడైన మదినెంచ • న్లేదు నిన్నూరకే
హాళింబిల్వనిపేరటంబరిగి చ • క్కైగాసి చేసున్న ప్రో

యాలింపోఁజితి నెంతవేఁడినను మొ ♦ఱ్ఱాలించవేమిప్లు న
న్నీలాగుం దిఠసాడినన్గలదె మే ♦ లేమైన సీతాపతీ. 41

మ. తనకైశ్వర్యముఁగల్గువేళ హితుల ♦ న్దారిద్ర్యల న్బంధుల
న్గని కారుణ్యముతోడఁ బ్రోచుచును లో ♦ కఖ్యాతిఁ జెన్నొందు స
జ్జనుఁడై చాలఁగ ధర్మకీర్తులెలమి ♦ న్సాంపాద్యము శ్రేయనే
ర్చునరుండే ఘనుఁడుర్విఁ గీర్తిపరుఁ డా ♦ తుంరెంసెను సీతాపతీ. 42

మ. కపటస్నేహముచేసి నమ్మికలు వ ♦ క్కాణించి కార్యార్థులై
యుపలాలింపుచుఁ గార్యమైనతఱి మే ♦ లూహింపకేకిన్కచే
నపుడే లేనిపెపంబులెంతురెడ నే ♦ .యున్ బూని దుర్మార్గులా
చపలస్వాంతుల నమ్మిగొల్చినను మో ♦ సంబౌను సీతాపతీ. 43

శా. నీకళ్యాణగుణస్తవంబుమదిలో ♦ నిక్కంబుగాఁబించు సు
శ్లోకుల్పంకజబాంధవాత్మజభట ♦ స్తోమంబుచే బాధ పా
ల్గాకంగాంచన గర్భముఖ్యసురవ ♦ ర్గంబందగాలేని నీ
లోకంబందు సుఖించియుందురను ప ♦ ల్కుల్వింటి సీతాపతీ. 44

మ. పరమేష్ఠిప్రముఖామరుల్మనములో ♦ భావింపఁగాలేని నీ
వరియనర్మనవ రూపుదాల్చుతఱి భృ ♦ త్యామాత్యసన్మిత్రులై
ఖరులజ్జేరి నిరంతరంబు గడువే ♦ డ్కంగొల్చుచున్నట్టి వా
నరులే నోములునోఁచినారొ తొలిజ ♦ న్మంబందు సీతాపతీ. 45

మ. వ్రతముల్దానజపాగ్నిహోత్రములు దేవ ♦ బ్రాహ్మణారాధన
ల్గ్రతుపుణ్యంత్రిరహస్యముల్సకల న ♦ త్కర్మంబులన్నీ వనే
నితరంబేమి యొఱుంగ నేఁ గటి ని ♦ న్నేరీతిగానమ్మితిం
శ్రితకల్పద్రుమ యెట్లుబ్రోచెదవొ నీ ♦ చిత్తంబు సీతాపతీ 46

శా. చెంతంజేరినఁగూర్మిలేక యిటుగా ♦ సింబెట్టుటల్యాడ సా
మంతంబేమనవచ్చు నిన్నిఁక వహా ♦ తాల్లోఁకువౌ వారిపై
బంతంబేమిటికయ్యా! "పిచ్చుకపయి ♦ బ్రహ్మాస్త్రమ" న్నట్లు నా
పరితల్లీర్పు మొఱాలకించుమిఁక దే ♦ వా! వేగ సీతాపతీ. 47

శా. నిచ్చల్బాయక కొల్చి యూరకయపో ♦ నిచ్చెన్న నేలోఁచెనా?
గచ్చల్మానము సన్ను నేవదల లో ♦ కఖ్యాతిగఁజాటి ని

వ్రచ్ఛన్నొట్టకమాన సమ్మ్రమ్ము యదా • ర్థంబింతయు న్నేర్పుచే
నిచ్చేదారీక లేదు వేఁడిన ఫలం • బేమయ్య సీతాపతీ. 48

శా. కాసీజాలని మానవాధములపైఁ • గబ్బంబులం జెప్పినన్
గాసింబొందుట మాత్రమేకలుగు నా • కామ్యార్థముం దోఁచదా
కాసంతైనను సత్కవీంద్రులకు భ • క్తత్రాణ నిన్గొల్చి నీ
దాసుల్గాక యభోగమోక్షములు సా • ధ్యంబౌనె సీతాపతీ. 49

మ. అరయన్దుర్జనుఁ డొక్కవేళను మహా • హంకారుఁడై యూరకే
పరుషోక్తుల్మది నొవ్వబల్కెనని సం • భాషింతురా వానితో
ధరపైనజ్జను లెందునైనను యదా • ర్థంజెట్లంగుక్క కా
ల్గరువంగ్రిమ్మరదానికాల్గఱవ యో • గ్యంబౌనె సీతాపతీ. 50

మ. ఉపవాసంబులు తీర్థయాత్రలును మం • త్రోపాసనల్ ఘోరమౌ
తపముల్సేయఁగ నేలగాసి బడిమ • ర్త్యశ్రేణులుర్విన్ వృథా
చపలత్వంబులుమానినిచ్చల మనీ • మన్నిన్ను సేవించి మో
క్షపదంబందఁగ రాదెనూత్నమున భ • క్తత్రాణ సీతాపతీ. 51

మ. ఇనవంశోత్తమ విన్నపంబొకటి నీ • వీరీతి నామీఁదికి
నక్కనుమున్నడినయట్టినీ పత్రినమా • నంబూనినావేమొ వ
ల్దనువారెవ్వరునిన్ను సంద్రమొడికం • బైమేరతాఁదప్పి వ
చ్చినవారింపఁగ నేరికిందరము నీ • చిత్తంబు సీతాపతీ. 52

మ. ఇదిపుణ్యంబిది పాపమంచుమది నూ • హింపంగ నీదెవ్వఁడిం
గదియన్స్వేష మొనర్చుఁజేఁబడు పను • ల్గానీదు మర్త్యాళి కా
పదకునూత్నలము ఛీ దరిద్రము భరిం • పంజాలఁ గేలోడ్చుఁ జే
సెద నాచెంతకుఁ జేరకుండసిపుడే శి • క్షించు సీతాపతీ. 53

మ. అరవిందాప్తకులంబు పావనము సే • యంబ త్రికంఠాదిము
తక్కర్దైత్యాళిసంహారింపనిజ దా • నశ్రేణులం ధాత్రిపైఁ
గరుణందీక్షు రెమొనర్చిపోవగను సం • కల్పించి కౌసల్య క
బ్బురమొప్పన్ గొమరుండవైతివి జగం • బుల్మెచ్చ సీతాపతీ 54

మ. ధరపైనల్పుప కొక్కవేళవిధి వా • తంజేసి ప్రాప్తించినన్
సిరిదానంతతభాగ్యశాలిగతి రం • జిల్లంగనెట్లబ్బు బం

గరుత్తోఁ గూర్చిన వల్గురాజిని జో ◆ శ్యంబైన వజ్రింపు సొం
పర యస్ గల్గునె యంచుశంకయున త ◆ థ్యంబెన్న సీతాపతీ. 55

శా. అత్రిం గ్రోగ్ర తపోబలంబునను దై ◆ త్యశ్రేణులెంచం సహ
స్రాక్షాదిక్రతుభుక్సమూహామతి దై ◆ న్యస్వాంతులై క్రొమ్ముక్కునం
రక్షింపంగ ననేకరూపములఁ జ ◆ త్రింబాప్పఁగాఁదాల్చి యా
రక్షోవీరుల సంహరించితివి శౌ ◆ ర్యస్ఫూర్తి సీతాపతీ. 56

మ. రవివంశంబునఁబుట్టి శంకరుధను ◆ ర్భంగంబుగావించి దా
నవసంహారముఁజేసి నిర్జరుల నా ◆ నందంబునందేల్చి భూ
రివిభూతిం జెలువొంది భక్తులను ధా ◆ త్రింబ్రోచు శ్రీరామమూ
ర్తివి నేనెంతటివాఁడ నీమహిమ వ ◆ ర్ణింపంగ సీతాపతీ. 57

మ. బహుజన్మంబులనుండి చేసిన మహా ◆ పాపంబులన్బావఁగా
గ్రహదోషంబులడంప దుస్సహ దరి ◆ ద్రవ్యాధులన్ ద్రుంపఁగా
నిహసౌఖ్యంబులొసంగి భక్తుల మనం ◆ బింపొందఁజేయన్ రఘూ
ద్వహా! నీనామజపంబె చాలు నిముసా ◆ ర్ధంబైన సీతాపతీ. 58

శా. ధీరుండై భవబంధముల్దునిమి ధా ◆ త్రింబూజ్యుఁడై సంతత
శ్రీరంజిల్లుచు నీయనుగ్రహము న ◆ జ్ఞన్బొంది యాపిమ్మట
న్నెరుం మోక్షపదంబు శాశ్వతముగా ◆ సిద్ధంబువైనస్వత
ద్వారంబెన్నఁడుఁ దేరిజూడఁడు భవ ◆ ద్భక్తుండు సీతాపతీ. 59

మ. ధరనావంటి మహాపరాధుఁడిఁక ము ◆ త్ర్యశ్రేణిలో లేదు ని
ర్జరులెన్నంగను నీకు మించపిఁక నా ◆ ర్తత్రాణదీక్షా ధురం
ధరులై సన్ మఱిలేరు సత్యమిఁక నీ ◆ దాసుండనై "యన్యథా
శరణంనాస్తి" యటన్న న్యాయమున ని ◆ చ్చల్గొల్తు సీతాపతీ 60

శా. ఆర్తత్రాణకళాప్రవీణుఁడవు నీ ◆ వంచున్ మదిందోఁచెనా
ధూర్తత్వంబు సహింపనెవ్వరు సమ ◆ ర్ధుల్గారునీకన్న నేఁ
"గర్తవ్యంబుపాదాశ్రమం" బనెడు వా ◆ క్యంబెంచి నిన్గొల్చెద
న్మార్తాండాన్వయ వార్ధిశీతకర సం ◆ స్మరించు సీతాపతీ. 61

శా. వింటిన్ని సరివేల్పు లేడని జగ ◆ ద్విఖ్యాతిగా నన్ను నీ
బంటున్ గాఁగ్రహించాడు మంటి నోరులం ◆ బ్రార్థించ లేనంటి నా

కంటిన్ లేరు దురాత్ములంటి నిజభ • క్తత్రాణ నీదీక్షను
మ్మంటిం గేమరివిన్నకంతు సెడి • యన్ రాదె సీతాపతీ. 62
మ. మరువాపచ్చలతాళికీల్కొడియ ము • ల్లోత్రప్పంపుకొక్కట్లు నుం
గరముల్ త్రావిలి రావిరేకయును చే • దర్పందాల్చి కౌసల్యముం
దర బల్ముద్దులుగుల్కుపల్కులను శో • ధ్యంబొప్పగా నాడు నీ
చిరుప్రాయంబుకొ నాడు చూపు మదిరం • జిల్లంగ సీతాపతీ. 63
శా. చుంచుల్లాడగ రావిరేకగదలం • జోద్యంబుగా గజ్జగ
ల్లంచుం గజ్జెలు పాదపద్మముల మో • యన్ గ్రోల నన్నెత్తుకో
మ్మంచుం జిందులు ద్రొక్కుచుండవని కా • హ్లాదంబు గావించు నా
చంచద్బాల మనోహరాకృతిని ని • ల్పన్ గోల్తు సీతాపతీ. 64
మ. నిదుర్వాచేతుల ముద్దుమోమ్ముగము వ • న్నెల్గుల్కు నేమేన్మనోం
బుదరుంగొప్పకనుంగవ న్వెదకెదకో • మ్మందంబు వీక్షించి మున్
బడ జారుల్మ్రింగి మోహమందిరట ఱ్ఱా • సాగరైన నీరూపమె
న్నడు నాకన్నులనిండజూచి మదినా • నందింతు సీతాపతీ. 65
మ. తొలి నిన్వేడిన వారలా నిరపరా • ధుల్నెనుగాసైతినా
యల నీవంచనగంటి దూఱబని లే • దోగాని తప్పొప్పులుం
గలవారెవ్వరు లేరు నేనొకడనే • గాబోలు నీకంతగా
బలుపైయుండిన మానెనేమైన మా • బాగింక సీతాపతీ. 66
మ. అలదుం గెంజిగిలాగుపైన నడిక • ట్టందంబుగా గట్టియు
న్వెలుగొలంగయి బూనిబత్తికర • విందాల్చి తమ్ముండు నీ
వలనా ధామనిజన్మము గడపి యా • హ్లాదంబుతో సేగు నీ
చెలువంబెట్టిదో చూపు నా మనము రం • జిల్లంగ సీతాపతీ. 67
మ. మొదలంటం దెగమొత్తెదంగొలల గుం • పుల్ లేములంబట్టి పై
బదియుంగొట్టెద నల్కదీఱ జమునిం • జక్కాడెదంగొల్లపె
ట్టెద వేల్పున్ దొరనంపదల్నలువ నో • డింతున్ని కంబంచు న
మ్మదిలో నెంచెద నీయనుగ్రహము నం • పాదించి సీతాపతీ. 68
మ. జనుగంజొచ్చె దినంబులయ్యోయె వృథా • సంసార మోహంబు ని
స్సరువం జేయును మోసపుచ్చుట నిజం • బానెప్పుడో సాముతో

సరసంబయ్యెను దీనినె న్నమిక సే • చందంబునం జూయునా
తరమా తప్పక సంగి సేకరుణనే • తంగాక సీతాపతీ. 69

మ. కదల న్నింపుడు మావాపాశములు నీ • కళ్యాణ నామంబుపైఁ
గుదురై నిల్వదు మానసంబకటఁగ దీ • క్షుద్బాధ సంపద్భ్రమ
ల్వదలంజాలవు పీనితోఁ బెనఁగెఁ జా • లన్ వింతసంసారపుం
గుదెనాకుత్తుక కేలకట్టితివి నా • కుందోడు సీతాపతీ. 70

మ. అలుకాపిల్వఁగఁ బల్కవేమిని వరా • కైయుంటివా లేక బీ
దలమాటల్చెవినాటవా నెనరులే • దా కాక కార్పణ్యమా
బలువా ప్రోచుటకెవ్వరున్ మనవి దె • ల్పంజాలరా తీఱదా
తెలియంజెప్పబిఙ్ఞాన నెందుకిఁక సం • దేహంబు సీతాపతీ. 71

మ. ధరణీపుత్రి నిజాంక పీఠమున ను • ద్యద్భక్తి వాతాత్మజుం
డరయన్ శ్రోత్రలను బార్శ్వభాగముల నా • హ్లాదంబున న్సోదరు
ల్సారదిన్వల్గడలందునంద మెసఁగ • స్సుగ్రీవ సత్యంచరే
శ్వరతారాసుత ఋక్షనాయకులు ద్వా • ల్వన్ రత్నపీఠంబునన్
గరమొప్పన్నెలువొందు నిన్నుఁ గన నె • న్నండబ్బు సీతాపతీ. 72

మ. కలకాలంబును జీవబత్తెములకై • కాంక్షింపకేఁగొల్వ నీ
వలు కేలుంగరుగాఁగ జేసితివి యే • పాటింక చాతెప్పుడో
నిలువం బెట్టక ప్రోతువా యిఁకను కా • సీతోట్లుతప్పింపు మకోఁ
గలవో చూచెద బంటుపంతమిది భ • క్తత్రాణ సీతాపతీ. 73

శా. సామంతుండవె శాంతమూర్తి వె కృపా • స్వాంతుండవే ధాతవే
సామాన్యుండవుగావు నాదు దురదృ • ష్టంబెట్టిదో నీకటా !
నామీఁదం గృపబుట్ట నీవు వినుఁ బో • నాఁడంగరాదింక ను
త్రామస్తుత్యపదారవిందయుగ భ • క్తత్రాణ సీతాపతీ. 74

శా. చేపట్టందగు నమ్మనందకిఁక నీ • చిత్తంబు పోరాడఁగా
నోపం జాలక్రి...తి వేదురాంతి గుణీగా • నుంటింతుంపెందూ చెలిన్
నాపైనిప్పటికైన నేనంతు గా • నంరాదు నీకింతగాఁ
గోపంబుండిన విన్నపాలు వినర భ • క్తత్రాణ సీతాపతీ. 75

శా. ఎన్నాళ్లయ్యెను గొల్వఁబట్టి యొకనాఁ ♦ డేమంచు మాటైన న
న్న న్నావో మొగమైనఁ జూచితివొ నా ♦ యన్వచ్చితో లేక సం
పన్నుం జేసితొ తెల్పవేమనుట కో ♦ పంబైన నన్నింతక
న్న న్నీవేమిఁకఁ జేతువైన సరి దీ ♦ నత్రాణ సీతాపతీ. 76

శా. నామీఁదన్ గృపలేదు నీకు నెనరు ♦ న్నం బ్రోవవా కారణం
బేమో కాని వృథాపరాధినగు న ♦ న్నీ దుర్దశాంభోధి వీ
చీమధ్యంబున ముంచియుంచితివి నా ♦ చే నేమగు న్నీ తలం
పేమో తోఁచదు నమ్మియుండినఫలం ♦ బింతయ్యె సీతాపతీ 77

శా. కాయల్గాసెను మ్రొక్కి చేతులెపుడుం ♦ గైవారము ల్సేయఁగా
నా యెన్ జాలదినంబులిప్పటికి నె ♦ య్యంబేమియుం లేకయే
పోయెన్ జిత్తము వచ్చెనన్నటికిఁక ♦ న్బొచ్చంబు నామీఁద నా
న్యాయంబయ్యెను నమ్మియున్న ననుఁ బో ♦ నాడంగ సీతాపతీ. 78

మ. మునునీడెందము వెన్న వంటిదిపుడే ♦ మో కాని నేనెంత వే
డినఁ గాసంతయు నేటికింగరఁగదుం ♦ డెన్ సత్కృపాంభోధి వీ
వనుచుం గొల్చితి నింతనిర్దయుఁడవౌ ♦ యందోఁచు చందంబెఱుం
గను నీవక్కఱ సేయకున్న నెవరిం ♦ కం బ్రోవు సీతాపతీ. 79

మ. నినునేనమ్మితిఁ గొల్వనో తలఁపనో ♦ నీమాటలేమైన నే
విననో లాఁతులఁ గొల్వఁబోయితినొ నీ ♦ వే దిక్కుగాఁ జూడ నొ
ల్లనొ నీయాజ్ఞను మీఱి యుండితినొ జా ♦ లంబేమి నానేర మే
మనుచుం బ్రోవవొ తెల్ప నీకిదియసా ♦ ధ్యంబైన సీతాపతీ. 80

మ. నిను సేవింపుచునుండఁగా సిరులురా ♦ వీలేము లేవచ్చి పై
కొననీ మేలొఁ గూడనీ గ్రహాగతు ♦ ల్గుందింపనీ రోగవే
దనలే జాలిరొనర్పనీ వినుమహో ♦ త్మా నీ ప్రసాదంబిదే
యనుచుం భావనఁ జేసి డెందమున నా ♦ హ్లాదింతు సీతాపతీ. 81

శా. కాయం బెన్నఁగ నీటిబుగ్గ యిది ని ♦ క్కం బెన్నఁగా చంచల
ప్రాయంబుల్సిరులెంచిచూడఁగ యథా ♦ ర్థంబింక సంసారమా
మాయానాటకమేది నిక్కడవృథా ♦ మర్త్యాళి కెందున్ సుఖో
పాయంబేమియుఁ గానరాదదియె మా ♦ బాగన్న సీతాపతీ. 82

మ. సిరులీఁజాలుదురో మనోరథముల • న్సిద్ధింపఁగాఁజేతురో
గుఱిగానమ్మి నితండటంచు మదిలో • గోరంత చింతింతురో
కరుణాంభోముల కడ్డమయ్యెదరొ మో • క్షంబిత్తురో తోఁచదీ
నరులన్వేఁడెదరేలసత్కృపులు దీ • నత్రాణ సీతాపతీ. 83

శా. అన్నా విన్నపమైన గైకొనవు డా • యన్ రావు నీమూర్తి నా
కన్నుల్పల్లఁగఁజూపవెన్నిదినము • లైవారముల్వేసినన్
నిన్నేలాగున నమ్మవచ్చునకటా! • నిష్కారణంబూరకే
నన్నీలాగునఁ బాములన్బరచుటే • నాయంబు సీతాపతీ. 84

శా. ఓదీనావన! యోపురాణపురుషా! • యోచింతితార్థప్రదా
యోదైత్యాంతక! యోదయాజలనిధీ! • యోసూర్యవంశాగ్రణీ!
యోదుర్దోషవిదూర! యోరఘుపతీ! • యోలోకసంరక్షకా!
నాదీనోక్తులఁజిత్తగింపుమిపుడై • నంగాని సీతాపతీ. 85

మ. ఘనులాతొల్లిఁటిసత్కవీంద్రులవలె • న్గబ్బాలులంజెప్పి నే
నినుమెప్పింపఁగ లేనిమాట నిజమే • నెయ్యంపులేబాల్యపుం
దనయుండాడినమాటల న్నెనరురా • దాతండ్రికెందైన న
ట్లనుకంపామతి నాకవిత్వమున కా • హ్లాదించు సీతాపతీ. 86

మ. తడవాయెన్ నినుఁగొల్వఁ బట్టిదయ లే • దా పిల్చితే వల్కవె
న్నఁడునా ముచ్చటదీఱఁగా నెదుటఁగా • నన్ రావు నన్నింతక
న్నడ సేయన్ వలదిప్పుడే దెలుపుమీ • నానేరమేమున్నదో
తడయంరాదది యాహ లేటికిఁక భ • క్తత్రాణ సీతాపతీ. 87

మ. సకలస్థావర జంగమంబులనుసూ • క్ష్మస్థూలరూపంబులై
ప్రకటంబొప్పఁజరించు కేవలపర • బ్రహ్మంబవై నట్టినే
వకకల్పద్రుమ! నాతరంబగునె నిన్ • వర్ణింపఁగాఁ జందమా
మకు నూల్పోగనురీతిగాక పరికిం • పన్భక్తి సీతాపతీ. 88

మ. తనువుల్సంపదలెల్లకాలమును ని • త్యంబంచు మోహాంధులై
జనులేవేళను సన్నెఱుంగకయ, సం • సారాంధకూపంబున

న్మనుఁగంజొచ్చెదరంతె నిన్నెఱుఁగరే ♦ మాకౌన నీమాయయేమో
మనుజశ్రేణులకర్మమో తెలియఁడా ♦ మర్మంబు సీతాపతీ! ౮9

మ. దయనీకన్నఁడు వచ్చునో యని మహా ♦ తాత్ర చాలఁగ న్వేట్టయుం
టి యదార్థంబిఁకనై ననుంగరఁగిదా ♦ డెందంబు నీమాటకే
మఱయునరదూతితినా యనాదరణచే ♦ యాంగారణంబేమి నా
వయినీకేమిటికింత బెట్టిదఁపు గా ♦ ర్పణ్యంబు సీతాపతీ. 90

శా. శూరిరస్వాంతు లసత్యవాదులు కృత ♦ ఘ్నుల్నీచసేవారతు
ల్దారాపుత్రవిహీనులంధులు పర ♦ ద్రవ్యాపహారుల్దురా
చారుల్నిర్ధనులై జనింతురు ధరన్ ♦ జన్మాంతరంబందు ని
న్నారాధించని దుష్కృతంబుననుమ ♦ ర్త్యశ్రేణి సీతాపతీ! 91

శా. ధీరస్వాంతులు సూనృతవ్రతులు వ ♦ ర్ధిష్ణుల్ సత్కీర్తివి
స్తారుల్సాధుజనావనుల్సకల వి ♦ ద్యాపూర్ణులై సంతత
శ్రీరంజిల్లుచునుందు రెవ్వడు ధరి ♦ త్రి న్హాలిసద్భక్తిని
న్నారాధించిన యట్టిపుణ్యమున మ ♦ ర్త్యశ్రేణి సీతాపతీ. 92

మ. తలిదండ్రుల్ సన్నరైన చుట్టములు దా ♦ తల్మిత్రవర్గంబు వే
ల్పులు నీకన్నను వేఱలేరనుచు నా ♦ లోనెంచి నీబంటనై
కొలువన్ వంచన సేయఁజొచ్చితివి లో ♦ కుల్మెత్తురా మెచ్చఁజే
తులుగోయన్ వలదైనఁగీర్తి యుప ♦ కీర్తుల్కావె సీతాపతీ. 93

మ. అనయంబున్భవదీయపాదకమల ♦ ధ్యానామృతంబానుచుం
దనివిం జెందనిడెందమున్గలిగి సమ్య ♦ గ్భక్తి సేవించు భ
క్తనికాయంబులకీతినిన్గనుట కా ♦ త్మజ్ఞానసన్మార్గసా
ధనమెట్లబ్బు భవత్కృపామహిమచే ♦ తంగాక సీతాపతీ. 94

శా. దేవా! లోకశరణ్యమూర్తి! వెసనా ♦ దీనత్వమున్బాపఁగా
లేవా వంచన చేసినన్నిటుల జా ♦ లింబెట్టుటే కాని ని
న్నేవేళన్మదినమ్మియుండిన ఫలం ♦ బింతయ్యె కానిమ్ము రా
జీవాప్తాన్వయవార్ధిశీతకరనీ ♦ చిత్తంబు సీతాపతీ. 95

మ. కరిరాజామకరేంద్రుచేతఁబడి దుః ♦ ఖస్వాంతుండై పల్మరు
న్మొఱవెట్టన్విని వచ్చి బ్రోచుటనిజం ♦ బో కల్లమో శాస్త్రముల్

ధర వ్రేలెత్తుటఁ జేసి నిశ్చలగతి న్దమకా • స్థిరస్ఫూర్తి నరయించి యొద్దు ద
బ్బరదైవమని న్నిత్యసాధనము కలదారం • చెంగోను సీతాపతీ. 96

మ. తొలివల్కుల్ గానివోయి సౌఖ్యమున నం • తోషంబునన్ వాద్ధిలో
వలమారతిగని వానిపెంపడఁచి యా • వ్రేలొత్తులవేగిర
రిత్రలిచే నల్వకొనంగ నాకము లోకే • రింపంగఁ జెన్నొందుచున్
చాలవంబై తగు మత్స్యరూపమునున్ • జేకొందు సీతాపతీ. 97

శా. దట్టంబౌ తమిపాలవెల్లిఁ దరువన్ దైత్యుల్ సురల్, కవ్వమున్
గట్టున్ గుంగిన నెంగుఱమూరి తిరిగా ! తాఁపూనియుంచున్ వీపుపల్
వెట్టన్ గిట్టుబిరాన నిలచి తా • దేవతలు నర్చించి నీ
వెట్టుందగు మ్రలఁ గొల్చు వారలుఁ బడే • మెలాటు సీతాపతీ. 98

మ. కలనన్ దన్నెదిరించి తెరఁగుగా • గర్వించి యుల్లోకమున్
గలదుండి త్రుంగుడుండి సాలఁ దుంచితే • లంజొట్టి గొంపోవ వి
ట్టలుకన్ బట్టిహిరణ్యనేత్రుని వరా • హాకారమొప్పించి ధా
వలయంబెప్పటియట్ల నిలచితివి భా • స్వత్కీర్తి సీతాపతీ. 99

మ. హరినీస్తంభములోనఁ జూపుమని తం • డ్రాడంగ రంజిల్లఁదగన్
బరపన్ ఘోరనృసింహమూర్తి వయి స్తం • భంబున దెబ్బించి ని
ర్జరులగ్గించఁగ నాహిరణ్యకశిపున్ • సంహారమున్ జేయవే ?
ధరనీభక్తులసాధ్యులేరికయినన్ • దలఁచిన సీతాపతీ. 100

మ. తలపోయన్ జగదేకదాతయగు మా • త్మా ! యుబ్బువామనాంగుడౌ
కలయుండెల్ గొంటకయుండఁజేయుటకు లో • కత్యాగధియౌ నల్లఁగా
బలిచేదానము నేలమూడడుగులన్ • బ్రార్థించి కైకొన్న నీ
చలువంబై తగువామనాకృతికి నే • జేమ్రొక్కు సీతాపతీ. 101

మ. అవనీనాథులఁ బల్మరున్వదకి రో • షాయత్త విస్ఫూర్తినా
హవలీలం దెగఁగూల్చవే నిజకుఠారా • మోఘధారాహతిన్
భవదీయామృతకీర్తి నిరుపమాని • త్యాగంబులం బర్వభా
ర్గవరామాకృతిఁదాల్చి వారిధముఖ • క్షత్రారి సీతాపతీ. 102

మ. జలజాతాప్తకులంబు నలంకరించినాఁడై • దివ్యస్వరూపంబు చె
న్నలరన్ లోకములెల్లఁ బోషించుచు సీతా • తామోఘకాండంబులన్

గలనన్ రావణకుంభకర్ణులను లో • కఖ్యాతిగాఁ ద్రుంచి ని
ర్మలసత్కీర్తిఁ బ్రసిద్ధికెక్కితివి శ్రీ • రామాఖ్య సీతాపతీ. 103

మ. యదువంశంబునఁ గోర్కెదీర సుదయం • బై రామకృష్ణాఖ్యలన్
ముదముప్పన్ శిశుపాలకంసమురచా • ణూరాదివిద్వేషులన్
గదనక్షోణినిద్రుంచి లోకములకున్ • గౌతూహలంబిచ్చి నె
మ్మదిఁ జెన్నొందవె భూరిక్రమవిరామా! రామ! సీతాపతీ. 104

మ. అతిచోద్యంబుగ నప్పురాసురులభా • ర్యల్ వేడ్కఁ గావించు స
ద్వ్రతముల్ మానముగాఁగఁ జేసియు సము • ద్యత్కీర్తిచే నిర్జర
ప్రతతుల్సన్నుతిసేయఁగా నైగడు నీ • బౌద్ధావతారంబు సం
తతమున్ బ్రోచునుగాక నాదురితచిం • తల్బాపి సీతాపతీ. 105

మ. దురితస్వాంతులసత్యవాదులగుమ • ర్త్యుల్ ధాత్రిజన్మించి సం
కరవర్గంబయి పోవనాఖిలులగి • న్కన్ ద్రుంచి ధర్మంబును
స్థిరతన్ నిల్పవె కల్కిమూర్తివయి రా • జీవాసనస్తుత్య భా
స్కరవంశాంబునిపూర్ణశీతకర భ • క్తత్రాణ సీతాపతీ. 106

మ. స్వర్ణక్ష్మాధరధీర నీగుణకథా • జాలంబు సద్భక్తిచే
వర్ణింపన్ మదిగోర యీశతకమే • వారుచ్చిరిన్ దీనినం
పూర్ణానుగ్రహదృష్టిఁ గైకొని ధరన్ • బోషించి సాయుజ్యసా
ఖ్యార్థోరాశినిదేల్చుమీఁద రఘువ • ర్యారామ సీతాపతీ. 107

మ. పుడమిన్ సాహెబురాణవంశకలశాం • భోరాశి సంపూర్ణచం
ద్రుఁడు వీరన్నకు రాజమాంబకు సుపు • త్రుండై నరామన్నసాం
పడరంగా శతకంబొనర్చియు సము • ద్యద్భక్తి నర్పించెఁ జే
మడిచేఁ గైకొని ప్రోవుడెప్పుడును లే • ముల్బాపి సీతాపతీ. 108

సీతాపతిశతకము.

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

భాస్కరశతకము.

ఉ. శ్రీగలభాగ్యశాలికడఁ ♦ జేరఁగ వత్తురు తారు దారె దూ
రాగమనప్రయాసమున ♦ కాఁదట నోర్చియునైన నిల్వను
ద్యోగము చేసి రత్ననిల ♦ యుండని కాదె సమస్తవాహినుల్
సాగరుఁ జేరు టెల్లముని ♦ సన్నుత. మస్తురుమూర్తి భాస్కరా! 1

ఉ. అంగన నమ్మరాదు తన ♦ యంకెకు రానిమహాబలాఢ్యు వే
భాగులమాయలొడ్డి చెఱు ♦ పం దలపెట్టు వివేకియైనసా
రంగధరుం బదంబులు క ♦ రంబులు గోయఁగఁజేసెఁ దొల్లిచి
త్రాంగి యనేకవుల్ నుదువ ♦ రానికుయుక్తులువన్ని భాస్కరా 2

ఉ. అక్కరపాటువచ్చు సమ ♦ యంబునఁ జుట్టము లొక్కరొక్కరిన్
మక్కువ నుద్ధరించుటలు ♦ మైత్రికిఁ జూడఁగ యుక్తమే సుమీ
యొక్కట నీటిలో మెరక ♦ నోడలబండ్లును బండ్ల నోడలున్
దక్కకవచ్చు చుండుట ని ♦ దానముగాదె తలంప భా, 3

చ. అడిగినయట్టి యాచకుల ♦ యాశ లెఱుంగక లోభవర్తియై
కడపిన ధర్మదేవత యొ ♦ కానొకయప్పుడు నీదు వాని కె
య్యెడల నదెట్లు పాలు తమ ♦ కిమ్మనె మెచ్చటనైన లేఁగలన్
గుడువఁగ నీనిచోఁ గెరలి ♦ గోవులు తన్నునుగాఁక భా. 4

చ. అతిగుణహీనలోభికిఁ బ ♦ దార్థము గల్గిన లేకయుండినన్
మితముగఁ గాని కల్మి గల ♦ మీఁదటనైన భుజింపఁ డింపుగా
సతమని నమ్మ దేహమును ♦ సంపద నేఱులు నిండిపాఱినన్
గతుకఁగఁ జూచుఁ గుక్క తన ♦ కట్టడ మీఱక యెందు భా. 5

చ. అదను దలంచికూర్చి ప్రజ ♦ నాదర మొప్పవిభుండు కోరినన్
గదిసి పదార్థమిత్తురటు ♦ కానక వేగమె కొట్టి తెండనన్

మొదటికి మోసమౌఁ బొదుగు • మూలముగోసిన పాలుగల్గునే
పిదికినఁగాక భూమిఁ బశు • బృందము నెవ్వరికైన భా. 6

చ. అనఘునికైనఁ జేకుఱు న • నర్హునిఁగూడి చరించినంతలో
మన మెఱియంగ నప్పు డవ • మానము కీడు ధరిత్రియందు నే
యనువుననైనఁ దప్పదు య • థార్థము తా నదియెట్లులన్నచో
నినుమును గూర్చియగ్ని నల • యింపదె సమ్మెటఁ బెట్లు భా. 7

చ. అలఘుగుణప్రసిద్ధుఁ డగు • నట్టిఘనుం డొకఁ డిష్టుఁడై తనున్
పలచి యొకించు కే మిడిన • వానికి మిక్కిలి మేలు చేయఁగా
తెలిసి కుచేలుఁ డొక్కకొణి • దెం డడుకుల్ దనకిచ్చినన్ మహా
ఫలదుఁడు కృష్ణుఁ డత్యధిక • భాగ్యము లాతనికీఁడె భా. 8

చ. అవనివిభుండు నేరుపరి • యై చరియించిలఁ గొల్చువార లె
ల్లవగుణులైననేమి పను • లన్నియుఁ జేకుఱు వారిచేతనే
ప్రవిమలనీతిశాలియగు • రామునికార్యము మర్కటంబులే
నవిలి యొనర్చవే జలధి • దాఁటి సురారులఁద్రుంచి భా. 9

ఉ. ఆదరమింత లేక నరుఁ • డాత్మబలోన్నతి మంచివారికిన్
భేదము చేయుటం దనదు • పేర్మికిఁ గీడగుమూలమెట్లమ
ర్యాద హిరణ్యపూర్వకశి • పన్ దనుజుండు గుణాఢ్యుఁడైనప్ర
హ్లాదునకెగ్గు చేసి ప్రళ • యంబును బొందఁడెమున్ను భా. 10

ఉ. ఆరయ నెంత నేరుపరి • యై చరియించిన వానిదాపునన్
గారవ మొప్పఁ గూర్చునవ • కారిమనుష్యుఁడు లేక మేలుచే
కూఱ దదెట్లు హత్తుగడ • గూడును జూడఁ బదాఱువన్నెబం
గారము లోననైన వెలి • గారము గూడకయున్న భా. 21

ఉ. ఈక్షితి నర్థకాంక్ష మది • నెప్పుడు పాయక లోకులెల్ల సం
రక్షకుఁడైన సత్ప్రభుని • రాకలఁ గోరుదు రెందుఁ జంద్రికా
పేక్షఁ జెలంగి చంద్రుఁ డుద • యించువిధంబునకై చకోరపుం
బక్షులు చూడవే యెదు ర • పారముదంబునుబూని భా. 12

ఉ. [illegible]జగమందుఁ దా మనుజుఁ • డెంత మహాత్ముఁడైన దైవమా
తేజము తప్పఁ జూచు నెడఁ • ద్రిమ్మరి కోల్పడు నెట్లన న్మహా

రాజకుమారుఁడైన రఘు • రాముఁడు గొల్వఁడెఁ గాయలాకులున్
భోజనమై తగ న్వనికిఁ • బోయి చరింపఁడె మున్ను భా. 13

చ. ఉరుకరుణాయుతుండు సమ • యోచితమాత్మఁ దలంచి యుగ్రవా
క్పరుషతఁ జూపినన్ ఫలము • గల్గుట తథ్యముగాదె యంబుదం
బురిమినయంతనే కురియు • చుండును వర్షము లోకరక్షణ
స్థిరతరపోషణంబున న • శేషజనంబు లెఱుంగ భా. 14

చ. ఉరుగుణవంతుఁ డొర్లు దన • కొండపకారము సేయునప్పుడుం
బరహితమే యొనర్చు నొక • పట్టున నైనను గీడుఁ జేయఁగా
నెఱుఁగఁడు నిక్కమే కద య • దెట్లనఁ గవ్వముఁ బట్టి యెంతయున్
దరువఁగఁ జొచ్చినం బెరుఁగు • తాలిమి నీయదె వెన్న భా. 15

చ. ఉరుబలశాలి నంచుఁ దమ • నొల్లని యన్యపతివ్రతాంగ నా
సురతము గోరెనేని కడ • సుమ్మది భూతికిఁ బ్రాణహాని యౌ
శిరములు గూల రాఘవుని • చే దశకంఠుఁడు ద్రుంగి పోఁడె తా
నెఱుఁగక సీతఁ గానపడి • యిష్టులభృత్యులఁ గూడి భా. 16

ఉ. ఊరక వచ్చుఁ బాటుపడ • కుండిన నైన ఫలం బదృష్ట మే
పారఁగఁ గల్గువానికిఁ బ్ర • యాసము నొందిన దేవదానవుల్
వార లటుండఁగా నడుమ • వచ్చిన శౌరికిఁ గల్గెఁగాదె శృం
గారపుఁ బ్రోవు లక్ష్మియునుఁ • గౌస్తుభరత్నము రెండు భా. 17

ఉ. ఊరక సజ్జనుం డొదిగి • యుండిన నైన దురాత్మకుండు ని
ష్కారణ మోర్వలేక యప • కారము చేయుట వాని విద్యగా
చీరెలు నూఱుటంకములు • చేసెడి వైనను బెట్టి యుండఁగా
జేరి చినింగి పోఁ గొఱుకు • చిమ్మట కేమిఫలంబు భా. 18

ఉ. ఎట్టుగఁ బాటుపడ్డ నొక • యించుకప్రాప్తము లేక వస్తువుల్
పట్టుపడంగనేరవు ని • బద్ధి సురావళిఁ గూడి రాక్షసుల్
గట్టు పెకల్చి పాల్కడలి • గవ్వముచేసి మదించి రంతయున్
వెట్టియె కాక యేమనుభ • వించిరి వారమృతంబు భా.

చ. ఎడపక దుర్జనుం డొరుల • కెంతయుఁ గీడొనరించుఁ గాని యే
యెడలను మేలుసేయఁ డొక • యించుకయైనను జీడపుర్వుదాఁ

జెడఁదినుచుంతెకాక పుడి • సెండుజలంబిడి పెంపనేర్చునే
పొడవగుచున్న పుష్పఫల • భూరుహమొక్కటినైన భా. 20

ఉ. ఎడ్డెమనుష్యుఁ డేమెఱుఁగు • నెన్నిదినంబులు గూడి యుండినన్
దొడ్డగుణాఢ్యునందుఁ గల • తోరపువర్తనలెల్లఁ బ్రజ్ఞ నే
ర్పడ్డ వివేకిరీతి రుచి • పాకము నాలుక గా కెఱుంగునే
తెడ్డది కూరలోఁ గలయఁ • ద్రిమ్మరుచుండిననైన భా. 21

ఉ. ఎప్పు డదృష్టతామహిమ • యించుక పాటిలు నప్పుడింపు సొం
పొప్పుచు నుండుఁగాక యది • యొప్పనిపిమ్మట రూపుమాయుఁ గా
సిప్పవ నంటియున్నయతి • నిర్మలినాగ్నికణప్రకాశముల్
దప్పిన నట్టిభగ్గునకుఁ • దా నలు పెంకయుఁ బుట్టు భా. 22

ఉ. ఏగతిఁ బాటుపడ్డఁ గల • దే భుజశక్తి నల్పునకున్ సమగ్రతా
భోగము భాగ్యరేఖ గల • పుణ్యునకుంబలె భూరినక్రసం
యోగమదేభకుంభయుగ • శోభితమాంసము నక్కకూన కే
లాగు ఘటించు సింహము ద • లంచినఁ జేకుఱుఁగాని భా. 23

ఉ. ఏడ ననర్హుఁ డుండునట • కేఁగు ననర్హుఁడు నర్హుఁ డున్నచోఁ
జూడఁగ నొల్లఁ డెట్లన న • శుద్ధగుణస్థితి నీఁగ పూవుముం
గూడినపుంటిపై నిలువఁ • గోరినయట్టులు నిల్వనేర్చునే?
సూడిదఁ బెట్టునెన్నుదుటి • చొక్కపుఁ గస్తురిమీఁద భా. 24

ఉ. ఏల సమస్తవిద్యలు నొ • కించుక భాగ్యము గల్గియుండినన్
జాలు ననేకమార్గములు • సన్నుతికెక్కు నదెట్లొకో యనన్
రాలకు నేడవిద్యలు తి • రంబుగ దేవరరూపు చేసినన్
వ్రాలి నమస్కరించి ప్ర • సవంబులు వెట్టరెమీఁద భా. 25

ఉ. ఒక్కఁడెచాలు నిశ్చల బ • లోన్నతుఁ డెంతటికార్యమైనఁ దాఁ
జక్క నొనర్పఁ గౌరవుల • సంఖ్యులు పట్టిన ధేనుకోటులం
జిక్కఁగ నీక తత్ప్రబల • సేన ననేక శిలీముఖంబులన్
మొక్కపడంగఁ జేసి తుద • ముట్టఁడె యొక్కకిరీటి భా. 26

ఉ. కట్టడ యైనయట్టి నిజ • కర్మము చుట్టుచు వచ్చి యేగతిం
బెట్టునొ పెట్టినట్లనుభ • వింపక తీఱదు కాళ్లు మీఁదుగా

గిట్టక వ్రేలుచుం దల ♦ క్రిందుగఁ గట్టిరె యెవ్వరేని నా
చెట్టున గబ్బిలంబులకుఁ ♦ జేసినకర్మము గాక భా. 28

ఉ. కట్టడ లేనికాలమునఁ ♦ గాదు శుభం బొరు లెంతవారు చే
పట్టినయైన మర్త్యునకు ♦ భాగ్యము రాదనుటల్ల గల్ల కా
దెట్టని పల్కినన్ దశ ♦ రథేశవసిష్ఠులు రామమూర్తికిన్
బట్టము కట్టఁగోరఁ దది ♦ పాయక చేకుఱె నొకో భా. 29

ఉ. కానక చేరఁబోల దతి ♦ కర్ముఁడు నమ్మికఁ లెన్ని చేసినం
దానది నమ్మ వానికడ ♦ దాయఁగఁబోయిన హాని వచ్చు న
చ్చోనది యెట్లనం గొఱఁకు ♦ చూపుచు నొడ్డినబోను మేలుగా
బోనసి కాన కాసపడి ♦ పోవుచుఁ గూలదె కొక్కు భా. 30

ఉ. కానిప్రయోజనంబు సమ ♦ కట్టదు తా భువి నెంతవిద్యవాఁ
డైనను దొడ్డరాజుకొడు ♦ కైన నదెట్లు మహేశుపట్టి వి
ద్యానిధి సర్వవిద్యలకుఁ ♦ దాన గురుండు వినాయకుండు దా
నేనుఁగురీతి నుండియు న ♦ దేమిటి కాడఁడు పెండ్లి భా. 31

ఉ. కామితవస్తుసంపదలు ♦ గల్గుఫలం బొరు లాసపడ్డచో
నేమియుఁ బెట్టఁడేని సిరి ♦ యేటికి నిష్ఫల మున్నఁ బోయినన్
బామికపడ్డలోకులకుఁ ♦ బండఁగ నే మది యెండిపోవఁగా
నేమిఫలంబు చేఁదు విడ ♦ దెన్నఁటికైన ముసిండి భా. 32

ఉ. కారణమైనకర్మములు ♦ కాక దిగంబడ వెన్నిగొందులం
దూరిన నెంతవారలకుఁ ♦ దొల్లి పరీక్షితు శాపభీతుఁడై
వారిధి నొప్పనుప్పరిగ ♦ పైఁ బదిలంబుగ డాఁగి యుండినం
గ్రూరభుజంగదంతహతిఁ ♦ గూలఁడె లోకు లెఱుంగ భా. 33

చ. కులమున నక్కడక్కడ న ♦ కుంఠితధార్మికుఁ డొక్కఁడొక్కఁడే
కలిగెడుఁ గాక పెందఱుచు ♦ గల్గఁగ నేరరు చెట్టుచెట్టునన్
గలుగఁగ నేర్చునే గొడుగు ♦ కాయలు చూడఁగ నాడ నాడ నిం
పలరఁగ నొక్కటొక్కటి న ♦ యంబునఁ జేకుఱుఁగాక భా. 34

ఉ. క్రూరమనస్కు లౌపతులఁ ♦ గొల్చి వసించిన మంచివారికిన్
వారిగుణంబె పట్టి చెడు ♦ వర్తన వాటిలు మాధుకేళిలో

దారలు గౌతమీముఖ మ • హానదు లంబుధిఁ గూడినంతనే
క్షారముఁ జెందవే మొదలి • కట్టడ లన్నియుఁ దప్పి భా 35

ఉ. గిట్టుట కేడఁ గట్టడ లి • ఖించును నచ్చటఁగాని యొండుచోఁ
బుట్టదుచావు జానువుల • పున్కల నూడిచి కాశిఁ జావఁ గా
ల్గట్టిన శూద్రకుం భ్రమలఁ • గప్పుచుఁ దద్విధి గుఱ్ఱమౌచు నా
పట్టునఁ గొంచు మఱ్ఱికడఁ • బ్రాణము తీసెఁగదయ్య భా. 36

చ. ఘనబలసత్త్వ మచ్చుపడఁ • గల్గినవానికి హాని లేనిచోఁ
దనదగుసత్త్వమే చెఱుచుఁ • దన్ను నదెట్లన నీరులావుగాఁ
గను వసియించినన్ జెఱు • వుకట్టకు సత్త్వము చాలకున్నచోఁ
గనుమలు పెట్టి నట్టనడి • గండి తెగంబడకున్నె భా. 37

చ. ఘనుఁ డగునట్టివాఁడు నిజ • కార్యసముద్ధరణార్థమై మహిం
బనివడి యల్పమానవుని • బ్రార్థనచేయుట తప్పు గాదుగా
యనఘతఁ గృష్ణజన్మమున • నావసుదేవుఁడు మీఁద బెత్తుగాఁ
గనుఁగొని గాలిగాని కడ • కాళ్లకు మ్రొక్కఁడెనాఁడు భా. 38

చ. ఘనుఁ డొకవేళఁ గీడ్పడినఁ • గ్రమ్మఱ నాతనిలేమి వాపఁగాఁ
గనుఁగొననొక్క సత్ప్రభువు • గాకనరాధము లోప ఱెందఱుం
బెనుచెఱు వెండినట్టితఱిఁ • బెల్లున మేఘుఁడు గాక నీటితోఁ
దనుపఁ దుషారముల్ శత • శతంబులు చాలునటయ్య భా. 39

ఉ. చంద్రకళావతంసుకృప • చాలనినాఁడు మహాత్ముఁడైనఁ దా
సాంద్రవిభూతిఁబాసి యొక • జాతివిహీనునిఁ గొల్చియుంట యో
గీంద్రనుతాంఘ్రిపద్మ మతి • హీనత నొందుట కాదుగా హరి
శ్చంద్రుఁడు వీరబాహుని ని • జంబుగఁ గొల్వఁడెనాఁడు భా. 40

ఉ. చక్కఁ దలంపఁగా విధివ • శంబున నల్పునిచేతనైనఁ దాఁ
జిక్కి యవస్థలం బొరలుఁ • జెప్పఁగరాని మహాబలాఢ్యుఁడున్
మిక్కిలి సత్త్వసంపదల • మీఱిన గంధగజంబు మావటీఁ
డెక్కి యదల్చికొట్టి కుది • యించిన నుండదె యోర్చి భా. 41

చ. చదువది యెంతగల్గిన ర • సజ్ఞత యించుక చాలకున్న యా
చదువు నిరర్థకంబు గుణ • సంయుతు లెవ్వరుమెచ్చ రెచ్చటం

బడసినఁ గమ్మఁగ మంచికూర నల ◆ పాకముచేసిన నైన నందు నిం
పొదవెడునుప్పు లేక రుచి ◆ పుట్టఁగ నేర్చునటయ్య భా. 42

ఉ. చాలఁ బవిత్రవంశమున ◆ సంజనితుం డగునేని యెట్టిదు
శ్శీలుని నైనఁ దత్కులవి ◆ శేషముచే నొకపుణ్యుఁ డెంతయుం
దాలిమి నుద్ధరించును సు ◆ ధానిధిఁ బుట్టఁగఁ గాదె శంభుఁ డా
హాలహలానలంబు గళ ◆ మందు ధరించుట పూని భా. 43

ఉ. చేరి బలాఢ్యుఁ డెఱిఁగి ◆ చెప్పినకార్యము చేయకుండినన్
బారము ముట్టలేఁ డొక ◆ నెపంబునఁ దాఁ జెడు నెట్టిధన్యుఁడున్
బోరక పాండుపుత్త్రులకు ◆ భూస్థలి భాగము పెట్టు మన్నకం
సారిని గాకుచేసి చెడఁ ◆ డాయెనె కౌరవభర్త భా. 44

ఉ. చేసినదుష్టచేష్ట నది ◆ చెప్పక నేర్పునఁ గప్పిపుచ్చి తా
మూసినయంతటన్ బయ ◆ లు ముట్టక యుండ దదెట్లు రాగిపైఁ
బూసినబంగరుం జెదరి ◆ పోవఁ గడంగిన నాఁడు నాఁటికిన్
దాసినరాగి గానఁ బడ ◆ దా జనులెల్ల నెఱుంగ భా. 45

చ. తగిలి మదంబుచే నెదిరిఁ ◆ దన్ను నెఱుంగక దొడ్డవానితోఁ
బగఁగొని పోరుటెల్ల నతి ◆ పామరుఁడై చెడు టింతెకాక తా
నొగడి జయింపనేరఁ డది ◆ నిక్కము తప్పదు ధాత్రిలోపలన్
దెగి యొకకొండతోఁ దగరు ◆ ఢీకొని తాఁకిన నేమి భా. 46

చ. తడవఁగ రాదు దుష్టగుణుఁ ◆ దత్వ మెఱుంగక యెవ్వరైన నా
చెడుగుణ మిట్లు వల్వదని ◆ చెప్పిన గ్రక్కునఁ గోపచిత్తుఁడై
కడుఁ దెగఁజూచుఁగా మరుగఁ ◆ గాఁగిన తైలము నీటిబొట్టు పైఁ
బడునెడ నాక్షణం బెగసి ◆ భగ్గున మండకయున్నె భా. 47

చ. తనకు ఫలంబు లేదని యె ◆ దం దలపోయఁడు కీర్తిగోరు నా
ఘనగుణశాలి లోకహిత ◆ కార్యము మిక్కిలి భారమైన మే
లనుకొనిపూను శేషుఁడు స ◆ హస్రముఖంబులగాలిఁ గ్రోలితా
ననిశము మోవఁడే మహి న ◆ హాభరమైనధరిత్రి భా. 48

చ. తనకు నదృష్టరేఖ విశ ◆ దంబుగఁ గల్గినఁ గాని లేనిచో
జనునకు నెయ్యెడన్ బరు ◆ ల సంపదవల్ల ఫలంబు లేదుగా

కన్నుఁగవన్ దెఱన్నఁగాఁ దెలివి • గల్గినవారికిఁ గాక గ్రుడ్డికిన్
కనుపడు నెట్లు వెన్నెలలు • గాయఁగ నంధ్రాకరూపు భా. 49

ఉ. తాలిమితోడుతం దగవు • దప్పక నేర్పరి యొప్పుతప్పులం
బాలన సేయఁగాఁ గలఁడు • పాటవహీనుఁడు సేయనేర్చునే
ప్రాల్పను నీరు నేర్పఱుచు • పంగ మరాళము లట్లుగాక మూ
ర్ఖాల మెలంగునే దుగురు • చాతురసజ్ఞతఁ బూన భా. 50

ఉ. తాలిమితోడ నూరిమిఁగ • తప్పున కెయ్యెడ నుత్తమోత్తము
ల్మేలొనరించినన్ గుణ • ము మిక్కిలి కీడగుఁ బాముపిల్లకున్
పాలిడి పెంచిన న్విషము • పాయఁగ నేర్చునె దానికోఱలం
జాలఁగ నంతకంత కొక • చాయను హెచ్చునుగాక భా. 51

చ. తెలియనికార్యమెల్లఁ గడ • తేర్చుట కొక్కవివేకిఁ జేకొనన్
వలయు నటైన నిద్దకొన • వచ్చుఁ బ్రయోజనమాంద్యమేమియుం
గలుగదు ఫాలమందుఁ దిల • కం బిడునప్పుడు సేత నద్దమున్
గలిగినఁ జక్కఁజేసికొనుఁ • గాదె నరుం డది చూచి భా. 52

ఉ. దక్షుఁడు లేనియింటికిఁ బ • దార్థము వేఱొకచోటనుండి వే
లక్షలు వచ్చుచుండినఁ బ • లాయనమై చనుఁ గల్లగాదు ప్ర
త్యక్షము వాఁగులున్ వఱద • లన్నియు వచ్చిన నీరు నిల్చునే
యక్షయమైన గండి తెగి • నట్టి తటాకములోన భా. 53

ఉ. దానపరోపకారగుణ • ధన్యత చిత్తములోన నెప్పుడున్
లేని వివేకశూన్యునకు • లేములు వచ్చిన వేళ సంపదల్
పూనిన వేళ నొక్కసరి • పోలును జీకున కర్ధరాత్రియుం
దైన నదేమి పట్టపగ • లైన నదేమియు లేదె భా. 54

ఉ. దానము సేయఁగోరిన వ • దాన్యున కీయఁగ శక్తిలేనిచో
నైనఁ బరోపకారమున • కై యొకదిక్కునఁ దెచ్చియైన నీఁ
బూనును మేఘుఁ డంబుధికిఁ • బోయి జలంబులఁ దెచ్చి యియ్యఁడే
వాన సమస్తజీవులకు • వాంఛితమిం పెసలార భా. 55

ఉ. దానముచేయనేరని య • ధార్మికుసంపద యుండి యుండియున్
దాని ఫలాప్తి నొందఁగుఁ బ • తథ్యము బూరుగుమ్రాను గాచినన్

దాళిపుణ్యులెల్లనల తృ • భా పురిపోవఁడె ఘోంతి గాలిచే
డ్డానలలోన నేమిటికి • గాక యుత్పోత్పాతములౌను భా. 56

చ. నడవక చిక్కి లేమి యగు • నాఁడు నిజోదరపోషణార్థమై
యడిగి భుజించుటెల్ల ఘన • కార్యము స్వాంగ్యముకాదు పాండవుల్
గడుబలశాలు లేవురు న • ఖండవిభూతిఁ గొలంగి భిక్షముల్
గుడువరె యేకచక్రపురిఁ • గుంతియుఁదారొక చోటు భా. 57

చ. సుకవుల నేర్పుచాలనిమ • నుష్యుఁడెఱుంగక తప్పనాడినం
గడుఁగృపతోఁ దెలంగుదురు • కానియనల్పరుతజ్ఞులెల్లఁ ద
ప్పేదుగులు వెట్టుచున్న దమ • నవ్వఁదు బాలుని ముద్దునేయుఁగాఁ
దొడ్డగుచున్న రింతెకాని వడఁ • ద్రోయుదురే మొగ్గలైన భా. 58

ఉ. నేరిచి బుద్ధిమంతుఁడగు • నీతివివేకము చెప్పినం దెదం
గారణమున్నవాని కది • గైకొనఁ గూడదు నిక్కమే మహా
చారుఁడు రావణాసురుఁడ • సహ్యము నొందఁడె చెట్టుకాలముం
జేరువనైననాఁడు నిర • సించి విభీషణు బుద్ధి భా. 59

చ. నొగిలినవేళ నెంతటి ఘ • నుండును దన్నొక రొక్కనేర్పుతో
నగవడి పోఁదనేయక త • నంతట బల్మికిరాఁడు నిక్కమే
జగమున నగ్నియైనఁ గడు • సన్నగిలంబడియున్న నింధనం
బెగయఁగఁ ద్రోచి యూఁదకమ • తెట్లురవుల్కొననేర్చు భా. 60

ఉ. పండితులైనవారు దిగు • వందగ నుండఁగ నల్పుఁడొక్కఁడు
ద్దండతఁ బీఠమెక్కిన బు • ధప్రకరంబుల కేమి యెగ్గగున్
గొండొకకోఁతి చెట్టుకొన • కొమ్మల నుండఁగఁ గ్రింద గండభే
రుండమదేభసింహనికు • రుంబము లుండవె చేరి భా. 61

చ. పట్టుగ నిక్కఁ జూచున్ మదమ్ము • బట్టి మహాత్ములఁ దూఱనాడినం
బట్టిన కార్యముల్ చెడును • ప్రాణముపోవు నిరర్థదోషముల్
పుట్టు మహాత్ముఁ గాదని విచు • ద్ధినొనర్చిన యజ్ఞతంత్రముల్
మట్టకపోవఁ దక్షునికి • మానసుఁడు వచ్చెఁగదయ్య భా. 62

చ. పరహితమైనకార్య మతి • భారముతోడిదియైనఁ బూను స
త్పురుషుఁడులోకముల్పొగడఁ • బూర్వమునందొకకాలవర్షము
న్గురియఁగఁ జొచ్చినన్ గదిసి • గొబ్బున గోధనరక్షణార్థమై
గిరి నొక కేల నెత్తెనఁట • కృష్ణుఁడు ఛత్త్రముభాతి భా. 63

చ. పలుచని నీచమానవుఁడు • పాటిఁ దలంపక నిష్ఠురోక్తులం
బలుకుచు నుండుఁగాని మఱి • భాసురుఁడైన గుణప్రపూర్ణుఁ డ
ప్పలుకులఁ బల్కఁబోవఁడు ని • బద్ధిగ నెట్లన వెల్తికుండఁదాఁ
దొలఁకుచు నుండుఁ గానిమఱి • దొల్కునె నిండుఘటంబు భా. 64

చ. పలుమఱుసజ్జనుండు ప్రియ • భాషలెపల్కుఁగఠోరవాక్యముల్
పలుకఁడొకానొకప్పుడవి • పల్కినఁ గీడునుగాదు నిక్కమే
చలువకువచ్చి మేఘుఁడొక • జాడను దావడగండ్లరాల్చినన్
శిలలగునోటు వేగిర మె • శీతలనీరము గాక భా. 65

ఉ. పాపపుఁ ద్రోవవాని కొక • పట్టున మేను వికాస మొందినన్
లోపల దుర్గుణంబె ప్రబ • లుంగద నమ్మఁగఁ గూడ దాతనిన్
బాపరకాయకున్ నునుపు • పైపయిఁ గల్గినఁ గల్గుఁగాక నే
రూపున దానిలోఁ గలవి • రుద్ధపుఁజేఁదు నశించు భా. 66

ఉ. పూనిసభాగ్యరేఖ చెడి • పోయినపిమ్మట నెట్టిమానవుం
డైనను వాని నెవ్వరుఁ బ్రి • యంబునఁ బల్కరు పిల్వరెచ్చటం
దా నది యెట్లొకోయనినఁ • దథ్యము పుష్పమువాడి వాసనా
హీనత నొందియున్నయెడ • నెవ్వరు ముట్టుదురయ్య భా. 67

ఉ. పూరితసద్గుణంబు గల • పుణ్యున కించుకరూపసంపదల్
దూరములైనవానియెడ • దొడ్డగఁ జూతురు బుద్ధిమంతు లె
ట్లారయ గొగ్గులైన మఱి • యందులమాధురిఁ జూచి కాదె ఖ
ర్జూరఫలంబులం బ్రియము • చొప్పడలోకులుగొంట భా. 68

ఉ. ప్రల్లదనంబుచే నెఱుక • పాటొకయింతయు లేక యెచ్చటన్
బల్లిదుఁడైన సత్ప్రభు న • బద్ధము లాడినఁ ద్రుంగిపోదు రె
ట్లల్లసభాస్థలిం గుమతు • లై శిశుపాలుఁడు దంతవక్త్రుఁడుం
గల్లలు గృష్ణునిం బలికి • కాదె హతంబగు టెల్ల భా. 69

ఉ. పేరిమినూర్చి యల్పునకుఁ ♦ బెద్దతనంబును దొడ్డవానికిం
దామతి దుచ్ఛపుంబని నె ♦ దం బరికింపక యీయరాదుగా
వామకరంబుతోడఁ గుడు ♦ వంగుడిచేత నపానమార్గముం
దోమఁగవచ్చునే మిగులఁ ♦ దోఁచనిచేఁతలుగాక భా. 70

చ. ఫలమతిసూక్ష్మమైనను నృ ♦ పాలుఁడు మంచిగుణాఢ్యుఁడైనచో
నెలమి వివేకు లాతని క ♦ పేక్ష యొనర్తు రదెట్లు చంద్రికా
విలసనమైనఁ దామనుభ ♦ వింపఁ జకోరము లాసఁ జేరవే
చలువగలట్టివాఁడగుటఁ ♦ జందురు నెంతయుఁగోరి భా. 71

ఉ. బంధురసద్గుణాఢ్యుఁ డొక ♦ పట్టున లంపట నొందియైన దు
స్సంధి దలంపఁ డన్యులకుఁ ♦ జాలహితం బొనరించుఁగాక శ్రీ
గంధపుఁజెక్క రాగిలుచుఁ ♦ గాదె శరీరుల కుత్సవార్థమై
గంధము లాత్మఁబుట్టఁ దరు ♦ గంబడి యుండుటలెల్ల భా. 72

చ. బలముదొలంగు కాలమునఁ ♦ బ్రాభవ సంపదలెంత ధన్యుఁడున్
నిలుపుకొనంగ నోపఁడది ♦ నిశ్చయ మర్జునుఁ డీశ్వరాదులం
గెలిచినవాఁడు గోయలకుఁ ♦ గీడ్పడి చూచుచుఁ గృష్ణభార్యలం
బలువుర నీయఁడే నిలువఁ ♦ బట్ట సమర్థుఁడు గాక భా. 73

చ. బలయుతుఁడైనవేళ నిజ ♦ బంధుఁడు తోడ్పడుఁగాని యాతఁడే
బలముతొలంగెనేని తన ♦ పాలిటిశత్రు వదెట్లు పూర్ణుఁడై
జ్వలనుఁడు కానఁగాల్చు తఱి ♦ సఖ్యముఁజూపును వాయుదేవుఁడా
బలియుఁడు సూక్ష్మదీపమగు ♦ పట్టున నార్పదె గాలి భా. 74

ఉ. బల్లిదుఁడైన సత్ప్రభువు ♦ పాయక యుండినఁగాని రచ్చలోఁ
జిల్లరివారు నూఱుగురు ♦ సేరినఁ దేజముగల్గ దెయ్యెడన్
జల్లనిచందురుం డెడసి ♦ నన్నపుఁజుక్కలు కోటియున్న రం
జిల్లునె వెన్నెలన్ జగ ♦ ము చీకటులన్నియుఁ బాయ భా. 75

చ. భుజబలశౌర్యవంతులగు ♦ పుత్త్రులఁ గాంచినవారి కెయ్యెడన్
నిజహృదయేప్సితార్థములు ♦ నిక్కము చేకుఱుఁ గుంతిదేవికిన్
విజయబలాఢ్యుఁ డర్జునుఁడు ♦ వీరవరాగ్రణి మెప్ప దేవతా
గజమును దెచ్చి తల్లి వ్రత ♦ కార్యము దీర్చఁడె తొల్లి భా. 76

ఉ. భూనుతులైన దేవతలు • పూర్వము కొందఱు వావిదప్పినన్
మాని చరింతురో యనుచు • మానవు లట్లు చరింపఁ జూలదేర
భోనిధు లన్నియుం దనదు • పుక్కిటఁ బట్టి నగస్త్యుఁ డంతమా
ప్రానిక కెవ్వఁ డోపునది • పూర్ణమహోగ్రత సుమ్ము భా. 77

ఉ. భూపతి కాత్మబుద్ధి మదిఁ • బుట్టనిచోటఁ బ్రధాను లెంతవి
జ్ఞాపరిపూర్ణులైనఁ గొన • సాగదు కార్యము కార్యదక్షులై
యోపిన ద్రోణభీష్మకృప • యోధులనేకులు గూడి కౌరవ
క్ష్మాపతి కార్య మేమయినఁ • జాలిరె చేయఁగఁ బోరు భా. 78

ఉ. భూరిబలాఢ్యుఁడైనఁ దలఁ • పోయక విక్రమకేళిచే నహా
కారము నొందుటల్ తగవు • గా దతఁ డొక్కఁడె మానవోత్తముం
వీరపరాక్ర దక్షుఁడు • వింటికి నీ సరియంచ నంచుఁ దా
నూరక వింటి నెక్కిడఁగ • నోపఁడు కృష్ణుఁడు లేమి భా. 79

ఉ. భ్రష్టుని కర్థవంతు లగు • బాంధవు లెందఱు గల్గినన్ నిజా
దృష్టము లేదు గావున ద • రిద్రతఁ బాయఁగ లేదు సత్కృపా
దృష్టిని నిల్పి లోకుల క • తిస్థిరసంపద లిచ్చు లక్ష్మి యా
జ్యేష్ఠ క దేటికిం గలుగఁ • జేయదె తోడనె పుట్టి భా. 80

చ. మదిఁ దనునాసపడ్డ కొల • మంచి గుణోన్నతుఁ డెట్టిపేదనున్
వదలఁడు మేలుపట్టున న • వశ్యము మున్నుగ నాదరించుఁ గా
త్రిదశవిమానమధ్యమునఁ • దెచ్చి కృపామతి సారమేయమున్
మొదలనిడండె ధర్మజుఁడు • మహాత్ము సురాలయమందు భా. 81

ఉ. మాటలకోర్వఁజాలఁ డభి • మానసమగ్రుఁడు ప్రాణహాని యౌ
చోటుల నైనఁ దానురుర • చూచుచునుండుఁ గొలకులోపలన్
నీట మునింగినప్పు డతి • నీచము లాడిన రాజరాజు పో
రాట కునర్చి నేలఁబడఁ • డాయెన భీమునిచేత భా. 82

ఉ. మానవనాథుఁ డాత్మరిపు • మర్మ మెఱింగినవాని నేలినం
గాని జయింపనేరఁ డరులఁ • గాకుత్స్థదక్షుఁడు రామభద్రుఁ డా
దానవనాయకుం గెలువఁ • డా నటులోర్వ దదీయనాభిక్షా
స్థానసుధ న్విభీషణుఁడు • తార్కాణి చెప్పకయున్న భా. 83

ఉ. మానవుఁ డాత్మ కిష్టమగు • మంచి ప్రయోజనమాచరింపఁ బోఁ
గా నొక యల్పుఁ డొక్కఁ డది • గాదని పల్కినవానిపల్కు కై
కోలఁగఁ జూడఁ డా పరిస • మంచిన భోజనవేళ నీఁగ తా
లూఁదినవంటకంబు దిన • కుండఁగ నేర్పగునోటు భా. 84

ఉ. మాలిని చెప్ప నెల్లెఱుఁక • మాలినవాఁ డటు చేసినన్ మహా
హాని ఘటించు నెట్లనిన్ • కైక నసంశయము న్మదిపైఁ గృపా
హీనతఁ బల్కినన్ దశర • థేశ్వరుఁ డంగనమాటకై గుణాం
భోనిధి రాముఁ బాసి చని • పోవఁడె శోకముతోడ భా. 85

చ. మును పొనరించుపాతకము • మోసును జీవుల కెల్లఁ బూని యా
వెనుకటి జన్మమం దనుభ • వింపక తీఱదు రాఘవుండు వా
లిని బడనేసి తా మగుడ • లీల యదూద్భవుఁడై కిరాతుచే
వినిశితబాణపాతమున • వీడ్కొనఁడే తనమేను భా. 86

ఉ. రాకొమరుల్ రసజ్ఞుని ది • రంబుగ మన్నన నుంచినట్లు భూ
లోకమునందు మూర్ఖుఁ దమ • లోపల నుంపరు నిక్కమే కదా
చేకొని ముద్దుగాఁ జదువు • చిల్కను బెంతురుగాక పెంతురే
కాకము నెవ్వరైన శుభ • కారణ ! సన్మునిసేవ్య ! భా. 87

ఉ. లోకములోన దుర్జనుల • లోఁతు నెఱుంగక చేరరాదు సు
శ్లోకుఁడు చేరినం గవరుఁ • జూతురు చేయుదు రెక్కసక్కెముల్
కోకిలఁ గన్నచోట గుమి • గూడి యుపద్రవపుంగూఁత లార్చుచుం
గాకులు తన్నవే తఱిమి • కాయము తల్లడమంద భా. 88

ఉ. లోను దృఢంబుగాని పను • లోభిని నమ్మి యసాధ్యకార్యముల్
కాపక పూనునే నతఁడు • గ్రక్కునఁ గాలిడు నోటిపుట్టిపై
మానవుఁ డెక్కిపోవ నొక • మాటు బుటుక్కున ముంపకుండునే
తా నొకలోఁతునం గెడపి • దాఁటి దరింపఁగ లేక భా. 89

ఉ. వంచన యింతలేక యొక • వంటిమహాత్ముల నాశ్రయించినం
గొంచెము కాని మేలనను • కూడ దదృష్టము లేనివారికిన్
సంచితబుద్ధి బ్రహ్మ తన • శంఖము వీఁపున మోచునట్టి రా
యంచకు దుంపతూండ్లు దిన • నాయెఁగదా ఫలమేమి భా. 90

ఉ. వట్టిచుఁ దండ్రి యర్థమును • వర్తనుఁడైనను కాని వానికిం
బుట్టినపుత్త్రకుండు తన • పుణ్యవశంబున దొడ్డధన్యుఁడౌ
నెట్టన వట్టిపిత్తుమును • పెంతయుఁ గొంచెము దానఁ బుట్టునా
చెట్టు మహోన్నతత్వమును • జెందదె శాఖలనుండి భా. 91

చ. వలనుగఁ గానలందుఁ బ్రతి • వర్షమునం బులి నాలుగైదు పి
ల్లలఁ గనుదూడనొక్కటి • నిలంగను ధేనువు రెండుమూఁడు నేఁ
డుల కటులైన బెబ్బులి • కుటుంబము లల్పము లాయె నాలమం
దలు గడువృద్ధిఁ జెందవె • యధర్మము ధర్మముఁదెల్ప భా. 92

చ. వాఁవదు కూరసంగతి యు • వశ్య మొకప్పుడు సేయఁబడ్డచోఁ
గొలఁదియె కాక మిక్కుటము • గూడదు తమ్ములపాకులోపలం
గలసిన సున్న మించుకయె • కాక వహించుక మిక్కుటైనచో
నలుగడఁ జుఱ్ఱుచుఱ్ఱుమని • నాలుక పోక్కకయున్నె భా. 93

ఉ. వానికి విద్యచేత సిరి • వచ్చె నటంచును విద్య నేరఁగాఁ
బూనఁగఁ బోనుఁగాక తన • పుణ్యము చాలక భాగ్యరేఖకుం
బూనఁగ నెవ్వఁడోపు సరి • పోఁ జెవి పెంచును గాక దృష్టతా
హీనుఁడు కర్ణభూషణము • నెట్లు గణింపఁగ నోపు భా. 94

ఉ. సంతతపుణ్యశాలి నొక • జాడను సంపద వాసిపోయి తా
సంతటఁ బోక నెట్టుకొని • యప్పటియట్ల వసించియుండు మా
సాంతమునందుఁ జందురుని • నన్నికళల్ వెడఁబాసి పోయినం
గాంతి వహింపఁడోటు తిరు • గంబడి దేహమునిండ భా. 95

చ. సకలజనప్రియత్వము ని • జంబుగఁ గల్గిన పుణ్యశాలి కొ
క్కొకయెడ నాపదైనఁ దడవుం • డదు వేగమె పాసిపోవుఁగా
యకలుషమూర్తియైన యమృ • తాంశుఁడు రాహువు తన్ను మ్రిం
గినం దకటకమూఁతి యుండఁడె దృ • ఢస్థితి నెప్పటియట్ల భా. 96

ఉ. సన్నుతకార్యదక్షుఁ డొక • చాయ నిజప్రభ యప్రకాశమై
యున్నపుడైన లోకులకు • నొండొకమే లొనరించు సత్త్వసం
పన్నుఁడు భీముఁ డాద్విజుల • ప్రాణము గాఁడె యేకచక్రమం
దన్నకగా బకాసురుని • నేపున రూపడఁగించి భా. 97

చ. సరసగుణప్రపూర్ణునకు • నన్నపుదుర్గుణ మొక్కవేళయం
దొరసిన నిట్లు నీఱుఁదగు • నో యని చెప్పిన మానవేర్చునేగా
బురద యొకించుకంత తముఁ • బొందిన నేఁడుఁ జిల్లవిత్తు పై
నొరసిన నిర్మలత్వముల • నుండవె నీరములెల్ల భా. 98

చ. సరసదయాగుణాంబుగా • జాణ సహింగిడుపొచ్చి యుండియుం
దఱుచుగ వానికానపడి • దాయఁగ వత్తురు లోకులెట్లనం
జెఱకురసంబు గానుఁగను • జిప్పిలిపోయిన మీఁదఁ బిప్పియై
ధరఁబడియున్నఁ జేరవె ము • దంబునఁ జీమలు పెక్కు భా. 99

ఉ. సారవివేకవర్తనల • నన్నుతి కెక్కినవారితోఁ బలం
జేసినయంత మూఢులకుఁ • జేపడ దానడ యెట్టు లన్నఁగా
సారములోన హంసముల • సంగతి నుండెడి కొంగపిట్ట కే
తీరునఁ గల్గనేర్చును ద • దీయగతుల్ దలపోయ భా. 100

ఉ. స్థానము తప్పివచ్చునెడఁ • దా నెటువంటి బలాఢ్యుఁడున్ నిజ
స్థానికుఁడైన యల్పుని క • తంబున నైనను మోసపోవుఁగా
కానలలోపల న్వెడలి • గంధగజం బొకనాఁడు నీటిలోఁ
గానక చొచ్చినన్ మొసలి • కాటుకు లొంగఁబడదోటు భా. 101

చ. సిరిగలవాని కెయ్యెడలఁ • జేసిన మేలది నిష్ఫలంబగున్
నెఱిగుఱిగాదు పేదలకు • నేర్పునఁ జేసిన సత్ఫలంబగున్
వఱపునవచ్చి మేఘుఁ డొక • వర్షము వాడినచేలమీఁదటం
గురిసినఁగాక యంబుధులఁ • గుర్వఁగ నేమిఫలంబు భా. 102

చ. సిరిఁ దెనేని సింహగుహ • చెంత వసించినఁ జాలు సింహముల్
కరులవధింపఁగా నచటఁ • గల్గును దంతచయంబు ముత్యముల్
హరువుగ నక్కబొక్కకడ • నాశ్రియ పొందిన నేమి గల్గెడుం
గొరిసెలు దూడతోఁకలును • గొమ్ములు నెమ్ములుగాక భా. 103

చ. స్థిరతరధర్మవర్తనఁ బ్రసిద్ధికి నెక్కినవాని నొక్కము
ష్కరుఁ డతినీచవాక్యములఁ • గాదనిపల్కిన నమ్మహాత్ముఁడుం
గొఱఁతవహింపఁ డెయ్యెడన • కుంతిని పూర్ణసుధాపయోధిలో
నరుగుచుఁ గాకి రెట్ట యిడి • నందున నేమికొఱంత భా. 104

చ. సిరిగలవాఁడు లక్ష్యపడగు • చిత్తమునందుఁ దలంచినంతనే
నతులకు నెట్టికార్యమును • నన్ జతకాదు బహుప్రయత్నముల్
జరిపిననైన లేమిమ్మెడ • సత్యము సుమ్మిది. నేలఁ గంటపం
డరయఁగ ద్రోటఁ గందదుగ • దా యదును సాధ్యముపోల్కి భా. 105

చ. స్ఫురతరకీర్తిమంతు లగు • పుత్త్రులఁ గాంచినఁగాక మూఢ ము
ష్కరులఁ గనంగఁ దేజములు • గల్గవుగా మణికీలితాంగుళా
భరణము లంగుళంబులకు • భవ్యతఁ బెట్టినఁగాక గాజుటుం
గరములు పెట్టినంతన వి • కాసము గల్గునటయ్య భా. 106

ఉ. సేనగ వాంఛితాన్నము భు • జింపఁ గలప్పుడు గాక లేనిచో
మేనులు దప్పియుండుట నిజ • మేకద దేహము కగ్నిహోత్రుఁడౌ
నే నిజభోజ్యముల్ గుడుచు • నేనియుఁ దృప్తివహించు లేనినాఁ
డూని విభూతిలో నడఁగి • యుండఁడె తేజము దప్పి భా. 107

ఉ. కాల్చినఁ బుట్టుబుద్ధి తిర • మైన విధంబునఁ బెట్టుబుద్ధు లా
వేళల నంతెకాని పతి • వెన్కను నిల్వవు హేమకాంతి తా
న్నాళుల నుండుఁగాని యొక • నాఁడు పదంపడి సానఁబట్టినన్
వాలుకయుండునే యినుప • కాటుక జాయుచుఁ బోక భా. 108

ఉ. హీనకులంబునందు జని • యించినవారికి సద్గుణంబు లె
న్నేనియుఁ గల్గియున్న నొక • నేరము చెందక పోదు పద్మముల్
భానుని గాంచియుండ బురదఁ • బుట్టుటవల్ల సుధాకరోదయం
బైన నసహ్యమొందవె ప్రి • యంబునఁ జూడఁగ లేక భా. 109

ఉ. ఇంతుక నేర్పు చాలఁడ వి • హీనతఁ జెందిన నాకవిత్వమున్
మించు వహించె నీకతన • మిక్కిలి మెట్లనఁ దోలుబొమ్మలన్
మంచివివేకి వానితెర • మాటుననుండి ప్రశస్తకీర్తి నా
డించిన యాడవే జనుల • డెందము నిండఁగ ప్రీతి భాస్కరా. 110

భాస్కరశతకము

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

శ్రీరామలింగేశశతకము.

సీ. శ్రీగౌరి సామేన • శిరసునం జదలేఱు
మురువైన కేలను • మ్రొక్కనలవాలు
గుజ్జుచేఁబపు ముద్దుఁ • గుజ్జు మెక్కులికన్ను
పునుకకంచంబును • భూతిపూఁత
గబ్బరాతిత్తడి • బెబ్బులితోలును
గాంలిమేపరి సూడి • గములజోడు
గట్టురాపల్లును • కడలిబత్తలికయు
పలమురిదాలుపు • వాఁడికూపు
తే. గలిగి భువనత్రయంబు ర • క్షణము సేయు
నఖిలమెంచెడి నీపేర • నంకితముగ
నీసశతకంబుఁ జెప్పెదఁ • జిత్తగింపు
రామలింగేశ రామచం • ద్రపురవాస. 1

సీ. దానవత్త్వము గల • మానిసి యని పల్క
నసురవర్తనుఁ డన్న • యర్థ మబ్బు
ననిహతవిక్రముం • డని సన్నుతించిన
రణాభీరుఁ డన్న య • ర్థము లభించు
నలసమానాకృతి • నా నస్ఫురద్రూపి
యన్న యర్థము నదే • యనుసరించు
ధీరహితుం డని • తెలిసి వర్ణింప మే
ధాహీనుఁడన్న య • ర్థము లభించు
తే. మనుజలోకాధిపతినిఁ గీ • ర్తనము సేయ
శబ్దములె నుతిం దగఁ డని • చాటిచెప్ప
వేఱె వాని నుతింపంగ • వేడ్కఁ గలదే, రామ... 2

సీ. తెరవాట్లు గొట్టిన • ద్రవ్యంబు పెట్టుటకంటె
న్యాయార్జితాన్న మిం • తైనఁ జాలు
తోఁటలు నఱికిన • దొడ్డచావడికంటె
ననఘమై తగుపంచ • యరుగు మేలు
బహుఘాతుకుఁడు పెట్టు • పాయసాన్నముకంటె
సద్వర్తనుఁడు బోయు • జావ మేలు
అందఱఁ జెఱచి వే • య్యావు లిచ్చుటకంటెఁ
గష్టార్జితం బొక్క • గవ్వ మేలు
తే. గర్వపడుదురు తమపాట్లు • గాన లేక
ప్రభువుల మటంచు దుర్నయో • పాయరతులు
వారిఁ బొగడంగ నా కుత్స • వంబు లేదు, రామ... 3

సీ. మాన్యంబు లీయ స • మర్థుఁ డొక్కఁడు లేఁడు
మాన్యము ల్చెఱుప సా • మంతు లంద
ఱెండినయూళ్ల గో • డెఱిఁగింపఁ డెవ్వఁడుఁ
బండినయూళ్లెన్నఁ • బ్రౌఢులంద
ఱితఁడు పేద యటంచు • నెఱిఁగింపఁ డెవ్వఁడుఁ
గలవా నిసిరి యెంచఁ • గలరు చాలఁ
దనయాలి చీఁకటి త • ప్పెన్నఁ డెవ్వఁడుఁ
బెఱకాంత అంకెన్నఁ • బెద్దలంద
తే. ఱట్టిదుష్టుల కధికార • మిచ్చినట్టి
రాజు ననవలెఁగాక దు • ర్నయుల ననఁగ
నేమిపని యున్నయది సత్య • మిందుకిలను, రామ... 4

సీ. మల్వతీలను బ్రిదల్ • మాపంగ వచ్చును
వర్షంబుఁ గురిపింప • వశము గాదు
కలవానిచే దండు • గలు గొనవచ్చును
ధనహీనుఁ బ్రోవంగఁ • దరము గాదు
పందులఁ బోడిపింపఁ • బరుగు లెత్తఁగ వచ్చుఁ
బులులను శిక్షింపఁ • బోవరాదు

బలము చాలనివాని • భంగింపఁగా వచ్చుఁ
జేవఁ గల్గినవానిఁ • జెనకరాదు
తే. పాప మార్జించుటకుఁ గాక • ప్రాభవంబు
ప్రజలయాపదఁ బాపనో • వడుగదయ్య
నీకటాక్ష ప్రసాదంబు • లేక యున్న, రామ... 5

సీ. శ్రీమంతు నాజ్ఞప్తి • సేయఁ డొకండును
బరులనేరము లెన్నఁ • బరుగులెత్తుఁ
దోఁటలు నఱికిన • దోస మెన్నఁ డొకండు
నడవిఁ గొట్టుకుమని • యాజ్ఞవెట్టు
సరదిఁ గొర్మ్మంచిన • నటి జెప్పఁ డొకండు
తుప్పఁ గంటినవాని • దోసమెన్ను
నమ్మఁ గొల్చినవాని • న్యాయమెన్నఁ డొకండుఁ
దప్పఁ గొల్చినవాని • తప్పఁ జెప్పు
తే. నిట్టిపెద్దల కధికార • మిచ్చి పట్టి
రాజు పనవలెఁ గాక దు • ర్నయుల నణఁగ
నేమిపని యున్నయది సత్క • వీంద్రులకును, రామ... 6

సీ. ఆక్రమింపఁగవచ్చు • నన్య రాష్ట్రంబులు
ప్రజల నందఱ బాధ • పఱుపవచ్చు
నన్యాయమున విత్త • మార్జింపఁగావచ్చు
విభవంబు పెంపుగా • వింపవచ్చు
మిత్రాధికారంబు • మీటి వేయఁగవచ్చు
మహితోపకారంబు • మఱవవచ్చు
నొకమాటవల్కి వే • ఱొకటి సేయఁగవచ్చు
సంపదున్నతికి గ • ర్వింపవచ్చు
తే. నాయు వధికంబుగాఁ గూర్ప • నలవి యగునె
దుర్నయులు మీఁదెఱుంగక • దుడగమున
యిహపరములకు వెలియగు • రింతెకాక, రామ... 7

సీ. మేలు చేసినయట్టి • మిత్త్రునిఁ జెఱఁగొట్టి
పెద్దకోటలుబలిఁ • బెట్టనేల
తనపాలి పుణ్యభూ • ధవుని కెగ్గొనరించి
గంధసింధురములఁ • గట్టనేల
తను గొల్చుబంట్ల జీ • తములు తక్కువ జేసి
ఘోటకంబులు పెక్కు • గూర్పనేల
ప్రజలను బడఁదంని • పాట్లకగ్గము జేసి
యగ్రహారంబు లీ • యంగ నేల
తే. యనికి నిందల కోడిగట్టి • యలరునట్టి
నృపుని కీదృశభావస • మృద్ధులెల్ల
శశశృంగాలంకృతులుగావె • చర్చసేయ, రామ... ౮

సీ. మానంబుఁ దూల్చుట • మన విచ్చగింపమి
గడపి వేయుట లోభ • కారణంబు
దర్శనం బీయమి • తప్పు సైఁపక యుక్క-
పెదమోముఁ బెట్టుట • ప్రియము లేమి
గర్వంబుఁ దెల్పుట • కార్యాంతరాసక్తి
సహాయము గాదంట • జరపు నేర్పు
నరయదు మన్నరం • ధ్రాన్వేషణాసక్తి
యతివినయంబు ధౌ • ర్త్యంబుఁ దెలుపు
తే. నిట్టిప్రభు దుర్నయపుఁ జేష్ట • లెఱుఁగ లేక
వెంబడిఁ జెడినాఁడె పో • వెఱ్ఱివాఁడు
దాని గొడఁబడఁ డింగిత • జ్ఞానశాలి, రామ... ౯

సీ. పదుగురుఁ గోఁతివెం • బడి సంచరింపరే
వాహకుల్లేరె శ • వంబునకును
గంగిరెద్దుకు లేవె • ఘనతూర్యరావముల్
కోటిమి గల్గదె వార • కామినులకుఁ
బులి గోవుఁ జంపి న • క్కలను బోషింపదె
స్థూలకాయము లేదె • దున్నలకును

బుప్పిపంటికి లేదె • పుట్టంబుఁ జుట్టుట
చే ఋధరుం డెట్టు • వెంటరాడె

తే. న్యాయపద్ధతి నడువని • యవనిపతికి
నెన్నిచిన్నెలు గలిగిన • నెందుకొఱకు
అంతమునఁ జూడవలయు నా • యత్యసుఖము, రామ-10

సీ. కుమతియుఁ జుట్టంబుఁ • గొండెగాఁడు ప్రియుండు
కరుణా విహీనుండు • కార్యదక్షుఁ
డారులసంపద కోర్వ • కుండెడు వ్రతనిష్ఠ
క్రిత్వమస్థానంబు • కపటచింత
దుర్బలహారణంబు • దోశ్శక్తికి ఫలంబు
కృత మెఱుంగక యుక్తి • కీర్తిగరిమ
వ్రిజలగో డాలకిం • పమియు ప్రాభవచిహ్న
దబ్బఱ లాడుట • తగవునేర్పు

తే. పాపభీరుఁడు గాని భూ • పాలునకును
నిట్టిన్నృపు నాశ్రయించిన • నేమిగలదు
ధార్మికస్థలి యాచిన • దగ్ధమగును, రామ... 11

సీ. కొండెంబు వానికిఁ • గొనచెవి ముత్తెంబు
నర్థాతురత వాని • హారయష్టి
యనృతోక్తివాసి జి • హ్వారంగనర్తకి
ఘాతుకత్వము వాని • కూఁతకోల
ముష్కరత్వము వాని • ముంగొంగు బంగారు
కూహకత్వము వాని • గోడచాటు
కూటసాక్ష్యము వాని • కూర్చుండు గద్దె చూ
పోపమి వానికి • నొయగుబిళ్ల

తే. పాపభీరుండు గాని భూ • పాలునకును
నిట్టిన్నృపు నాశ్రయించిన • నేమిగలుగు
ధార్మికస్థలి యాచన • దగ్ధమగును, రామ... 12

సీ. ఆపన్నరక్షఁ జే • యఁడు గాని వజ్జన
పీడవేళఁ బోనీకఁ • [illegible]
నయశాస్త్రగరిమ పు • రాణముగాని దుర్నయ
వ్యాపార[illegible] సి • ద్ధాంతవేత్త
శాస్త్రైవఁ ధనమోహమ్ముఁ • గర్వ్చి [illegible]
పరులసొమ్ము హరింప • బ్రహ్మాస్త్రకాయ
కలనైన సత్యంబుఁ • బలుక నోపఁడుగాని
యనృతంబు లాడ స • హస్రముఖుఁడు
తే. అనుచుఁ దనదుచరిత్రంబు • లవనిజనులు
నిందసేయఁగఁ బ్రిదుకు దు • ర్కీర్తినృపుని
వైభవంబార యనిమెచ్చ • వాఁడె జనుఁడు, రామ... 13
సీ. తనతల్లి చోటనె • దుష్టు నటించిన
దురితాత్ముఁడగు గురు • ద్రోహమెంత
కొం కొకింతయులేక • గురుని కెగ్గొనరించు
కఠినాత్మునకుఁ గృత • ఘ్నత్వమెంత
కృత మెఱుంగని మహా • కిల్బిషాయత్తచి
త్తునకు మిత్రద్రోహ • మనఁగ నెంత
పరమమిత్రుల బాధ • పఱచు దుర్నయునకుఁ
బరిజనుల సందేఱ బాధ • పఱుచు టెంత
తే. యనుచుఁ దనదు చరిత్రంబు • లవనిజనులు
నిందసేయంగఁ బ్రిదుకు దు • ర్కీర్తినృపుని
వైభవం బౌరయని మెచ్చు • వాఁడెజనుఁడు రామ... 14
సీ. కడువింత యగు స్థోల • కాయంబు గలుగుట
చిత్రభూషాంబర • స్థితి నలరుట
తూర్యనాదంబుల • తోఁ జనుదెంచుట
వాలవ్యజన[illegible] • [illegible] గనుట
శృంగవేత్రోద్ధతిఁ • [illegible]
[illegible] • [illegible].

స్వానియంత్రవాద్యంబు • ఫిడి లిల్ల యూఢామట
మానసుడద్రి నషిందు • మూర్తమును గనుట
తే. గంగిరెద్దుకు మూర్ఛిళా • శ్రాంతు వరుసు
భేద మింతైనను గాని • పింఛమట్టి
వ్రిభువు లేకిడ వశ్యమి • పకవి చెవరె, రామ... 15

సీ. తలకొని పాదుసా • తలఁ దన్నఁగాఁజూచు
మిహిర బింబమునైన • మ్రింగఁజూచు
దిగ్దంతితోనైనఁ • దీకొనంగను జూచు
బెబ్బులితోనైనఁ • బెనఁగఁ జూచు
జలరాసులైనను • జంగఁ జాఁచఁగఁ జూచు
నాకసంబును గేల • నంటఁజూచు
గాలాహినోటను • గాలు వెట్టఁగఁ జూచు
యమునితోనైనఁ బో • రాడఁ జూచు
తే. నెమకి పేత్వంబుఁ దనసత్త్వ • మెఱుఁగలేక
పరుగులెత్తు దురాశ దు • ష్పార్థివుండు
దానికిఫలంబు మూలతో • పోనిసుమ్ము. రామ... 16

సీ. సారమేయం బుట్టి • చేరుఁ దెంపునుగాని
పడకుండఁ బట్టునే • పాలకుండ
కోఁతి కొబ్బరికాయ • కొనకెక్కి పడఁద్రోసి
దానిఫలంబులు • దాఁపఁగలదె
ముద్దుసలి పెండ్లాడి • మదిత యౌవనము వ్య
ర్థము జేయుఁ గాకేమి • దానఁ గాంచు
గాకి ముంగల కోఁజఁ • గడిచి తొంకలపాలు
గావింపుఁ గాకేమి • కాంచుఁ దానఁ
తే. జెనుగు నమ్మఁ జౌరుసంపదఁ • జెఱుచుఁ గాని
తినదు ఫలమేమి గల్గును • తిథ్యమరయ
నిందమాత్రంబు వానికి • నిల్చు జగతి, రామ... 17

సీ. చిక్కినపశుమేను • చింతఁ జూచును గాక
బలిసిన పసరంబు • పైకిఁ బోదు
నక్క పీనుంగుల • డొక్క లీడ్చునుగాని
బ్రదికిన జంతువు • పైకిఁ బోదు
వెలసైన తరుశాఖఁ • దొలుచును నుసిపుర్వు
చేవ గల్గినచోటఁ • జేర లేదు
పుంటిమీఁదను నీఁగ • గంటువెట్టునుగాని
గట్టి నెమ్మేనిపైఁ • గదియ లేదు
తే. బీదలను దుష్ప్రభుఁడు బాధ • పెట్టుఁగాని
చేవ గలవారి చెంతకుఁ • జేర లేఁడు
సింహము మదేభకుంభముల్ • చింపఁజూచు, రామ...18

సీ. పరకాంతఁ బట్టను • పాయంబు గల్గదే
పరులనిందకు భయ • పడుటగాక
బలమున్న దుర్బలుఁ • బరిభవింపఁగ రాదె
పాపంబునకు స్రుక్కఁ • బడుటగాక
కలిమి గల్గిననాఁడు • గర్వింపఁగా రాదె
యదితొలంగ హసింతు • రనుటగాక
యధికార మున్ననాఁ • డాక్రమింపఁగ రాదె
యది సన్నపడ దక్క • దనుటగాక
తే. దుర్నయులు మీఁ దెఱుంగక • మూండగమునఁ
గార్యమునుమించఁ జేసిత • త్కార్యభరము
లనుభవింపుదు రాయా • యవసరముల, రామ... 19

సీ. ఒకటి గల్గఁ బదింటి • కూహ గావించును
పదిగల్గ నూటికిఁ • పాలుపడును
నూఱు గల్గినఁ బది • నూర్లకపేక్షించు
వేయి గల్గినఁ బది • వేలుగోరు
నయుతంబు గల్గిన • నాశించు లక్షకు
లక్ష గల్గినఁ బది • లక్షలకును

పాటి వెట్టుచు నుండుఁ • బదిలముగ లబ్బినఁ
గోటి చాలదె నని • కోర్కి సేయుఁ
తే. చాలు నని యెంత గల్గిన • స్వాంతమునను
నంతసిలఁడు గదా ధనా • శానిమగ్నుఁ
డాశ విడువకయున్న సౌ • ఖ్యంబు గలదె, రామ...20

సీ. ప్రాభవం బుండి పా • పభయంబు లేకున్నఁ
బ్రజల నేగతి బాధ • పఱుపరాదు
ధనలోభ ముండి నిం • దకు భయపడకున్నఁ
గావింపఁడే యెంత • కార్యమైన
దయ లేకయుండి సం • తాన బాహుళ్యం బైన
నోసరింపరాని కీ • డొకటిఁ గలదె
ముష్కరత్వం బుండి • మూర్ఖ సంగతియున్నఁ
బాల్పడఁడే యెంత • పనికి నైనఁ
తే. గాఁగల విపత్తికి భయంబు • గదురకుండి
కాదనెడివారు లేకున్న • ఖలుఁడెప్పుడు
కానిపని కెంతకైన న • గ్గంబు గాఁడె, రామ... 21

సీ. జలధివేష్టిత మహీ • చక్రమేలెడి రాజు
వెంటఁ జేరెఁడు భూమి • గొంటుబోఁడు
కొండంత ధనరాశిఁ • గూర్చు సంపన్నుండు
వెంటఁ గాసైనఁ • గొంటు బోఁడు
బహుధాన్యరాసులు • పార్జించు నాతండు
వెంట సోలెఁడు కొల్చి • కొంటు బోఁడు
బహుమూల్యవస్త్ర సం • పాదకుం డగువాఁడు
వెంట వేలెడుగుడ్డఁ • గొంటు బోఁడు
తే. ఇన్నియు నెఱింగి దుర్నయుం • డెందు కొఱకు
త్యాగభోగంబు లుడిగి లు • బ్ధత వహించు
వానిజన్మంబు జన్మమే • వసుధలోన, రామ... 22

సీ. జంగాలపాలు దే • వాంగుల విత్తంబు
కాఁపువిత్తము పంజ • కాకిపాలు
బలిజీలవిత్తంబు • పట్టిదాసరిపాలు
గొల్లవిత్తము పిచ్చు • గుంటిపాలు
వ్యాపారివిత్తంబు • వారకాంతలపాలు
కల్లువిత్తము రుంజ • కానిపాలు
పరజాలపాలిష్టు • కరణాలసొమ్ము ఘూ
ర్జరులవిత్తంబు • తస్కరులపాలు
తే. కవుల కీఁగలజాతి రాదొ • క్కటియు లేదు
వితరణము వైశ్యులకుఁ బెండ్లి • వేళఁగలదు
కొంగుబంచిరి నృపతులా • కూటికొఱకు, రామ... 23

సీ. తమరు దానముసేయఁ • దలపోయ రేకదా
పరుల దానంబు సైఁ • పంగలేరు
తమరు సత్యమువల్కఁ • దలపోయ రేకదా
పరుల సూనృతము సైఁ • పంగలేరు
తమరు సజ్జనగోష్ఠి • దలపోయ రేకదా
పరుల సద్గోష్ఠి సైఁ • పంగలేరు
తమరు సద్వ్రతనిష్ఠఁ • దలపోయ రేకదా
పరులసద్వ్రతము సైఁ • పంగలేరు
తే. దుర్నయులు వారిగుణములు • దోషములుగాను
దానికిఫలంబు యమునవి • ధానమునను
దేటపడుఁగాక యొరులకుఁ • దెలియవశమె, రామ... 24

సీ. నోరువాఁడైన బూ • తేరచింపఁగఁజూచు
ధనము పెంపైనను • న్నత వహించుఁ
కులరూప సంపద • గలిగిన గర్వించు
వయసున్న పరవధూ • వాంఛఁ బెనఁగు
బలమున్న దుర్బలుఁ • బరిభవింపఁగఁజూచు
దృఢవిద్య యున్న వా • దింపఁ దివురు

త్యాగ మించుకయున్న • దస్యుఁ డాఁ బొగడఁ జూచు
పతితుఁ జెబ్బిన నూరకయు • నూరకుఁ జూము
తే. దుర్నయులు వారిగుణములు • దోయు రాదు
దానికిఫలంబు యమునన్ని • ధానమునను
దేటపడుఁగాక యొరులకుఁ • దెలుపఁ దరమె, రామ .. 25

సీ. అచ్చినవాని యి • ల్లరకట్టఁగాఁ జూచు
దానియమోచిన...•...జూపు
నలుసైన వానియి • ల్లాక్రమింపఁగఁ జూచుఁ
దనకు గడ్డనఁ బా • దములు వట్టు
వణువుఁగాఁ జూచుఁ గొం • డంతైనఁ దనతప్పు
గోరంత యొరుతప్పు • కొండ సేయు
బంధుల కిడఁ డంచుఁ • బరుని దూషించును
తనయిల్లుఁ జొచ్చినఁ • దటకవెట్టు
తే. దుర్నయుల దుర్గుణంబులు • దోయు రాదు
దానికిఫలంబు యమసన్ని • ధానమునను
దేటపడుఁగాని యొరులకుఁ • దెలుపఁ దరమె, రామ... 26

సీ. ఖరశాబమునకుఁ జ • క్కని జవ్వనముభంగి
సారమేయమున కా • జ్యంబుభంగి
జారచోరాళికిఁ • జందోదయముభంగి
కౌశికంబునకు భా • స్కరునిభంగి
రోగికి మలయమా • రుతము చందంబున
గాలిమేకరికి సు • గంధిభంగి
వెలిచవుల్ మరిగిన • వెంఁదికిఁ బలిభంగి
గలితదంతునకు శే • ష్కాలికభంగి
తే. పందునకు లేఁతవాయుంపు • వకయుభంగి
వాయసమునకుఁ గోకిల • స్వనము భంగి
దుష్టునకు సజ్జనుండు హి • తుండుఁ గాఁడు, రామ... 27

సీ. మలయభూధరపవ • మాన మల్పం బయ్యు
జంఝూనిలముకంటె • సౌఖ్యకరము
చెలమలోపలి జలం • బల్పమై యుండియు
శరధితోయముకంటె • శర్మదంబు
అల్పమై యయ్యు విపంచి • కలమంజులధ్వని
భేరీరవముకంటెఁ • బ్రియకరంబు
కొంచెమయ్యు సువర్ణ • కుసుమంబు పృథుకర్ణి
కారంబుకంటె సౌ • ఖ్యప్రదంబు
తే. గుణము గలవానిసంపద • కొంచెమయ్యు
నర్థిజనులకుఁ బ్రియకరం • బగు మనుందు
నెంతసిరియున్న ఫలమేమి • యొడ్డెలకును, రామ... 28

సీ. కణుమీఁగలపట్టుఁ • గడఁగి రేఁపఁగవచ్చుఁ
దప్పించుకోరాదు • దాని పోటుఁ
బలుమనశ్వముఁ దోఁకఁ • బట్టి యీడ్వఁగవచ్చుఁ
దప్పించుకోరాదు • దాని తాఁపుఁ
గాఁకచేఁ బొరుగిల్లుఁ • గాల్చి రావచ్చును
తనయిల్లుఁగాచుకోఁ • దరముగాదు
... ...
తే. దుర్నయులు మీఁదెఱుంగక • దుండగమునఁ
గార్యములు మించఁ జేసి త • త్కార్యఫలము
లనుభవింపుదు రాయాయి • యవసరముల, రామ... 29

సీ. కన్నంబుఁ ద్రవ్వుత • స్కరుఁ డింటివానికి
వాడ లేదని ముంత • వైచి చనునె
తెరవాటుకాఁడు చిం • తించునే కట్టిన
బట్ట దుల్చిన మాన • భంగ మనుచు
వలఁ బడ్డమెకము చూ • ల్వహియుంనె ననుచును
విడువంగఁ జూచునే • వేఁటకాఁడు

జూదమందు పరకాంత • శయ్యపైఁ జారిచి
పాడిగా దని పల్కి • వదలి చనునె
తే. యాత్మజను గుత్తగూకల • కమ్మునాతఁ
డరణము లోనంగఁ జూచునే • యల్లునకును
నెఱుఁగ రింతియు కాశ ప • శేంగితంబు, రామ... 30

సీ. గోముఖవ్యాఘ్రంబు • కూరలోనిదునాభి
కప్పకూఁతలు గూయు • కాలభుజగ
మెరలోనిగాలము • నేటిలోపల నూబి
పైఁ బూరి గప్పిన • పాడునూయి
పైఁ బండ్లు గలిగి లో • పలఁ బుచ్చుతరుశాఖ
గోంగళిమూల దా • కొలుపురాయి
చోర నేమరించి ముంను • కొను ప్రవాహంబు
కనుగుపట్టినఁ జుట్టు • కొనుద వాగ్ని
తే. దుర్జనుఁడు వాని నమ్మినఁ • దొడరకున్న
హాని యెటువంటివానికి • నైన జగతిఁ
దలఁ దడవి బాసజేసినఁ • దగదు నమ్మ, రామ... 31

సీ. మితభాషి యగువాని • మేదకుం డని పల్కు
జడుఁ డంచు వచియించు • శాంతపరుని
సంగవిరక్తుఁ బుం • సత్వము లేనివాఁడను
సబహుళాశనుని రో • గార్తుఁడనును
కరుణాసమగ్రు వి • క్రమహీనుఁ డనిపల్కు
దానశీలుని వేష • ధారి యనును
అవలేపరహితు వి • ద్యాహీనుఁ డనిపల్కు
తెలియునివాఁ డను • దీర్ఘదర్శిఁ
తే. బనికిమాలినవాఁ డనుఁ • బాపభీరుఁ
బుడమి నెవ్వరు పొగడికేఁ • బొందగలరు
దుర్జనునిచెంత నెంత సా • ధుత్వమున్న, రామ... 32

సీ. కోఁతికి జల్తారు • కుళ్ళాయి, యేటికి
పిరజాజి పూదండ • విధవ కేల
ముక్కుఁడితొత్తుకు • ముత్యంపు జత్తెల
యద్దమేటికిని జా • త్యంధునకును
మాచకమ్మకు నేల • పాత్రిక ఘాతంబు
కూర్రచిత్తునకు స • ద్గోష్ఠి యేల
అంకుబోతునకు స • ద్వ్రతనిష్ఠ లేటికి
వావి యేమిటికి దు • ర్వర్తనునకు
తే. మాటనిలకడ సుంకర • మోటకేల
చెవిటివానికి సత్కథా • శ్రవణ మేల
సరసకవితారసంబు ము • ష్కరుని కేల, రామ... 33

సీ. కోఁతికి జల్తారు • కుళ్ళాయిఁ బెట్టిన,
గోళ్ళ పిక్కలు జేసి • కుప్ప బెట్టు
కుక్క నందలములో • గూర్చుండఁ బెట్టిన,
చెంగిలాకులు నాఁక • సిలకు నుఱుకు
దొడ్డపుట్టంబుఁ దొ • త్తుకుఁ గట్టఁ బెట్టిన,
నది సేఁడమఱకల • కగ్గపఱచుఁ
ఊడిపెను మృదుశయ్య • జేర్చిన విడిచి బల్
పెంటగుట్టలఁ బవ్వ • ళింపఁ జూచు
తే. హీనజాతికి నధికార • మిచ్చె నేని
హీనవర్తనమునఁ జరి • యించెఁ గాని
పూనుకొని పెద్దపోకలు • పోఁగలఁడె, రామ... 34

సీ. కోయిల రొదసేయఁ • గూయదే కాకంబు
దంతివచ్చినబాట • దుంతరాదె
పొగడపూఁ దొడిగినఁ • బూయదే మోదుగు
పాల పండిన వేము • పండకున్నె
శిష్టుఁడు నర్తింప నా • డవె పిశాచంబులు
నడువదే రాయంచ • నడువ బకము

దొర దాల్పుగ్రహణముల • త్రాడుగఁజే భృత్యుండు
కొండెక వ్రాయఁడే • గురుఁడు వ్రాయ
తే. దొడ్డవాఁడు కవిత్వంబు • దొడరి చెప్ప
నల్పుఁడు కవిత్వము రచింప • నభిలషించు
వారి వారింపఁ బనిలేదు • వరకవులకు, రామ... 35

సీ. ఒడ్లపైఁ బ్రాఁకుచు • నుండిన నదిపెంపు
దూలిపోవును స్వల్ప • కాలమునను
గట్లపైఁ బొరలంగ • గట్టుతటాకంబు
నిమిషమాత్రంబైన • నిలువ లేదు
పెక్కుగాఁగఁ బెరిగి • క్రిక్కిరియువనంబు
దవవహ్ని జరియించి • దగ్ధమగును
అధికారమత్తత • యత్యుచ్ఛ్రయంబైన
నది శీఘ్రముననె పెం • పణఁగిపోవుఁ
తే. పాపకర్ముఁడు గావించు • బాధ కడలి
యవధి లేదని కృశియింతు • రవనిజనులు
తెలియఁబడవె సుయోధ నా • దులచరితలు, రామ...36

సీ. కదలునే యూఁగ తె • క్కలగాడ్పున సురాద్రి
యింకిపోవునె యనా • వృష్టి జలధి
తొలఁగునే తమము ఖ • ద్యోత జృంభణమున
నాఱునే చుళుకోద • కాప్తి దవము
పాగచే బంధింపఁ • బడునె మత్తేభంబు
కట్టచే నిలుచునే • గాంగఝరము
గొడ్డళ్ల బయలౌనె • ఘోరకాంతారంబు
చెదలు గ్రిమ్మఁ జేవ • శిథిలమౌనె
తే. మొదిరిన తత్త్వంబుఁ దమసత్త్వ • మెఱుఁగ లేక
పలుకుదురు పెద్దపలుకులు • తులువజనులు
తొలఁగఁద్రోయంగ వశమౌనె • దొడ్డవాని, రామ...37

సీ. చోరజారులకు ను • త్సుకత గల్గదటంచు
నుదయింపకుండునే • యుష్ణకరుఁడు
వెనుకఁబట్టునె రాజ • వీథిఁ జరించుచోఁ
గుక్కఁగూఁతకు భద్ర • కుంజరంబు
తీతువ చాలరేఁగి • దిక్కుల రొదసేయ
సంచరింపకయున్నె • సాళువంబు
నక్కలన్నియుఁ గూడి • యొక్కటై మొఱుంగ
ధాటిసేయకయున్నె • మేటి మెకము
తే. కుమతు లయినట్టివారికిఁ • గొంచెతికిని
హీనవు గాకుండునని సత్క • వీశ్వరుండు
వేఁడకుండునె యరసి పృ • థ్వీశులెందు, రామ... 38

సీ. తనతల్లి శిశువుల • తలఁద్రుంచి వైచిన
చెడుముండ యనుచు వ • చింపరాదె
తనతండ్రి యొరుల వి • త్తము ప్రమోషించిన
నన్యాయవర్తనుం • డనఁగరాదె
తనదేశికుఁడు పర • దారసంగ మొనర్పఁ
బాపకర్ముండని • పలుకరాదె
తనరాజు జగదుప • ద్రవకారి యైనను
గ్రూరాత్ముఁ డనుచు వా • కుచ్చరాదె
తే. ఇట్టిపలుకులు తప్పుగా • నెన్నునట్టి
కుటిలచిత్తుల గర్వంబుఁ • గొంచెపఱుప
నీక శా కన్యులకుఁ గోలు • నే వచింప, రామ... 39

సీ. నెక్కొను విస్ఫుర • న్నిధి కేఁగఁ గల్గిన
నమృతాంబునిధి నోల • లాడు సుఖము
నెలకొను నింపుగ్రి • న్నిధి కేఁగఁ గల్గిన
భవ్యరంభా నాట్య • పాటవంబు
కల్గఁగదా శాను • గమనంబు గల్గిన
ద్వీపాంతరసువస్తు • వీక్షణంబు

సమకూడుఁ బాదుషా • సముఖంబు గల్గినఁ
బృథుతరమానసా • భీష్టసిద్ధి
తే. సాధనం బూహసేయక • సాధ్యవస్తు
లాభ మెనయంగ నాత్మఁ ద • లంతురేల
జాలుట్రలది యింగితజ్ఞాన • సరణిగాదు, రామ... 40

సీ. ఆశకు ముదిమియు • నర్థికి సౌఖ్యంబు
ధనపరాయణునకు • ధర్మచింత
కఠినమానవునకుఁ • గరుణాపరత్వంబు
వెఱ్ఱిమానిసికి వి • వేకగరిమ
యల్పవిద్యునకు న • హంకారశూన్యత
జారకామినికి ల • జ్జాభరంబు
బహుజనద్వేషికిఁ • బరమాయు రభివృద్ధి
గ్రామయాచకునకు • గౌరవంబు
తే. తామస గుణాఢ్యునకును స • త్త్వము గుణంబు
పాపభీరుత సంతాన • బాహ్యునకును
గలుగు ననువార్త గలదె లో • కములయందు, రామ...41

సీ. శక్తి చాలనివాఁడు • సాధుత్వము వహించు
విత్తహీనుఁడు పాప • వృత్తిఁ దలఁచు
వ్యాధిపీడితుఁడు దై • వతభక్తిఁ బొరలాడు
ముదిమి పాతివ్రత్య • మునకుఁ జొచ్చు
నాపద బ్రాప్తింప • నన్యార్తికిఁ గృశించు
భారంబు పైఁబడ్డ • బరు వెఱుంగు
రమణి లేకున్న వి • రక్తి మంచిద యను
తనివార మానిన • ఋతనముఁదాల్చు
తే. నెంతవారలకైన మ • హీతలమున
నిట్టిభావవిరక్తుల • కేమి ఫలము
తినరుచియుఁ జొరలేఁతును • దెలియఁబడదె, రామ...42

సీ. పసరంబు పాడైన ♦ పసుల కాపరితప్పు
ప్రజలందు మూర్ఖులైన ♦ ప్రభువుతప్పు
భార్య గయ్యాళియైన ♦ ప్రాణనాథునితప్పు
తనయుండు ధూర్తుడైన ♦ తండ్రితప్పు
అశ్వంబు దాఁటైన ♦ నారోహకునితప్పు
దంతి దుష్టైన దా ♦ మంతుతప్పు
సైన్యంబు చెదరిన ♦ సైన్యనాధునితప్పు
కూఁతురు చెడుగైన ♦ మాతతప్పు
తే. ఇట్టితప్పు లెఱుంగక ♦ యిచ్చవచ్చి
నట్లు చరియించువానికి ♦ పోనివచ్చు
నాడికలు గల్గునది సిక్క ♦ మరసి చూడ, రామ... 43

సీ. తల్లి సేవించిన ♦ దైవతార్చన మేల
తండ్రి గల్గినఁ బెన్ని ♦ ధాన మేల
దీనరక్షణ మున్నఁ ♦ దీర్థాటనం బేల
విద్యాధికత యున్న ♦ వేష మేల
పరమమిత్త్రుం డున్న ♦ బంధువర్గం బేల
పతిభక్తి గల్గిన ♦ వ్రతము లేల
రసికత్వమున్నను ♦ రత్నభూషణ మేల
ఘనసాహసం బున్నఁ ♦ గవచ మేల
తే. ఇష్టసంసిద్ధిఁ గన దంతి ♦ నెక్క నేల
కవిత గలిగిన శాభ్యాస ♦ కారమేల
తగువినయమున్న వశ్యౌష ♦ ధంబులేల, రామ... 44

సీ. జనులు నిందించిన ♦ సామ్రాజ్య మేటికి
యక్కఱ కొదవని ♦ యర్థ మేల
జయము సిద్ధించని ♦ సాహసం బేటికి
సిరి లభింపనిరాజ ♦ సేవ యేల
ఆతురం బెఱుఁగని ♦ యధికార మేటికి

కోర్కె దీఱని సతి • కూటమేల
వినయంబు గల్గని • వితరణంబేటికి
క్షమ దొలంగిన తప • శ్చర్యయేల
తే. శాంతి సుందరమున లేని • కలిమి యేల
పరుల నొప్పించు వాక్శక్తి • ధరణ మేల
కవుల కీయనిదాతృత్వ • గరిమ యేల, రామ ... 45

సీ. అతిసమర్థునకు సే • యంగరానిపని లేదు
విద్యాధికున కెందు • వింత లేదు
పరుషోక్తునకు నోటఁ • బలుకరానిది లేదు
సత్యసంధునకు భ • యంబు లేదు
మానవంతునికి నిజ • దాతఁ దన్నది లేదు
దురితాత్మునకు పాప • వఱుస లేదు
భాగ్యశాలికి లభిం • పని శోభనము లేదు
చెడ్డవానికి రాని • చేటు లేదు
తే. నేర్పు తిరిగినవానికి • నింద లేదు
కష్టమోర్వకయున్న సౌ • ఖ్యంబు లేదు
జ్ఞాననిధి గాకయున్న మో • క్షంబు లేదు, రామ... 46

సీ. అర్థాతురునకుఁ గ్ర • హ్యాగ్రాహ్యములు లేవు
కవిజనంబుల కెందుం • గనిది లేదు
కుక్షింభరుఁడు గాని • కూటికి రోయఁడు
కామాతురుండు దర్థ • కాంక్ష బడఁడు
వెలిచక్కఁ గ్లానుకాంత • వెఱువదు నిందకు
నీఁతకు మిక్కిలి • లోఁతు లేదు
పాపశీలునకు ద • యాపరత్వము లేదు
వెఱ్ఱివానికి సాధు • వృత్తి లేదు
తే. మద్యపాయికి ననరాని • మాట లేదు
గ్రామ్యునకుఁ గల్గ దెందు నా • గరికమువరి
తప్పులెంచంగఁ బోవఁ డు • త్తమకులజుఁడు, రామ... 47

సీ. జనసమ్మతము లేని • పని సేయఁగూడదు
చలము కూడదు కార్య • సాధకుండు
గుట్టు పోనిచ్చిన • గిట్టుఁ బెద్దఱికంబు
దుర్వ్యయపరుఁడైనఁ • దొలఁగు సిరియు
ఘనతృష్ణ పెరిఁగిన • మును పున్నది నశించు
నోరుచేటుఁ గోరఁ జే • టొందుఁ దనకు
దుడుకు సేయఁగరాదు • దూరంబు చూడఁగాఁ
బట్టినపని కడ • ముట్టవలయుఁ
తే. తెలివి చాలనిపని సేయఁ • గలుగుఁ గీడు
అడుగవచ్చిన లేదను • టనుచితంబు
దుర్జనులొలంది యొఱుఁగుట • దొడ్డతనము, రామ... 48

సీ. మరణంబు మేలగు • మానము చెడుకంటె
గొంచెమైనను బంచి • కుడువ మేలు
తనవిత్తహాని కో • ర్చిన పూలబడవలె
హితవున్నచోట న • ప్పీయఁ దగదు
విత్తంబు చాలని • విభవంబు కొఱగాదు
కుదువఁ బెట్టఁగరాదు • కుంకనంబు
ఆలస్య మొనరింప • నమృతంబు విషమౌను
తగవు దప్పినమాటఁ • దలఁపరాదు
తే. వదలవలయు నృపోపద్ర • వంపువృత్తి
విడువవలయును మూర్ఖప్ర • ధీవరేంద్రుఁ
ద్రోయవలయును గపటబం • ధువులమైత్రి, రామ... 49

సీ. దైవంబు కృపలేక • తను బ్రోవఁ డెవ్వఁడు
మోహ మగ్గలమైన • మొనయుఁ గీడు
ఒంటరి ఘనమైన • నూర నుండఁగరాదు
చింత పెగ్గలమైనఁ • జిక్కు మేను
గర్వంబు లావైన • గల్గుఁ బరాజయం
బాశ హెచ్చైన సౌ • ఖ్యము నశించు

బలము తక్కువయైనఁ • బైటఁబెట్ట బరుగు
సంచార ముడిగిన • సడలు రక్షి
తే. స్థలము విడిచిన మిత్రుఁడే • శత్రుఁ డగును
తండ్రి మేరదొలంగినఁ • దేవులు ముంచు
ముదిసి పెండ్లాడఁ జూచిన • ముప్పెఁగగ్గు, రామ... 50

సీ. పాపాత్మునకుఁ బాప • పత్తె మియ్యఁగరాదు
చాలనివానికిఁ గా • ల్చాఁచఁగాదు
తప్పు సేయనివాని • దండింపఁ గోరాదు
చేసినసుకృతంబుఁ • జెప్పరాదు
పలుగాకివానితో • భాషింపఁగారాదు
చెడ్డవానికి మేలు • సేయరాదు
ఆదాయ మొప్పఁగని • యప్పు సేయఁగరాదు
పరగురుతో • ద్వేష పడఁగరాదు
తే. పరుల ధనసంపద కసూయ • పడఁగరాదు
తనదు లేమికి ఖేద మం • దంగరాదు
పథువర్తన లివిగదా • చర్చసేయ, రామ... 51

సీ. కానున్నపనికిఁ జం • కలు వైచుకొనగాదు
గడచినదానికి దుఃఖ • పడఁగరాదు
అగపడ్డఫలముల • కాసింపఁగారాదు
నరనాథు నున్నచో • నమ్మరాదు
కలిసి తెలియరాదు • తెలిసి కలియరాదు
గుటివానిమాట యూరఁ • కొనఁగరాదు
తప్పివచ్చినచోటఁ • దాల్మి సేయఁగరాదు
ముద్దు చెల్లనిచోట • మురియరాదు
తే. ఇందుముఖులకు నధికార • మీయరాదు
ఆనుషంగికఫల మెల్ల • మానఁగరాదు
సాధువర్తన లివిగదా • చర్చసేయ, రామ... 52

సీ. ఇల్లుఁజూచినఁ దోఁచు • నిల్లాలిశుభవృత్తి
కేలివిద్య లగపడుఁ • బలుకఁ బడినఁ
గొలను లోఁతుగఁదీయ • జలము లోఁ తేర్పడుఁ
జేలపంటలు కొయ్య • కాలె తెలుపుఁ
బ్రజలపొంకముఁ దెల్పుఁ • బ్రభుధర్మపాలన
సుముఖత భావంబు • సొంపుఁ దెల్పుఁ
భాండశుద్ధియె తెల్పుఁ • బాకనైపుణ్యంబు
కూఁతురు ప్రకటించు • మాతగుణము
తే. కవితనేరుపు యతిఁ గూర్పు • కైపె తెలుపు
నిట్టిబహువిధ ధర్మములు • తెలుఁగునతఁడె
యింగితజ్ఞానశాలి మ • హీస్థలమున, రామ ... 53
సీ. ఎరువు నిత్యం బౌనె • యిల్లౌనె పందిలి
యిల నెండమావులు • జలము లౌనె
వరవు డిల్లౌ లౌనె • వాఁపు బలం బౌనె
కులటతనూజుండు • కొమరుఁ డౌనె
మెఱుపు దీపం బౌనె • మేఘుంబు గొడు గౌనె
స్వాంగవాద్యంబు తూ • ర్యంబు లౌనె
కత్తి తల్గడ యౌనె • కల యథార్థం బౌనె
పెను...వు క్కాలి • పీఁట యగునె
తే. కానివస్తువుఁ బట్టుకోఁ • గాంతి చేత
బెనఁగుమాత్రింబెకొని ల • భించ దేమి
దాని కొడఁబడఁ డింగిత • జ్ఞానశాలి, రామ ... 54
సీ. ముంజేతి కంకణం • బున కద్ద మేటికి
తంగేటిజంటికిఁ • దాపయేల
వెలికాటుగ్రిమ్మఁ గూ • రలు చప్పల్గాన నేల
పరుతెన్న నేల స్వ • భావగుణము
దొడ్డది యన నేల • దొర దాఁచ్చురత్నంబు
గోఁచిఁ బెట్టిన లేమి • దోఁచకున్న

జవాశ్వి యలుఁగదినఁ • జంక లెత్తఁగ నేల
విధవకుఁ దలసుళ్లు • వెనుక నేల
తే. వెఱ్ఱితన మున్నఁ జేష్టల • వికృతు లెల్లఁ
దేటపడుఁగాక వాక్రుచ్చి • తెలుపనేల
గృహిణి లేకున్న గృహసౌఖ్య • మెన్ననేల, రామ...55

సీ. ఏనుఁగు నిచ్చిన • దానకళానిధి
కంకణం బిచ్చుట • యాంసుళంబె
కథితసాలంకృతి • కన్యాప్రదాతకు
వరదక్షిణ యొసంగు • వార్త యెంత
యర్థికి నూటప • దార్లిచ్చుదాతకు
బత్తెం బొసంగుట • పాటిమాట
గ్రామం బొసంగిన • ఘనదానశీలున
కిల్లు గట్టించుట • యెంతవింత
తే. నిఖిలభువనావనైకని • ర్ణిద్రమతికి
నీకు నర్పోపు చేపాటి • నిపుణవృత్తి
కాన న న్నాదరించు సౌ • ఖ్యముగ నెపుడు, రామ...56

సీ. పిడికెఁడు బిచ్చంబుఁ • బెట్టని యతఁడెట్లు
కామితార్థము లీయఁ • గాంక్షసేయు
సంధ్యముక్క పఠింపఁ • జాలని యతఁడెట్లు
క్రిత్వనుష్ఠాన సం • గతికి నోపుఁ
దండ్రికి మృతతిథిఁ • దప్పించు నతఁడెట్లు
షణ్ణవతిశ్రాద్ధ • సరణి కోపుఁ
దప్పికి నీళ్ళీక • తలఁకువాఁ డెటువలె
నెలమి నిష్టాన్న సం • తృప్తిఁ జేయు
తే. నింగితజ్ఞాన మించుక • యెఱుఁగలేక
యాచక జనంబులెల్ల దు • రాశచేత
హీనమనుజుల యాచింతు • రింతె కాక, రామ.... 57

సీ. కలి యేమి సేయు భ • క్తిని భజింపఁగలవాని
సామయంబు మిళాశి • నేమి సేయు
ఘనధైర్యనిధిని శో • కం బేమి సేయును
కష్టమేమి యొనర్చుఁ • గర్మనిరతుఁ
దృష్ణ బాధించునే • స్పృహఁ దొలంగినవాని
హితవు నోర్చని ప్రియం • బేమి సేయు
మెలకువ గలవాని • నఘ మేమి గావించు
నెగ్గు మానహీను • నేమి సేయు
తే. వృత్తికి రోయనినరు మృత్యు • వేమి సేయు
నీమ మడలినవానికి గీ • డేమి సేయు
సంగతజ్ఞాని నౌరు ధౌర్త్య • మేమి సేయు, రామ... 58

సీ, పొరుగూరి కేఁగినఁ • బోవునే మూర్ఖత
కాదె పెండిలి సన్న • కల్లు దాఁచ
డొంకలో డాఁగఁ బ • డుగుపోటు దప్పునే
కాలొడ్డ నిలుచునే • గంగఝరము
* కుంతిరం బానె యొ • క్కఁడు దుమ్ముఁ గ్రితుయత్న
మింకిపోవునె యనా • వృష్టి జలధి
ధవుఁడు పిన్నైన వై • ధవ్యంబు దప్పునే
మానఁడె దీర్ఘాయువు • మంకు లేక
తే. నర్కుఁ డుదయింపఁ జేసెనె గు • హాతిమిరము
తాళ మెత్తుక పోవ దం • దనములోని
విత్త మలదడకుండునే • వెచ్చమునకు, రామ... 59

సీ. భయపలాయితునకుఁ • బ్రియశుక్రిధయ మేల
తాఁగ్రిడుఁ జెరింపఁగ ముహూ • ర్తంబు లేల
వారసాని చెలువోవఁ • దొత్తింట నిలచునే
చలువ లెక్కనున్ భై • షజ్యమేల
మద్యపానము సేయు • మాసివ్రతు మేటికి

* కుమతిచే చేడు పె యొక్కఁడుమంత్రి పాఠాంతరము.

మొదలు బోఁకగ వడ్డి • ముట్టు పెట్లు
పదవిహీనునకును • దైన్య మెక్కు లేటిక,
నయనవిహీనున • కంజ • నంబు లేల
తే. బండిఁగొన నేమిటికి లేక • పరిక లెత్త
బారికా మెచ్చనేటికిఁ • బౌరుషంబు
ఎత్త నేటికి శాపోశనం • బెంగిలికిని, రామ... 60

సీ. మనుజునిదారిద్ర్యహాని • మాత్సర్యం బెఱుఁగునే
తొలఁగునే వాయసం • బెద్దనొప్పి
మధుపానమత్తుఁడు • మ్రలిసేం యెఱుఁగునే
కింటివేదన మాశ • కం బెఱుఁగునె
పేనె మెఱుంగును • పెడతలకఁదురాతి
వ్రణమనుర్వ్యథ చీము • యెఱుఁగు పెట్లు
తనభార్య విరహావే • దన జారుఁ డెఱుఁగునే
మృగయుం డెఱుంగునే • మృగముబాధ
తే. యెఱుఁగునే యల్లుఁ డత్తవా • రింటిలేమి
ప్రజలకష్టము నిర్దయ • ప్రభు వెఱుఁగునె
యెఱుఁగ రింతియ కాక ప • రేంగితంబు, రామ... 61

సీ. ప్రజయార్తి యెఱుఁగని • ప్రభువు దూరము వెళ్ళి
వచ్చెనే మచ్చోటఁ • బచ్చెనేమి
యపకీర్తిభాజనుం • డై పుట్టి తనయుండు
పుట్టెనేమి యతండు • గిట్టెనేమి
ధర్మంబు బీముని • ధరణీశ్వరుం డింట
నుండెనేమి చితాగ్నిఁ • బండెనేమి
బహుజనద్వేషి యగు • ప్రభు నవ్యరాష్ట్రంబు
లేలెనేమి విపత్తిఁ • దూలెనేమి
తే. పతికి హితవు వాచరింపని • పద్మగంధి
చెంతల వసించెనేమి న • శించెనేమి
యిట్టివి భువి సౌభాగ్య • మెంచ కట్టొంటి, రామ... 62

సీ. కీ డేమిచేసెఁ జి • క్కవబక్క కాకికి
ఫణినేమి భేకంబు • బాధపఱచెఁ
బులి కేమి యపరాధ • ము ఘటించె ధేనువు
చిమ్మెట కెగ్గేమి • చేసె జీర
సేరమేమి యొనర్చెఁ • గీరంబు పిల్లికి
దుంత కళ్వం బేమి • దొసఁగుఁ జేసె
నొచ్చె మేమి యొనర్చె • నోరుగాలికి దీప
మెరగలి కడ నేమి • యొగ్గొనర్చెఁ
తే. జీవపురుషున కెగ్గేమి • చేసెఁ జేను
ఖలుఁడు కీ డొనరించు ని • ష్కారణంబు
సజ్జనపరంపరల కెల్ల • జగతియందు, రామ ... 63

సీ. పాత్రసంయోజన • ప్రతిభ గల్గినఁగాని
ధన మొసంగినఁ గాఁడు • దానశాలి
కర్తవ్యమున వివే • కంబు గల్గినఁగాని
గడ్డంబు పెరుగనఁ • గాఁడు పెద్ద
సముచితాచారంబు • సంగ్రహించినఁగాని
చదువుమాత్రమె కాఁడు • సద్ద్విజుండు
న్యాయమార్గంబున • నడువ నేర్చినఁగాని
పదుగురు సేవింపఁ • బ్రభువు గాఁడు
తే. విమలతరమైన సరసవి • వేకబుద్ధి
శిష్యసమితికి బోధఁ జే • సినఁగాని
దేశికుఁడు గాఁడు మంత్రోప • దేశమాత్ర, రామ ... 64

సీ. అఖిలజంతుద్వేషి • యగువానికడఁ జూడ
జాతిసిద్ధాంత • చర్చ యేల
దర్శనం బీయని • ధరణీశ్వరుఁడు పాప
నిర్భరుఁ డనుచు గ • ణింప నేల
వేఁడిన మోము వె • ల్వెలఁ బోవుదొర కీవి
వస లే దటంచును • బలుక నేల

వెలిపవుల్ మరగిన ♦ రఘుఁడు స్వకాంతఁ గ
న్నడచేసె నంచును ♦ నుడువ నేల
తే. పాకశరున్నిపై రాజ్య ♦ భరముఁ బూన్పఁ
బ్రిదల కెగ్గగు నని వచిం ♦ పఁగ నేల
యెఱుఁగ రింతియకాకప ♦ రేంగితంబు, రామ... 65

సీ. అల్పునితో నైన ♦ నధికునితో నైనఁ
జెలిమిఁ గావించినఁ ♦ జేటు వచ్చు
గోరంతవాఁడైనఁ ♦ గొండంతవాఁడైనఁ
బగకు నర్హుండు నృ ♦ పాలవృత్తి
విద్యాధికుం డైన ♦ విత్తాధికుం డైన
నజ్ఞాతకులునితో ♦ నంటఁ దగదు
ధన మెంతగల్గినఁ ♦ జన మెంతగల్గిన
గర్వ మొందకయున్కి ♦ కార్యపరత
తే. యిట్టినయమార్గ మెఱుఁగక ♦ యిచ్చవచ్చి
నట్లు చరియించువానికి ♦ హాని వచ్చు
నాడికలు గల్గు నిది నిక్క ♦ మరసి చూడ, రామ... 66

సీ. అప్పు దీర్పఁగ నైన ♦ నపహరింపఁగ నైనఁ
దలఁచువానికిఁ బ ♦ త్త్రంబు వలదు
పరగటిత్తైన ♦ భద్రేభ మైనను
త్యాగశీలునకు ల ♦ క్ష్యంబు గాదు
అనేకాశ గలవాని ♦ కల్పసంతోషికి
గణ్యంబు గాకుండుఁ ♦ గనకశిఖరి
నాథుండు రక్తుఁడై ♦ న విరక్తుఁ డైనను
దరుణి కేమిటికి సౌం ♦ దర్యరేఖ
తే. పరమహితుఁ డైన మిక్కిలి ♦ పగతుఁ డైన
నొక్కతీరుగఁ గన్పించు ♦ చుండుగాదె
చెఱుపఁ దలఁచినయట్టివు ♦ శ్శీలునకును, రామ... 67

సీ. పుణ్యనదీజలం • బులను సిద్ధము తాన
యొకఁడు తత్ప్రబంగక • యయియుమాత్రిఁ
ఇక్కభూసురు లొక్క • పెట్ట దీవింపంగ
నొకఁడు తాఁబుణ్య శుభుఁడు • బాదవశమ్ము
బహుశుభగ్రహదృష్టి • బలము గలిగినచోట
నొకకూరదృష్టికిఁ • దెప్పఁగు నుల్లు
పరిభవషోడశకళా • పరిపూర్ణచంద్రుఁడా
కృష్ణపక్షమున హానిఁ • గనుఁడు గాఁడె
తే. గుణము బహుళంబు దోషంబు • కొంచెమైనఁ
గొంకఁ జెందక యుండదు నె • క్కువగుణంబు
తాలిమాత్రైన నిదియె ప • ద్ధతి దలంప, రామ... 68

సీ. లవణాబ్ధి మాధుర్య • ము వహించునే నదీ
మధురోదకములు నం • ప్రాప్తి నలన
ఘనవిస్ఫులింగ భీ • కరదవాగ్ని జ్వాల
లాఱునే చుళుకోద • కాప్తి వలన
గతక మొక్కటిరాచి • కలుషమాత్రంబున
నేటిలోని జలంబు • తేటపడునె
యభిహతసర్వాంగుఁ • డౌమానవుని జిహ్వ
ననఁ దుఁ జొనుప స్వా • ద్యంబు గనునె
తే. పరిబలపాతక ప్రూర్ణుఁ డ • ల్పంబు సుకృత
మునను శుద్ధుఁడు గాకుండు • నను నికెక్క
మాడుఁ గాకేమి యుచ్చకం • బన్నతవాది, రామ... 69

సీ. ఆరగింపంగ తెరా • గ్యము గాక యుండునే
పైత్యక్కు బఱుసైనఁ • బనసపండు
మాధుర్య మొసఁగునే • మామిడిపంటికిఁ
దొడిహపట్టిన చేసి • దొడరుమాత్రి
గేదంగివిరి మాళిఁ • గిలింపకుండా రే
యాగ్రిభాగమున మాం • ద్యంబుమాత్రి

అఖిలాంగసీమ నా • యాకారంబు తిలకించు
సతికి ప్రాణమ్ము • లనఁగ నేమి
తే. గుణము బహుళంబు దోషంబు • కొంచెమైనఁ
గాదువఁ జెందకయుండు నె • క్కుడుగుణంబు
తాఁ జుమాత్రైన నీదయే ప • ద్ధతి దలంప, రామ... 70

సీ. గోవధఁ గావించి • గోరోజనంబు రో
గార్తుల కొసఁగఁ బు • ణ్యాత్ముఁ డౌనె
ఫలశాఖఁ బడమొత్తి • ఫలము లేఱించి భూ
సురుల కర్పించిన • సుకృతి యౌనె
నిండుతటాకంబు • ఖండించి చేఁపలు
మత్స్యభుక్కుల కంప • మాన్యుఁ డౌనె
గుడి గొట్టి యిటికలు • గూరిచి తులసి తి
న్నెలు రచించినఁ బుణ్య • నిలయుఁ డౌనె
తే. వ్రిబలపాతకపూర్ణుఁ డ • ల్పంబు సుకృత
మునను శుద్ధుండు గాకుండు • ననుట నిక్క
మాడుఁ గాకేమి యిచ్చకం • బన్నతపాది, రామ... 71

సీ. పతి వధూటిని భంగ • పఱుపంగఁ దలఁచిన
నెన్ని నేరము లైన • నెన్నవచ్చుఁ
బ్రభువు కొల్చినవాని • భంగింపఁ దలఁచిన
నెన్ని నేరము లైన • నెన్నవచ్చు
నరునకుఁ దననోట • నాలుక గలిగిన
వింతదేశంబు లె • వ్వియును లేవు
తనలోఁ బ్రియోజక • త్వము గల్గియుండిన
నాశ్రయింపఁగ నెంద • తైనఁ గలరు
తే. తనయొడల సాధుభావంబు • గలిగియున్న
సాధుజను లెందరైనను • జగతిఁ గలరు
మంచి దగు నూరు తననోరు • మంచిదైన, రామ... 72

సీ. మందు మూకిడి గండ • మాల మాన్పఁ గలండె
చక్కఁ జేయఁ గలండె • నక్కమోము
వ్రేలివంకర మాత్రి • వీఁగ నొత్తఁగ లేఁడు
కుదురు సేయఁ గలండె • గూనుపీఁపు
త్రోయఁజాలఁడు కుక్క • తోఁక వంకరమాత్రి
మేటివంకలు దీర్ప • నెవ్వఁడోపు
తనవారియొచ్చెంబుఁ • దాని తీర్పఁగఁ జాలఁ
డొరులయొచ్చెముఁ దీర్ప • నోపు నెవఁడు
తే. దైవకృతి మైనవంకరఁ • దలఁగఁ ద్రోయ
వశము గాకుండుఁ గద యెంత • వారికైనఁ
బొరలు దాని నెఱుంగక • మూఢజనుఁడు, రామ... 73

సీ. జిలుఁగుబెండ్లచేఁ • జెవులు పెంచఁగ నేర్పుఁ
గూర్చ నేర్చునె రత్న • కుండలములు
తంతువుల్ పెనచి నూ • త్రము రచింపఁగ నేర్చుఁ
దెచ్చునే హారమౌ • క్తిక చయంబు
సాధకుల్ గొనికూడ • సాము సేయఁగ నేర్చు
నొసఁగూర్పఁ గలఁడె భం • డనజయంబుఁ
బడరాని పాట్లెల్లఁ • బడుఁగాక యనయంబుఁ
బడయుఁగలండె సం • పత్సమృద్ధి
తే. నీకటాక్షప్రసాదంబు • లేకయున్న
ఫలముఁ జెందంగ నేర్చునే • పౌరుషంబు
పొరలు దాని నెఱుంగక • బుద్ధిజడుఁడు, రామ... 74

సీ. దాసికి దండంబు • తల గొరిగించుట
చెలికాని శిక్ష భా • షింపకునికి
భార్యకు దండంబు • పడకకు వెలిచేత
విబుధ దండము గార • వింపకునికి
అపకారిఁ గొట్టుట • యుపకృతి సేయుట
తాపసిదండంబు • తాల్మిచేత

గర్వాంధునకు శిక్ష • గణియింపకుండుట
ధనవంతునకు శిక్ష • తవ్వఁగొనుట
తే. ఇట్టినయమార్గ మెఱుఁగక • యిచ్చవచ్చి
నట్లు చరియించువానికి • హానివచ్చు
నాడికలు గల్గునది నిక్క • మరసిచూడ, రామ... 75

సీ. ఋణశేష మున్నను • రిపుశేష మున్నను
వహ్ని శేషంబున్న • వచ్చుఁగీడు
భుక్త్యవసాదన • రక్తినిద్రాసక్తి
యుగ్గలంబైనఁ గీ • డావహిల్లుఁ
గుత్సితాత్మునితోడఁ • గోపిజనముతోడఁ
గొండికవానితో • గోష్ఠి తగదు
అర్భకపశుమంది • రాంగరక్షలయందు
నేమఱు పాటొంద • నెగ్గుఁ జెందు
తే. నిట్టినయమార్గ మెఱుఁగక • యిచ్చవచ్చి
నట్లు చరియించువానికి • హానివచ్చు
నాడికలు గల్గునది నిక్క • మరసిచూడ, రామ... 76

సీ. పుట్టిపోసినవాఁడె • చుట్టాలచేరిక
కలిమి గల్గినవాఁడె • కాంతవలపు
సేవఁ జేసినవాఁడె • క్షితినాథుమన్నన
వయసు గల్గినవాఁడె • వనితరక్తి
విభవంబు గలవాఁడె • వెనువెంటఁ దిరుగుట
వడియున్నవాఁడె మా • వారలనుట
పోరిమి గలవాఁడె • పొరిగింటి పోరట
మఁగుడింపఁ గలవాఁడె • తగవు నూటి
తే. ఆత్మశక్తి దొలఁగిన • యవసరమునఁ
దనకు నెవ్వరు గానిది • తథ్య మరయ
బలిమితో నవయవములె • పనికిరావు, రామ... 77

సీ. పరసతితో రమియించు • భార్యఁ గూడుటకంటె
మలినదాసీసంగ • మంబు మేలు
అని కోపటించు పై • న్యాధిపత్యముకంటె
గోపాలకత్వంబు • కొంత మేలు
పరులఁ బీడించి చెడ్డ • ప్రాభవంబునకంటె
నంద మైతోఁచు భి • క్షాటనంబు
మానవిఁ జెప్పఁగ లేని • మంత్రిత్వమునకంటె
ఘనముగాదే సూప • కారవృత్తి
తే. తనదు చెల్లెలి దొడ్డభూ • ధవున కిచ్చి
యతనివలనను సిరిఁ గాంచు • నంతకంటె
సారమై తోఁచుఁ గొండ్లదా • సరితనంబు, రామ... 78

సీ. నగవుమార్దవము దం • తములు దోఁచనియున్కి
మనసు నొవ్వకయున్కి • మాటనేర్పు
ఎలమి రిక్తుల దాత • హింసించకుండుట
దానసౌష్ఠవము పా • త్రం బెఱుఁగుట
జనరంజనముచేత • ధనముఁ గూర్చెడినేర్పు
మొగమోట విడుచుట • తగవునేర్పు
అగపడనీమి మం • త్రాలోచనము నేర్పు
తఱి యెఱుంగుట రిపుఁ • జెఱచునేర్పు
తే. శక్తి బాగడించుకొను నేర్పు • సహానముద్రి
పెచ్చరించుట ఘనులు సే • యించు నేర్పు
మౌన మన్న్యల యొచ్చంపు • మాటనేర్పు, రామ... 79

సీ. ఊహించుచుండు పా • పోపాయ మొక్కటే
సమమైనయెడ మైత్రి • సలుపునతఁడు
ఊహించుచుండు దా • నోపాయ మొక్కటే
బలవంతు లోకువ • పఱచునతఁడు
ఊహించుచుండు భే • దోపాయ మొక్కటే
చెలుపఁ దల్లడము దు • ష్టులుఁ జనఁడు

ఊహించుచుండు దం • డోపాయ మొక్కటే
శరధరాకేతుచేఁ • బ్రముఖుఁడగుఁడు
తే. చతురుపాయప్రయోగ వి • జ్ఞాననిధులు
మంత్రు లెఱుఁగంగవలె వీని • మర్మమెల్ల
వ్యాఖ్యయము సేయుఁ గార్యంబు • నరుసవప్ప, రామ...80

సీ. చెఱువులో నీరు ని • ల్చిన పాన యోగ్యమౌ
నది వార్ధిఁ జేరఁ బా • నార్హ మౌనె
యుదక మల్పంబైన • నూబిలోఁ బడుచేవ
చెఱువు నిండిన వెన్కఁ • జిక్కు పెట్టు
చరణాయుధాండంబు • చట్టఁ డా నోర్చిన
నవయంగఁ జేసిన • నంప్రభుక్తి
వహ్నియల్పము దీసి • వలన నేమనఁ గూడ
దదియు రాజింప వీ • డంతగాల్పు
తే. నాశ్రయింపంగఁ దగినచో • టరి వధింపఁ
దనుఫలాపేక్ష కోర్మి యా • ద్ధత్త్యమునకు
వస్తుతత్త్వంబుఁ బరికింప • వలయుఁ బ్రౌఢ, రామ...81

సీ. శునకమైథున మప్పు • డూ లక్షికారంబు
లాత్యంత సౌఖ్యక • ష్టాస్పదంబు
లధమాధముం డని • ష్టాన్వితుండుఁ బ్రవాసి
జీవన్మృతులు వీరు • శీతలమున
సత్పదేశము త్రపో • మాతభక్తి లగువారి
కాద్యంతకష్ట సౌ • ఖ్యాస్పదంబు
శివలింగకృతి తటా • క వనప్రతిష్ఠలు
బ్రిటులువారలు చచ్చి • బ్రదుకువారు
తే. తనదు సేతకు ద్రికొంకు న • జ్జనూలిపీడ
యధికమై తోఁచుఁగద సజ్జ • నావళికిని
నొనమతుము కీడు తనచేతు • కోర్చు ఖలుఁడు, రామ...82

సీ. చెఱకుపిప్పికి మూఁగు • చీమలభంగిని
వ్యాఘ్రింబుతో నుండు • వరదుపోల్కె
నెంగిలిపుల్లపై • నీఁగయుకాకులరీతి
గోష్ఠాంగముల మూఁగు • కొంగజాలట్ల
శవముపైఁ గదిసిన • జంబుకంబులమాడ్కి
మలముపై మూఁగు నీఁ • గల విధమునఁ
గోరిందపాదలఁ బై • కొను నుష్ట్రములలీలఁ
గాటిలోఁ బొరలాడు • ఖరములట్ల
తే. కటికిచీఁకటిఁ దిరుగు ఘూ • కంబుపోల్కిఁ
గుళ్లుతిత్తికిఁ గవిసిన • కుక్కవలెను
దుష్టప్రభు ననుసరింతురు • దుర్జనములు, రామ... 83

సీ. శ్రీవైష్ణవుఁడు ముడ్డిఁ • జెఱువులోఁ గడిగిన
నదియు సదాచార • మనఁగఁ దగును
సోమయాజిసుతుండు • శునకంబుఁ జంపిన
నది న్యాయపద్ధతి • యనఁగఁ దగును
పరపీడనము రాజు • గురువుగా రొనరింప
నది సాధువర్తనం • బనఁగఁ దగును
పౌరాణికుం డుల్లి • పాయ భక్షించిన
నది నిషేధంబు గా • దనఁగఁ దగును
తే. ఛాందసుం డొక్కఁడు మలో • త్సర్జనంబు
సేయఁబోవుచు శివుని ద • ర్శించెనేని
యతని సద్భక్తుండని కొని • యాడఁదగును, రామ... 84

సీ. తొంగుండ మంచంబు • దొర లేదని కృశింప
బంటువ కబ్బు నే • పట్టుపఱుపు
దొరసాని కోకవల్లె • దొరకదంచుఁ గృశింపఁ
దొత్తుకుఁ గల్గునే • తొగరుచీర
యంబటి కుప్పబ్బ • దని కృశించెడివాఁడు
వాంఛ సేయునె పిండి • వంటలకును

గంటల నొజ్జలే • కాలంబు గడుపంగ
నూఁచబియ్యంబు శి • ష్యులకుఁ గలవె
తే. ఇంగితవిచార మార్గంబులో • నించుకయిన
నూహసేయక కలిఁ బోయ • నుట్లవంక
జూచుచుండెద రజ్ఞ లీ • క్షోణియందు, రామ... 85

సీ. నివ్వాళిపళ్లెంబు • నృపునకుఁ బట్టిన
కాంత యొప్పునె నిష్క • కంబునకును
మకరాంక కేళిచే • మనసు రంజిలఁ జేయు
సుదతి యొప్పునె మల్ల • యుద్ధమునకు
దుక్కినాఁగటిముక్కుఁ • జెక్కు వడ్రింగికిఁ
గలుగునే మేడలు • గట్టునేర్పు
సాదాపని మెఱుంగు • జాడఁ గాంచు సొనారి
కుందనంబున మాఱుపు • కూర్పఁ గలఁడె
తే. పుక్కిటిపురాణములఁ బ్రొద్దుఁ • బుచ్చునతఁడు
చాలునె పురాణములు విప్పి • చదివి చెప్ప
నెఱుఁగ డింతియకాక ప • రేంగితంబు, రామ... 86

సీ. ఇల్వలుం డిష్టాన్న • మిడఁడె భూసురులక
ధ్యయనంబు లేదె ద • శాస్యునకును
దుర్యోధనుఁడు విప్ర • వర్యులఁ బ్రోచఁడే
కాలనేమికి జప • గరిమ లేదె
బాణున కీశ్వర • పదభక్తి వెల్తియే
నహుషుండు వైభవో • న్నతిఁ గనండె
బలిదైత్యునకు దాన • పటిమంబు తక్కువే
వృత్రుండు విక్రమా • న్వితుఁడు గాఁడె
తే. నాశమొందరె దుర్వర్త • నమున వీరు
హృదయసంశుద్ధి లేకుండ • నేని జనుల
కెంతసుకృతంబుగల్గిన • నేమికొఱత. రామ... 87

సీ. చేరువ పగయును • దూరపు మైత్రియుఁ
గావించనేనియుఁ • గార్యహాని
స్వనృపుతో వైరము • నన్యనృపులతో మైత్రియు
నొనరించనేనిఁ గీ • డొదవు నెన్న
త్యాగమ్మునకు సొమ్ము • భోగమ్మునకు రాని
విత్తార్జనంబుఁ గా • వింపనేల
బానిసలోఁ గాక • పరిభాషలాడిన
పొలఁతితో వాదింపఁ • బోవఁదగదు
తే. ఇట్టినయమార్గ మెఱుఁగక • యిచ్చవచ్చి
నట్లు చరియించువానికి • హానివచ్చు
దాని కొడఁబడఁ డింగిత • జ్ఞానశాలి, రామ... 88

సీ. అగ్రహారములు నా • మావశిష్టములయ్యె
మాన్యంబు లన్నియు • మంటఁగలిసె
భృత్యంబునకుఁ దొంటి • పడికట్టు దప్పెను
బుధజనంబులరాక • పోక లుడిగె
వస్త్రాశనంబులు • వఱదపాలైపోయె
మలవతీలను ప్రజల్ • మాసిచనిరి
వశియించిపోయె వం • టలుఁ దుకుప్కలు
గజతురంగములు తా • కట్టువడియె
తే. ధార్మికస్థానమున కిట్టి • తల్లుబుట్టెఁ
గరిమచిత్తుఁడి రాజ్యార్థి • కారిఁ జేసి
యింత పీడించితివి సక్క • వీంద్రకోటి, రామ... 89

సీ. ఉభయసంధ్యల నిద్ర • యుచ్ఛిష్టసంగ్రహం
బవసనశయనది • గంబరతలు
గ్రిసాతి కేశంబు • కారణహాసంబు
చరణద్వయాల్పసం • శోధనంబు
పరవధూపరవిత్త • హరణాభిలాషయు
స్వాంగవాద్యమును ద్యూ • తాభిరతియు

మలినాంబరత జాను • పులు మాలిక జేర్చుట
యవనిలేఖనము దం • తాల్పపూజ
తే. పలుమరు మిడుకుట దుశ్శీల • భాషణములు
మొదలుగాఁ గల దుర్గుణం • బుల నటింప
శ్రీనివాసునికైనను • సిరిఁ దొలంగు, రామ... 90

సీ. సూర్యుండు దనశితాం • శువులఁ బోఁ దఱిమినఁ
గలిగివే గుహలు చీఁ • కట్లు డాఁగ
జంఝూనిలము దాడి • సలుప దీపమ్మునకుఁ
గలుగదే వసియింపఁ • గలశ మొకటి
పని సాళువంబు గు • వ్వను బాఱఁ దఱిమినఁ
దరుకోటరము లేదె • దాఁగఁ బోవ
గరుడుండు వెను చనఁ • గాకోదరమునకుఁ
గలుగదే వల్మీక • బిలము నొకటి
తే. ప్రబలుఁ డగువాఁడు దుర్బలుఁ • బాఱఁ దఱుమ
దైవ మొకప్రాపుఁ గల్పింపఁ • దలఁపకున్న
పొరలుగాక నహంకార • మున నరుండు, రామ... 91

సీ. గూనన్మూయంగ మాఁ • కుడు వానఁగాకను
కలఁడె వానను దటాకంబు మాయ
నాజ్ఞవెట్టఁగ సర్ప • మగుఁగాక మామిళ్ల
కర్పమే చిలుకల • కాజ్ఞవెట్టఁ
జెలమలో నీరుఁ ద్రోఁ • కులఁ జెట్లఁ దోఁడుఁగా
కర్రితోయముఁ దోఁడ • నలవియగునె
దాసుని శిక్షింపఁ • దగు నేరముండిన
సర్పమే శిక్షింప • నతనిభార్య
తే. గాఢతరమైన నధికార • గర్వితమును
కాననీయదుగాక మూ • ర్ఖ జనపాలు
నిది యసంభావ్యమని యెవ్వఁ • డెఱుఁగకుండు, రామ-92

సీ. కాశికి మార్గంబు • కడవెళ్లఁ జూపిరే
యేదిరే తలిదండ్రు • లెల్లకాల
మింటింటఁ బెట్టించె • నేపుణ్యసతిభిక్ష
మతిథి పోషించిరే • యనుదినంబుఁ
దరువు లెక్కుటకును • దాఁప నిర్మించిరే
యత్త బోధించెనే • యన్నిపనులు
ప్రతిశబ్దమునకు వి • భక్తు లేర్పఱచిరే
కాలువల్ ద్రవ్విరే • కడలి ముట్ట
తే. నొంతన సుమార్గములను న • నేకగతులఁ
గార్యములు దిద్దుకొనవలెఁ • గాక నరుఁడు
జడత వహింప నది లోక • సమ్మతంబె, రామ... 93

సీ. మావితోఁపులుపండి • మహిమీఁద రాలించి
మొక్కలు మొలిపించుఁ • బెక్కుగాను
అవి తోఁటలాయెనే • యని తెచ్చి గూఁటిలో
పల నాటి తఱచుగా • వెలుగు వెట్టి
కండకంబులు ద్రవ్వి • గట్టిగూళ్ళలించ
దుక్కులు దున్నింపఁ • దోఁటలవును
ఆచందమున నెక • న్నంతమాత్రినె తండ్రి
పోషకుఁ డగువానిఁ • బోలఁ గలఁడె
తే. పోషకుఁడు రాజు ప్రజలెల్లఁ • బుత్త్రసములు
వారి కన్యోన్య కలహంబు • వచ్చినపుడు
ప్రభువరులనీతి సమపక్ష • పాతరీతి, రామ... 94

సీ. హరునందు భక్తి విద్యల • యందు వ్యసనంబు
శక్తి గల్గినచోట • సైరణమును
గురునందు సద్భక్తి • పరగుణంబులఁ బ్రీతి
కాంత సత్పురుష సాం • గత్యమందు
ఆపన్న జనతార్తి • హరణంబునందున
స్వార్జితవిత్తన • యాభిలాష

న్యాకళత్రమందును • సంగమాసక్తి భ
యంబు లోకాపవా • దంబువలన
తే. సత్పురుష రత్నములుగార • సకలలోక
పూజనీయులు వారలఁ • బొగడవశమె
వందనం బొనరించెద • వారికొఱకు, రామ... 93

సీ. తనవిత్త మనుచు న • మ్మనదేల చనువేళ
కాసైనఁ దనసొమ్ము • గాకయుండు
తనవార లనుచు న • మ్మనదేల చనువేళ
రమణియే తనవెంట • రాక యుండు
తనదేహ మనుచు న • మ్మనదేల చనువేళఁ
గాయమ్ము తనసొమ్ము • గాక యుండు
తనగేహ మనుచు న • మ్మనదేల చనువేళ
నిమిషమైన శవంబు • నిలువకుండు
తే. తనకు నెద్దియుఁ గానిది • తథ్య మరయఁ
దాను జేసినసుకృతమే • తనకుఁ దక్కు
పొరలు దాని నెఱుంగక • బుద్ధి జడుఁడు, రామ... 96

సీ. ధన మున్న నృప వహ్ని • తస్కర భయచింత
కునుకు కంటికి రాక • కుందుచుండు
ధనహీనుఁ డగువాఁడు • దారపుత్త్రాదుల
దుర్భరార్తిని నేమి • దోఁచకుండు
పుత్త్రవంతుఁడైన • పురుషాగ్రగణ్యుండు
తన్మృత్యుభీతికిఁ • దల్లడిలును
సంతానహీనుఁడో • జనుఁ డజస్రంబును
గతి లేదటంచును • గనలుచుండు
తే. సౌఖ్య మబ్బునె సంసార • జలధి మునుఁగు
జనుల కెవ్విధముననైనఁ • జర్చసేయ
నిరుపమానాన వైరాగ్య • సిద్ధికిఁగాక, రామ 97

సీ. విన్నవించితి నేమి • వృత్తాంత మంటివా
  తావకసర్వజ్ఞ • తెలియఁగ నంత
దుర్వారభవదారిద్ర్య • ద్రోహియులే నంటివా
  యధికమా యిది హాలా • హాలముకంటె
బ్రహ్మవ్రాతఁకు మాఱు • పలుకరా దన్న మా
  ర్కండేయుఁ బ్రోచుట • కల్లవార్త
నానృశంస్యుండ • నగుబట్టినన్ను నీ
  వారులపైఁ ద్రోయంగ • నుచితమగునె
 తే. నాథకరుణాకటాక్ష వీ • క్షణముచేత
  సుగుణాఢ్యు డైనయడిదము • సూరకవిముఖ్యు
  మనుచ కేరళిఁ దప్పించు • కొనఁగవచ్చు, రామ... 98

సీ. అణుత ముత్యపుసరు • ల్గొలికి వైచిన కోఁతి
  చెపకెంపుచౌకట్లు • చిదుమకున్నె
గడ్డంబువపనంబుఁ • గావించు మంగలి
  కొఱఁతవెట్టునె తల • గొఱిగివేఁత
నట్టింటిలోఁ గాలు • వెట్టిన శునకంబు
  జరచుర గొందిల్లు • జొరకయున్నె
కంచంబు ముంతయుఁ • గైకొన్న చోరుండు
  పూజించునే దేవ • పూజపెట్టి
 తే. కరణములసొమ్ముఁ గైకొనఁ • గాంక్ష జేసి
  శ్రోత్రియుల దర్శనములు దేటి • చూడకున్నె
  పాపనిర్భరుఁ డైన భూ • పాలకుండు, రామ... 99

సీ. కాకోదరవిషంబు • కాలిపై సోఁకిన
  నవయవంబుల కెల్ల • హానివచ్చు
వహ్నికణం బొక • వాడపై సోఁకిన
  గ్రామ మశేషంబుఁ • గాల్చిపుచ్చు
నలివేణి యొకనాఁడు • వెలచవు ల్మరగినఁ
  ధొలఁగును నూఱునో • ముల ఫలంబుఁ

జీడపు రొవ్వక చెంతఁ • జేర్చిపై సోఁకిన
సరిపుచ్చివైచును • సస్యమంత
తే. చెడు గొఁడుకు సంభవించినఁ • జెడుఁ గులంబు
వీనికి నిదర్శనంబు ద • శాననుండు
గౌరవాధీశ్వరుండును • గాదె జగతి, రామ... 100

సీ. అంకుబోయినకాంత • బొంక శంకించునే
కత్తి యేమఱిలునే • కన్నగాఁడు
మగనిఁ దిట్టినచాన • మఱది మన్నించునే
యమ్మఁడే యిలు భార్య • నమ్మునతఁడు
జ్ఞాతిఁ బ్రోవనివాఁడు • లాఁతిఁ బోషించునే
యిలు గొన్నదొర మాన్య • మిచ్చువాఁడె
వెలఁ బట్టుసుదతికిఁ • గలుగునే మోమోట
వెఱచునే చలపాది • వెచ్చమునకుఁ
తే. బ్రభువు దుర్నయవృత్తికిఁ • బాలుపడిన
భటుఁడు దుర్నయవృత్తికిఁ • బాలుపడఁడె
యెఱుఁగ రింతియొకాక ప • రేంగితంబు, రామ... 101

సీ. ప్రాప్తించు నొకవేళ • పాదుషాహున కైన
సతిదైన్యయాచ్ఞాస • మాగమంబు
సిద్ధించు నొకవేళ • సిద్ధాంతవేత్తకు
మనుజేంద్రు సభలోన • మాటతప్పు
సమకూఱు నొకవేళ • జము నంతవానికి
ప్రబలసంగ్రామ ప • రాజయంబు
లభియించు నొకవేళ • విభవాధికున కైనఁ
బృథుల దారిద్ర్య సం • పీడనంబు
తే. గర్వ మొందుట తగని దొ • క్కటియొకాక
యెంతవారికి నొకవేళ • నెగ్గువచ్చుఁ
బ్రతిన బట్టఁగఁ జెల్లునే • బ్రహ్మకైన, రామ... 102

సీ. పరపీడనముకంటెఁ • బాతకం బెయ్యది
సత్యమాడుటకంటె • సరణి యెద్ది
అతిథిపోషణకంటె • నాచార మెయ్యది
పరవిద్యకంటె స • ద్వస్తు వెద్ది
పుణ్యశీలముకంటె • భూషణం బెయ్యది
కృతమెఱుంగుటకంటె • మత మదెద్ది
తాలిమికంటె ను • త్తమగుణం బెయ్యది
తాపసంబునకంటె • దౌష్ట్య మెద్ది
తే. న్యాయపద్ధతికంటె స • న్మార్గ మెద్ది
పౌరుషోత్కర్షముకంటె • బల మెద్ది
దైవతం బెద్ది నీకంటెఁ • దలఁచి చూడ, రామ ... 103

సీ. తనమందిరమున నెం • త ధనంబు గల్గిన
పరధనాపేక్ష యె • వ్వటికిఁ బోదు
తనకాంత కెంతసౌం • దర్యంబు గల్గినఁ
బరభామజనకాంక్ష • పాసి పోదు
తనకుఁ బాలింప నెం • తటిరాజ్య మబ్బిన
నన్యరాష్ట్రాపేక్ష • యణఁగి పోదు
తన కెంతయధికారి • త లభించి యుండిన
నితరాధికారంబు • లిచ్ఛగించు
తే. దుర్నయగుణంబు లివి పాయఁ • ద్రోచు రాము
దానికిఫలంబు యమసన్ని • ధానమునను
చేటబడుఁగాక యొరులకుఁ • దెలుపవశమె, రామ ... 104

సీ. భయ [illegible] కొండ నా • పగతుండు నాకున్న
మేరువు వంచిన • మేటి గలుగ
నా కేల శోకసం • తాపంబునను గుంద
శీతాంశుమౌళి నా • చెంత నిలుపఁ
దస్కరభీతికిఁ • దల్లడిల్లఁగ నేల
ప్రమథులతో శూల • పాణి నిలువ

నగ్నిభీతికి నాథు • డళుకఁ జెందఁగ నేల
గంగాధరుండు నా • కడ వసింప
తే. ననుచు నెంతటి కెంతటి • కలుకు లేక
నమ్మియుంటిని నీపాఁపు • నామనమున
జాగిసేయకుఁడవై నన్ను • సాఁకు మయ్య
రామలింగేశ రామచం • ద్రపురవాస. 105

శ్రీ రామలింగేశశతక

సంపూర్ణము.

శ్రీరస్తు.

కవిచౌడప్ప శతకము.

క. శ్రీకారము పద్యాదిని ప్రాకటముగ నుండెనేని, బహుదోషములన్
బోకడచి శుభములొసఁగును కాకోదర కుందవరపు • కవిచౌడప్పా. 1

క. శ్రీపతి పుల్లరిపట్టణ గోపాలుఁడు సదయుఁ డగుచు • కుంతీసుతులం
గాపాడునటుల మమ్మును గాపాడును కుందవరపు • కవి... 2

క. వనజభవాదులు వినుమొకపనిఁ బూనినవేళ మొదట • ప్రార్థనగణనా
థునిఁ జేయకున్న సాగదు కని విని మనకుంగవరపు • కవి... 3

క. ఉండఁగ నిచ్చును నీపై పాండవమధ్యమునిమీఁది • పతిము గోపా
లుం డగుపుల్లరివాసుఁ డఖండితయశ కుందవరపు • కవి... 4

క. ఎంతెంతో దీర్ఘాయుష్మంతుఁడ వై మిగులబుద్ధి • మంతుఁడవై శ్రీ
మంతుఁడవై మనలక్ష్మీకాంతునికృపఁ గుందవరపు • కవి... 5

క. వెయితల లొకవెయికన్నులు వెయిచేతులు పదములొక్క • వెయి
గలపురుషుం, డియవలెఁ గడుదీర్ఘాయువుగ యిమ్మనికుందవరపు • కవి

క. మందరగిరిధర దశరథ నందన ప్రహ్లాదవరద • నారదనుత గో
వింద యనువారు ముక్తిం గందురు గద కుందవరపు • కవి... 7

క. వినుభారవి భట్లను నాచన సోముని మాఘకవిని • చతుర శ్రీనా
థు నుతింతును కవితకు తిక్కనఁ దలఁతును కుందవరపు • కవి... 8

క. ముందుగ చనుదినములలో కందమునకు సోమయాజి • ఘనుఁడందు
రు నేఁ, డందఱు ననుఘనుఁడందురు కందమునకుఁ గుందవరపు • కవి 9

క. కందమునీవలెఁ జెప్పే యందము మఱిఁ గానమెవరి • యందునఁ గవి
సం, క్రందన యసదృశనూతన కందర్పా కుందవరపు • కవి... 10

క. కందములపొసగణయతు లందముగాఁ గవిత నెంద • దల్లరు వినునీ
కందంబులు రసవన్మాకందంబులు కుందవరపు • కవి... 11

క. కందము లితరములు జనానందంబులుగావు వినఁగ • నవరసఘటనా
కందంబులు నీకవితా కందంబులు కుందవరపు • కవి... 12

క. పండితముఖ్యులు ధారుణి దండియు భవభూతికాళి•దాసులునుతిమె
వ్వొందు నిడుఁగృతులవారి నఖండితయశ కుందవరపు • కవి... 13

క. మును పద్యమ్ములు నీతులుజనులకు మఱికుందవరపు • చౌడని నీ
తుల్, వినుటకును తేట తెనుఁగై కనుపడుఁగద కుందవరపు • కవి14

క. వేడుకపడి వినవలదా నాడోడుకవిత్వమైన • నలుగురిలోనం
గోడిగము సేయువాఁడే గాడిదెరా కుందవరపు • కవి... 15

క. వడఁతుకయును వంకాయయునడరుసమూలంబుమధుర•మందులలోఁ
గా, తొడ మొదలుతొడిమమొదలునుకడుమధురముకుందవరపు•క-

క. వేసూరువగలకూరలు గాయలనేకములు ధాత్రిఁ•గల వందులలో
నాయకములురా కాకరకాయలు మఱికుందవరపు • కవి... 17

క. ఇయ్యఁగ నిప్పించంగల యయ్యలకేకాని మీస • మందఱి కేలా
రొయ్యకులేదా మీసము కయ్యమునకు కుందవరపు • కవి... 18

క. విద్దెలమేలెఱుఁగని నరుఁడెద్దేగా గడ్డితినెడి • దెద్దా పశులం
దెద్దుకుఁ గొంతవివేకము గద్దప్పా కుందవరపు • కవి... 19

క. ప్రస్తావోచితపద్యము మెస్తేమెప్పఁడయినఁజదువు • మేదినిమీఁదం
బ్రస్తుతపద్యము చదువుట కస్తిగదా కుందవరపు • కవి... 20

క. పరగడువున సభలోపల తరుణులయెడ భుక్తమైన•తఱి నొకవిడెముం
దొరకనినరునకు సౌఖ్యము కలవప్పా కుందవరపు • కవి... 21

క. ఇస్త్రీసేగా ముందుగ వస్త్లా మోతుమాఁదుర్ • పాలకిపేదల్
శాస్త్రుల నడిపేదే కడు కస్తిగదా కుందవరపు • కవి... 22

క. తా రాజసభల మొలఁగుటఁ తా రసికతఁ జెలఁగుటెల్ల • తనబ్రతు
కున కా, పూరే డేరుకతినదా కారడవులఁ గుందవరపు • కవి...23

క. లేరా రాజులు భూమిని వారల నెవఁడెఱుఁగు సకల • వైభవముల నీ
వే రాజవు నీతికి విను మా రాజను నేనె కవిని • మట్లయనంతా. 24

క. నముఖము దొరకక దొరికిన సుముఖుండై తమ్ముకండ్ల • చూడని
దొరతో, నమరునె పేదలుమనవికి గమకించుటకుందవరపు • కవి25

క. నాసీతివిననివానిని భానునికిరణములు మీఁదఁ • బౌఅనివానిన్
వానను దడియనివానినిఁ గాననురా కుందవరపు • కవి... 26

క. వగలాడికి మునలాఁతఁడు మగఁడయితే దానిచింత, పుట్టియింతంతా
జగదీశుఁడు తానెఱుఁగును ఖగపతిబల కుందవరపు • కవి... 27

క. కొండవలె పెనిమిటుండఁగ మిండలచవిమరిగికడల • మీఱుచుఁదిరి
గే, రండలఁగోయఁగ దలఁతును కండలుమటి కుందవరపు • కవి28

క. దయ్యము మొత్తిపరితిని దుయ్యఁగమూట్లాడలేక • కొంచఱుపోభు
ల్, గొయ్యివలె బిగిసిరారే కయ్యమునకు కుందవరపు • కవి 29

అ. వట్టిఁదైనలెస్స • బాగైన వరికూడు
చిట్టిఁదైన నేతి • బొట్టు లెస్స
మట్టుదైన కుంక • ముండకౌఁగిలి లెస్స
చౌడకుందవరపు • సార్వభౌమ. 30

క. పప్పే పస బాపలకును ఉప్పేపసపుచులకెల్ల • నుపిదలకెల్లం
గొప్పే పస దంతములకు కప్పే పస కుందవరపు • కవి... 31

క. బట్టలుపస తురకలకును పట్టుపస వృషభములకు • పశుధేనులకుం
బొట్టలు పస చెఱువులకును కట్టలు పస కుందవరపు • కవి... 32

క. వానలు పస పయిరులకును సానలు పస వజ్రములకు • సమరంబునకున్
సేనలు పస మృగజాతికి కానలు పస కుందవరపు • కవి... 33

క. వెన్నెల పస యగురాత్రుల కెన్నులు పస సస్యములకు • నింతులకె
ల్లన్, జన్నులుపస యటుమీఁదటఁ గన్నులు పస కుందవరపు • కవి

క. మాటలుపస నియోగికిఁ గోటలుపస దొరలకెల్ల • ఘోటకములకుం
దాటులు పస బెబ్బులులకు కాటులు పస కుందవరపు • కవి...35

శా. ఒడ్డారంబు ఘటించె బ్రహ్మవినరా • యోరోరి చన్మత్కులం
బిడ్డం డంటినఁ బాలుగారు నవియే • ప్రేమ న్మగం డంటినన్
జడ్డం జెమ్మగుకాళ్లసం దిది మహా • సాధ్యంబె యాబ్రహ్మకుం
దొడ్డా కుందవరంపురాయ సుకవీ • ధూర్తప్రకారాగ్రణీ. 36

క. ఎత్తెఱుఁగని నియోగము తొత్తాపెకు దీటురాదు • దొరకపకీర్తుల్
హత్తించుపెళ్లు కుంటెన కత్తెవలెన్ కుందవరపు • కవి... 37

క. ఖలశీలమానుషాదులు గల నరులకుఁ గాకఁ గీర్తి • కష్టున కేలా
తలుపేల చావగుడిసెకుఁ గలదే భువి కుందవరపు • కవి... 38

క. పారములే సంసారికి భారములే గోపురంబు • ప్రతిమకు పిప్పిన్
సారములే గుడిసెకు ప్రాకారములే కుందవరపు • కవి... 39

క. అందములై వినవినఁ జెవికందములై మంచినీతి • కందము లయితే
అందఱు చదువుదు రభినవ కందర్పా కుందవరపు • కవి... 40

క. దొరగావలె ధర్మాత్ముఁడు సిరిగావలె ప్రజకుఁ బేరు • సీమల నెఱుఁగం
గురిగావలె కులసతి సిగ్గరి గావలె కుందవరపు • కవి... 41

క. పెద్దనవలెఁ గృతిఁజెప్పిన పెద్దనవలెఁ జెప్పకున్నఁ • బెద్దనవలెనా
యొద్దనవలె మొద్దనవలె గ్రద్దనవలె కుందవరపు • కవి... 42

క. తులసీదళముల హరిపద జలజంబులు పూజసేయు • సతసుల యమదూ
తలు చూచి యేమిసేయంగల రప్పా కుందవరపు • కవి... 43

క. కరణముగావలె సరసుఁడు కరణ మవశ్యంబు సకల • కార్యంబుల కా
కరణము ముల్లోకన సంకరణము గద కుందవరపు • కవి... 44

క. ధరకవిభటమాన్యంబుల హరణముగా లెక్కవిలె • నంటించెడియా
కరణముపేరు సపిండీ కరణము గద కుందవరపు • కవి... 45

క. పరవిత్తము గోమాంసము పరసతి తనతల్లియనుచు • భావించినయా
నరుఁడు నరుండా రెండవ కరినరముఁడె కుందవరపు • కవి... 46

సీ. పరకాంతపై మది • పాఱకుండఁగ నిల్పు
వాఁ డొక దేవుఁ డీ • వసుధలోన
తనవారిలు వమ్మైనఁ • దప్పక నడచిన
వాఁ డొక దేవుఁ డీ • వసుధలోన
నొరుల కక్కఱకొద్ది • నుపకారములు సేయు
వాఁ డొక దేవుఁ డీ • వసుధలోన
చలపట్టుముండల్ల • చాడీలు విననట్టి
వాఁ డొక దేవుఁ డీ • వసుధలోన
తే. ననుచు బుధులెంచు నీతివా • క్యములు వినవె
రాజితోపాయ కుందవ • రంపురాయ

హాస్యకవిజాణ గానవి • ద్యాప్రవీణ
నాగధీమణి సత్పుత్త్రి • నయచరిత్రి. 47

క. మిండల కొడుకులసంపద దండుగ కేగాని దాన • ధర్మములకు రా
కుండు మహీమండలిని నఖండితయశ కుందవరపు • కవి... 48

క. పరసతిఁ గవయఁగఁ జనుచో నరుణోదయవేళ స్నాన • మాడఁగ
జనుచో, బారిఁబోరివణఁకు నశక్తుఁడు కరుణాంబుధి కుందవరపు•కవి

క. కొట్టఁగవలె పరదళముల కట్టఁగవలె భూమిదాన • కర్ణునివలెనే
పెట్టఁగవలె నిలరాజుకుఁ గట్టడ యిది కుందవరపు • కవి... 50

క. బండగులాములు యాచకకాండంబున కివ్వలేరు • తము దండించే
మిండల కిత్తురు ధగిడీ గండలు మజి కుందవరపు • కవి... 51

క. నీతుల కేమి యొకించుక బూతాడక దొరకునవ్వు • పుట్టదు ధరలో
నీతులు బూతులు లోకఖ్యాతులురా కుందవరపు • కవి... 52

క. పదినీతులు పదిబూతులు పదిశృంగారములుగల్గు • పద్యముల సభం
జదివినవాఁడే యధికుఁడు గదరప్పా కుందవరపు • కవి... 53

క. గుడిసెయు మంచము కుంపటివిడియము నుఁ బొగాకు రతికి • వెంపర
లాడే, పడఁతియుఁగల్గిన చలియెక్కడి దప్పా కుందవరపు • కవి 54

క. లంజలు రాకుండిన గుడిరంజిల్లదు ప్రజలమనసు • రాజిల్లద యా
లంజలనేల సృజించెను కంజజుఁడిల కుందవరపు • కవి... 55

క. అలసట వేసట నైనంగల నైనన్ నగుచునైన • గరుడధ్వజునిం
దలఁచినవారలఁ జేరవు కలుషంబులు కుందవరపు • కవి... 56

క. తినఁజాలక యేధర్మము గనఁజాలక పరమలోభి • కష్టుఁడు కూర్చె
ధనమెల్ల నేలపాలని గనుమప్పా కుందవరపు • కవి... 57

క. పాండవులిడుమలఁబడరే మాండవ్యుఁడు కొఱతపడఁడె • మహి ప్రా
కృతమెవ్వండోపు మీఱిచనఁగ నఖండితయశ కుందవరపు•కవి 58

క. నాఁడైనాపొడగను మరునాఁడైనా యుచితమొసఁగి • నాణెముసంగే
వాఁడు త్రిలోకవదాన్యుఁడు గాఁడా మఱి కుందవరపు • కవి... 59

క. బుద్ధి గలుగుగొరనైతే యిద్దఱి కొకపాపపత్య • మీఁదగదుసుమీ
యిద్దఱిదొంగలను నష్టము కద్దప్పా కుందవరపు • కవి... 60

క. దొరకైన పేదకైనా వెరవరియిల్లాలికైన • వేశ్యకునైనా
గరిగరికతనము బాగగు కరుణాంబుధి కుందవరపు • కవి... 61

క. నారాయణయని సుతునింజేర నజామిళుఁడు వేగ • పిలిచిన ముక్తిం
జేరిచె నది హరినామము గౌరవమున కుందవరపు • కవి... 62

క. బియ్యమున మెఱికెయుండిన వెయ్యారున్నట్టుఁ దోఁచు • వినుదాత
లలో, కొయ్యగు నొకఁడుండును కయ్యమునకుఁ గుందవరపు•కవి

క. కరణంబని తనువడిగిన కరుణంబిలిచి యొక్క కాసు • కవికియ్యనిచో
కరణము పేసు సపిండీ కరణమురా కుందవరపు • కవి... 64

క. తగుపాటికవుల కియ్యని మొగముగ్గుడలకేల గల్గె • మూతిని మీసం
దిగఁ గొరగఁ డాయె మంగలి ఖగరాడ్వ్యా కుందవరపు • కవి... 65

క. నేరుతు నని మాట్లాడఁగ వారిదభవునంతవాని • వశమా తంజా
పూరి రఘునాథరాయని గారెఱుఁగఁగఁ గుందవరపు • కవి...66

క. దినములలోపల నుత్తమదినమే తద్దినమునాఁటి • తిండికి నమ మే
దినములను వెనకిచూచినఁ గనమప్పా కుందవరపు • కవి... 67

క. ఆడినమాటలు దప్పిన గాడిదెకొడు కంచు తిట్టఁ • గా విని మదిలో
వ్రీడఁగొని పగమ కల్లరి కాఁ డెవ్వఁడు కుందవరపు • కవి... 68

క. విద్దెలకు జాము రాణువ ది ద్దోకజా మారగింపు • తిరుమణి జామున్
నిద్రాకళ జామైతే క ద్దమరిక కుందవరపు • కవి... 69

క. రమ్మనఁడట తుదనాఁటికి పొమ్మనఁడట మిసికినాను•పొట్టకు నిదుగో
కొమ్మనఁడట యూదొరసను ఖమ్మేటికి కుందవరపు • కవి ..70

క. వ్యాద్యము పసదాయూదికి నాద్యము పస భోజనమున•కవనీశునకున్
రాద్యము పస పెండ్లిండ్లకు కజ్జము పస కుందవరపు • కవి... 71

క. చెప్పులు పసపాదములకుఁ బప్పులు పసవిందుకెల్ల • వనితలకెల్లం
గొప్పులు పసయటుమీఁదటఁ గప్పులు పసకుందవరపు • కవి...72

క. నిద్దఫులోభిని దాతగ దిద్దను పసగాదు హంస • తీరున పడువుల్
దిద్దఁగవచ్చునె పీకెరి గద్దకు మఱి కుంతవరపు • కవి... 73

క. బూతులుకొన్నిటఁ గొన్నిట నీతులు చెప్పితిని బుధులు • నీతులుధూ
ర్తుల్, బూతులమెచ్చందగు నతి కౌతుకమతి కుందవరపు • కవి74

క. తనమదిలోవల దశరథ తనయులలో పెద్దవాని • తలఁచినజన్మం
బనయంబు పావనం బని ఘను లందురు కుందవరపు • కవి...75

క. హరిని సిరివరుని విశ్వంభరుని యదూద్వహుని కృష్ణు • ఫణిపతిశయ
నున్, నరుఁడు కొనియాడఁ గలఁడా కరివరదునిఁ గుందవరపు • కవి76

క. రంగేశునిసమదైవము గంగకుసరియైన నదియు • కానము జగతిన్
బంగారువంటిలోహము సంగీతమువంటివిద్య • కవి... 77

క. తనయునికిని పరదేశికి పెనిమిటికిని నొక్కరీతి • భోజనమిడ యా
వనితను పుణ్యాంగనయని ఘనులందురు కుందవరపు • కవి... 73

క. మూలిక క్రియ కొదిగినదే నాలుకసత్యంబు గలదె • నడిపినవాఁడే
మేలిక వరమిచ్చినదే కాళిక రా కుందవరపు • కవి... 79

క. తనసతియిడఁగా మనములు తనయులు తలిదండ్రులన్న • దమ్ములు బం
ధుల్, దినదినమును భుజియించుట ఘనవిభవము కుందవరపు • కవి 80

క. సరసము చతురోపాయము హరిభక్తియు శాంతిగుణము • యర్థుల
పట్లన్, పరవుపకారమె నిత్యము కరుణాకర కుందవరపు • కవి ... 81

క. ఎన్నఁగల యడవిమృగముల కన్నికేమైన వేఁట • కానికి ముద్దా
నన్నాపుదొంతు పేదల కన్నీరును కుందవరపు • కవి... 82

క. దొర యెంతప్రౌఢుఁడైనను సరసనియ్యోగి లేక • సమకూడద
యా, శర మెంతవాఁడియైనను కరవైఖరి కుందవరపు • కవి... 83

క. చిత్తము శ్రీహరిపైకిన్ జిత్తును నిలువంగ లేని • చెడుగులు పోతే
మొత్తి యమభటులు మోతురు కత్తులపైఁ గుందవరపు • కవి 84

క. ఎప్పుడు పడిపోచున్నదో తెప్పున తనదొక్కకీర్తి • తెరువెఱుఁగదు
రా, మొప్పె ధరగర్వతిమిరము కప్పినచోఁ గుందవరపు • కవి 85

క. రాచపనావకు జంధ్యపుపోచటరా గుఱుతు రిపులఁ • బొరిగొనుటయు
చేఁ, జాచిన నిచ్చుట శరణనఁ గాచుటరా కుందవరపు • కవి...86

క. నృపతులచెంగట కొందఱుయుపకారము లేనిపశువు • లుండఁగనే మీ
యుపవనముల చేరుండవె కపిగోటులు కుందవరపు • కవి... 87

క. నరుఁడైతే సత్కరుణాపరుఁడై మనువాఁడె నరుఁడు • భావింపఁగ త
క్కొరుఁడైన కింకరుండగు కర మరుదుగఁ గుందవరపు • కవి ... 88

క. పొగడాగిన నరుబ్రతుకును పొగడంగానివ్వలేని ◆ భూపతిబ్రతుకున్
మగఁడొల్లని సతిబ్రతుకును నగడుసుమీ కుందవరపు ◆ కవి...89

క. మీసము పసమొగమూఁతికి వాసముఁ బసయిండ్లకెల్ల ◆ వనితలకెల్లన్
వేసము పస బంట్రౌతుకు గ్రాసము పస కుందవరపు ◆ కవి... 90

క. లంజకు ధనమీఁదలఁతురు రంజనగాఁ గుంటె మూఁధు◆రాత్రైయుంటే
గింజలు పడేఁడిఁ జాలరు గంజికి మాఱి కుందవరపు ◆ కవి ... 91

క. ఇంటికిఁ బదిలము బీగము వింటికిఁ బదిలంబు నారి ◆ వివరింపంగాఁ
జంటికిఁ బదిలము రవికె యుఁగంటికి బదిలంబు రెప్ప ◆ కవి......92

క. దొరవద్ద నెఱఁడుచన పరినరులతనికిఁ బ్రియము సేయ ◆ న్యాయము ధర
లో, హరివాహన మని మొక్కిరెగరుడని మఱికుందవరపు◆కవి 93

క. నడపడి గలవాడే నాపడవలెరా పదియు నైదు ◆ పాకంబుల చా
లెడు నెయి రాజాన్నము మీఁగడ పెరుఁగును కుందవరపు ◆ కవి 94

క. అతిథుల బంధుజనంబుల
యతులను దమ నడుగవచ్చు ◆ యాచకతతినిన్
శ్రుతిఁ బూజించునరుఁడ స
ద్గతి నొందును కుందవరపు ◆ కవిచౌడప్పా. 95

కవిచౌడప్పశతకము

సంపూర్ణము.

శ్రీరస్తు.

ఇందుశతకము.

(చంద్రదూత.)

బృందారణ్యము సేమమా? యచటిగో • బృందంబులున్ లెస్సలా?
నందుండున్ సతియున్ సుఖాన్వితులె? నా • నాగోపగోపాలికా
సందోహంబులతో హలాయుధుఁడుఁ గృ • ష్ణస్వామి క్రీడింతురా?
యిందూ నందునిమందనుండికద నీ • వే తెంచుటల్ రాకలన్. 1

బృందారణ్యతరుప్రదేశముల గో • బృందంబులన్ మేపుచున్
మందన్ వేత్రలఁ గూడి రాసకలనా • మధ్యస్థుఁడై రాత్రులన్
గందర్పాత్మజుఁ డాడి పాడి మురళీ • గానంబు గావించునా?
యిందూ నందునిమందనుండికద నీ • వే తెంచుటల్ రాకలన్. 2

కందర్పాయుతమూర్తియై వ్రజములన్ • గాంతావళిం గూడి కా
ళిందీపుణ్యతరంగిణీపలలకే • ళిం దేలి యాయుందిరా
సౌందర్యంబుఁ దలంచువట్టిహరి మా • సంఖ్యంబు లీక్షించునా?, యిం3

మందస్మేరముతో వయఃకలనతో • మాధుర్యగానంబుతోఁ
గందర్పాయుతమూర్తితో వ్రజములం • గాంతావళీసేవ్యుఁడై
మందన్ గోవులఁగాచుచో నిపుడు ప్రే • మం గృష్ణు నీక్షించితే?, యిం4

బృందారణ్యనభంబునం దనుదు గో • పీరాజమున్ జూచి యా
నందోబ్రహ్మమటంచు నుంటివంట యా • నాఁడెవ్వఁడో నీవు నా
చందం బిప్పుడు చేయునా సతులతో • సర్వేశుఁ డామందలో?, నిందూ5

నందాగారవిహారియైనహరి నా • నాశైశవక్రీడ లా
యందంబుం గని వేడ్కగల్గునదభీ • ష్టావాప్తిఁ గావింప నా
చందం బారసి యెప్పుడైనమదిలో • జర్చించునా జాలితో? నిందూ 6

ఎందుం జూడము యీపనోదములు బ్ర • హ్మేంద్రాది దిక్పాలకా
నందశ్రీకర శైన రాసకలనా • నాట్యంబు గల్పించు గో
విందుం జూచితి వెంత ధన్యుఁడవయా • విశ్వోద్భవజీవుండవా, దిందూ. 7
అందుం బన్నగకేలు నీవు చనఁగా • నష్టాక్షుఁ డష్టాత్ములన్
గందర్పాహవకేళిఁ దేల్పఁ గని న • త్యాదరించి నీపూర్ణిమా
నందాంభోనిధి నోలలాడితివె యా • నాఁడాత్మ సాధ్యంబుగా, నిందూ 8
ముందానాఁటి దశావతారచరితం • బుల్ చూచి యున్నావయా
చందం బెందునలేని సంగతి వెనుహో • త్సాహంబుఁ గల్పించుచున్
నందాగారమునన్ జరించుపరమా • నందంబు నీక్షించితే? యిందూ 9
ఛందోవీథుల సంచరించుహరి స్వే • చ్ఛాక్రీడలన్ గోపికా
సందోహంబులఁ గూడి యాడెసను వా • చాప్రౌఢిమన్ వింటిమా
చందంబంతయుఁ జూచివచ్చితె జగ • త్సాక్షిప్రమాసింధువా, యిం10
నందాభీరసతీప్రసంగయుత సాం • దర్యంబు వీక్షించి యా
పొందన్ గోపికలభ్రపూరముల • సమాశ్రయించి కర్దమ్ముల్లన్
విందుల్ సేయుచుఁ బూజసేయఁగ మహా • విభ్రాంతితోఁ జూచితే? యిం
కందర్పుం డితఁ డంచు భూషణములన్ • గంధానులేపంబులన్
మందారాది సుగంధపూమాలికల స • మ్యగ్భక్తితోఁ గృష్ణునిన్
గందర్పాహవకేళికిన్ సతు లర్పం • గాఁ బంపఁగాఁ జూచితే? యిందూ 12
మందం గృష్ణవియోగతాపము సహిం • పంజాలకా గోపికల్
సందారత్నమశ్రునాంఘ్రులకుచ • ప్రాంతంబులన్ జేర్చుచూ
నందాంభోనిధి నోలలాడినవిధా • నంబంతయున్ జూచితే? యిందూ 13
బృందారణ్యమునందు రాధ కడఁ గో • పింపన్ మహాగీతగో
విందప్రోక్తకథాప్రకారములఁ ద • న్వైన్ వేఁడుకొన్నట్టియా
నందాభీరకుమారచేష్టితము లా • నందంబుగాఁ గంటివా? యిందూ 14
బృందారణ్యమునందు గోపతరుణీ • బృందంబు నాదామృతా
నందస్ఫూర్తిని జొక్కఁజేసి యచటన్ • మారాహవక్రీడ చే
సిందంచేసిన బోదలోఁదరుగు నా • యబ్జాక్షుఁ డేవేళలో?, నిందూ 15

వందుం డాడెడుకృష్ణు నెత్తుకొని స • న్మానించి ముద్దాడి గా
నందాశుభ్రిల్ కనుదమ్ముల్లన్ జడిగొనన్ • గైనల్యమ్మందెన్ గదా
యెంచన్ నందునింగోలువారు కలరా • య్యేగోకమందైన ? నో, యిం16
మందన్ రాధిక గూనలో దని మధిం • పంబో షార్థిం జూచి త
త్స్పందర్యాత్మక రీత్రభాండమున మం • ధానం బిడం గృష్ణుడా
చందంబుంగని ధేనువంచు వృషమున్ • సంధించి బంధించెనా? యిం 17
బృందారణ్యముఁ జూతునా? యచటి గో • బృందంబు నీక్షింతునా?
నందాగారముఁ జూతునా? యచటి • కాంతామన్యమును జూచి కా
ళిందీతీరముఁ జూతునా? హరికృపా • శ్లేషార్థమై తెల్పుమా? యిం 18
నంబుం డెక్కడ మంద యెక్కడ జగ • న్నాథుండు తానెక్కడా
మందన్ నందునిమందిరంబునఁ జరిం • పన్ నచ్చుమం జూచితే?
యెంచున్ నందునింగోలువారుగలరే • య్యేలోకమందైన? నో, యిం19
మందపిజ్జుఁడనె యనేకవిధ జ • న్మపాపిష్ఠిచేఁ గుందు నా
చందం బారసి దీనరక్షణకళా • సంరంభమున్ దోఁప మ
త్సందేశంబుఁ దలంచునా విభుఁడు మ • త్సంబంధియైయుంటచే నిం 20
మందన్ వేత్రలతల్లోనఁ దానుఁ ధవళున్ • మధ్యంబునన్ వేత్ర లిం
పొందన్ మండలి ఘూచరించి మురళిన్ • బూరింపుచోఁ బాడుచో
నందున్ నీవపశాన్తతం బ్రియులతో • నచ్చోటనే యుంటివా? యిం21
మందం బాపిన లేఁగి భంగి మునుపా • మందన్ మదాకీరికా
సందోహంబులఁ బాసి యీపరిజలతో • సాంగత్యాల్ చేసితిన్
డెందంబల్లన గోపికాన్మతుపయిన్ • దీపించు నెల్లప్పుడో యిందూ 22

... ...

పందు ల్మాయలు నేర్చి నిన్నుఁగుఁడు భా • మా! యింతు గాగాడు భా
ల్బృందంబుల్ విడె వన్నె దల్లితను రో • లం గట్టనాకల్లునో
నందు నమ్మద్దుఁగూల నిడ్చెనఁట నీ • వాపుద్దుం జెప్పుమా యిం 33
పంచుల్ మాయలు నేర్చెబిడ్డఁడని భా • మా నీవు వ్యాపట్టిపై
నిందల్ పన్నెదు హా గ్రాంశ కాలి పగదే • నీతోడిపో ర్గామి నీ
విందుల్బాలును పాన్పుటంచు సుతునిన్ • వీక్షించి మద్దాడెన్నా? యిం

... ... 38

నందుం డాడెడు ముద్దుబాలకుని గ • న్నారన్ విలోకించి యా
నందోబ్రహ్మమటంచు నెత్తుకొని స • న్మానింపఁ గోదేవతా
నందోహంబులు మోమువంచుకొని ల • జ్జాదృష్టులం జూచిరా? యిం
ఎందు న్నిందిరబాయఁజాలవు గదా • యేవేళ గిర్కూర్తికిన్
మందన్ మమ్ము భ్రమింపవచ్చితివి స • మ్మన్నారిదు నీనెమ్మనీ
పొందు ల్బాలుసటంచు గోపికలు పో • పొమ్మంచు గర్హించిరా? యిం
మందన్ వేత్రలతన్నూఁడించుటకుఁ బ్రే • మన్నుద్ధవుంబంపఁగా
నందన్నుద్ధవుఁ జూచియోగికితవా • మానఖ్యముల్ మీకు మీ
పొందుల్ మాకును జాలునంచు వనితల్ • పోనాడలాలించెనా? యిం41
మందన్ వేత్రలతలకోకలెత్తుకొనిపో • మర్యాదకాదయ్య నీ
వెందుంబూజ్యుఁడ విందిరాసతికిఁ • బ్రాణేశుండ వౌటేమి నీ
చందంబున్ వినెనేని నీపనికిమో • సంబ చు గర్హించిరా? యిందూ 42
బృందంబోలె మదీయమానసమునం • బెంపొంద గోపాలికా
సందోహంబులతోడఁ గృష్ణుఁడు యథే • చ్ఛానృత్తిఁ గ్రీడింపఁగా
నెందుఁ జూచితె యామహామహుని దే • వేంద్రాదు లుప్పొంగఁగా? నిం43
బృందం గోపికలన్ యశోద నలగో • బృందబులన్ గృష్ణుఁ గా
ళిందన్నందుని దల్చినన్ హరికథా • లీలామృతాస్వాదనా
నందం బుద్భవమందుఁ గావున జగ • న్నాథుం బ్రశంసింపుమా! యిం44
అందెల్ పాదములందుఁ గంకణములా • హస్తంబులన్ మేన మే
ల్గందం బొఁదలఁ బింఛమున్ నుదుటిపైఁ • గస్తూరికారేఖయుం
బొందందాల్చిన నందనందనుని రూ • పున్ రేఖయుఁ జూచితే? యిం45
ఎందు న్నెవ్వరియందు నైన మునునాఁ • డీగానమాధుర్యమీ
చందం బీవగ యీరసాభ్యుదయ మీ • సౌందర్యగాంభీర్య మీ
యందంబున్ బెరవానికింగలవె లో • కాలోకపర్యంతమో?యిం 46
బృందం జూచితె? మందఁ జూచితివె? గో • బృందంబులన్ జూచితే ?
నందుంజూచి, యశోదఁజూచితివె? కృ • ష్ణస్వామినిం జూచితే?
యరదుండ న్బలరామ జూచితివె? యా • హా! యెంతధన్యుండవో యిం

నందాగారము లో వసంతుఁడొ జయం • తప్రియుఁడో కంతుఁడో
యెంతుం జూడము వీనిచక్కఁదన మా • లీ యెవ్వఁడే మానినీ!
నందాభీనుతుండుకాఁడె! యనుక • న్యావాదము ల్వింటిరే ? యిం 48
ఎందున్ వేల్పులనాగ్ర విన్నపుడుమా • కిష్టార్థమే కాని గో
విందుండైన యశోదపట్టిచరితల్ • విన్నట్టుగా నున్నవే
యందుం గోకులవార్తలే చెపుమ బ్ర • హ్మానంద సంధాయివై, యిం

... ...

నందాగారములో యశోదకు మహా • నందంబుగా నాడుచున్
మందన్ వేత్రలఁగూడి పాడుచును రా • మారత్నముల్ గొల్వఁ గా
ళిందీదీర్థములాడు కృష్ణునిగతు • ల్వీక్షించితే వచ్చునో? యిందూ 54
మందన్ నందయశోద కృష్ణుఁ గని స • న్మాత్రించి చిన్నారి మో
మందం బల్లనఁజూచి వీఁడు మనపు • ణ్యాంభోనై గైకొమ్మనన్
నందం డెత్తుకముద్దులాడుగతి క • న్నారన్ విలోకించితే? యిందూ 55
నందుంబోలిన భాగ్యశాలిగలఁడా? • నందవ్రజంబందు గో
విందుం డాడఁగఁ జూచి యెత్తుకొని యా • విర్భూతమోదంబుతో
నందాహ్వానము సార్థకం బగ మహా • నంద స్థితిం గాంచెనో? యిం 56
నందుం డేమితపంబుఁజేసె నొకో యా • నందాంగనారత్న మే
చందంపున్ వ్రత మాచరించెనో వ్రజ • స్థానంబునందున్నవా
రెందు న్నెవ్వరు గానరానిసుకృతం • బెబ్భంగి గావించిరో యిందూ 57
నందున్ బోలుఘనున్ యశోదకు సమా • నం బైనది వ్యాంగనన్
బృందంబోలువనిన్ వ్రజాంగనలతోఁ • బెంపొందుస్త్రీజాతి నే
నెందుం జూడనటంచుఁ జాటెదను బ్ర • హ్మేంద్రాదిలోకంబులం, దిం
నందుఁజూచి యశోదఁ జూచి వరబృం • దం జూచి గోపాలికా
సందోహంబులఁ జూచి వచ్చితిగదా • సర్వేశుఁ డామందలో
నందం దేమివినోదముల్ సలిపె నా • కాచందమున్ జెప్పుమా! యిం
ముందే నాఁడుల నేతపంబుల హరిం • బూజించితో నీకులం
బందే సంభవమందె నీకు మది నా • హ్లాదంబు గల్పించుచున్
మందన్ నీకుఁ బ్రసన్నుఁ డయ్యె నట సా • మాన్యంబె నీభాగ్యమో,

బృందారణ్యములోన గోపతరుణీ ◆ బృందంబులంగూడి గో
విందుం డాఁడఁగ నాఁటిరాత్రి మదినా ◆ విశ్వంభరుం జూచి యా
నందాంభోనిధి నోలలాడితివి నీ ◆ జన్మంబు సార్థంబుగా, నిందూ 61
అందెల్ పాదములందు మ్రోయఁ జరణ ◆ న్యాసంబునం గోపికా
సందోహంబులఁ గూడియాడెనని వా ◆ చాపాధిముల్ చెప్పఁగా
విందుం జూడఁగనేర నాచరితముల్ ◆ వింతల్గదా చెప్పవా! యిం 62
మందన్ గోపవధూటు, లీవనుక న ◆ మ్యాగ్భక్తి లీలాశుకుం
డెందం గాంచిరి బాలకృష్ణుని కటా ◆ క్షేమామృతానంద మా
చందం బించుక లేని దాననిక నే ◆ జాడన్ హరిం జూతునో యిం 63
ముందేనాఁడును జూచినాఁడనొ జగ ◆ న్మోహాకృతిన్ గృష్ణు నా
చందం బీతరువాతఁ జూడ నెపుడున్ ◆ సర్వేశుఁ డాగోపికా
సందోహంబులఁగూడి యాడుమను నా ◆ సఖ్యంబు చింతించునా యిం
మందన్ గోపిక లాత్రిమించు గతి నా ◆ మాయాపికృష్ణుండు నా
డెందంబున్ గొనిపోయెఁ దద్విరహమున్ ◆ దీపించె, దత్పాదముల్
సందర్శింపఁగఁ దత్కృపారసవిశే ◆ షం బెట్లుసిద్ధించు హా! యిందూ65
మందారు, డని యాత్మకున్ మరులుగొ ◆ ల్పన్ రాదు తాఁ గొల్వనా
డెందం బాయఁగ రాదు పాపినపుడే ◆ యేతెంచి తల్లోచనా
నందం బొప్పఁగ సేయు టొప్పగు మహా ◆ న్యాయంబ యాధర్మమో యిం
నందాభీరకుమారునిం గని మహా ◆ నందంబుతో వానిచే
యందం బల్లనఁ జూచి ముద్దుగొని గా ◆ ఢాలింగన క్రీడకున్
సందర్భంబగునాఁడు గాక వదికిన్ ◆ సంతాపముల్ వాయునా యిం 67
ముం దేనాఁడును జూపనట్టి హరిపై ◆ మోహంబు యాదృచ్ఛికం
బందున్ దద్గతి మయ్యె నామది పరా ◆ యత్తంబుగా దాత్మకున్
సందర్భం బొనరించితేని యిదిగో ◆ సాష్టాంగమున్ జేతునో యిందూ68
మందన్ రేపటిమాపు వచ్చుతరిఁ జేరి ◆ మం గృష్ణునీక్షించి నా
చందం బంతయుఁ దెల్పి యాతనికి నా ◆ సాష్టాంగముల్ చెప్పి గో
విందుందోడ్కొనిరమ్ము నీయుపకృతిన్ ◆ వేయేండ్లకున్ మర్వనో యిం 69

ఇంకన్ నీకును నాకుఁ జేరొకటి గు ♦ ర్వ్యాప్తి మూర్తిక్యందన్ నీకు గో
విందుం డెచ్చట నున్నవాఁడో యటకున్ ♦ వీక్షించి తోడ్తెచ్చితే
నిందుంబోవఁగనీక యే యశనితో ♦ నేనేకమైయుండఁగానో యిందూ 70
ఇందాఁకా వ్రజమందునుండి యిటు తా ♦ నేతెంచి నాచిత్తమున్
సందేహింపక యూహించికొని యి ♦ చ్చం బోయి గోపాలికా
సందోహంబులఁ గూడియుండె నిఁక నే ♦ జాడన్ విలోకింతునో యిం 71
కందర్పోత్సవకేళికై వ్రజమునన్ ♦ గాంతామణుల్ గూడి యా
నందాశుభ్రిల్ చిలికించుఁగా చనలస ♦ న్మాళికపుష్పంబు లిం
పొందం గృష్ణునిఁ బూజసేయఁగ మహా ♦ మోదంబుతోఁ గంటివా? 72
కందర్పప్రతిమానతేజుఁడు గనూ ♦ కాంతుండు గోపాలికా
సందోహంబులఁ గూడి యామునతట ♦ సామీప్యకుంజుండి నా
చందంబంతయుఁ జెప్పి యాయనకృపా ♦ సాంగత్యమున్ గూర్పుమా 73
మందన్ గొల్లరఁగంగ మారినులు సరివిం ♦ పన్ వార్ధు లుప్పొంగ స
త్సందోహంబు చెలంగ దేవతలు ఖనూ ♦ ర్భుత చెంద గోపాలుఁడా
నందం బొప్పఁగ వేణుపూదినమహా ♦ నందంబుతో వింటివా? యిం 74
మందారంబులనీడఁ బూఁబొదల ర ♦ మ్యాభ్రైనదేశంబులన్
బృందారణ్యమునందు గోపికలతోఁ ♦ బెంపొందఁ గ్రీడించు గో
విందుం జూచితె పూర్వపుణ్యనిచయా ♦ విర్భూతిప్రాప్తింపఁగా? నిం 75
నందాగారములో యశోదఁగని స ♦ న్మానించి నీపట్టికే
చందంబో యిటుఁజొచ్చి రాత్రిహృదయ ♦ స్వబంతయుం గొంచు మీ
మందం డాఁగె నిదేమిమండగము ల ♦ ష్మాత్రయుం మ భాషింపుమా యిం
మందంబున్న మరేలు కృష్ణము ఖ వ ♦ ద్రచ్ఛాయుల సాటి నీ
కందంబాలమి రోషభీషణకళం ♦ కా వాప్తి సిద్ధింపఁగాఁ
గందర్పోదయుఁ జూడఁజాలక మృగాం ♦ కవ్యాజముం బూఁతతో? యిం

... ... 78

నందాగారములో యశోద తన చెం ♦ తన్ వ్రీలునబ్జాక్షు లే
యందంబంతయుఁ జూడనోడి కనుడా ♦ యంజూ మచున్ మూయుమన్
సందేహించువిధంబుఁ జూచితివె నీ ♦ జన్మంబు సార్థంబుగా? సిందూ 79

ఎందుం జూడము యీవినోదము లిదే • మే యోయశోదమ్మ! మా
కుం గన్ నీతనయుండు సేయుపనుల • మ్మాత్ర! వింత లీవాడలో
నెందాకా నికనోర్తు మంచు నతులా • డేమాట లాలించితే? యిం 80
పొందన్ వేత్రతలఁగూడి యాడుచును స • న్మాత్రించుచున్ బాడుచున్
విందుల్ సేయుచు వారిపొందికలనం • వీక్షించుచున్ గోపికా
కందర్పోదయుఁడైన కృష్ణుని రమా • కాంతున్ విలోకించితే? యిం 81
... ... 82
నందున్ నందసతీవ్రజాంగనల బృం • దన్ శైలరాజంబుఁ గా
చిందిన్ గోపతి నాహలాయుధుని నా • ళీకాక్షునిం జూచి యా
నందంబొప్పఁగ నానమస్కృతుల వి • న్నాణంబుగాఁ జెప్పుచూ యిం 83
ముందా రాధకు మానసంబుఁ జెనకన్ • మూలంబు నీవాట గో
విందాంతఃకరణంబుఁ జొచ్చి కరుణా • వేశంబుఁ గావించి నా
యందుం బ్రేమవహించునట్లుగ నుపా • యం బాత్మఁ జింతింపుమా యిం
ఎందున్ రాగ్గరఁగించు శక్తిగల నీ • కీవేళ నామంద గో
విందాంతఃకరణంబుఁ జొచ్చి కరుణా • విష్కారముం జేయుచున్
సందర్భింపఁగఁజేసి నీవపుడు పే • ర్బుద్ధిఁ బాలించుమో, యిందూ 85
ఎంకున్నీ ఘను నాకుఁ బేరొకటి నే • నీభూమి నీవాసరం
బంచే సంభవ మందినాఁడఁగద య • త్యంతంబు సఖ్యంబు నా
యందుం జేయుము నందనందనుని నా • కర్పింపు నీవంశజున్, ఇందూ 86
అందున్ రాగ్గరఁగించు నీకరిదియే • యామంద గోపాలికా
సందోహంబులయిళ్ల వెన్నఁగొని దా • స్యంబొప్పఁగాఁజేయు గో
విందాంతఃకరణంబు మర్దముగ గా • వింపంగ నీకెంత సూ, యిందూ 87
పొందన్ రాధిక రాత్రులందు సారికిన్ • బన్నీటితో స్నానమిం
పొందం జేసి సువర్ణచేలములఁ గే • యూరాదిభూషాళిచే
నందంబొప్ప నలంకరించునపుడా • యబ్జాక్షు నీక్షించితే, యిందూ 88
ముందా రాధిక కృష్ణు నెత్తుకొని ప్రే • మన్ నిన్నువీక్షించి గో
విందుం బాడుచు నవ్వుచుం గులుకుచున్ • వీక్షించునున్ వేడుచున్
పొందన్ బ్రేతలఁజూచి రోషముగ నం • భావింపఁగాఁజూచితే, యిం 89

బృందారణ్యమునందు గోపసతుల • క్రీడన్ ద్వారకాపట్టణం
బందున్ స్త్రీలు పదాఱువేలపయి నూ • ఱైయెన్మిదౌ సంఖ్యలం
పొందంజూచిరి యామహామహుని నా • పుణ్యాంబదే చందమో, యిం 90
బృందారణ్యమునన్ జరించుహరి సం • ప్రీతిన్ విలోకించుఘా
రెందున్ ధన్యులుగాక యానదుము బ్ర • హ్మేంద్రాదిలోకంబులం
దందంబున్ విహరించువారి సుఖమా • యానంద మెన్నాళ్లహో, యిం 91
సందాభీరకుమారు పాదములపై • నాడెందమున్నాటి తా
నెందుం గోవము నెవ్వరిం గొనదు తా • నేకాంతతత్త్వంగ మా
నంగం బెప్పఁడుఁ గోరువాని నిఁక మా • కంజాల నాజ్ఞీనసం బిందూ 92
బృందాగోపవధూటులెల్లఁ దమకుం • బ్రేమాస్పదుండంచు గో
విందుం దప్పనిచూడ్కిఁ జూచియు మనో • విభ్రాంతితో నాత్మలన్
విందు ల్సేయుచు లోచనద్యుతులచే • నీరాజనంబిత్తురా, యిందూ 93
బృందం గృష్ణుని రాసమండలగతు • న్వీక్షించి యాదేవతా
సందోహంబులు పుష్పవృష్టులను బూ • జల్ సేయు లోకంబు లా
నందో బ్రహ్మమటంచునుండఁగ జిదా • నందంబునం జూచితే, యిం 94

... ... 95

మందస్మిచ్చిని గన్మొరంగి వ్రజరా • మారత్నముల్ తొంగఁ గా
ళిందం దీర్థములాడెనంచుఁ గథ లో • లిప్వొందు నూలచ్చితో
సందేలాగునఁగల్గె నాతనికి నా • చందంబులం జెప్పుమా, యిందూ 96
మందం గృష్ణుఁడు గొల్లకన్నియల సం • భావించుటల్ దేవతా
సందోహంబులు మేము వింటిమికదా • సర్వంబు నాలచ్చి యా
సందేహంబు లెఱుంగకుండునటె! యా • చారిత్రముల్ చెప్పుమా, 97
మందస్వచ్ఛుచు నీవు చూతువుకదా • మాపుల్ రమాదేవి కా
చందం బించుక చెప్పవో మతిరమా • సాధుత్వ మాచందమో
సందేహంబుజనించె మాకిపుడు ద • చ్చారిత్రముల్ వింతలో, యిం 98
మందవ్రేతలభంగి మేమతని బ్రే • మం జూడఁగాంక్షింప మా
పొందుం దల్పఁడు మమ్ముఁ జూడఁడఁటె మా • పోరామి మాపుణ్య మా
చందం బో మఱిజారచోరుల కటా • తుం బెట్టిదో చెప్పుమా, యిం 99

మందకేళిపటిమాపు వచ్చెదుతటిన్ • మద్భక్తి నాజాలి నా
సందేశంబును దెల్పి శ్రీహరికటా • తుంగించుకన్నైన నా
యందు స్నధ్బవమందునట్లుగ వచో • వ్యాపారముం జేయుమీ, యిం
కందర్పుండును నీవు దంపతులకుం • గార్యానుసంధాత లే
యంతుం ద్రవపు పాశికోటి కుపజీ • వ్యంబయ్యె నీవల్ల నా
సందేశంబాఱఁగించి గార్యఘటనా • సంతోషివై రేపుర మ్మిందూ 101
మందనాశిక యొప్పుంగ కుండ జిజభా • మర్కాంతుండంగ గో
విందున్మ్రొల్లనె తాపతెమ్మ్రటకు నే • పేక్షించి నాసామికి
న్సందేశం బెఱిగించి తచ్చరణపూ • జల్ చేసి కైకొందునో, యిందూ 102
మందనాధికయు వ్రజాంగనలు పే • మ న్నామకొన్నట్టి సా
మ్మిందుం దెచ్చు టదేమిధర్మమని యా • హింపంగ నమ్మేమ మా
ముందాలచ్చిధనంబు తారుగొనరా • మోహించి కొన్నారకో, యిం 103
నందుండు వసుదేవనందనుఁగ గో • న్నాఁడా జగద్రాయ మా
నందాభీరసుతుండు మాధవము కాఁ • డావచ్చి కొన్నాళ్లు మా
విందైయుండిన నేమి తప్పు చెపుమా • వేంచేసి తోడ్తెమ్ము రే, యిందూ 104
మంద నాధికకు వ్రజాంగనలకుం • బ్రాధాన్యముల్ మించెనా
యందే యవ్వనమంకురించెనొకో? నా • యందంబు కారాదె గో
విందపేర్మికి నూతనప్రియుని వే • వేంచేసి తోడ్తెమ్ము రే, యిందూ 105
నందాభీరకుమారు నిచ్చటికి స • న్మానంబుతోఁ దెచ్చి నా
యందర్పించితివేని నీకిపుడు సా • ష్టాంగంబు గావించి నీ
పొందేతెల్పుచుఁ బూర్ణిమానిశల నిన్నూజించి సేవింతునో, యిందూ 106
మంద న్వ్యావడి యెన్నడైన హరితా • మాయుచ్చటన్ దీరఁ దా
నిందు నాకడ లేకుగా యెపుడు నే • నేలాగుఁ దప్పంగితిన్
గందుందాపముదీర నాకతని సాంగత్యంబుఁ గల్పింపుమా, యిందూ 107
నందాభీరసుతుండు కన్నుఁగవ కా • నందంబు సేయంగఁ ద
త్సౌందర్యంబు మనంబులోఁ బ్రతిఫలిం • చ న్దేహముప్పొంగ నా
పందాళుస్థల్ వాడ మన్మనోహరుని నే • నాఁడైన నేజూతునా, యిందూ 108

నందాభీరసుతుండు తానెఱుఁగఁడా ♦ నాభక్తి నాబుద్ధి నా
చందంబు న్జగదంతరాత్ముఁ డగుటన్ ♦ సర్వజ్ఞుఁడై యుండి నా
యందీలాగు నుపేక్షసేయఁదగునా ♦ యానత్కృపాంభోనిధి యో, యిందూ
నందాభీరసుతుండు నాకు వశుఁడౌ ♦ నాఁడైన నీరిత్సులా
నందాంభోనిధితరంగముల్ హరివసి ♦ న్నత్వంబు లేకున్న నా
చందంబుల్ విపరీత మయ్యెడిఁగదా ♦ సర్వజ్ఞుఁడో దైమ్ము రే, పిందూ 110
మంద నారికి వచ్చుచోట హరి పేరి ♦ మద్దాని నీక్షించి త
త్సౌందర్యాతిశయంబుఁ జూచి తలయూ ♦ చంగాంచి యారాధ గో
విందున్ గౌఁగిటఁ జేర్చ నిద్దరిసుఖా ♦ విర్భూతి వీక్షించితే, యిందూ 111
ముందే నాఁడుల వానిఁ గూడితినొ నే ♦ మోహించు నాఁడాదిగా
సిందుండండు విభుండు దానివిరహం ♦ బేలాగునందాఁగునో
సందేశంబెఱిఁగించి యూతనిరహా ♦ స్సంక్రీడకుం గూర్చుమా, యిం 112
నందాభీరసుతుండు నాగుణములున్ ♦ నా నేరముల్ తల్చి తా
నిందునా ప్రియుకి నేమికారణము తా ♦ నేపారఁ జిన్నప్పు డా
మందం జేసినచేష్ట లేమెఱుఁగమా ♦ మాటాడితో దైమ్ము రే, పిందూ 113
నందాభీరకుమారుతోఁ బలుకుమా ♦ నా వాక్యముల్ గాఁగ నీ
యందర్పించితిఁ బ్రాణమానధనవి ♦ ద్యాభావముల్ సర్వము
స్సందేహింపక వచ్చికూడుకొని వాం ♦ ఛల్ దీర్చి రక్షింపుమా, యిందూ
ఎందున్ స్త్రీలకు రూపయౌవనములా ♦ యిష్టంబులా కాంతుఁ బ్రీ
తిం దేలించి సుఖాత్ముఁ జేయుటకుఁ బా ♦ తివ్రత్యధర్మంబె యా
నందంబంచు గ్రహింతు రార్యసతిన్ ♦ సర్వజ్ఞుఁడై యుండి నా
చందంబంతయుఁ దానెఱుంగఁడటె వి ♦ శ్వాసంబుతో నున్నానే. 115
మందన్ గోపకలింద నేను హరిఁ బ ♦ ల్మాయన్ వినోదించి గో
విందున్ నాథునిగా వరించితిమి యా ♦ వేశిల్ నిజాభీష్టముల్
పొందం జాలిరి నాకు నవ్విధమదే ♦ పుణ్యంబునం గల్గునో
యిందూ నందునిమందనుండికద నీ ♦ వే తెంచుటల్ రాకలన్. 116

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

దేవకీనందనశతకము.

శా. శ్రీకైవల్యరమాధినాథ నిను న • ర్థింగీర్తనల్ జేసి కా
దా కంజాతభవేంద్రనారద శుక • వ్యాసాంబరీషార్జునుల్
నీకారుణ్యముఁ గాంచుటల్ వసుమతిన్ • నేనెంత ధన్యుండనో
నాకున్ జేకురెనట్టి భాగ్యములు కృ • ష్ణా దేవకీనందనా. 1

శా. శ్రీవైకుంఠనివాస గోత్రధర ల • క్ష్మీనాథ గోపాల శ్రీ
లావిర్భవ పతంగవాహ యనవం • శాంభోజచంద్రోదయా
నీవేదిక్కని యున్నవాఁడను దయన్ • వీక్షించి రక్షించవే
నావిజ్ఞాపన మాలకించు మది కృ • ష్ణా దేవకీనందనా. 2

శా. శ్రీరామావసుధాకళత్రములపైఁ • జెన్నొందు పాదాబ్జముల్
గారామారఁగఁజూచి శేషఫణిదాఁ • గౌతూహలంబొప్పఁగా
క్షీరాంభోనిధిఁ బవ్వళించి యమరుల్ • సేవింపఁగా నొప్పు ని
న్నారాధింతు మదీయచిత్తమునఁ గృ... 3

శా. నిడల్ దేఱెడు చెక్కుటద్దములతో • నిద్దంపుఁ గెమ్మోవితో
కూడీకూడని చిన్నికూకటులతో • గోపార్భకశ్రేణితో
వ్రీడాశూన్యకటీరమండలముతో • వేడ్కన్ వినోదించుచు
న్నాఁడా శైశవమూర్తి నేఁ దలఁతుఁ గృ... 4

శా. అందెల్ చిన్నిపసిండిగజ్జియలు మ్రో • యన్ మేఖలాఘంటికల్
క్రిందై మ్రోయఁగ రావిరేక నుదుటన్ • గంపింపగోపార్భకుల్
వందారుల్ గన వెన్నముద్దలకునై • వర్తించు మీబాల్యపుం
జందం బాదివిజుల్ నుతించుటలు కృ... 5

శా. వేదోద్ధారకుఁగా సుధాపరిభవుఁగా • విశ్వంభరావాహుఁగా
వాదావిర్భవుఁగా త్రియీపటువుఁగా • వక్షస్థితాయుష్యుఁగా

కోదండాశుగపాణిఁగా బలునిఁగా • ఘోరవ్రతచ్ఛేదిఁగా
నాదిబ్రహ్మముఁగాఁ దలంతు మదిఁ గృ... 6

మ. అమరుల్బ్రహ్మముఖ్యులచే మునుల్ నుతులచే • నార్యుల్మహానిష్ఠచే
సమరోత్సాహజముల్ పునశ్చరణచే • సాధుల్ దయాబోధచే
నమితోదారకళాఢ్యు లర్పణలచే • నధ్యాత్మైక్యంబుచే
సముఖం గాంచిరి మీపదాబ్జములు కృ... 7

మ. జపముల్ సేయఁగనేర నీమమున ని • చ్చలుఁ బూజ సేయంగ లే
నుపవాసవ్రతభక్తిచొప్పెఱుఁగ వే • దోక్తక్రియాస్థుండఁగా
నపరాధంబులు నాయెడం దఱచు నే • నజ్ఞాని నెబ్భంగులన్
జపలుండంచు నుపేక్ష సేయకుము కృ... 8

మ. సుకరంబై సురసేవ్యమై సులభమై • సువ్యక్తమై యుక్తమై
ప్రకటంబై పరమార్థమై ప్రమదమై • ప్రద్యోతమై పథ్యమై
యకలంకాన్వితమై యమోఘతరమై • యానందమై యందమై
సకలంబున్ భరియించు మీమహిమ కృ... 9

శా. కొండల్వంటి కవీశ్వరుల్ శతకముల్ • కూర్పంగఁ గోటానకో
ట్లుండన్ నీవును జెప్పఁ బూనితివదే • మో యుంటివా వింటివా
వండేసేగ్సులఁ బెక్కుజాతుల రుచుల్ • వర్ణింపవే శాకముల్
దండిన్ నామన వాలకింపు మదిఁ గృ... 10

శా. చన్నేఁ గన్నను బాలుఁగాఁ దలఁచి యి • చ్చంబూతనాకాంతదాఁ
జన్నుల్విందుఁగఁ జేఁదుఁ బూసికొని యా • చన్బాలు నీకిచ్చినం
జన్నుంబాలతొ లోనుగాక యసురన్ • సాధించి యాయింతికిన్
సన్నన్ ముక్తి యొసంగి తీవు భళి కృ... 11

మ. పిలుసిల్లన్ పదియారువేలసతులన్ • వీక్షించి వారిండ్లలో
పావర్తించుచు నుండి వీటఁ గలగో • పత్నులనెల్లన్ గడుం
బలిమిన్ బట్టి రమించినాఁడవు భళీ • ప్రాజ్ఞుండ వీ వౌదు భూ
స్థలి నీవే కద కొంటెదేవరవు కృ... 12

మ. పాలుపొందన్ నడిరేయిఁ గుక్కుటరవం • బుల్ చూపి గోపాలకా
వళి విభ్రాంతులఁ జేసి ముదలకునై • వారేఁగఁ దత్కామినీ

కలనాయత్నము తామ్రిచూడగతులన్ • గావించి నీకీర్తి ర
చ్చల కెక్కెం గదుఁగొయ్య దేవరవు కృ... 13

మ. అనిరుద్ధాచ్యుత యీశ కేశవముకుం • దాధోక్షజోపేంద్ర వా
మన దామోదర చక్రపాణి హలి రా • మా శౌరి శార్ఙ్గజనా
ర్దన పీతాంబర భక్తవత్సల నమో • దైత్యారి వైకుంఠ వా
స నృసింహాంబుజనాభ ప్రోవు ననుఁ గృ... 14

మ. ఇలగోవర్ధన మెత్తితి వనుచు బ్ర • హ్మాండాదు లెంతో నినుం
బలుమారున్నుతులొప్పఁజేసెదరు వ • ద్యాశ్లిష్ట కుచాగ్రంబునం
జలకన్నెత్తిన రాధ నెన్న రిదిగో • సొంపొంద సత్కీర్తిని
శ్చలపుణ్యంబునఁగాక చొప్పడునె కృ... 15

శా. మాళింబింఛపుదండ యొప్పగనటిం • పంగాను శృంగారపున్
శ్రీలెంచంగను పిల్లఁగ్రోవిరవమున్ • జేకోలమున్ జెక్కుచున్
గేలన్ మొప్పొనరింపఁ గోపతులతోఁ • గ్రీడారసస్ఫూర్తి నీ
వాలం గాచువిధంబు నేఁ దలఁతుఁ గృ... 16

శా. పెచ్చుల్ ప్రేలుచుఁబిల్లఁగ్రోవిరవము • న్సొంపొందఁగాఁజొక్కుచున్
నిచ్చల్ నిన్నుభజింప గోపగణమున్ • నిత్యోత్సవక్రీడమై
నెచ్చల్ మచ్చిక మచ్చటచ్చపడఁగా • హెచ్చించి కీర్తించి నీ
సచ్చారిత్రము విన్నఁ బుణ్యమగుఁ గృ... 17

మ. లలనాకుంచితవేణియుం దడవ మొ • ల్లల్ జాజి కస్తూరికా
తిలకంబుం గఱఁగంగ లేతనగవున్ • దీపింప నెమ్మోమునన్
దళుకుల్ చూపెడిమోపు లుల్లసిల నా • నారీతులన్ వేణువు
ష్కలనాదంబుల పెంపుఁ జూపుదువు కృ... 18

మ. కలకాంచీమణికింకిణీమధురని • క్వాణంబు మంజీరమం
జులరావంబును గొంతకొంత వినవ • చ్చెన్ బట్టలేనైతి నం
కిలి నిద్రించుట మాంపు చ్చె హితవా • గ్గేయుండు నేఁడంచు ని
చ్చలు మీశౌర్యము లెంచు గోపతతి కృ.. 19

మ. కలనైనన్ నగినైనఁ గోపమొసఁగం • గానైన మీనామని
ర్మలవర్ణద్వయ మెవ్వరేఁదలఁచినం • బాపౌఘముల్వాయును
జ్వలభానుప్రతిమానచండకిరణ • వ్రాతాహతిం జీఁకటుల్
చలనం బంది తొలంగుచందమునఁ గృ... 20

మ. నిను నెవ్వాఁడు దలంచు నీమహిమ వ • ర్ణింపంగ నెవ్వాఁడు నే
ర్పునఁబూనున్ నినుఁగొల్చునట్టిఘనుఁడా • పుణ్యాత్ములో నైకమా
న్యునిఁగా ధన్యునిఁగా వివేకనిధిఁగా • సుద్యద్గుణాంభోధిఁగా
ననిశంబుం గొనియాడఁ గోరుదురు కృ... 21

శా. శీలంబున్ గులమున్ వివేకనిధి ల • క్ష్మీకాంత వక్షస్స్థలిన్
హాళింబాయకయుండు కాముకుఁడవై • హంకారవృత్తిన్ సదా
స్త్రీలోలుండన రాధతోఁ బెనఁగుట • ల్చిత్రింబులు స్మారసీ
జాలం బేమని సన్నుతించెదను కృ... 22

శా. శ్రీలక్ష్మీఘన రుక్మిణిం గలసి కూ • రిమ్రిన్ మిత్రవిందా సుదం
తాలోలాక్షులఁ గూడి జాంబవతి స • త్యాలక్ష్మణాభద్రలన్
కాళిందిన్ మరుకేళిఁ దేల్చితివి శృం • గారాంగి గోపాంగనా
జాలంబున్ దవిలించి వౌర తుదఁ గృ... 23

శా, మద్దుల్ గూల్చినలాగొ వేగమునిలో • మన్నించి గాండీవికిన్
బుద్ధుల్ సెప్పినలాగొ మోహరసము • పొంగన్ యశోదమ్మకున్
ముద్దుల్గా నటియించులాగొ వరుసన్ • ముద్వేళలన్ వేడుకన్
చద్దుల్ మెక్కి రహించులాగొ ధరఁ గృ... 24

మ. చరణాబ్జంబులు వీడ్వడన్ నిలచియో • జన్ ధట్టిలోపిల్లఁగ్రోల్
కర మొప్పారఁగనుంచి యింపొదవఁ జం • కన్ గోలనందిచ్చి బ
ల్వురు గోపాలురుఁజుట్టునుంగొలువవే • ల్పుల్ గుప్పిక్కొల్చుప్లింగఁగా
నరయం జట్టి భుజింపవే యడవిఁ గృ... 25

మ. మెఱుఁగుద్దేఁబు మహేంద్రనీలనిభమౌ • మేనన్ సమీపాటగో
ఖురనిర్ధూతధరాపరాగలవపం • క్తుల్లగ్నఁగా నొక్కచేఁ
బురిగోలొక్కటఁ బాలకుండఁగొనుచుం • బాల్పొందగోధుగ్జనాం
తరవర్తిష్ణుఁడవై నసిన్ గొలుతుఁ గృ... 26

శా. ఆధివ్యాధిహరంబు జన్మమరణ • వ్యాపారమున్మర్దము
ద్బోధావ్యాప్తినివారణంబు సతత • స్ఫూర్జజ్జగద్రక్షణో
న్నిద్రాయుక్తము భక్తవాంఛితఫలా • నీకప్రధానైకదీ
క్షాధారేయము నీమహామహిమ కృ... 27

శా. హాలాహాలశిరోధిపాళినయనో • ద్యద్భీమధూమధ్వజ
జ్వాలాభీలకరాళరూక్షవిషని • శ్వాసోష్ణకృష్ణానదాం
భోలీలాస్పదకాళియస్ఫుటనట • ద్భోగాగ్రమధ్యంబునన్
హేళిన్ దాండవమాడు నిన్ దలఁతుఁ గృ... 28

మ. తినదే చెట్టుననాకు మేఁక గుహఁగొం • దిం బాము నిద్రింపదే
వనవాసంబునఁ బక్షులున్ మృగములున్ • వర్తింపవే నీటిలో
మునుకల్ వేయవె మత్స్యకచ్ఛపములున్ • మోక్షార్థమా ముక్తికి
న్మనసే మూలము నీదుభక్తులకు కృ... 29

శా. వింటింగొంతగమీమహాత్మ్యమును ను • ర్వీన్ దర్శనప్రాప్తిచే
ఘంటాకర్ణుని మగ్రసేన తనయుం • గైవల్యతేజంబు ని
న్నంటంజేయవె మాటమాత్రమున ని • ట్లాశ్చర్యమున్ బొందఁగా
నంటం బొందనివేల్పు నిన్ గొలుతుఁ గృ... 30

మ. వినసత్కావ్యకళానుకీర్తనలు త • ద్విజ్ఞానులైనట్టివే
త్తలకుం గా కవి యేల మూర్ఖులకు గా • ధల్ జెందు భాగీరథీ
దళితాంభోరుహషండమండితమరం • దగ్రాసమాధుర్యవాం
ఛలు జోరీఁగల కేల తేంట్లగతి కృ... 31

మ. చతురంభోధిపరీతభూవలయరా • జానేకకోటీరరం
జిత మాణిక్యవిరాజమానపదరా • జీవుండు ధర్మాత్మజుం
డతి కారుణ్యముచేత మత్స్యపతి కో • ల్వాసింపఁడే నీదు శా
శ్వతకారుణ్యము గల్గునంతకును కృ... 32

మ. శుకమద్గాత్మజకణ్వకుత్సజనుద • గ్కౌశికశాండిల్యశౌ
నకపారాశరకశ్యపాత్రిఘటజా • హ్నింద్రప్రభూతప్రియం
బకకంజోద్భవనారదాదిమునిహృ • త్పంకేజ సౌమ్యత్రిపా
సకృపాసాగర నీకు మ్రొక్కెదను కృ... 33

మ. వివిధోగ్రప్లవనప్రచండబల వి ◆ ద్వేషావనీనాయకో
త్సవభంజీకృతశాలి యర్జునుఁడు దో ◆ స్సత్వుండు మత్స్యావనీ
ధవుగేహంబున నాట్యశాలధరిమై ◆ తా నిల్వఁడే సన్మతి
స్తవ నీసత్కృప గల్గునంతకును కృ.. 34

మ. బలభేది న్నలయించి ఖాండవవనిన్ ◆ భస్మంబు గావించి ము
న్నలమిన్ దైత్యులఁద్రుంచి యొక్కటి శివు ◆ న్నిర్జించి కౌరవ్యులన్
బలి గావించి కిరీటి బోయలకు గో ◆ పస్త్రీల నొప్పింపఁడే
యల నీతేజము నీవు గైకొనినఁ గృ... 35

మ. ఇలఁ దద్వైరినృపాలఫాలఫలక ◆ ప్రత్యగ్రగర్వచ్ఛటా
కలితోదారగదా విజృంభణభుజా ◆ గర్వుండు భీముండు కు
క్కులకుం జూపఁడె యేకచక్రపురి భి ◆ క్షావేళ యుష్మత్సము
జ్జ్వలకారుణ్యము గల్గునంతకును కృ... 36

మ. అతిసౌందర్యసమగ్రధైర్యఘనశౌ ◆ ర్యస్ఫూర్తియున్ గీర్తియు
న్నతులప్రాభవరేఖయున్ గలిగి చో ◆ ద్యంబెన్నఁగా ఘోటక
ప్రతతిం దిద్దఁడె నిత్యమున్ నకులుఁ డే ◆ పారంగ నీసత్కృపన్
సతమై రాజ్యము గల్గునంతకును గృ... 37

మ. బకదైతేయమహాబలున్ సమరభూ ◆ భాగంబునన్ వాయుపు
త్రకుఁ డీల్గించిన నేకచక్రపురివా ◆ రల్ మెచ్చియుంటింట వం
టకము ల్బెట్టిరిగాని భిక్ష యనుమా ◆ టన్ మాన్పలేరైరి యం
తకు వారల్ గొఱఁ తేమి చాలుటకుఁ గృ 38

మ. గహనావాసములోన నన్నలకుఁ దా ◆ గారాబుతమ్ముండునై
విహరించేతటి భావికాలగతి న ◆ న్వేషించుచున్ శౌర్యసం
గ్రహుఁడై యావులఁగాచె మత్స్యపురిలోఁ ◆ గర్మానుగుణ్యక్రియ
న్సహదేవుం డతిధైర్యమార్గమునఁ గృ... 39

మ. వినుతానేకతురంగవారణరథో ◆ ర్వీనాథదీవ్యన్నికే
తనచక్రధ్వజచామరద్రాఢిమతో ◆ ఁ దధ్యాత్ముఁడౌ నాసుయో
ధనుఁ డేకాకియుఁ బాదచారియునునై ◆ దర్పంబు పోనాడిపో
యెను మిమ్మొట్టఁ దలంచి చూడకయ కృ... 40

శా. రక్షింపం దగువీరుఁ డెవ్వఁ డనవీ • రాజుల్ వృథాలేఖలే
మోక్షశ్రీయొసఁగున్ విభుండెవఁడు శ్రీ • మోహాకృతిన్ దేవతల్
రక్షోజాత శుభప్రధానగరిమన్ • రాజిల్లు రాజేంద్రులన్
సాక్షాద్బ్రహ్మము నీవె ధన్యులకుఁ గృ... 41

మ. కొలిచేద న్నగలేక నే నడిగితే • కోపించు టేలేక నే
చెలువం బెచ్చుట కోటనే విభవముల్ • చేకూరుటల్ గూకనే
బలవంతుం డగుమూక నే నతిచెడున్ • ప్రాణేశు పైఁ గోవనే
జలదశ్యామలశంఖచక్రధర కృ... 42

మ. బలశౌర్యోన్నతి శత్రులం గెలిచి స • ప్తద్వీపవిశ్వంభరా
స్థలి నేలించి సమస్తవైభవములన్ • దీపించి దిక్పాలకా
వళి కీర్తింప మెలంగునైషధుఁడు దా • వర్తింపఁడే తొల్లి వం
టలవాఁడై ఋతుపర్ణుచెంగటను కృ... 43

మ. ధరలో గోళకుఁడైన పాండుని కళ • త్రం బందు వేర్వేఱ నే
పురుషున్ బుట్టిన పాండునందనులు ది • వ్యాత్మచ్ఛ వర్తింపఁ ద
చ్చరితం బంతయు భారతంబని ప్రశ • స్తంబయ్యె నీనామసం
స్మరణ ప్రౌఢిమఁ గాదె యాఘునత కృ... 44

మ. క్రతువుల్ నూరొనరించి యింద్రపదవి • న్గర్వించి యింద్రాణికై
ధృతిఁదూల న్మరుఁడేచఁగా నహుషుఁడ • న్దేవేంద్రుభోగాను సం
గతిగాఁ గోరిన కుంభసంభవుఁడు గి • న్కన్ దిట్టిన న్జెందఁడే
సరకంబున్ పెనుబాము చందమున గృ .. 45

మ. ఘనుల న్నీచుల నీచులన్ ఘనుల స • త్కారార్హుల న్దుష్కృతా
చరితోద్యోగుల నర్థవంతులను భి • క్షాయుక్తులన్ భిక్షులన్
ధనికవ్రాతముగా నొనర్చుదువు ని • త్యంబున్ మహాగారడం
బని నందించు వినోదరాయ హరి కృ ... 46

శా. శ్రీలక్ష్మీధవ వాసుదేవ వరదా • రాజీవపద్మాసనా
వ్యాళాధీశ్వర శర్వషణ్ముఖ శుకా • ద్యస్తోత్రసత్పాత్ర గో
పాలానీకముఖాబ్జభాస్కర కృపా • పాథోధి నన్ గావు మూ
ర్ధాలంకారమయూరపింఛధర కృ... 47

మ. పతులు న్నేవురు నెన్నఁగాఁ గలిగి భూ • పాలాంగనానీకముల్
సతతంబు న్ఘనసన్నుల న్మెలఁగుచై • శ్వర్యంబుతో నుండి తా
నతిభక్తిం జని యాసుధేష్ణకును జే • యంబూనదే ద్రౌపదీ
సతి యాశ్చర్యము నీవిలాసములు కృ... 48

శా. మీసాహాయ్యముగల్గునంతకును నా • మిత్రున్ పాండుసూనుండు వా
మ్యాపం బొంద మహోద్భుతంబుగ వి • రాటాధీశు పట్టంబులో
గ్రాసోపాయము లేక భిక్షు మడుఁగన్ • గాషాయముంబూని స
న్న్యాసంబున్ ధరియింపఁడే యచటఁ గృ... 49

మ. పిరటుం గొల్చినవాఁడు నొక్కఁడిలఁ బృథ్వీనాథులన్ గూల్చి సం
గరభూమిన్ ఘనవైరివీరతతులన్ • గారించుచు న్ద్రుంచి యు
ద్ధరకు న్నగ్రజు రాజుఁ జేసియు తుదిన్ • దానీకృపం బాయఁడే
సరిపోదే భువి నిందరిసూనుధృతి కృ... 50

మ. అమరుల్పద్మజు వారితదాటియిపుడో • కట్టబ్దంబు పెద్దయ్యు దు
ర్దమదోర్దండ పటుప్రతాపవిజనం • రంభామరానీక వి
క్రమదుర్వారగజాసురప్రళయ మిం • కం జేయ ఫాలాక్షునిన్
సమరక్షోణి జయించె నర్జునుఁడు కృ... 51

శా. అక్రూరాత్ములైనపాండవుల బా • హాశక్తియున్ ధాత్రి ని
ర్వక్రింబమ్యొడునట్లు జేతు ననుచు • న్వాత్సల్యమింపొంద నా
శక్రాత్మోద్భవు తేరిపై దురమున • న్సారథ్యముం జేసితౌ
చక్రీ నీమునికోలకు న్జయము కృ... 52

శా. గంభీరంబుగ రాయభారగరిమన్ • గాంతేయుకార్యార్థమై
శుంభల్లీలల ధార్తరాష్ట్రసభఁ దా • మూహించి తద్వాక్యము
ల్సంభాషింపక వారవజ్ఞ దలఁప • న్సర్వంబు నీవైనచో
శంభుండే యెఱుఁగున్ భవన్మహిమ కృ... 53

శా. ఏలావిద్యలు సొంపు రూపవిభవం • బేలా కులీనత్వముల్
శీలత్వంబును నేల యేటికి వచ • శ్శ్రీయేల బాహాబలం
బేల్లా చాతురి మీకృపాగరిమ ని • క్షేపంబు లేకుండినన్
జాలిం బొందినఁ గల్గునే సిరులు కృ... 54

శా. సర్వజ్ఞుండును సర్వలోకగురుఁడు • న్సర్వంసహావాహనుఁడున్
సర్వేశుండును సర్వసాధకుఁడునౌ • సర్వేశ నీమూర్తి దా
సర్వంబున్గలిగించు పెంచు నణఁచు • న్సందేహమేలా శ్రుతుల్
సర్వంవిష్ణుమయంజగత్తనఁగ కృ... 55

మ. పుడమి న్బ్రస్తరలం బోటివారి నిడుగం • బోరాదె చోద్యంబు పౌ
ల్కడలి న్గల్గినముద్దరాలు గలుగం • గా పూర్వకాలంబున
న్బ్రోడవెల్ల న్గడు తగ్గిదానవునితో • బొంకైనమాటాడి మూఁ
డడుగు ల్నేలను వేఁడఁగాఁ జనుదు కృ... 56

శా. రంగత్ప్రౌఢిమ భార్గవుం గెలిచి కౌ • రవ్యుల్ భయం బంది వీ
రాంగంబుం ధరియించి జీవము సగం • బైయుండ వర్తించు సా
గాంగేయుండు శిఖండిచేతఁ దెగ నీ • కారుణ్యముం దప్పియుం
డంగా మృత్యువు దాఁటి పోవుదురె కృ... 57

శా. అహార్యస్థితి నుండఁగా వలయు రా • జ్యస్థానమధ్యంబున
న్వీక్షింపం బలిలేను ధర్మజునకై • వర్తింపఁగాఁ బోయిన
న్నక్రాచార్యునికన్నఁ బోవఁడవె • నూటిన్గణాగ్రంబున
జక్రీ నీకరపంకజాంతరముఁ గృ... 58

మ. వరసౌందర్య వివేక ధైర్య వయసా • వాత్సల్య ధౌరేయుఁ డీ
ధరణీతోయజరత్న మంచు మహితా • ర్థం బాశ్రితశ్రీశికిన్
స్థిరసామ్రాజ్యవిభుత్వ మాంధ్రిపునికి • స్వేదంబుగా నిచ్చి తా
నరణిన్ స్త్రీకృపఁ గల్గువాఁ డగుట కృ... 59

శా. ధారాపూర్వముగాఁగ సంయమికి స • ప్తద్వీపముల్ సూనృత
ప్రారంభంబున నిచ్చి చేతితడియా • అనేక వర్తింపఁడే
శారీరార్థ మటంచు భిక్షము హరి • శ్చంద్రుండు యోగాదిసం
చాయం డుండు మనండె తొల్లి హరి కృ... 60

మ. పటుబాహాబలసత్వవైభవముల ది • క్పాలుర్ బ్రశంసించుచుం
తటివాఁడయ్యుఁ ద్రిశంకునందనుఁడు కాం • తాపత్నియు న్విక్రయిం
చుట లన్నిమహామహంబుచేతఁ గద యి • ట్లాశ్చర్యమేమున్న దెం
తటివారైనను నేమి చేసెదరు కృ... 61

మ. తనశౌర్యోన్నతి యుగ్రసాధనముగా • దాక్షాయణీశున్ శివున్
దనరన్ మెచ్చఁగఁజేసి లోకము జయ • స్తంభంబు గావించియున్
మును దాఁ జేసినకర్మవార్ధిఘనమై • ముంపం గడుం బాలుచేఁ
జనఁడే దుర్మతి విక్రమార్కుఁ డిల కృ... 62

మ. తెగువ న్నిర్జరులన్ జయించుచు మదో • ద్రేకంబునన్ గానలో
మృగనేత్రిన్ ధరణీతనూజ నసురు • ల్మెచ్చంగఁ దాఁదెచ్చిన
వ్వగలం బెట్టి విధిప్రయత్నమున ని • ర్వంశంబుగా రాముచే
జగతిం గూలఁడె యాదశాననుఁడు కృ 63

మ. పరనారీహరణం బొనర్చినమహా • పాపాత్ముఁ డారావణుం
డరయ న్నాతనితమ్ముఁ డైన దనుజుం • డత్యంతసద్భక్తితో
శరణన్నం దయఁజూచి యగ్రజునిరా • జ్యంబిచ్చి రక్షింపవా
సరణిన్ నీపదభక్తియే ఘనము కృ... 64

మ. వెఱచైనన్ మఱచైనఁ గార్యములఁటన్ • వేసారుచున్నైనయా
దరమొప్పైనను మాయనైన నన్నృపతుల్ • దండింపగానైననున్
పరిహాసంబుననైన నిమ్ము నుడువన్ • బ్రాపించు పుణ్యాత్మకుల్
నరకావాసముఁ జేర రాఘనులు కృ... 65

మ. నొసటన్ గన్నులఁగట్టి వేల్పునతి నెం • తో భక్తితోఁ జూడఁగా
నిసుమంతైన భయంబు లేక తలమీఁ • దెక్కున్నదట్లుండనీ
వసుధ న్భర్తలు స్త్రీలకెవ్వరయిన • న్విశ్వాస్యాత్ములై మట్టులే
చను విద్యుం దలకెక్కుచుందురె కృ... 66

మ. కరితో దోమ మృగేంద్రుతో నరుఁడు బం • గారంబుతోఁ గంచు భా
స్కరుతో మిణ్గురుపుర్వు కల్పకముతోఁ • గానుంగు రత్నాకరే
శ్వరుతో నూమరవాహ్వాంబు నురు శే • షస్వామితో మిత్తయున్
సరియైన న్సరి మీకు దైవములు కృ... 67

మ. సుతలోకప్రతిసృష్టినిర్మలకళా • నూతాబ్జగర్భున్మహా
ప్రతిభున్ గౌశికుఁ గుక్కమాంసము భుజిం • పంజేసి మాతాతని
న్బ్రతిమాలించవె చండచండతరశుం • భత్వాంబు పాల్మాలు నా
శతఁ బొందించవె దేవదేవమయ కృ... 68

మ. వరభోగాఢ్యన దానధర్మగుణముల్ ♦ వర్జించి తృష్ణారతిన్
నరులత్యంతము మూఢలోభమతులై ♦ నార్జింపం గూర్పఁగాఁ
దరముం గానిధనంబు తస్కరవరుల్ ♦ ధాత్రీశులుం జేకొనన్
న్నరఘువ్రాతము జేర్చుతేనెకరియౌఁ గృ... 69

మ. ఖలవాక్యప్రతిపాలకుల్ పరధనా ♦ కాంక్షుల్ పరస్త్రీరతుల్
కులధర్మాఘనిబద్ధచిత్తులు నయా ♦ కూపారపారంగతుల్
కలుషుల్ రాజులు వారిసేవకులకై ♦ ల్లం గల్గునత్యంతని
శ్చలసౌఖ్యంబులు నిన్భజింపఁగను కృ... 70

శా. బొంకు ల్లక్షలు నిత్యసంభరితసం ♦ భోగారతుల్ దుర్మదా
హంకారంబులు కోట్లసంఖ్యయగు మో ♦ హంబాయనంతంబుదు
ష్పంకాభార మపార మిన్ని గల భూ ♦ పవ్రాత పర్వాళిని
శ్శంకం బ్రాజ్ఞులు చేర వోవుదురె కృ... 71

శా. చీమల్ పుట్టలు వెట్టుచుండ నవి వి ♦ స్తీర్ణంబు గావించినన్
పాముల్ జేరినరీతి లోభిజనసం ♦ పన్నార్థరాసుల్ వృథా
భూమీపాలుల పాలుగాక చనునా ♦ పుణ్యంబులేలొల్లరో
సామాన్యంబు ధరాధినాథులకుఁ గృ... 72

మ. అదనం బొద్దులనీడచందమున ని ♦ చ్చల్ సృక్కు దుష్టాత్మసం
పద పెంపై ధరనిల్వ దించుకయు సౌ ♦ భాగ్యప్రభాభాసియై
పొదలు న్మ్రానటినీడకైవడి భవ ♦ త్పూజావిధేయజ్ఞుఁడై
సదయుండైనను లేమి జేరునె కృ... 73

శా. కీడు న్మేలును వచ్చుఁ గర్మవశతన్ ♦ క్రీడాగతి న్లోకులై
వాడల్ వచ్చును బండ్లవోక్కడధర ♦ న్నొక్కప్పుడు న్బండ్లపై
వాడల్ నోఁగద దేశకాలగతి శీ ♦ తోష్ణంబు లీరీతి నే
జాడ న్వచ్చును దుఃఖసౌఖ్యములు కృ... 74

శా. అంతశ్శత్రుల గెల్వలేరు మమతా ♦ హంకారము ల్మానలే
రింతే మూర్ఖము వీడలేరు భవదీ ♦ యాంఘ్రిద్వయీచింతనా
చింతారత్నముఁ గావలేరిలను దు ♦ శ్చిత్తుల్ వృథా వేదవే
దాంతంబుల్ చదువంగ నేమి యగుఁ గృ... 75

శా. నానావేదపురాణశాస్త్రముల నా • నందింపఁగా నిత్య మిం
షా నార్యు ల్వివదింప ధార్మికరహ • స్యంబు ల్విన న్వచ్చునే
మీనామాంకభవద్వివేకులకు ము • న్నాశ్చర్యమే సత్వరా
జ్ఞానానైక్యము గానిముక్తిఁ గని కృ... 76

శా. గట్టాలి న్బలుకానల న్గుహల గం • గాసింధు దేశంబుల
న్వాట్రిత్రావుల దేహమెల్లఁ జెదర • న్వర్తించిన న్మేరువు
న్బుట్టి నోఁబడిమార్గ మెట్టినమన • శ్శుద్ధంబు గాకుండిన
న్బట్టి వానివత్రయాస మంతయును గృ... 77

శా. గంగాజన్మపదాబ్జమందు నభిషే • కంబు ల్సదా గాంచెద
న్నంగారార్చనజేసి యోరణమున • న్నర్పింతు నంభోధరా
శృంగారాధిప కౌస్తుభాభరణ యో • శృంగారముల్ జేతు మీ
కంగీకారము గాఁగ నాతరమె కృ... 78

మ. అతిమోహాంధులఁ బాపకర్ములు మహో • హంకారుల న్దోషదూ
షితుల న్గర్వితదుర్విచారులఁ బ్రశం • సింపం బ్రశంసింపఁగా
దితిపర్యాప్తిదినంబు లొంది త్రిజగ • ద్విఖ్యాతియు మ్మత్తనము
న్నతసేవాభిముఖుండ నైతి నిట కృ.. 79

మ. పలుమారుల్ ఇహభోగకాంక్షపథల • న్బాండిత్యము ల్సేయువా
రలయజ్ఞానము మాన్పఁగాఁగలరె యో • గ్యైన ప్రకాశించు కో
మలదీపాళిఁ దొలంగఁదోయుచుని సూస • ద్ఘనాంధకారంబును
జ్వలితానందమయ స్వరూపయుత కృ... 80

శా. ఉర్వింబాఱు మహానదీజలము లా • యా తావునం దెల్లఁ గూ
డురుఘోషంబున పంకలై కలియుఁగా • యోగ్యంబులై నట్టు మీ
స్మరణ న్మానవులు ల్సదాశుభములై • సంపూజ్యముల్గా భవ
చ్చరణంబుల్ మది నిల్పి కొల్చెదను కృ... 81

శా. బాలక్రీడల గొన్నినాళ్లు పిదప • న్బామాకుచాలింగనా
లోలాభ్యున్నతిఁ గొన్నినాళ్లు పతియై • ల్లి న్ముంగిటిం గొన్నినా
ళ్ళీలీల న్నివహించితి న్సుఖఫలం • బెంతేని యు ల్సేదుగా
చాల న్నీపదభక్తిఁ జేసెదను కృ... 82

మ. మతిలో ఖిన్నుఁడవంచు పుణ్యుఁ డిలఁ దా • మాంచయున్ సద్దారాదుల
న్వాశలం బొక్కఁడు భాగ్యవంతుఁ డగుతే • విచ్ఛిద్య మృష్టాన్న సం
గతిలో నాశిమనుండు భిక్షము నొసం • గన్నేర్చు నే శూలభృ
చ్ఛతురాస్య ప్రముఖామర ప్రణుత కృ... 83

శా. అన్నంబైనను దక్రమైనఁ దగుల్లో • యంబైన నభ్యాగతుల్
దన్నాశించిన నేమియు న్నిడక యే • ధర్మంబునుం జేయ కే
మన్న న్నూరకయుండు జీవశవము • ర్త్యశ్రేణి యిద్ధాత్రిలో
చన్న న్నేమగు నేమగున్ గలుగఁ గృ... 84

శా. ప్రారబ్ధానుభవంబు దీఱ కపవ • ర్గప్రాప్తి లేదండ్రుగా
ధీరశ్రేష్ఠు లనంతకోటులిఁక నై • తే వారికర్మంబులున్
ప్రారబ్ధంబులు గావె ముందఱకు నో • భావజ్ఞ సైరించి నా
ప్రారబ్ధంబులఁ దీర్పవే కరుణఁ గృ... 85

శా. శ్రీజన్మప్రభుతావిశేషుఁ డగురా • జేంద్రుండు భూపాలనా
జ్ఞాజాగ్రత్ప్రసిదానకీర్తియుతర • క్షోలక్షణాధీశుఁడై
రాజిల్లుం బహుకష్టుఁడైన ధర సా • మ్రాజ్యంబు బాలింపుచో
నైజంబై తగునా ప్రశేషములు కృ... 86

మ. సమరద్వేషులసంగరాంగణమునన్ • సాధించి సామ్రాజ్య సౌ
ఖ్యముఁ దాఁ గాంచి సహించి చొప్పడు వివే • క ప్రాజ్ఞతల్గాంచు భూ
రమణ శ్రేష్ఠుఁడు తాఁ బ్రకానుచరుఁడై • రాజించు శిక్షించు దు
ష్టమతి భ్రష్టమదాంధ శత్రువుల కృ... 87

మ. విగతక్లేశులు వీతకిల్బిషమయుల్ • విజ్ఞానవిద్యానిధుల్
నిగమార్థజ్ఞులు నిశ్చలవ్రతయుతుల్ • నిర్వ్యాజనిష్ఠాయుతుల్
సుగుణుల్ సూనృతవర్తనుల్ శుభకరుల్ • శుద్ధాంతరంగుల్ శుభుల్
జగతీమండలి నీదు సేవకులు కృ... 88

శా. దీనుల్గల్గిన నీదు రక్షణ గుణా • ధిక్యంబు రాణించు నా
దీనుం జెప్పఁడు లేఁడు నీదు కరుణా • దృష్టిన్ గృతార్థుల్ జుమీ
నేనే దీనుఁడ నన్నుఁ బ్రోవు శరణం • టిం ద్వన్ముఖోద్దీర్ణ సు
జ్ఞాన శ్రీకరమూర్తి నమ్మితిని కృ... 89

శా. పాత్రాపాత్రవివేకము ల్సమసె పా • పం బెచ్చె ధర్మంబునున్
మిత్రఘ్నత్వము కల్లలాడుటయుస్వా • మిద్రోహముం గొండెమున్
ధాత్రిం బూజ్యములయ్యె సజ్జనుల చం • దం బెల్లు రక్షించెదో
సత్రాజిత్తనయామనోరమణ కృ... 90

మ. అరయం జందనగంధిపై విదురుపై • నక్రూరుపైఁ గుబ్జపై
నరుపై ద్రౌపదిపైఁ గుచేలునిపై • నందవ్రజస్త్రీలపైఁ
బరఁగంగల్గు భవత్కృపారసము నా • పైఁ గొంత రానిమ్ము మీ
చరణాబ్జంబుల నమ్మినాఁడహరి కృ... 91

మ. అనుకూలాన్వితయైన భార్యయును ధ • ర్మార్థంబు నైనట్టినం
దనులున్ సజ్జనులైన సోదరులు, మె • న్నంగల్గు సంపత్క్రియా
ఘనుఁడై నట్టి మహానుభావుఁడె భవ • త్కారుణ్యదృగ్జాలభా
జనుఁడప్పుణ్యుని జూచినన్ శుభము కృ... 92

మ. శరణాగత్యనురక్తి భక్తి జనర • క్షాసత్కృపాసేవ్యన
త్కరుణాపూరసుధారసంబుగల శృం • గారంబు నీమూర్తియుం
దరుణోపాయ మెఱుంగ లేని కలుషా • ధామున్ ననుం దావక
స్మరణాధీనునిఁ జేయు మొక్కెదను కృ... 93

మ. ప్రలయాభీలకరాళదావదహన • ప్రజ్వాల వజ్రోదరా!
జ్వలనాకారము తాల్పఁదానియెదుటన్ • సంతప్తసంతాపవాం
ఛలు దివ్యుల్మునులుం గృశాస్యులగునుం • జల్లార్పఁగా లేక ని
చ్చలు నీపాదము లే భజించెదను కృ... 94

మ. మొఱ యాలింపవొ మానమున్నిలుపవో • ముల్లోక మేలింపవో
మఱచీ యప్పంచును వెంటనే తిరుగవో • మన్నింపవో యందుమో
కరినో ద్రౌపతినో సురాధిపతినో • గాండీవినో యెవ్వఁడన్
ధరణిన్ గొల్చినవారిలోనొకఁడ కృ... 95

మ. కుటిలారాతినిశాటకోటికదళీ • కూటాటవీభంజనో
ద్భటమత్తద్విపకేళిలోలము సము • త్ప్రావీణ్య దైత్యాంగనా
స్ఫుటముక్తామణిరత్నహారతిలకా • పుంజాతిలూనక్రియా
చటులజ్వాలము నీసుదర్శనము కృ... 96

మ. కులిశానేక సహస్రకోటి నిశిత • క్రూరోగ్రధారాముఖా
కలితార్చిః ప్రభవ ప్రభావ త్రిజగ • త్కల్యాణసంధాయియై
విలసిల్లున్ భవదీయచక్రమఖిల • శ్రీభాగనిర్వాపణో
జ్జ్వలనిర్వాహపరాక్రమక్రమునా కృ... 97

మ. అతికాకోలకరాళకాళి యుకటో • గ్రాశీవిషావిర్భవ
త్క్షతినోనాటిన నాఁటిపాటు తలఁపన్ • శంకించి యుంకించెదో
సతతోద్వర్తులనర్ణసర్వభయదాం • చత్పింఛచూడావతం
సతియున్ గారుడకేతనోద్ధృతియు కృ 98

శా. సక్రోధగ్రహతఁ బ్రాణవాయువులు మీ • నస్ఖల్వఁగానోప వో
చక్రిన్ దయ గావుమన్న కరుణన్ • జాజ్వల్యచక్రంబుచే
నక్రంబుం దెగఁజూచి కాచితిగదా • నాగంబు వేగంబునన్
శక్రాద్యామరవందితాంఘ్రియుగ కృ... 99

మ. కరి నేలింది హుళక్కి ద్రౌపదికి కో • కల్ మెచ్చి యిచ్చింది ద
బ్బర కాకాసురునిం గటాక్షమునఁ జే • పట్టం దబద్ధం బహో
శరణన్నన్ బగవానితమ్మునకి రా • జ్యం బిచ్చుట ల్కల్ల యి
ట్టటి సన్నేలిన సిక్క మీకథలు కృ • ష్ణా దేవకీనందనా. 100

కం. ఈకృష్ణశతక మెప్పుడు
పైకొని విన్నట్టివారు • వ్రాసినవారల్
చేకొని పఠించువారలు
శ్రీకృష్ణునికరుణ కలిగి • చెలఁగుదు రెలమిన్

దేవకీనందనశతకము

సంపూర్ణము.

శ్రీరస్తు.

నృసింహశతకము.

సీ. శ్రీమనోహర సురా ◆ ర్చిత సింధుగంభీర
భక్తవత్సలకోటి ◆ భానుతేజ
కంజనేత్ర హిరణ్య ◆ కశ్యపాంతకశూర
సాధురక్షణ శంఖ ◆ చక్రహస్త
ప్రహ్లాదవరద పా ◆ పధ్వంస సర్వేశ
క్షీరసాగరశాయి ◆ కృష్ణవర్ణ
పక్షివాహన నీల ◆ భ్రమరకుంతలజాల
పల్లవారుణపాద ◆ పద్మయుగళ
తే. చారుశ్రీచందనాగరు ◆ చర్చితాంగ
కుందకుట్మలదంత వై ◆ కుంఠధామ
భూషణవికాస శ్రీధర్మ ◆ పురనివాస
దుష్టసంహార నరసింహ ◆ దురితదూర. 1

సీ. పద్మలోచన సీస ◆ పద్యముల్ నీమీఁదఁ
జెప్పఁబూనితి నయ్య ◆ చిత్తగింపు
గణయతిప్రాసల ◆ క్షణముఁ జూడఁగ లేదు
పంచకావ్యశ్లోక ◆ పఠన లేదు
అమరకాండత్రయం ◆ బరసి చూడఁగ లేదు
శాస్త్రీయగ్రంథముల్ ◆ చదువ లేదు
నీకటాక్షంబున ◆ నే రచించెదఁ గాని
ప్రజ్ఞ నాయది గాదు ◆ ప్రస్తుతింపఁ
తే. దప్పుపడ నేమి సద్భక్తి ◆ తక్కువౌనె
చెఱకునకు వంకపోనేమి ◆ చెడునె తీపు, భూ... 2

సీ. నరసింహ నీదివ్య ♦ నామమంత్రముచేత
దురితజాలము లన్నిఁ ♦ దోలవచ్చు
నరసింహ నీదివ్య ♦ నామమంత్రముచేత
బలువైనరోగముల్ ♦ వాపవచ్చు
నరసింహ నీదివ్య ♦ నామమంత్రముచేత
రిపుసంఘముల సంహ ♦ రింపవచ్చు
నరసింహ నీదివ్య ♦ నామమంత్రముచేత
దండహస్తుని బంట్లఁ ♦ దఱుమవచ్చు
తే. భళిర నే నీమహామంత్ర ♦ బలముచేత
దివ్యవైకుంఠపదవి సా ♦ ధింపవచ్చు, భూ... 3

సీ. ఆదినారాయణా ♦ యనుచు నాలుకతోడఁ
బలుక నేర్చినవారి ♦ పాదములకు
సాష్టాంగ మగునమ ♦ స్కార మర్పణఁజేసి
ప్రస్తుతించెద నయ్య ♦ బహువిధముల
ధరణిలో నరు లెంత ♦ దండివారైనను
నిన్నుఁ గాననివారి ♦ నే స్మరింప
నేము శ్రేష్ఠుల మంచు ♦ నిక్కుచుండెడివారి
చెంతఁజేరఁగఁ బోను ♦. శేషశయన
తే. పరమసాత్వికులైన నీ ♦ భక్తవరుల
దాసులకు దాసుఁడను జుమ్ము ♦ ధాత్రిలోన, భూ... 4

సీ. ఐశ్వర్యములకు ని ♦ న్ననుసరింపఁగ లేదు
ద్రవ్యమిమ్మని వెంటఁ ♦ దగుల లేదు
కనక మిమ్మని చాలఁ ♦ గష్టపెట్టఁగ లేదు
పల్లకిమ్మని నోటఁ ♦ బలుక లేదు
సొమ్ము లిమ్మని నిన్ను ♦ నమ్మి కొల్వఁగ లేదు
భూములిమ్మని పేరు ♦ పొగడ లేదు
బలము లిమ్మని నిన్ను ♦ బతిమాలఁగా లేదు
పసుల నిమ్మని పట్టు ♦ పట్ట లేదు

తే. నేను గోరిన గోర్కెలు • నీలవర్ణ
చయ్యనను మోక్షమిచ్చినఁ • జాలునాకు, భూ. 5

సీ. మందుఁడ నని నన్ను • నిందఁ జేసిన నేమి
నాదీనతను జూచి • నవ్వ నేమి
దూరభావము లేక • దూలనాడిన నేమి
ప్రీతి సేయక వంకఁ • బెట్టనేమి
కక్కసంబులు వల్కి • వెక్కిరించిన నేమి
తీవ్రకోపముచేతఁ • దిట్ట నేమి
మెచ్చుమాటలచేత • నెమ్మలాడిన నేమి
చేరి దాపట గేలి • చేయ నేమి
తే. కల్పవృక్షమువలె నీవు • కల్గ నింకఁ
బ్రజలలక్ష్యంబు నా కేల • పద్మనాభ, భూ... 6

సీ. చిత్తశుద్ధిగ నీకు • సేవఁ జేసెదఁ గాని
పుడమిలో జనులమె • ప్పులకుఁ గాదు
జన్మపావనతకై • స్మరణఁ జేసెదఁ గాని
సరివారిలోఁ బ్రతి • ష్ఠలకుఁ గాదు
ముక్తికోసరము నే • మ్రొక్కి వేఁడెదఁ గాని
దండిభాగ్యము నిమి • త్తంబుగాదు
నిన్నుఁ బొగడను విద్య • నేర్చితినే కాని
కుక్షి నిండెడుకూటి • కొఱకుఁ గాదు
తే. పారమార్థికమునకు నేఁ • బాటుపడితి
కీర్తికి నపేక్షపడ లేదు • కృష్ణవర్ణ, భూ... 7

సీ. శ్రవణరంధ్రముల నీ • సత్కథల్ పొగడంగ
లేక మానందంబు • లేనివాఁడు
పుణ్యవంతులు నిన్నుఁ • బూజసేయఁగఁ జూచి
భావమం దుత్సాహ • పడనివాఁడు
భక్తవర్యులు నీపై • భావముల్ పొగడంగఁ
దత్పరత్వము లేక • తలఁగువాఁడు

తనచిత్తమందు నీ • ధ్యాన మొక్కింతయు లేక
కాలమంతయు వృథా • గడుపువాఁడు
తే. వసుధలో నెల్ల వ్యర్థుండు • వాఁడె యగును
మఱియుఁ జెడుఁగాక యెప్పుడు • మమతనొంది, భూ... 8

సీ. గౌతమీస్నానానఁ • గడతేరుదామంటె
మొనసి చన్నీళ్లలో • మునుఁగలేను
దీర్థయాత్రలచేఁ గృ • తార్థుఁ డౌదామంటె
బడలి నేమంబులే • నడపలేను
దానధర్మముల స • ద్గతిని జెందుదమంటె
ఘనముగా నావద్ద • ధనములేదు
తప మాచరించి సా • ర్థకత నొందుద మంటె
నిమిషమైన మనస్సు • నిలుపలేను
తే. కష్టముల కోర్వ నాచేతఁ • గాదు నిన్ను
స్మరణచేసెద నాయథా • శక్తి కొలఁది, భూ... 9

సీ. అర్థివాండ్రకు నీక • హానిఁ జేయుటకంటెఁ
దెంపుతో వసనాభి • దినుట మేలు
ఆఁడుబిడ్డలసొమ్ము • లపహరించుటకంటె
బండఁ గట్టుక నూతఁ • బడుట మేలు
పరులకాంతలఁ బట్టి • బల్మిఁ గూడుటకంటె
బడబాగ్నికీలలఁ • బడుట మేలు
బ్రతుకఁజాలక దొంగ • పనులు సేయుటకంటెఁ
గొంగుతో ముష్టెత్తి • కొనుట మేలు
తే. జలజదళనేత్ర నీభక్త • జనులతోడి
జగడ మాడెడుపనికంటెఁ • జావు మేలు, భూ.. 10

సీ. గార్దభంబున కేల • కస్తూరితిలకంబు
మర్కటంబున కేల • మలయజంబు
శార్దూలమున కేల • శర్కరాపూపంబు
సూకరంబున కేల • చూతఫలము

ఘూర్జాలమున కేల • మల్లెపువ్వులబంతి
గుడ్లగూబల కేల • కుండలములు
మహిషంబునకును ని • ర్మలవస్త్రసుది యేల
బకసంతతికి నేల • పంజరంబు
తే. ద్రోహచింతనఁ జేసెడి • దుర్జనులకు
మధురమైనట్టి నీనామ • మంత్రమేల భూ... 11

సీ. పసరంబు పంజైనఁ • బసులకాపరితప్పు
ప్రజలు దుర్జనులైనఁ • బ్రభునితప్పు
భార్య గయ్యాళైనఁ • బ్రాణనాథునితప్పు
తనయుఁడు దుష్టయినఁ • దండ్రితప్పు
సైన్యంబు చెదరిన • సైన్యనాథునితప్పు
కూఁతురు చెడుగైన • మాతతప్పు
అశ్వంబు చెడుగైన • నారోహకునితప్పు
దంతి దుష్టయిన మా • వంతుతప్పు
తే. ఇట్టితప్పు లెఱుంగక • యిచ్చవచ్చి
నటుల మెలఁగుదు రిప్పు డీ • యవనిజనులు భూ... 12

సీ. కోఁతికి జలతారు • కుల్లాయి యేటికి
విరజాజిపూదండ • విధవ కేల
ముక్కిడితొత్తుకు • ముత్తెంపు నత్తేల
నద్దమేటికి జా • త్యంధునకును
మాచకమ్మకు నేల • మౌక్తికహారముల్
క్రూరచిత్తునికి స • ద్గోష్ఠు లేల
అంకుబోతుకు నేల • బింకంపు నిష్ఠలు
వావి యేటికి దుష్ట • వర్తనునకు
తే. మాటనిలకడ సుంకరి • మోటు కేల
చెపటివానికి సత్కథా • శ్రవణ మేల భూ... 13

సీ. మాన్యంబు లీయ స • మర్థుఁ డొకఁడు లేఁడు
మాన్యముల్ చెఱుప స • మర్థులంత

ఎండినయూళ్ల గో • డెత్తిగింప డెవ్వఁడుఁ
పండినయూళ్లకుఁ • బరిభవం బంత
యితఁడు పేదయటంచు • నెత్తిగింపఁ డెవ్వఁడు
గల్లవా రిచ్చిరు లెన్నఁ • గల రెవారుఁ
దం యాలిచేష్టల • తప్పెన్నఁ డెవ్వఁడుఁ
బెట్టకాంత అంకెన్నఁ • బెద్దలంత
తే. ఇట్టిదోషుల కధికార • మిచ్చినట్టి
ప్రభులతప్పు లటంచును • బలుక వలెను భూ... 14

సీ. తల్లిగర్భమునుండి • ధనము తేఁ డెవ్వఁడు
వెళ్లిపోయెడినాఁడు • వెంటరాదు
లక్షాధికారైన • లవణ మన్నమె కాని
మెఱుఁగు బంగారంబు • మ్రింగఁబోఁడు
విత్త మార్జనచేసి • విఱ్ఱవీఁగుటె కాని
కూడఁబెట్టినసొమ్ము • తోడరాదు
పొందుగా మఱుఁగైన • భూమిలోపలఁ బెట్టి
దానధర్మము లేక • దాఁచి దాఁచి
తే. తుదను దొంగల కిత్తురో • దొరల కవునొ
తేనె జుంటీఁగ లియ్యవా • తెరువరులకు భూ... 15

సీ. లోకమం దెవఁడైన • లోభిమానవుఁడున్న
భిక్ష మర్థికిఁ జేతఁ • బెట్టలేఁడు
తాను బెట్టకయున్నఁ • దగవు పుట్టదుగాని
యొరులు పెట్టఁగఁ జూచి • యోర్వలేఁడు
దాతదగ్గఱఁ జేరి • తనముల్లె చెడినట్లు
జిహ్వతోఁ జాడీలు • చెప్పుచుండు
ఫలము విఘ్నంబైన • బలుసంతసమునందు
మేలు గల్గినఁ జాల • మిణుకుచుండు
తే. శ్రీరమానాథ యిటువంటి • క్రూరునకును
భిక్షుకులశత్రువని పేరు • పెట్టవచ్చు భూ... 16

సీ. తనువులోఁ బ్రాణముల్ • తగ్లిపోయెడివేళ
నీస్వరూపమును ధ్యా • నింపలేను.
నిమిషమాత్రములోన • నిన్నుఁ జేరుదుగాని
యమునిచేతికిఁ జిక్కి • శ్రమలఁబడను
పరమసంతోషాన • భజనసేసెడివారి
పుణ్యమేమనవచ్చు • భోగిశయన
మోక్షము నీదాన • ముఖ్యులకగుఁ గాని
నరక మెక్కడిదయ్య • నళిననేత్ర
తే. కమలనాభునిమహిమలు • గానలేని
తుచ్ఛులకు ముక్తి దొరకుట • దుర్లభంబు, భూ... 17
సీ. నీలమేఘశ్యామ • నీవె తండ్రివి మాకుఁ
గమలవాసిని మాకుఁ • గన్నతల్లి
నీభక్తవరులంత • నిజమయినబాంధవుల్
నీకటాక్షము మాక • నేకధనము
నీకీర్తనలుమాకు • లోకప్రపంచంబు
నీసహాయము మాకు • నిత్యసుఖము
నీమంత్రమేమాకు • నిష్కళంకపువిద్య
నీపదధ్యానంబు • నిత్యజపము
తే. తోయజాతాక్ష నీపాద • తులసిదళము
రోగములకౌషధము బ్రహ్మ • రుద్రవినుత, భూ...18
సీ. బ్రతికినన్నాళ్ళు నీ • భజనతప్పనుగాని
మరణకాలమునందు • మఱతునేమొ
నావేళ యమదూత • లాగ్రహంబున వచ్చి
ప్రాణముల్ వెకలించి • పట్టునపుడు
కఫవాతపైత్యముల్ • గప్పఁగా భ్రమచేతఁ
గంఠమధ్యమునందు • గష్టపడుచు
నాజిహ్వతో నిన్ను • నారాయణాయంచుఁ
బిలుతునో శ్రమచేతఁ • బిలువలేనొ

తే. నాఁటికిప్పుడె భక్తి నీ • నామమిదిగో
తలఁచెదను జెవినిడవయ్య • ధైర్యముగను, భూ... 19

సీ. పాంచభౌతికము దుర్బలమైన కాయంబి
దెప్పుడో విడుచుట • యెఱుక లేదు
శతవర్షములదాఁక • మితముఁ జెప్పిరిగాని
నమ్మరాదామాట • నెమ్మనమున
బాల్యమందో మంచి • ప్రాయమందో లేక
ముదిమియందో లేక • ముసలియందో
యూరనో యడవినో • యుదకమధ్యముననో
యెప్పుడో విడుచుట • యేక్షణంబొ
తే. మరణమే నిశ్చయము బుద్ధి • మంతుఁడైన
దేహమున్నంతలో మిమ్ముఁ • దెలియవలయు, భూ...20

సీ. తల్లిదండ్రులుభార్య • తనయులాప్తులు బావ
మఱదులన్నలు మేన • మామగారు
ఘనముగా బంధుల్ • గలిగినప్పటికైనఁ
దానుదర్లగ వెంటఁ • దగిలిరారు
యమునిదూతలు ప్రాణ • మపహరించుకపోఁగ
మమతతోఁబోరాడి • మాన్పలేరు
బలఁగమందఱు దుఃఖ • పడుటమాత్రమెకాని
యించుక యాయుష్య • మియ్యలేరు
తే. చుట్టములమీఁది భ్రమదీసి • చూరఁజెక్కి
సంతతముమిమ్ము నమ్ముట • సార్థకంబు, భూ... 21

సీ. ఇభరాజవరద ని • న్నెంతఁ బిల్చినఁ గాని
మాఱుపల్కవదేమి • మౌనితనము
మునిజనార్చిత నిన్ను • మ్రొక్కి వేఁడినఁగాని
కనులఁ బడవదేమి • గడుసుఁదనము
చాలదైన్యమునొంది • చాటువొచ్చినఁగాని
భాగ్యమియ్యవదేమి • ప్రౌఢితనము

స్థిరముగా నీపాద • సేవఁ జేసెదనన్న
దొరకఁజాల వదేమి • ధూర్తతనము
తే. మోక్షదాయక యిటువంటి • మూర్ఖజనుని
కష్టపెట్టిన నీకేమి • కడుపునిండు, భూ... 22
సీ. నీమీఁదికీర్తనల్ • నిత్యగానము సేసి
రమ్య మొందింప నా • రదుఁడఁగాను
సావధానముగ నీ • చరణపంకజసేవ
సలిపి మెప్పింపంగ • శబరిఁగాను
బాల్యమప్పటినుండి • భక్తి నీయందుఁ
గలుగను బ్రహ్లాద • ఘనుఁడఁగాను
ఘనముగా నీమీఁద • గ్రంథముల్ గల్పించి
వినుతి సేయను వ్యాస • మునినిగాను
తే. సాధుఁడను మూర్ఖమతి మను • ష్యాధముఁడను
హీనుఁడను జుమ్ము నీవు న • న్నేలుకొనుము, భూ... 23
సీ. అతిశయంబుగఁ గల్ల • లాడ నేర్చితిఁగాని
పాటిగా సత్యముల్ • పలుక నేర
సత్కార్యవిఘ్నముల్ • సలుప నేర్చితిఁగాని
యిష్ట మొందఁగ నిర్వ • హింప నేర
నొకరిసొమ్ముకుదోసి • లొగ్గ నేర్చితిఁగాని
చెలువుగా ధర్మంబు • సేయ నేర
ధనములియ్యంగ వ • ద్దనఁగ నేర్చితిఁ గాని
శీఘ్రమిచ్చెడునట్లు • చెప్ప నేర
తే. పంకజాతాక్ష నేనెంతో • పాతకుఁడను
దప్పులన్నియు క్షమియింపు • తండ్రి నీవె, భూ... 24
సీ. ఉర్విలో నాయుష్య • మున్నపర్యంతంబు
మాయసంసారంబు • మరిగినరుఁడు
సకలపాపములైన • సంగ్రహించునుగాని
నిన్నుఁ జేరెడియుక్తి • నేర్వలేఁడు

తుదను గాలునివద్ది • దూతలిద్దఱువచ్చి
గుంజుకొనుచు వారు • గొట్టుచుండ
హింసకోర్వంగలేక • యేడ్చిగంతులువైచి
చిక్కిలేదనివాళ్లు • దిక్కుఁజూడఁ
తే. దన్నువిడిపింపవచ్చెడి • ధన్యుఁడేడి
ముందెఱిఁగినమానవుఁడయ్యెనేని • ముక్తిగలుగు, భూ... 25

సీ. అధికవిద్యావంతు • లప్రయోజకులైరి
పూర్ణశుంఠలు సభా • పూజ్యులైరి
సత్యవంతులమాట • జనవిరోధంబాయె
వదరుఁబోతులమాట • వాసికెక్కె
ధర్మవాదనపరుల్ • దారిద్ర్యమొందిరి
పరమలోభులు ధన • ప్రాప్తులైరి
పుణ్యవంతులు రోగ • భూతపీడితులైరి
దుష్టమానవులు వ • ర్ధిష్ణులైరి
తే. పక్షివాహన మావంటి • భిక్షుకులకు
శక్తిలేదాయె నిఁక నీవె • చాటుమాకు, భూ... 26

సీ. భుజబలంబునఁ బెద్ద • పులులఁ జంపఁగవచ్చుఁ
బాముకంఠముఁ జేతఁ • బట్టవచ్చుఁ
బ్రహ్మరాక్షసకోట్లఁ • బాఱఁదోలఁగవచ్చు
మనుజుల రోగముల్ • మాన్పవచ్చు
జిహ్వకిష్టముగాను • జేదు భక్షింపఁగవచ్చు
పదనుఖడ్గము చేత • నదుమవచ్చుఁ
గష్టమొందుచు ముండ్ల • కంపలోఁ జొరవచ్చుఁ
దిట్టుపోతులనోళ్లు • కట్టవచ్చుఁ
తే. బుడమిలో దుష్టులకు జ్ఞాన • బోధ తెలిపి
సజ్జనులఁ జేయలేఁడెంత • చతురుఁడైన భూ... 27

సీ. అవనిలోఁ గలయాత్ర • లన్నిఁ జేయఁగవచ్చు
మహిమతో నదులందు • మునుఁగవచ్చు

ముక్కుపట్టుక సంధ్య ◆ మొనసి వార్పఁగ వచ్చుఁ
సన్నగా జపమాలఁ ◆ ద్రిప్పవచ్చు
వేదాల కర్థంబు ◆ విడిచి చెప్పఁగవచ్చు
క్షేత్రతీర్థము లెల్లఁ ◆ జేయవచ్చు
ధనము లక్షలకోట్లు ◆ దానమియ్యఁగ వచ్చు
నైష్ఠికాచారముల్ ◆ నడపవచ్చు
తే. చిత్త మన్యస్థలంబునఁ ◆ జేరకుండ
నీపదాంభోజములయందు ◆ నిలుపరాదు భూ... 28

సీ. కర్ణయుగ్మమున నీ ◆ కథలు సోకినఁ జాలు
పెద్దభోగులజోళ్లు ◆ పెట్టినట్లు
చేతు లెత్తుచుఁ బూజ ◆ సేయఁ గల్గినఁజాలు
దొరయుఁగాఁ గడియాలు ◆ దొడగినట్లు
మొనసి మస్తకముతో ◆ మ్రొక్కఁగల్గినఁ జాలుఁ
జెలువమైన తురాయి ◆ చెక్కినట్లు
గళము నొవ్వఁగ నామ ◆ స్మరణ గల్గినఁజాలు
వింతగాఁ గంఠీలు ◆ వేసినట్లు
తే. పూని నినుఁ గొల్చుటే సర్వ ◆ భూషణంబు
లితరభూషణముల నిచ్చ ◆ గింపనేల భూ... 29

సీ. భువనరక్షక నిన్నుఁ ◆ బొగడ నేరనినోరు
ప్రజకు గోచరమైన ◆ పాడుఁబొంద
సురవరార్చిత నిన్నుఁ ◆ జూడఁ గోరనికనుల్
జలములోపల నెల్లి ◆ సరపుగుండ్లు
శ్రీరమాధిప నీకు ◆ సేవఁ జేయని మేను
కూలి కమ్ముడువోని ◆ కొలిమితిత్తి
వేడ్కతో నీకథల్ ◆ వినని కర్ణములైనఁ
గఠినశైలాదులఁ ◆ గలుగుతొలలు
తే. పద్మలోచన నీమీఁద ◆ భక్తిలేని
మానవుఁడు రెండుపాదాల ◆ మహిషమయ్య భూ... 30

సీ. అతివిద్య నేర్చుట • యన్నవస్త్రములకే
పశుల నార్జించుట • పాలుకొఱకె
సతిని బెండ్లాడుట • సంసారసుఖముకే
సుతులఁ బోషించుట • గతులకొఱకె
సైన్యముల్ గూర్చుట • శత్రుభయమునకే
సాము నేర్చుట లెల్ల • చావుకొఱకె
దానమిచ్చుటయు ముం • దటి సంచితమునకే
ఘనముగాఁ జదువుట • కడుపుకొఱకె
తే. ఇతరకామంబుఁ గోరక • సతతముగను
భక్తి నీయందు నిలుపుట • ముక్తికొఱకె భూ... 31

సీ. ధరణిలో వేయేండ్లు • తనువు నిల్వఁగఁబోదు
ధన మెప్పటికి శాశ్వ • తంబు గాదు
దారసుతాదులు • తనవెంట రాలేరు
భృత్యులు మృతిని ద • ప్పింపలేరు
బంధుజాలము తన్ను • బ్రతికించుకోలేరు
బలపరాక్రమ మేమి పనికిరాదు
ఘనమైనసకలభా • గ్యంబెంత కల్గియు
గోచిమాత్రంబైన • గొనుచుఁబోఁడు
తే. వెట్టికుక్కలభ్రమ లన్ని • విడచి నిన్ను
భజన సేసెడి వారికిఁ • బరమసుఖము భూ... 32

సీ. నరసింహ నాకు దు • ర్ణయములే మెండాయె
సుగుణ మొక్కటి లేదు • చూడఁ జనిన
యన్యకాంతలమీఁద • నాస మానఁగ లేను
ఒరులక్షేమము చూచి • యోర్వలేను
ఇటువంటిదుర్బుద్ధు • లిన్ని నాకున్నవి
నేనుఁ జేసెడివన్ని • నీచకృతులు
నావంటిపాపిష్ఠ • నరుని భూలోకానఁ
బుట్టఁ జేసితివేల • భోగిశయన

తే. అబ్జదళనేత్ర నాతండ్రి • వైనఫలము
నేరములు గాచి రక్షింపు • నీవె దిక్కు, భూ.... 33

సీ. ధీరతఁ బరుల నిం • దింప నేర్చితిఁ గాని
తిన్నగా నిన్నుఁ బ్రస్తు • తింపనైతిఁ
బారుగుకామినులందు • బుద్ధి నిల్పితిఁ గాని
నిన్ను సంతతము ధ్యా • నింపనైతిఁ
బెరికిముచ్చటలైన • మురిసి వింటిని గాని
యెంచి నీకథలాల • కింపనైతి
గాతుకంబునఁ బాత • కము గడించితిఁ గాని
హెచ్చుపుణ్యము సంగ్ర • హింపనైతి
తే. నవనిలో నేను జన్మించి • నందు కేమి
సార్థకము గానరాదాయె • స్వల్పమైన, భూ.... 34

సీ. అంతకాలమునందు • నాయాసమున నిన్నుఁ
దలఁతునో తలఁపనో • తలఁతు నిపుడె
నరసింహ నరసింహ • నరసింహ లక్ష్మీశ
దానవాంతక కోటి • భానుతేజ
గోవింద గోవింద • గోవింద సర్వేశ
పన్నగాధిపశాయి • పద్మనాభ
మధువైరి మధువైరి • మధువైరి లోకేశ
నీలమేఘశరీర • నిగమవినుత
తే. ఈవిధంబున నీనామ • మిష్టముగను
భజన సేయుచునుందు నా • భావమందు, భూ.... 35

సీ. ఆయురారోగ్యపు • త్రార్థసంపద లన్ని
గలుగఁజేసెడిభార • కర్త వీవె
చదువు లెస్సగ నేర్చి • సభలో గరిష్ఠాధి
కార మొందించెడి • ఘనుఁడ వీవె
నడక మంచిది పెట్టి • నరులు మెచ్చెడునట్టి
పేరు రప్పించెడి • పెద్ద వీవె

బలువైన వైరాగ్య • భక్తిజ్ఞానము లిచ్చి
ముక్తిఁ బొందించెదు • మురారి వీవె
తే. అవనిలో మానవుల కన్ని • యాపలిచ్చి
వ్యర్థులను జేసి త్రిప్పెడి • వాఁడ వీవె, భూ. ... 36

సీ. కాయ మెంత భయానఁ • గాపాడినం గాని
ధాత్రిలో నది చూడ • దక్కఁబోదు
ఏ వేళ నే రోగ • మేగుతెంచునొ సత్వ
మొందఁగఁ జేయు నే • చందమునను
ఔషధంబులు మంచి • వసుభక్షించినఁగాని
కర్మ క్షీణంబైనఁ • గాని విడదు
కోటివైద్యులు గుంపు • గూడి వచ్చినఁ గాని
మరణ మయ్యెడి వ్యాధి • మాన్ప లేరు
తే. జీవుని ప్రయాణకాలంబు • సిద్ధమైన
నిలుచునా దేహ మిందొక్క • నిమిష మైన, భూ....37

సీ. జందె మింపుగ వేసి • సంధ్యవార్చిన నేమి
బ్రహ్మ మందక కాఁడు • బ్రాహ్మణుండు
తిరుమణి శ్రీచూర్ణ • గురురేఖ లిడినను
విష్ణు నొందక కాఁడు • వైష్ణవుండు
బూదిని నుదుటను • బూసికొనిన నేమి
శంభు నొందక కాఁడు • శైవజనుఁడు
కాషాయవస్త్రాలు • గట్టి కప్పిన నేమి
యాశ పోవక కాఁడు • యతివరుండు
తే. ఇట్టి లౌకిక వేషాలు • గట్టుకొనిన
గురుని జెందక సన్ముక్తి • దొరకఁబోదు, భూ... 38

సీ. నరసింహ నే నిన్ను • నమ్మినందుకుఁ జాల
నెనరు నాయం దుంచు • నెమ్మనమున
వస్త్రవస్తువులు ని • న్నడగి వేసట పుట్టె
నింకనైనఁ గటాక్ష • మియ్యవయ్య

సంతసంబున నన్ను • స్వర్గమందే యుంచు
భూమియందే యుంచు • భోగిశయన
నయముగా వైకుంఠ • నగరమందే యుంచు
నరకమందే యుంచు • నళిననాభ
తే. ఎచట నన్నుంచినంగాని • యెపుడు నిన్ను
మఱచి పోకుండ నీనామ • స్మరణ యొసఁగు, భూ... 39

సీ. దేహ మున్నవఱకు • మోహసాగరమందు
మునుఁగుచుందురుశుద్ధ • మూఢజనులు
సలలితైశ్వర్యముల్ • శాశ్వతంబనుకొని
షడ్భ్రమలను మానఁ • జాలరెవరు
సర్వకాలము మాయ • సంసార బద్ధులై
గురుని కారుణ్యంబు • గోరుకొనరు
జ్ఞానభక్తివిరక్తు • లైనపెద్దలఁజూచి
నిందఁజేయక తాము • నిలువలేరు
తే. మత్తులై యట్టికుజ్ఞాతి • మనుజులెల్ల
నిన్నుఁ గనలేరు మొదటికే • నీరజాక్ష, భూ... 40

సీ. ఇలలోన నేజన్మ • మెత్తినప్పటినుండి
బహు గడించితినయ్య • పాతకములు
తెలిసి చేసితిఁ గొన్ని • తెలియఁజాలక చేసి
బాధనొందితి నయ్య • పద్మనాభ
అనుభవించెదనన్న • నతిప్రయాసంబుమఁ
బ్రిజలు చెప్పఁగఁ జాల • భయము గలిగె
నెగిరిపోవుటకునై • యేయుపాయం బైనఁ
జేసి చూతమటన్నఁ • జేత కాదు
తే. సూర్యశశినేత్ర నీచాటుఁ • జొచ్చి తిపుడు
కలుషములు ద్రుంచి నన్నేలు • కష్టమనక, భూ... 41

సీ. తాపసార్చిత నేను • పాపకర్ముఁడటంచు
నాతో వంకలఁబెట్టఁ • బోకు సుమ్ము

నాఁటికి శిక్షలు ♦ నాకుఁ జేయుటకంటె
నేఁడు సేయుము నీవు ♦ నేస్త మనక
అతిభయంకరులైన ♦ యమదూతలకు నన్ను
నొప్పగింపకుమయ్య ♦ యురగశయన
నీదాసులను బట్టి ♦ నీవు దండింపంగ
వద్దు వద్దన రెంత ♦ పెద్దలైనఁ
తే. దండ్రివై నీవు పరపీడ ♦ దగులఁజేయ
వాసి గలపేరు కపకీర్తి ♦ వచ్చునయ్య, భూ... 42

సీ. ధరణిలోపల నేను ♦ దల్లిగర్భమునందుఁ
బుట్టినప్పటినుండి ♦ పుణ్య మెఱుఁగ
నేకాదశీవ్రతం ♦ బెన్నఁ డుండఁగ లేదు
తీర్థయాత్రలకైనఁ ♦ దిరుగ లేదు
పారమార్థికమైన ♦ పనులు సేయఁగ లేదు
భిక్ష మొక్కనికైనఁ ♦ బెట్ట లేదు
జ్ఞానవంతులకైన ♦ బూని మ్రొక్కఁగ లేదు
ఇతరదానములైన ♦ నియ్య లేదు
తే. నళినదళనేత్ర నిన్ను నే ♦ నమ్మినాను
జేరి రక్షింపవే నన్ను ♦ శీఘ్రముగను, భూ... 43

సీ. అడవిపక్షుల కెవ్వఁ ♦ డాహార మిచ్చెను
మృగజాతి కెవ్వఁడు ♦ మేఁతఁబెట్టె
వనచరాదులకు భో ♦ జన మెవ్వఁ డిప్పించెఁ
జెట్ల కెవ్వఁడు నీళ్లు ♦ చేఁది పోసె
స్త్రీలగర్భంబున ♦ శిశువు నెవ్వఁడు పెంచె
ఫణుల కెవ్వఁడు పోసెఁ ♦ బరఁగఁ బాలు
మధుపాళి కెవ్వఁడు ♦ మకరంద మొసఁగించెఁ
బసుల కెవ్వఁ డొసంగెఁ ♦ బచ్చిపూరి
తే. జీవకోట్లను బోషింప ♦ నీవె కాని
వేఱె యొకదాత లేఁడయ్య ♦ వెదకిచూడ, భూ... 44

సీ. దనుజారి నావంటి ♦ దాసజాలము నీకు
కోటిసంఖ్య గలదు ♦ కొదవ లేదు
బంట్లసందడివల్ల ♦ బహుపరాకై నన్ను
మఱచిపోకుము భాగ్య ♦ మహిమ చేత
దండిగా భృత్యులు ♦ దగిలి నీకుండంగ
బక్కబంటే పాటి ♦ పనికి నగును
నీవు మెచ్చెడిపనుల్ ♦ నేను జేయఁగ లేక
యింతవృథా జన్మ ♦ మెత్తినాను
తే. భూజనులలోన నే నప్ర ♦ యోజకుఁడను
గనుక నీసత్కటాక్షంబు ♦ గలుగఁ జేయు, భూ... 45

సీ. కమలలోచన నన్నుఁ ♦ గన్నతండ్రివి గాన
నిన్ను నేమఱకుంటి ♦ నేను విడక
యుదర పోషణకునై ♦ యొకరి నే నాశింప
నేర నా కన్నంబు ♦ నీవు నడపు
పెట్టలే నంటివా ♦ పిన్నపెద్దలలోనఁ
దగవు కిప్పుడు దీయఁ ♦ దలఁచి నాను
ధనము భారం బయినఁ ♦ దలకిరీటము లమ్ము
కుండలంబులు పైఁడి ♦ గొలుసు లమ్ము
తే. కొనకు నీశంఖ చక్రముల్ ♦ కుదువఁబెట్టి
గ్రాసము నొసంగి పోషించు ♦ కపట ముడిగి, భూ... 46

సీ. కువలయశ్యామ నీ ♦ కొలువు చేసిననాఁడు
జీత మెందుకుఁ ముట్టఁ ♦ జెప్పవైతి
మంచిమాటలచేతఁ ♦ గొంచ మియ్యఁగ లేవు
కలహ మానికిఁ జుమ్ము ♦ ఖండితముగ
నీవు సాధువుగాన ♦ నింతపర్యంతంబు
చనువుచే నిన్నాళ్లు ♦ జరుపవలసె
నిఁక నేసహింప నీ ♦ విపుడు నన్నేమైన
శిక్ష చేసినఁ జేయు ♦ సిద్ధ మయితి

తే. నేఁడు కరుణింప కుంటివా • నిశ్చయముగఁ
దెగఁబడితిఁ జూడు నీతోడ • జగడమునకు, భూ... 47

సీ. హరినీకుఁ బర్యంక • మైన శేషుఁడు చాలఁ
బవనము భక్షించి • బ్రతుకుచుండు
ననువుగా నీకు వా • హన మైనఖగరాజు
గొప్పపాముల నోటఁ • గొఱుకుచుండు
నదిగాక నీభార్య • యైనలక్ష్మీదేవి
దినము పేరంటంబు • దిరుగుచుండు
నిన్ను భక్తులు పిల్చి • నిత్యపూజలు చేసి
ప్రేమఁ బక్వాన్నముల్ • పెట్టుచుండ
తే. స్వస్థముగ నీకు గ్రాసము • జరుగుచుండఁ
గాసు నీచేతి దొకటైనఁ • గాదువ్యయము, భూ... 48

సీ. పుండరీకాక్ష నా • రెండుకన్నులనిండ
నిన్నుఁ జూచెడిభాగ్య • మెన్నఁడయ్యా
వాసిగా నామనో • వాంఛ దీరెడునట్లు
సొగసుగా నీరూపుఁ • జూపవయ్యా
పాపకర్మునిఁ గంటఁ • బడకపోవుద మంచుఁ
బరుషమైన ప్రతిజ్ఞ • పట్టినావ
వసుధలోఁ బతితపా • వనుఁడ వీవంచు నేఁ
బుణ్యవంతులనోటఁ • బొగడవింటి
తే. నేమిటికి విస్తరించె నీకింతకీర్తి
ద్రోహినైనను నాకీవు • దొరకరాదె, భూ 49

సీ. పచ్చిచర్మపుఁదిత్తి • పసలేదు దేహంబు
లోపల నంతట • రోయ రోఁత
నరములు శల్యముల్ • నవరంధ్రములు రక్త
మాంసంబు కండలు • మైలతిత్తి
బలువైన యెండవా • నల కోర్వ దెంతైనఁ
దాళలే దాఁకలి • దాహములకు

సకలరోగములకు • సంస్థానమైయుండు
నిలయ దస్థిర మైన • నీటిబుగ్గ
తే. బొందిలోనుండి ప్రాణముల్ • పోయినంతఁ
గాటికేకాని కొఱగాదు • గవ్వకైన, భూ... 50

సీ. బలురోగములకు నీ • పాదతీర్థమె కాని
వలవు మందులు నాకు • వలసు వలదు
చెలిమిసేయుచు నీకు • సేవఁజేసెదఁ గాని
నీచాధముల కొల్వు • నిలుపవయ్య
గ్రహభయంబునకుఁ జ • క్రము దలంచెదఁగాని
ఘోరరక్షలు గట్టఁ • గోరనయ్య
పాముకాటున నిన్ను • భజనఁజేసెదఁగాని
దానికౌషధము నేను • దలఁపనయ్య
తే. దొరికితివి నాకు దండివై • దైవఁడవు నీవు
వేయికష్టాలు వచ్చిన • వెఱవనయ్య, భూ... 51

సీ. కూటికోసరము నేఁ • గొఱగానిజనులచే
బలుగద్దరింపులు • పడఁగవలసె
దారసుతభ్రమ • దగిలియుండఁగఁ గదా
దేశదేశము లెల్ల • దిరుగవలసెఁ
వెనుదరిద్రత పైని • వెనఁగియుండఁగఁ గదా
చేరి నీచులసేవ • చేయవలసె
నభిమానములు మది • నంటియుండఁగఁగదా
పరులఁ జూచిన భీతి • పడఁగవలసె
తే. నిటుల సంసారవారిధి • నీఁదలేక
వేయివిధముల నిన్ను చే • వేఁడుకొంటి, భూ... 52

సీ. సాధుసజ్జనులతో • జగడమాడినఁగీడు
కవులతో వైరంబు • గాంచఁ గీడు
పరమదీనులఁ జిక్కఁ • బట్టికొట్టినఁ గీడు
భిక్షకులను దుఃఖ • పెట్టఁ గీడు

నిఱుపేదలను జూచి ♦ నిందఁజేసినఁ గీడు
పుణ్యవంతులఁదిట్టఁ ♦ బొసఁగుఁ గీడు
సద్భక్తులను దిర ♦ స్కార మాడినఁ గీడు
గురుని ద్రవ్యము దోఁచు ♦ కొనినఁ గీడు
తే. గుప్తకార్యము లొనరించు ♦ దుర్జనులకు
ఘనతరంబయిన నరకంబు ♦ గట్టిముల్లె, భూ... 53

సీ. పరులద్రవ్యమునిూఁద ♦ భ్రాంతి నొందినవాఁడు
పరకాంతల నపేక్ష ♦ పడెడువాఁడు
అర్థుల విత్తంబు ♦ లపహరించెడువాఁడు
దానమియ్యంగ వ ♦ ద్దనెడు వాఁడు
సభలలోపల నిల్చి ♦ చాడి చెప్పెడివాఁడు
పక్షపు సాక్ష్యంబు ♦ పలుకువాఁడు
విష్ణుదాసులఁ జూచి ♦ వెక్కిరించెడు వాఁడు
ధర్మసాధులఁ దిట్టఁ ♦ దలఁచువాఁడు
తే. ప్రజల జంతుల హింసించు ♦ పాతకుండు
కాలకింకరగదలచేఁ ♦ గష్టమొందు భూ... 54

సీ. నరసింహ నాతండ్రి ♦ నన్నేలు నన్నేలు
కామితార్థము లిచ్చి ♦ కావు కావు
దైత్యసంహార చాల ♦ దయ యుంచు దయ యుంచు
దీనపోషక నీవె ♦ దిక్కు దిక్కు
రత్న భూషితవక్ష ♦ రక్షించు రక్షించు
భువనరక్షక నన్నుఁ ♦ బ్రోవు ప్రోవు
మారకోటి స్వరూప ♦ మన్నించు మన్నించు
పద్మలోచన చేయి ♦ పట్టుపట్టు
తే. సురవినుత నేను నీచాటుఁ ♦ జొచ్చినాను
నామొఱాలించి కడతేర్చు ♦ నాగశయన, భూ... 55

సీ. నీభక్తులను గన్న ♦ నిందఁ జూచియు రెండు
చేతుల జోహారు ♦ సేయువాఁడు

శ్రీపతి నీదివ్య • రూపుతో సరి రాక
పుష్పబాణుఁడు నీకుఁ • బుత్త్రుఁడయ్యె
తే. నిందిరాదేవి నిన్ను మో • హించి విడక
నీకుఁ బట్టమహిషి యయ్యె • నిశ్చయముగ, భూ... 78
సీ. హరిదాసులను నింద • లాడకుండినఁజాలు
సకలగ్రంథమ్ములు • చదివినట్లు
భిక్ష మియ్యంగఁ ద • ప్పింపకుండినఁ జాలుఁ
జేముట్టి దానంబు • చేసినట్లు
మించి సజ్జనుల వం • చించకుండినఁజాలు
నింపుగా బహుమాన • మిచ్చినట్లు
దేవాగ్రహారముల్ • దీయకుండినఁజాలుఁ
గనక కంబపుగుళ్లు • గట్టినట్లు
తే. ఒకని వస్త్రాశనము ముంచ • కున్నఁ జాలుఁ
బేరుకీర్తిఁగ సత్రముల్ • పెట్టినట్లు, భూ... 79
సీ. ఇహలోకసౌఖ్యము • లిచ్ఛగించెద మన్న
దేహ మెప్పటికిఁ దా • స్థిరత నొంద
దాయుష్య మున్న ప • ర్యంతము పటుతయు
నొక్కతీరున నుండ • దుర్విలోన
బాల్యయువత్వదు • ర్బలవార్ధకము లను
మూఁటిలో మునిఁగెడి • ముక్తికొంప
భ్రాంతితో దీనిఁ గా • పాడుద మనుకొన్నఁ
గాలమృత్యువుచేతఁ • గోలుపోవు
తే. నమ్మరా దయ్యె యిది మాయ • నాటకంబు
జన్మ మిఁక నొల్ల నన్నేలు • జలదనాథ, భూ... 80
సీ. వదనంబు నీనామ • భజన గోరుచు నుండు
జిహ్వ నీకీర్తనల్ • సేయఁ గోరు
హస్తయుగ్మంబు ని • న్నర్చింపఁ గోరును
గర్ణముల్ నీమీఁది • కథలు గోరుఁ

తనువు నీసేవయే • ఘనముగాఁ గోరును
నయనముల్ నీదర్శ • నంబుగోరు
మూర్ధ నీపాదముల్ • మ్రొక్కఁగాఁ గోరును
ఆత్మ నీదై యుండు • నరసిచూడ
తే. స్వప్నమున నైన నేవేళ • సంతతమును
బుద్ధి నీపాదములయందుఁ • బూనియుండు, భూ... 81

సీ. పద్మాక్షు మమత చేఁ • బరము నందెద మంచు
విత్తపీఁగెద మయ్యె • వెఱ్ఱి పట్టి
మాన్వతంత్రిం బైన • మదము గండ్లకుఁ గప్పి
మొగము పట్టదు కామ • మోహమునను
బ్రహ్మగేవుం డైనఁ • బైఁడి దేహము గల్గఁ
జేసివేయక మమ్ముఁ • జెఱిచె నతఁడు
తుచ్ఛ మైనటువంటి • తోలెమ్ముకలతోడి
మఱికిచెత్తలు చేర్చి • మూటకట్టె
తే. నీశరీరాలు పడిపోవు • నెఱుఁగ కేము
కాముకులమైతి మిఁక మిమ్ముఁ • గానలేము, భూ... 82

సీ, గరుడవాహన దివ్య • కౌస్తుభాలంకార
రవికోటితేజ సా • రంగవదన
మణిగణాన్విత హేమ • మకుటాభరణ చారు
మకరకుండలలస • న్మందహాస
కాంచనాంబర రత్న • కాంచీవిభూషిత
సురవరార్చిత చంద్ర • సూర్యనయన
కమలనాభ ముకుంద • గంగాధరస్తుత
రాక్షసాంతక నాగ • రాజశయన
తే. పతితపావన లక్ష్మీశ • బ్రహ్మజనక
భక్తవత్సల సర్వేశ • పరమపురుష, భూ... 83

సీ. పలుమాఱు దశరూప • ములు ధరించితి వేల
ఏకరూపముఁ బొంద • వేల నీవు

నయమున క్షీరాబ్ధి • నడుమఁ జేరితి వేళ
రత్నకాంచన మంది • రములు లేవె
పన్నగేంద్రుని మీఁదఁ • బవ్వళించితి వేళ
జలతారు పట్టెమం • చములు లేవె
రెక్కలు గలపక్షి • నెక్కసాగితి వేళ
గజతురంగాందోళి • కములు లేవె
తే. వనజలోచన యిటువంటి • వైభవములు
సొగసుగా నీకుఁ దోఁచెనో • సుందరాంగ, భూ... 84
సీ. తిరుపతి స్థలమందుఁ • దిన్నగా నే నున్న
వేంకటేశుఁడు మేఁత • వేయలేఁడొ
పురుషోత్తమమునకుఁ • బోయినఁ జాలు జ
గన్నాథుఁ డన్నంబుఁ • గడపలేఁడొ
శ్రీరంగమునకు నేఁ • జేరఁబోయినఁ జాలు
స్వామి గ్రాసముఁ బెట్టి • సాకలేఁడొ
కాంచీపురములోనఁ • గదిసి నే గొలువున్నఁ
గరివరదుఁడు పొట్ట • జరపలేఁడొ
తే. యెందుఁ బోవక నేను నీ • మందిరమున
నిలిచితిని నీకు నామీఁద • నెనరు లేదు, భూ... 85
సీ. తార్క్ష్యవాహన నీవు • దండిదాత వటంచు
గోరి వేడుక నిన్నుఁ • గొల్వ వచ్చి
యర్థిమార్గమును నే • ననుసరించితినయ్యొ
లా వైనఁ బదునాల్గు • లక్షలైన
వేషముల్ వేసి నా • విద్యాప్రగల్భతఁ
జూపసాగితి నీకు • సుందరాంగ
యానంద మైన నే • నడుగవచ్చిన దిచ్చి
వాంఛఁ దీర్పుము నీల • వర్ణ వేగ
తే. నీకు నావిద్య హర్షంబు • గాకయున్న
తేపతేపకు వేషముల్ • దేను జుమ్మి, భూ... 86

సీ. అమరేంద్రవినుత నే • నతిదురాత్ముఁడ నంచుఁ
గలలోననైనను • గనులఁ బడవు
నీవు ప్రత్యక్షమై • నిలువకుండిన మాను
దొడ్డగా నొకయుక్తి • దొరకెనయ్య
గట్టిగొయ్యను దెచ్చి • ఘనముగా ఖండించి
నీస్వరూపము చేసి • నిలుపుకొంచు
ధూపదీపము లిచ్చి • తులసితోఁ బూజించి
నిత్యనైవేద్యముల్ • నేమముగను
తే. నడుపుచును నిన్నుఁ గొలిచెద • నమ్మి బుద్ధి
నీప్రపంచంబు గలిగె నా • కింతె చాలు, భూ... 87

సీ. భువనేశ గోవింద • రవికోటిసంకాశ
పక్షివాహన భక్త • పారిజాత
యంభోజభవరుద్ర • జంభారిసన్నుత
సామగానవిలోల • సారసాక్ష
వనధిగంభీర శ్రీ • వత్సకౌస్తుభవక్ష
శంఖచక్రగదాసి • శార్ఙ్గహస్త
దీనరక్షక వాసు • దేవ దైత్యవినాశ
నారదార్చిత దివ్య • నాగశయన
తే. చారునవరత్నకుండల • శ్రవణయుగళ
విబుధవందిత పాదాబ్జ • విశ్వరూప, భూ... 88

సీ. నాగేంద్రశయన నీ • నామమాధుర్యంబు
మూఁడుకన్నుల సాంబ • మూర్తి కెఱుక
పంకజాలాక్ష నీ • బలపరాక్రమ మెల్ల
భారతీపతియైన • బ్రహ్మ కెఱుక
మధుకైటభారి నీ • మాయానమర్థత
వసుధలో బలిచక్ర • వర్తి కెఱుక
పరమాత్మ నీదగు • పక్షపాతిత్వంబు
దశశతాక్షుల పురం • దరుని కెఱుక

తే. వీరికెఱుకగు నీకథల్ • వింత లెల్ల
నరుల కెఱుకన్న నెవ్వరైన • నవ్వపోరె, భూ... 89

సీ. అందఱేమైన ని • న్నడుగ వచ్చెదరంచు
క్షీరసాగరమందుఁ • జేరినావు
నీచుట్టు సేవకుల్ • నిలువ కుండుటకునై
భయద సర్పముమీఁదఁ • బండినావు
భక్తబృందము వెంటఁ • బడి చరించెదరంచు
నెగసి పోయెడిపక్షి • నెక్కినావు
దాసులు నీద్వార • మాసింపకుండుటకు .
మంచియోధుల కావ • లుంచినావు
తే. లావుగలవాఁడ వైతివే • లాగు నేను
నిన్నుఁ జూతును నాతండ్రి • నీరజాక్ష, భూ... 90

సీ. నీకథల్ చెవులలో • సోఁకుట మొదలుగాఁ
బులకాంకురము మేనఁ • బుట్టువాఁడు
నయమైన నీదివ్య • నామకీర్తనలోన
మగ్నుఁడై దేహంబు • మఱచువాఁడు
ఫాలంబుతో నీదు • పాదయుగ్మమునకుఁ
బ్రేమతో దండమ • ర్పించువాఁడు
హాపుండరీకాక్ష • హారామ హరియంచు
వేడ్కతోఁ గేకలు • వేయువాఁడు
తే. చిత్తకమలంబునను నిన్నుఁ • జేర్చువాఁడు
నీదులోకము నందుండు • నీరజాక్ష, భూ... 91

సీ. నిగమగోచర నేను • నీకు మెప్పగునట్లు
లెస్సగాఁ బూజింప • లేనుజుమ్మి
నాకుఁ దోఁచినభూష • ణములు పెట్టెదనన్నఁ
గౌస్తుభమణి నీకుఁ • గలదు ముందె
భక్ష్యభోజ్యముల న • ర్పణముఁ జేసెదనన్న
నీవు పెట్టితి సుధ • నిర్జరులకుఁ

కలిమికొద్దిగఁ గాను • కలనొసంగెద నన్న
భార్గవీదేవి నీ • భార్యయయ్యె
తే. నన్నిగలవాఁడ వఖిలలో • కాధిపతివి
నీకుసొమ్ములు పెట్టనే • నెంతవాఁడ, భూ... 92

సీ. నవసరోజదళాక్ష • నన్నుఁ బోషించెడు
దాతవు నీవంచు • ధైర్యపడితి
నామనంబున నిన్ను • నమ్మినందుకుఁ దండ్రి
మేలునాకొనరింపు • నీలదేహ
భళిభళి నీయంత • ప్రభువు నెక్కడఁజూడఁ
బుడమిలోనీపేరు • పొగడ వచ్చు
ముందుఁ జేసిన పాప • మును నశింపఁగఁజేసి
నిర్వహింపుము నన్ను • నేర్పుతోడఁ
తే. బరమసంతోష మాయె నా • ప్రాణములకుఁ
నీఋణము దీర్చుకొననేర • నీరజాక్ష, భూ... 93

సీ. ఫణులపుట్టలమీఁదఁ • బవ్వళించిన యట్లు
పులులచోటులఁ జేరఁ • బోయినట్లు
మకరివర్గం బున్న • మడుఁగుఁ జొచ్చినయట్లు
గంగదాపున నిండ్లు • గట్టినట్లు
చెదలభూమిని జాఁప • చేరఁ బఱచినట్లు
ఓటిబిందెలఁ బాల • నునిచినట్లు
వెట్టివానికి బహు • విత్తమిచ్చిన యట్లు
కష్మగుడిసె ముందుఁ • గాల్చినట్లు
తే. స్వామి నీభక్తవరులు దు • ర్జనులతోడఁ
జెలిమిఁ జేసినయట్లయినఁ • జేటువచ్చు, భూ... 94

సీ. దనుజసంహార చక్ర • ధర నీకు దండంబు
లిందిరాధిప నీకు • వందనంబు
పతితపావన నీకు • బహునమస్కారముల్
నీరజదళాక్ష • నీకు శరణు

వాసవార్చిత మేఘ ♦ వర్ణ నీకు శుభంబు
మందరధర నీకు ♦ మంగళంబు
కంబుకంధర శార్ఙ్గ ♦ కర నీకు భద్రంబు
దీనరక్షక నీకు ♦ దిగ్విజయము
తే. సకలవైభవములు నీకు ♦ సార్వభౌమ
నిత్యకల్యాణములు నగు ♦ నీకు నెపుడు, భూ ... 95

సీ. మత్స్యావతారమై ♦ మడుగులోపలఁ జొచ్చి
సోమకాసురుఁ ద్రుంచి ♦ చోద్యముగను
దెచ్చి వేదము లెల్ల ♦ దేవభూసురులకు
మెచ్చి యిచ్చితి నీవు ♦ మేలు నొంద
నావేదముల నియ్య ♦ నాచారనిష్ఠల
ననుభవించుచు నుండు ♦ రవనిసురులు
సకలపాపంబులు ♦ సమసిపోవు నటంచు
మనుజు లందఱు నీదు ♦ మహిమఁ దెలిసి
తే. యుందు రిటువంటివారు నీ ♦ యునికి దెలియు
వారలకు వేగ మోక్షంబు ♦ వచ్చు ననఘ, భూ... 96

సీ. కూర్మావతారమై ♦ కుధరంబుక్రిందను
గోర్కితో నుండవా ♦ కోమరు మిగుల
వరహావతారమై ♦ వనభూములను జొచ్చి
శిక్షింపవా హిర ♦ ణ్యాక్షు నపుడు
నరసింహమూర్తివై ♦ నరభోజను హిరణ్య
కశిపుని ద్రుంపవా ♦ కాంతిమీఱ
వామనరూపమై ♦ వసుధలో బలిచక్ర
వర్తి నణంపవా ♦ వైర ముడిగి
తే. యిట్టిపను లెల్లఁ జేయఁగా ♦ నెవ్వరికిని
దగుసు నరసింహ నీకె కాఁ ♦ దగును గాక, భూ ... 97

సీ. లక్ష్మీశ నీదివ్య ♦ లక్షణగుణములు
వినఁ జాలు, కెవ్వఁడు ♦ వెఱ్ఱినైతి

నావెఱ్ఱిగుణములు • నయముగా ఖండించి
నన్ను రక్షించు మో • నళిననేత్ర
నిన్ను నే నమ్మితి • నితరదైవముల నే
నమ్మలే దిప్పుడు • నాగశయన
కాపాడినను నీవె • కష్టపెట్టిన నీవె
నీపాదకమలముల్ • నిరతమేను
తే. నమ్మియున్నాను నీపాద • నళినభక్తి
వేగ దయచేసి రక్షించు • వేదవేద్య, భూ 98

సీ. అమరేంద్రవినుత ని • న్ననుసరించినవారు
ముక్తిఁ బొందిరి వేగ • ముదములోడ
నీపాదపద్మముల్ • నెఱ నమ్మియున్నాను
నాకు మోక్షం బిమ్ము • నళిననేత్ర
కాచి రక్షించు నన్ • గడతేర్చు వేగమే
నీసేవకునిఁ జేయు • నిశ్చయముగఁ
గాపాడినను నీకుఁ • గైంకర్యపరుఁడనై
చెలఁగి నీపనులను • జేయువాఁడ
తే. ననుచుఁ బలుమాఱు వేఁడెద • నబ్జనాభ
నాకుఁ బ్రత్యక్ష మగుము ని • న్నమ్మినాను, భూ... 99

సీ. శేషప్ప యనుకవి • చెప్పిన పద్యముల్
చెవుల కానందమై • చెలఁగుచుండు
నేమనుజుండైన • నెలమి నీశతకంబు
భక్తితో విన్న న • త్ఫలము గలుగుఁ
జెలఁగి యీపద్యముల్ • చేర్చి వ్రాసినవారు
కమలాక్షుకరుణను • గాంతు రపుడు
నింపుగాఁ బుస్తకం • బెపుడుఁ బూజించిన
దురితజాలంబులు • దొలఁగి పోవు
తే. సిద్ధి పుణ్యాకరం బని • చెపుదు జనులు
గష్ట మెన్నక పఠియింపఁ • గలుగుముక్తి, భూ... 100

శ్రీరస్తు.

ప్రసన్నరాఘవశతకము.

ఉ. శ్రీహరి జానకీరమణ • శ్రీరఘునాయక మీమహత్త్వమున్
బాహుబలంబు శౌర్యమును • భానుకులంబున బుట్టురీతియుం
బోహణఁ జేసి మీచరిత • పూర్వులు జెప్పఁగ విన్నయంతనే
దాహముదీరె సూక్ష్మముగఁ • దల్చెద నేను ప్రసన్నరాఘవా. 1

ఉ. మానవ జన్మమెత్తి బహు • మాయలతోఁ బ్రచరించుమాటకై
కానలఁ జేరి జానకిని • గానక తంత్రములన్ని ప్రాపుగా
వానరసేన గూర్చుకొని • వాలినిజంపి పయోధి దాటియున్
దానవవీరు లంకపుని • ధన్యుఁడవైతి ప్రసన్నరాఘవా. 2

ఉ. రాముని పుట్టుపూర్వమును • రావణుఁడు వచ్చుట సీత దెచ్చుటల్
రాముఁడు కాన కేఁగుటలు • రాక్షసవీరుల సంహరించుటల్
రాముఁ డయోధ్య యేలుటయు • రాజ్యముజేసి సుఖానయుండుటల్
రాము కథంతఁ జెప్పెదను • రంజిలు వేడ్క, ప్ర... 3

చ. ఇరువది నాల్గువేల కథ • యిన్నురు పద్యములన్ ముగించెదన్
అరయుగ నారుకాండఁగల • యర్థము నొక్కదినుస్సు పద్యము
ల్వరుసయుఁ దప్ప నీదుకథ • వర్ణనజేసెద సూక్ష్మమార్గము
ల్సరసులు చూచియుం జదివి • సంతసమంద, ప్ర... 4

చ. వరతనయుండు నేగనుక • వర్ణనజేసెద నిన్ను వేడుకన్
వరకవిఁ జెప్పుపద్యములు • వాక్కున నీవును వెళ్లనాఁడగా
నిరతము నీకటాక్షమును • నిశ్చలమున్ మముఁబ్రోచుచుండగా
సరసిజనాభ నామమును • సంభ్రమమాయె, ప్ర... 5

ఉ. సంగతిగాను రామకథ • సల్పియు భక్తులు గొల్చి లోపలన్
వంగుకుముద్దు నర్సకవి • వర్ణనగా శతకద్వయంబులన్

...ంగుచు విన్నవించెగను ♦ పొందెడ బాయక లక్ష్మినాయకుల్
రంగుగ నుండెదగ్గిరను ♦ రంజిలువేడ్కఁ, ప్ర... 6

ఉ. ఇంచుకలంతఁ జెప్పెదను ♦ నిష్టముచేసుక చిత్తగింపు మీ
మెంచక రామచంద్ర రఘు ♦ నాయక నన్ గరుణింపు వేగమే
వంచన సేయకీవు జన ♦ రక్షక యింతట నుండి పాపములన్
అంచిత భోగభాగ్యముల ♦ నందుచుఁ గొంపు, ప్ర... 7

ఉ. దానవులంత దేవతల ♦ దారుణకర్మము జేయఁజూచి పో
వానరులై జనింపుఁడని ♦ వారికి కట్టడఁజేసి లక్ష్మితో
లోనరహస్యముం దెలుప ♦ లోకులు సీత యనంగ లంకలో
మానవజన్మమెత్తె జగ ♦ మంత వెలుంగ, ప్ర... 8

ఉ. తారకబ్రహ్మమూర్తియును ♦ ధారుణిలో నొక రూపునాలుగై
ధీరుఁడు భానువంశకుల ♦ దీప్తుఁడయోధ్యను యేలురాజుకుం
గారవమొప్ప వేడ్కఁగల ♦ కారణజన్మమునెత్తి లీలగా
భూరమణీ విలాసముగఁ ♦ బుట్టఁగదల్చె, ప్ర... 9

ఉ. పుత్రులు లేమికిం వగచి ♦ పూర్వవిధానముసేయ జన్మనన్
మిత్రుఁడు యగ్నిహోత్రుఁడును ♦ మెచ్చి ప్రసాదము నిచ్చినపుడే
శత్రుపలాయనంబుగను ♦ శంఖము చక్రము శేషుఁడున్ హరిన్
పుత్రులు నల్గురై పరము ♦ పూనికెఁదీర్చె, ప్ర... 10

ఉ. రాముఁడు లక్ష్మణుండనఁగ ♦ రంజిలుచు న్నొక యంశభూతులై
తాముదయించి రాక్షసుల ♦ దండనజేయ జగత్ప్రసిద్ధిగా
రాముఁడుఁ బుట్టినాఁడు యిఁక ♦ రాక్షసవీరుల సంహరించు యీ
రాముఁడు యాదివిష్ణుఁడని ♦ యందఱు యందురు, ప్ర... 11

ఉ. బాలుర రీతి నల్వురును ♦ పాలును నెయ్యిని ద్రావుచుంచుచున్
చాలగ స్తన్యపానములు ♦ సారెకు సారెకుఁ గ్రోలుకొంచుచున్
మూలము దేవకీ తమ ♦ మోహము వారికిఁ బుట్టఁ జేయుచున్
యేలలుపాడుచుం బరుగు ♦ నేమరనీక, ప్ర... 12

ఉ. అద్దను ముద్దుఁజూపుచును ♦ యందఱఁజూడఁగ గంతులేయుచున్
ప్రొద్దున లేచుచున్ నగుచు ♦ పుండరికాక్షులునుండి వేడుకన్

ముద్దుగ దల్లులందఱును • మోహమ్ములొందుచు భ్రాంతినొందఁగా
వద్దనుశర్గ్లకుందుదుకు • వారిజనాథ, ప్ర... 13

ఉ. అన్నిటి కీర్తిమించి విలు • నమ్ములు చాలధరించి తేజముల్
వెన్నెల కన్నమించి విలు • విద్య ప్రతాపమునందు మేటివై
యున్న జగద్గురుండవియు • నుబ్బుచు దేవతలెల్ల నాత్మలో
నిన్ను స్మరించు జన్మములు • నిర్మలమైతి. ప్ర... 14

ఉ. లంకలొ సీతబుట్టెఁ ది • లక్షణయుక్తమొ కీడుసేయుచు బల్
శంక బెనంగి రావణుఁడు • చయ్యన విప్రులఁ బిల్వఁబంచియీ
పంకజగంధి యున్నమన • పట్టముకున్ శకునంబు మంచిదో
యింక మహాత్ములారా • యిది జెప్పుడు మీరు ప్ర... 15

ఉ. చెప్పిరి పెద్దలెల్ల సతి • శీతలమందు జనించినప్పుడే
మప్పను లంకపట్టముకు • మోసము సీతను పారిణ హానియున్
దప్పదు వృద్ధిఁబొందినను • దండనజేసిన హత్య దీనికి
న్నిప్పు డుపాయమొక్కటియు • నేర్పడఁ జెప్పి ప్ర... 16

ఉ. చందుగలోన బెట్టినది • సాగరమందున లోఁతునీళ్లలో
చందనగంధి ముంచుమని • చెప్పిరి పెద్దలుగాన రావణుం
డందకు మెచ్చి తాశిశువుఁ • డాయుగవచ్చి బిగించి పెట్టెలో
నంకడచేయకన్నునిచి • చయ్యనబంపె ప్ర... 17

ఉ. పెట్టెమునుంగ నీకశన • బిడ్డఘటంగను సముద్రుఁ డప్పుడున్
గట్టున దెచ్చిపెట్టినను • గ్రక్కున యెత్తుక భూమిదేవి తా
గుట్టున గర్భమందునిచి • కొన్నిదినంబులు దాచి వేడ్కలో
పట్టియు మీఁదఁగప్ప సుఖ • మందఁగఁజేసె ప్ర... 18

ఉ. ఘాగము సేయఁబూని భువి • నెక్కడ మంచిదో చూడుమంచు తా
వేగమె వెంటవచ్చియును • విశ్రముమై బయలున్న దిక్కులన్
నాగలిగట్టి చూడుఁడని • నాఘుఁడుఁ జెప్పగ మున్నుచుండగా
కాఁగల కార్యమున్న గతి • కానఁగవచ్చె ప్ర... 19

ఉ. కట్టును దాకి మందసము • కంగుమనం జనకుండుఁ జూడఁగా
మిట్టున దొప్పివిప్పి లఁతుఁనను • మేదినిలో ఫణిగన్న పెట్టియుం

బుట్టున తెచ్చి కానుకగ • భూపతి ముందరఁ బెట్టి వారికిం
గుట్టములిచ్చె తాదొడుఁగ • కోకల నిచ్చె ప్రె... 20

ఉ. తాళము తీసిచూడగనె • తామరసానన మేని కాంతియున్
జాలభయంబులు న్మరియు • సంభ్రమము ల్మెఱ వేసినట్టుగా
బాలను జూచిచూచితన • భాగ్యముకున్ దలయూచియూచియున్
జాలునటంచు యోటికిని • సంతతి గల్గె ప్రె 21

ఉ. స్వామి కటాక్ష మీవరకు • చక్కగఁజూడఁగొమార్తెఁగల్గె యీ
భూమిజ యాదిలక్ష్మినను • పూజ్యనిసేయ ప్రసన్నమి వ్యాగా
యేమిటి నాకు తక్కువిక • యిందునిభానన సీతయుండఁగా
కామితమైన వస్తువులు • కావలెనంచు ప్రె. 22

ఉ. శ్రీకరమైన యాజనక • శేఖరుకున్ సుతఁబుట్టవేగి మే
భీకరశాలి తమ్మునికి • బిడ్డలు యిద్దఱు గల్గినంతకున్
బ్రాకట వస్తుసంపదలు • భాగ్యములున్ మితిలేని వేడ్కలున్
ఆకలిదప్పిదీరి విభుఁ • డాత్మ సుఖించె ప్రె... 23

ఉ. సీతతోఁగూడ సల్గురను • చిన్ని కొమార్తెలఁ జూచి తనాత్మలో
బ్రీతిఁ జెలంగి నాకులకు • బిడ్డలకున్ యిఁక పెండ్లిగావలెన్
ఖ్యాతిగ నొక్క నిర్ణయము • కట్టఁజేతు నటంచు పెద్దలన్
బ్రీతితోఁ బిల్వఁ బంపె విలు • వించు...ప్రె. 24

ఉ. మూఁడు పురంబులన్ గెల్చి • మూర్ఖులనందఱ సంహరించి యా
నాఁడు హరుండు విల్లునను • నాపురిలోపల వేసినాఁడు యీ
నాఁడును మెవ్వరున్ విరుచు • నాతని కీసతి నిత్తునంచు నే
నాఁడిన మాటఁ దప్పనిఁక • నాలుకినంటి ప్రె... 25

ఉ. రాముని రూపురేఖయును • రాజసమున్నతి ప్రీతిభక్తియున్
రాముని కీర్తి శౌర్యమును • రాజగుణంబుల నన్ని చూచియున్
రామగుణాభి రామ రఘు • రామునికే తగునంచు నాత్మలో
రాముని జూడ తండ్రిమది • రంజిలుచుండె ప్రె... 26

ఉ. దేహము కోటిసూర్యకళ • దీప్తియుఁ జూచి మహాద్భుతంబుగా
సాహస మంచిచూచినను • సాధ్యముఁగాఁడు సురారికైనను

న్బాహుబలుండు నేండ్లకును ◆ బాలుఁడు భక్తుల పారిజాతమున్
శ్రీహరి నాకొమారుఁడని ◆ చెప్పఁగ నేల ప్ర... 27

ఉ. తమ్ములయందు ప్రేమయును ◆ తమ్ములునుం దనయందుభక్తియుం
దమ్ములు దానునొక్కటిగ ◆ దాల్చిరి రూపులు నల్గురై తగం
దమ్ములఁగూడి రాఘవుఁడు ◆ ధారుణిలో జనియించినాఁడ కో
తమ్ములు సేవసేయఁగను ◆ తల్లులు జూడ ప్ర... 28

ఉ. తప్పక యన్నమాటవిని ◆ దాసుల రీతిగ సేవ సేయుచున్
నెప్పుడుఁ బిల్చునో యనుచు ◆ నేముపచారము సేతుమో యనన్
దప్పక పిల్చినప్పటికి ◆ తమ్ములు మ్రుగ్గుచు గొల్చుచుండగా
నప్పుడుఁ జూచువార లిది ◆ యద్భుతమంచి ప్ర. 29

ఉ. ఇక్కడ రామభద్రుఁడును ◆ యీశ్వరుఁడై జగమంత నేలగా
నక్కడ సీతలక్ష్మి వలె ◆ నద్భుతకీర్తిని తేజరిల్లగా
గ్రక్కున రామచంద్రుఁడుఁ ◆ గన్యఁ బ్రయత్నముఁ జేసి తండ్రియున్
జక్కని సీత పెండ్లియని చాటిరి వారు ప్ర... 30

ఉ. విల్లును రెండు పొండనిన ◆ వేగమె దెచ్చిరి కోటిమానవుల్
దల్లడమంద దేవతలు ◆ దానవ రుద్రపయోనియంచు భీ
తిల్లగ రాజవల్లభుఁడు ◆ తెచ్చుటు బెట్టెను యాగశాలలో
నెల్లవిధంబుల న్విరువ ◆ నెంతటివారు ప్ర... 31

ఉ. కౌశిక ధర్మయాగమును ◆ గావగఁ దెచ్చెనటంచు రాముని
కౌశికుఁ డప్పుడున్ మదిని ◆ కాగల యర్థముచూచి ముందరన్
కౌశికునంత యోధ్యకును ◆ గ్రక్కునవచ్చియు రాముదెమ్మనన్
కౌశికరాజజూచి భయ ◆ కంపితుఁడాయె ప్ర... 32

ఉ. రాముఁడు సీతకే తగును ◆ రామునికే తగు సీతయింతయున్
రాముని సీతయందు రఘు ◆ రాముని దేవియటంచు దేవతల్
రాముని మోదమందియును ◆ తాత్పరియంబున సంభ్రమంబుతో
రాముఁడు సీత చేకొనును ◆ రంజిలుమాకు ప్ర... 33

ఉ. బాలుఁడు రామభద్రుఁడును ◆ బాణము చక్కగఁ బట్టలేదు నీ
కేలను నేనువచ్చెదను ◆ కీర్తిని యాగము నేనుఁగాచెదన్

కాలభుజాలి తాటకిని • ఖండనఁజేసి జయించివచ్చెదన్
చాలదశంబుఁగూడి యిది • చయ్యననెత్తు ప్ర... 34

ఉ. అందుకు కౌశికుండు బలు • నాగ్రహదృష్టిఁ జూచి రాజ నీ
వెందుకు నీవు నీబలము • యేటికి రామునిబంపు మొక్కనిన్
యిందుకు మారుబల్కినను • యిప్పుడు యోర్చెటివాఁడగాను నా
చంద మెఱుంగవా మునుపు • చక్కఁగఁజూడు ప్ర... 35

ఉ. కంపము నొంద రాజునను • కాల్గొనఁ డంకి మునీంద్రు వెంటనే
తెంపుగ రామలక్ష్మణుల • ధీరతశూరుల కీర్తిశాలురన్
బంపెను తల్లులార్వగను • బాష్పజలంబు మెలంగ తానునున్
గుంపులుగా నయోధ్యపురి • కొమ్మలుజూడ ప్ర 36

ఉ. రాముఁడు మ్రొక్కె తల్లులకు • రాగమువారలకిచ్చె దీవెనల్
రామప్రసాద మందియును • తమ్ముఁడు లక్ష్మణు వెంటరాఁగ యా
మోమరుదైన కౌశికుఁడు • తోడుగ రా తమదివ్యబాణముల్
యామర కన్నదమ్ములును • యాముని గావ ప్ర... 37

ఉ. దూరము పేదయూ నడిమి • త్రోవలు రాక్షసబాధ లెప్పుడున్
ఆరయుమీరు బాలకులు • అన్నిట శక్తుఁడనేను తాపసిన్
మారు వచించుట లేదు యను • మానము బుట్టెనటంచుఁ బల్కిన
న్నారుఁడు నప్డు రాఘవుఁడు • చూచి మునీంద్రు ప్ర... 38

ఉ. దేవర యేల భీతిపడ • దీనతవాక్యములాడ నేటికిన్
గావరపడ్డ రాక్షసుల • ఖండనఁజేసెద కార్ముకంబునన్
ఆవల దేవదానవులు • నందఱుఁ గూడుక మారు వచ్చినన్
భావములోన నేవెరచి • పారుటలేదు ప్ర... 39

ఉ. బాలురచూడ నీవొధభా • షణలాడుటఁ జాలయింతయున్
గూల్చెద దుష్టరాక్షసుల • గుంపులునన్నియు వీరిచేతిలో
కాలుఁడు పడ్డ చంపుదును • గట్టిగ నావచనంబు తప్పునా
శూలధరుండు యింక పోడ • చూడఁగలేదు ప్ర... 40

ఉ. సుందర రామలక్ష్మణులు • మెచ్చటలాడుచు మౌనివెంబడిన్
నందవిఁ జేయుచున్నతఱి • చయ్యన వచ్చిన రాక్షసావళి

న్నందఱఁగూర్చి లక్ష్మణుఁడు • యద్భుతమేమని చూచుచుండగా
చింతనందచేసెనట • శీఘ్రముతోన ప్ర... 41

ఉ. రాముని పాదపద్మములు • రాతికి సోకినయంతమాత్రమే
కామిని బాణమాయనగ • కంజదళాక్షి స్వకీయరూపమై
ప్రేమతొ మ్రొక్కి నిల్చి తన • పేరను గౌతమమౌని శాపమున్
భామయు విన్నవించె తన • భాగ్యమటంచు ప్ర.. 42

ఉ. కోపముఁజేసి యామునియు • కొండలలో శిలవౌను బొమ్మ నన్
శాపము బెట్టఁగా వెరచి • సాగిలి మ్రొక్కియు లేచిముందటన్
శాపమటంచుఁ దాఁ గరుణ • బాయక చెప్పెను రామపాదముల్
మోపిన నాతివౌదు వటె • మోక్షముగల్గు ప్ర... 43

ఉ. అంతయు విన్నవించుటయు • నాజ్ఞయునిచ్చెను రాముఁడింతికిన్
అంతయుఁ జూచి యామునియు • నాశ్చరియంబు భయంబుఁ బుట్టియు
న్నంతటనుండి రాఘవుని • యాదివిరాటని నిశ్చయించిన
న్నంతట యజ్ఞశాలకును • యప్పుడువచ్చె ప్ర... 44

ఉ. రాక్షసబాధ లేకయును • రామకటాక్షము చేత యాగమున్
ఆక్షణమందు చేసినను • అంతట రాఘవుఁ జూచి మెచ్చినన్
ఈక్షణచేసి యస్త్రములు • శీఘ్రమె చేతికియిచ్చి వేడుకన్
వీక్షణజేసి మంత్రములు • వేగమొయిచ్చె ప్ర... 45

చ. మిథిలపురాధినాథుఁడును • మిక్కుటమైన ప్రతిజ్ఞజేసియున్
పృథివిలో రాజవల్లభులు • పుత్రివివాహము చూడ వేడుకన్
ప్రథితమనస్కులై ధనువు • భగ్నముజేసిన సీతనిచ్చెదన్ పెం
మధుహర దేవదానవులు • మానవులైన ప్ర... 46

ఉ. వేగమె రామలక్ష్మణుల • వెంటను బెట్టుక యామునీంద్రుఁడున్
రాగనె రాజలోకనియు • రాజ్యము పూజితమాయటంచు తా
సాగిలిమ్రొక్కె కౌశికుఁడు • సంభ్రమమానని దీవెనిచ్చె యా
కాగల యుద్ధమిప్పుడును • గావలెనంచు ప్ర... 47

చ. దశరథ రాజపుత్రులును • ధర్మపరుల్ మహాధీరశౌర్యులన్
విశదముసేసి చెప్పెదను • విల్లుప్రతాపము నీప్రతిజ్ఞగాన్

దశదిశలందుఁ జెప్పఁగను • తామును జూచెదమంచు వచ్చిరీ
యనన్యశ రామలక్ష్మణులు • అప్పుడుమాకు ప్ర... 48

ఉ. తాటకినాఁతిఁ జేసి బలు • రాక్షసవీరుల సంహరించి వి
ఖ్యాతిగ నాదు యాగమును • గాచె మహాత్ముఁడటంచు చెప్పగాఁ
బ్రీతి వసంగి నాథులును • బిడ్డలకు న్నిక పెండ్లిఁ జేసెద
న్నీతఁడు అల్లుఁడైన చాలి • నత్తునువేగ ప్ర... 49

ఉ. సీతనుఁ జూచి రమ్మనుచు • చెప్పెను లక్ష్మణుతోడ రాముఁడున్
భూతదయాళుఁడైన ముని • పుంగవుఁ బంపిన రాజుసన్నిధిన్
మాతను జూడగల్గెనని • మానసమందున లక్ష్మణుండు దా
సీతపదద్వయంబులను • శీఘ్రమె జూచి ప్ర... 50

ఉ. రాముని రాజు చెప్పినను • రాజసముద్వృతి మోహతాపమున్
ప్రేమ చెలంగి తా చెలులు • బిల్చియు రాముని జూచి రమ్మనన్
పోయిరి రాముఁ జూడ నరి • లేరిక నాటికి గారె యన్నన
న్మానాలతోడఁ జెప్పెదన • భాగ్యమటంచు ప్ర... 51

ఉ. జూచియు సంతసించియును • సుస్థిరుఁడై రఘురామచంద్రుకై
నోచినలక్ష్మియంచు మది • నుబ్బుచువచ్చియు సంభ్రమంబుతోఁ
జూచెను రామభద్రు శుభ • సూచకముల్ తనతమ్ము రాకమున్
తోచె మనంబులో తగిన • తొయ్యలి యంచు ప్ర... 52

ఉ. తల్లడమంద దేవతలు • దానవులన్ రఘురాముఁ డప్పుడా
విల్లవలీలగా విరువ • వేడ్కతో నాడనకుండు నాత్మలో
నల్లుడు రామచంద్రుఁడని • యంతటివాఁడును గల్గనంతకున్
పల్లవపాణి సీత తన • భాగ్యముగాదె ప్ర... 53

ఉ. శ్రీమదయోధ్య భూపతికి • శ్రీకరభీకరుఁడైన రాజుకున్
సామజయాన ధైర్యగుణ • సాహసుఁడౌ మిథిలేశ రాజుకున్
ప్రేమతో లేఖ వ్రాసియును • పెద్దలవప్పుడుఁ బంపవారునున్
రాముకు సీతనిచ్చెదము • రావలెమీరు ప్ర... 54

ఉ. సంతసమంది పెండ్లికిని • సంభ్రమలీల చెలంగ రాజయు
న్నింతులు ముగ్గురున్ సతులు • నిష్టజనంబులు బంధువర్గము

ట్టంబి సురంగ వాద్యకులు • తప్పెట భేరిమృదంగ వాద్యము
ల్మ్రింతన లాడుచునెవ్వడలె • మిన్నద్రుమఁడాశ ప్ర... 55

ఉ. పున్నమనాఁటి లగ్నము • పోవలెనంచును సంభ్రమంబుతో
విన్నలలోననున్ పగలు • వేకువయున్నది జాముపేళయున్
అన్నము నిద్రయుం గలిచి • యుండను రాముని మీఁది భక్తి యా
పన్నశరణ్య నామమున • పట్టము నుండు ప్ర... 56

ఉ వచ్చిరి పెండ్లివారనిన • వార్త వినా జనకుండు తానునున్
నుచ్చటగా నెదుర్కొనుచు • మొప్పుగ నా రఘువంశరాజనుం
గ్రుచ్చియుఁ గౌగిలించికొని • కూఁతురు తండ్రి కొమారు తండ్రియు
న్నచ్చట బంధువర్గములు • నందఱు మెచ్చ ప్ర... 57

చ. విమతులు జూపివారికిని • విందులు బెట్టఁగ మోదమందియున్
..దుకుల గాములతక్రముల • గొబ్బునఁదోడ్కొని రామచంద్రుఁడున్
పడిదికి రాగఁజూచి తగ • వేమరుఁజూచి మనంబులోపలన్
నడివడి సంభ్రమం బెసఁగ • వారినిజూచి ప్ర 58

చ. వరుస ముహూర్తమం గొలువ • వచ్చె వసిష్ఠమహర్షు డప్పునన్
అరుగఁగ బుష్యశృంగుఁడును • నత్రిమహామునులైన పెద్దలుం
బరుడుగ రాకఁజూచి తన • భాగ్యమటంచును కోసలేంద్రుఁడున్
గురువుకు నిచ్చినట్టి మని • కోటికి మొక్కె ప్ర... 59

ఉ. రాముని పెండ్లిసంభ్రమము • రాజులు సందడిఁ జూడవచ్చియు
న్భ్రమలు వారకాంతలును • పట్టగనందుఁబ్రశస్త మేళము
లాస్యము వేదఘోషములు • శబ్దములెల్లెడ నిండియుండ యా
వేమరు మ్రోయుచుండు మది • వేడుకగాయె ప్ర... 60

ఉ. అంగనలెల్లఁ గూడి తల • లంటిరి వేడ్కను రామచంద్రుకున్
మంగళహారతిచ్చి తగ • మజ్జనమాడఁగఁజేసి వస్త్రమున్
పొంగుచు పట్టు వస్త్రములు • భూషణముల్గల చందనంబులున్
సంగతిఁ గట్టియుందొడఁగి • చయ్యనఁజూచి ప్ర... 61

ఉ. పెండ్లికుమారుఁడంచు తగఁ • బెట్టిరి బొట్టును గండ్లఁగాటుకం
బెండ్లికుమారు రాముఁడని • బిల్చిరి వేడుకతోడ నందఱు

న్బెండ్లికొమార్తెఁ జేసి మాకి • చ్చెట్టి సాముద్రిఁ జాలసీతకు
న్బెండ్లి కలంకరించి తగ • పేర్మినుంచి ప్ర... 62

చ. పదగజయాన సీతకును • మంగళసూత్రముఁ గట్టె రాముఁడున్
పదను నితంబినికిన్ మగువ • మచ్చికతోఁ దలఁబ్రాలు బోసియున్
ముదితశిరస్సునం బ్రియుఁడు • ముత్యము లన్నియు నిచ్చి నిల్చియుం
గదిసి పెనంగెఁ జేతులను • కన్నులఁ జూచి ప్ర... 63

ఉ. దేవతలందఱప్పుడును • దివ్యవిమానములందు నిల్చియున్
పావనమేటి రాముఁ డిట • భూమిపయిన్ విరిసొప్పు గుర్సియున్
భావజమూర్తి వాడి విరి • బాణము లక్కడ వేయ నిద్దఱున్
భావములోన తావమెడ • బాయక యుండె ప్ర... 64

చ. ముదమున రామలక్ష్మణులును • ముగ్గురుఁ జూచియు మోదమంది యు
న్మొదలన కైకపుత్రునకు • ముచ్చటగాఁ దగఁ బెండ్లిఁ జేసియున్
సదయుఁడు లక్ష్మణుండనుచు • సమ్మతికూతు నిచ్చె వేడుకన్
తుదకడఁ గొట్టితమ్మునికిఁ • దోచిన బిడ్డ ప్ర... 65

ఉ. కల్గెను నాకొమార్తెలకు • గారవమైనటువంటి యల్లుఁడుం
గల్గెను నాదుభాగ్యమున • కంజదళాక్షునివంటిఁ బ్రాపుయున్
గల్గెను భక్తి ముక్తియును • కర్మవిమోచనమాయె నేటికిన్
గల్గెనటంచు బిడ్డలను • గ్రక్కునఁ బంపె ప్ర... 66

ఉ. వారికిఁ బేరు పేరికిని • వారును యిచ్చిరి యన్నివస్తువు
ల్కూరిమితోడ వియ్యమును • గోరికెగా బిగికౌగిలింతలున్
తారకమూర్తి రాఘవులు • తల్లులు తండ్రియు తమ్ముఁడుం తగం
జేరికె సీతవచ్చె తన • చెంగ్వలుగొల్వ ప్ర... 67

ఉ. భార్గవరాముఁ డంగనిన • భంగము చేతు నటంచు నుగ్రుఁడై
మార్గముగాచియుండె పలు • మాఱును రాముఁడు రాముఁ డేసనన్
భార్గవుగర్వమున్నణచి • బాహుబలంబును జూడు వేగమే
మార్గము బట్టెమోధ్యకును • మత్కృపిలోక ప్ర... 68

ఉ. పట్టణమందునున్న పరి • వారములందఱుఁ దోడ్కొనంగ తా
పట్టను జొచ్చె రాఘవుఁడు • భార్యసమేతము రాగ రాఘవు

ల్పట్టము జూచుచం జనకు ♦ పట్టియు దాను రథంబునెక్కియున్
బట్టము లోన యంగనలు ♦ పాటలుపాడి ప్ర... 69

ఉ. వీథులతోరణంబులును ♦ విప్రజనంబులు వేదమంత్రము
ల్వీథులలంకరించి తగ ♦ వేడుకలన్నియు జేయుచున్న యా
వీథుల వారకన్యకలు ♦ వేడ్కను నాడిరి సంభ్రమంబుగా
వీథులవన్ని జూచుచును ♦ వేడ్కతొ వచ్చె ప్ర... 70

ఉ. వేళములన్ మృదంగములు ♦ మిక్కుట మైనటువంటి బూరగల్
తాళము హేమతప్పెటలు ♦ తద్దిమిలాడెదు వారకాంతలున్
వీణవిచిత్ర నాట్యములు ♦ వింతవినోదపు టాటపాటలున్
కేళికలాడు మంగళల ♦ నేమరవచ్చె ప్ర... 71

ఉ. ద్వారమునందు సీతయును ♦ తానును నిద్దఱుతేరు డిగ్గియున్
ధీరులు తమ్ములందఱును ♦ తేరులనుండి దిగంగ జూచియున్
వారును వారిభార్యలును ♦ వచ్చెదునట్లుగ నిర్ణయించియున్
కూరిమి రాజతల్లి తను ♦ కొల్వగవచ్చె ప్ర... 72

ఉ. సీతను వెంటబెట్టుకొని ♦ శీఘ్రముగా రఘురాముడప్పుడున్
ఖ్యాతిగ నిల్లుజొచ్చి కన ♦ తాననుడై రఘురామసీతయుం
బ్రీతిగనుండి నిద్దఱును ♦ ప్రేమలు మిక్కుటమై చెలంగగా
యావల తమ్ముతండ్రి తమ ♦ యన్నలుగూడి ప్ర... 73

చ. సకలగుణాభిరామకవు ♦ సత్య సుతుండును కైకపుత్రుడు
న్ప్రకట సుమిత్రినందనులు ♦ పంకజగంధులగూడి వేడుక
న్సకల సుఖంబులన్ రతుల ♦ సంభ్రమమున్నతి మోహాకాంతిచే
బ్రకటముగాను యింతులను ♦ బాయకయుండి ప్ర... 74

చ. భరతసుమిత్రినందనులు ♦ భాషితులై తన మేనమామల
న్నరుమగ జూడవోయి మఱి ♦ యక్కడనుండి ప్రమోదలీలల
న్నిరవుగ నయోధ్య పట్టమున ♦ నిష్టజనంబులతోడ రాజులున్
బరువడి రామభద్రుకి ♦ పట్టముగట్ట ప్ర... 75

ఉ. రాజుకు నాజ్ఞ నిచ్చె రఘు ♦ రాముకు బట్టముగట్టు నంతలో
రాజును జూచి కైకయును ♦ రాజ్యము నాసుతుకిచ్చి రాముని

నాఁడెజగ వంపుకానలకు • రంపెలు నావదిలోన వేగమే
రాజుగ సేయువే భరతు • రాజ్యముగట్టి ప్ర... 76

చ. పిడుగులవంటిమాటలకుఁ • బిమ్మటజెందియు రాజరాజనం
గడగడవణ్కి నిప్పులను • గ్రక్కెడికీతిని బొర్లుచుండగా
నడవడికింత రాముఁ విని • నాకిది ధర్మము నీతిమార్గము
న్నడచికిఁ బోదుమాఁ కునిక • యాత్మ సుఖించు ప్ర . 77

ఉ. తల్లికి ముందుగాను పిన • తల్లికిదండముఁబెట్టి కన్నులన్
ఘొల్లున నేడ్వనవ్వడును • ఘూర్ణిలుచున్నది యేమిసేతునే
వల్లనురాజ్యభోగములు • వచ్చెద నిన్నడఁ బాయలేనుగా
తల్లడ మందనాకొడుక • తాళఁగఁజాల ప్ర. 78

ఉ. సత్యముఁదప్పరాదు కౌ • సల్యవిచారము సేయకమ్మ యీ
సత్యపరాక్రముండు మది • నిశ్చలమై వరమిచ్చినప్పుడే
సత్యము తండ్రివాక్యమును • సమ్మతినొందిన దే పుత్రుఁడున్
సత్యము స్త్రీలకుం బురుషు • సన్నిధినుంట ప్ర.... 79

ఉ. ఒక్కఁడె రామచంద్ర వన • వాసముకున్ జనజూచి లక్ష్మణుం
గ్రక్కునతల్లిగాఁ బట్టియు • గంజదళాక్షియు సీత పైనమై
యెక్కడ నేమినాథు పతి • యెక్కడనుండిన నక్కడుండెదన్
చక్కని స్త్రీలకుంబురుషు • సన్నిధినుంట ప్ర.... 80

ఉ. తెమ్మనె రాముఁడున్ రథము • తెచ్చిన సూతుఁడు యెక్కినల్వురున్
సమ్మతిపట్ణముస్ వెడలి • చయ్యనతర్లి గుహాశ్రమంబునన్
సమ్మతిలంక జేరి కరి • సూతుడనీవు రథంబుతీసుకొన్
పొమ్మని బంపవచ్చె • పురిజొచ్చుటవేగ ప్ర.... 81

ఉ. రాముఁడు తిర్గిపోయెనని • రాజుకు సూతుఁడువచ్చిచెప్పఁగన్
భామలమాటవింటి నెడ • బాసితి రాముగుణాభిరామునిన్
రామునిదల్చి దల్చిమది • రంజమునన్ దెగగోసినట్లుగా
ప్రేమతో జీవమున్ విడిచి • పెట్టెను రాజు ప్ర.... 82

ఉ. సంగతి రాత్రియున్నిలచి • చయ్యనసాగువారుకాడి వేడుకన్
గంగనుదాటి కాడడవి • గ్రక్కునదాల్చియు రాముఁజూచియు

న్నంగన చాలదుఃఖపడి • నందుకు లక్ష్మణుతోటిగూడ కా
భంగముజేసె నిట్టిరఘు • పట్టముగట్ట ప్రి... 83

ఉ. అక్కడనుండి రాఘవుడు • యంగనఁజూచి విచారమందితా
గ్రక్కున చెట్టబట్టుకొని • కంజదళాక్షిని గారవించియు
న్నక్కడ నూరడించిపలు • మారును మోమున మోముజేర్చియుం
డక్కర బొమ్మలాల్లడల • చయ్యన వచ్చె ప్రి... 84

ఉ. వచ్చి భరద్వాజాశ్రమము • వద్దనుజేరి మునీంద్రు గాంచితా
మచ్చటజేరి రాత్రిసుఖ • మందియు వేకువ లేచితర్లియు
న్నచ్చట లాడుచున్నదువ • ముందర జూచియు చిత్రకూటము
న్నచ్చట బర్ణశాలనొక • టక్కడ గట్టి ప్రి... 85

చ. భరతుని వేగ రమ్మనుచు • బంపిరి లేఖలు వ్రాసి వేగమున్
వరుసను శత్రుఘ్నుడు గొలువ • వచ్చుటచో చ్చిరయోధ్య పట్టము
న్నిరితొలగించి యేమొయని • చింతిలుచుండిన నాడకాదకుం
గురుతులు జెప్పగావినియు • గొబ్బున వచ్చె ప్రి.... 86

ఉ. తల్లినిజూడరోసి తమ • తండ్రికి నగ్నిముఖంబుఁ జేసియున్
న్నల్లితంబులైన కవు • సల్య సుమిత్రలఁ జూచి యేడ్చియున్
మళ్లగ రాముదెత్తుమని • మంత్రులు నిష్టజనంబు లందఱు
న్నెళ్లిరి రామునార్గమున • వేడ్కనంత ప్రి... 87

ఉ. వచ్చిన మూకఁజూచి గుహు • డోడయు వేయకయున్న నాతని
న్నచ్చటితుండు ను భరతు • సంగము చేసియు గంగదాటియు
న్వచ్చి భరద్వాజు గనియు • వార్తలనన్ని విచారణేయుచు
వచ్చిరి చిత్రకూటమును • వారినిజూచి ప్రి... 88

చ. భరతుడు రామపాదమును • బట్టుకయేడ్చియు కన్నతండ్రియు
న్మృతముపడంబు కేగెనని • పల్కినరాముడు శోకచిత్తుఁడై
పరక్రియలన్నిచేసి తన • పాదుకలిచ్చియుఁ బంపె తమ్మునిన్
భరతుడు రాముపాదుకల • భక్తితోఁదెచ్చి ప్రి... 89

చ. భరతుడు దీక్షచేసియును • పట్టముచొర్వక తానుతాపసై
భరతుని సేవఁజేసియును • భక్తితొనుండెను పిన్నతమ్ముడున్

భరతుఁడు రాముపాదములు • భక్తినిబాయక గొల్చుచుండఁగా
భరతునిబంపి రాఘవుఁడు • పైనములాయె ప్ర... 90

ఉ. అత్రిమహామునీశ్వరుని • యాశ్రమమందగఁ జేరె వేడుక
న్నత్రిమహామునీశ్వరుఁడు • యందఱికిన్నతిభక్తి ప్రేమతో
యత్రిమహామునీంద్రసతి • నన్నిటఁ జానకిఁ దృప్తిఁ జేసియు
న్నత్రిమహామునీంద్రుఁడను • పక్కడ తర్లె ప్ర 91

ఉ. చొచ్చిరి దండకాటవిని • జూచి విరాధుని జంపియంత భీ
భత్సునిఁ జేసి రాగ శర • భంగ సుతీక్ష్ణులైన వారితో
ముచ్చటలాడి వచ్చునెడ • ముందరగస్త్యమునీంద్రుఁ గాంచియు
న్నచ్చట నాదరించి ముని • యస్త్రములిచ్చె ప్ర... 92

ఉ. మాయమృగంబుఁ జూచి పలు • మారును సీతయుపట్టితెమ్మనెన్
బాయక దానివెంబడిని • బట్టెదనంచును బోవుచుండగా
మాయయటంచు రాఘవుఁడు • మర్మము దెల్పియు కోపచిత్తుఁడై
సాయకమేయ లక్ష్మణుని • దల్చెను వేగ ప్ర... 93

ఉ. రాముఁడు నిన్ను దల్చె మఱి • రాక్షసులందఱు యేమొ లక్ష్మణా
తామసమింపు సేయకుమి • తర్లుము వేగమటంచుఁ బల్కినన్
యేమిభయంబు లేదనిన • నెక్కసమాటలునాడె సీతయున్
రాముని జేరఁ లక్ష్మణుఁడు • రావణుఁడంత ప్ర .. 94

చ. కపటము జేసి రావణుఁడు • కంజదళాక్షిఁ జూచి వేడ్కతో
తపసియటంచు వచ్చుటయు • దగ్గఱ వచ్చియు రూపుఁజూపియు
న్నపమున సంగ్రహించుకొని • యుగ్రతలి దారథమందునుంచియు
న్నప్పుడె తర్లె లంకకును • యన్నభకీర్తి ప్ర... 95

ఉ. పాటలగంధి సీతయును • బాష్పజలంబులు గాఁ స్రవించుచున్
మాటికిమాటికిం దలుచు • మానసమందున రామరామ ఘో
రాట జటాయు వంతవిని • రావణుఁ గుట్టము కొందలంబున
న్వ్రాలము జేర్చి తన్నెమఱి • వాడును గూలె ప్ర... 96

ఉ. లంకకు కొంచఁబోవ తన • లక్షణయుక్తములైన సొమ్ములున్
బాకజగంధితీసుకొని • పైటచెఱంగున గట్టి వేసినన్

లంకయులేక రావణుఁడు • సేతువుదాటి వనంబులోఫలం
బంకజగంధి నుంచెదన • పాలిటిమృత్యు ప్ర.. 97

ఉ. వచ్చినఁజూచి తమ్మునిని • పక్కనె సీతను నుంచినీవును
న్నొచ్చితివన్న నావదిన • చల్లనిమాటలు నాడిపొమ్మనె
న్నచ్చితినందునిద్దఱును • వారల నాడుచునున్నచోటికి
న్వచ్చిరి సీతగానకను • వారలుయేస్చి ప్ర... 98

చ. అడవిలో జాడలన్వెదకి • యక్కడబద్ధ జటాయుఁజూచియు
న్నడిగిరి నీవు యెవ్వడని • ననప్పుడుఁజెప్పెను సీతపోలికల్
వడిదహనంబుఁ జేయుఁడన • వారిజనాభుఁడు వానిగాల్చియుం
గడపటతర్లి రాక్షసుక • బంధునిజంపె ప్ర... 99

ఉ. వచ్చిరి పంపతీరమున • వాసముకుంశబరందు వేగమే
వచ్చియు పండ్లుఁదెచ్చియును • వారిజనాభునకిచ్చి భక్తితో
నచ్చటనుండి తర్లియును • నప్పుడుఁజూచిరి ఋశ్యమూకమున్
వచ్చటువాయుపుత్రిగన • వారినిజూచి ప్ర... 100

ఉ. ఎక్కడనుండి వచ్చితిరి • యెవ్వరుమీరలు నిట్టివారలే
దిక్కుల లేరు మీమహిమ • తెల్లముగా వివరించి చెప్పుడీ
గ్రక్కున నంమఁబల్కనను • గారుశికత్వమెల్ప లక్ష్మణుం
జక్కని రామచంద్రు సక • లేశ్వరుఁడంచు ప్ర... 101

చ. ధరణి నయోధ్యనేలుపతి • తండ్రియనుజ్ఞను తర్లి కానలో
ఖరుమొదలయిన రాక్షసుల • ఖండన చేయుచునున్న దొంగలిన్
ధరణిజ సీతనెత్తుకొని • తర్లెను రావణుఁ డంచుకోసమై
ధరవెదకంగ వచ్చితిమి • ధన్యుఁడురామ ప్ర... 102

ఉ. తమ్ముఁడ నేనులక్ష్మణుఁడ • దాసునిరీతి సేవఁజేయుచున్
మమ్ములనీవు నడ్గితివి • మావలగోత్రములన్ని లెస్సగా
నిమ్మహి నీవుయెవ్వడవు • యిష్టముతోడుత మొక్కి నిల్చియున్
నమ్మతినుండి సుగ్రీవుని • సాహసబంట ప్ర.. 103

ఉ. అంజనదేవి పుత్రుఁడను • యాప్తుఁడనీకును బంటునేను మీ
కంజదళాక్షిఁజూపెదను • గ్రక్కున రారిక ఋశ్యమూకమున్

మంజులవాణి సీతమము • మార్గము సేతునటంచుఁ బల్కఁగన్
రంజిలు రామలక్ష్మణుల • రక్షణఁ జేరి ప్ర... 104

ఉ. అందుల రామలక్ష్మణుల • నంపెను నెవ్వడటన్న మ్రొక్కియున్
ముందరనిల్చి మారుతియు • ముచ్చటగా మఱి తెల్పె నిక్కమున్
బొందెడ బాపి శయ్యమున • బోరఁగ లేకను ఋష్యమూకమున్
నందున జేరియుండు మిము • నాత్మదలంచి ప్ర... 105

ఉ. అంజని పుత్రుఁడంతట జని • యా రవి సూనున కన్ని దెల్పియున్
వంచన లేక తోడ్కొనియె • వచ్చెను యా హరిరాజ శేఖరున్
సంచిత పుణ్యమూర్తి గని • సగిలి మ్రొక్కెను రామచంద్రుకున్
మంచిది తమ్ము నీతని • మానము లేల ప్ర... 106

ఉ. వాలికి నీకు నిద్ధరణి • వాదము యే గతి వచ్చె నన్న నా
యాలిని లోన వేసుకొని • నన్నటు నెప్పుడు చంపవచ్చినన్
చాలక నాదు బల్మి యుని • చయ్యన నచ్చట డాగియుంటి నా
పాలిటి స్వామివైన రఘు • పట్టభిరామ ప్ర... 107

ఉ. మంచిది వాలిఁ జంపెదను • మర్కటనాథ యటంచు బల్కఁగన్
సంచితమైన సౌమిత్రులను • స్వామికిఁ జూపిన మోహ తాపముల్
మించియు మూర్ఛఁబోయి మఱి • మెల్లన తా దెప్పొంది లేచియు
న్నిమ్మక సేవ ... యింతనిదల్చి ప్ర... 108

ఉ. వాలిని నీవు యుద్ధమును • పాదము పెట్టుక పోరుచున్న నే
వాలిఁ సంహరించెదను • వచ్చెద వెంటను తర్లి పొమ్మనెన్
వాలిని బిల్వ రోషమున • వచ్చియు యుద్ధము సేయునప్పుడున్
వాలిని గూల్చె సూర్యసుతు • వైరము దీర్చె ప్ర... 109

ఉ. వాలిని జూచి తారయును • వాక్కున కరంబున మోముఁ గొంచు హా
వా ప్రతాప శాలి యని • వర్ణన సేయుచు నెల్లు తాళుమున్
జాలిగ ప్రేమ సూచినను • సారెకు సారెకుఁ గారవించి నీ
బా నిజా ... సుఁడు • బాయదు నిన్ను ప్ర... 110

ఉ. రాముని యాజ్ఞ చేత కపి • రాజ్యము తార విపుత్రకిచ్చి ...
క్షేమముతో తాం... యుండి • బ్రీతి మొనర్చు ... నుండి వేమఱన్

వేసవి వానకాలమును ♦ వెళ్ళగ రాముఁడు బిల్వనంపినన్
భూమిలోనున్న వానరులు ♦ భోరున మ్రోయ ప్ర.. 111

ఉ. వానరకోటి గొల్వఁగను ♦ వచ్చెను మా రవిపుత్త్రుఁడప్పుడున్
వానరులందఱుం గనియు ♦ వారి జనాధుఁడు సీతజూడ మా
వానరులంపి వేగమున ♦ వాలిసుతుల్ మొదలైన వానరుల్
వానరరాజు బంపె నిఁగు ♦ వానరులంత ప్ర... 112

చ. పడమర తూర్పునుత్తరము ♦ బంపగ పోయిరి వానరాధిపుల్
వడి తన చేతిముద్రికయు ♦ వాయుతనూజుని చేతికిచ్చియుం
దడయక బంపె రాఘవుఁడు ♦ దక్షిణమార్గము బట్టి పొమ్మనెన్
బుడమిలో జాడలన్వెదక ♦ బోయిరి వారు ప్ర... 113

ఉ. వచ్చి సముద్రతీరమున ♦ వానరులుం బవళించి రప్పుడున్
వచ్చె జటాయువాక్యములు ♦ జారఁగఁ జెప్పగ దుఃఖమందఁగా
వచ్చి జటాయువన్న మరి ♦ వారితో జెప్పెను సీతపోలికల్
నచ్చట లంకమార్గమును ♦ నప్పుడు జెప్పె ప్ర... 114

ఉ. ప్రొద్దున లేచి వానరులు ♦ బోయి సముద్రసమీప మంతయున్
దగ్గఱఁ జూచి యంగదుఁడు ♦ దాటఁగ లేనని చెప్పుచుండఁగా
వద్దను నాంజనేయుఁడును ♦ పర్వతమెక్కి మహోన్నతంబుగాఁ
బెద్దయుఁ బెంచి వాలమును ♦ భీకరమంద ప్ర... 115

ఉ. సావములోని బిట్టెగసి ♦ పావని దాటె సముద్రమప్పుడే
మానమునొంద రాఘవులు ♦ మార్గి మహాత్వమటంబు వేగమున్
బాముకలందుఁ జొచ్చియును ♦ పల్లవపాణిని సీతఁ గానకన్
లేదని నిశ్చయించియును ♦ లేకటు రాత్రి ప్ర... 116

ఉ. రావణుభోగమున్ సుఖము ♦ రాజ్యవిలాసము రూపురేఖయున్
భావజకేళిముచ్చటలు ♦ భామలు చేసెడి మంగళార్తులున్
భావములోన జూచియిక ♦ భాగ్యము లెల్లను బాసెవీనికిం
కావరమంది రాఘవుల ♦ కాంతను దెచ్చె ప్ర... 117

చ. తెల్లతెలవార వచ్చిన సు ♦ ధీరుఁడు మా హనుమంతుఁడప్పుడున్
కలవరమంది సీత నటు ♦ గానక రావణుఁ డంపెనేమొకో

తెలియదు నేమి సేతునని ◆ ధీరతచే వనమెల్లఁ జూడఁగా
నెలతను గాంచె నొక్క తెయు ◆ నేడ్చుచునుండె ప్ర... 118

ఉ. అన్నిటరూపు రేఖలును ◆ నందము చందము మోముకాంతియున్
నన్నియు నానవాలు మరి ◆ యక్కడ రాముఁడు చెప్పినట్లుగా
నున్నది యామె సీత యని ◆ యుబ్బుచు వృక్షము నెక్కియుండఁగా
గన్నులగప్ప రావణుఁడు ◆ గ్రక్కున వచ్చె ప్ర... 119

ఉ. వచ్చిన వాని యాటలును ◆ వారిజనాభుని దేవి మాటలున్
యచ్చట రాక్షసాధముఁడు ◆ నాశ యుదీరుట వెళ్ళిపోవుటల్
యిచ్చట సీత యేడ్పులును ◆ యింతులు కావలి యున్న చందమున్
ముచ్చటలన్ని జూచి మరి ◆ ముద్రిక నిచ్చె ప్ర... 120

ఉ. రాముని చేతి ముద్రికను ◆ రామకు నిచ్చి శుభంబు జెప్పియున్
భామ శిరస్సు రత్నమును ◆ భాసితుఁడై తగ దానుదీసుకన్
వేమరు నాజ్ఞ పుచ్చుకొని ◆ వేగమె నా వనమంతఁ గాల్పఁగా
దామసమంది రావణుఁడు ◆ దైత్యుని నంప ప్ర... 121

ఉ. వచ్చిన రాక్షసావళిని ◆ వాలమునన్ దెగటార్చి వేసినన్
నచ్చట మళ్ళి వచ్చినను ◆ యందఱిఁ గూల్చుచు నుండె నేడుకన్
వచ్చెఁ గుమారు డక్షయుఁడు ◆ వానిని జంపె ప్రతాపమూర్తియై
యచ్చట నింద్రజిత్తు మరి ◆ యప్పుడు వచ్చె ప్ర... 122

ఉ. వానరుఁ జూచి యందఱును ◆ వానిపయిన్ సకలాస్త్రజాలముల్
పూనుక వేసి యన్ని వృథఁ ◆ బోవుటఁ జూచి మహాద్భుతంబుగా
నానక బ్రహ్మ నాస్త్రమును ◆ నప్పుడు వేసఁ గట్టి వేసినన్
దానవరాజు బట్టుకొని ◆ తండ్రికిఁ జూపె ప్ర... 123

ఉ. ఏమిర యోరి వానరుఁడ ◆ యెక్కడ వస్తివి చెప్పుమన్న నే
భూమిజఁ జూడ వచ్చితిని ◆ పోమెద రా నినుఁ జూచి రావణా
తామసమంది రావణుఁడు ◆ దగ్రిత చేఁ దెగటార్చుమన్న యా
ప్రేమ విభీషణుండు విడి ◆ పించెను వేగ ప్ర... 124

ఉ. తోకను గాల్చిన న్నగసి ◆ ధూళిగ జేసెను మేడమేడలున్
ఓకను పట్టణంతయును ◆ వేగముగా దహానంబు జేసియున్

పాఱికట సీతఁజూచియును ♦ బాహుపరాక్రమశాలి యప్పుడే
పీకసముద్రమున్నెగసి ♦ వేగమెవచ్చె ప్ర... 125

ఉ. వచ్చిన వాయుపుత్రుఁగని ♦ వానరులున్నతి ప్రీతినొందనా
ముచ్చటలన్నియుందెలిసి ♦ ముందరగంతులు వేసుకొంచునున్
వచ్చివనంబుజొచ్చి పరి ♦ వారముతోడుత నంగదాదులున్
నచ్చటనిల్చి పండులను ♦ నక్కడదించు ప్ర... 126

ఉ. అంతకుముందు వానరులు ♦ యందఱువచ్చిరి సీతఁగానక
న్నంతట రామలక్ష్మణులు ♦ యాసతో నుండిరి వీరిరాకకు
న్నంతట వారిరమ్మనుచు ♦ నంపిరి మర్కటయోధవీరుల
న్నంతటవచ్చి వాయుసుతుఁ ♦ డంజలిచేసి ప్ర... 127

ఉ. సీతనుజూచివచ్చితిని ♦ శ్రీరఘునాయక లంకలోపలన్
ప్రీతిగ ముద్రికిచ్చితిని ♦ పేర్మిమత్తొరత్నము మళ్ళిదెచ్చితిన్
ఖ్యాతిగ మిమ్ముదల్చుచును ♦ కంజదళాక్షియునుండె నక్కడన్
నాతరి లంకగాల్చిమరి ♦ యంతటవచ్చె ప్ర... 128

ఉ. వచ్చిసముద్రతీరమున ♦ వానరులున్ రఘురామునాజ్ఞచే
నచ్చటదెచ్చి పర్వతము ♦ లన్నియు నీలునిచేతికిచ్చిన
న్నచ్చట కట్టగట్టిమరి ♦ యద్భుత విక్రమశాలివేడుకన్
ముచ్చటవానరాధిపులు ♦ మూకలుదాటి ప్ర... 129

ఉ. అంతవిభీషణుండు తన ♦ యన్నకుచెప్పెను రామునీతను
న్నింతటనిచ్చినన్ బ్రతుకు ♦ యిష్టజనంబులతోడనన్నదా
నంతటతన్నె తమ్ముడివి ♦ యప్పుడులంకయు వెళ్ళగొట్టిన
న్నంతటరాముచేరె కృప ♦ యప్పుడుబుట్టె ప్ర... 130

ఉ. తమ్మవిభీషణాయనుచు ♦ రాఘవులుఁన్ దయచేసినప్పుడున్
యిమ్మహిలంక పటమున ♦ కిప్పుడు చేసెదపట్టభద్రుగన్
తమ్ములలోననీవు నొక ♦ తమ్ముడవంచును గారవించియున్
పొమ్మనెలంక ముట్టడికి ♦ పోయిరివేగ ప్ర... 131

ఉ. ఉత్తరగోపురంబునకు ♦ నొప్పుగఁ బోయెను దానవేంద్రుఁడున్
నత రిబట్టుభద్రములు ♦ మూకసమంతయుఁ గప్పెభానుసిన్

సత్తువఁగానలేక వాటి ♦ స్వామిమనస్సున చిన్నబోయినన్
హాత్తుఁడు రావణుఁడనుచు ♦ మర్మముఁజెప్పె ప్ర... 132

ఉ. చూడువిభీషణా యనుచు ♦ సుస్థిరుఁడై రఘురాముఁడప్పుడున్
వేడుకబాణమొక్కటియు ♦ వేసిరి దానవనేకయస్త్రముల్
కూడియుఛత్రముల్ దునిసి ♦ కుంభినిగూలినఁజూచి రావణున్
లేదిక రామచంద్రు సరి ♦ లేడనితల్లె ప్ర... 133

ఉ. రావణుతోడ నంగదుఁడు ♦ రాముని సీతయునిచ్చి లంకయున్
కావగ నేలుకొమ్మనిన ♦ గావరమందియు రావణుండు తా
భావములోన నంగదుని ♦ పంపెదనంచుఁ దలంపవానికిం
జావును నిశ్చయంబనుచు ♦ చయ్యనవచ్చె ప్ర... 134

ఉ. అండజయాన మండోదరి ♦ యాస్తముఁగాదిక సీతనిమ్మనె
న్నిండుచు రావణాసురుఁడు ♦ మానిని జూచటులేచిపొమ్మనె
న్డఁడధరుండు నాయెదుట ♦ దాళగలేడన రాముఁడెంతయు
న్పొండనెరాక్షసాధములు ♦ బోయిరిపోర ప్ర... 135

ఉ. వచ్చిన రాక్షసవళిని ♦ వాలమునం దెగటార్చు చుండన
న్వచ్చిరనేక రాక్షసులు ♦ వచ్చినవారలనంతగూల్చుచు
న్వచ్చిరి వాలపూలమున ♦ వారినిబట్టియు నేలగొట్టియు
న్నచ్చటరాక్షసేశ్వరుఁడు ♦ యప్పుడువచ్చె ప్ర... 136

ఉ. రావణుఁడప్పుడున్ కపుల ♦ రాముఁడుఁజూడఁగఁ బారఁదోలుచున్
రావణు రాకఁజూచిమది ♦ రంజిలుచున్నెడ నావిభీషణున్
రావణుమీఁద తాగవయ ♦ రాయిడిగానపుడేసియార్చుచుం
శయ్యనలరిపులనెల్ల మర్దించియలసినావు వైరి... 77
భువనములు కుక్షిలోఁ బూని రక్షించి తాభువనంబులో నిక్కముగ జరిం
తు, పరమాణురూపవిభ్రాజమానుఁడనయ్యు తామేటిరూపంబుదాల్పనేర్పు
నసమవైరాగ్యమానసుఁడనయ్యు వినోదగతితోనమందరాగముధరింతు
నతినిర్భరాత్ముఁడనై వెలింగియు తాననంతరూపంబు ధరింతునెప్పు
డనుమలోకోపకారార్థ మవతరించి, మించితాక్రియలొనరించి మిగులఁ
వెలఁగు, కూర్మనాయకనన్నేలు కొనఁగదయ్య వైరి ... 78
అతితిగ్మరుచి మండలాక్షియుగ్మచ్ఛాయ వలయాద్రిదావాగ్నివలె
వెలుఁగ, రిక్కంపతనురుహ శ్రేణిగాడిదయ ఖండాళిసూచ్యగ్రముక్తాం

[illegible]గ, [illegible] ఘుర్ఘురధ్వని [illegible] [illegible]
[illegible]చన్ప, వనమట్టవలచిరుక్కు [illegible] ధన్యులమునా [illegible]
[illegible], [illegible] [illegible], [illegible]
[illegible]నమునులగ్న, [illegible] గతిదంష్ట్రి [illegible] వై రి...౭౯

నతిజేతు [illegible] నాసికానిన్నృత [illegible] వైలాగ
[illegible] [illegible] ధీగమ్యాదయు [illegible]
[illegible] [illegible] జేత్ర [illegible]
[illegible] [illegible] సాగరపూర [illegible]
[illegible] [illegible], [illegible] [illegible]న,
[illegible] పరితృప్త భూత [illegible] వై రి... ౮౦

దేవతా [illegible] దీర్ఘ [illegible] జనక [illegible] [illegible]బుట్టి
[illegible] [illegible] పుండరీక [illegible] కింశుకదండంబు కేలబట్టి
[illegible] వచ్చ [illegible] మధ్యస్థలంబున [illegible]
[illegible] యద్విజవర్ణి వై పాదకట్టి బాలార్క [illegible] [illegible]
ధర [illegible] పాదములబట్టి, మరి [illegible] బలిమట్టినట్టి
[illegible] మనస్వి [illegible] వై రి... ౮౧

[illegible] [illegible] [illegible] [illegible]
చిర [illegible] [illegible] సాధుపుగా [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] నుకీలాల ధారాసరిత్తుల [illegible] [illegible], [illegible]
[illegible] [illegible], [illegible] [illegible], భా
[illegible] [illegible] వై రి... ౮౨

[illegible] [illegible] [illegible] [illegible]
సకల [illegible] సంగతిదింపొంది [illegible] [illegible] నొంది
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] సంభద [illegible] [illegible] సంశుద్ధినొంది
[illegible] కౌసల్యగర్భ, [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] వై రి... ౮౩

ఫణిరాజశయ్యపైఁ బవ్వళించెదు నీవు పండితి కౌసల్యపక్కలోన
బ్రహ్మాండగోళముల్ బ్రాకి యాడెదు నీవు గఱ్ఱె బ్రాకితివి దశరథునియింట
బహువేదశాస్త్రపరిభావుండవౌ నీవు సవ్యక్తవాక్యములాడినావు
సకలచరాచర సంచారివగు నీవు మహినప్పటడుగుల మనలినావు
తల్లిభాగ్యమునవో తండ్రి తపముగతియో, పురజనంబుల తొల్లిఁటిపుణ్య
మునవో, భూపవిత్రంబునవో యిట్లు బుట్టితీవు వైరి... 84

చిఱుతకూకటిఘటించిన రాపరేకముత్యములు నెన్నొసటిపై మునుకు
చుండ, నిద్దంపుచెవుల జెందిన పెద్దమగరాల కుద్దికాయులజత ముద్దుగులు
క, పులిగోరునాటిన బలువద్మరాగంబుహారము కుక్కనతళుక్కను మెఱయ
కంకణధ్వని మొలఘంటలరొదయు కింకిణీరావములును నేకీభవింప
భరతలక్ష్మణశత్రుఘ్న బాలకేళి, దనరుచునుగన్న తలిదండ్రులకు సౌఖ్య,
చిన్నిరామన్న నన్ను రక్షింపుమన్న వైరి... 85

రత్నకీలితతనుత్రాణంబు ధరియించి కస్తూరికాతిలకంబు దిద్ది
బాణాసనసబాణతూణీరములఁ దాల్చి యందంపుజాభరా గంధమలది
మొసలివానెరబారు మొలఁజక్కఁగాఁ జెక్కి కలికిబంగరురంగు కాశఁగట్టి
భీకరంబుగ గండపెండేరములు బూనినవరత్నమయ భూషణములు దాల్చి
వీరశృంగారరసములు వెలయ నీవు। కౌశికునితోడ జనుట తాటకవధంబు।
సలుపజూచకిఁ బెళ్ళ్యాశఁ దలఁచియొకద వైరి... 86

శిలడాసి యప్పుడే చికురభావమువోవె పదపద్మ కలితపల్లవములనఁగ
నడుగిడునప్పుడే నూతనంబేర్పడె నకతారగతినిశానాథుఁడనఁగ
నంజవేయుకుచద్వయముఁ గనుపట్టెను రతియు క్తశోక దంపతులనఁదగి
గలయగుమ్మను వేళ గాంతయయ్యెననూజ పౌసగనల్లు నిజూచు నుర్వియనగ
సంతగౌతమసతియు హల్యయగుచు। నతిథిపకాకర్యములు లత్పె నటల్వ
దంఘ్రి। రజమును తిసేయఁ దరమె శ్రీరామచంద్ర వైరి... 87

జనకరాజస్యసంసత్తధ్యమునుండి గొబ్బున లేచివే నిబ్బరముగ
మణి సత్కంకణ మంజుధ్వనులచేత రాజన్యమనములు రగులఁజేసి
సామిలంబుగ కంఠసనములుఁదాలిచి యీశ్వరచాపంబునెత్తి హాస్తె
హాస్తాగ్రమునబిస మవలీలఁగోనులీలకొని నారిదివియ ఫెళ్లునువిరిగె

విఱిగె రాఘవ తద్ధ్వని దరులుగిరులు। విఱిగె నృపతులమనసులు విఱిగె రిపుల
నడుము ఫెళ్లున నీభుజౌన్నత్యగిరిశు వైరి... 88

కనకశిలాక శృంగారతరంగంబు రాజమరాళి సామ్రాజ్యలక్ష్మి
మదనబాణము నవమాలికమాణిక్య వల్లరీచంచలా వల్లిచంద్ర
కళధగద్ధగిత నక్షత్రింబు నవరత్న మంజరీకందర్ప మదగజంబు
లావణ్యసరసివిలాస పేటిక మనోజవనవాటిక ఘనసారఘుటిక
జాతిరూపవనమేత భూజాతజనక। జాతదృగ్జాతనవనవజాతసీతఁ। బరిణ
యంబగు నీమూర్తిఁ బ్రస్తుతింతు వైరి... 89

కల్యాణవేదిక కౌతుకంబులఁ దాల్చి యందంపుమైగంధమలఁది పేర్మిను
తెఱవైచి బాసవాల్తెఱవలు దీపింప లోలోనఁజూచు మేల్జూపుసొగసు
తోరంపుముత్యాలు దోసిళ్లగీలించి తలఁబ్రాలుఁబోయు బిత్తరపుకోపు
మంగళసూత్రసంబంధ వేళాన్యోన్యస్యపులకిత స్విన్నాంగముల మెఱుంగు
చెట్టపట్టులతో నలసీతనీవు। గురువులకు వందనము సేయు కూర్మిభక్తి।
రంగుమీఱంగ మిథిలాపురంబునందుఁ। జూచుపుణ్యాత్ము లెన్నోము నోచి
నారొ। భద్రయుతకీర్తి శ్రీరామభద్రమూర్తి వైరి... 90

తమ్ములు నీవునందమ్ములతోఁ బెడ్లికొడుకులై సతులతోఁగూడి చనుచు
పరశురాముని భంగపఱచి యయోధ్యాపురంబు వైభవము మీఱఁగఁ జేరి
కోరికల్మీఱఁగా కొన్నాళ్లు వసియింప దశరథేశుఁడు మీకు ధర్మనియతి
యువరాజ్యపట్టణోద్యోగంబుఁ గావింప కడుఁజూడఁజాలక కైకమిమ్ము
సకలలోకైకనిందకుఁ జడియక కటకట। యడవులకు సాగుమనఁగ నోరాడె
నెట్లు! కైకొనగ నేల నీదు సంకల్పమిట్లు వైరి... 91

అంటినఁగందెడు నడుగుఁదమ్ములతోడ నడవిజానకి యెట్లు నడచెనయ్య
పుడమిరేలుట మాని జడదారులగు మిమ్ము తల్లిగన్గొని యెట్లు తాళెనయ్య
యనుగుఁదమ్ముఁడు సుమిత్రాత్మజుం డొక్కఁడెట్టు మిమ్ముఁ గొల్చె వెతమాని మె
లఁగెనయ్య, నీదు పావలు రాజ్యనేతలుగాఁగ గొల్చె భరతుఁడెక్కుడెంత
భక్తుఁడయ్య, చిత్రకూటాద్రి కడుతప్పుఁ జేసినట్టి! చెడుగుకాకము మఱ
ల రక్షించినావు। రామ నీ వెంత కరుణాంబురాశివయ్య వైరి... 92

దండకారణ్యదైత్యావళిఁబరిమార్చి సావరాధువిరాధు రూపుమాపి
మునుపే జుప్పనాతిని విరూపినిజేసి ఖరకృత్యుఖరదైత్యుఁ గండగించి
మాయాకృతినీచుని మారీచుఁబరిమార్చి దుర్మాత్రదాంభికుని కబంధునివధించి
తతవక్రశిలమాల్తాళముల్ ఖండించి వాలిమహాశాలిఁ గూలనేసి
తోడఁ సుగ్రీవహనుమదాదులనుఁ గూడి। వనధిగర్వమడంచి రావణుని
ద్రుంచి। ఘనవిజయమొందు వీరరాఘవుఁడవీవు వైరి... 93

శాశ్వతంబుగ విభీషణునికిలంక నిశ్చలత్వపనొసఁగుటఁ దలఁచుకొన్న
చెఱఁబడ్డసురసిద్ధగరుడగంధర్వకాంతల రక్షింపుటఁ దలఁచుకొన్న
నిఖిలలోకంబులు నిష్కంటకములుగా నొనరఁగోరిచినవింతఁదలఁచుకొన్న
కొలచినవారికిఁ గొంగు బంగారమైనగు కోర్కెలిచ్చుటఁ దలఁచుకొన్న
ముదముఁగానిధనాసుర మద్దరాలిఁ। బరమపావనిపినరాని పలుకులాని
యగ్నిచొరఁజేయుటకె మాయ సంకల్పమై వైరి... 94

అభినవాయోధ్యాపురాంతఃపురమునందు మిసిమి బంగరురంగుమేడ
లోన, జిగిబిగుమేల్ రతనాల సింహాసనమునందు వామాంకమున సీత
పేర్మిమగుటక, హనుమంతుఁ డగ్రంబునందు భక్తిఁ జెలంగ ఛత్త్రంబు వె
నుక లక్ష్మణుఁడుఁబట్ట, భరతశత్రుఘ్నులు పార్శ్వస్థులై వివవాయువ్యాత
టి జాంబవద్విభీష, ణేనజాంగదముఖులు పెంపెసగమధ్య। సింజలగుమా
రుచిమీఱు నిన్ను గాఁచు। రమ్యగుణధాముపట్టాభిరాముఁగొల్తు వైరి 95

మానితమూర్తియై మహిమచే జెన్నొంది కామపాలాభిఖ్యగరిమఁ జెంది
పంకజాతంబులఁ బగిమాన్చు కళమించి సురిభకుంకరగతి నధికమించి
శుభకరధవళాంగశోభచేఁ దనరారి రేవతి రమాణాంకశీలిమీఱి
సద్భద్రపత్రికస్తిచేఁ జెన్నొంది ఘనతరరామాకృతిని జెలంగి
చందురుఁడ భూజనాహ్లాద సరసిమీఱు। నిన్నుఁగొనియాడఁ దరమావా
జ్ఞైతకైన। నతలసంకర్షణస్వరూపాభిరాము వైరి... 96

నీమహామహిమవర్ణింపఁ గాఁదరమా నెఘశేషునకైన నవాక్పతికైన స
కలలోకంబులు జనకంబునొందింప రక్షింప శిక్షింప రాజీవ
యాఖిలజగత్కంటకాకృతి నుగ్రలౌ త్రిపురరాక్షసుల మర్దించుకొఱకు
తద్విభూసికరవత్రితంబులు భంగించి దుష్టులశిక్షయు శిష్టరక్షఁ

జేయఁగాబుద్ధమూర్తి ప్రసిద్ధిఁగన్న। యతులకారుణ్యమూర్తి నిన్నభిను
తింతు। నీపదంబులపై భక్తి నిలువఁజేయు వైరి .. 97

అయ్యారెనెమ్మోము నొయ్యారమోహభలీనీలు వీనుంబు ముక్కు చక్క
దనము, ఔరౌరకై జామోరయుల్లాడ్చునుద్ధతి సేబాసురోమ్ముల్లోతిగి బెడంగు
అన్నన్న చిత్రకరాంఘ్రిధారాగతి వావావా సుందర బాహులీల
ఆహాసమస్తశుభావర్తవిస్ఫూర్తి బాపురే పులమౌ పీపుకోపు
యనును సకలజనుల్ చోద్యమంది పొగడ। ఘనతరాశ్వంబుపై నెక్కి
కలికిమూర్తి। వగుమపాశ్చాత్యవరులను పడ చెదీవు వైరి... 98

దేవకీసతి వసుదేవనందనుఁడవై నంద యశోదలానందమొంద
సమదాత్మపూతనా శకటతృణావర్త ధేనుక ముష్టికాదులఁదునిమి
గొల్లచేడుల వల్వలుల్లంబుఁ బహరించు మామకంసునిదునించి మధురనలరి
రుక్మిణీముఖ్యసరోజేక్షణలఁగూడి ద్వారక సేయించి ధర్మసరణి
పాండవులఁ గాచి కౌరవబలమునడఁచి। భక్తరక్షణశిక్షచేఁ బ్రబలినట్టి।
కృష్ణగోవింద మాధవ కేశవహరి వైరి ... 99

మాణిక్యపీఠికా మధ్యపద్మస్థితు రవికోటితేజోవిరాజమాను
కందర్పశతకోటి సుందరాకారుని శంఖచక్రగదాసి శార్ఙ్గధరుని
శ్రీభూమియువతిసంశోభి పార్శ్వద్వయు నంచిత పుండరీకాయతాక్షు
శ్రీవత్స కౌస్తుభ శ్రీహారయుతవక్షు కటిలసత్కాంతి కనకచేలు
మకుటకుండలకేయూరమహితకంకణ। రాంగుళీయకముఖ్య భూషాంగువి
శ్వ। వలయు నారాయణాస్వామి నిన్నుఁగొల్తు వైరి 100

తిరుమల పెద్దింటిఘీర సంపత్కుమారార్య సద్వేంకటాచార్య శిష్యు
సురచిరాపస్తంబ సూత్రమౌద్గల్యసగోత్రు గోగులపాటికులజగౌర
మాంబికాశ్రితబుచ్చనామాత్యవరపుత్రకూర్మదాసాఖ్యునన్ గూర్మినీకు
చరణదాస్యమొసంగి సంతరించితిభళీ యేరచించినయట్టి యీశతకము
వినిఁ జదవిన వ్రాసిన వివిధజను। కాయురారోగ్యమైశ్వర్య మతిశు
భంబు। కరుణదయచేసి పాలింపు కమలనాభ వైరిహరరంహ సింహాద్రి
నారసింహ. 101

సంపూర్ణము.

శ్రీరస్తు.

జగన్నాయకశతకము.

మ. శ్రితభక్తావనచాతురీపరిచర ♦ శ్రీనాయకా కౌస్తుభ
ద్యుతిసందీపితవక్ష మాంజన సం ♦ దోహాఖిలాభీష్టదా
యతులోదారచరిత్ర నీలఘనదే ♦ హా దీనసంరక్షకా
దితిజారిప్రవరార్చితాంఘ్రియుగళా ♦ దేవా జగన్నాయకా. 1

మ. అనుకూలంబుగ డాయవచ్చి ప్రియముం ♦ డై నట్టి నాఁడాదరం
బునఁ జేపట్టిన నెట్టిహీనుఁ డయినం ♦ బూజార్హుఁడై యుండు నె
ట్లన హేరంబునకుం బ్రియంబయి తదీ ♦ యశ్రీపదాబ్జంబు నొం
దిన దూర్వంబును దాల్పరే శిరమునం ♦ దేవా జగన్నాయకా. 2

మ. జననాథుండు నిరంతరంబును సదా ♦ చారానుకూల ప్రవ
ర్తనుఁడై నం దదధీనమైన ప్రజలు ♦ సత్పుణ్యశీలంబె నూ
ల్కొను నెట్లన్న సమస్తమైన ప్రజలున్ ♦ రుక్మాంగదుం జేలు మే
దిని నేకాదశిసుస్థియు న్నిలువదే ♦ దేవా... 3

మ. పుడమిం దుర్దశ చెందుకాలమునకుం ♦ బుట్టు న్విధిప్రేరణం
జెడుబుద్ధుల్ మహి నెల్లవారికిఁ బరి ♦ క్షిద్భూవిభుం డక్కలి
న్విడలంగొట్టినవాఁడు కాఁడె పుల ♦ న్వేటాడుచు న్మౌనికి
న్మృడఁ జుట్టఁడె మహోగ్రసర్పశవముం ♦ దేవా... 4

మ. పలునంగూర్చినమాటకై పొసఁగఁ జె ♦ ప్పం బోయిన న్బెద్ద పె
ద్దలకైనం జెడుగౌరవంబు విరటా ♦ స్థానంబునం దచ్యుతా
దులతోడం గురురాజుఁ గూర్చి కడునీ ♦ తుల్ గొన్ని రాముండు మున్
దెలుపన్ గౌరవమేమినిల్చె నకటం ♦ దేవా... 5

మ. అలలేకుండఁగఁ బంచభక్ష్యపరమా ♦ న్నాదుల్ దగం బెట్టిన
న్మతి దుష్టాత్ములయాత్మ నైజకుటిలో ♦ న్మాదంబు వోనేర దే

కరణిం బెల్లపునీట దోహదములం • గావించిన న్వేములం
దిరమై పుట్టినయట్టిచేఁ దణఁగునే • దేవా... 6

మ. హీనుం డెంతప్రయాసపుంబనులు తా నెం • తానతోఁ జేసినం
దానం బుట్టినమేలు పైలోకికిం • దక్కుండుటది న్వాఁడు క
ష్టానంబొందు నిజంబు చీమగమి పుట్టల్ • పెట్టఁ బన్నగా
ధీనం బౌ టిదిసాక్షి కాదె తెలియం • దేవా... 7

మ. గరళజ్వాలనుబోలి దుర్జనువివా • క్యం బెప్పుడున్ ఘాత కా
కరమైయుండును గాని మేలొకరికిం • గానేరదెట్లన్న ని
ద్ధర నేవంకను బుల్గుగూసిన భయో • త్పాతం బగుంగాక సు
స్థితలాభోదయ మెందునైనఁ గలదే • దేవా... 8

మ. సకలానందము భద్రమౌ న్సుకృతము • న్సంధించు సత్సంప్రదా
యకుఁ డీవాక్యము నాలుకన్ దొడఁగినన్ • వ్యర్థంబు గాదా శకుం
తకులీనుల్ గరుడాలవంతు లిలఁ • గృష్ణా యంచు సర్వార్థసి
ద్ధికి మూలం బగుపల్కు పల్కఁ బగిదిన్ • దేవా... 9

మ. సుకృతజ్ఞుం డగువాని పెంపుఁగని తుచ్ఛుండొక్కఁ డాత్మ న్సహిం
పక కీర్తించిన వెల్తిఁగాదు సరసుల్ • మన్నింతు రెట్లన్నఁ గు
క్కుట నేవేళను వ్యాఘ్రమైన ఘృతముం • గాదందురే తత్ప్రసి
ద్ధి కనూనం బగుహవ్యకర్మము నకుం • దేవా... 10

మ. సకలామోదక దానధర్మకలనా • సక్తిన్ యథాశక్తి న
ర్థికి నీఁజాలని లోభివానికడఁ బ్రీ • తిన్విత్త మున్న న్నిర
ర్థక మెన్న న్పనిలేదు గొప్పలయి నే • త్రంబుల్ దగం గుడ్డివా
నికి నెమ్మోమున నుండినట్టుల యగుం • దేవా... 11

మ. అనఘాత్ముం డయినట్టియుత్తముఁ డవీర్యస్ఫూర్తిచే దుష్కులం
బున జన్మించిననైన వాఁడు జనసం • పూజార్హతం బొల్చు ని
చ్చన గింజాయువనంబులోఁ దులసిబీ • జంబుల్ దగన్మొల్చిన తె
త్తిన సమ్మానసుల కేమిమోస మొదవున్ • దేవా... 12

శా. హాలాయంబుగ మంచికార్యమున కేవాఁడున్ గృతారంభుఁడై
యాలస్యం బొనరించినన్ బొసఁగ దా • యత్నంబు మున్నుక్కుచం

దాలన్ సుళ్లమొఱంచి జాగయిననిం • ద్రవ్యమ్ముఁ జేపాలయము
ద్వేలపిత్రిఁ బ్రతిష్ఠ సేయఁ గలిగెన్ • దేవా... 13

మ. సారథి స్సర్వజనప్రియత్వమునఁ • గూర్చు న్వాక్ప్రభుత్వంబుని
ష్ఠురవాక్యంబుల నప్రియత్వము ఘటిం • చున్ గాననే వేళలన్
బరుషాలాపము లొప్ప వెట్లనిన నీ • పక్షంబులన్ గోకిలల్
తిరమై కాకములున్ నిదర్శనములన్ • దేవా... 14

మ. అరయన్ దైవము దప్పఁ జూచునెడ ధర్మా • ర్థానుకూలోక్తు లెం
దఱు బోధించిన వీనులం జొరవు తథ్యం • బెన్న శ్రీకృష్ణుఁడున్
గురువృద్ధున్ బలిమూలియుం బదరియుం • గోపించియుం జెల్వన
ద్రిర ! మరొక్కధనుఁడేమి తావిరియమున్ • దేవా... 15

శా. దైవం బొక్కెక తప్పఁ జేసినపనిం • దానెంత వాఁడున్ నిజ
ప్రావీణ్యంబునఁ జక్క బెట్టుకొననే • రంభామనందోల్లి గాం
డీవం బెక్కిడి నిల్చియుక్క నరుఁ • డర్థిన్ ఖాండవం బేర్చుచో
దేవేంద్రుం డట నేమి చేయఁ గలిగెన్ • దేవా .. 16

శా. సామంతుల్వలి పెట్టలేరుగద రేయిం • జూడన్ దటీ యూంగనల్
గామోత్కంఠత నెందఱిన్ వలచి డాం • కల్ దూఱినం జంద్రునిన్
జేరియుం గూరి నభావు నెప్పటివలెం • బెండ్లాముగా నేలఁగా
ధీమంతుల్ వెలిపెట్టిరే సురగురున్ • దేవా... 17

మ. ధనికుల్ దాతలునైన యట్టి ఘనులం • దానెందఱిం గొల్చినం
దనపాత్రంబున కెక్కుడేల కలుగుం • ద్రవ్యంబు తాఁ గొంచు వ
చ్చినభాండంబునఁ బట్టినంత జలమే • చేకూరుఁగా కబ్ధి హా
ద్ధి వేయుంచిన నైన లావుగలదే • దేవా... 18

మ. అనుకూలంబుగ నర్థికోటులకు • నిష్టార్థంబు లీడేర్చు సి
ద్ధనుఁడే నిన్నె ఉదాత యట్లనఁ బాం • ధశ్రేణికిన్ గ్రీష్మశే
ఖను లీలందగఁ దీర్చదే చలమనీ • వృక్షశాఖోన్నతిన్ సాఁగిం
చినకాలంబున నైన నిర్మలగతిన్ • దేవా... 19

శా. దారిద్ర్యాధిక్యము గల్గుచోటికిఁ దనంతం • దాశదేరున్ మతిన్
దారిద్ర్యం బెచ్చటనున్న నైననిడిత • ధ్యంబెన్న వీడిచ్చటా

భవ్యాంభః పరిపూర్ణమై మెఱయున • ప్పాథోనిధిం జేరదే
దివ్యంబైన నదీజలంబఖిలమున్ • దేవా... 20

మ. ప్రభువుల్ సర్వజనానుకూలు రొకనేరం • బెంచి వంచించినన్
బ్రభయొక్కింతయు వెల్తిగాదతనికిం • భావింపఁగేదంగి న
య్యభవుండల్గి తిరస్కరించె నని యెం • దైనం బుధశ్రేణిత
ద్విభవంబున్ గొనియాడకుండునె మహిన్ • దేవా... 21

మ. తనపెంపంతయుఁ దూలిచిక్కినయెడన్ • దానెంత వెంటాడినన్
మునుమన్నించును నున్నపాణిసఖుఁడు న్నొక్క • మెత్తనూడండాసు
స్తనపాళిన్వరిదండ లుంచుప్రియుఁడున్ దద్గౌరవంబేది యుం
డినవెన్కన్ మొగమెత్తి చూడనిగతిన్ దేవా... 22

శా. సంపత్సారము తప్పియున్నయెడలన్ • సన్మిత్రులున్ శత్రులై
ముంపంజూతురు దుఃఖవార్ధి నయయం • బున్ దమ్మికింగాంతి సం
ధింపంజూచుదినేశుఁడున్ గొలనిలో • నీరింకుచో నార్తి సం
ధింపంజూడక యున్నె యెన్నిగతులం • దేవా... 23

మ. ధరసత్యోత్తమ దానశీలుఁడగు దా • తంబట్టి పీడించుచుం
దురు గాకెందును లోభులం దలఁప • రర్థుల్ నిక్కమెట్లన్న వే
మఱువన్నల్ మఱిపాలుచేపు పొదుగున్ • మర్దించుగాకెంచునే
స్థిరమైయుండు నజాగళస్తనములం • దేవా... 24

మ. ప్రకటజ్ఞానములేక పైమెఱుఁగులుం • బాటించి వర్తించుడాం
బికులన్మెచ్చి నుతింప రార్యజను లుర్విన్ • ముచ్చబంగార మొం
త కనద్ధాళధళిన్ దనర్చినఁ గిరాతవ్రాతమున్ బోలెరా
ద్రికమై నాదలఁ దాల్తురే సరసులుం • దేవా... 25

మ. సరసుల్ గాక మహానుభావుల విశేషజ్ఞాన తాత్పర్యమున్
బరితోపించియుఁ గానలేరు కుమతుల్ • పండెండు మేల్వన్నెబం
గరు గీటుంచియు నైనవన్నెఁ దెలియుంగా • నేర్తురే గూఢిగా
స్థిరతిన్నాడె మెఱుంగకుండు శబరుల్ • దేవా... 26

మ. ఇరవొందన్ సుగుణంబు గల్గిన నగుం డెచ్చోట జన్మించినన్
సరసుల్ మెచ్చఁ బరోపకారపరుఁడై • సభ్యుండగున్ గాలిమే

పరీక్షంబునఁ బుట్టినట్టిమణి ల • భ్యంబై ధరిత్రిం దగన్
స్థిరవృత్తిన్ గడుపూజ్యమైన కరణిన్ • దేవా... 27

మ. ధరణిం బొందఁగరాని వస్తువునకై • తా నెంత యత్నించిన
న్బొరయం జాలఁడు దానఁ గల్గుఫలమే • పూర్తి న్బ్రవర్తించినన్
వరమండై మునురామచంద్రుఁడు విమా • నంబుల్ గటాక్షించిన
న్థిరమైయుండెనె యువ్విభీషణుకడన్ • దేవా... 28

మ. ఘనుల న్వంచనచేయఁగాఁ దలఁచి దు • ర్గర్వంబునం జేయఁబూ
నిన నేకార్యములు న్ఫలింబిడక హా • నిం దెచ్చు నెట్లన్న న
య్యనఘుండైన మహేశుఁ గాదని మహా • యజ్ఞంబుఁ గావింపఁ బూ
నినచో దక్షున కేమి మేలు కలిగెన్ • దేవా... 29

మ. భయభక్తుల్ చెడి పెద్దలం బరిభవింపం • బోయె నేనిం గుల
క్షయమౌ నెట్లన మున్ను సాంబునకు నో • షావేశముం బన్ని ని
ర్భయులై యాదవు లాముసీంద్రుని హసిం • పం గాదె శ్రీచక్రపా
ణియుతం బైనతదన్వయంబు మడిసెన్ • దేవా... 30

మ. పరికింపంగ ధనంబు మధ్యమున సం • ప్రాప్తించెనే నెవ్వఁడే
న్మఱచుం బూర్వుల ద్రోహులం గలసి ము • న్మైత్రిం దపోభూముల
న్సరిగా విద్యల నభ్యసించు ద్రుపద • త్వాత్మజాని యూద్రోహుమై
త్రిరహో నార్జ్యపదస్థుఁడై మఱచెఁడే • దేవా... 31

మ. అనుకూలంబుగ నెక్కుడౌ పరిచయం • బై యుండెనా యెంతవా
రిని నిర్లక్ష్యము చేయుచుందురు ధరి • త్రిం గొందఱెట్లన్నను
న్మును విద్యాభ్యసనంబు సేయునెడ సం • మోహంబు పంథిల్ల నొం
దినపాంచాలురి చుల్కనైనకరణిన్ • దేవా... 32

మ. నెర రంతంతకు హెచ్చియుండ సుజన • స్నేహంబు నానాఁటికిం
గొనసాగుం గుజనప్రియుంబువలె సం • కోచంబు కానేర దె
ట్లన నారోగ్యముఁ గూర్చునట్టి యుపరా • హ్ణార్కాతపచ్ఛాయ మే
దిని నంతంతకు వృద్ధిఁ బొందుకరణిన్ • దేవా... 33

మ. అలరు న్వంశమునందు నొక్కరుఁడు వి • ద్యాపౌరుషజ్ఞానకీ
ర్తులదీపించుచు నున్నవాని వలనం • దోడ్తోడ నవ్వంశము

న్వాలయుం దివ్యసుగంధపుష్పకలితోద్యానంబు మున్నందు నెం
దెలివిం బొందు మహోదయం బగు కరణిన్ • దేవా... 34

మ. బలముం జేవయుఁ గీర్తి పౌరుషములుం • బ్రాపించి యున్నట్టి స
త్కులమం దొక్కఁడు దుర్నయుండయినఁ ద • ద్దోషంబునం జేసి త
త్కుల మెల్లం జెడు నట్లనన్ గురుకుల • క్షోభంబు సంధిల్లదే
తెలియ న్మున్నొకధార్తరాష్ట్రువలనన్ • దేవా... 35

మ. మనుజుం డెంతటి వెంబడిం దిరిగినం • బ్రాప్తానుసారక్రమం
బున సిద్ధించును గాని యొక్కఁడు ఫలం • బుల్ గోరినం జెంద వ
ట్లనఁగా శూలికి హారమై హరికి బా • న్పై యున్న శేషాహి కే
దినము న్వాయువు మేత యయ్యెను గదా • దేవా 36

మ. కలలోనైనను సద్గుణగ్రహణముం • గావించుటే కాని త
ప్పులు వట్టంగఁ దలంప రెయ్యెడలనుం • బుణ్యాత్ము లెట్లన్నఁ గుం
డలలో నీళ్లను బాలునుం గలిపి పె • ట్టన్నీళ్లు వర్జించి మే
త్తలివిం బాలు గ్రహించు హంసలగతిన్ • దేవా... 37

మ. నరసాగ్రేసరుఁ డైనవాని సహవాసం బబ్బినం బీనవా
డరయన్మూర్ఖుననైనఁ గొంత సుగుణం • బబ్బ న్నివేశించి భా
స్వరతం జందనపాదపంబు సహవాసం బబ్బ వేవములం
దిరమై యుంచుక తావి చెందు కరణిన్ • దేవా 38

మ. అతిశాంతాత్ముఁడు నన్నదాననిరతుం • డైనట్టి వాఁ డెంత దు
ష్కృతముం జేసిన దూఱు నొందఁడు గురు • స్త్రీసంగతియు న్గ్రహిణీ
పతి లేశంబును దూఱు నొందడు గదా • భాస్వత్కళాదానసం
స్థితి నాదిత్యుల కన్నదాత యగుటన్ • దేవా... 39

మ. పలుచందంబులఁ జింత కాకరము లై • పల్మాఱు నాత్మం దరి
ద్రిలకుంగోరిక లెక్కుడై పొడమఁ దో • డ్తో లీనమై పోవు ని
ష్ఫలమై నాథుఁడు లేని బోటికి మహా • భారంబుగా నార్తి వం
ధిల నుత్పన్నములైన చన్నులగతిన్ • దేవా... 40

మ. ఇలఁ గ్రూరు ల్బలవంతులం దలఁప • కెంతే క్రౌర్యముం జూపి దీ
దలకంట న్బడ నీర్ష్యఁ బూని బలిమిం • దండింతు రెట్లన్న చె

ఖ్యులు వేనుంగుల చెంతఁ బోవ భయమౌ ◆ న్మూర్ఛిల్లఁ బెట్లుం డెఁ కెం
తిలు నాఁగొత్తెలఁ జంప నెంచుకరణిన్ ◆ దేవా... 41

మ. భోగం బెక్కువ లేకయున్నను యశస్స్ఫూ◆ర్తిం బ్రవర్తిల్లు సు
ద్యోగం బించుక కల్గియుండిన దొసం◆ దోషం బెట్లున్నా నా
జోగింబోలెఁ జరించుచుండెదు మహా◆శుండుం బ్రకాశించెఁ గా
దే గోపప్రవరిలయాధికారమునకున్ ◆ దేవా... 42

మ. తను లేకాలమునందునైన నచటం ◆ స్నానమంతుల్ లో ఉండపో
యినభామంగని జాతిలోన వెలిగా ◆ నెగ్గించి దూషింప గ
ట్లన నెవ్వారును గాదనంగలరె ◆ సర్వాత్మ స్త్రీహతి దేవు నొం
టినమందాకిని నెల్లలోకములలో ◆ దేవా... 43

మ. ఒకఁ డొక్కం డొనరించు దుర్నయము చే◆ను ద్ఘాత మాదుర్యశో
ధిక మాజాతికి నెల్ల శాశ్వతముగా◆ దే యల్లనాఁ డట్లు పా
యక కాకాసురుఁ డగ్గుచేసె నని యే◆ కాక్షిత్వమా కాకజా
తికి రామాజ్ఞను రూఢమైనకరణిన్ ◆ దేవా... 44

మ. స్వకులాచారముఁ దప్పి నీచచదువుల్ ◆ సారంబుగా నేర్చినం
బ్రకటైశ్వర్యములబ్బ నుత్తమకళా◆భ్యాసంబునన్ గోటికే
సకలాసనములున్ ఘటిల్లు నిలలో ◆ సత్యంబు మాతంగక
న్యక నాత్మం భజియించు శాకులకు భా◆గ్యప్రాప్తియున్ శుద్ధవై
దికవర్గంబున కెత్తు భుక్తి కరదౌ ◆ దేవా... 45

మ. తనమాట ల్విరసించి నిర్భయమునం ◆ దర్కించి మాటాడు చుం
డిన నాఁ డెంతప్రియోజనుం డయిన వాం◆ఛిం గూర్పుటల్ గూడదే
వనికిం గీడగుఁ గర్ణుఁ డాలమున దర్పం బేర్పడ న్గెల్వనొం
దెనె యాశల్యుని దోడుతెచ్చికొని మున్ ◆ దేవా... 46

మ. పగలు న్రేయును నవ్వులెంచక యదు◆ర్భాషల్ కడుంబల్కుచుం
జగడం బొచ్చుటఁ జేతు సాగ్రహము నా◆శంబొందు నెట్టన్న ఘో
రగతి న్నోరలు మీఁదికెత్తుకొని యే◆గా ప్రహంబునందుం గడిం
దిగఁ గుక్కల్ మొఱవెట్టఁ గీడొదవదే ◆ దేవా... 47

మ. పరికింపం బైననిజాకారధర మటు దర్పంబుతో యట్లుండ నే
లిక యొక్కం డరుదెంచె నేనిఁ దనకాంక్షల్మిన్నిల్వరా దెంతవా
నికినైనం బరికింప నర్హ మెనుట • న్నింగి న్నిశానాథుఁ డుం
డి కళాహీనుఁడుఁ గాఁడె పట్టపగటన్ • దేవా ... 48

మ. పడతుల్ కొర్విన హానివృద్ధులు తలం•పం బోసు పంతంబు నె
గ్గడమే మేలని ముఖ్యపక్షమున కా•కాంక్షింతు రాశీలముం
జెడుఁగ్గై కేయి పరిత్యజ్ఞ చెల్లుటయె మా•చెంగాక యామీఁద నొం
దెడు దుష్కీర్తియు హానియుం దలఁచెనే • దేవా ... 49

శా. కొంప ల్దియుకయుక్తి ప్రాంతులకు మే•ల్గూర్పం బలుండాత్మ నూ
హింపం డేమియు సాధురక్షణముకై • శంకించు, గంజాయి చె
ట్లింపొందం గడుఁబెంచుఁగాక తులసీ•బృందావనంబు ల్ప్రవ
ర్తింపం గోరునె మ్లేచ్ఛుఁ డెందు నయినన్• దేవా 50

మ. కలుకు ల్బొక్కుచుఁ దారతమ్యము లెఱుం•గంజాల కవ్యక్తులా
మొలకల్ ద్దమ్మను ధిక్కరించిన బుధుల్ • మోమిచ్చి యామాటకు
స్థిరచంగూడదు కుక్కకాళ్లకుఁ బచినం • దానంతటం బోక వే
తిరుగ న్మాత్రఖిత దాని కాంగుఱకురే • దేవా ... 51

మ. తొలుదొల్త న్వినయంబునం గదియు నుద్యోగస్థులై యున్నవా
రలకున్ లంచములీయకున్న మఱి కా•ర్యం బేమియుంగాదు భూ
తలమం దెన్నఁగ వాద్యపుంబని ప్రశ•స్తంబైన నెప్పట్ల మ
ద్దెలకుం బోనము పెట్టకున్నగునే • దేవా... 52

మ. అతిసామంతులఁ జూచి చూచి యధముం • డాపోవుపోకళ్ళకు
న్నతహీనుం డయిపోయెనేని ధనమా•నప్రాణముల్ బాయు నా
తతలీలం బులిఁజూచి నక్క పెనుపా•తల్ వెట్టుకొన్న ట్లనా
ద్దితద్దై సుర్రిక్కు నశింపకున్నె పిదపన్ • దేవా... 53

శా. ఆయుర్భాగ్యము లెంతవారికి ననిత్యంబుల్ తలంపం బశు
ప్రాయుండై యొడలెంత పెంచినఁ దుదిం • భస్మంబగు న్మర్త్యుఁడీ
కాయం బున్నపుడే సదా సుకృతముం • గావించి కైవల్యపా
థేయంబైన సుకీర్తి నొందవలయున్• దేవా ... 54

మ. తనయుం బనిలేక యూరక పరంద్రవ్యంబు దాచంగఁ దా
ననుకూలింపక యున్న హానిఁ గను శౌర్యాదాత్ముఁడై నట్టి స
జ్జనుఁడు న్నిక్కము భంగమొందఁడె హరిశ్చంద్రుండు మానాథుఁ డా
దిని గాధేయుని సామ్రాజ్యమూలమున శ్రీ • దేవా... 55

శా. దేవశ్రేణి నిజాంగపాళి నెపుడున్ • దీపింపఁగా నుండుటన్
దేహాంగుం డనుచు న్మహామునులు ని•న్నే యీశ్వరుం డంచు స
ద్భావభావమయుండ వంచు సకలాం•తర్యామి వంచు న్మదిన్
దేవేంద్రాదులు సన్నుతింతురు నినున్ • దేవా... 56

మ. సకలాంగంబుల దేవత ల్గలుగుట • స్వనామ్రమ్యులెల్లం బ్రసి
ద్ధికి నెక్కం దను కీర్తనం డనుటచే • దేవాంగహానిశ్వా
ఖ్యాకదాన్వర్థము బ్రహ్మనామముఁ గృతి నీ•కర్పింతుఁగా కొమ్మవా
క్కైకహారంబు ననుగ్రహించు కరుణన్ • దేవా... 57

మ. ఒక కేళిప్పుడు శాంకమొక్కతరి న•త్యుగ్రప్రతాపంబు చూ
పక యున్నం భయభక్తులం గొలువ రే•పట్లం బ్రజల్ చండర
శ్మికి నగ్న్యంబిడి మ్రొక్కి కొల్చుగతి సం•సేవింతురే లోకు లా
ద్రికతోఁ బల్లనిఁ గాజచంద్రుఁ గరయన్ • దేవా... 58

మ. తనకుంగీడు ఘటించునట్టినరికిం • దానెమ్మెయిం గాలకూ
పనముం చేయుటమేలు దేశికనిఁ ద్రింపం గింసుఁ డేతేర నే
ర్పున నక్కాలకుఁ దోల్గి కాచికొనఁడే • పూఁబోఁడి సత్యంతస
ద్వినయుం డవ్వసుదేవుఁ డూర్జితమునన్ • దేవా... 59

మ. ధనధాన్యాది సమస్తసంపదలచే•తం బూర్ణుఁడై నట్టి స
జ్జనుఁ డేతావున నున్న నచ్చటికి నా•శాబద్ధులై యాచకుల్
జని యాచించుచు నుందు రెట్లనిన నే•చాయం ఫలాపేక్షఁ బం
డినమ్రాఁకుం ద్విజకోటి చేరుగతిన్ • దేవా... 60

మ. ఘనతేజోనిధి యైనసత్ప్రభువు వే•ద్యంబు గాని తన్నాశ్రయిం
చినవానిం గరుణించి తద్విమతులన్ • శిక్షించునట్లన్న నే
దిని సుగ్రీవునిఁ గాచి యాతనియరా•తి న్వాలినేయండె యా
దినాథాన్వయజాత రామవిభుడున్ • దేవా... 61

మ. అరయం గూర్మి దివిచారుఁ డెంత ఘనవిద్యా • వంతుఁడైన న్నిరం
తరముం బ్రాజ్ఞులు వానితోడి చెలిమిం • దర్కింప రెట్లన్న భీ
కరసర్పంబు ఫణామణిద్యుతులతోఁ • గప్పట్టినం దానితోఁ
దిరుగంగోరునె చెల్మి నెవ్వఁడయినన్ • దేవా... 62

మ. అనఘుం ధాత్రిసభావిభుండలుక సన్యా • యంబు చేయంగఁ గా
దన లేరచ్చట నట్టివారలును ము • న్నాకౌరవేంద్రుండు సా
ధ్వినిఁ బాంచాలిని రచ్చఁబెట్టి వలు • వల్వొప్పింప భీష్మాదిస
ద్వినుతాచారులకేమి నోళ్లెగసెనే • దేవా... 63

శా. ఘోరం బానిబిమీఁద న్నోపినగతిం • బ్రాణాలకాసింప కె
వ్వారుం జూపుదురాత్మశక్తి పవ • రింపం ఘోషయాత్రాదులం
బాటింగా కటునర్వసైన్యభరముం • బైఁబూన్పనుల్లంఘింపఁడే
ధీరుం డర్జునుఁ డగ్జనాఁనుల సరిన్ • దేవా... 64

శా. కేలూహించుచు నెంత పాటుపడిన • న్నేర్పేమియున్ లేక వే
తూలుం బల్కుచునున్న నెంతటిదము • ర్ఘండైనఁ దత్కార్యముం
జాలం జేయఁగఁ బూనఁడెట్లగిన • భీష్ముండొప్పి దుర్యోధను
న్మేలందింపఁగఁ జూచి నేరణముఁ గన్ • దేవా... 65

మ. నరసుందున్ నరసుండుఁ గూడికొనినన్ • స్వారస్యమాఁగాక ము
ష్కరసంగంబున నెంతసజ్జనుఁ డుకున్ • స్వారస్యముం జిక్కదే
ల్లరయం బెల్లము పాలలోఁ గలసి భో • గ్యంబైన చందాన న
ద్దిరమద్యంబునఁ గూడి భోగ్యమగునే • దేవా... 66

శా. దానత్పాత్రము లెంతవారలకు నా • త్మంబుట్టునేకాని తెం
దైనం జూచి గ్రహింపరా దరయుమ • ధ్యన్ మున్ను దుర్యోధన
త్మ్రైనాభాగ్రణిదాన మొందఁ గొనసా • గం జేసెనే యాచకా
ధీనుం గర్ణునిఁ జూచి నేర్పు మెయిమున్ • దేవా... 67

మ. అడుగం బోయినచోట నెంతయధికుం • డైనం గడున్ లాఘవం
బడకం గొంచెము రాకపోదు మనుబ్రి • హ్మాండోదరుం డయ్యు పేం
డ్రమేదునుం గొంచెపువాఁడు కాఁడెబలి • దైత్యుం దానమిమ్మంచునుం
దెడు కాలంబున వామనుండనుమహన్ • దేవా... 68

మ. జనుతెల్లన్విని నవ్వనూరకె దురా • శం బొందినీచాశ్రయం
బున కాసించిన నెల్లవారలకుఁ ద • ప్పన్ మన్ననల్ తత్క్షణం
బున పాపోసుల నాశ్రయించిన జకీ • పోగుం బదస్పర్శనొం
దిన నాథూళిన్ దనవన్నె తప్పినగతిన్ • దేవా... 69

మ. అనుకూలంముగ భాగ్యశాలికి ననా • యాసంబుగా నెల్లశో
భనముల్ జేకుఱుఁగాని నున్ననయిన • న్వద్దన్నఁ దాఁబోవ దె
ట్లన నాపార్థుఁడు భూపతిక్షిణను సే • యంబోవ నాలోన నొం
దెనుగాదే బహుశోభనంబు లతనిన్ • దేవా... 70

శా. అంతస్సార మెఱుంగలేక పయిపై • పోసాదరాలోకనా
త్యంతోదారవచో విలాసముల కా • త్మం జిక్కులుద్భ్రాగ్రిణిం
భ్రాంతింజూచిన బూరుగుం గదియు కీరంబుల్ పలెన్ యాచకుల్
చెంతంజేరిన నబ్బునయ్యఫలముల్ • దేవా... 71

మ. అనురాగంబునఁ గోరిపిల్వకయ మున్నా • శించి బంధుస్థలం
బునకుం బోయిన నెంతవారికయినన్ • మోసంబువాటిల్లుఁ బి
ల్వనిపేరంటముకూడ దేరికి నుమూ • వామాక్షితాఁ బుట్టినిం
టిని ముంబిల్వక చేరనగ్గుకలిగెన్ • దేవా... 72

మ. చదువుల్ నేర్చిన నిష్టదేవతలు సా • క్షాత్కారమైయున్న భా
గ్యదినంబుల్ సమకూడ కెవ్వరికి సౌ • ఖ్యం బెట్లుముంగల్గనే
రదు పెక్కాపదలం గృశింపరె మహా • రాజేంద్రు లప్పాండవుల్
త్రిదశేంద్రాదులు పక్షముంగలిగియున్ • దేవా... 73

మ. ధరణిన్ లబ్ధికి నేత్రముల్ గలిగినం • దద్రక్షణార్థంబు ని
ద్దరయుం గాకకు రేబగల్ పగల నొం • దున్ వానికేమైన న
క్కఱతున్ గాదది పిక్కపైఁ బడియుఁ • గం దోలఁగారాకిల
న్యాన్నై యుండని శుక్రలోకకరణిన్ • దేవా... 74

శా. ఆలోచింప గుణంబు కొంతగలవాఁడై • యుండినంజాలు చం
డాలుండైన మానవీయుఁడగు ని • ద్ధాత్రిన్ విచారింప మా
ర్జాలాండంబది యెంత తుచ్ఛమయినన్ • సంభావనీయంబె కా
దే లోకంబున గంధయుక్తమగుటన్ • దేవా... 75

మ. విషయంబుల్ మృదువుం గ్రహింపని జను • ల్విత్తంబుకంబూర్ణుల
య్యును వేమాఱు మానముం బొర • యఁగా నూహింపరౌ సామవా
క్యని గాఢం ముదముం దునే వసన • కాయల్ కొట్టులం గొట్టకుం
డిన వేపందునె యెన్నినాళ్లునిచినన్ • దేవా . 76

మ. తులువల్ పూటకు బత్తెముం గలుగు ను • ద్యోగం బదేమాత్రమున్
గలవేళం గడుఁ గ్రొవ్విమిట్టిపడుచు • న్గర్వాంతు రారొంపిగుం
టలనీరింపక చేరిన న్బక బెక • ధ్వానంబు మీఱం బ్రవ
ర్తిలుచుం దుర్లుచు దాఁటుకప్పలగతిన్ • దేవా 77

మ. అనయంబున్ కుటిలస్వభావులు ధనం • బార్జించినం బూని త
ద్ధనమున్ సద్వ్యయ రక్షణార్థమున సం • ధానంబు కాదెన్న దు
ర్వినియోగం బయిపోవు నెట్లనిన ను • ర్విన్ స్వపమానెంత బం
డినఁ గాకుల్ దినుఁ జిల్కకొనె యెటనేన్ • దేవా... 78

మ. అసదుంజాడల హీనమానవుల కెం • తైశ్వర్యముల్ గల్గిన
న్వసుధం దుచ్ఛములైననై జగుణము • ల్వర్జించి యోగ్యక్రియా
వ్యసనుండేలగు శ్వానమండలము పై • వర్ణించినం దాని బు
ద్ధి సుగంధంబుల యందపేక్షపడునే • దేవా... 79

శా. దోషారోపణఁ జేసి నిష్కపటచి • త్తున్ సద్గుణాయత్తుని
ర్దోషిం దూషణఁ జేసెనేనియును బొం • దు ...ఫలంబప్పుడే
వైషమ్యంబున నెంతవారికిని ము • న్వైదేహ రా ...నుజున్
దోషాలాపములాడి యుండదె చెఱన్ • దేవా... 80

మ. అలఘుం బోఁడుల మక్కువం దగిలి మో • హాక్రాంతులై యున్నవే
ళలఁ దోఁచం బడ దాత్మబుద్ధిబల మె • ల్లన్ వ్యర్థమౌనే మహా
త్ములకు న్రాముఁడు పైఁడిలేడిఁ గని స్త్రీ • మోహాంబున న్మాయఁగాఁ
దెలియంజాలక భ్రాంతుఁడై తిరుగఁడే • దేవా 81

శా. పాపాత్ముండు మహాత్ములం గని గ్రహిం • పం జాలు కే వేళ సం
తాపంబున్ ఘటియించుచుం దిరిగి నిం • దం బొందుటే కాని మే
లేపట్లం గనలేఁడు వాఁడు మిడుతల్ • హింసింపం బత్తుం గాకిలన్
దీపం బార్పఁగఁ బోవ మేన్వడసెనే • దేవా... 82

శా. లేమిం జాలఁ గృశించి నవ్వడఁబుతన్ • లేదన్న మాటాడక ర
త్యామోదంబునఁ గీర్తికాము లగువారల్ చందనోర్వీజ వి
భూమిం బచ్చి తొలంగియున్నవయినం • బోనేర్చునే తావి యెం
తే మోదంబు ఘటించుఁ గాక ప్రజకున్ • దేవా... 83

మ. అవనిం దుర్జనసేవ యప్పటికి మేలౌ నైననుం జేయరా
దవివేకంబునఁ జేసెనేనియును న•త్యంతప్రయాసైక హే
తువగుం బచ్చిరసంపుమాత్ర తొలుతం • దుర్వారరోగప్రశాం
తి విధానంబయి కీడుగాదె పిదపన్ • దేవా... 84

శా. న్యాయాన్యాయవివక్ష లేక యతి ని• ద్రాహార యత్నప్రసం
గాయత్తుండయి సత్యశౌచరహితుం • డైనట్టిమూఢుండు రా
జై యున్నం ఫలియింపదా ధరణి • షండాధీన మైనట్టి సు
స్త్రీయుంబోలె విషాదపాత్ర మగుచున్ • దేవా... 85

మ. సరసంబొప్పఁ బ్రమాణపూర్వకముగా • సన్మానము ల్లేని కా
పురుషస్థానము నెట్టిసార లయినం • బోరాదు పుష్పాదిసుం
దరమై కల్లనినీడనిచ్చు తరువుం • డాయన్వలెంగాక స
ద్ధిర బల్ రక్కసిచెట్టుఁ డాయనగునే • దేవా... 86

మ. జయమా సేవనికిం దివాణములలో • చాలిచ్చునాఁడెన్ని దు
ర్నయముల్సేసిన నిశ్చయంబు గుఱుభా • ర్యంబట్టియుం సత్కళా
చయముల్నిచ్చలు నిందప్రముఖ్యులకు లం • చాలిమ్పటంగాదు నం
దియు...న్ దక్కెమెలంగుఁ జంద్రుఁడరయన్ • దేవా... 87

శా. శ్రీకాంతుండొక కాంతకొక్కతటిఁ గా • చెన్మానమంచున్వృథా
నీక ప్రాణనిఁ బ్రస్తుతింతురఁట త • న్నిర్మాణసామర్థ్యము
న్వైరివ్వం దరమౌనె సర్వజనమా • నత్రాణలీలన్ యశ
స్త్రీకిం బట్టము గాఁగ నొప్పునెపుడుం • దేవా... 88

శా. భారద్వాజసగోత్రుఁడ న్విమలరూ • ర్పం గాణ్వశాఖీయుఁడన్
రారాజార్చితుఁడ న్వరాహగిరి కాం • డ్రాజప్రధానుండ నీ
పేరన్ సత్కృతిగాఁగ నీశతకమున్ • బ్రీతిన్సమర్పించితిన్
ధీరవ్రాతములెన్న దీనిఁ గొనుమా • దేవా జగన్నాయకా. 89

శ్రీరస్తు.

దాశరథీశతకము.

ఉ. శ్రీరఘురామ చారుతుల ♦ సీదళధామ శమక్షమాదిశృం
గారగుణాభిరామ త్రిజ ♦ గన్నుతశౌర్యరమాలలామదు
ర్వారకబంధ రాక్షస వి ♦ రామ జగజ్జనకల్మషార్ణవో
త్తారకనామభద్రగిరి ♦ దాశరథీ కరుణాపయోనిధీ ... 1

ఉ. రామవిశాల విక్రమ ప ♦ రాజిత భార్గవరామసద్గుణ
స్తోమ పరాంగనావిముఖ ♦ సువ్రత కామ వినీలనీరద
శ్యామ కకుత్స్థవంశకల ♦ శాంబుధిసోమ సురారిదోర్బలో
ద్దామవిరామ భద్రగిరి ♦ దా... 2

చ. అగణిత సత్యభాష శర ♦ ణాగత పోషదయాలసజ్ఝరీ
విగత సమస్తదోషపృథి ♦ వీసురతోష త్రిలోక పూతకృ
ద్గగనధునీమరంద పద ♦ కంజవిశేష మణిప్రభాధగ
ద్ధగిత విభూష భద్రగిరి ♦ దా... 3

ఉ. రంగదరాతిభంగ ఖగ ♦ రాజతురంగ విపత్పరంపరో
త్తుంగ తమఃపతంగ పరి ♦ తోషితరంగ దయాంతరంగ స
త్సంగ ధరాత్మజాహృదయ ♦ సారసభృంగ నిశాచరాబ్జమా
తంగశుభాంగ భద్రగిరి ♦ దా... 4

ఉ. శ్రీదసనందనాది ముని ♦ సేవిత పాదదిగంతకీర్తి సం
పాదిత సుప్రసాద భవ ♦ పాశవిభేద విషాదవల్లికా
చ్ఛేదధరాధినాథ కుల ♦ సింధుసుధామయపాదనృత్తగీ
తాదివినోద భద్రగిరి ♦ దా... 5

ఉ. ఆర్యులకెల్ల మ్రొక్కి విన ♦ తాంగుడనై రఘునాథభట్ట రా
చార్యులకంజలెత్తి కవి ♦ సత్తములన్వినుతించి కావ్యసా

కల్యమొసర్ప నొక్కశత ♦ కంబొనగూర్చి రచింతునేఁడు తా
త్పర్యమునన్ గ్రహింపుమిది ♦ దా... 6

చ. మసఁగొని రేగుపండ్లకును ♦ మౌక్తికముల్వెల వోసినట్లు దు
ర్వ్యసనము జెంది కావ్యము దు ♦ రాత్ములకిచ్చితి మోసమయ్యె నా
రసనకుఁ బూతవృత్తి సుక ♦ రంబుగఁ జేకుఱునట్లు వాక్సుధా
రసములు చిల్కఁ బద్యముఖ ♦ రంగమునందు నటింపవయ్య సం
తసమును జెంది భద్రగిరి ♦ దా... 7

ఉ. శ్రీరమణీయహార యత ♦ సీకుసుమాభశరీర భక్తమం
దారవికారదూర పర ♦ తత్త్వవిహార త్రిలోకచేతనో
ద్ధార దురంతపాతక వి ♦ తానవిదూర ఖరారిదైత్య కాం
తారకుఠార భద్రగిరి ♦ దా... 8

చ. దురితలతాలవిత్రిఖర ♦ దూషణకానన వీతిహోత్ర భూ
భరణకళావిచిత్ర భవ ♦ బంధ విమోచనసూత్ర చారు వి
స్ఫురదరవిందనేత్ర ఘన ♦ పుణ్యచరిత్ర వినీలభూరి వా
రిదసమగాత్ర భద్రగిరి ♦ దా... 9

చ. కనకవిశాలచేల భవ ♦ కాననశాత కుఠారధార స
జ్జనపరిపాలశీల దివి ♦ జస్తుత సద్గుణకాండ కాండ సం
జనితపరాక్రమక్రమ వి ♦ శారదశారద కందకుంద చం
దన ఘనసారసారయశ ♦ దా... 10

ఉ. శ్రీరఘువంశతోయనిధి ♦ శీతమయూఖుఁడవైన నీపవి
త్రోరుపదాబ్జముల్ దలఁచి ♦ తోత్పలచంపక వృత్తమాలికిన్
పూరిత వాక్ప్రసూనములఁ బూజలొనర్చెదఁ జిత్తగింపుమీ
తారకనామభద్రగిరి ♦ దా... 11

చ. గురుతరమైన కావ్యరస ♦ గుంభనకబ్బురమంది ముష్కరుల్
సరసులమాడ్కి సంతసిల ♦ జాలుదురోటు శశాంక చంద్రికాం
కురముల కిందుకాంతమణి ♦ కోటిస్రవించిన భంగి వింధ్యభూ
ధరమున జాలునె శిలలు ♦ దా... 12

చ. తరణికులేశ నామొదలఁ ♦ దప్పులుగల్గిన నీదునామ స
ద్విరచితమైన కావ్యము ప ♦ విత్రముగాదె వియన్నదీజలం
బరుగుచు వంకయైన మలి ♦ నాకృతిఁ బాఱినదన్మహత్త్వముం
దరమె గణింపనెవ్వరికి ♦ దా... 13

చ. అజునకుఁ దండ్రివయ్యు సన ♦ కాదులకుం బరతత్త్వమయ్యు న
ద్విజమునికోటికెల్ల కుల ♦ దేవతవయ్యు దినేశ వంశభూ
భుజులకు మేటివయ్యుఁ బరి ♦ పూర్ణుఁడవై వెలుఁగొందువక్షిరా
డ్ధ్వజ మిముఁ బ్రస్తుతించెదను ♦ దా... 14

ఉ. పండితరక్షకుం డఖిల ♦ పాపవిమోచనుఁ డబ్జసంభవా
ఖండల పూజితుండు దశ ♦ కంఠవిలుంఠన చండకాండ కో
దండకళాప్రవీణుఁడను ♦ తావకకీర్తి వధూటికిత్తుఁ బూ
దండలుగాఁగ నాకవిత ♦ దా... 15

ఉ. శ్రీరమసీతగాఁగ నిజ ♦ సేవకబృందము వీరవైష్ణవా
చార్యజనంబుగాఁగ విర ♦ జానది గౌతమిగా వికుంఠము
న్నారయ భద్రశైలశిఖ ♦ రాగ్రముగా నెలకొన్న చేతనో
ద్ధారకుఁడైన విష్ణుఁడవు ♦ దా... 16

ఉ. కంటి నదీతటంబుఁ బొడఁ ♦ గంటిని భద్రనగాధివాసముం
గంటి నిలాతనూజను రు ♦ కార్ముకమార్గణ శంఖచక్రముల్
గంటినిమిమ్ము లక్ష్మణుని ♦ గంటిఁ గృతార్థుఁడనైతినో జగ
త్కంటకదైత్యనిర్దళన ♦ దా... 17

చ. హలికునకున్ హలాగ్రమున ♦ నర్థముచేకురుభంగి దప్పిచే
నలసటఁ జెందువానికి సురా ♦ పగలోజల మబ్బినట్లు దు
ర్మలిన మనోవికారియగు ♦ మర్త్యుని నన్నొడఁగూర్చి నీపయిం
దలఁపు ఘటింపఁ జేసితివి ♦ దా... 18

ఉ. కొంజకతర్కవాదమను ♦ గుద్దలిచేఁ బరతత్త్వభూస్థలిన్
రంజిలఁద్రవ్వి కన్గొనని ♦ రామనిధానము నేఁడు భక్తిసి
ద్ధాంజనమందు హస్తగతమయ్యె భళీయనఁగా మదీయహృ
త్కంజము నన్వసింపుమిఁక ♦ దా... 19

ఉ. రాముఁడు ఘోరపాతక వి ♦ రాముఁడు సద్గుణకల్పవల్లికా
రాముఁడు షడ్వికారజయ ♦ రాముఁడు సాధుజనావనవ్రతో
ద్దాముఁడు రాముఁడే పరమ ♦ దైవము మాకనిమొంచి యుగ్గులెం
దాముర లే భజించెదను ♦ దా... 20

ఉ. చక్కెరమాని వేముఁ దినఁ ♦ జాలినకైవడి మానవాధము
ల్పెక్కురు బక్కదైవముల ♦ వేమఱుఁ గొల్చెదరట్లకాదయా
మ్రొక్కిననీకు మ్రొక్కవలె ♦ మోక్షమొసంగిన నీవయీవలెన్
దక్కనమాట లేమిటికి ♦ దా... 21

ఉ. రాకలుషంబులెల్ల బయ ♦ లంబడఁ ద్రోచిన మాకవాటమై
డీకొనిపోవు నిక్కమని ♦ ధీయుతులెన్నఁ దదీయవర్ణనల్
గైకొనిభక్తిచేనుడువ ♦ గానరు గాక విపత్పరంపరల్
దాకొనునే జగజ్జనుల ♦ దా... 22

ఉ. రామహరేకకుత్స్థకుల ♦ రామహరే రఘురామరామశ్రీ
రామహరేయటంచు మది ♦ రంజిల భేరిగళంబులీల నీ
నామమునన్ స్మరించిన జ♦నంబు భవంబెడబాసి తత్పరం
ధామ నివాసులౌదురట ♦ దా... 23

ఉ. దారుణ పాపదాబ్ధికి సు♦దా బడబాగ్ని భవాకులార్తివి
స్తారదవానలార్చికి ను ♦ ధారసవృష్టి దుఃఖసంతదుర్మతో
దారభయాంకరాటవికి ♦ దండకఠోర కుఠారధార నీ
తారకనామముం దలఁతు ♦ దా... 24

చ. హరునకు నవ్విభీషణున ♦ కద్రిజకుం దిరుమంత్రరాజమై
కరికినహల్యకుం ద్రుపద ♦ కన్యకునార్తిహరించు చుట్టమై
పరగినయట్టి నీపలుకు ♦ పావననామము జిహ్వపై నిరం
తరము నటింపఁ జేయుమిఁక ♦ దా... 25

ఉ. ముప్పున కాలకింకరులు ♦ ముంగిటవచ్చినవేళ రోగము
ల్కుప్పనగూరగాఁ గఫము ♦ కుత్తుక నిండినవేళ బాంధవు
ల్గప్పినవేళ మీస్మరణఁ ♦ గల్గునొ గల్గదొ నాటికిప్పుడే
తప్పకచేతు మీభజన ♦ ... 26

చ. పరమదయానిధే పతిత • పావననామ హరే యటంచు సు
స్థిరమతులై సదా భజన • సేయు మహాత్ముల పాదధూళి నా
శిరమునఁదాల్తు మీరటకుఁ • జేరకుఁడంచు యముండు కింకరో
త్కరముల కానబెట్టునట • దా... 27

ఉ. చక్కెరలప్పకు న్మిగుల • జవ్వనికిం జిగురాకు మావికిం
జొక్కపు జుంటితేనియకు • సొక్కకనుంగొనఁ దీయగాక నే
డక్కట రామనామ మధు • రామృత మానుటకంటె సౌఖ్యమా
తక్కిన మాధురీ మహిమ • దా... 28

ఉ. అండజవాహ నిన్ను హృద • యంబున నమ్మినవారిపాపము
ల్కొండలవంటివైన వెసఁ • గూలి నశింపకయున్నె సంతతా
ఖండలవైభవోన్నతులఁ • గల్గకమానునె మోక్షలక్ష్మికై
దండయొసంగకున్నె తుద • దా... 29

ఉ. చిక్కనిపాలపై మిసిమిఁ • జెందినమీఁగడ పంచదారతో
మెక్కినభంగి నీవిమల • మేచకరూప సుధారసంబు నా
మక్కువపళ్లెరంబున స • మాహితదాస్యమనేటి దోయిటం
దక్కెనటంచు జుర్రెదను • దా... 30

చ. సిరులిడ సీతపీడ లెగఁ • జిమ్ముటకున్ హనుమంతుఁ డార్తిసో
దరుఁడు సుమిత్రిసూతిదురి • తంబులు మాన్పఁ రామనామముం
గరుణదలిర్పమానవులఁ • గావఁగఁ బన్నిన వజ్రపంజరో
త్కరముగదా భవన్మహిమ • దా... 31

చ. హలకులిశాంకుశ ధ్వజశ • రాసన శంఖరథాంగకల్పకో
జ్జ్వలజలజాతరేఖలను • సాంకములై కనుపట్టుచున్న మీ
కలితపదాంబుజద్వయము • గౌతమపత్ని కొనంగినట్లు నా
తలపునఁజేర్చి కావఁగదె • దా... 32

చ. జలనిధిలోన దూఁటికుల • శైలముమీటి ధరిత్రిఁగొమ్మునం
దలవడి మాటిరక్కసుని • యంగముగీటి బలీంద్రుని న్రసా
తలమునమాటి పార్థివక • దంబముగూల్చిన మేటిరామ నా
తలఁపుననాటి రాఁదగదె • దా... 33

ఉ. భండన భీముఁడార్తజన • బాంధవుఁ డుజ్జ్వలబాణతూణకో
దండకళాప్రచండ భుజ • తాండవకీర్తికి రామమూర్తికిన్
రెండవసాటిదైవ మిఁక • లేఁడనుచున్ గడగట్టిభేరికా
డాండడడాండడాండ్ఘనిన • దంబులజాండమునిండ మత్తవే
దండమునెక్కి చాటెదను • దా... 34

చ. అవనిజకన్నుదోయి తొగ • లందు వెలింగెడు రామజానకీ
కువలయనేత్రి గబ్బిచనుఁ • గొండలనుండు ఘనంబు మైథిలీ
నవనవయౌవనంబను • వనంబునకున్ మదదంతి నీవెకా
తవిలి భజింతు నెల్లపుడు • దా... 35

చ. ఖరకరవంశజా విను మ • ఖండితభూత పిశాచ ఢాకినీ
జ్వరపరితాప సర్పభయ • రకమైన భవత్పదాబ్జ వి
స్ఫురదురువజ్ర పంజరము • చొచ్చితినీయెడ దీనమానవో
ద్ధరబిరుదాంక మేమఱకు • దా... 36

ఉ. జుఱ్ఱెదమీ కథామృతము • జుఱ్ఱెద మీపదకంజతోయము
న్జుఱ్ఱెద రామనామమును • జొబ్బిలుచున్న సుధారసంబు నే
జుఱ్ఱెద జుఱ్ఱజుఱ్ఱఁగ రు • చుల్గనువారిపదంబుఁ గూర్పవే
తెట్టులఁ గొట్టి పోఁ ద్రిడక • దా... 37

ఉ. ఘోరకృతాంత వీరభట • కోటికి గుండెదిగుల్దరిద్రతా
కారపిశాచసంహరణ • కార్యవినోద వికుంఠమందిర
ద్వారకవాటభేదినిజ • దాసజనావళికెల్ల ప్రొద్దు నీ
తారకనామమెన్నఁగను • దా... 38

ఉ. విన్నపమాలకించు రఘు • వీరయహీప్రతిలోకమందునా
కన్నదురాత్ముఁడున్ బరము • కారణమొప్పఁగ వేల్పులందు నీ
కన్నమహాత్ముఁడున్ బ్రతిత • కల్మషదూరుఁడు లేఁడునాకు వి
ద్వన్నుత నీవెజీవనము • దా... 39

ఉ. పెంపను తల్లివై కలుష • బృందసమాగమ మొందకుండ ర
క్షింపను తండ్రివై మదిప • పించుము నాదిజ రోగముల్ని వా

రింపను వెజ్జువైకృపఁగు • ఱించి పరంబు దిరంబుగ నాఁగన
త్సంపదలియ్య నీవెగతి • దా... 40

ఉ. కుక్షినజాండపంక్తులొనఁ • గూర్చి చరాచర జంతుకోటి సం
రక్షణ సేయుతండ్రివి వ • రంబర సీతనయుండనైన నా
పక్షము నీవుఁగావలదె • పాపము లెన్నియొనర్చిన న్జగ
ద్రక్షక కర్తవీవెకద • దా... 41

ఉ. గద్దరియోగి హృత్కమల • గంధ రసానుభవంబుఁజెందు పె
న్నిద్దపుగండుతేఁటి ధర • ణీసుత కౌఁగిలి పంజరంబునన్
ముద్దులుగుల్కు రాచిలుక • ముక్తి నిదానము రామ రాఁగదే
తద్దయునేఁడు నాకడకు • దా... 42

చ. కలియుగ మర్త్యకోటి నినుఁ • గన్గొనరాని విధంబొ భక్తవ
త్సలత వహింపవో చటుల • సాంద్ర విపద్దశ వార్ధిఁగ్రుంకుచోఁ
బిలిచినఁ బల్క వింత మఱు • పేనరుఁడిట్లనరాదుగాక నీ
తలఁపున లేదె సీత చెఱ • దా... 43

చ. జనవర మీకథాళివిన • సైపక కర్ణములందుఘంటికా
నినద వినోదముల్సలుపు • నీఁచునకున్ వరమిచ్చినావు ని
న్ననయము నమ్మికొల్చిన మ • హాత్ములకేమి యొసంగెదో సనం
దననుత మాకొసంగుమయ • దా... 44

ఉ. పాపమునొందువేళ రణ • పన్నగభూమి భయజ్వరాదులం
దాపదనొందువేళ భర • తాగ్రజ మిమ్ము భజించువారికి
బ్రాపుగ నీవుఁ దమ్ముఁడిరు • పంక్తులను న్జనితద్విపత్తి సం
తాపము మాన్పి కాతువట • దా... 45

చ. అగణితజన్మకర్మదురి • తాంబుధిలో బహుదుఃఖవీచిక
ల్దగిలిపడ నీఁదలేక జగ • తీధవ నీపదభక్తి నావచేఁ
దగిలితరింపఁగోరితి ప • దంపడి నాదుభయంబు మాన్పవే
తగదని చిత్తమందిడక • దా... 46

ఉ. నేనొనరించు పాపము ల • నేకములైనను నాదుజిహ్వకు
న్స్వాదకమయ్యె మీపరమ • పావననామము దొంటిచిల్కరా

మాననుఁ గావుమన్న తుది ♦ మాటకు నొడ్డగిఁ జెందెఁ గావున
న్దాని ధరింపఁగోరెదను ♦ దా... 47

చ. పరధనముల్హరించి పర ♦ భామలవంటి పరాన్నమబ్బిన
న్మురిసి మెకానిమీఁదఁబగు ♦ మోసమెఱుంగడు మానసంబు దు
స్తరమిది కాలకింకర గ ♦ దాహతిఁ బాల్పడనీక మమ్ము నే
తరిదరిచేర్చి కాచెదవొ ♦ దా... 48

ఉ. చేసితి ఘోరకృత్యములు ♦ చేసితి భాగవతాపచారము
ల్చేసితి నన్యదైవములఁ ♦ జేరి భజించినవారిపొందు నేఁ
జేసిన నేరముల్దలఁచి ♦ చిక్కులఁ బెట్టకుమయ్య యయ్య నీ
దాసుఁడనయ్య భద్రగిరి ♦ దా... 49

చ. పరులధనంబుఁ జూచి పర ♦ భామలఁ జూచి హరింపఁగోరు మ
ద్దురుతరమానసంబనెడు ♦ దొంగను బట్టి నిగూఢదాస్య వి
స్ఫురిత వివేకపాశములఁ ♦ జుట్టి భవచ్చరణంబ నేమరు
త్తరువునఁ గట్టివేయఁగదె ♦ దా... 50

చ. సలలితరామనామ జప ♦ సారమెఱుంగను గాశికాపురీ
నిలయుఁడఁగాను మీచరణ ♦ నీరజరేణు మహాప్రభావము
న్దెలియ నహల్యఁగాను జగ ♦ తీధవ నీదగు సత్యవాక్యముం
దలఁపఁగ రావణానుజుఁడఁ ♦ దమ్ముఁడఁగాను భవద్విలాసము
న్దలఁచి నుతింప నాతరమె ♦ దా... 51

ఉ. పాతకులైన మోక్షపద ♦ పాత్రులుగారె తలంచిచూడఁ జ
ట్రాతికిఁగల్గె స్త్రీత్వము నరాతికి రాజ్యసుఖంబుఁగల్గె దు
ర్జాతికిఁ బుణ్యమబ్బెఁ గపి ♦ జాతిమహత్త్వము నొందెఁ గావునం
దాతవ యెట్టివారలకు ♦ దా... 52

ఉ. మామకపాతకవ్రజము ♦ మాన్ప నగణ్యము చిత్రగుప్తులే
మేమనివ్రాసిరో శమనుఁ ♦ డేమి విధించునొ కాలకింకర
స్తోమము చేయుబాధ వినఁ ♦ జొప్పడ దింతకుమున్న దీనచిం
తామణి నెట్లుఁగాచెదవొ ♦ దా... 53

ఉ. దాఁచిన చుట్టమా శబరి ◆ దాని దయామతి నేలినావు నీ
దాసునిదాసుఁ డాగుహుఁడు ◆ తావకదాస్య మొసంగినావు నేఁ
జేసిన పాపమో వినుతి ◆ జేసినఁ గావవు గావవయ్య నీ
దాసులలోన నేనొకఁడ ◆ దా... 54

ఉ. దీక్షవహించి నాకొఱకు ◆ దీనుల నెందఱఁ గాచితో జగ
ద్రక్షక మున్ను నాద్రుపద ◆ రాజతనూజ తలంచినంత నే
యక్షయమైన వల్వలిడి ◆ తక్కట నా మొఱాలకించి ప్ర
త్యక్షము గాన చేయుటకి ◆ దా... 55

ఉ. నీలఘనాభమూర్తివగు ◆ నిన్ను గనుంగొనఁ గోరివేడినన్
జాలముసేసి డాఁగెదవు ◆ సంస్తుతికెక్కిన రామనామ మే
మూలను దాఁచుకోఁగలవు ◆ ముక్తికిఁ బ్రోవఁడి పాపమూల ని
ద్దాలముగాఁగదే మా యెదల ◆ దా... 56

చ. వలదు పరాకు భక్తజన ◆ వత్సల నీచరితంబు వమ్ముగా
వలదు పరాకు నీబిరుద ◆ వజ్రమువంటిది కావ కూరకే
వలదు పరాకు నాదురిత ◆ వార్ధికిఁ దెప్పవుగా మనంబులోఁ
దలఁతుమొకా నిరంతరము ◆ దా... 57

ఉ. తప్పులెఱుంగలేక దురి ◆ తంబులు చేసితినంటి నీవు మా
యప్పవుగావుమంటి నిఁక ◆ నన్యులకున్ నుదురంటనంటి నీ
కొప్పిదమైన దాసజను ◆ లొప్పిన బంటుకు బంటనంటి నా
తప్పులకెల్ల నీవెగతి ◆ దా... 58

చ. ఇతఁడు దురాత్ముఁడంచు జను ◆ లెన్నఁగ నారడిఁగొంటి నేనెపో
పతితుఁడనంటినో పతిత ◆ పావనమూర్తివి నీవుగల్గ నే
నితరుల వేఁడనంటి నిహ ◆ మిచ్చిననిమ్ము పరంబొసంగు మీ
యతులిత రామనామ మధు ◆ రాక్షరపాళి నిరంతరంబు హృ
ద్గతమని నమ్మి కొల్చెదను ◆ దా.. 59

చ. అంచితమైన నీదుకరుణా ◆ మృతసారము నాదుపైనఁ బ్రో
క్షించిన చాలు దాన నిర ◆ సించెద నాదురితంబులెల్ల మా

లించెదవైరివర్గ మెడలిం • చెదఁ గోర్కెల నీదుబంటనై
తలఁకెదఁ గాలకింకరుల • దా... 60

చ. జలనిధులేడు నొక్కమొగి • జక్కికిఁదెచ్చె శరంబుఁజూతినిం
పలరఁగఁజేసె నాతిగ ప • దాబ్జపరాగము నీచరిత్రము
స్జలజభవాది నిర్జరులు • సన్నుతిసేయఁగలేరు గావునన్
దలఁపనగణ్యమయ్య యిది • దా... 61

ఉ. కోఁతికి శక్యమా యసుర • కోట్లను గెల్వను గెల్చెఁ బోనిజం
బాతని మేన శీతకరుఁ • డౌట దవానలుఁ డెట్టివింత మా
సీతపతివ్రతామహిమ • సేవకుభాగ్యము మీకటాక్షమున్
ధాతకు శక్యమాపొగడ • దా... 62

ఉ. భూపలలామ రామరఘు • పుంగవరామ త్రిలోకరాజ్యసం
స్థాపనరామ మోక్షఫల • దాయకరామ మదీయపాపము
ల్బాపగదయ్యరామ నినుఁ • బ్రస్తుతిఁ జేసెదనయ్యరామ సీ
తాపతిరామ భద్రగిరి • దా... 63

ఉ. నీసహజంబు సాత్త్వికము • నీవిడిపట్టు సుధాపయోధి ప
ద్మాసనుఁ డాత్మజుండుఁ గమ • లాలయ నీప్రియురాలు నీకు సిం
హాసన మిద్ధరిత్రిగొడుఁ • గాకసమత్స్యులు చంద్రభాస్కరు
ల్నీసుఖతల్పమాదిఫణి • నీవెసమస్తముఁ గొల్చినట్టి నీ
దాసులభాగ్యమెట్టిదయ • దా... 64

చ. చరణముసోఁకినట్టి శిల • జవ్వనిరూపగు టొక్కవింత సు
స్థిరముగ నీటిపైగిరులు • దేలినదొక్కటి వింతగాన మీ
స్మరణదనర్చు మానవులు • సద్గతిఁజెందిన దెంతవింత యీ
ధరను ధరాత్మజారమణ • దా... 65

ఉ. దైవము తల్లిదండ్రి తగు • దాతగురుండు సఖుండు నిన్నె కా
భావనసేయుచున్న తరి • బాపములెల్ల మనోవికార దు
ర్భావితుఁ జేయుచున్నవి కృ • పామతివై ననుఁ గావుమీ జగ
త్పావనమూర్తి భద్రగిరి • దా... 66

ఉ. వాసవరాజ్యభోగ సుఖ • వార్ధినిదేలు ప్రభుత్వమబ్బి నా

యాసకుమేరలేదు కన • కాద్రిసమాన ధనంబుఁగూర్చిన
న్గాసును వెంటరాదు కవి • కానక చేసిన పుణ్యపాపము
ల్వీసరపోవనీదు పది • వేలకుఁ జాలుభవంబునొల్ల నీ
దాసునిఁగాఁగ నేలుకొను • దా... 67

ఉ. సూరిజను ల్దయాపరులు • సూనృతవాదులు బద్ధమానవు
ల్వీరపతివ్రతాంగనలు • విప్రులు గోవులు వేదముల్మహీ
భారముదాల్పఁగా జనులు • పావనమైన పరోపకార న
త్కార మెఱుంగలేరకట • దా .. 63

చ. పెటపెట నుక్కుకంబమున • భీకరదంతనఖాంకుర ప్రభా
పటలముఁగప్పనుప్పతిలి • భండనవీథి నృసింహభీకర
స్ఫుటపటుశక్తి హేమకశి • పుస్వదళించి సురారిపట్టినం
తటఁ గృపఁజూచితీవెకద • దా... 69

చ. పదయుగళంబు భూగగన • భాగముల న్వెసనూని విక్రమా
స్పదమగు నబ్బలీంద్రునొక • పాదమునం దలక్రిందనొత్తి మే
లొదవ జగత్త్రయంబుఁ బురు • హూతునకియ్యనటుండ వైన చి
త్సదమలమూర్తి వీవెకద • దా... 70

ఉ. ధారుణిఁ జాపఁజుట్టిన వి • ధంబునఁగైకొని హేమనేత్రుఁ డ
వ్వారిధిలోనఁ డాగినను • వానివధించి వరాహమూర్తివై
ధారుణిదొంటికైవడిని • దక్షిణశృంగమునన్ ధరించి వి
స్తారమొనర్చితీవెకద • దా ... 71

చ. సురలునుతింపఁగాఁ ద్రిపుర • సుందరులన్ వరియింప బు
ద్ధరూపరయుఁగఁ దాల్చితీవు • త్రిపురాసురకోటిదహించు నప్పుడా
హరునకుఁదోడుగా శరశ • రాసన బాణముఖోగ్రసాధనో
త్కరమొనరించితీవెకద • దా... 72

చ. మనమున నూహాపోహలు • మర్వకమున్నె కఫాదిరోగము
ల్దనువున నంటిమేని బిగి • దప్పకమున్నె నరుండు మోక్షసా
ధనమొనరింపఁగా వలయు • దత్త్వవిచారముమాని యుండుటల్
తనువునకున్ విరోధమిది • దా... 73

ఉ. వారిచరావతారమున • వారిధిలోఁ జొరబాఱి క్రోధ వి
స్తారగుఁడైన యా నిగమ • తస్కరవీర నిశాచరేంద్రునిన్
జీరివధించి వేదములు • జిక్కఁడలించి విరించికిన్ మహో
దారతనిచ్చితీవెకద • దా... 74

చ. కరమనురక్తిఁ మందరము • గవ్వముగా నహిరాజు ద్రాఁడుగా
దొరకొని దేవదానవులు • దుగ్ధపయోధి మథింపుచున్న తో
ధరణిచలింప లోకములు • తల్లడమందఁగఁ గూర్మమై ధరా
ధరము ధరించితీవెకద • దా... 75

చ. ఇరువదియొక్కమాఱు ధర • నీశులనెల్ల వధించి తత్కళే
బర రుధిరప్రవాహమునఁ • బైతృకతర్పణమొప్పఁ జేసి భూ
సురవరకోటికి న్ముదము • సొప్పడ భార్గవరామమూర్తివై
ధరణి నొసంగితీవెకద • దా... 76

చ. దురమునఁ దాటకిన్ దునిమి • ధూర్జటివిల్లు నుగ్గాడి సీతనున్
బరిణయమంది తండ్రిపను • పూని ఘనాటవి కేఁగి దు
స్తరపటుచండకాండకులి • శాహతి రావణకుంభకర్ణ భూ
ధరములఁ గూల్చితీవెకద • దా... 77

చ. అనుపమయాదవాన్వయ • సుధాబ్ధి సుధానిధి కృష్ణమూర్తి నీ
కనుజుఁడు గాఁ జనించి కుజ • నావళినెల్ల నణంచి రోహిణీ
తనయుఁడనంగ బాహుబల • దర్పమునన్ బలరామమూర్తివై
తనరినవేల్పు వీవెకద • దా... 78

ఉ. సంకరదుర్గమై దురిత • సంకులమైన జగంబుఁ జూచి స
ద్వ్యంకమలీల నుత్తముతు • రంగము నెక్కి కరాసిఁ బూని వీ
రాంకవిలాసమొప్పఁ గలి • కాకృతి సజ్జనకోటికి న్నిరా
తంక మొనర్చితీవెకద • దా... 79

చ. ముదమున కాటపట్టు భవ • మోహమదద్విరదాంకుశంబు సం
పదల కొటారుకోరికల • పంటవలంబున కాదివిత్తు దు
ర్మదన జయించుత్రోవ వి • పదాబ్ధికి నావగదా సదాభవ
త్పదముల నామసంస్మరణ • దా... 80

చ. దురితలతానుసారి భవ • దుఃఖకదంబము రామనామ భీ
కరతరహేతిచేఁ దెగవ • కాచకతేఁజనకుండ కుర్వ నే
దరిఁగొనుమిరదు చెందుఁ శిఖ • దార్కొనినన్ శలభాదికీటకో
త్కరములు లీనమైచనవె • దా... 81

చ. హరిపదభక్తి నింద్రియజ • యాన్వితుఁడుత్తముఁ డింద్రియంబులన్
మఱువక నిల్పినాఁడనను • మధ్యముఁ డింద్రియపారవశ్యుఁడై
పరగినచో నికృష్టుఁడని • పల్కఁగ ధర్మవిదుల్ వినంటి నా
దరమున నెట్లు కాచెదవొ • దా... 82

చ. వనకరి చిక్కె మైనసకు • వాచవికిం జెడిపోయె మీను తా
వినికికిఁ జిక్కెఁ జిల్వ • వేదుఱుఁజెందెను లేళ్ళు తావిలో
మనికి నశించెఁ దేఁటి తర • మా యిరుమూఁటిని గెల్వనైన మా
ధనముల నీవె కావనగు • దా... 83

చ. కరములు మీకు మ్రొక్కులిడఁ గన్నులు మిమ్మునె చూడ జిహ్వ మీ
స్మరణ దనర్ప వీనులు భ • వత్కథలన్ వినుచుండ నాస మీ
యఱుతను బెట్టు పూసరుల • కాసగొనన్ బరమార్థసాధనో
త్కరమది చేయవే కృపను • దా... 84

చ. చిరతర భక్తినొక్క తుల • సీదళమర్పణ చేసినాఁడ ఖే
చరగరుడోరగప్రముఖ • సంఘములో వెలుఁగున్ సదా భవ
త్సుందరదరవింద పాదములఁ • బాయని సద్గతి వారికెల్ల త
త్పరమఱ చేతిధాత్రిఁగద • దా... 85

ఉ. భానుఁడు తూర్పునందుఁ గను • పట్టినపావకచంద్రతేజముల్
హీనతఁ జెందినట్లు జగ • దేకవిరాజితమైన నీపద
ధ్యానము చేయుచున్నఁ బర • దైవమరీచుల డంగకుండునే
దానవగర్వనిర్దళన • దా... 86

ఉ. నీమహనీయతత్త్వరస • నిర్ణయబోధకథామృతాబ్ధిలోఁ
దామును గ్రుంకులిడక వృ • థాతనుకష్టముఁ జెంది మానవుం
డీమహిలోకతీర్థముల • నెల్లమునింగిన దుర్వికారహృ
త్తామసపంకము పోవునె • దా... 87

ఉ. కాంచనవస్తుసంకలిత • కల్మషమగ్నిపుటంబు బెట్టివా
రించినరీతి నాత్మనిగు • డించిన దుష్కరదుర్మలత్రయం
బంచితభక్తియోగ దహ • నార్చిఁ దగుల్పక పాయునే కన
త్కాంచనకుండలాభరణ • దా... 88

ఉ. నీసతి పెక్కుగల్ములిడ • నేర్పరి లోకము కల్మషంబుగా
నీసుత సేయు పావనము • నిర్మితకార్యధురీణదక్షుఁడై
నీసుతుఁ డిచ్చు నాయువులు • నిన్ను భజించిన గల్గకుండునే
దాసులకీప్సితార్థములు • దా... 89

ఉ. వారిజపత్రమం దిడిన • వారి విధంబున వర్తనీయ మం
దారయరొంపిలోన దను • వంటని కుమ్మరపుర్వురీతి సం
సారమునన్ మెలంగుచు వి • చారగుఁడై పరమొందుఁ గాదె న
త్కారమెఱింగి మానవుఁడు • దా... 90

ఉ. ఎక్కడి తల్లిదండ్రి సుతు • లెక్కడివారు కళత్రబాంధవం
బెక్కడజీవుఁ డెట్టితను • వెత్తినఁ బుట్టుచుఁ బోవుచున్నవాఁ
డొక్కఁడె పాపపుణ్యఫల • మొందిన నొక్కఁడె కానఁగాఁడు నే
రొక్కఁడు వెంటనంటి భవ • మొల్లనయా కృపఁజూడవయ్య నీ
టక్కరి మాయలందిడక • దా... 91

చ. దొరసిన కాయము ల్ముదిమి • దోఁచినఁ జూచి ప్రభుత్వము ల్సిరు
ల్మెఱుపులుగాఁగఁ జూచి మఱి • మేదినిలోఁ దమతోడివారు ముం
దరుగుటఁ జూచి చూచి తగు • నాయువెఱుంగక మోహపాశము
ల్దరుగనివారి కేమిగతి • దా... 92

చ. సిరిగలనాఁడు మైమఱచి • చిక్కిననాఁడుఁ దలంచి పుణ్యముల్
పొరిపొరి సేయనైతినని • పొక్కినఁ గల్గునె గాలిచిచ్చుపై
గెరలినవేళఁ దప్పిఁగొని • కీడ్పడువేళ జలంబుఁ గోరి త
త్తరమునఁ ద్రవ్వినన్ గలదె • దా... 93

ఉ. జీవనమింకఁ బంకమున • జిక్కినమీను జలింపకెంతయున్
తావుననిల్చి జీవనమె • తద్దయుఁ గోరువిధంబు దొప్పడన్

దావలమైనగాని గుణిఁ • దప్పనివాఁడు తరించువాఁడ యా
తావకభక్తి యోగమున • దా... 94

చ. సరసుని మానసంబును ర • సజ్ఞుఁ డెఱుంగును ముష్కరాధ ముం
డెఱిఁగి గ్రహించువాఁడె కొల • నేక నివాసముగాఁగ దర్దురం
బరయఁగనేర్చునెట్లు విక • చాబ్జమరందరసైక సౌరభో
త్కరము మిళిందమొందుక్రియ • దా... 95

ఉ. నోచినతల్లిదండ్రికి త • నూభవుఁ డొక్కఁడెజాలు మేటిచే
చాఁచనివాఁడు వేరొకఁడు • చాఁచిన లేదన కిచ్చువాఁడు నో
రాచినిజంబెకాని పలు • కాఁడనివాఁడు రణంబులో నమై
దాఁచనివాఁడు భద్రగిరి • దా... 96

ఉ. శ్రీయుతజానకీరమణ • చిన్మయరూపరమేశ రామ నా
రాయణ పాహిపాహి యని • ప్రస్తుతిఁజేసితి నామనంబునన్
బాయక కిల్బిషవ్రజ వి • పాటన మందఁగఁజేసి సత్కళా
దాయఫలంబునాకియవె • దా... 97

ఉ. ఎంతటిపుణ్యమో శబరి • యెంగిలిఁగొంటివి వింతగాదె నీ
మంతనమెట్టిదో యుడుత • మేనుగరాగ్రనఖాంకురంబులన్
సంతసమందఁజేసితివి • సత్కులజన్మము లేమిలెక్క వే
దాంతముగాదె నీమహిమ • దా... 98

ఉ. బొంకనివాఁడె యోగ్యుఁడరి • బృందములెత్తినచోట జివ్వకుం
జంకనివాఁడె జోదురథ • సంబున నర్థికరంబు సాచినన్
గొంకనివాఁడెదాత మిముఁ • గొల్చిభజించినవాఁడె పోనిరా
తంకమనస్కుఁ డెన్నఁగను • దా... 99

చ. భ్రమరము కీటకంబుఁగొని • పాల్పడి ఝుంకరణోపకారియై
భ్రమరముఁ గాఁదనర్చునని • పల్కఁగఁజేసి భవాదిదుఃఖ సం
తమమెడలించి భక్తజని • తంబుగ జీవుని విశ్వరూప త
త్త్వమున భజించెవేమఱును • దా... 100

చ. తరువులు పూచికాయలగు • తత్కుసుమంబులుపూజగా భవ
చ్చరణముసోఁకి దాసులకు • సారములై ధనధాన్యరాసులై

కరిభట ఘోటకాంబరని ♦ కాయములై విరజానదీసము
త్తరణ మొనర్చు చిత్రమిది ♦ దా ... 101

ఉ. పట్టితి భట్టరార్యగురు ♦ పాదములిమ్మయి నూర్ధ్వపుండ్రమున్
బెట్టితి మంత్రరాజమొడిఁ ♦ బెట్టితి నయ్యమకింకరాళికిన్
గట్టితిబొమ్మ మీచరణ ♦ కంజములందుఁ దలంపుఁ బెట్టి పో
దట్టితిఁ బాపపుంజముల ♦ దాశరథీకరుణాపయోనిధీ. 102

ఉ. అల్లన లింగమంత్రి సుతుఁ ♦ డత్రిజగోత్రజుఁ డాదిశాఖ కం
చర్లకులోద్భవుండనఁ బ్ర ♦ సిద్ధుఁడనై భవదంకితంబుగా
నెల్లకవుల్ నుతింప రచి ♦ యించితి గోపకవీంద్రుఁడన్ జగ
ద్వల్లభ నీకు దాసుఁడను ♦ దాశరథీ కరుణాపయోనిధీ. 103

దాశరథీశతకము.

సంపూర్ణము.

శ్రీరస్తు.

ప్రసన్నాంజనేయశతకము.

సీసపద్యములు.

శ్రీరామమూర్తికి శిష్యుఁడవై గదా ధారాళముగ మాయ దాఁటినావు
సీతకుంగరమిచ్చి చేరి మ్రొక్కఁగఁగదా నీతిమార్గముఁజాల నేర్చినావు
రాక్షసాధ్యక్షులరాల్చి వేయఁగఁగదా మోక్షకారణనామమొందినావు
గిరిరాజమును దెచ్చి గిరిధారికొసఁగఁగా మేరమీఱఁగ యోగమెఱిఁగినావు
గీ. చంచలుఁడఁ జెప్పఁదను నీదుచరితమెఱుఁగ
కేసరీపుత్ర శతకంబుఁ గీర్తి మెఱయ
వరకవీంద్రులఁ గోరిచెద వసుదకాయ
ధరను చిత్తూరిపుర ప్రసన్నాంజనేయ. 1

ఆకాలమున నిన్ను ననుసరింపఁగఁగదా యీకాలమున మేటి యెఱుకగల్గె
నిజముగా నిను మున్ను నెఱనమ్మఁగాఁగదా భజనసేయఁగఁ జాల భక్తిగల్గెఁ
గాపాడుమని నిన్నుఁ గాచియుండఁగఁగాఁగదా నీపాదములపూజ నేఁడుఁ గల్గె
గుణగుణాధికులతోఁ గూడియుండఁగఁగదా గుణవంకములనెల్లఁ గూల్పఁ [గల్గె
గీ. నాదుమర్మంబులెల్లను నాశముగను
వాదభేదంబు లేకను వదరినాను వర... 2

తల్లులుదండ్రులు దనయులుతనయలు నల్లుఁడుగూతుండ్రు నాండ్రుబిడ్డ
తల్లులు నవ్వలుఁ దాతలు చెల్లెండ్రు బావలు మఱఁదులు బంధుగులును
భవబంధములు మఱి భావలు వేసము లబ్బములు భామలు వ్యసనములు
నేనుఁ గుల్లోటలు నెమ్మిలు సొమ్ములు బలములు చలములు భవ్యములును [ను
గీ. దక్కనవి యెల్ల నిక్కలితక్కులగును
నిక్కముగ నీదురూపంబు నిక్కలంబు వర... 3

వసుదకాయ-వసు-ప్రకాశము-ద-ఇచ్చునట్టి-కాయ-శరీరముఁ గలవాఁడని యర్థము.

లకెఱుక, కోపంబతాపంబు తాపంబకోపంబు కోపతాపముసంధికో మఱు
తెఱుఁగు, మనసున మాయాయె మాయెమనస్సాయె మనసుమాయల

గీ. నీమనసుగుణంబులెల్లను నీకునెఱుక [సంధిమునులకెఱుక
నాదుసుగుణంబులెల్లను నీకునెఱుక వర... 13

ఎవరుండిననునేమి పృథివిలోఁ గొన్నాళ్లు యువతింబడకనుదీరదెవరికైన
బలువిధాలోచనల్ పరిబలఁజేసిననేమి తలవ్రాలుదప్పదు ధర్మికైన
నిచ్చిపెట్టనిసొమ్ము నిమ్మట్టంగననేల శోకపోకలుగల్గు చాలకైన
బల్గడ్డయముతోడ బ్రతుకుఁజేయఁగనేల కలిగియుండకల్గుకామికైన

గీ. రావి హీనాశలన్నియు రవ్యము గను
మానసంబునఁబెట్టక మఱుఁగునరుఁడు వర... 14

గుమవుదెల్పిన సూటిగురుపుత్రుఁడెఱుఁగును బరులుదానివరించిపట్టలేరు
ఫలములచవి మొల్లవత్తులెఱుంగును కలియుగంబున దానిగానలేరు
పువ్వులవాసనల్ పురుగండ్లెఱుఁగును కొర్రిప్పచేఁదినిగేరు గోర్లలేరు
వేదాంతసారంబు వేదాంతులకుఁదెల్పు మేధాంత లొసాదమెఱుఁగలేరు

గీ. నాకుఁదెలిసిన మర్మంబు లింతయయ్యె
నీకుమెచ్చగఁదెలియుంటె నేర్పుచాల వర... 15

యెన్నిజన్మమున్నెత్తి యేమేమిచేసితో యిన్నాళ్లకునీదుయిష్టమాయె
నెందెందుఁ జన్మ నేమేమిచేసిరో యింపుఁబుట్టఁగనీదు యిష్టమాయె
సహామునందెంత నేనాయాసపడితినో యిహమునందుననీదు యిష్టమాయెఁ
గష్టజీవుఁడనయ్యుఁ గలినేమిచేసితో భ్రష్టుఁడనేనీదు యిష్టమాయె

గీ. ఇంకమీఁదటనేను నీవరులఁగూడి
సంకటంబులఁబడి చాల సమయఁజాల వర... 16

మూఁతిఁజక్కఁగఁదిప్పి ముద్దిడరాదని జాతినీతులుదెల్పఁ గోఁతిమూప
మంచివాఁడటంచు మాటఁబాడితిఁగాని పంచమునేర్పటకు గాంచనైతి
నిజమైనదైవంబు నీవొక్కఁడేయనుచు భజనసేయఁగలేద భక్తిగాప
మన్నదూరుటకేమి నిత్యబాధ్యతలేద నన్నుఁగృపంజూడు నలినినేత్ర

గీ. నన్నుదయఁజూడకుంటె నీయబ్బసొమ్ము
కన్నతెట్టఁగఁ జేసేమిం సేయఁగలవు వర... 17

మూగవాఁడవై తెనాముందుగానిలుచుండి జగడమాడిననాఁడుఁ జగతి
లోన, చదువులెల్లనుమానిరహంకారమునజేరితుదకుగొట్టితిజూడు తెరవు
లోన, మనసుఖడ్గముజేసిమాయనుదెగవేసిఘనముబొందితిజూఁడు కనుల
లోన, నీవరంబున నేనునిర్మలుండైసాను సేవజేసెద జూడుదోవలోన

గీ. మనకుభేదంబులేల యీమహినిజాల
కనకసింహాసనమునెక్క కర్మముగాను వర ... 18

నిన్నువర్ణనసేయ నేనెంతధన్యుండ నన్నుదండనసేయనలవుగలదు
నిన్నుదృష్టినిజూడ నేనెంతజ్ఞానుండ నన్నుగన్నులఁజూడునాథనాథ
నిన్నుభూషణజేయ నేనెంతభక్తుండ నన్నుదూషణసేయ దగునునీకు
నిన్నుదిట్టించంగ నేనెంతవాఁడను నన్నుగొట్టించను దగునునీకు

గీ. బరులునీలాగుఁనీతోఁటు వంతమునకు
సరిగఁగూర్చుండి సాధించిగెలవగలరె వర ... 19

నీకంటెదేవుడు నెవ్వఁడుఁగల్గఁడు నాకంటెహీనుండు నరయలేఁడు
నీకంటెసరసుండు నెవ్వండుగల్గఁడు నాకంటెచపలుండు నరయలేఁడు
నీకంటె కర్ణుండు నేలోకమునలేఁడు నాకంటెలోభియు నేడలేఁడు
నీకంటెబలియుఁడు నెక్కడనున్నాఁడు నాకంటెవ్యర్థుండు నేడలేఁడు

గీ. నీకు నేనెంతలొంగినా నీవునిటుల
రాకయుండుట న్యాయమె రాజరాజ వర ... 20

నీనామమునునమ్మి నేసిద్ధుఁడనుఁగాను నానోముఫలమేమి యాంజనేయ
నేనేమిసేయుదు నెక్కఁడికరుగెదు నామొరవినవేమి రామభక్త
నీయోగముననీవు నిర్మలుండయినావు నాయోగమిదియేమి రామభక్త
భాగ్యంబుకల్గిన భానుజమంత్రివై రాగ్యంబునీకేల రామభక్త

గీ. నిన్నుదల్చెదుభక్తునినేల లేక
చిన్నగనువెళ్ళిపోవుటే పెద్దతనము వర ... 21

నేనంటె తడిమేను నీయబ్బసొమ్మని దోవలుగట్టుకొఁదోఁచినాన
సొక్కుపుప్పొడిఁదెచ్చి సొగసైననీమోము పుక్కిటపైజల్లి పూసినాన
నీకంఠనరముపైనాకన్నులొలయించి లాలనచేఁబట్టి లాగినాన
నీలావుతొడలపై నేనుండవలెనంచు నేర్పులాడిపెచూరువేఁచినాన

గీ. యెల్లతప్పులునావియు యెన్నఁబోకు
తన్నితేతన్ను తామసంబడచినన్ను వర... 22

ఘడమిని ననుఁబోలు పురుషుండుగలుగునే పాపతనంబునఁ బట్టినాను
కడుపుసాగుటకొఱకుఁ గాచికోరగలేమ దుడుకుతనమునదిడ్డిదూరినాను
అక్కడిక్కడఁ జూచి యానందమున నిల్చియొక్కటి వేషంబు వేసినాను
కన్నులు రెండును కరములమూసుక చిన్మయానందంబుఁ జెందినాను
గీ. దీనిభావంబు నరులకుఁ దెలియఁబోదు
జ్ఞానవంతులకందఱి కెఱుకయగును వర... 23

మాయలోఁబడిచిక్కి మాఁగిమూగుచుజనుల్మాయను దెగఁగోసి వేయ లే
రు, గాలిమీఁదికిఁదీసి గంగలోఁ పలఁగల్పి పూలతోఁటలఁబూలుగోయ లేరు
పంచవన్నెలు కనులవారాడఁగను జూచిమించి వేడుకతోఁడ మేయ లేరు
యీషణత్రయములనే కాతురినిఁ గూర్చిభాషలాడఁగ జూచికట్టలేరు
గీ. యోగమార్గంబు లెఱుకచేమఱిగిఁచూచి
నాగలోకంబులో నిన్ను నమ్మినాను వర 24

మీనరంబగుమేటి మీసంబుకలదేని దాసునిదయఁజూడు దైవరాయ
ఫాలనేత్రముగల్గు ఫణిపతివైతె నీబాలునిగృపఁజూడు భాసురాంగ
నాడెమెచ్చగఁ గల్గునరపతివైతేనినారెనారెఋబల్కు సారగాత్ర
కరములెచ్చగ గల్గుకనకభూషణుఁడైతె వరములెచ్చగనిమ్ము వసుదకాం
గీ. సత్యమేనిత్యమంచు నీసరసఁజేరి (య
బత్యమిమ్మని యీలాగు వేడినాను వర... 25

ఆనందమయమగు ఓంకారరాజిత ఆనందమునుగన్న హాయిఁదెలియు
జ్యోతినిఁగనుగొన్న జోకతోలోపలఖ్యాతిగా జ్యోతిలింగంబుఁదెలియుఁ
గర్ణరంధ్రములలో గణగణనాదంబు స్వర్ణకాంతనుగన్న సత్తుదెలియు
మూలయింటినిఁజేరి ముక్తినిఁగనుగొంటె కాలహేతువులెల్లఁగనులఁదెలి
గీ. దన్నునెఱిఁగెడి తారకంబఱియు లేక [యుఁ
నిన్నువిడనంటె నీవేమిసేయగలవు వర... 26

బండసంసారాన బ్రిదుకఁజాలకఁజిక్కి కుండనెత్తికిఁదెచ్చుకొనఁగనేల
పప్పుబియ్యము నేయి కటువుప్పు లేకున్న నప్పులు పెట్టినారి నడుగనేల

చైత్రమపొట్టకు బానలు తెగనేర్చి మెత్తగా రోషమేల మొక్కనేల
ధర్మంబువిడనాడి కర్మంబు కొడిగట్టి మర్మంబులో బొర్లి మరుగనేల
గీ. సాధులనుగూడి సంతోషకరముచేత
నీదుచరితంబుఁ గనుగొన్న నేర్పుకాదె వర... 27

మోసమింపుగఁ జేసి మోముఁజూపకపోతె దాసునికడ తేరుదారియేది
శక్తి నీయందుంచి ముక్తిఁజూపకపోతె భక్తుఁడు కడతేఱు బాటయేది
మేనుఁ జక్కఁగఁ జూపి మేలొసఁగకపోతె శిష్యుఁడు కడతేఱు శీలమేది
చరణకంజముఁ జూపి చపలమణపకపోతె పరదేశి కడతేఱు పరమమేది
గీ. యెంతనీమాయ యాత్మసంరక్షణాయె
సంశయంతకు నామీఁద చలమదేమి వర... 28

వెఱ్ఱివారలకైన వేషగాండ్రకునైన యెఱ్ఱవనితలమీఁద నిష్టమాను
మోహంబు చెడ్డది మోసంబు వచ్చును దేహంబుఁ దెలియక తిరుగరాదు
జ్ఞానంబుచేత నజ్ఞానంబు చెడగొట్టి ధ్యానంబు సేయగాఁ ధ్యానమౌను
పెద్దలదర్శించి పెంపారు మంత్రము ముద్దుగా వినుఁజూచి ముక్తుఁడౌను
గీ. నేత్రములయందు నీవున్న నెలవు దెలిసి
జాత్రసేయరు జగతి నజ్ఞానజనులు వర... 29

నీమంత్రసూత్రంబు నిలిచిసాధింపఁగా నామనంబుద్ధులు నడఁగిపోయె
నీచిత్రమానంద నృత్యంబుఁ జూడఁగా నాచిన్నబుద్ధులు నష్టమాయె
నామీఁద దయగల్గు నాఁటనుండియుఁ గదా నాయఘౌఘంబులు నెత్తివంపనాయె
నీసొంపులెల్లను నెమ్మితోఁ జూడంగ నాసొంపులెల్లను నాశమాయె
గీ. నింపుగా నిన్నుఁ బల్మారు వేఁడుకొనఁగ
వంపులెల్లను తీవితో వంచినావె వర... 30

ఆదివారమునాఁడు అఖిలేశ నినుగూర్చి మోదమలరగ నేను మొక్కలేద
సోమవారమునాఁడు సూర్యదేవునిఁ దలఁచి సొంపుగా గంధంబుఁ బూయలేద
భౌమవారమునాఁడు భూమిదేవినిఁ దలఁచి రామనామములెల్ల వ్రాయలేద
సౌమ్యవారమునాఁడు సకలస్వాములఁ దలఁచి కామ్యములఁ బండించి కాల్చలేద
గీ. యొకకన్నడ యింకనైన నేలుమనఁగ
పాలుమాలక విడనాడి పాదమిమ్ము వర... 31

పదివన్నెబంగారుపమునుజేసినయట్లు మృదువయినమాటలు రమణులకెచ్చు
కనుపుఁగొనుకవచ్చి పనులగేసినయట్లు పనగల్గునాథుఁడు పడతికెచ్చు
భయములేకసుధనముప్రయముజేసినయట్లు దయఁగల్గుధనికుఁడు దాసికెచ్చు
చ్చు, మహిమంతులకుజ్ఞాన మాన్యముండినయట్లు పతివ్రతురాలికి పసుపు
గీ. వీరలకునెల్ల మేటినీవీర్యమెచ్చు [హేమ్చు
మూరఁగల్గినచేలంబు మూఁదికెచ్చు వర... 32

రామయనాక్యంబు రాజ్యమెల్లనునిండి నామాననంబున నలరగంటి
రామాయణమువినిరాత్రిమేల్కొని సామాన్యముగరానిస్థలముగంటి
రక్తిమాఁజెందక రాజ్యంబువిడనాడి ముక్తికాంతనుఁబొంది మునుగంటి
యతిరహస్యంబైన యమునన్నముగెలింగి నుతిఁజేసి నిన్ను నేనొనరగంటి
గీ. నిన్నుఁబొగడుచు నెగడెద నిర్మలాంగ
నన్నుదూషించి నరులెల్ల నవ్వనేమి వర... 33

రిక్కప్రోకకొక్కచంద్రుఁడుండినయట్లు దిక్కులకేకాశరొక్కటుండు
గిరిగుహాంతరముల గీర్వాణులున్నట్లు సరసవాగులయొద్ద సత్యముండు
రెడ్డికాపులుగూడి రాగులిత్తినయట్లు వడ్డికిచ్చోరికి వ్యసనముండు
మల్లెపూతావులు మనుజులెత్తిగినయట్లు మొల్లెలుండినయింటమోహముం
గీ. నీకునిన్నటికంటెను నీతియుండు [డు
లోకమందున నీవంటి లోలుఁడెవఁడు వర... 34

స్త్రీలమేలిమిఁచేసి సిగ్గువిడుచుటకంటెఁ గాలువిచేఁజిక్కకాలవచ్చుఁ
దన్నుఁదాఁదెలియక తడమాటుటకంటె సున్నపామెనుదుమికి సుకియవ
బెద్దలనిందించ పెనుగులాడుటకంటె మేఁకగాపందుల మేపవచ్చు[చ్చుఁ
పసిబాలురనుగూడి పతనఁజేయుటకంటె గన్నేరుపాలు త్రాఁదాగవచ్చు
గీ. చదువుఁజదివిన జనులకుఁజాగమేది
చదువుఁజదువని చాకలి నవయుగాదె వర ... 35

పరపరిత్యర్థంపు పనులుచేసెడువారల్ వ్యర్థులైపోదురు వ్యక్తిలేక
విపరీతకర్మముల్ వెరపకచేతురు చపలాత్ములై చాల చలముమోఱియఁ
గాయమెచ్చుగఁబెంచి కాంతిఁజేతురునరుల్ మాయసేతలటంచు మానలేరు
పాదులకొడిగట్టి పదురుచుందురుచాల వేదశాస్త్రంబుల విడువలేరు

గీ. పతితపావనిఘోషమ చిన్మయానందమూర్తి
పడఁకుదీరగ నొకమాట వదరిపోర వర... 36

నీవెఁవరునేనెవరు నీమూఁతియొవఁడెఱుఁగు గావరంభా నీకుఁ గంటదేమి
తేఁగారిన మేదీవి యొందాండివచ్చితి మీాయూరుఁజెవ్వము మీాటుగాను
నీపేరుఁజెపుమంటె నిశ్చింతతోనన్నుఁ గాపాడవాలెఁకంచుఁ గపటముగను
మీారల్లిఁదండ్రివరు మిథ్యలు లెగదెంచు కోఁతివై ననునీవుకొలుకులేమి

గీ. అహాహానీపేరు హనుమంతుఁ డందురిగాక
నీవు నాముందునిలచి నన్నేలుకోర వర... 37

పానవాలకించరా మమ్మదీవించరా వెన్కఁగూడివచ్చు నీవేళరామ
చాలగోపించకు శాంతంబుపడుసుంత మానవజన్మంబు మాన్పు రామ
దోషంబులెల్లనుదొలఁగంగఁద్రోయుమీా ఘోషంబునలదురఘోరరామ
కాలత్వముననూయ భాకులకేరోసి కలతలులేక నిన్గంటిరామ

గీ. మూఢుఁడనునిన్ను మమ్మున్ను వేఁడ లేద
నాఁడునాల్గాజుమాట్లు నిన్ గూడినాను వర... 38

కలగంటిమేల్కాంటి కన్నులాకాశాన విలవింఁబడిపోర్ల వినికిగంటి
ధగధగద్ధగమించుదంటగాఁబరమందఁబోగలు వెళ్ళఁగఁజూచిపగలుగంటిఁ
దలఁపులెల్లనుమూసితలఁపుతోగురుమాటిమొంబుపాలోకెంత మొఱయగం
పరిమళంబులుజాజిపద్మము ల్దగనున్నగిమీాఁద నీరూపుతిరుగగంటి [టి

గీ. వానజడిఁగంటి వడినీళ్లుకాఁగఁగఁటి
దీనరతుక నీవంటివానిఁగంటి వర... 39

ఇంతకోపమదేలయీామాయజన్మంబులెంతకాలమునుంచితొత్తనాము
నిఁకన్నె నదయనుంచి యిష్టులాగున్ఁజేయు ఛలము లెందుకు వేష్టచాలనా
మొ, తదమత్సరుఁడనయ్యమునుపునిన్నుడఁబాసిపోదుమఁజేయుఁగఁగదా
కొడుకులామెఁ, దలఁపులోనుంచినాతప్పు లెంచఁగ నేల యులపటఁబడఁజా

గీ. ముచ్చవలెనీవు విచ్చేసిముద్దుఁబెట్టి [ల నప్రమేయ
బల్లిఁబలికించి పసిబిడ్డఁబాయునేల వర... 40

ముట్టుముట్టనివరులు ముట్టవద్దనియేరు ముట్టకుండనుగదా ముక్తిగలదు
స్నానసంధ్యలుచేసి శ్రీమనొందుచుండుదుస్నానసంధ్యలనేమిసారముండి

పూవులాకులు దెచ్చి పూజసేతురునరుల్ పువ్వులాకులనేమి పూజగలదు
కర్పూరహారతుల్ గలయఁజేతురునరుల్ కర్పూరమున నేమిగలదు ముక్తి
గీ. తేజమును గన్నదానను దేజమగును
దానిలో మర్మమెఱిఁగినఁ దైవమగును వర... 41

కుక్కపిల్లలఁగొట్టి గూఁగుదుమనవేల నక్కపిల్లకు నరుజు గరపనేల
గాడ్దెపిల్లకు బ్రహ్మజ్ఞానబోధనమేల బూర్దెలోపలబుద్ధిపొందనేల
నీతిమంతులకింత నిద్రమోహంబేల జ్యోతిచూడనివారిజోలియేల
పరదేశులకు సొంపుపడక మంచంబేల గురుపుత్రులకు బంధగుణము లేల
గీ. నిన్ను వర్ణింపనాకేమి నేర్పవలెను
నన్ను బోషింప నీకేమి తెన్ను లేదు వర... 42

కొండకోతిని దెచ్చి కొమరుగానుంచిన నిలుచునా యిదియేమి నీటుగాద
అడవిమృగములఁగట్టి యపనిలో విడిచిన నడుచునా యిదియేమి నగవుగాద
అవివేకులను దెచ్చి చదువుఁజెప్పిననేమి సువివేకులౌదురా సూరివినుత
చిలుకపిల్లలఁ దెచ్చి చెలువుతో సాఁకిన నిలుచునా బుద్ధినిమెగిరిపోవ
గీ. మందబుద్ధులు గలయట్టి మనుజతతులు
సుందరంబైన మోక్షంబుఁ జెందుటరుదు వర... 43

నేఁజేయుధర్మంబు నేఁజేయుకర్మంబు నేఁజేయుమర్మంబు నీకునెఱుక
నేఁజేయుయోగంబు నేఁజేయుభోగంబుఁ నేఁజేయు త్యాగంబు నీకునెఱుక
నేఁజేయుపాపంబు నేఁజేయుపుణ్యంబు నేఁజేయుమోహంబు నీకునెఱుక
నేఁజేయుగమనంబు నేఁజేయునరసంబు నేఁజేయుభక్తియు నీకునెఱుక
గీ. కన్నులకునంచితంబైన కాంతినెఱుక
నిన్ను నమ్మిన నరులకు నేమియెఱుక వర... 44

అప్పులేనియు గంజియపడకైనా చాలుపప్పునేతులు వడలువడసినట్లు
జపములో భక్తులయుడికుడిపితె చాలుఁ దపముల వేయేండ్లుదవిలినట్లు
రాజుగానటి చెడు రమణిగల్గినజాలు రాజకూతురుని పెండ్లాడినట్లు
దేహంబునెవరిని దెలిసియుండినఁజాలు మోహంబుతగగాల్చివఁంచినట్లు
గీ. బంధములువీడినీకుఁ దాభక్తుఁడైన
సుందిరంబున సీతతోడ మాట్లాడినట్లు వర... 45

గర్వులతోఁగూడి గంతులేయుటకంటెఁ జెఱువులోఁబడి కాను చేదుట మేలు, మాయవాదులఁగూడి మతములెంచుటకంటెఁ గాయమంత్యము జేసి కాల్పమేలు, పంతానికొడిఁగట్టి పరుగులాడుటకంటెఁ గుదురుగాఁ దానూరకుంట మేలు, ఆలుబిడ్డలనేల నన్ృతమాడుటకంటె నాలుక వేతెంచివేయు

గీ. నిన్నుగొలిచెడు నిర్మలభక్తజనుల (మేలు,
చిన్నబుచ్చుటకన్నను చెడుట మేలు వర... 46

బ్రహ్మఁడఁదెల్చెడివాఁడు బలవరాక్రిముఁడౌను బ్రహ్మఁజూచిన వాఁడు బ్రహ్మమౌను, యోగమెఱుఁగనివాఁడు యోగిగాకుండును యోగమెఱిఁగినవాఁడు యోగియౌను, భక్తినెఱుఁగనివాఁడు బంధజాలండౌను భక్తినెరిఁగినవాఁడు ముక్తుఁడగును, మోహమడఁచనివాఁడు మోక్షిగాకుండును మోక్షమడఁచినవాఁడు మోక్షుఁడగును

గీ. అందమైనట్టి నీపాదమందునిల్చి
బిందు వెఱిఁగినవాఁడె యోసంముఁడగును వర... 47

ఇల్లాలితోఁబొంది యిష్టమెచ్చినరీతి సల్లాపమాడు సంసారభోగి తారకాంతర్లక్ష్య తన్మయంబునఁ జేరిదూరయాత్రిలుపోఁడు దూరదర్శి ధర్మకార్యమునందు దాసోహమనిచేరి కర్మవడంచిన కపిలుఁడగును మానసపూజలో మర్మంబుఁ దెలిసి సజ్ఞానమందినవాఁడె జ్ఞానయోగి

గీ. పందివలెతిండి దినిచాలపాలుమాలి
సందుగొందులు దిరుగును సారమెడలి వర... 48

కొండశిఖరమువందు కల్పవృక్షముగలదు తిండిపోతులకెల్ల కానరాదు పంచభూతములందు పట్టపేనుఁగునందు కొంచమానులకెల్ల కానరాదు కాళ్లుజేతులులేని కన్యయొక్కతెగలదు రాళ్ళపూజలుచాలరక్తిగాదు పరమపదము జేరఁ బట్టువంత్రిముండ నరకవాత్రిపులదికనమల చేఁదు

గీ. సాధనంబున పెద్దలనాశ్రియించి
బోధఁజేకొన్నవారికి బాధలేదు వర ... 49

మదమత్సరంబులమదమడంచు టెట్లు నదలించి మనసును నడచు టెట్లు మోహబుద్ధుల విడిచి దాసుఁడయ్యెదెట్లు శ్వాసమీఁదుగఁదీసి సాగు టెట్లు ఆశపాశలచేత నన్నమిడిచేదెట్లు ధీశహాయుసు నిన్నుఁదలఁచు టెట్లు

చంచలంబులువదలి శాంతిఁగట్టుటయెట్లు కంచికాశీప్రాప్తిది కాల్చుటెట్లు
గీ. కోపమిడుచక కించిత్తువస్తువడఁచి
పాపులోఁడుత మొలనిండుఁ జొప్పుటెట్లు వర ... 50

పరునిపాపములెల్ల నలఁగదంచక పోతె పరులుబయెవ్వరి కెవరువవనతనయ
శిరసుఁజక్కఁగనిల్పి తిరిగిచూడక పోతెయురముజూపే దెవరుయిహాముసం
దు, తంత్రమెల్లనుమాన్పి తీర్థమివ్వక పోతెతంత్రమధ్యాత్మనదెట్లుగందు
నన్నుదగ్గరఁబిల్చి నగవులాడక పోతె నిన్నునిమ్కవలని యెట్లుగందు
గీ. హాస్యములతోఁడి యానందమయి నవరము
లిత్తువని నిన్నునాదుది లీలఁగందు వర... 51

చిత్తమొక్కటిఁజేసి చెదరనీయక దానిబెత్తెదుస్థళమందు బిగియఁబట్టి
ఆకాశమునసుంచియమృతముచ్చును దానియీకాలమాకాలమనక పట్టి
స్ఫటికవర్ణంబైన పరమాత్మరూపంబు నటనఁజేసును దానినీడ్చిపట్టి
అష్టజ్యోతులు సద్గురాజ్ఞమీరును దానికొష్టిలోపల చాలకష్టపెట్టి
గీ. పూటపూటఁకు నీయొక్కపాదములకు
పాటఁబాడుచు బూజించువాఁడె గురుఁడు వర... 52

కల్లకుక్కనుదెచ్చి నూతిలోఁబడద్రోచి తెల్లసేయఁగనెవరితాతతరము
పొర్లిపోయిన వెనుక పసులమేపకరాను అద్దమందున నెవ్వరబ్బతరము
వేటమార్గముపోయి వనముఘూళిగ సేయమాటియందున నెవరిమాతతర
ము, చక్కనాపెనజూచి చేరిముచ్చటలాడ చుక్కలందుననెవరిచిత్తత
గీ. భక్తిలేనట్టివారలక భయముచ్చి [రము
ముక్తిజూపను యెవరిముత్తాత తరము వర... 53

నిద్రమీరినవాఁడె నిర్గుణపురుషుండు ముద్రఁజూచినవాఁడెమునివరుం
డు, పట్టుబట్టినవాఁడెపరమభాగవతుండు గుట్టుదెలిసినవాఁడెగురువరుండు
పాదవేఁదినవాఁడె సకలసామర్థ్యుండు నాదముడిగినవాఁడె వైష్ణవుండు
భేదమెంచనివాఁడె భక్తిసాత్త్వికుండు ఆదిదెలిసినవాఁడె అతులుండు
గీ. గుణముగల్గినగురునిఁ దాఁగూరిఁజేరి
రణముసాధించువాఁడె పోరాఘవుండు వర... 54

నారికేళములోన నారాయణునివల్ల నీరుపుట్టిన క్రమము నెఱుఁగవల
యు, గాలిలోపలఁజిక్కి గదలుచునుండెడు వేయుకన్నులయింతి వెనుకవ
లయు, మాఁటిమాఁటికిజ్ఞానమార్గంబులో డాఁగిబూటకంబులుచాలఁబూన
వలయు, గన్నదోవలఁబోక కంటివిలాసంబున శ్రీకారగ్రహణంబు సలుపవల

గీ. ప్రాణమాధారమందున్న బాటఁజూచి (యు
ఘ్రాణగన్ధంబులోఁజొచ్చి గొణఁగవలయు వర... 55

ఎక్కడేమియులేదు యోగాంగులకునీవు యొక్కఁడే దైవంబు ఓలిగాను
దేహంబులోఁదన్నుఁ దెలియకుండినభువి పరమజ్ఞానము లేదు పరమపురుష
శక్తి జూచకములు శాస్త్రవాదులకెల్ల భక్తిలేకను రక్తిఁబట్టఁజూడ
పాపపుణ్యంబులు పరదేశులకులేవు కోపహీనులకుండి కామములుగుల

గీ. చావుపుట్టుకలు మఱి సంగచంచలములు
లేవు పరమాత్మునకుఁ దగనెంచిఁజూడ వర ... 56

కండ్లురెంటికిమధ్యఁగరకంకణముఁగట్టి పెండ్లిసేయఁగవలయు పేర్మితోడ
పంచభూతములతోఁ బందిలివేయించి పంచకర్మలచాలఁ బరగవలయు
నుడుగనిషడ్వర్గ సికరతైలముచేతఁ దలకంటవలయుఁ దత్వజ్ఞులైతె
బలువైనకోపాగ్నిఁ బరగపిండిగఁజేసి నలుఁగిడవలయును సాణ్యులైతె

గీ. వానగురుపించి స్నానంబుఁ జేయవలయు
స్త్రీని వల్కించవలయును శ్రేష్ఠముగను వర ... 57

గురుబోధయనుకీర్తి గురిచేతకరమెత్తివనుసఁదప్పక పరులనఱుకువాఁడు
జూపుఁబోల్లకవిల్పి సోల్లదగ్గరనుండి యూపదల్లను నడచువాఁడు
ముక్తికాంతనుజూచి ముదముతోఁగవఁగూడి భక్తిచేవినువక పరగువాఁడు
సకలంబునొకటిని సత్యంబుతనయందు ముఖుళీకంబుగమదినుంచువాడు

గీ. గానయిఁవిచున్నిఁ దెలిసెను మానవుండు
తావకాంఘ్రిల తారకంబని తలంచు వర ... 58

దేహంబుఘనమైన దేవాలయముఁజేసి సోహంబెలిఁగానుసొంపువరచి
కోరికల్లనుకోనసాగునట్లుగాఁ బారిజాతపుపూలు పరగవరచి
మనసుబిత్యముఁజేసి మధురమైనటువంటి తగగఁబొంగలిఁ బెట్టితన్నుమ
రచి, సగుణనిర్గుణములుసమముగాభావించి యగణితంబుగ గురునినమ్మి

గీ. చక్కఁగనునిన్ను చిణచిణనాదమందు [గొలచి
ద్రొక్కి పూరించవలయునీమోముఁదలచి వర... 59

ఎప్పుడైనానన్ను నేలేదినిజమైతే యిప్పుడేవేళ మాయప్పబ్రోవు
వంచనంబులుచేసి వాఁదులాడఁగలేను సుందరంబుగనన్ను సుమతిఁబ్రోవు
సాధుసజ్జనులకు సంగాతికాఁడెవరు నాదరిద్రముఁదీర్చి నన్నుఁబ్రోవు
అన్యాయముగనాకు నలసటెంచఁగనేల సన్యాసినైతి వన్నరగఁబ్రోవు
గీ. మాటమెనిమిది నిరుపతుల్నుడువలేను
మాటలాడక మోక్షంబు మమతనిమ్ము వర... 60

దానధర్మంబులఁ దగతోషములుబోవు మానసపూజలో మమతపోను
యోగసాధనలలో యోచనరాఁగోదునాగ పాముఁబట్టనాథుఁడెవఁడు
యేమితెలియనివాఁడు యేకాంగికాఁబోను కామవామలతోడఁ గలియఁ
బోను, గురువునేమారక గుర్తుచేసెడువాఁడు పరమపదముఁజేర బ్రో
గీ. బాటఁదప్పక నెట్లయిన భక్తినిల్పి (వుఁడోను
చోటుఁ గనుఁగొన్నవారికి చేటుఁలేదు వర... 61

జీతమిమ్మంటేను జాతరచేసేవు నీతిమార్గముఁదప్పి నిలువఁదగునె
కనులఁజూడుమటంటె కలహంబునాతోడ దినదినంబును సేయఁదివురుటేల
ముందునిల్వుమటన్న ముదమున నాతోడ సుందరంబుగ వాదుచూపుటేల
వరములివ్వుమటన్న వదరుచు నాతోడ మరుమాటలాడక మరుగుటేల
గీ. చింతదీర్చుమటన్న నీచిత్తముంచి
కొంతసేపయిన నాతోడ కులుకుటేల వర... 62

దాసజనులకునీవు దక్షకర్తవుగావు మోసమేటికిపొక్క బాసయిమ్ము
భక్తజనులకునీవు బలపరాక్రముఁడవు శక్తిమాయలనెల్ల శరణుమనుము
యోగిజనులకునీవు యోగ్యవంతుఁడగావ నాగతిముందేమి నాథవినుము
పరదేశులకునీవు పరమపురుషుఁడుగావ నరుఁడను నేనిన్ను నమ్మికొలువ
గీ. భాగ్యతులందుఁజూసి నీభజనఁజేసి
మీఁగడను వెన్నతీసి నేమ్రింగలేద వర... 63

మాలమాదిగెలంచు మత్తులై కలిసిను లీలతోయనమందు నిల్వలేను
పుట్టిచచ్చుచుమనుజ పుట్టనేస్తురుజను ల్పట్టుబోవల గుప్పిబట్టలేను

నాకేమనుజులఁజూచి నలఁగిచత్తురుజనుల్ కోరియుల్లాంద్రికోఁగూడ లేరు
బంధవముల్ నేయుబాహ్యులౌనురు జనుల్ కుండలంబున కలిసి చెంద లేరు
గీ. కొండపయినెక్కి కర్పూరకోపుల నర
వెండితట్టను వెలిగించి వెలయ లేరు వర ... 64

ప్రతములన్ని యునుండి వరములం దుదమంటె మతిచక్కఁగా సిల్పమఱుఁగని
యమ, వర్ధకునీపైనపాటఁ బాడుదమంటె పర్వకైనను బుద్ధిపల్కనియదు
పాలేటిలోమునిఁగి పజ్జజేయుదమంటె కాలేటివఱుప్రవన్ గదలనియదు
నరులస్నేహము జేసినాణ్యామందుదమంటెగురునామకరుణనన్గాదనియదు
గీ. నిన్నుఁగొల్చుటకంటె నాచిన్నబుద్ధి
మిన్నపై నిల్పి నీమీఁదభక్తి విడదు వర ... 65

చూపులొక్కటిఁ జేసి మక్కపైచూపింపపాపలంమనవరనుపద ముగం
టి, మనసునొక్కటిఁ జేసి మహిమీఁద నినుపొంచి కనరాని నీయొక్క కరుణ
గంటి, ముప్పిరొక్కటి జేసి మొలత్రాడు పేనించి గొప్పగా నామొలగూర్ప
గంటి, యిష్టమొక్కటి జేసి చేష్టలెల్లను మాని కష్టయోగము మరచి నిష్టగం
గీ. నేమి లేకంటి నీకనన్ను నేలుమంటి [టి
రాములకు నీవు రంగైన వాఁడవంటి వర ... 66

ఏమందు నీమహిమనేమందు నాపుణ్యమేమందు నీచరిత మేమి చెప్పుదు
నాయందు నీకింత నాశకల్గిన దేమొ నీయందు నాయొక్క నేమమేద
ముందు నీనామమే మునముతోఁ దలఁచితి నింద లేమియు లేవు నిన్ను వేఁడ
తల్లిదండ్రులు యెంతతపము చేగనిరో నన్జల్లచూపులఁ జూడు చక్కగాను
గీ. కాలమీలాగు జరుపక కరుణఁ జేసి
బాలకుల నెల్ల వెబిలిచి భక్తి నిమ్ము వర ... 67

మాణిక్యభూషణాంబరములు ధరించి పాద్రినాయికినిఘల్ ఘల్లుమనుచు
సభలోనఁ గూర్చున్న సమబుద్ధిఁ గలనీతి ప్రభువనీయుంచుదానాడుమనుచు
చెప్పవలసిన బుద్ధులప్పటప్పటికి దానొప్పగించక పోతె యప్పటముగ
అంధకారంబైన మాయచీకటియందు బంధకంబట్టించి భంగపరచు
గీ. ననుచు నీలాగు మునిసిద్ధ నరులు పలుక
గనియు నీసాక్షిగను జ్ఞానగరిమ గల్గి వర ... 68

నయముగా ననునిందు నమ్మినారతికేమి భయముగాదెమునిచే భాధ లేదు
మంత్రతంత్రము చేసి మాయసంటకపోతె అంత్రమార్గమునందు నరుగనీకు
అగ్నిపరీక్షచేత నాస్థనందర యున్న మతిహీనులకు మోతుగాదయు
పోనాటికాలక్రాన్నాడి నీ సేవలు శాస్త్రముగ జేయఁ దీరలేదు (లేదు

గీ. తత్త్రరము చేసి దర్పంబు నప్పుఁ జేసి
చిత్తశుద్ధియు లేదంటె నెట్లు గల్గు వర... 69

వరిణవమై యుఁగనివాఁడు పరమభక్తుఁడు గాఁడు గుణహీనుఁడగు వాఁడు గు
ణియుగాఁడు, కీలు దెలియనివాఁడు కీర్తనీయుఁడుగాఁడు పాతకుఁడు వనిబిడ్డ
బ్రదుకబోడు, పెండ్లి లేనియువాఁడు పెద్దసభలకు రాడు బండ్లఁ దోలనివాడు
కుంటిగాడు, ధనహీనుఁడగువాఁడు ధైర్యవంతుఁడుఁగాడు మనసునిల్పని

గీ. కండ్లు మూయక కనుఱెప్పకలయకుండ [వాఁడు మౌనిగాడు
ముండ్లలోఁబడి పోనఁడెమునిపరుండు వర... 70

వాయువుల్బిగఁబట్ట వలతురు యోగులు మాయనాటింటను మట్టలేరు
శాస్త్రమర్యాదలు శాశ్వతంబని జనుల్వాస కారణగురుని వడయలేరు
వట్టిదురాత్మయాంధ వ్యసనులౌదురు జనుల్ గట్టిగా గురుభక్తిఁ బట్టలేరు
కాదుతద్దని వెత్తి కామతామరుజను ల్వాదబింబులకెళ్ల లరయలేరు

గీ. శిక్యమైనున్న వెన్నకు పిల్లిపొంచి
చట్టిఁబడఁద్రోచినట్లుగాఁ బట్టలేరు వర... 71

పిచ్చికుక్కను బట్టి బీఁచ మడఁచినవాఁడె మెచ్చగాఁదగినట్టి మేటిజ్ఞాని
ముసలిపందినిఁగొట్టి మురగఁబెట్టినవాఁడె వసగల్గినట్టి సూపరమజ్ఞాని
మద మేనుఁగనుగొట్టి మరత్రిమొత్తఁగినవాఁడె నిదురసేయఁగఁదగిన నిష్టజ్ఞాని
వనుగురుబడఁగొట్టి వరముఁజేరినవాఁడె యేదియునొల్లని యెలమిజ్ఞాని

గీ. దీనిసారంబుఁ దెలిసిన ధీరులకును
హానిరాఁబోదు వాఁడెపో యోగిజ్ఞాని వర... 72

నీపాదములయాన నిన్నెనమ్మితినయ్య కాపాడునన్ను నాకాలమందు
కాపాడుమిహమందు కాపాడుపరమందు కాపాడుసర్వార్థ సారమందు
కాపాడుమల్పుని కాపాడుమూర్ఖుని కాపాడుమూఢుని కండ్లయందు
కాపాడు బాలుని కాపాడుతనయుని కాపాడుతపసిని కనలులేన

గీ. నన్నుఁ గాపాడు గోపాల నామమొసఁగి
నిన్ను విడువను లేకుం బెవిశ్యకోటి వర ... 73

బోధతోఁ దుశబ్రహ్మ బోధచేకొనలేక బంగితాగను నేర్పు బంధనరుఁడు
భక్తితో విష్ణుని భావమెఱుంగక శక్తి మాయలఁజిక్కి ముక్తిగనఁడు
జ్ఞానమద్గురువుల ధ్యానమందఁగలేక హీనవంతులగలయు హింసనరుఁడు
యోగమనే సాంఖ్యయోగమిాదఁగలేక యూఁగులాడియుఁజచ్చునత్త్వ

గీ. ఇట్టినిష్ఫలవృత్తిచే నేండ్లుగడిపి [రుఁడు
మట్టికే నను కొలఁగాఁడు మాయవరుఁడు వర... 74

మహారాజవనినిన్ను మనసునమ్మినమాటసహజమూబద్ధమా సంధి దెల్పు
గుణవంతుఁడనినిన్ను గురిఁజూపనామాటప్రణవమే జ్యోతియో వరగ దెల్పు
భగవంతుఁడనినిన్ను భజనఁజేయఁగ లేద వగలాయనా దానివడిగఁ దెల్పు
నిజవంతుఁడనినిన్ను నిల్పఁగోయినమాట విజయించి లేగమెవీడఁ దెల్పు

గీ. దెల్పనాదగు భద్రిముల్ దేఁటగాఁగఁ
గల్పు ముక్కోటిసురలతోఁ గల్పవృక్ష వర ... 75

రవ్వంత సేపిడక రమియించితేగదా క్రొవ్వంత ప్రయమాగు గోవమూరు
శోధించికుండలి భేదించితేఁగదా నాదించుకొనిజీవి నాలిఁజేరు
గురుఁడు శిష్యునిబిల్చి గురుతుఁజూపితెగదా పరుసంపద చిత్తభ్రాంతిదీరు
పరదేశియై మోక్షపాదమందితెగదా వెఱవులోఁ దుశనిన్ను వేఁడఁదలఁతు

గీ. ఇంతపసుపాట్లుగల్గిన యిహాపరార్థ
సంతకూటంబుమాని సాధించలేను వర... 76

మూఁడుమూలలయింటను కూడి గూర్చుండి యేడులోకంబులనేలవల
రక్తబిందువులోనరత్నమై గూర్చుండి ముక్తిపద్ధతికి మేలొందవలయు [యు
సుడిగాలిపై నిత్యసుజనుఁడై గూర్చుండి నడినాళమును పాము నడుపవలయు
సత్తువాసము చేయు సముఖాన గూర్చుండి మత్తులాడ్వారమును మ్రింగవలయుఁ

గీ. గానసీలాగు గురుకృపఁ గూలబడియు
దేహమున్నంతలో నిన్నుఁ దెలియవలయు వర... 77

రావయ్య సీతాభి రాములప్రియశిష్య - వయ్యభక్తవై రాగ్యపురుష
రావయ్య రాజాధి రాజరాజప్రభో ధావ యజ్ఞానవై రాగ్యపురుష

రావయ్య వేదాంత రాజయోగానంద రావయ్య నిష్ఠవై రాగ్యపురుష
రావయ్య మోక్షనారాయణాస్త్రమదేవ రావయ్య ముక్తివైరాగ్యపురుష
గీ. రమ్ము నాయందు రత్నాలపల్లకెక్కి
యిమ్ము నీపాదతీర్థంబు యిష్టముగను వర ... 78

చీమదూరనియట్టి చీకటింటిని జూడ నామరూపములేని యగ్నియుండు
నగ్నిలోపలసిల్చి యానందముగఁ జూడ నగ్నమైధగధగ మండుచుండు
మండుచున్న జ్యోతిమర్మమెట్టిదో చూడ పండువెన్నెలచాయ నిండియుండు
పండువెన్నెలచాయఁ బరగంగఁ జూచిన దండికారణములోఁ దగిలియుండు
గీ. యుండు నీనామమహిమ నాయురమునందు
మందిరంబున ఖేచరీమహిమఁ జూపి వర ... 79

ముంగీసుపందిని ముక్కునదిగ మ్రింగి సంగీతలంకార సరళిపాట
ఘనయకారయుకారమాకారముల మ్రింగి తనువుబ్బరించినఁ దన్నుగనును
భద్రింబుగాఁ గండ్ల భవపాశముల మ్రింగి నిద్రించుచున్నది సిక్కుమాట
జిహ్వానునల్లని జీరంగినెగ మ్రింగి బ్రహ్మమైఁ గూర్చుండు భక్తిచోట
గీ. భక్తితోదీని పరతత్వ భావమెఱిఁగి
ముక్తిఁ జెందినవాఁడెపో మునులరాజు వర... 80

చూడగఁ జూడంగ చూపురూపొకటాయెఁ జూడంగఁ జూడంగఁ జీకటాయె
జూడంగఁ జూడంగఁ జీకటి తెరపాయెఁ జూడంగఁ జూడంగఁ జంద్రుఁడాయె(యె
జూడంగఁ జూడంగఁ జంద్రుఁడు మఱుగాయెఁ జూడంగఁ జూడంగఁ జిత్కళాయె
జూడంగఁ జూడంగఁ జిత్కళ మఱుగయ్యెఁ జూడంగఁ జూడంగఁ జిత్తమాయెఁ
గీ. జిత్తమేయన్నిఁ గళలయ్యె నత్తులందు
నత్తుగానిల్చి సాధింపసామియయ్యె వర... 81

బ్రహ్మంబునొకనింట బద్ధుఁడానిలువను బ్రహ్మంబు నెవ్వఁడు పట్టుకొనను
బ్రహ్మంబునొకనింట భృత్యుఁడే నిలువను బ్రహ్మంబు నెవ్వఁడు పట్టుకొనను
బ్రహ్మంబునొకనింట బంధుఁడానిలువను బ్రహ్మంబు నెవ్వఁడు పట్టుకొనను
బ్రహ్మంబునొకనింట భక్తుఁడానిలువను బ్రహ్మంబు నెవ్వఁడు పట్టుకొనను
గీ. బ్రహ్మ మొకనింటిశునకమై పట్టిపెంచ
బ్రహ్మమల్లోకములఁ బట్టువాఁడుకాఁడ వర ... 82

బిందువందునఁగదా భీమబలుండగు బిందువందునఁగదా భుక్తిముక్తి
బిందువందునఁగదా బంధజాలంబౌట బిందువందునఁగదా భావలయము
బిందువందునఁగదా భోజనప్రియుఁడగు బిందువందునఁగదా భక్తిలయము
బిందువందునఁగదా భానుచంద్రులఁగంట బిందువందునఁగదా భావలయము

గీ. బిందువందున పదునాల్గుజగములుండు
బిందు బ్రహ్మాస్త్రమునుఁ జేరఁబట్టియుండు వర .. 83

వక్కానునున్నంబు వగరుపీల్చినయట్లు ముక్కుచాయనుగండ్లముట్టనల
నూనెనుసీకాయనమల వేసినయట్లు మానసంబునుపాలముంచవలయు [యు
వనితపైఁబురుషుండు వాహనంబైనట్లు పవివడిహంసతోఁ బొందవలయు
మేఁకనుపులిపొంచి మెడమీఁదఁగొన్నట్లు లోకమాయను పొట్టచించవ

గీ. చించివేసినపొట్టలోఁ జిన్మయాత్మ [లయు
నంచితంబుగనర్పించి యేలవలయు వర... 84

వాయువగ్నియు రెండువాసిగాఁగఁ గూడి వేయుభాగంబులై వెలుఁగఁగ
లదు. మన్నునీరులు రెండుమత్తుచేఁగఁ గూడి తన్నుఁదాఁదెలియక తనువుగ
లదు, పుట్టుచావులు రెండుపుడమిలోఁగఁ గూడి ముట్టుకుండకులోన మెలఁ
గఁగలదు, నరకమోక్షంబులు నటనచేఁగఁ గూడి వరమందునుభక్తిఁ

గీ. పట్టియున్నదినీయొక్క ప్రాణవహాడిక్క (బట్టఁగలదు
గట్టిగా నాదుచిత్తంబు దిట్టముగను వర... 85

ఆత్మనెవ్వఁడెఱుంగు నాకారధుఁడగు సాత్త్వికవంతుడు సాధుఁడగును
భక్తినెవ్వఁడెఱుంగు భజననెవ్వఁడెఱుంగు ముక్తినెవ్వఁడెఱుంగు మౌనియొవ
డు, ఉనికినెవ్వఁడెఱుంగు ఉద్యోగియెవ్వఁడు ఘనసెవ్వఁడెరుంను మోక్షుఁడె
వఁడు, సత్యమెవ్వఁడెఱుంగు సర్వంబునెవఁడే ఘనిత్యమెవ్వఁడెఱుంగు నిష్ఠ

గీ. యెవఁడు వేదాంత పురుషుఁడయి హాముసందు (డెవఁడు
భవగుణాఢ్యులు బహుమందిగలరు నీతి వర... 86

ఎముకలోపలి మేరునెఱుఁగలేఁడధముండు యెముకనెఱిఁగినవాఁడె యీ
శ్వరుండు, కోననాలికను మేలుకాంచునాయుధము ందుకోననాలు కెఱిఁగి
నగారణుఁడు, గొంతులోపలిమేలు గెల్చునాయుధముండుగొంతుగెల్చిన
వాఁడెగురువరుండు, నాదవీధిని మేలునందునాయుధముందునాదమందినవా

గీ. నారదునిపాదభక్తుడై నిన్నుఁ గోరి [డెనారదుండు
పారెసారెకుభజియించు వరసులెవరు వర... 87

తొమ్మబదివాళ్లులతుల నానారూపమై పెనగొనియున్నది పిరికిజీవి
దేహమాద్యంతంబు దైవస్వరూపమై మోహంబుఁ జెందును మురికిజీవి
ఫాలభాగమునందు ప్రణవస్వరూపమై మూలఁ జేరుండును మాయజీవి
నన్నుదాఁగి నుఁగొని తారకబ్రహ్మమై మిన్నునంటకయుండు మెప్పెజీవి
గీ. మెప్పులకుదీనిభావంబు మొనయఁగోను
తెప్పనానందకరముగఁ దెలియఁగోదు వర... 88

ప్రణవమేగాతనకుఁ బ్రాణమైయుండు ప్రణవమేగాతనకుఁ బక్క తోడు
ప్రణవమేగాతనకుఁ బ్రకృతియైయుండ ప్రణవమేగాతనకుఁ బ్రక్క తోడు
ప్రణవమేగదతనకుఁ బ్రబలమైయుండేది ప్రణవమేగదతనకుఁ బ్రక్క తోడు
ప్రణవమేతనకుఁ బ్రథమమైయుండేది ప్రణవమేగద తనకుఁ బ్రక్క తోడు
గీ. ప్రణవమేగద తనకుఁ బంచాక్షరంబు
ప్రణవమేగద ఋషులకు పరమపదము వర... 89

ఎఱుకఁదనలోఁదానువాఱువకండినజాలు చెఱుకులోపలితీపుతరచినట్లు
తపముదనలోఁదాను తెలిసిచేసితెచాలు విపరీతకర్మముల్ విడచినట్లు
గుణముతనలోఁదాను గురిజేసితేఁజాలు ప్రణవస్వరూపంబుఁ బట్టినట్లు
శివునిదనలోఁదాను శరణమందితెచాలు పలువిధములపూజఁ జేసినట్లు
గీ. తల్లిదండ్రిఁగనిన మూలనుపుటచి
యుల్లమున నిన్ను వేలుఁగ గంటెఁజాలు వర... 90

అండమెవ్వరిసొమ్ము పిండమెవ్వరిసొమ్ము అండపిండమనేటిహామికేమి
తల్లియెవ్వరిసొమ్ము తండ్రియెవ్వరిసొమ్ము తల్లిదండ్రులనేటితంత్రమేమి
తానుయెవ్వరిసొమ్ము తనువుయెవ్వరిసొమ్ము తానుదేహంబనుతర్కమేమి
ధర్మమెవ్వరిసొమ్ము కర్మమెవ్వరిసొమ్ము ధర్మకర్మమనేటి ధైర్యమేమి
గీ. యొక్కవస్తువకీలాటి భేదమేమి
సక్కయుక్తుఁగాపుఁగన్నతండ్రి వర... 91

కన్నులుండఁగానె కనవలయునీరూపు పన్నులుండఁగానె పాడవలయు
వీనులుండఁగానె వినవలయునీకథల్ దీనరక్షకనీతిఁ దెలియవలయు

ముక్కులుండంగానె మాతృపరిమళవంతునెక్కువగాధ్యానమొనరుపవల
యు, కరములుండంగానెకడతేరుటకునీదుచరణకమలములొత్తు టెఱుఁగ

గీ. సిరసుగల్గుట ఫలముగా నెరుగుదొరుఁగఁ (వలయు
పరమయోగీంద్రుఁడగు నిన్నుఁ బట్టవలయు వర... 92

నీటిపైగనునిల్చినటనసల్పఁగవచ్చు నూళ్ళవెంబడిదిరిగి యుండవచ్చుఁ
గంబ్లముమూసుకనైనఁగనమలెక్కఁగవచ్చు బండలముండ్లపైఁబండవచ్చు
యోగసాధనలన్ని నేర్చిగినీఁదగవచ్చు భాగవతుండనఁ బరగవచ్చుఁ
యుక్తిగోవిద్యలెన్నైనఁగనవచ్చు భిక్షమెత్తుకతిని బ్రతుకవచ్చు

గీ. శ్వాసబంధనజేసి మీఁదెగురవచ్చు
మోసపుచ్చెడుమనసును గోసునొచ్చు వర... 93

కలియుగంబున బహ్మకలుగఁజేసినమాయ దెలియదొక్కరికైన దెల్వి
లేక, బొడ్డుక్రిందుగ బ్రహ్మపుట్టఁజేసినమంటయెడ్డు పెరగఁగలేరు మొరుక
లేక, చనులమధ్యను బ్రహ్మచింతబెట్టినజూశ మనుజులెరుంగరు మతియు
లేక, గగనముడిపై బహ్మగేలిఁజేసినవింతసొగసుమీఱఁగఁగనరుసత్తు లేక

గీ. తన్నుఁగనుఁగొనుదారేది తపములేక
నిన్నుదక్కనులేరెరు నన్నుసాఁక వర... 94

అజుఁడెద్విజుండాయె ద్విజుఁడేయజుండాయె నజద్విజాదులచూఁటినిజమె
ఱుంగు, సూర్యచంద్రుండాయచంద్రసూర్యుండాయసూర్యచంద్రులసూఁ
టిపీర్యమెఱుఁగు, ధర్మకర్మంబాయ కర్మధర్మంబాయధర్మకర్మములసూ
టిమర్మమెఱుఁగు, పరమెపురంబాయపురమెపరంబాయపరపురాదులసూ

గీ. సన్నపానాదులోక మేలునాఁకలెఱుఁగు [టిపారుడెఱుంగు
పన్నగేశుని జానకీపతినిఁదలఁతు వర... 95

ఆత్మనెఱిఁగినయోగి యాచారపురుషుండుఆత్మనెఱుఁగనియోగియంధ
కుండు, ఆత్మనెఱిఁగినయోగి యానందపురుషుండు ఆత్మనెఱుఁగనియోగి
యంధకుండు, ఆత్మనెఱిఁగినయోగి యాకారపురుషుండు ఆత్మనెఱుఁగని
యోగియంధకుండు, ఆత్మనెఱిఁగినయోగి యాధారపురుషుండుఆత్మనెఱుఁగ

గీ. ఆత్మనెఱుఁగకనేకదాయల్పుఁడగును [నియోగియంధకుండు
ఆత్మనెఱిఁగినవాఁడె పోయమ్యతుండు వర... 96

తలఁపులుడిగినజ్ఞాని తారకబ్రహ్మంబు తలఁపులుడగనిజ్ఞానితామసుండు
తలఁపులుడిగినజ్ఞాని తన్మయబ్రహ్మంబుతలఁపులుడుగనిజ్ఞానితామసుండు
తలఁపులుడుగినజ్ఞానితాండవబ్రహ్మంబుతలఁపులుడుగనిజ్ఞానితామసుండు
తలఁపులుడిగినజ్ఞానితనకుఁదాబ్రహ్మంబుతలఁపులుడుగనిజ్ఞానితామసుండు
గీ. తలఁపులుడుగక మోహానతగులు కొనుచుఁ
బలువిధంబులఁ జింతించుఁ బాలకుండు వర... 97

పంచముద్రలగండ్లఁ బారజూడగవచ్చు బంచభూతములఁబల్కించవచ్చు
ముగ్గురంజనకాంద్ర ముక్కులుగొనవచ్చు సిగ్గుమొదటికివిడచిసొక్కవ
చ్చు, శిక్షులాజీటిఁబట్టిశక్తియుండగవచ్చుముక్తుఁడై పరమోక్షమెరుగవ
చ్చు, జనులకూటమిమానిజపమునఁబోవచ్చునానిసిద్ధులఖలతోఁ మెలఁగ
గీ. నీటజ్యోతులవెల్గించి మెరయవచ్చు (వచ్చు
నించుకై నను నినుదొంగలించుటెట్లు వర ... 98

నినుదొంగిలించితి నీపాలికాఁపైతినను నీవురక్షించు మనన్యగాత్ర
నినుదొంగిలించితి నీబంటనైతినను నీవురక్షింపుమాంజనేయ
నినుదొంగిలించితి నీసోదరుఁడనైతినను నీవురక్షింపుమాంజనేయ
నినుదొంగిలించితి నీపుత్రుఁడనైతినను నీవురక్షించునాదుగురుఁడ
గీ. జ్ఞాననాయకపరమ సుజ్ఞానదేహ
దాసరక్షక నరసింహ దాసపోష వర ... 99

భయనివారణరామభక్తరంజననామజయమంగళమునీకుజయముజయ
ము,అభయమిచ్చియునన్నునాదరించినతండ్రిశుభమంగళము నీకుశుభము
శుభము, బయలైనబ్రహ్మంబుఁబరగఁదెల్పినశౌరిజయమంగళమునీకుజ
యముజయము, సభలోనవేదాంతసారమెఱిఁగినస్వామిశుభమంగళమునీ
గీ. మంగళముయోగివేమన్నగురుడెఱుంగు (కుశుభముశుభము
మంగళమునీకు మహనీయ మహిమదనర
వరకవీంద్రులఁ బ్రోచెడివసుధకాద్యు
ధరను చిత్తూరిపుర ప్రసన్నాంజనేయ. 100

ప్రసన్నాంజనేయశతకము సంపూర్ణము.

శ్రీరస్తు.

ఆంజనేయశతకము.

సీసపద్యములు.

శ్రీమరుద్గర్భసుధామహోదధిచంద్ర కార్తికీజ్యోత్స్నాభకీర్తిసాంద్ర
వనచరాధీశ హృద్వనజాతమార్తాండ త్వత్కవిఖండితచండ దైత్యకాండ
కాకుత్స్థకార్య సంఘటనోల్లసద్దీక్ష స్వపదపద్మాశ్రితభక్తరక్ష
స్థిరభవిష్యద్విశ్వసృట్ప్రాభవోల్లాస కమలాప్తసన్నిభ కాంతిభాస

గీ. మేరుగిరిధీర కంధిగంభీరశూర
వీరకారుణ్య రసపూర వృజినదూర
వరసికిందాద్రిపురీవాస పరమహాస
యఖిల సురమునిరాడ్గేయ యాంజనేయ. 1

ప్రాంచితాయుర్దాతవని కొల్తు నిన్ను మిత్రాపుత్రి జీవప్రదాతవగుట
నార్తివిచ్ఛేదివంచ వదల్తు సీతార్తిగాఢాంధకార భాస్కరుఁడవగుట
గార్యకారివటంచు గాక్షించి భజియింతు రామకార్య ధురంధరత్వమూన
నాశ్రితారిధ్వంసివని సన్నుతించెద నక్షాదిదైత్య సంహారివగుట

గీ. చిత్తమందునఁ దొందరఁ జెందనీయక
ధైర్యలతలల్లుకొనఁజేయు మార్యవినుత వ... 2

కేసరీసుత నీవు కిన్కహుంకృతిఁ జేయ దానవమత్తేభ తతిఁ గలంగు
గిరిచరవాల విక్షేపంబు సల్పిన నిందారికాండ భూభృత్తులడఁకు
హరిచంద్రముఖ కాంతులతిశయిల్లిన దుష్టతామసీచరగాఢతమములడఁగు
సామీరి శుంభద్భుజస్ఫారదాత్ర వేగమున రాక్షస గాననములు విఱుగు

గీ. నిన్నుగణుతింప నేరరాపన్నపాల
రౌద్రరుద్రావతార సద్భద్రకార వ... 3

బాల్యంబునను బాలభాస్కరుఁ గబళించి తేజఃప్రభావంబుఁ దెల్పినావు
హనుతటంబున వజ్రమునఁ గఁగొట్టి శరీర పటుదార్ఢ్యమున్ గన్పఱచినావు
ఆకాశగామివై యబ్ధిలంఘించి గాంభీర్యవిఖ్యాతిఁ గావించినావు
గిరులలాంగూలాగ్రకేశాలి బంధించి ధీరవిస్ఫూర్తి సాధించినావు
గీ. వీర్యతేజోదృఢత్వ గాంభీర్యధైర్య
ములు భవద్దాసులకునిచ్చి ప్రోవలేవె వ... 4

బుద్ధిబలస్ఫూర్తిఁ బుట్టింతువనినిన్ను నమ్మికొల్చితిని యానందరూప
సద్యశోధైర్యముల్ సాధింతువనిపల్కి నిన్ను జేరితిని యాపన్నపాల
నిర్భయారోగ్యముల్ నీవొసంగెదవంచు భవదంఘ్రిపద్మముల్ వట్టినాను
పటుతరాజాడ్య వాక్పటిమఁ గల్గునటంచు నీకథాసంప్రాప్తి నెగడినాను
గీ. ఇందులోపల నొక్కటిఁ జెందకునికి
కేమిచోద్యంబు నీకృప యెందుఁబోయె వ... 5

రామనామవిచార రమ్యగుణోదార కపికులాధార సత్కార్యకార
సకలభక్తోద్ధార సత్కవిమందార వననిధిగంభీర సద్విహార
హాటకాభశరీర యమరారిసంహార చాతుర్యచారువచఃప్రచార
పరమసాత్వికసార సురవరహితధీర పరమార్గసంచార పాపహార
గీ. యనుచు నొత్తిలిమొఱలిడ వినవదేమి
ధైర్యవల్లి కల్లల రాధాటిగాను వ... 6

పరమపవిత్ర నిర్భజన జేసెదనన్ను మన్నింపరా పవమానతనయ
రామభక్తుండవై రంజిల్లినావని భావంబు నీపదభక్తిఁ బరఁగ
సకలలోకాభిరంజనుఁడవీవని నాదుకన్నులు నీమూర్తిఁ గాంచఁ దొడఁగె
ప్రకటదోర్బలశక్తి భాసిల్లినావని వీనులు నీకథల్ వినుచునుండు
గీ. నేమిరా నీదుదయ లేదు కామితప్ర
దాతవని కొల్చితిని జగద్భద్రరూప వ... 7

ఆశజయింపుమంచనిపల్కుటే కాని మోహపాశఁ జెందని మునులుగలరె
యాశజయించుట కాశజనింపని యవనితలేశుఁ డెందైనఁ గలఁడె
యాకుబేరుండైన నాకాధిపతియైన నధికవైభవము కోరఁగయుచుండ్రి
కలికిరాయంచ నెక్కఁగఁదల్చియే గదా బ్రహ్మచారివినీవు బ్రహ్మపదవి

గీ. మీఁదఁగోరికవిడవెనా మీఱియున్న
దాదుటితీరు నిన్నుఁగోరు టబ్బురంబె వ... 8

బ్రహ్మాదిదేవతా ప్రార్థనం బాలించి యుంచితవేషముఁ గాంచెననుచు
రామసేవానందరసము పానముచేసి మించుకార్యములు గావించెననుచు
నమితదోర్బలశక్తి నంబుధిలంఘించి కాంచిసీతను గారవించెననుచు
సకలభక్తానురంజనముఁ జేయఁగ విజృంభించి రాక్షసుల దూలించెననుచు
గీ. వింతఁబుక్కెడుకాని దృష్టాంతమేమి
దీనులకుఁ జేయు సత్కీర్తి తేజరిల్లు వ... 9

కామ్యప్రదాయకా కపికులనాయకా యనుచు నిన్నేర్కొన వినవదేమి
కామ్యత నొందుట కానికార్యంబైన ఫలియింప నదియొక భవ్యమరయ
గోర్కెఁగల్గుటెకాని కొనసాగకుండిన నింతకంటెను దుఃఖమేది గలదు
మాదృశదురదృష్ట మానవులకుఁ గోర్కెఁ బుట్టించవల్దయా పూర్ణకరుణ
కామ్యసముత్పత్తి కారకత్వము నన్నుఁ జెందలేదంటివా శ్రీగజనాళి
గీ. కోరినిన్నుఁ జేరి సద్భక్తి గొల్చుటెల్ల
నిష్ఫలంబని వచియింతు నిగమలోల వ... 10

అపరాధినపరాధి నయ్యాదుర్బుద్ధిచే నిన్ను దూరితిని యాపన్నరక్ష
నాతప్పు సైరించి నన్ను మన్నింపవే దివ్యమానిస్తోమ భవ్యవీక్ష
కరుణాకటాక్ష సంకలితాబ్జనేత్రంబు లలరించి చూడవే యసురశిక్ష
స్థైర్యధైర్యోత్పత్తి సంతోషదాయివై కావవే శైలాభకఠినవక్ష
గీ. నీవెగురుఁడవు దైవంబ వీవెతండ్రి
వీవెతల్లివటంచు నేనెంచినాఁడ వ... 11

త్రునరనిర్నిద్రరౌద్రరసావేశ దితిజాఘపతుల సాధించె నెవ్వఁ
డురుదోఃప్రబలశక్తి నుత్తుంగభంగాబ్ధి లంఘించి యట్టి దుర్లంఘ్యుఁ డెవ్వఁ
డమరాసురాద్యసాధ్యంబైన ద్రోణాద్రి దెచ్చి రక్షించిన ధీరుఁ డెవ్వఁ
డమితతేజస్ఫూర్తి గమలిసిద్ధపుబట్టి కబళించినట్టి యుగ్రుఁ డెవ్వఁ
గీ. డినకులేశ మనోల్లాసుఁ డెవ్వఁడట్టి
విశ్రుతిద్వంద్వ బలవంతు నిన్ను నెంతు వ... 12

పవనాత్మజాలోక పావనమంగళ నామధేయసుధా శనవరగేయ
సౌభాగ్యమేమందు నాతండ్రి నీవంటి పరమదయాళుచే పట్టికొక్క-
ఫలియించెదింత దౌర్భాగ్యుండు భూమియందుండునో లేఁడో మార్తాండతేజ
కరుణింపవేమిరా కాఠిన్యమేలరా దుష్టుండనని నన్నుఁ ద్రోయవలదు
గీ. వ్యసనమణగించి ధైర్యసంపద లొసంగి
భ్రష్టుఁ బాలించి కాంచరా భద్రకీర్తి వ... 13

ఆర్తిఁ దొలంగింప మూర్తి భవించిన కరుణారసంబని కాంచినాఁడ
వ్యసనముల్ ద్రుంచుట కాకారమూనిన ధైర్యరసంబని తలఁచినాఁడ
శత్రుసంహారంబు నల్పరూపముఁ దాల్చు వీరరసంబని వేఁడినాఁడ
ఘనకార్యసాధకంబున కాకృతిగను నద్భుతరసంబనుచు నుప్పొంగినాఁడ
గీ. నన్ను మన్ననఁ జేయవేమన్నఁ గన్న
గవకుఁ గన్పడవేమన్న కాంక్షదీర వ... 14

అబ్జజవాయుశివార్కు లాయుర్బలైశ్వర్యతేజో దాతలార్యవినుత
నాల్గుఁగోరినవాఁడు నలుగురిసేవింపవలె భవిష్యత్ప్రభుత్వాతనయాంశ
దివ్యభావంబులఁ జెన్నొందినందునఁ గృపనీవె నాల్గింటి నిత్తువనుచు
నామనఃపద్మంబునందు శిలాక్షరంబుగ లిఖియించి సమ్ముదముతోడ
గీ. నిన్నుఁ జేరితి గొల్చితి నీవెదిక్కు
నిమొఱయిడితినిగదె దేవనిశ్చయముగ వ... 15

కరుణాబ్ధివని నిన్నుఁ గాంచితి నన్యులఁ బ్రార్థింపనైతి శ్రీరామదూత
వాయుపుత్రుఁడవని వాంఛించి కొల్చితిఁ గేసరీపుత్ర సత్కీర్తివిభవ
మేరుధైర్యుఁడవని కోరి సేవించితి దితిజేభహరిసంతతిప్రనూత
యల్పసంతోషివంచని నీదుపాదముల్ బట్టితి శివకళాభవ్యజాత
గీ. దేవ నినుఁ బాడినఁ దొలంగు దీనవృత్తి
యనుచు నమ్మితి నీవెదిక్కనుచు నుంటి వ... 16

మారుతాత్మజ నన్ను మన్నింపకుండుట రామసేవకనీకు రమ్యమటర
కరుణారసాబ్ధి నన్నాదరింపకయుంట సీతార్తిహార జగత్ఖ్యాతియటర
యాశ్రితరక్ష నన్నరయకుండుట సుమిత్రాసుతాయుర్దాత ధర్మమటర
మిత్రనందనమిత్ర మైత్రిలేకుండుట పావనినీకిది భావ్యమటర

గీ. యెద్దిపాత్రుఁడవయిన నన్నేలుమయ్య
యానకలభక్తపోషక యోమహాత్మ వ... 17

నిన్ను నమ్మిన వారి నిరతంబు రక్షింప నేఁటిచోద్యంబు కోఁదీఁగ నైతి
వ్యసనాబ్ధిలోఁబడి పారంబుఁ గుట్టను దరిఁజేర్ప వేమి నాతండ్రి నీవు
నాబోటిజేలను నాయమాయిటుచేయఁ గరుణలేదటర యోకపివహ్వాద యు
ఓట్టపై బ్రహ్మాస్త్ర మిట్టలంబుగ నేసి శౌర్యంబుఁ జూపిన చందమయ్యె

గీ. నగచరవరేణ్య రామభక్తాగ్రగణ్య
జనకతనయార్తిసంహార వనవిహార వ... 18

హనుమంత నిన్నన్న జనకుండు సర్వజగత్ప్రాణుఁడేనుల ప్రకాశమూర్తి
భవదంశరుద్ర సంబంధంబు భవహరమరి భయనాశనంబమలశక్తి
నీరాజసత్యంబు నిరతంబు పాలించు మిత్రపుత్రుఁడు నమేయకీర్తి
నిన్నేలుదైవమా పన్నరక్షకుఁడెన్నిగా రానివాఁడు విఖండితార్తి

గీ. వీరిగుణములు నీయందు వెలసెననుచు
బాయకే గొల్వ బాగుబాగా యె నౌర వ... 19

నీదువక్షోబలనిర్ణయం బరసినవాఁడు మైనాకపర్వతవరుండు
నీప్రభావోన్నతి నిపుణత్వములుఁ గాంచినది సురసాభిఖ్యనాగమాత
నీవీర్యశౌర్యముల్ నిరతంబు గన్గొన్న వారలు రాక్షసవరులు జగతి
నీదుధైర్యోల్లాస నిశ్చయజ్ఞానముల్ భావించినది జానకీవధూటి

గీ. యిట్టి నీయందుగలవని యెఱుఁగు రాము
డవని నాబోటికెలవియే యార్తిహరణ వ... 20

ఆస్మన్మనోభావమరసి పాలింపరా రాకేందు చంద్రికారమ్యకీర్తి
యల్పసంతోషి వంచఁదలు నిన్నుందురట్టి ప్రీతిచే నాశగర్గ
సమరసాధ్యంబుగానట్టి యర్థంబులు నీవు సాధింపవే నిమిషమునను
నింతకార్యముఁ జేయ వింత రానీకిది వంతమా లేక నాభాగ్యమటర

గీ. యిటులనన్ జూడకుండిన నేమిచేతు
నెచటికేగుదు భవదన్య మేదజగతి వ... 21

కారుణ్యరసవృష్టిధారల నామనస్తాపాగ్ని జల్లార్పవంతసమున
నీమూర్తి గాన్పించి నిరతంబు సాకన్నగ ఱు వందుగుచేయు కాంతుఁడీర

మహనీయవాక్య ధామంబులగుము నాగ్రశ్రోత్రంబులనుసింపిపొంపొసర్వ
శత్యకరంబగు భవదీయకర పద్మమాన్మచ్ఛిత్తో భాగమందునిల్పి

గీ. వ్యసనములనుత్రింపవే ధైర్యవల్లుళ్ల
తేజగత్ప్రాణ నందన దేవదేవ్య వ... 22

వ్యవహమందైన నాయంభజసిరెడుపల్లు గన్పతయ్యాయోకపిత రేణ్య
దుర్బుద్ధినీమంద దుష్టుండనైనను నిన్నునమ్మినవాడ నిశ్చయముగ
గడియకు నేఁజేయుఁగల్మషజాలముల్ గణియింపఁగలరె యేగణికులైన
నాబోటిపశువును నయముగా బాలింపనేర్తురే యన్యులునీవుదక్క

గీ. అత్మగాపాత్రిణదాత యోగ్ప్లవగనేత
పత్రిశమిత్రా ఘనసంఘాత రామదూత వ... 23

మహనీయసంపదల్ మాకుగల్గవటంచు సంతసించుటకు నేజాలనయ్య
యధికవిద్యాప్రాప్తి నాశ్రయించితినని సంతసించుటకు నేజాలనయ్య
బలకాంతి లావణ్యలలిత దేహుండనని సంతసించుటకు నేజాలనయ్య
యగణిత బుద్ధిభోగాదులుండెనటంచు సంతసించుటకు నేజాలనయ్య

గీ. దేనిచే సంతసించెద ధీరవృత్తి
గను మమ్ముండితి నీవెదిక్కనుచు దేవ వ... 24

రామానురక్తిచే రంజిలుచుండియు రామానురక్తి విరాగినైతి
పుణ్యాదనాపన స్ఫూర్తి జెన్నొందియు బుణ్యాదనంబుల బొరిగొనితివి
హరిపుత్రిమిత్రి భావానక్తి గల్గియు హరిపుత్రి శత్రుండవైతివీవు
హరికులంబున బుట్టి యుండియు వరగంద హరిబట్టికి బల్కింప నరిగినావు

గీ. ఎంతయుపిశాంతు నీశక్తి వింతలరయ
పాపములఁ దోలి పాలింపు పవనతనయ వ... 25

ఎవ్వనిలాంగూలముందరధ్వజంబని దైత్యభూభృద్వరుల్ దలఁచిరాజి
నెవ్వనిముష్టి దీప్తులిఁక రావళులంచు దలఁచె రాత్రించరతతులాజి
నెవ్వనినాదంబు నృగినాధరవమని దనుజమత్తేభముల్ దలఁచెనాజి
నెవ్వనికనులగ్ని పృథుకుండముగమని దానవశలభాళి దలఁచెనాజి

గీ. వట్టియసురారిసీవ గొల్వనరిభయంబు
గల్గనే భువి నసురారికార్యకారి వ... 26

వృషశక్తిచేనీవు పృథ్వీపతులకెల్ల పల్కఁగరానిదౌ భావమెన్న
పొరిఁజేకొనివచ్చి వాలిభయభ్రాంతు బ్రోచినవైఖరి బల్కులెన్న
జలనిధి లంఘించి జానకితో బల్కు యుక్తిప్రసక్తి ధురీణతెన్న
దానవాధిపసభాస్థానంబున వచించు గాంభీర్య ధైర్యోక్తిగతులెన్న
గీ. వశమయా బ్రహ్మకైనను వాయుపుత్ర
వామదేవ కళాజాత రామదూత వ... 27

హరికళాజన్ముఁడవై యంజనాసుతవీవు హరికినీవు ప్రియుఁడవు మఱుఁగనల్ప
హరిసన్నిధికినేగి యట్టిట్టులాడించి హరిదంతరముల విఖ్యాతిఁగాంచి
హరినాథునకు ప్రీతినతకూరు నంత్రివై హరిపాదపద్మంబు లాత్మనిల్పి
హరితనూజుని గోరసాగించి యసురేభ హరివగాక్రమశాలివైననిన్ను
గీ. నాఖ్యలనునైన నుతియింప నలవియగునె
... ... వ... 28

మునివృత్తిచేననిన్ మొరబెట్టనేరను దౌర్భాగ్యపూర్ణునే దుర్బలుండ
పశుబుద్ధిచేఁజేయు పాపసంఘంబుల మానమున నుంచవచ్చునను చరిత
యఖిలలోకాధార యార్తిసంహారక భక్తపాలిటికల్పకంబుగొమ్మ
వ్యర్థుండనై నేను వ్యసనాబ్ధిలో గుంగగా లేను దరిఁజేర్పు కరుణఁగల్గి
గీ. నాదుపాలిటిదొరవని నమ్మినాను
కుంజరవందిత రూపంబుఁజూపవయ్య వ.. 29

బహుకాలమిబ్భంగిఁ బ్రార్థింపగా నేరబేలను బాలుండ పృథివిలోన
మానుషాధముండ దుర్మార్గ స్వభావుండ విద్యావిహీనుండ వీర్యధైర్య
రహితుండ పరాధ్య దుర్వాదబేలాషుండ దుర్వ్యసనుండను మత్తమతిని
దుర్బుద్ధ్యపరుండను దుష్కార్యసంగిని యుపకారశూన్యుండ నపయశుండ
గీ. నన్నుదయగాధనుల నెవ్వనలవి మగునె
యిట్టులఁజేసిననీవె యింకెవరుగలరు వ... 30

బ్రహ్మాదిదేవతాప్రార్థితుండైనట్టి యుపనిజావతిక సహాయుడగుచు
దశకంఠధైర్యలతల్ దెగ్గింపరంపమై వాలాగ్రమున దైత్యవరులగట్టి
బిట్టుచేలను గొట్టి పట్టుగాపిరచెక్కి యిమ్మెట్టి శూరత్వ మెంచదరమె
యీమహామహుని నేమమంత్రముల్ గన్న వానికిఁగూడ తెంచైనఁగలదె

గీ. యనుచు విభుధులు పల్కిన నాశ పుట్టి
కరుణ బాలింపు నా కన్న గనకు దోచి వ... 31 31

కరుణాసుధాపాంగ కలితనేత్రుండ వై నన్ను మన్నింపుము సాధనాధ
వ్యసనావమానంబు లనుభవింపగ నేర నార్తశరణ్య సీతార్తిహరణ
నీపాదపద్మముల్ నెరనమ్మియుండిన వానికాపదలు సంప్రాప్తమౌనె
స్థిరబుద్ధినిన్ గొల్చి ధీమతుల్ భువిలోన నెన్నగా రాని సంపన్ను లైరి
గీ. యికను నాలస్య మేలరా యినకులాబ్ధి
చంద్రపదభక్తి సంయుత స్వాంతకుముద వ... 32

శ్రీరామదూతవై చెన్నొందిన మహానుభావుండవీవు నాపట్లనుండి
కరుణాసుధాపూర కలితాబ్జనేత్రంబు లలరగన్గొనుచుండ నన్యజనులు
దనియగ ల్వగనేల తన్ని గ్రహానుగ్రహాములకు బాత్రుడనౌటగల్ల
యనినిన్ను నమ్మి గర్వాతిశయంబు గైకొనితి నన్నేలుము కూర్మిమీర
గీ. లక్ష్మణ ప్రాణదాతృత్వ లలితకీర్తి
రంజితాజాండ భక్తశరణ్యమూర్తి వ... 33

పరమదయోదార పరమార్థసంచార భక్తారి సంహార భయవిదూర
విశ్వసన్నుత పాదవిదితబుభుక్షు వేద విధుసేవనాహ్లాద వీర్యనంద
భూరివిక్రమదక్ష వీరకులాధ్యక్ష పూర్వదేవతశిక్ష పుష్కరాక్ష
కాకుత్స్థ దూతజగత్ప్రాణ సంజాతకపికులనేత సత్కామ్యదాత
గీ. నీకు మ్రొక్కెదం గరుణింపు నిత్యహర్ష
దాయివై నన్ను మన్నింపు ధన్యచరిత వ... 34

రామరామాయని రంజిల్లి మోక్షంబుగనజాలనైతి రాక్షసవిదూర
పరిపూర్ణ బలునిన్నుం బ్రార్థనగావించి వైహికసౌఖ్యంబు లందనైతి
నితరదేవోపాసి గతిగల్గజేయునె నీవు రక్షింపుము నిగమలోల
యెంతపాపిష్టినో యంతమూనెదవయ్య నాబోటినీమతో సాయమౌనె
గీ. రామకార్య ధురంధర రజతగిరిని
వాసనము బ్రహ్మసుత దైత్యవంశనాశ వ... 35

సర్వవేదమయుండు సకలజగత్ప్రాణనందనుండ నిమిషానందకీర్తి
సురవైరిభంజనుండురుదోః ప్రతాపుండు శాస్త్రవిజ్ఞానుండు శాంతమూర్తి

యువపుత్రియుక్తుండు వినయసంపన్నుండు విశ్వసంపూర్ణ సద్విశదకీర్తి
దశరథాత్మజు పావదాసాగ్రిగణ్యుండు కరుణార్ద్రచిత్తుండు నరవరుండు

గీ. హనుమదాఖ్యుండు శ్రీమనవార్ధిశంబు
 నేలుచుండఁగ మాకేఘయెచట భయము వ... 36

కామించి నీజన్మకథ లాలకించిన బలకాంతిసంపదల్ పరిఢవిల్లు
నీవచోరచనలు నిరతంబుఁజదివినఁ గాంచును వాక్చమత్కారధాటి
నీశౌర్య చరితంబు నిశము పఠించినఁ జేకురుశత్రుజయాకరంబు
నీభక్తవాత్సల్యనిపుణతల్ విన్నను నీపదాబ్జంబులపై ప్రీతిగల్గు

గీ. ఎదనరుచిజితసూర్య మర్యాదధైర్య
 మదయుతాసుర సంహార మానిపాల వ... 37

కపివర్యనీపాదఘట్టనంబున మహేంద్రత్రికూటాద్రులు ధరణిఁగ్రుంగె
వాలవిక్షేపోరు వాతవేగంబున దక్షిణాబ్ధి ముందుఁ దల్లడిల్లె
కేసరిసుత భవద్దేవర స్ఫూర్తిచే పద్యార్థరావళి వెరగుపడియె
భవదట్టహాస శుంభద్భీమహానాదంబుచే వారిత్కారివరుల్ చెదరుఁజెంద

గీ. రామముద్రిక గైకొని భీమరూపి
 యగుచు దశకంఠపురికేఁగు నవసరమున వ... 38

ఇనుగో యాపత్కాలమిపుడు రక్షింపవే నాతండ్రి నీవెగా నాకుదిక్కు
శరణంటిశరణంటి శరణాగతత్రాణ దీనసంరక్షక దేవనంద్య
యిట్టియవస్థకేనెటులోర్వఁ దాళుదు దేవబాలుండబేలనుఁ బామరుండ
భవదంఘ్రిపద్మంబు బట్టితిధైర్యముఁగాంచి నమ్మితి నీదెభారమ్ము సుమ్ము

గీ. కోటిసూర్యప్రకాశ యోఘమతినాశ
 దుష్టదనుజావళిపిఘాలశిష్టపాల వ... 39

ఖగకులాన్వయుఁడు జగత్ప్రాణుఁడునునీవు దక్కనంభోధాశి దాఁటలేరు
నారాయణుఁడు త్రిపురారినీవునుదక్క సుపైరి దంతికేసరులు లేరు
పవనభుక్పతి బృహస్పతినీవుదక్క లాలితనీతి మధురవాక్చతురులరుదు
త్రిభువనచంద్రుఁడునీవుదక్క లోకఖ్యాతిఁగాంచిన గమనప్రకాశులుభువి

గీ. వినుమనుచు జానకీపతి ప్రేలియుంగ
 రంబు నీకిచ్చెదప దేవరాశిపోఁడ వ... 40

అంగదజాంబవదాదివానరనాథు లబ్ధిలంఘింప సమర్థతార
హీతులయి కపులకు హితముగా నకదుఃఖవారిధిం గుంగి దుర్వారశక్తి
గలయేమహాత్ముం డుమకరుణించి దక్షిణాంబునిధి దాటి మావశ్యముద్రతటము
మాకుఁ జూపునో యంచు మాటికి దీనులై విలపింపభల్లూకవిభుఁడు నిన్నుఁ
గీ. గాంచి మారుతనందనఁ గావుమనమ
హేంద్రగిరి యెక్కితౌర హుంకృతులర వ... 41

ఏమహనీయుఁ డుద్దామబలోత్సాహశౌర్యధైర్యస్ఫూర్తి ధుర్యుఁ డగుచు
సర్వవీరాగ్రశిరోమణి ముక్తాఫలాయితకీర్తి చంద్రికాద్యుతిఁ జెలంగి
పాదసంఘట్టనోత్పాటితమహేంద్రకూటస్థితాఖిలకుటజుఁ డగుచు
వాలవిక్షేపపరిభంజసత్తూలి కాలాజాయితాబ్ధి భరాజియగుచు
గీ. వానరావళి కభయప్రదాన మిచ్చె
నతఁడె మాదృక్ప్రపన్నుల నరసిప్రోచు న... 42

అతఁ డాదిదనుజసంహారంబునకు నేఁగు రామభూమీంద్రశరంబనంగ
పంక్తికంఠోద్యానపాదపావళిఁ గూల్ప జనుప్రళయప్రభంజనమనంగ
ధరణిజాశోకాంధతమసంబు భంగింప నరుగుప్రాతస్సమయార్కుఁ డనఁగ
రావణాసురనాథరాజధానిని వేగఁ గాల్పఁ బోవుమహోల్కాద్యుతి యన
గీ. దక్షిణాంబుధి లంఘించు తరి సురాళి
నిగనియుబ్బరపడి రట్టి నిన్నుఁ గొల్తు వ... 43

సురసిద్ధసాధ్యకిన్నరకింపురుషగరుడాదులస్తుతమందియురయుచుండ
శుంభదురఃపాతగంభీరరవము చేమై నాకబలమెల్ల ఘట్టుపతిచి
శతయోజనస్ఫూర్తి సతిభయంకరమైన సురసాముఖంబునఁ జొచ్చి వెడలి
ఛాయాగ్రహంబునీ ఛాయబట్టిగ్రహింప నీటదాసి నిజేరి నింగికెగరి
గీ. యబ్ధిలంఘించి యాత్రికూటాద్రిఁ జేరి
పశ్చిమాద్రిస్థితార్కుఁ డన బరగితౌర వ... 44

మహదాపదంబుధి మగ్నుఁడనైతి నీకడ తేర్పఁ గడతేర్పు కపివరేణ్య
యసమానభయకరాశాగ్నితప్తస్వాంతకములుడఁ గడతేర్పు కపివరేణ్య
యుత్తరక్షణమున కోనఁగూడు దుఃఖాళిఁ గనవైనికడ తేర్పు కపివరేణ్య
నిశ్చలమానస నియమంబు చేనిన్నుఁ గనజాలఁ గడతేర్పు కపివరేణ్య

గీ. దుష్టశీలుండ బాలుండ దుర్బలుండ
నీదెభారంబు భారంబు నిగమవేద్య వ... 45

ఖ్యాతిగానీవు నిర్హేతుకజాయమాన కృపాకటాక్షమాలికలుపైని
నిరతంబునిగుడించి నిన్నర్థిఁగొల్చిన నన్నురక్షింపు మావన్నపాల
సౌమిత్రిజీవగతుక నీకసాధ్యంబుగలదె యీరేడులోకములయందు
నవనిజాతావ్యసనావళివిచ్ఛేదివైన నీకొకవింతె యుసన్మదాది

గీ. జనులకడతేర్పుట మహాప్రసాదమునను
భూరికరుణాసంపన్న పుణ్యచరిత వ... 46

హరిహరియింకేమి యుండునీమరవస్థ కెటులదాళుదునానరేంద్ర చెపుము
ధైర్యమొక్కించుకంతయునుఁ జెప్పెడివార లెవరయ్యనీకంటెభువినివారి
మాటలస్థిరమంచు మన్నింపఁగాజాల ప్రేమగాంచవె నిరుపేదనకట
సత్యవాక్యసుధాబ్ధి శాశ్వతైశ్వర్య ధుర్యాభక్తవత్సలయనఘభవ్య

గీ. రూపసురసేవ్య యస్మద్గరోదయాళొ
యనుచుస్థిరమతి నేయుంటినఁలపుత్ర వ... 47

మారుతాత్మజ జగన్మంగళవిగ్రహ భక్తకల్పద్రుమ భానుతేజ
నిన్నుఁబేర్కొనినవానికి వ్యాఘమృత్యువ్యసనములుగల్గునే సత్యవచన
మృత్యుంజయాంశచే మేనినిజనిర్మించి రామదాసత్వంబు రహింపహించి
భూరిభవద్యశస్ఫూర్తి చతుర్దశ భువనంబులను వృద్ధిపొందఁజేసి

గీ. సర్వదీనజనావన సరణిఁగల్గి
చెలఁగితివి భళినిన్నెంచ నలవియగునె వ... 48

శ్రీమహాకారుణ్య సింధువీవనినమ్మి ధైర్యవిస్ఫూర్తిచే దనరినాఁడ
నీకంటెనన్యులు నేర్తురేమాకోటి పశువులఁబాలింప భక్తవరద
దాసజనార్తినీదయచే నివారింప సాకారించిన సత్యవచన
నిన్నుఁగొల్చినవారి నిరతంబురక్షింప బిరుదుబూనితివయో పరమపురుష

గీ. యింక నెన్నడురక్షింతువేమనందు
తాళజాలను హోమస ప్తగమియవె వ... 49

ఎంతదుష్టుండనో యేఁజేయుమొఱ్ఱఁజెవి దూరలేదేమి సంతుష్టిలేదొ
వైశ్వర్యకామినై యర్థింపఁగాలేదు వ్యసనావమానంబు లణఁగుకొఱకె

నీవెఱుంగని దేమి నిఖిలాంతరాత్ముఁడవై యుండినవాఁడ వఖండతేజ
పట్టిలోపల నగుఁబాటు చేతుగా నన్నన్న తండ్రి దానవవినాశ

గీ. నన్ను మన్నించి రక్షించి గన్నగవకు
దోఁచ వేమి మహాప్రభూ దురితహరణ వ... 50

సకలచరాచర సాక్షి జగత్ప్రాణనందన రఘుపానందభక్త
యీ వెఱుంగని యర్థమిచ్చోట గలదె జగన్నేత విప్రయోగి ప్రఖ్యాత
జ్ఞానబుద్ధి చేసేయు పనులలెక్కించిన నెవ్వరి తరము నన్నేలు టాను
జానకీశోకనాశన భవద్గుణముల గణుతింపగా లేదు కమలభవుఁడు

గీ. నన్ను జోలినదుష్టుండు నన్నుతింప
శక్యుఁడౌనె క్షమియింపు జలదనాద వ... 51

ప్రాణేశ్వరా జగత్ప్రాణనందన లక్ష్మణప్రాణదాత యనాథనాథ
సీతార్తిహర జగత్ఖ్యాతి చేమించిన దేవుఁడవీవని దెలిసికొలిచి
లోభయంబును లేక నెవ్వరికిని నీవెదిక్కని యెంచిన దీనరక్ష
నీపాదమే గతి నేనెవ్వరిని గాన సత్యంబు సత్యంబు సకలవేద్య

గీ. చూచిచూడని యట్లుంట చోద్యమయ్యె
బ్రోచి కష్టంబు దీర్పవే పుణ్యపురుష వ... 52

మహాదావదంభోధి మగ్నుండనై నాను ప్రాణేశ నీదెభారంబు సుమ్మి
యెవ్వరిగానక నీవెదిక్కన్నాను ప్రాణేశ నీదెభారంబు సుమ్మి
నావ దాసుఁడనని రంజిల్లియున్నాను ప్రాణేశ నీదెభారంబు సుమ్మి
స్వామిత్రినేలిన స్వామివీవన్నాను ప్రాణేశ నీదెభారంబు సుమ్మి

గీ. పరులు నను బెట్టు బాధల బారదోలి
వేగ రక్షింపు రక్షింపు వేదవేద్య వ... 53

కేసరీసుత భవత్కీర్తి కార్తీకపూర్ణిమాచంద్రచంద్రికామహిమఁగాంచు
పావనీప్రతాపంబు మధ్యాహ్నకాలభానుప్రభావళి వగిది వెలుగు
వర్ధమానీవలె దృష్టిభక్తసమూహంబుల కరుణాసుధావృష్టి గలుగుచుండు
త్వన్నామమంత్రమ్ము నైశ్యానఁగుండఁ ఘనమహారణ్యానలోద్భస్మరాశిజేయు

గీ. దానవుల జోకింప ధరణిఁ నుండు
మూర్తిగైకొన్న కల్యాణమూర్తి వీవ వ... 54

ఎక్కడనుంటివి యిట్టి నిర్జనవనమధ్యంబున భక్తార్తిహారిశీల
నీకెన్నాళ్ళమనమున నిరతంబు గొల్చితి బాగుగ కృపాదృష్టి గాంచవయ్య
యేలనోయి కపులకు నభయప్రదానంబు జేసినకరణిని జేయవయ్య
ధైర్యసంతోషముల్ దయజేసి దురవస్థలణచవే శత్రుసంహారవేగ

గీ. సనుదినంబును నీభజనాతిశయము
గలిగి మోదింతు భాగ్యంబు గలుగజేయు వ... 55

ఈవె తల్లివి దండ్రివీవె గూఢసత్కులబంధువు గురుడవు పాపహరణ
నాపాలిదైవమవే పాటించి నీకు ప్రాణసంరక్షణ పరమపురుష
నమ్మినవాడని నాయమూల్యము జేయ భక్తపోషణ జగద్భద్రరూప
నిమిషనిమిషమునను కమితంబులై వచ్చు దుఃఖపుంజంబుల ద్రోయవశము

గీ. గాకయున్నది యిపుడైన గరుణగల్గి
యారసిరక్షింపవన్న రామాప్తమిత్ర వ... 56

కపిసార్వభౌమనాగ్రహముతో గ్రనిర్ముక్తఘనశరాలయమును బట్టితివి నెవ్వ
డాత్మముష్టిప్రహారార్భటిచేత నిలింపారి నెవడు చలింపజేసె
పక్షీంద్రుడు రగరంబువట్టి చీల్చినభంగి నక్షరక్షోధ్యక్షు నణచె నెవ్వ
డెవ్వండు గణుతింప నీ దృశ్యరూపుడై తానుమహోత్రవిఖ్యాతిమాన్య

గీ. నట్టిశ్రీ సకలరాజ్య యన్నమాది
పాలకులనేలు దశరథజాతదూత వ... 57

నాతాత్మజుడు కార్యనేతగావున కార్యమానని సుగ్రీవుజాడుటయును
వాయుపుత్రుకు తెన్నగము కునిజాంబవంతుడు విభీషణు గాంచియాడుగుటయు
భ్రాతృభిక్షము బెట్టి బాలింపవే యని జానకీపతిచెయి జాచుటయును [ను
పట్టాభిషేకసభాస్థానమున సీతయానతి నమ్మతి హారమిచ్చుటయును

గీ. శౌర్యధైర్య దయారసవీర్యతేజ
ములమహోన్నతి గాంచినవలనగాదె వ... 58

తనిలిజానకినని వనచరపాళింబు తెనవ్వదునిల్పి కపీంద్రవలన
ద్రోణాద్రిగొనివచ్చి శోణితచిత్తంబు నెవ్వడు హృష్టసిద్ధజేసె
దశకంఠహరణవృత్తాంతంబుచే సీతచెవులకు బంధువుజేసె నెవ్వ
డినకులాగమంబెవ్వడు దెల్పి భరతు నానంద వశముజేసె

గీ. శక్తియావన్మహాబాధువన్మదాది
మాధుర్యములను బ్రోచుకష్టసమయంబులందు వ... 59

కల్పాగ్ని విస్ఫులింగచ్ఛటామాలికల్ చేత నిర్గతములై నింగికెగయ
బడబాము ఖాభ్రమ్ముభాసిల్లు వక్త్రంబువలన పెగల్పొగల్ వచ్చుచుండ
విలయాంతకార్భటి విలసిల్లు సింహనాదమున బ్రహ్మాండంబుదల్లడిల్ల
సంవర్తకానిల సరణిగాంచిన వాలవిక్షేపమున ఋతువితతి వ్రాల
గీ. యసుర రాజమహాపురమందు నీవు
చండరాక్షసకోటిని జంపితౌర వ... 60

బ్రాహ్మణులవముద్భవడనై శాస్త్రచోదితసుకర్మముల జేసినయనైతి
పరవాదుర్మార్గ సంపాదిత దారిద్ర్య వహ్నితప్తుడనైతి వసుధయందు
దుష్టకర్మంబుల దొలగించి సత్కర్మగతినిచ్చు దేవునిగాననైతి
కుచ్ఛితవర్తులు గొందఱున్నఁ జేచ చేపట్ట దొరనిరీక్షించనైతి
గీ. ననుచు భయమంది గుందుటయుండగనీదు
పాదపద్మాశ్ర నానాతుపరవమునను వ... 61

అనిశంబునీచరణాబ్జంబులర్పించి కొందఱు భువిసదానందులైరి
కొందఱు నీనామగుణకథలాలించి యన్నిటనిర్భయులైరివేగ
కొందఱునిన్ గాంచి గురుతరభక్తిచే నెన్నగారాని సంపన్నులైరి
కొందఱునీభక్తకోటి సాంగత్యంబుగలిగి పెంపొందిన గల్మిగనిరి
గీ. మెంచిచూచిన భ్రష్టుండనేనయైతి
పరమదౌర్భాగ్యముల కాటపట్టునాట వ... 62

వల్లవారుణ మ్మునుపాదపద్మముజూపి కాఠిన్యచిత్తుల గలియనియకు
భవదీయగుణకథాశ్రవణంబుగృపజేసి దుష్టభాషలు చెవి దూరనియకు
మానిశంబుత్వద్భజనాప్తోను గావించి యన్యదాస్యంబు నన్నొందనియకు
మానస్త్రమ్మనంబు నీయంఘ్రిలోలునజేసి చంచలవృత్తికి జేరనియకు
గీ. నిన్ను గొల్చినవారు పరిపక్వభక్తు
లగుచు నన్నిటి దిగనాడిరయ్యదేవ వ... 63

క్షితిమానవముదాల్చి సృక్సేశ్వరుల జేరివినయభాషాసుధ వీనులందు
నింపిన వారలు నిరుపమానులై యామంత్రిభంగి భూమివరుడు

త్రైలోక్యలక్ష్మీ ధురంధరుండగు నని యుంచిత ప్రీతి నిన్నెంచినపుడు
లక్ష్మణుండాగ్రహ లక్ష్మణుండై రాగమహితోక్తి కపిరాజు మత్తుఁ బేర్చి
గీ. యతని సీతా మనోహరాశ్రితుని జేసి
భువనములయందు సత్కీర్తి బొందితౌర వ... 64

నేనుంబుచే నేను నీ మంత్రజప మొనరింపగా మనమౌను చంచలంబు
భక్తిచే నీ నామ పఠనం బొనర్పగా చిత్తంబు లౌకిక వృత్తి దిరుగు
శిరముచే నీ పూజఁ జేయగా స్వాంతాబ్జ మన్యభావాసక్తి నగుచునుండు
శ్రద్ధచే నీ కథా శ్రవణంబు గాంచగా నుల్లముం గటకటని తల్లడిల్లు
గీ. నయ్యయో యిట్టి హృదయమే మనగవచ్చు
మారుతాత్మజ చపలత మాన్పవయ్య వ... 65

ఈ మారుతిని గొల్వ నేమి ఫలీభూత మేమొ నీ వెత్తికంచనిరిఁ గొంద
శ్రీరామసేవకు నెంచిన నొక కార్య మొనఁ గూడి వచ్చునే యనిరిఁ గొంద
శ్రీవానరేశ్వరు సేవింపనే భయ మొనఁగనే బుద్ధిలేదనిరిఁ గొంద
శ్రీప్రాణరక్షకు దాసార్థనముఁ జేయ నాపదల్ దప్పునే యనిరిఁ గొంద
గీ. ఇటుల హేళనఁ గావింతు రేమి సేతు
కన్నులకుఁ జూపు నీ రూపు కాంతుఁ దీర వ... 66

పూర్వజన్మంబున బుణ్యంబుఁ జేసిన కల్మి యీ భవమందుఁ గల్గు దేవ
యీ పుట్టువందు నీ ప్రపుష్టరవృత్తి గాంచిన ముందు నేఁ గాంతు సమ
స్తైశ్వర్య ధైర్య స్ఫూర్తి దనరియుండుటకైన నస్మన్మన శ్శ్రేష్ఠులను భవం బె
తొల్లింటి కల్మష దుర్వాసనల చేత నీ విధి నని బాయుదే మనందు
గీ. ప్రాణనాయక నీ దేహారంబటంచు
యుష్మదంఘ్రి సరోజాత యుగము గంటి వ... 67

గురుతల్పకామిత దురితంబులు నశించు నీదు నామ ధ్యాననిరతివలన
బ్రహ్మహత్యాదిక పాపంబులును బాయు నీదు నామధ్యాననిరతివలన
ఘనసురాపాన దుష్కృతంబులు మారుచు నీదు నామధ్యాననిరతివలన
స్వర్ణచౌర్యోత్పన్న పంకంబులణఁగును నీదు నామధ్యాననిరతివలన

గీ. విష్ణుపదభక్తిలబ్ధభవిష్యదబ్జ
జన్మపట్టాభిషేక సంజాతహర్ష వ... 68

అద్వైతులుత్రిమూర్త్యాత్మకుండనివిశిష్టాద్వైతులు రామదాసాగ్రణియని ద్వైతులు తమమతోద్ధారకుండంచును శైవులు శివకళాజాతుడనియు సౌరులు సూర్యశిష్యప్రవరుండంచు నిభముఖమతము విఘ్నేశ్వరుడని యితరమతస్థులు నిష్టార్థసంప్రాప్తిగావింతువనుచును గాంతుగొల్తు

గీ. రఖిలజన వందనీయపదారవింద
భక్తజన పారిజాతమో ప్లవగనేత వ... 69

గణకోటిగాపున కపివీరుచెంగట సేనాపతిత్వంబు రక్షింపనేర దలసార వజ్రనిభాయుధంబును గొనిచనగూడదతడు వజ్రంబునణచె బనుగిడి పద్వేషి బట్టెదనంటిని మారుతిగతిమించు మహిమగాంచె ముష్టిపీడితుజేసి మునుగెల్చెనవల్వదగ్ని కల్పుండనియసురనాథు

గీ. డాత్మసుత శక్రనైరితో నసియొనిటుల
నిష్ప్రతిద్వంద్వశౌర్యనందిత సురార్య వ... 70

విద్యాప్రభాగాత్రిపేష్టి తార్జునవస్తు వీర్యతేజోబల ధైర్యకలితు శాఖాంతరపిలీను శాఖామృగకులీను జానకీనిగనజాలదయ్యు దినవాధకతని భదేవతాబృందంబు దివ్యనేత్రంబులదేరి నూడ భయమందునాబోటి భ్రాంతునికలవితమశాంతరూపము దాల్చెనమ్మంద

గీ. హాసముఖము నమస్సువస్న మందుదోచు
టెన్నడో పంకజారణ్యారేంద్ర వంద్య వ.. 71

ఏమహాధన్యుండు భూమిమహోత్పత్రాంభోధరాకాసుధాంశునయ్యె నేమహాశౌర్యుండు తామసీచరనాయకాస్యవనాంబుజబడబాగ్నియయ్యె నేమహాధార్మికుండి సకులేశ్వర శోకతాపవారిధి కర్ణధారుడయ్యె నేమహాశ్లోకుండు రామాయణామృతార్ణవ రాజకౌస్తుభరత్నమయ్యె

గీ. నట్టికారుణ్యవాగిరుండస్మదార్య
దళనివారించి రక్షింపడె దడయుకేపుడు వ... 72

వాల్మీకులతో గాండీవధర రథాంగధ్వజకారికైతానవరుల గుండెలెబబుబ్బను కింభినొడలప్పించి సమలినముతోనహా శౌర్యములర

విజయునినామంబు విశ్వవిఖ్యాతిగా సార్థకమొనరించి జలధిభవుఁడు
దేవతాబృందంబు దివినుండి కీర్తింప గురురాజ్యమతనికిఁ గూర్చితౌర
గీ. నీవుఁదలఁచినకార్యంబు నిముసమునను
నిర్వహింతువు సత్యంబు నిగమలోల వ... 73

విశ్వసన్నుతనామ విజయరాట్సభీమ వీర్యధైర్యోద్దామ విమలధామ
విప్రదత్తసుకామ విగతపాపగ్రామ విదితరాఘవనామ వినుతరామ
విఖ్యాతగుణధామ విప్రవిద్వత్స్తోమ విజితలంకాభామ విపినధామ
విద్యుత్ప్రభారోమ వికసితాననసోమ విద్వద్ద్విజలలామ వీరహనుమ
గీ. యనుచునన్నుతినొనరింప వినవదేమి
కల్మషుండనియెంచితో కలుషహరణ వ... 74

లవణసముద్రంబు లంఘించి లీలచే లంకానగరికి నిశ్శంక నేఁగి
సద్గుణాలంకార జానకివీక్షించి శత్రునిశాపధి సల్పి భర్త
కార్యనిర్వహణంబుఁ గావించి యిక్ష్వాకువంశంబు నిల్పితి వసుధయందు
ప్రత్యుపకారంబ భావంబుగాన నాసర్వస్వమిది పరిష్వంగమనుచు
గీ. నాఁడు పల్కఁడె బ్రహ్మాండనాయకుండు
రామచంద్రావనీంద్రుండు రామభక్త వ... 75

అంతఃపురాశోకమా శోకముగఁ జేసి కింకరాళికి యమకింకరులకు
డంబునూలినిబట్టి జంబుకతతికిచ్చి మంత్రిపుత్రులకాల మంత్రమునకు
సంపుచు పంచసేనాగ్రనాయకులకు పంచత్వమొనఁగూర్చి బవరమందు
నక్షునుస్వర్లోక నికేతుఁగావించి బ్రహ్మాస్త్రమునుఁబంచి బ్రహ్మకడకు
గీ. పట్టణముఁగాల్చి యంగదప్రముఖులకును
హర్షవార్తనుఁజెప్పితి వౌర వేడ్క వ... 76

కేసరీసుత మహాత్త్వ్యళితంబున హరిత్కుంభీంద్రములకును గుండెలవియ
లాంగూలవిక్షేప లాఘవితంబులై యురురాజి దివినుండి పుడమిఁబడఁగ
కల్పాంత మారుత కల్పోరురయమున నంభోధి పంకిలంబగుచునుండ
నంతరిక్షంబు నిఘ్యాంతరంబున మాల్యవత్సుఖసురవైరి వసులఁదంపి
గీ. ద్రోణగిరిఁ దెచ్చి యందఱిప్రాణములను
నిల్పినావట సన్నుతించవేమి వ...

లోకసృష్ట్యాది లోకవందితపాద పాదపాంసుపూతపాక శతకవేద
వేదపావనకార విద్వజ్జనాధార ధారుణీధరాగ సంతతవిహార
కారుణానిలతోష శవితశాస్త్రిపదోష దోషాటకోష సంతోషభావ
శోభావతీదేవ పార్వతీవరదేవ దేవదేవాదికీర్తిత సుభావ

గీ. భావజాతవిదారణ పాపహరణ
రణధరాతలజయార్భ్యం కారణవర వ... ౭౮

శిరము నీకుఁ బ్రణమ్ము జేయుటయందును మోక్షము నీవగ గొలుపు మోక్షప్రియుఁడవు
కన్నులు నీమూర్తిఁ గాంచి యుబ్బుటయందు వీనులు నీకథల్ వినుటయందు
ఘ్రాణంబు త్వత్సుమాఘ్రాణమందును రసనంబు నీప్రస్తుతిఁ గీర్తించి చెలఁగు
చుండు, కరములు నీపాదకమలార్చనమునందు కాళ్ళు భవద్గృహాగమనమం

గీ. దనరఁగఁ జేయవే స్థిరమతి నిదీన [దు
జనముల గనిన సామి వేంచఁబెరిమ్మ వ... ౭౯

కనకమహీధరచాపా మనోహర జలధిగంభీర సజ్జనవిహార
శరణాగతోద్ధార శాశ్వతసంచార భవ్యయశస్సార పావనాభ
కాంచనాచలధీర కారుణ్యరసపూర ఖద్యోతకులవీర కదనశూర
బుధరాధశరీర సకలవిహారధార పంచశరాకార భయవిదూర

గీ. గాంచి సేవించి పులకించి కాంతుమీర
సతనిగుణములుగ్గైకొంటి వసురపూజ్య వ... ౮౦

బృందారకజనబృంద మందారమందిరబృందావనచర కాంచనాచలధీర
శశిదండ కుందయశస్సాంద్రితాజాండ యండజపతినిభ చండవేగ
ఖండనఖండిలోద్దండ దానవకాండ ఖాండవవినుతదోర్దండ శౌర్య
రాజీవసుమరాజి రాజితాజిత తేజ రాజినదళితగర్వరాజ

గీ. భవదపారదయాదారభవ్యరసము
సకలము పొందెదనే సంతతము దేవ వ... ౮౧

దంభాద్రిత్రైదివి దంభిశాపానంబు శురభగ్న పాదంభ గుణభసంచ
నాలార్వరమాయాసి ద్యుంభితంబుగ జేయుకుంభినందస్తుతుడి భక్తిగ మాన
మూఁపుననిడుకొని పాలించిన సౌందర్య కాంతోదధిన్ని నిక్షేపమునను
నంభోనిధుల్ పొంగరం భాష్పరో మాంచకారంభోదముఖముఖ్య మృత్యముల్నల్ప

గీ. కాలమల్లార్చి కాతుకవారములను
జిందుగాఁ జుట్టి పంపితిదిక్కులకర వ... ౮౨

నిన్ను నమ్మినవానికిన్ని కష్టంబులు సంభవించుటయ్యహాశ్చర్యమరయ పాపాత్ముండంచు జూడిగాఁడు వచింప పావనివై యుండి పాపవారణ వంశులుండందును చర్చింపదగునటే యీ పాపాదోరవైతి వేము నేతు ప్రారబ్ధమనుచు బల్కఁలవలదయ్య నిన్ను జేపట్టిన నన్ను గాను

గీ. బిడ్డతప్పిద మెన్నుకొంచ బెద్దగాదు
నీవుదలఁచిన నేడైన నిల్చునటర వ... ౮౩

దేవతావందిత త్రిణమును కాలయాం బని జేసి నిల్పుదు భూమియందు కనకాదిత్రిణముగా గావింపగా నేర్తువఘటనాఘటన సమర్థశక్తి గల్గినవాఁడవు కారుణ్యసాగర భవదంఘ్రి పద్మంబులు పట్టియున్న భక్తుని జేరునే ప్రారబ్ధకర్మంబు నీదయారసదృష్టి నిగుడుచుండ

గీ. సేవకావనయుప్పుడు నేక్షింపదగదు
వేగరక్షింపు దయయుక దేవవేద్య వ... ౮౪

కామధుక్కల్పవృక్షమ్ములుచింతామణులుసురమునిమనోరథములు కామ్యముల్ మాగ్రుమముగంబుల నిచ్చు లక్షింపలేదు పరోక్షమిపుడు లోకాంతరస్థితి లేక దీనులకెల్ల నపరోక్షమూర్తివై యున్నకోర్కె లిచ్చుటజూచిన నచ్చెరువయ్యెనే దైవమిలోకమునను బోల్పగలదు

గీ. అర్థజనములగాచుటకై కలియుగ
మందు వెలసితి కామదానాగ్రిగణ్య వ... ౮౫

క్షుద్రభూమీశ్వరుజూచిసేవించిన నార్తినివారించియుంచు యునుచ్చు బ్రహ్మాండనాథుని భక్తాగ్రగణ్యుని నాగ్రహావృత్తి పుత్రింపవు భద్రకీర్తి వముకోపవంతుఁడ నీవార్తజనాధారమూర్తి పవితమనానసముదగ్రనిన్ను తలచిభక్తి భజింపవాన ఎంతికరాన కాత్యాంతికాయంబు కల్గుఁగద

గీ. యుద్ధముచిత్తులు నీపదధ్యానపరులు
కాక కలుషాత్ములకు గాఢగాంభీర్యమ్యా వ... ౮౬

వందారుబృందంబుకున్నదస్పిననీనునంతోషముగునట్లు నిత్యానందము దాసజనంబు సంతోషంబు నొందభూజాతోని వ్రాతన జాలిలేదె

నీబిడ్డలనుబట్టి నిరతంబు కుజనులుబాధింపజూచుట పాడియౌనె
నోర్చితినివెక్కుజొచ్చితి రక్షింపు మనవిడనాడుట న్యాయమౌనె
గీ. యన్యమతవర్తి మాట సత్యంబటంచు
మాధ్యులందరు నేనిటుమానమూన వ... 87

వేగిరపడవద్దు విగతశోకునుజేసి దయగల్గియుందని దలతు వేమొ
భాగ్యవంతుఁడు దనపాతరదీసిన నాటికిచేద పాషాణంబు బాయు
ననెడిసామిత నిక్కమానుగావున వేగనన్నురక్షింపుము నాథనాథ
భవదంఘ్రిపద్మంబు బట్టివిడువకున్న భయశబ్దమవనిలోపలనెగలుగు
గీ. దైవచంచల మతినన్నుగావు మిటుల
తప్పునైరింపుమయ్య నాతండ్రికరుణ వ... 88

బహునాళ్లనొకరాజుప్రార్థింపనన్నొదకంబులిచ్చుటకుదాగనలుచుండ
సకలామరార్చితు సర్వార్థనాథుని నన్నేకవారంబు సన్నుతింప
సుస్థిరవరమివ్వజూతువని యనవల్పదల్పనంతోషివి యార్ద్రమతివి
యార్తివిభేదివి యార్తజనాధారమూర్తివి హరిదంతికీర్తి వీవు
గీ. పతితచిత్తుండజపలుండ బామరుండ
సకటమునిగాను ఘనతపమాచరింప వ... 89

ప్రత్యక్షమైతిని బాలరమ్మని పిల్వముద్దాడి తొక్కకండద్దుకొందు
సాక్షాత్కరించిన సాగిలపడినేను నీపాదమక్కున నిల్పుకొందు
గనులపండుగుగాగ గన్పడినిల్చిన మక్కువమాటల మరిగియుందు
సభయమిచ్చితి పుత్రశుభమంలందెద వనచెయిజాచికౌగిటచేర్చుకొందు
గీ. నేమిచేసెద నాభాగ్యమిటులనుండ
స్వప్నమందైన దోచవు జలదనాద వ... 90

శరణాగతోద్ధారు శాత్రవసంహారు మోక్షాధికారుసన్మునివిహారు
ధరణీసురాధారు తపనీయకోటీరు ననహాయశూరుని నాశ్రయించి
త్రిభువనపూజ్యతి దివ్యప్రభావంబు గాంచిన దేవునమంచితముగ
నమ్మికొల్చినవాఁడు నాయమేయిటులౌట యేమిచోద్యంబకేయియాయుగ
గీ. దేవసాక్షాత్కృతియును సందేహమనుట [మున
సత్యమని పల్కుచున్నారుసర్వజనులు వ... 91

రామనామామృతరసమందోసిటఁజుత్తి బొజ్జఁ బెంచిన గాలికుఱ్ఱ యనుచు
ఫలమిపట్టిని జూడఁ బోయి రక్కసిపిండుఁ జంపివచ్చిన జగజెట్టి యనుచు
కాకుత్స్థవంశంబు కపివీరగోత్రంబు ధారుణి నిల్పిన ధీరుఁడంచు
వేవేలఁ గుమిదివిఁ జేతులెత్తి నుతింప దేహముబ్బించిన దివ్యపురుష
గీ. నమ్మి కొల్చిన భక్తుండు నెమ్మెఁ గాంచు
జూడడని పల్కుచున్నారు సుజనులెల్ల వ... 92

బాలుఁడంతటనుండు బరమాత్మ యనిపల్క స్తంభమందున దోఁచి శత్రుజీర
హాక్ప్రష్టయుంచన యాకృష్ణమానంబు రక్షించెనప్పుడే యుక్కురుసభ
దండకాసురకోటి దండించి ఖండించి యభయదానంబిచ్చె నఖిలఋషుల
కాత్మజుఁగాంచి నారాయణాయని పిల్వ పాలించినాఁడ జామీళు వేగ
గీ. నన్ను నిచరితంబు వింటివి యాశ్రయించి
కీర్తిగంటివి నన్ను రక్షింపవేమి వ... 93

తపనీయగోత్రంబుఁ దలక్రిందులైనను వారిధులింకిన వనజసఖుఁడు
నవలదిక్కున నుదయంబైన పంచభూతమ్ములు దమవృత్తిఁ దప్పియున్న
దాగశాబ్యందముల్ ధరణిపై డెల్లిన రిక్కలదారమేర దక్కిపోవ
బ్రహ్మనుమ్మృత్యువు పట్టియీడ్చుకపోవ శంభుమూఁడవకన్ను చల్లనైన
గీ. దుష్టచిత్తుండు వీఁడనఁ దోయకెపుడు
నన్ను రక్షింతువని నిన్ను నమ్మినాను వ... 94

నారదాదిమహర్షి నాయకసంఘంబు సుగ్రీవముఖ కపిశూరసమితి
సర్వదేశాధీశ సంఘాతమింపుతో వినుచుండ జానకీ విభుఁడు నిన్ను
దయఁగాంచి యాపదోద్ధారక భాస్కరవంశంబు నిల్పినవాఁడ వీవు
గావున నిన్ బూజఁ గావించువారికి నన్గొల్చు ఫలము సన్మానమొప్ప
గీ. నిచ్చి రక్షింతుఁ ననిపల్కె నేవిధమున
నతనిచిత్తంబు దొంగిలించితివొ చెప్పుము వ... 95

శుభసూచనంబులు శోభిల్లుచున్న వివ్వదపార కరుణాసుధారసంబు
పైజిందెనోయని భావించుచున్నాఁడ పరమపవిత్ర నిన్ భజనచేయు
వారికీవేగాక భాసురదయఁ బోచి చూచెడివార లెచ్చోటఁగలరు
నీదెభారంబని వాదంబుచేసితి వటుల వేడఁగ లేదు భవ్యచరిత

గీ. ఔదార్యశీలన శాత్రవగర్వహరణ
రుద్రముఖదేవవందిత భద్రచరణ వ... 96

స్థిరమనస్కుండనై సేవింపఁగాలేదు చేతులారఁగ బూజ సేయలేదు
నోరునొవ్వఁగ నిన్ను నుతియింపఁగా లేదు సద్భక్తములనల్ప లేదు [illegible]
జపము సల్పఁగ లేదు సపర్యలు [illegible] నిష్ఠతో [illegible]
మానక టెంక సన్మానించి రక్షింపవలయు నుపేక్షవలదు

గీ. బలవిహీనుండ దారిద్ర్యభారవహుఁడ
తప్పు మానఁగ సేమరిండ పాపపోష వ... 97

తాలిమి పుట్టువులందు గర్భనరకములు సేనాసరించితి సమయమునిన్ను గూర్చి
నీభక్తవరుల సత్యసమాన్యతను లందితంబుగ సమర్పింపవా నా
మహనీయమైన యుష్మత్కృపాకటాక్షంబు పొందుపొంగార లభించనేమొ
నీమంత్రరాజంబు నిష్ఠాగరిష్ఠత జపము సేసితినేమొ సాధుపోష

గీ. ఆశ్రయంబును త్వద్ధ్యానధైర్యము
సకలార్థంబుగ సంసారతంబు వ... 98

నామము తాలించి నగాత్రసంతోషించి లాలించి వేడుకఁ గౌఁగిలించి చిరము
[illegible] నిజసత్కంబున [illegible] తాంగుళీ [illegible]
నేననర్పించిన యించుక [illegible] గింపనిజేయు దంపుదూరి
నాఁడనుయుష్మన్మంత్రం [illegible] ఉగ్రమైతయొప్పఁ బ్రకృతిఁబాసి

గీ. సౌఖ్యముకు [illegible] యుంట [illegible]
[illegible] వ... 99

పంచకావ్యశ్లోకపఠనం [illegible] నాటకాలంకార [illegible]
మాధుర్యశబ్దాళి [illegible] సాహిత్య [illegible]
గణయతి ప్రాసలక్షణ [illegible] వాక్యగద్యపద్యంబుల [illegible]
వ్యాకరణాది శాస్త్రములు [illegible] శృంగారము [illegible]

గీ. [illegible] సూత్రభాష్య [illegible]
[illegible] భారంబు [illegible] వ... 100

[illegible] అర్థకంబు [illegible]
[illegible] సంభాషణము

అధునికావరణ శరణవహీనంబు పునరుక్తదోష సంపూరితంబు
వివరసాలంకార నైపుణ్యభావంబు గణయతిప్రాస లక్షణవిరుద్ధ

గీ. మైన యీమత్కృతస్తవమాలవలన
లోకపూజితకీర్తి లోకపూజ్య వ... 101

బలబుద్ధిధైర్యసంపత్ప్రతాపయశస్సౌమ్యకారుణ్యయోగవిశాలములను
పాత్రసుజ్ఞాన భక్త్యైశ్వర్యగాంభీర్య చాతుర్యశ్రీనీతి సత్కర్మములను
ననిలభృహస్పతి శేషాచలాగ్నిభాస్కరాదుపత్రాశ్వ సంకరింపనుగాను
వ్యాకరణజ్ఞదైత్య వరపుత్రివసము బ్రహ్మరవ్యతు శేషాంతకులను

గీ. నాటిచెప్పంగ గాదంచు సర్వమునులు
నిన్ను ప్రమాణవస్తువు నీవయనిరి వ... 102

యీశతకంబ్ధినేనిటుండిప్రోద్ధు నిత్యంబు చదివి సంతసలతో సంగి
తీంత్రింసంహారంబు నల్పబుద్ధునకార్య సాధకమూర్తియై సర్వదోష
విధ్వంసనరతుఁ గాపించి యాయుర్బల కాంతివిద్యాయశః కౌతుకములు
పుత్రపౌత్రప్రాప్తి మిత్రబంధువిశాల మమాఁ జేసియు పాద మూర్ధదృష్టి

గీ. గాంచిరక్షింతువనినమ్మి గాంతుగోల్తు
భక్తవనచైత్రనారదపత్రనేత్ర వ... 103

పట్టణంబునకు దగ్గాగ వాయువ్యంతికమున రాజ శధువరణీకిదక్షి
ణామునన శ్వేత్థవృక్షము బదరికాఖిలసిల్లునాఁడున వెలసినట్టు
సకలభక్తులచేత సత్పూజలందుచు వారికామ్యంబులవారితముగఁ
గృపనిచ్చి త్రైలోక్య కీర్తిగాంచితివని చిత్తంబు తద్గాన్యవృత్తిఁ బట్టఁగ

గీ. నిశ్చయంబిది మన్నింపు నిగమలోల
నాదుదోంపివేయుంచని నమ్మినాను వ... 104

కౌండిన్యగోత్రి సంకలితాదిశాఖా సమన్విత చల్లాన్వయంబునందు
ధరగృష్ణమామాత్యవరునకు సుతుడై నకోటయాఖ్యత గాంచికూర్మినీశ
భవదంఘ్రిపద్మంబుఁ బట్టిభజించితి భవభయంములు లేవు భక్తవరద
యభయదానంబుద [illegible] చ్చినవాఁడుఘునతనొందు

గీ. వ్రిశమిల ద్వేషు మద్రోషు [illegible]
సకల సజ్జన [illegible] వ... 105

ఆవాహనంబు సీతాధిపవాహన యాసనంబది సింహాసనాథ
యర్ఘ్యంబు మణిగణార్ఘ్య కంకణహస్త పాద్యంబు శ్రీరామ పాద్యలోల
స్నానార్థమమృతంబు సప్తసింధుస్నాన యంబరద్వయము ఘనాంబరగమ
యుజ్ఞోపవీతంబు యజ్ఞేశభక్త గంధమువరగంధ మాదనవిహార

గీ. విమలసుమ ధూపదీపనైవేద్య ముఖ్య
వేదవిధి పూజలర్పింతు వేదవేద్య వ... 106

జోహారుగావింతు హాహాహూహూనామ గంధర్వకీర్తిత కామరూప
వందనంబొనరింతు వాసవాదిసురాధినాథపూజితమృగనాథనాథ
శిరమువంచి నమస్సు సేసెన్నదానవ సింధురసందోహ సింహరాజ
కేలుమోడ్పు గూర్తుద శ్రీజానకీజాని చరణయుగాంభోజ చంచరీక

గీ. దండమరికాండ ఖండనోద్దండ బాహు
దండయుగళ సముత్పాటితాచలేంద్ర వ... 107

మంగళంబంజనీ మహిళాతనూజాత మంగళంబర్క సమాన తేజ
మంగళంబాదత్య మానితపాదాబ్జ మంగళంబఖిల ప్లవంగరాజ
మంగళంబగు మాతంగనాయక సింహ మంగళంబార్య సమాజపాల
మంగళంబమరాద్రి మంథరాచలధైర్య మంగళంబినపుత్ర మంత్రివర్య

గీ. మంగళంబాజితనయాంత రంగభక్త
మంగళంబాత్మదాససంపద్వికాస
వరసకీంద్రాపురీవాస పరమహాస
యఖిలసురమునిరాడ్గేయ యాంజనేయ. 108

ఆంజనేయశతకము

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

లావణ్యశతకము.

శ్రీమదఖండలక్ష్మీప్రసన్నుఁడుమాకరాట్కులాంభోధికైరవహితుండు
సరసుఁడౌ వేంకటపెరుమాళ్లురాజేంద్రుఁడొకనాఁడుకొలువుకూర్చుండినన్ను
గనిపోలిపెద్ది వేంకటరాయసుకవీంద్ర రమ్మనిప్రేమ మీఱంగఁబిలుచు
విరహంబు శ్రీహరి స్మరణశృంగారంబుఁ గనుచమత్కృతిశతకంబొనర్పు

గీ. మనిన శారదనేకదంతునినుతించి
నేరచించెదపద్యముల్ నేర్పిటుల
నీదుకృపలేక కృతిఁజేయనెవరికైన
వశమె శ్రీరామ రామ లావణ్యసీమ. 1

ఆదికావ్యవివేకి యైతగువాల్మీకి నాగమశబ్ద విన్యాసువ్యాసు
నఖిలసత్కవిహృదయప్రీతి భవభూతి మహనీయకావ్యనిర్మాణు బాణు
ననమానశబ్దశాస్త్ర సముద్రకవి రాజితవిలాసుఁ గాళిదాసు
ఘనఘోరతిమిర పరిభారవిభారవి సురచిరసద్గుణ స్తోముభీము

గీ. ననుదినంబును భక్తితో నభినుతించి
సకలజనములువిని సంతసమునఁజెలఁగ
నీనశతకంబొనర్చెదఁ జిత్తగింపు వ... 2

జనకాత్మజాహృద్వనజాతసారంగ సారంగధరకంఠ సన్నిభాంగ
యంగజానేక సమంచితసుకుమార సుకుమారజననిసంస్తుతపదాబ్జ
యబ్జబాంధవ సత్కులాబ్ధి సంభవచంద్ర చంద్రశోభితదివ్యచారుగంధ
గంధసింధుర దశకంఠ కంఠీరవఘుణగుణ శుభ్రితభయకాంతికాండ

గీ. కాంతలాలిత్య శుకశౌనకాదివినుత
వినుతసుతవాహ నారూఢవిమల కరుణ
కరుణనీకృతినాదు దీక్షాయుజేయు వ... 3

పాకంబునకుఁ దగుఫణితిగాన కిరీటముబెట్టినట్లు వేషములులేక
తెనుఁగుపోఁ మెడుజాడఁ దెలియఁజాలక పెక్కు శృంగారరీతులు చేతగాక
గ్రామ్యదేశ్యమ్ములక్రమము లెఱుంగక జాతీయములుగూర్చునరణిరాక
పలుచమాటలదొంతిఁ జేర్చుచు సాధారణములయినయతిప్రయోగములు

గీ. యొకరికవితంబుగని హేళనోక్తులాడు (లేక
కుకవిశుంఠుల మూతిపై గొట్టునటుల
నేనొనర్చెద పద్యముల్ నీదుకరుణ వ... 4

శ్రీకరంబుగ ప్రేమచే నాదుమనసు రానడుచుకొన్నట్టినీనాగరికము
వినయవివేక భావనలొప్పకంధువ మాటలాడెడు నెరనీటుతనము
దర్పకశాస్త్రపద్ధతి మీఱికళలంటి సాక్షించునట్టినీసోయగంబు
వరసత్వమున బంధసరణిగుర్తెరిగినన్ రతులదేలించు నీరసికతయును

గీ. మదినితలపోసి యితరరామలనురోసి
నేఁడ్పులెడచేసి కంటికినిదురబాసి
మమత నినుఁడాసి యుండక మరునిగాసి వ... 5

ఇసుకదిన్నెలను నీరెండకాచినయటువలె పిరుదులనంటివల్వదనర
దంతపుబరిణ మూఁతలరంగుమూసిన కరణిగుబ్బలకంచుకంబు వెలుఁగ
గానచవిపచ్చ డాల్గోడలబీరాకు పసరుజల్లినరీతి పరిఢవిల్ల
రాజబింబము నపరంజితీగెనుగెల్చి చూచినగతి తిరుచూర్ణరేఖ

గీ. ముద్దుమొగమున నత్యంతముదముతోడఁ
దొలుతనేస్తంబునకు నన్నుఁబిలచినట్టి
కులుకుబెళుకును తలపోయవలపునిలుపు వ... 6

తరలాక్షినీమేనితావిఘుమ్మనినాదుమనసుఘుమ్మనిరేగిమరులుకొను
చెలినీదుగుల్కుటందెలుఘల్లుమనిమ్రోయతనుపుఝల్లనియేమొలత్రాడం
మెఁగు వనిసోగసువలమ్రుతళుక్కునినంతకళచళుక్కనిలోనకళకబారు [చు
నాకవేళకోపగించుక గిఱుక్కన మరుండు చురుక్కనపూవుటమ్ముతేయు

గీ. వెలఁదికడుసోలిబతిమాలి వెతలచాలి
భావమటమాలితమిదేలి పాటుమాలి
మొదతెగనిబాలి నీజోలికింతచాలి వ... 7

చనువిచ్చి తనుఁ జొచ్చి కనువచ్చి నెంతెచ్చి మనసిచ్చి పైకొను మధురవాణి
వలపింపులను జెంపు గిలిగింపు బలుసొంపు పలుకింపులొనరింపు భామ తేఁకి
యలభంటి రవికంటి నటువంటి మొనదంటి నెఱనానికళలంటి నిండువదన
తమిదీర భామిభామా కతని వారక గొనగోరతోడ లకోకోకనధుంచుతో యుజా
గీ. యెపుడు నేఁగందువాయును రెవరి కెందు
నెటుల మతిబొందు నీకమికేది ముందు
జాలినెటునొందు దేవతె సరిపసందు వ... 8

అత్తరుల వమెఱుఁగాని కువ్విరచాఁపు కొప్పుతో బయిటకుల్కు వ్వల్తోడ
నలజక్కవలను హాస్యము సేయుకుచకుంభయుగముతో జిరునవ్వు మొగముతోడ
సౌగంధికముల రచ్చ రుదీయు దాల్గన్న మోవితో గపురంపు తావితోడ
మేల్కాడానిహారంగు మించిన నెమ్మేనికాంతితో మదన విభ్రాంతితోడ
గీ. నరనిదురఁ జెంది పవళించినట్టి వేళ
వచ్చి మెల్లన సయిగగా నెచ్చరించి
పయికొనియొవర్చినట్టి నీపనులఁదలఁప వ... 9

వంతవంకెలగాజు లై ఖరిపాడగన్న తలపూనుపీదు ముంగురులగతము
దాడిమపండుచే తగిలినతరిని జ్ఞాపకమూనుపీను గుబ్బలపసందు
పీమల భారు జూచినవేళ మది కళుక్కనిద్రష్టి తగులు నూగారుతీరు
జలపూర్తిగ కేశములు తాలుఁ గాంచిన తో మనీమను పిరుందుల ముగాదు
గీ. తగనిమరులా ఘమూనపోద్భవునిఁ బాయు
గెలువరాధామొ ఘనసేమొనిలువదాయు
తణాఘ్నుయుగమూన్మొ విపుడింత చలము సేయు వ... 10

అలఘుందములఘుందము లనింద పేయునీరదనాళిఁ దలఁప వెమ్మది చలించు
జలజాళి ముఖ్యాళిముల రాతరదలించు చూపు లెంచిన మోహావేశపుమిషి
వగధ్వాలజిగి ఘూలజగడాల గెల్చు కెమ్మోవి జూచిన బాలిముమ్మరించు [చూ
పుగల తాకగత్తాల నగగాలనగులీల దలఁపనె మేమ్మనేమి పులకరించు
గీ. వింతసీ చెంత లేని నివ్వెఱఁగుకొంత
వేసటొక్కింత తమియింత వెగటుకొంత
యీదినము నంతకంత నీమీఁది చింత వ... 11

సుదతినీజల్లు పయ్యెదనీయవే బటువచనంగవగానఁబడునుగాని
హారిమధ్యనిలచి మాట్లాడవేయొకసారి వీనులపండుగ విందుగాని
మృగనేత్రిముద్దునెమ్మొగ మెత్తిచూడవే మదిచింతలొకకొంతమానుగాని
వలరాజునగరి ముందవయినుంచవే మైతాపమొకకొంతమానుగాని [ని

గీ. దైవఘట నేమొగాని నిన్ దలఁచినపుడు
ఝల్లుమని గుండెలదరె నీజాలిమాలి
మఱఁదునన్నేచ నీమీఁదమరులుదాచ వ... 12

ఘనమయినరవలచెక్కడపుపావటచేర్లు బిందీలపయినందందిపోగల
తెలుపొందుబాజుబందులకింద ఫికిలి చెండ్లాడుచుదుమికియుయ్యాలలూఁగ
రాగిడినెలవంక రత్నంపుబిళ్లల జడపిరుందలతోడ సరసమాడ
సొగసయినలేగాను బిగిసియొడ్డాణంపు ఘంటలొక్కొక్కసారిఘల్లుమనఁగ

గీ. తమినికళలూర నొసటకెంజెమటజార
కదలవలదనియెదనెదనదిమియదిమి
యుపరతినొనర్చు నాటినీహొయలుదలఁప వ... 13

పసపునిగ్గులచెల్వ పావడతో కుసుం బాకలాబతుజారు పైఁటతోడ
మొనబంటికసికాటులనుకందుమోవితో విరులువాడిన వేణిభరముతోడ
నెలవంకగోటిపోటుల చనుదోయితో సొక్కిననెమ్మోము సొగసుతోడఁ
గొద్దిగాజెదరు కుంకుమతోఁ గరంగిన కాటుకకనసోగ నీటుతోడ

గీ. ముడివదలిఁకట్టి నీవి నిమ్ముగ బిగించి
సురతమున మైచెమర్చిన సురటిఁబూని
విసరుకొనుచున్నవేళ నీవితముతెన్న వ... 14

నమబంధముఁ వరించు సమయమందు వకరమ్ములుమధ్యమున కులంకెలు
దనర్చి, గుదికాళ్లుపిరుదులనదిమివాతెఱలనొండొండబల్మొనలతో నొరయు
కొనుచు, తెక్కులమార్చికన్నెప్పలల్లార్చుచు గడుపక్కిలించి వెన్నలకుదిరిగి
తనుజిపుక్కనన్నుపైకొనుపితంబిదిగాదు డింకసేయుదవుతెండి యనిలేచి

గీ. వెనకజిక్కితిరోయని వెన్నుజరచి
నొసట చెమ్మటపయ్యెదనొత్తికొనుచు
నిలిచి నన్నుఁజూచిపలికిన నీటుదలఁప వ... 15

చూపుమార్పులను హెచ్చుగనానగల్పించి చేమార్పులనుచాల ప్రేమనించి
కౌఁగిటమార్పులఁ గాదనిమదియెంచి పడకమార్పులహాయి పదరమించి
పికిలపిట్టలరీతి పెదవికాటిందుచు గూర్చుండెదుర్గాని కొంతసేపు
చిలుకలగతిముద్దు పలుకులొప్పగనువయి కొనిరతిహాయిగాఁగొంతసేపు
కన్నపావురమనగళమున మణితంబుగులికించిహాయలుగాఁ గొంతసేపు

గీ. బడలికను లేచినమ్మోముపారఁజూచి
మదినొకటిదోచినవ్వీయుఁ మాటదాచి
చేత చెయ్యూచిపలుక నీచెలువమెన్న
క్రీడసల్పిననాటి నీరీతినెన్న వ... 16

తొడనిగ్గుపైనిగన్పడుకీనుకాబుపావడతో జరీ బుటావల్వతోడ
రహిమించువహిగాంచు రవికతోఁజల్లని కౌనుల్కిచమరించుకలలతోడ
సొగసుమించినజాదు చుక్కతో పిరుదుల నంటచెలంగు కీల్గంటుతోడ
మొనలువయిపైకినుబ్బినకుచద్వయము తో మిసిమిజెలంగు నెమ్మెనితోడ

గీ. గులికిదిగ్గున లేచి లోగొలగుఁజూచి
చెఱఁగుమాసెనటంచును సిగ్గుదోచి
పాత్రిగయికొన్న హాయతెంచి బాళినిలుప వ... 17

కరమొప్ప మేల్కినుకాబుపావడమీదసిరిమించుమహా తాబిచీరగుల్క
సరిగెకంగోరు బస్తావన్నెరవికవయి పిగిలికుచ్చులదారి బిక్కటిల్ల
పోచీలుకంకణమ్ములు నరుల్వాటీలు కరముజూపక తళుక్కనివెలుంగ
గొలుసులు పావడంబులు చిరిగజ్జెలందెలు పదమ్ముల జళంజళలు సేయ
వలరాయునింటజిల్చిలమంచుకలకుసుంబాపువ్వరనముకయువడిని గురియ

గీ. బోటి మార్నిటి రేయినీతోటినెనయు
నాటివేడుకలింక నేనాటికయిన
కోటియిచ్చినగల్గదా పాటిదలఁప వ... 18

మయితావినీవికమ్మని మోవిగనుతీవి దలపోసి పెదవులదసిపిదడిపి
తొడతళుక్కు నడుముళుక్కులడగల్కు పొడగాంచిగొనబయినజాలిచేగుండి
గుంది, జడబారునుడితీరు వాడిచూపుమడిపాయు నెంచిచాలఁగతమిహెచ్చి
హెచ్చి, వలపించుకటి పెంపు నదనంపుజిగిసొంపులను దినంబున్గొనియాడి

గీ. యుజనిద్రూషించి శాస్త్రకృత మనుసరించి (యూడి
బాళికదుఃఖించి యొంటిగాబవ్వళించి
మనసునిగ్గించి దినములీమాడ్కి-జరువ వ... 19

పోయిగావినవిన ఖాయిగానీచేత నెలనాగఖీణనే నెపుడువిందు
సొంపుగాఖుయిజులా యింపగానీసోట రమణినేనెపుడు పద్యములువిందు
గుల్కగాదేనియ జిల్కగానెపుడు నేలలన నీముద్దుపల్కులనువిందు
మొల్లగాపీనులు చల్లగానెపుడునే కాంతనీగాత్రిశాగంబువిందు

గీ. ననుచునేమందు నేటికిఁబ్బనందు
కనికరముసందు మనసు కికిఫటమొందు
కొఱకునీపొందుతేనిబె కొదువమొందు వ... 20

తొలకరిమెరుపనాటులలేఁజరత్నమఱున్నగిన్నె చిత్తరులమేటి
రామచిల్కయొయ్యారిరాయంచకండచక్కెరరాసిమేల్మిబంగరువలాక
మదనమూజరితియ్యమామిడిపండ్లుకుందనపుబొమ్మకన్నెకులుక్కుకొమ్మ
కట్టాణిముత్తెము కస్తూరిలేవముద్దులగని శింగారములబిడారు

గీ. నెనరుమాటలతీవి పన్నీటివాటి
కన్నెలేడిమిటారి యంగజునిబొక్క-
సందా పొడిదబ్బి జాణవిన్నదిదలంప వ... 21

మయూరికుతిపీతమూను మేసుకజతిపాగా తుఱాయిగన్పడగజుట్టి
బాలికాలుశవత కాటుగావశరించి బేష్టైనరవల సర్ఫేషుముంచె
వాడిగాజిగబిర్దవ లితగా వరపయిమొఖమల్ గలిబావదల్చి
చిలుకడవిల్చి పాయలుతెలుక్కఁచిదూపి జిదిగలచిల్క తేజియఘటాణి

గీ. యిచ్చటికిజెచ్చరము బుఖమచ్చరముస
జిచ్చుకయివజీవిదువవు వచ్చివాని
విచ్చుకత్తికి వెదనెమరిచ్చినిఁగవ వ... 22

పదియూరుకన్నుల పావనాకొల్వులోపల నెత్తుకవకాతవత్రిమన్నఁగ
హారునివేళాగ్నిచేగరగినీరయినపూవిలుకానితిమోమను చెలువనంగ
వలరాజువేటాడి వచ్చెనరతిద్రష్టి పట్టినరత్నాలపళ్ళెమనఁగ
పాగ్లికాంగనకొవ్వుపయి తళతళమంచు రహిగాంచుననజాలికాకడియము

గీ. విరహములదరంగఁ జెమ్మలవేడ్కఁ గుఱ్ఱింగ
కలువలువొప్పంగ నింగికి కళ చెలంగ
కార్శ్యము వెలుంగ మిటుకెక్కువలగొంగ వ... 23

శయనించియున్న హెచ్చరిక కయిన కలాతి తెరతొంగిచూచియుండెలు గదల్చ్చు, నదివిన బడక నేనిదురింపుచుండిన విరులపంకొపూని విసరజొచ్చ నపుడు మేల్కాంచి మాటాడకుండిననూరులెత్తి పదమ్ములనొత్తనెంచు నంతట నేను గిల్గింతలొనర్చుచో గిలకిలనవ్వె కెంకేలువట్టు

గీ. చాలు పామ్రన్న మదనభావాలనెంచు
నట్టి సద్గుణ వతిని నాయాత్మ దలంచి
వలచి కలయక మరువ శక్యమదు తాళ వ... 24

తరుణి చన్మొనలు నూతారంగఁగా దేమనసున కేమిదెలుసునంచు అనునంచు మరునివిల్లుని విదేమన నిటులుదుగవలదని చిన్నయాన బెట్టు నదరిపక్కలు చెక్కిలికింతలకు నవ్వలేనంచు రివ్వున లేవఁబోదు వెనక కుచ్చిళ్లు లాగిన నీవివదలిన సిగ్గడ్డి దివ్వెకు చేతులడ్డమిడుదు

గీ. నపుడు చేపట్టిలాగిన హారియుంచు
కండ్లుమూతుపు చిరునవ్వ గడలుకొనఁగ
నదిదలంచిన మదినిమోహముననడంప వ... 25

నూతన కేళి నేనొనరింపఁబూనిన చిడిముడిలో జంకు సిగ్గువెరగు వేగుటవేసటవెల్ల వాటును జాలిమడిమని దెల్పు పెందొడ పడకకు బొమముడి కనుమూత బూని మూర్పుట తద్దమై చెమర్చుట తడఁబడుటయు సౌలభ్యపలుమునబిగియించు పటిమ నద్ధైర్యంబుకనుమతొందర బాళిగడలు

గీ. పొలతి నన్నెంచనపుడు నేబుజ్జగించ (గొనఁగ
కొనుమసి మాడ మన్మథ కళఁబడ
రతియొనర్చిననాటి నీవితములెన్న వ... 26

కలకంఠియొకు నెచ్చెలులెల్ల శృంగారవనికిబోదాము రమ్మన్న బిల్వ కడుమోహమున రైకతొడగలదను జ్ఞప్తి మరచి వారలతోడ నరుగుదెంచి పున్నాగసుమగుచ్ఛములకు చెయ్యెత్తి నికోరక గతిగబ్బిగుబ్బలంటు నపుడేసుకొన గోటునది మిననను గాంచి సిగ్గుచే తనువమయుట చోరఁగుగప్పి

గీ. తీవ్రగతినేగి చెలులతోఁ దేటి యిచట
గోరికెనోగాక చెయ్యెత్తి గూడదనుచు
చెప్పుకొనునాటి యడకువ చెలులదలఁప వ... 27

అభ్యంగన స్నానమయినపిమ్మట శికాకుళమునల్లానొంటికొంగుగట్టి పయిట చెరంగుగుబ్బలచుట్టు తెరనిచ్చి సాంబ్రాణిధూపవాసనలనించి నీరెండపొడల పెన్నెరు చిక్కుడలించుచు యూమరికపాసుగనుచునిలిచి తడియార్చుచున్న యప్పుడు వెన్కగానుదగ్గిరవచ్చి చెనకినతిరిగిచూచి

గీ. యేరబాగాయెనిది యేటియాగడంబు
లనుచుకోపించి మది పెడనెనరుగాంచి
స్త్రీలునిటుఁజూడ రాదన్న చెలిమిదలఁప వ... 28

తాలిగట్టించిన్నతనమున నొకయింటు చేడియలనుగూడియాడుచుండి ననుఁజూచి బావవచ్చెనటంచు బాజుబందుల క్రింద చెండంది దుముకులాడ పరుగునఁబాదుపయిఁ బడికౌగిలించియు నేననిలేవేడ్క నెత్తిలేత మొలకమెరుంగుచన్నులు నాభిచెక్కులుగళము నుపచ్చపిల్కారినగరు

గీ. ముద్దుబెట్టుక నవ్వుచు ముదితనీవు
నెవరు పెండిలియాదంచు నేనుబలుక
నిన్నెయని మీసములమీటు నీటుదలప వ... 29

సీమపన్నీరుపయి జిలుకుచు హోయలుగా బారీపురాన్నురిపాగజుట్టి నీటంచుగావిసుతీనాతమాను ధరించి వేడుకజమాయించి యగరు యత్తరుకొన వేళ్లనంటి బనాయించి గిరిసజోడు యంగీలుదొడగి ఖుబువహా వాజల్లు ఘోడాయనుచు సిఫేదారందు తేజిమోదమున నెక్కి

గీ. స్వారివెడలంగ మహాలక్కి దారిచూచి
యతివచేనంపినట్టి కాగితములోన
మాటల పసందుతలచితె మనసునిలువ వ... 30

కలహంసలకు జీతములెక్కఁజూచి తో బాకిచెలగని జాపాలొనంగి జాతిమామంచి పచ్చలవరంగుఁగలచిల్క పాజులెల్లను బరాబరుల్ఁజేసి గండుకోయిలమూక కయిజీతములవారికందమాఁతివితో పిందొనర్చి గొరవంకయుల గోలునిరువంకలను గూడిరమ్మంచు వెంటవే కమ్మలిచ్చి

గీ. దండుకు సమీరుబల్సేరదారుజేసి
వేయుమనిచెప్పి పూబోదవెలి గుడారు
దర్పకుండను పాదుషాదాడివెడలు వ... 31

జాతిజంగాలి బనాతిక నాతిసలాతిలోదటను నూరూతువులందు మొఖముఖ్మల్ రాళమిముడీ నఖాసీచుట్టు తెరటు చీనీటుము త్తెముల పేర్లు పగడంపు చేనకంబాలు ముప్పింపట్టు పగ్గనుల్సరిదు హుంబట్టుకుట్టు నమరమ మేనకళ్లములు కమానువాకిళ్లనీలంపు మేకలుగొణిగె

గీ. తీరుయద్దాల బారుగుడారులోన
చదురుసేయంగ వరనాల చాటునుండి
వేడ్కనను జూడు నాటినీవిధమునెన్న వ... 32

గండకూచిచేసి లెండనిపరదాల్గ మదిలోన బఖ్కషామతిని జెంది ఖూబైన బాసుజిలీబు తేజీలుహారోలుత బూరిక తారుదీర్చి జల్తారు బారిపోషకు వేసి ముందటకటి కెముఖ్బహు వను చుబొగడ కేళికాగ్సహముపాకిటనిల్చి యూరికిబోయిత్తు మనిన తాంబూలమొసగి

గీ. మొగమువంచుక నరతల్పసగి ముమూసి
నిలచియేమందునని వేగిలనేగిరు
కొనుచు ఎనుబోయి రమ్మనునెనరుదల్ప వ... 33

జావల్ రసంబుకు గ్షాపూలుదాత్రికులు గంధుఖుంధుదొక్కపుజవాజి జాపరాయగురు పచ్చాకూను బత్తిలుపునుగుపన్నీరులు గులాబి యత్తరు ముద్రాయంచలు తెల్లాకుమడుపుల్పళాగ్రముల్మల్లెపూలు గురువేరు నరగిజాల్కతకె రావల్లుదమనంపు చెండ్లుదంతములగుండ్లు

గీ. మాకచేరికి నజురీమాడ్కి బనచ
నమ్మినానని వ్రాసుకొన్నట్టిజాబు
నకలుజూచిన మదనిగానకసహింప వ... 34

అంగనకేళిమై యలసియుండినతీరు గనినేస్త మన్నుజో డ్గరిత లెల్ల నతిరేయిఁబతి సేయు రతివింత లేమన నేలాగొనదియు నేనెఱుఁగఁ బొమ్మ జేరఁబోవగ నుకుచ్చిలిబట్టితీపినవడిని నీవికముడి వదలెనపుడు సిగ్గుచేపయ్యెన చెరగుదివ్వెడు తెఱసాటుసేయుఁగ హారచయమునందు

గీ. కలుగురతనాలు దివ్వెలుగా వెలుంగ
యతిభయమున కనులుమూసితనియువల
నేమిగనుగొనిననిపల్కు ప్రేమదలఁప వ... 35

అర్థోదయంబున నరుణబింబద్యుతి యెరుపైనమంచి దామరరజంబు పదరాగముపచ్చి పవడంపుతీగెల త్రుకకోపుముదిరిన దొండపండు కుంకుమవర్ణంబు మంకెనపూచాయ సిందూరములవన్నె చిగురుటాకు దాడిమకుసుమకాంతి దాసానిపుష్పంబు లేబొనమగు నింగిలీకపరఖు

గీ. లేవిజూచిన నీదుకెమ్మోవిఠీవి
నాటియుగుడాలు గానముజగములోన
పరవశముతోను వలరాజుపనులుమాన వ... 36

జుంటితేనియుపాల్జున్నుశర్కరమంచిరసదాడిమయమృతంబుకుసుమరసము ఖర్జూరములుపానకము ద్రాక్షమాగిఁకమలాఫలములిక్షుఖండములును నారికేళజలంబు నవనీతిమగ్గు పరమాన్నమును వేరుపనసతొనలు తియ్యమామిడిపండ్ల తీసినసారంబు నతిరసంబు మనోహారచయంబు

గీ. లెన్నిజూచినగానియానన్నెలాడి
యధరబింబ సమానమా మాధురమొకటి
గాన నాచాన పైఁదాకరుణమాన వ... 37

నారాయణవనంబు చీరకుచ్చెంచుచులుమీగాళ్ల కెలమికై లాగులెసఁగ సన్నగీరుల గులాల్వన్నెరవిక మెరుంగు గుబ్బలపొంగరాని కుట్లుపిగల ఘుమ్మను దవనంపు రెమ్మలజడపై కుచ్చులుపిరుదుల గునిసియాడ పొలుపొందు పాడంబులు మెల పాంజేలుగిలగిలమనిపదములను మెరయ

గీ. నవ్వకుంచును గార్వేటినగరమునను
వీధినెదురైన సిగ్గునవీపుగప్పి
త్రోవఁదొలఁగిననాటి నీభావమెన్న వ... 38

వనిమించు నెమ్మేనపసపానిమెత్తని పాకంబులకు జొత్తుపట్టెలుంచి తళ్కుచెక్కిళ్లు చేతులమంచిగంధముబూసి కుంకుమనడ్డబొట్టుపెట్టి జాజిపువ్వులమంచి జారుకొప్పమరించి సొగసుకాటుకకనుసోగదీర్చి చెరుగుమాచెలికేమిసేతునంచని భీతితో బొంకినను ప్రేమతోనుపవని

గీ. కలుఁకొలనికి పదనుటిగట్టుపొన్న
గున్నలదు తోడితెమ్మని గురుతుచెప్పి
కన్నెనంపిననాటిసౌఖ్యంబుదలఁప వ... 39

తమ్మిమొగ్గలపెద్ద తాళంపుగుబ్బలు గజనిమ్మపండ్లుబంగారుగిండ్లు
బరిణకప్పులపూల బంతులు మేల్రంబుఁ బూసినబటువైన బొంగరాలు
కరికుంభములు వీణెకాయలుజక్కవ పిట్టలుమరునిచే పుట్టచెండ్లు
కొండలుయపరంజి కుండలురసగుండ్లు కంచుగిన్నెలుభూమి గలుగునట్టి

గీ. వెన్నిచూచిన దాసపాలిండ్లతీరు
గానతిరిజగాన చాన నీయూనయెంత
కైన వేమాన నామంద యూనపైన వ... 40

కారంజిలో నీతకాయలు మోహానితేలేదు పచ్చని ...
పటికంపురాకోళ్ళ పట్టెమంచముదోమ తెరచుట్టు దివ్వెకందీలబారు
తొడిమితీసిన రెక్కవిడిమల్లెపూపాన్పు పచ్చాకుదిండ్లు కోపైనలోదు
దనరకుంకుమ పువ్వాకెంబు కీలుబొమ్మలుచేయు

గీ. ... .. వ 41

జాతివజ్రాలబేసరి బులాకినత్తు నాసాగ్రమునదుమికినాట్యమాడ
బాజిబందులునూగు పాటీలుకంకణములు చేకటులఘల్లుమనఁగ
జల్తారుపయ్యెదజారి తళుక్కని బాహుమూలద్యుతుల్పరిఢవిల్ల
తలయంటవక్షోజములగోరవే జీరయలిగి నేజెల్లబాగాయనౌర

గీ. సమయమెఱుఁగని పనులివిసరసమగునె
పరులగనుగొన్న నగరేమిపనులటంచు
కదిసినలుగిడు నాటిచక్కనదలంప వ... 42

సిగదుహ్వసన్నసంపెగలఁజుట్టెదతాళుఁడనునయోకుట్లనాదువెనకఁజేరి
కూర్చుండి వెన్నునగుబ్బ చన్నొమ్రనలానతెలిసి నెమ్మొమ్రమునేతిరిగిచూడ
నదియేమి యూరకయిటు జూ చెదరనయెరుఁగ లేవనుకొంటివే మొయునివ
కిలకిల నవ్వి చెక్కిలిదువ్వి మిముబోలనను మానపరులు లేరనుచుకురులు

గీ. రవ తెలియంగని విరిసరుల్సవరపరచి
తెన్నలై యున్నదింక లేలెండటంచు
నపుడుబల్కనసాగ మనెంతనుచునోర్వ వ... 43

కుటిలాత్మ నన్ను కౌగిట జేర్చదాయన కుటిలత నీదుముంగురులుగాదె
కఠినమానసనీదు కలిమెత్తురాయన కఠినతనీదు చన్గవలగాదె
చపలచిత్తయిదేటి నెపము రాయన చపలత నీదు వాల్జూపులందుగాదె
అసదుడయిది యేమి యాగడంబనగను అసను నీమధ్యంబునయందుగాదె
గీ. యన్నచనాతోడకందువలాడుకొనుచు
నెన్నగుకయ్యమునమిపుడున్న విధము
దలఁచిచూచిన నేమది తాళియుండ వ... 44

మేఘుంబుచే జేతిమెరయుచుండగనింకు వృష్టి లేదనిమిన్ను వెనుక నేల
సమ్మతి ప్రవాహంబు కధికారమిచ్చిన నరుచికై తాంబూలమడగ నేల
... ...
పైదుర్గముల రాణుబంధిజేసిన క్రిందిసీమకోపము మస్వసేయ నేల
గీ. యనుచుసతితిమి చతురత నెనసికలిసి
పెనగి జెట్టీలలాగు సాంపొసరదనరు
సరణిదలచిన మనసు విస్మయముదలఁప వ... 45

మనసెఱుంగగరాదు మాటనిలకడ లేదు వావివర్తనసహా వలపునున్న
చనువిచ్చి కల్లనేస్తంబు పూజ్యము నెనరునాస్తి మర్యాద లేదు
గాంచరుమన్నన గాంచరు గుణముచక్కని పల్లగుట్టులకల ...
కపటంబుమానరు కడువేడ్కబూనరు సత్యమన్నను పట్టుజాలిమట్టు
గీ. సాహసముమెండు మిక్కిలిచలమునిండు
నంగిటవిషంబు న్నాల్కలందు తియ్య
దనముగిదె చేడియల మంచితనము నమ్మ వ... 46

మొగమోటమెంచరు నగుబాటుగాంచరు తిర్చువినయముధూర్తతనము
మొను, కలిమిహరింతురు చలముసాగింతురు కంటికిత్తనవారుగణనగారు
పోనివెన్నఁగఁజూడరపకీర్తిగోరరు ప్రాణంబుతృణమైన భక్తిలేదు
వలపునొందింతురు నలపుచెందింతురు తాల్మి తక్కువబేలతనము పెక్క

గీ. పాదములు మట్టిగండదీపంబుబెట్టి
చేత చెయిబెట్టి యాకునశిరముగొట్టి
బాసచేసినస్త్రీల భావంబునమ్మ వ... 47

కాలమృత్యువునైన కడకుఁద్రోయఁగవచ్చు పురవైరితోనైన నభోరన
చ్చు, గరలంబుమెక్కి నిగ్రహశక్తిగనవచ్చు నలదవానలముచే నంటవ
చ్చు, మినుకాడు తా చనవినరికాళ్ళిడవచ్చు కాలాతంకుని యూజిగడవవ
చ్చు, తనువుగోయగ మది దాళియుండగవచ్చు పైమాటలో కలత బల్కవ
గీ. నజ్జభవునకునైన నయ్యాడవారి (చ్చు
వలపుగాలి పెడిబెళుకు చూపులను వేసి
తూపులకునాని చిత్తంబుతో సహింప వ... 48

మగవారిమాటబూరగ పంటతేటదవ్వుచ గానబడు పైడిమూటదూర
మగుకొండనున్న లేన్గదిన్న వెలగకాయలు మబ్బులో నెళుక్కనెడి మెరుపు
మిద్దెపైపరుగిల మీసాలపై తేనె పొగముల్లెకట్టిన పోల్కతేటి
నీటిలో జాబిల్లి నీడ లేగిన యెండమావులు రతివేళమరులు నతులు
గీ. పద్దమన్నంత సేపె యావలను బోతె
నింత కటినంపు పురుషులహితము నమ్మ
వచ్చునాయని పల్కనీ వగదలంప వ... 49

పారిహారిపగవారికైన నావలెనుమిక్కుటమైన మోహంబుఁ గల్గరాదు
కలిగెంగోధన సంరక్షణారూపవతులైన చెలులతో నతిచెల్మి సేయరాదు
చేసెఁబో నొకవేళ చెంగట లేకున్న నందుమీద టజాలిఁ జెందరాదు
జెందెబో మరుసి గాసికి ధైర్యమున క్రిందబడి తాళ లేనంచుఁ బల్కరాదు
గీ. బల్కినట్లైతె మగవారిపన్ఫుగాదు
పరుపుగని యూరకుండిన మరుపురాదు
మరచెదనటన్న యింక నీమహిమలెన్న వ... 50

వనజాస్య నీదుపాండనైన గానైతినరసి పెందొడలపై నొరయుచుందు
శుకవాణి నీదుకంచుకమైన గానైతినుచుటు గుబ్బలమీద నొరసియుందు
రమణి నీనత్తుముత్తెమునయిన గానయితిననుదినంబును మోవి నానుచుందు
మదిరాక్షి నీదు పయ్యెదనయిన గానైతి కడు వేడ్క మేన్గప్పియుందు

గీ. పాతకుండగుధాత యీపగిదిపురుష
జన్మముగజేసె వ్యర్థపు చలముబూని
వసుధనిటునలె నేమగవారికైన వ... 51

కమలారి కృష్ణపాడ్యమిరేయిరాగ తూర్పుగాకసముబ్భవ్వపోలికనంగ
నమరవసంతకాలమునందు వికసించుతీగెపన్నీరు పూదీప్తియనంగ
శుకనాసానునకు సేవకులువేయను డాయిపాపడచెంగావి భాతియనంగ
మదనునిరాణి సీమంతి వీథినినంటి నగగాంచు సిందూరవర్ణమనంగ

గీ. కుందనపుపళ్ళెమున తోటకూరవిత్తు
లెండనెరపిన...పిల్ల లేడిపదము
నిడినగతి దోచు నీమరునిల్లుదలప వ... 52

ధనువుచేబూని చివ్వనపంచిలాగి పట్టినదోచు మొగ్గవాలినవిధంబు
దండెంబులకు రొమ్ముమద్దట్టి మొగ్గగతోచు ధేనుకాబంధంబుపూనుకరణి
బిరుదుజెట్టీలతో పెనగొనుతరిదోచు నురంగబంధము సేయుచున్నపగిది
మేలౌకడానిలోడీలు దిప్పగదోచు పడతిసీయునుటి పెందొడలసొగసు

గీ. కలికిసీతీరు గన్నులగట్టినట్లు
గానబడుచుండు వలరాజుగరడికైనయ
నిన్నుమించినవనిత నేనెందుగంగ వ 53

సన్నపువ్వింతో జతనున్న మరునింటినికటంబుపొడగన్న సీటుదోచు
భుజియించియెమ్మతాంబూలంబుసేయుచో సరసమాలుగానున్న పసాసుదో
చు, రతిరాజశాస్త్రసమ్మతిమీగనెనయుచో నలరంభ మొకక్క వేమన్నుదో
చు, నొకవేళకోపగించుక నతునటుదీను చోనెలబాలింతసొగసుదోచు

గీ. కోటిశతకోటిలోన నీసాటి చుగువ
ధూటియేమేటి వెతుకముమ్మాట్టికైన
నేటిమోహంబు నొక్కతితోటిదెలుప వ... 54

పూవిల్లుగొనిసచ్చిఖోయివానికితోడు మలయానిలుడుపరమాతతాయి
తొగరేడ నేగునుదోషిహి వెన్నెలగాయి గండుగోవిలచెట్టునుండికూయ
చేజేసెనత్తి పెంచినచిల్క పగదామొగుమెక్క దప్పదెదానిగొంతుగోయ
మొరటనేకోదమతుమ్మెద వేరుపిత్తాయి గోరంక కాపురాల్గుత్తసేయ

గీ. నేనుపడె బరిహాస్త్రమగినట్టులేర్పరించి
యనుభవనిర్మించెనావంటి యింక కొలుకు
నిన్నుఁజూడకనింక నేనిమిద మోర్వ వ...   55

పొలయల్క చేనొత్తిగిలి పవ్వళించిన చెయిదీసికుచములఁజేర్చకొంను
నాదిగినకనివరిక్కి కదలి హాహా యన గదిసిపైకొనిబిగ్గకౌగిలింతు
వలదుపోపొమ్మని వలదంచుకసరిననవ్వుచేసుక మోవినానినిత్తు
నాతీరుజూచి యేమనకూరకుండిన పూ మొగ్గతో బుగ్గపోటులిడుదు

గీ. సంతకుచలింపకున్న గిల్గింత సేతు
నపుడు వేవేగ లెంచి ప్రొద్దాయెనందు
నాదినము రేఘు సొగసెన్న నజునకైన వ...   56

కడనున్న తెరినెయుంగక చేరవచ్చినదూరదూరమటంచుతొలగుచుందు
నాయెడనిమ్మ యినాడితో యన సిగ్గు పునంచు చిరునవ్వునవ్వుచుందు
నదియేమినొసటచుక్కనాల్గుదినములు చాదుస్త్రీలకునుంచ సహజమం
దు, నతిమోహమునచమత్కృతిబల్క తెలుసుకకొదవపనులకుదీక్షకూడ

గీ. నెంతనిర్మోహివనిన రవంత మనసు [దందు
సహనపఱుచుండి పిమ్మట సౌఖ్యమందు
నట్టిజగిబిగి వనంగ నేనభయుతింప వ...   57

ఒకవేళకోపగించుక పవ్వళించుచోవచ్చి పయిముసుకెత్తియెచ్చరించు
నాతరిజూచి మాట్లాడకుండిన నొద్దపీనెపోయిగ మాటివినికెసేయు
నవలిమోమై యున్ననది నిల్చి చందనకల్పంబు నెమ్మేన నలదవచ్చు
నిదిపర్వదినము నేడిటులగూడదన విద్యమదనశాస్త్రమ జూడుమన్నదెచ్చు

గీ. నేలపొమ్మన్న పురుషుల కేలకిటిస
మెందుగానమటంచు కన్నీరునించి
నతివననుకూల పలుకు నాహావుసుదలఁవ వ...   58

చూచెనా చూడ్కులసోయంగ భారతీవరుఁడేయుశరపరంపరలలాగు
నవ్వెనా మంచిపున్నమచందమామ యింపలర వెన్నెలగాయునట్టిబాగు
నడిచెనా విబుధపున్నాగంబుమత్తుచే మించివచ్చునుజులాయించుపగిది
బల్కెనా యమృతంబుపిండితేటగుజుంటితేనె జాలటు కాల్వదీయుపగిది

గీ. దానిమెయితళ్కు నడకులుక్కు దానిజెళ్కు
దానివగ నీటుబిగిదాటు దానినీటు
దానినీవేళ నామదిదలఁచి చాల వ... 59

భ్రమరఝుంకారంబువగిదినుపాంగంబుకోపైనశ్రుతిని ఘుంఘుమ్మురన్గ
సిరిమించి మదిమంచిచిరుతాలముల శబ్దసంగతిధిత్త తాధిమ్మనంగ
బరికింపవీనుల పండువై పెద్దమద్దెలనాదు తాహాతోద్ధిమ్మనంగ
నెరకోటువల్కు కిన్నెర మీటుగజ్జలల్ గోజారవంబు బల్మ్రోజుదనర

గీ. నంచుగానేఁ మిటుజమాయించు వేళ
నతివమామీఁదవర్ణములభినయించు
వేడ్కదలచిననామదివిరహమడఁప వ... 60

జల్తారుపేటు గంజముఁచీరకుచ్చిళ్లు గులుమెట్టెలతట్టి పలకరింప
రవిళసీదాగోటు రవికముస్తీబుగా గుచకుంభములనాని గునుతుఁజూప
సిగజుట్టిమినుబుట్టి చెండ్లనీటుపసందు మోవిపైగంటు నందందిపొదల
తళుకుబేసరి తిరుజెళుకుకన్నులసొకు వీనులతోనొగ్గి వియ్యమంద

గీ. చందనము మైనలందిన సమయమునను
కంకణంబులు మొరయబంకాలుబూని
విసరవచ్చినవగగన్నవిధికినెన్న వ... 61

నీలాంబరులపెన్నెరుల సౌరుదనంబు వీనులు శ్రీరాగవిభవమేలు
పోలఁతినెమ్మొగము సంపూర్ణచంద్రిక మాణిక్యముపరీక్షింపఘంటారవంబు
సారంగచూట్కుల చపలతవీక్షింప మెరుపగు లేగాను మేఘరంజి
చాన రోమావళిశంకరాభరణంబుతీరన కెంమోవిదీపకళిక
ముదితకాంభోజిగి మేను మోహనసద్గుణలావణ్య గరిమకళ్యాణిభళిర

గీ. నడకమెల్లదనంబు పున్నాగదాసు
నితరమానందభైరవి సొంపునాట
నెనయకుండినవేళ నానెనరుతాళ వ... 62

తమ్మిలోనవకమందము తేటలాచందమామయందముఁదీసి మోముజేసి
పూబంతిలోసారు పొన్దలఁ తళ్కు కడానిచామలఁగూర్చి మేనుఁజేసి

తెల్లమొగ్గలచాలు మంచికెంపులడాలు వజ్రంపుతిరిగినిపల్వరుసదీర్చి
గాజుకెన్నెల నున్నగట్టిగట్టిన పీఁకాయలతీరు చన్గవనొనర్చి
నలువనిర్మించె నీలాగునాతిబాగు
నెన్నతరమానె కన్నెనాకన్నులాన
దానినదిదల్చి నేమోహతాపమూన వ... 63

కుటిలకుంతలికి జన్గురాలున్నత మైనవేళ నాపాననేమొవేక్కాగాంచె
జలజాక్షినునుపిరుందులు మిన్నలైన నామదికివనుతాకారనుహిమగర్గె
భ్రమరాలక సమర్తాయమైనంత నాతనువు బంగారురాయనువహించె
రమణినూగారుటద్దము మీరినలుపెక్కలేకురు మీసంబులేర్పరించె
గీ. సింతివయసును నావయసునేక మైన
రథముదేజీలనడిచిన విధముదొప్ప
దానిచూడకయుంకిసీతమిరుడఁప వ... 64

పసుపునిగ్గయిన దుప్పటితోడ కాటుకనరకాను దస్తురుమాలుతోడ
చెక్కటకొను గోటజీరలతోడ నవ్వులదిచ్చుదొంతరపడెనుతోడ
నతివపల్మాత్ర కాటులారని కెమోవివెన్నుకు క్రీడవేటుతోడ
సొగసయిన నిద్దురసోలపుతోరతులను బడలి నెమ్మోము బాగుతోడ
గీ. నేసితరకాంతగూడి రాగానెయున్న
చిన్నపరికించి మనముపడిడిముడగుచు
నపుడునిను నీవెమూరుకొన్ననుదలంప వ... 65

శుకమునుముద్దాడుచోమోము నొక్కగాగింటినేవనివెయుంగనిముదంబు
నినుంజూడవేభావనదోచునన మోముచిన్నజేసుక శివాశివయటంచు
తలవంచి బొటనవ్రేళ్లుగీరుకొంచు నేత్రములనశ్రుబిందుచాగ్రములరాల
చిలచిలనెమ్మనుచెమ్మరగడగడపడకుచు వార్తారవమ్ముతోడ
గీ. పాపమెఱుంగను నాయురోభవములాన
యన్నిదెలుసుండి నాబోటిముబలనిటుల
ననుచు దోసంబులనునాటిహావుసుదలఁప వ... 66

శుకమాచీకాకుసేయుచున్నదాయటన్న శారికమాటవినుటనాయికముగా
దు, పికమాభళాన యోపికమానయున్ననీవికకురాయుచుండభావికముగా

సీ. పదమాళ బాసుపట్ట్పదమాన రేనసీ రొదమానస్త్వైతివేమునమునీకు
ఖతిమాలుకొన్న నీమతిమాన లేవు మారుతవీచలంబుశాశ్వతముగాదు
గీ. యనుచు నేనెంత వేడిన కారుమాన
రైరిపీరలు నామీఁది వైరమునను
నుంతద చుచేసికిన్నులచూడవింత వ... 67

తలితండ్రిడినయినదూపుల వేయజొచ్చునామరుడునన్నే రీతిగరుణజూచు
గుసుకాంతనిసుమంతకొదువలేకరమించుజాబిల్లియెటువదోషముదలంచు
పాములుమ్రింగినప్పటికైన చావనిచలువతెమ్మెర కెట్లుజాలిబుట్టు
చిగురాకుదిని కండపొగరెక్కినది గండుకోయిల రొదయేలసేయకుండు
గీ. నొకరిజోలికిబోని పూనలనుబొడిచి
రసముగ్రోలెడితేటి యీాగసమునంత
దెలుపనేజాలనీమీఁదిమరులతోన వ... 68

తరుణికెంతటదృష్టి తానునోయనిదానిసొగసుకన్నులనిండజూడవెరతు
మిసిమయిన నునుమేనుకసుగందునని చేతులెత్తి బిగ్గన కౌగలింపవెరతు
నవకమాలేత చన్గవపొక్కునని యెంచిగట్టిగా చేకొద్దిబట్టవెరతు
చిలచిలనమృతంబు జిలుకగాదానిచక్కని మోవిముద్దిపంటనొక్క వెరతు
గీ. గోలభయమంది యిక తాళజాలదనుచు
పోయిమీఁగను పడతిసడుగ వెరతు
దానిసుగుణంబు రూపమింతని వచింప వ... 69

చిలుకముక్కునికాటు జెందనిబింబంబు పొగలేకనిల్చుకప్పురపుదివ్వె
కోయిలనొక్కగా గొరుకని చిగురాకు గాటంపు పచ్చిమురాటిమొగ్గ
తుమ్మెదల్ వ్రాలని కమ్మదామరపువ్వు నవకమౌ మేలుకనకపుమొగ్గ
సానపై దీరినజాతి వజ్రపురవ వాసించు గోజవాజి బరిణ
గీ. వలపులమిటారినిత్యమువచ్చు దారి
జూచివేసారిమనమున సొంపుమీఱి వ... 70

దానసీకెమ్మోవిసాన నిదేమొదల్విడి మేమొహోటికి నెగటుగలుగు
శేమనేనినుగాగలించని దేమొబల్కసిసీరదయ్యో నాకరములకును
నతివనీతో మాటలాడనిదేమొ దల్వినపైచదొకమాటవీనులకును

చెలియఁ తో బొందుసేయుచిదే మొదల్కొనువమ్మ నిదురనాకన్నులకును

గీ. పేర్మి నెటుదాతు మదికిమందేమి సేతు
నెపుడు నినుఁజూతు నింక నేనెటుల నైతు
బిరుదు నిక దీతు మరుని దే పెద్దబీతు వ... 71

హా శరచ్చంద్రనిభాస్య హా మారిమధ్య హా కలకంఠబింబామృతోష్ఠి
హా నవసరసీరుహాక్షి కోకస్తని ...... హా కరుణాపయోధి
హా హేమవర్ణని భృంగిబంభర వేణి హా పద్మరాగ కుందాభరదన
హా సైకతశ్రోణి హా గుణకళ్యాణి హా రాజరత్నమ కీరవాణి

గీ. హా మరుని గరిడిలో గెల్చినపుడె నీదు
కుసుమబాణుని పొగరెల్లఁ గొల్లసేయు
నెపుడు గల్గును చానసీహితము మాన వ... 72

కల్కినీకులుక్కు గుబ్బలనీటు వలపోసి గజనిమ్మపండ్లపై కరుణదరిగె
సఖనీదుమోవిలోజవి నిరీక్షించిన పంచదారను కోపగించవలసె
దరుణి మించిమెత్తనైన్యతనుపరికించినపుడె పూచెండ్లపై హవ్వు మానె
గొమ్మ నీ ముద్దుపల్కులనాదుమది నెంచు చిలుక నెత్తను బాళిదలగదమ్మ

గీ. వెలఁదినిను జేరి మది గేరి వేడ్కమీఱి
గోరదొండజీరి మరుబారికోడుపదీరి
కడిమి నొకసారి చలబోరి గలయగోరి వ... 73

వనజాక్షి భువి రూపవతులెందునికి లేరో నవురుగా నొకవేళనవ్వకొనరా
యెదురుభాసంబుగుర్తెరిగి మన్నింపరో యెంచి యెంతట్పల్కరించుకొనరా
యతిశయోక్తులక్ష్మే మడుగరో వలపించినతిపాలుని యున్న జగములోన
శుకవాణి చెర్లాటలకు కలహింపరో కలహించిపిమ్మట గలసికొనరా

గీ. నింతనాపై లెబాళి నీయంతెకతిర
నెందుగానను జాణవయింది మొదలు
నతివదానిల్లు బంగారమా యెనింత వ... 74

చిగురాకుపయి మించు చెక్కిలిచమటంచు దొండగిపూమాల చేమడువబోదు
ననటులబిగి గాంచి పెనుదొండలని యెంచి యొనరుగా నేల పైయొరగబోదు
నునుముత్తెములగాంచి చను మొనలని యెంచి తెలియచాలక చేత మలువబో

దు, బటువువ్రాసినలోపత్రికమునుగాంచినీవంచు జేరిమనుగౌగలించఁబోదు

గీ. వెరవక నిమోదమలర నామీఁద జేరిమ
నింపగా రాద జాలియొక్కింతగాద
తరుణియిక మీఁద విరహసాగరమునీద వ... 75

అతివ నేనొక సరి యూనితే నీదువాతెరతేనె లేమైనదరిగిపోనె
పడతి నేనిసుమంత పట్టితె నీచనుబంతులంతటిలోన వాడిచెడునె
యలుక లేమిటి కంమపలుకరింపగగానె పలుకులో నమృతంబులొలికిపోనె
కదు పేరిమ నొకసారి గౌగిలింపఁగగానె కలికి నీతను వేమిక్రందిపోనె

గీ. చానసిసుమాన నాతోనచలముబూన
వలెంటేరామ వ... 76

కోపమేటికి ముద్దు గుల్కునే మొగమెత్తి చూడవే నను బాల సుగుణశీల
వలచివచ్చితినంచు వంచనేమిటికి నన్ను మన్నింపవే భామ మధురసీమ
చుల్కసేయక తేనెచిల్కబేరిమాగ నొక్కమాటాడవే యింతి మగనుదంతి
గిబ్బిగుబ్బలరొమ్ము గదియించి నాయెదనానవే యోచానహంసయాన

గీ. ఏలనోగోలచలము నీకేలసైప
జాలనీజాల మేలనన్ జాలతరుల
నేలదయనేలకున్న నీవేళతాళ వ... 77

చేడి నీ గిన్నుల జూడకయున్ననాడే ధాతకల్పముగాఁదలంతు
వనితనీ చెరగుమాసిన మూఁడునాళ్లు నేక్షణమొక్కయుగముగాజనుపుచుం
దు, మదిరాక్షి ప్రతిదినంబదికూడదను రేయి నిమిషమొక్కడుగాగ నిదురగాం
తు, పొలదిపుట్టిలుజూడ పోవుచో నఁను నూత్రముమును లెక్కగొనిమనువనిత

గీ. రమణిమునులోగ్గి పరహొంలను కొగ్గి (లంతు
మరిమరినితగ్గి సాగనుపయిమనసుయొగ్గి
వేడుకల మొగ్గియున్న నన్నింత సేయ వ... 78

కలపంబు నెమ్మెనలదయొద్దిక జేరి పనుతించి కప్పురవిడె మొసంగి
యలవిరి సంపెగపరువు సాంపుగజుట్టి కడు మోహమునబిగ్గ గాగలించి
పెదవితేనె నలిచ్చి మదన దాహముదీర్చి కెమ్మోవి వయిబయిగెంపు నుంచి
పావురగతిదే పలికి చెక్కిలిజేరి ముద్దిచ్చి లాలించి మోహరించి

గీ. గుబ్బచను మొనలెనవాని గురుతులుంచి
తరుణిచౌశీతిబంధ పద్ధతులెఱింగి
రతులదేలించు నీచమత్కృతిదలంప వ.. 79

ఏలనేయింతజాగేలనే తమినిల్పజాలనే కరుణవన్నేలుకొనవె
మానవేచలమెంత దానవే కెమ్మోవి నానవేగాగిటబూనివేక
నేరమా పలుకు బంగారమా నాచోటగూరిమా వది కారుమానవటవె
ఎంచవేరతులదేలించవేచాల మన్నించవేపవలు చాలించవెయిక

గీ. చెరకువింగిణి దొరబారితరముగాక
వెరచిమరులను తానయ్యె నేడుకొనిన
తెలియవైతివిమనసులోదిగులుదలప వ... 80

కలపికస్వరముకోకిలలారమీ రాకసుదతినెనుమ్మగి మెత్తిచూచుదాక
చలముసేయుగనేల చంద్రుడానీరాక హరిమధ్య సుంత మాటాడుదాక
మరిపెనుదేల తెమ్మెరలార మీరాక చంచలాక్షిని కౌగిలించుదాక
మదనాస గేను మంచిదిల్పేరనీ రావనబోడి నాతోడనెనయుదాక

గీ. నను మనుండెడితరి తెలియకను నేను
కాచుకొని యుంటినిటుల నీకరుణనమ్మి
దోసమొంచక నన్నింత మోసపుచ్చ వ... 81

అతిసనీచను మొనలంటనిచ్చిన గోటిశివలింగ పూజలు సేయుఫలము
చాననీకెమ్మోవి నాననిచ్చినచాలు సోమపానము సేయుచున్న ఫలము
చానీదుకటిని నాచెయిసోకి తేజాలు ననవిబ్రదక్షిణంబైన ఫలము
కలకంఠియొకసారి కలయనిచ్చినజాలు నతనుమంత్రముసిద్ధియగుఫలంబు

గీ. నెపుడులోజూపుజూచి తదేకనిష్ఠ
దనరిశృంగార దేవతవనితలంచి
మనసునీకయొనర్పు చోమరులుతాళ వ... 82

ధరణిపయి హేమకర్దమముతో నీమేను సేయుచో నదివల్చనాయెనను చు
తరణిబింబము దెచ్చి తరచిన యాకిందరాలిన సన్నపురజముబోసి
మెదిపినబిరుసాయెనది కూడదని రవఘునసార మన్నునంబుగలయనేసి
పదనుగావించి యాపరమేష్ఠి నిర్మించెగాబోలు ననితోచికలికిపేదు

గీ. తనువుగెంజాయ తళ్కువాసనలగిలి
లెంతని వచింతుచిన్నె నేనెపుడుగాంతు
నట్టినినుదల్చి మనసుమోహంబునిలుప వ... 83

మొసపంటగదిసికీరగనుచుకుక్కన నొక్కినొచ్చెనేము కుటంచుననూ
రకుండి, గిలకిలనవ్వ చెక్కులునొక్కి నాసామికందెరాయంచు కన్గవలని
చ్చు. బ్రొద్దాయెలెమ్మనిగద్దించిపల్కుచుగవిసి ప్రేమునవ్వచ్చికౌగలించు
సురతంబుననుజాల సొక్కితివిసివయిట చెంగెత్తినెమ్మోము చెమటలొత్తు

గీ. వరసిమాడంగ నీలోకకరుడనైన
.. కామసమర ప్రిదాయినైన
దానివగనెంచి మనసునెందాకనిల్ప వ... 84

నిదురలేపినగోప మొదవుననని మెల్లగావచ్చివెనుకపక్కలపరుండు
నలుకగా తనదాకదెలియగోరకయున్న నెరుగనట్టుగమీదగరమువైచు
దిరిగినేనపుడు వాతెరజురుక్కని నొక్కలేచి కెమ్మోవినిజాచునవ్వు
మరిచినిదురబోవు తరినిన్నిటు భంగపరతురాయనుచు నిష్ఠురతలాడు

గీ. యేమొ ప్రీతి నన్నమీకెరుకలేదొ
చేసినటువంటి పనులంచుజెలిమిగాంచు
దానివగదంచిప్రేమనెందాకనోర్వ వ... 85

* చల్లనిపన్నీరు జల్లించుకొన్నను నడుగదేమది విరహాగ్నియేమొ
మంచిచందనము బూయించుకొన్ననుగానితాళదేయీమోహతాపమే
మొ, కలకంఠపాడిపానకముచేసిద్రావిన నాగిదేవదన దాహంబదేమొ
విసులపీవనలతో విసరించుకొన్నను దీరదెముకుని వికారమేమొ

గీ. జాగుజేసిననికనోర్వజాల బాల
యేలననచారునేలుకోవే కృపాల
బాలికలకాల మేసిత్రివలఫుదాచ వ... 86

గంధంబువయిమంచిగంధపుపూతతోబొట్టువయికుంకుమబొట్టుతోడ
బూలవయిదురిమిన పూలతోగన్నని విడెముపైగపురంపు విడెముతోడ
కాటుకవయిమిన్కు గాటుతో కాల్లపసపువయి నలచినపసపుతోడ

... ...

గీ. నత్తవారింటి కరుదెంచునట్టివేళ
నెలతననుగాంచి చాలకన్నీరునించి
అపుడుతలవంచి పలికినహాసుడలఁప వ... 87

కన్నడకాంతశృంగారముపహించిబాగున్నదాయనిజూపునొక్కవేళ
పాండ్యదేశస్త్రీల పాతిగొజ్జంగి రేకుననునుబడసల్లునొక వేళ
నలకళింగాంగనవలె గొప్పకీలుగంటొనరించి వగచూపునొక్కవేళ
చెలగివిదర్భకాంతలరీతిపయి పైనునుగొప్పనవరించు నొక్కవేళ

గీ. రతిహుమూపిట్టనుతి చమత్కృతికదిట్ట
మగువనిక నెట్టలడతునీమానునివేట
నెలతదయబట్టుకున్న నేనెనరుబట్ట వ... 88

తీవయిన పెమకుమరాపరాంతులకుచ్చు మాఁడువాసాంపుతేజీలపాగ
దిట్టంపు మేలుల్పతీపిల్లచిగురు ఖాండవకవ్మయప్పల్ కడానిబొమ్మ
తరుణులమేటి నిద్రాహారాంతకారి బిత్తరుల మిన్నకటారి కురచదైన
గరిగలేతాకు తేగాపాదుపానాముపస్తాకు యొఎలేసివన్నెలాడి

గీ. జతనునేగూడి గోరమీసంబుదీటి
పంతములనాటిలెక్క నాభామతోటి
నెవయకుండిన...నెంతనివచింప వ... 89

కలగంటిని రేయికలహంసగామిని ప్రేముచేననుఁ జేరఁబిలిచినటుల
బలుకకుండినఁజెయి బట్టకనింతిమీ కలుకలేమంచు నన్నడిగినటుల
నంతటనోసుంతనను మతింపంగ నేయొద్దకు శయ్యకుఁదీసి...టుల

... ...

గీ. నిటులనామోవి మోవిని నానినకుమ
మెడనుగదియించి కూఁ మునిమీరినటుల
నయినస్వప్నమువేదు కెంతనుచు దలఁప వ... 90

లలననీకుచమర్దముల బలమ్ములగాని వలరాజు కెదిరించినిలువరాదు
తరుణియధరామృతంబుగ్రోలగగాని మదనదాహముచేసు మట్టుపడదు
వనితనీదయచూపులను దృష్టిచేగాని యంగజానలము చల్లారబోదు
కలికినీనవ్వు వెన్నెలలుగాయక కాని స్మరతాపమొకకొంత శాంతిగాదు

గీ. నెనరుమితిలేదు కంటికినిదురరాదు
యితరమతిబోదు యాహారమింపుగాదు
మెలతయికమీఁదు నిజమునా మేనునీదు వ... 91

వేదండయాన యీప్రొద్దండగైకొని నీదండకరుణ నన్నేలుకొనవె
కోపంబుమాన నీరూపంబునా స్మరతాపంబుదీరగాఁ జూపరాదె
వాదేలవిరహంబుచే దూలనడగింపరాదా లతాంగి రారాఘవేల
మోయిందుముఖినీవు నాయందుచలమునిట్లేయుందువనిదోఁచదాయగదవె
గీ. కఠినమాటలుచెవి గానికరుణమాని
మనసుమోడిని కొదువనీమాడ్కిఁబూని
యాత్మనేడేమొకాని యీయలపిగాదు వ... 92

గజనిమ్మపండ్లు నేఁజదుచేసెదగాని బటువుగుబ్బలు నుంతబట్టనీవె
వెలలేనిభూషణమ్ములు కానుకిత్తు నీచక్కఁగకెమ్మోవి నొక్కనీవె
పడతినే సికాఱుపాదుపు లందిత్తునక్కఁదిసి కౌగిట వేడ్కనదుముకోసవె
తరలాక్షినీనుపాదంబయిన బట్టదపదమయిన మరిసమర్పింపగదవె
గీ. స్నేహమాచోటనింతనిర్మోహమాట
తగవటే లేమ యీలాగుసుగుణధామ
తలచితే భామనీమీఁద దగనిప్రేమ వ... 93

స్త్రీలపయినతిబాళి జెందిన పురుషులకపకీర్తి దీనతయగడుదిగులు
పరువుతక్కువమోహ పదవికి దొలఁగుట నైష్ఠికహీనంబునప్పపాటు
చుట్టఁకక్కంబుల సుళ్లగించుటగాసి విబుధాళిగన్న భవిష్యహాని
మానంబు పదుటవమానంబునొందుట ధనముగోల్పోవుటతనువుచెడుట
గీ. వసుధలోపల నెటువంటి వారికైన
తగిన వలపిట్లుగారాదు తరుణిరేమ
కృపనుగాంచక మన్మథచపలమడఁవ వ... 94

వర్ణనమాలిక నీనుతింబుగానయ్యె ధ్యానంబునీపదధ్యానమయ్యె
లక్ష్యంబునీగుణ పక్షోదములునయ్యె యోగంబునీదు సంయోగమయ్యె
నుసమాధిమదనతంత్రసమాధిగానయ్యె జపమునీసద్గుణాచయమునయ్యె
బింబదృశ్యమనోష్ఠ బింబదృశ్యంబయ్యె స్మరణయే వేళ నీచరణమయ్యెఁ

గీ. తరుణికిరణాకరము జేసి తపము సర్చు
వారలకు వధుననిది గెల్వవలనుపడదు
యుజాఁడు విర్మించు మూఁడు నేమందు నెంచ వ... 95

వనిత నీ చెట్టబట్టిన వేళ యెట్టిదో సకలమనోవాంఛ సఫలమయ్యో
ననునీవునిను నేనుగను వేళ యెట్టిదో నంతకంతకు మోహ మగ్గమయ్యొ
మనమిద్దరము గూడుకొను వేళ యెట్టిదో నొకదాని పై చిత్త మొందదయ్యొ

... ...

గీ. నెటులనయిరింతు నిన్ను నేనెపుడు గాంతు
నేదియుపమింతు నీతమినెటు లడంతు
మగుడదయయుంచుమనని చాలమదిదలంతు వ... 96

నెమ్మనగిళ యుఘూర్ణిలగగౌనళికిఘుంటులతాబుకొల్కి పతాయురసంగ
రంగయిన తాపితారవిక చర్ప్బగరుచబిగిసిపక్కనగుట పికట్టిల్ల
రత్నభూషణములలంకరింపంగ యీవిరహాగ్ని వేసిమి వెల్లనురక
గమగమలాడు గంధము పూతలొక్కొక చోటఁ .. బయురవపేటు లెత్త

గీ. వచ్చినమనసిచ్చినను మెచ్చివలపు తెచ్చి
...గనుగుచ్చి కౌగలించి
కలయుటను జొచ్చినట్టి నీసునతదలఁప వ... 97

మగవారి వింతు లేవగ పెన్చరించుటలని సిగ్గుకోచనో వనజగంధి
పయికొన్న వేళ కోపము సేతుకోయని భయమైన లేదటే పల్లవోష్ఠి
పరివాయగన్న మోపమటం మ.సుంతయినమది కెగ్గు లేదటే మధురవాణి
ఎనుకసేయక మోపినెటు కొక్కనంచు తొందరజెందవేమి మోహసరసిజాక్షి

గీ. యవలబోపోవ తేపకునంట రాకు
మొదటికూటమె పపవేఁయ ముదితచాలు
నింకమీఁదట నీగుణమెల్ల తెలిసె వ... 98

భాస్కరవంశదీపక యోగిబృందహృత్కమల మార్తాండ మంగళమునీ
కు, సకలసురాసుర సంసేవ్యపాద సాగరశాయి సహజమంగళమునీకు
కుజనగర్వవిహాల నిజభక్తపరిపాల కరుణాలవాల మంగళమునీకు
పార్థివేంద్రలలామ ఫలదాయకాభీష్టకపిరాజమిత్ర మంగళమునీకు

గీ. ఘనసుగుణధామ ఘోరసంగ్రామభీమ
బుధజనస్తోమ సవ్యసంపూర్ణకామ
పతితపావనకృతి నామభవవిరామ
రామ శ్రీరామరామ లావణ్యసీమ ౬౧

లావణ్యశతకము.

సంపూర్ణము.

శ్రీ రస్తు.

నారాయణశతకము.

శా. శ్రీరామామణిపాణి పంకజ మృదు • శ్రీతజ్ఞపాదాబ్జ శృం
గారాకారశరీర చారుకరుణా • గంభీర సద్భక్తమం
దారాంభోరుహపత్రలోచన కళా • ధారోరుసంపత్సుధా
పారావారవిహార ! నాదురితముల్ • భంజింపు నారాయణా. 1

మ. కడకుం బాయక వేయినోళ్లుగల యా • కాకోదరాధీశుఁడుం
కడముట్ట న్వినుతింపలేక నిగుడన్ • గ్రాలంగ నొప్పారు మి
మ్మడర న్సన్నుతిసేయ నాదువశమే • యజ్ఞాని లోభాత్ముఁడన్
జడుఁడ న్నజ్ఞుఁడ నైకజిహ్వుఁడ జనస్తబ్ధుండ నారాయణా. 2

శా. నే నీదాసుఁడ నీవునాపతివి ని • న్నేకాని యొండెవ్వరిన్
ధ్యానింపం బ్రణుతింప నట్లగుటకు • న్నానేర్పుచందంబునన్
నీనామస్తుతు లాచరించునెడల • న్నేతప్పులుం గల్గినన్
వానిన్ లోఁ గొనుమయ్య తండ్రి ! విహిత • వ్యాపార నా... 3

మ. నెఱయ న్నిర్మలమైననీస్తుతి కథా • నీకంబు పద్యంబులో
నొరుగుల్ మిక్కిలి గల్గనేరియుఁగడున్ • యోగ్యంబె చర్చింపఁగా
కుఱుగుం బైనను వంకబోయినఁ గడుం • గుజ్జయినఁ బేడత్తినం
జెఱుకుంగోలకు తీపుఁగాక కలదే • చేదెందు నా... 4

మ. చదువుల్ పెక్కులు సంగ్రహించి పిదపం • జాలంగ సుజ్ఞానినై
మదిలోఁ బాయక నిన్ను నిల్పఁదగు నా • మర్మంబు వీక్షింపఁడే
మొదలం గాడిద చాఱుగంధవితతుల్ • మోవంగ శక్యంబె కా
కది సౌరభ్యపరీక్షఁ జూడ కుశలే • యవ్యక్త నా... 5

మ. లలిఁ గబ్బంబు కవాట మివ్వసుధ నె • ల్ల న్నిర్మించెబో నీకథా
వళి కర్పూరము నించిన న్నితరమా • స్వర్గార్థకామోదముల్

పిలుచం బూనినయక్కరాటము తుది • న్పైతేక రాటంబె పో
చలదిందీవరపత్రలోచన ఘన • శ్యామాంగ నా... 6

మ. మనమార న్నచలేంద్రజాధిపతికి • నస్త్రాగ్రమాణిక్యమై
మునికోపానలదగ్ధరాజతతికి • న్ముక్తిస్ఫురన్మార్గమై
యెనయ న్నాయకశాయికిం జననియై • యేపారుమిన్నేటికిం
జని మూలంబగునంఘ్రి నాదుమదిలోఁ • జర్చింతు నా... 7

శా. నీపుత్రుండు చరాచరప్రతతుల • న్నిర్మించి పెంపారఁగా
నీపుణ్యాంగన సర్వజీవతతుల • న్నిత్యంబు రక్షింపఁగా
నీపాదోదక మీజగత్త్రయముల • న్నిష్పాపులం జేయఁగా
నీపెంపేమని చెప్పవచ్చు సుగుణా • నిత్యాత్మ నా... 8

శా. బ్రహ్మాండావలిలోన సత్వగుణివై • బాహ్యంబునం దాదిమ
బ్రహ్మక్ష్యాంబరతత్త్వభోగములకు • న్సర్వాధినాథుండవై
బ్రహ్మేశామరవాయుభుక్పతులకు • న్భావింపరాకున్న నీ
మాహాత్మ్యాప్తుల నెన్న నాదువశమే • ఓదార్ప నా... 9

మ. ధరసింహాసనమై నభంబుగొడుగై • తద్దేవతల్ భృత్యులై
పరమామ్నాయములెల్ల వందిగణమై • బ్రహ్మాండ మాగారమై
సిరి భార్యామణియై విరించికొడుకై • శ్రీగంగ సత్పుత్రియై
వరున న్నీఘనరాజసంబు నిజమై • వర్ధిల్లు నా... 10

మ. మగమీనాకృతి వార్ధిఁ జొచ్చి యసుర • న్మర్దించి యవ్వేదముల్
వగ దండం దెచ్చి విరించి కిచ్చి యతని • న్మన్నించి యేపారఁగా
బగసాధించిన దివ్యమూర్తివని నే • భావింతు నెల్లప్పుడున్
ఖగరాజధ్వజ భక్తవత్సల జగ • త్కారుణ్య నా... 11

మ. అమరుల్ దానవనాయకుల్ కడఁకతో • నత్యంతసామర్థ్యులై
భ్రమరీదండము మందరాచలముగా • బాథోనిధిం ద్రచ్చఁగా
దవకించెన్ భువనత్రయంబును గిరుల్ • దంతావళుల్ మ్రగ్గ సం
గరకూర్మంబై ధరియించి మించిన జగ • త్కల్యాణ నా... 12

మ. ఘోరాకారవరాహమై భువనముల్ • భీతిల్లి కంపింప నా
ఘోరోత్తుంగ సిపోయి నీరనిధిలో • డాగున్న గర్వాంధునిన్

హేమాక్షాసురు వీకఁదాకి జయలక్ష్మిన్ • గారవింపంగ నా
భూమిం దక్షిణదంష్ట్రినెత్తిన నినుం • జూచెంతు నా... 13
శా. స్తంభంబందు నృసింహమై వెడలి యు • చ్చండాట్టహాసధ్వనుల్
దంభోళిం గదువంగ హేమకసిపు • న్దండాసురాధీశ్వరుం
శుంభద్గర్భము వ్రచ్చి వానిసుతునిన్ • శోభిల్ల మన్నించి యు
జ్జృంభారాతిని బ్రీతిఁదేల్చిన నినుం • దర్శింతు నా... 14
మ. మహియు న్నాకనముం బదద్వయపరీ • మాణంబుగాఁబెట్టి యా
గ్రహముప్పం బలిమస్తకంబాకపద • గ్రస్తంబుఁ గావించియున్
విహరించిందరి విరించి శంకరముఖా • విర్భూతదివ్యాకృతిన్
సహజంబై విలసిల్లు వామనల • సత్కల్యాణ నా... 15
మ. ధరణిన్ రక్తమహాహ్రదంబు లెలమిం • ద్రైలోక్యవిద్విష్టమై
పరగం బైతృకతర్పణంబు లొనర్చెఁ • బ్రఖ్యాతిగాఁ దీవ్రతన్
నిరువయ్యొక్కటిమారు క్షత్రియవరుల • న్హాపార నిర్జించి త
త్పరశుభ్రాజితరామనామ మొనర • న్భావింతు నా... 16
మ. వరుసం దాటకఁజంపి కౌశికు మఖం • బాస్వస్థ్యంబుగాఁజేసి శం
కరుచాపం బొగిఁద్రుంచి జానకిఁ దగం గళ్యాణమై తండ్రివం
పరుదారన్ వనభూమికేఁగి జగదాహ్లాదంబుగా రావణుం
ధరణిం గూల్చిన రామనామము కడున్ • ధన్యంబు నా... 17
మ. యదువంశంబునఁ గృష్ణుకగ్రజుఁడవై • యాభీల శౌర్యోన్నతిన్
మదవద్ధేనుక దానవ ద్వ్యసురుల • న్మర్దించి లీలారసా
స్పదకేళీరతి రేవతీవదన • కంజాతాంత భృంగంబవన్
విదితంబౌ బలరామమూర్తివని నిన్ • వీక్షింతు నా... 18
మ. పురము ల్మూఁడును మూఁడులోకములు సంప్రోద్యన్నిదారింపఁ ద
త్పురవాసి ప్రహితోన్నతుల్ చెడుటకై • బుద్ధుఁడవై బుద్ధితో
వమనం బదుగ్రా సేవఁజేయుటకునై • వారింబ్రబోధించి యు
న్నరమూర్తి గల్పిన మాయమోహమును జగత్పూజ్యంబు నా... 19
మ. కలిధర్మంబునఁ బాప నగకలితులై • గర్వాంధులై తుచ్ఛులై
ఖలశీలంబులుమాని హీనుగులం • గ్రావ్యాసు దుష్టాత్ములం

బలిగాఁ జేయఁదలంచి ధర్మమొలమిం • బాటించి నిల్పంగ నిం
పలరంగల్కృవతార మొందఁగల నిన్ • భావింతు నా... 20

మ. ఇరవొందన్ సచరాచరప్రితతుల • న్నన్నంగ శక్యంబె కా
కరయ స్వభ్రభవాండ భాఁడచయము • న్నారంగ మీకుక్షిలో
నరుదారన్నుదయింపఁ జెంప నడప • న్నన్నారికేళోద్భవాం
తరవాఃపూరము గొంద మొందదె ఫుడుం • దైత్యారి నా... 21

మ. దళదిందీవర నీలనీరద సముద్య•ద్భాసితాకార శ్రీ
లలనా కౌస్తుభచారువక్ష విబుధ • శ్లాఘోద్భవస్థాన కో
మలనాభీ చరణారవింద జనితా • మ్నాయాద్య గంగా! లస
జ్జలజాతాయత నేత్ర నిన్ను మదిలోఁ • జర్చింతు నా... 22

మ. జగదాధారక భక్తవత్సల కృపా • జన్మాలయాపాంగ! భూ
గగ నార్కేందుజలాత్మ పావక మరు•ద్గాత్ర! ప్రదీప ప్రయో
గిగణస్తుత్య మహాఘనాశన! లస•ద్గీర్వాణసంసేవితా!
త్రిగుణాకార! ముకుంద! నాదు మదిలో • దీపింపు నా... 23

శా. భూతవ్రాతము నంబుజాసనుఁడవై • పుట్టింతు విష్ణుండవై
ప్రీతిం బ్రోతు హరుండవై గుఱుతుని • ర్భేద్యుండవై త్రైగుణో
పేతంబై పరమాత్మవై సలుపు నీ • పెంపెవ్వరుం గాసర
జ్జాతోద్భూత సుజాత పూజిత పదా•బ్జ శ్రేష్ఠ నా... 24

మ. వరనాభీ ధవళాంబుజోదరమున • న్వాణీశుఁగల్పించి య
ప్పురుష శ్రేష్ఠుని ఫాలమందు శివునిం • బుట్టించి యావేటికిం
బరమోత్కంపముగా వియత్తలనదిం • బాదంబులంగన్న మీ
సరి యెవ్వారలు మీరుదక్కఁగ రమా•సాధ్వీశ నా... 25

మ. ప్రభ మీనాభి జనించినట్టి విలస•త్పద్మోరుపద్మంబునం
బ్రభవంబైన విరించి ఫాలజనిత • ప్రస్వేద సంభూతుఁడై
యభిదానంబును గోరి కాంచెను భవుండా • ర్యేశులూహింపఁగా
నభవాఖ్యుండవు నిన్నెఱుంగ వశమే • యబ్జాక్ష నా... 26

మ. ఘటగర్భాంతర గోళభాగమున నీ • బ్రహ్మాండ భాండంబు ప్రా
కట దివ్యాద్భుతలీలఁ దాల్పి జలతా • కల్పాంత మంభోధిపై

వటపత్త్రాగ్రముఁజెంది యొప్పిన మిమున్ • న్వర్ణింపఁగా శక్యమే
నిటలాక్షాంబురుహాసనాదికులకు • న్నిర్వాణ నా... 27

మ. సవిశేషోరు సువర్ణబిందుయుత స • చ్చక్రాంకిత లింగాకృతిన్
భవుచేనుద్ధవుచే పయోజభవుచే • పద్మారిచే భానుచే
దివిజేంద్రాది దిశాధినాయకులచే • దివ్యమ్మునీంద్రాళిచే
నవదివ్యార్చన లందుచుందువు రమా • నారీశ నా... 28

మ. సర్వంబున్ వసియించు నీతనువునన్ • సర్వంబునం దుండగన్
సర్వాత్మవసియించు దీవని మదిన్ • సార్థంబుగాఁ జూచి యా
గీర్వాణాదులు వాసుదేవుఁడనుచున్ • గీర్తింతురే ప్రొద్దు నా
శీర్వాదంబు భవన్మహామహిమల • శ్రీమన్నాథ నా... 29

మ. గగనాద్యంచిత పంచతత్త్వమయమై • కంజాత జాండావలిన్
సగుణబ్రహ్మమయాఖ్యతం దనరుచున్ • సంసారివై చిత్కళా
సగుణాంబై విలసిల్లు నీవు నిరతి • స్థూలంబు సూక్ష్మంబునై
నిగమోత్తంస దమాదిహంసవిగుణా • నిత్యాత్మ నా... 30

మ. ఎలరారం భవదీయ నామపఠనం • బేమర్త్యచిత్తంబులోఁ
బొలుపారం దగిలుండు నేనియఘముల్ • పొందంగ నెట్లోపెడున్
కలయం బావకు చేతఁబట్టు పడున • కాష్ఠంబుపైఁ గీటముల్
నిలువన్నేర్చునె భక్తపోషణ కృపా • నిత్యాత్మ నా... 31

మ. కలయం దిక్కులు నిండి చండతరమై • కప్పారు మేఘౌఘముల్
వెలయున్ ఘోరసమీరణ స్ఫురణచే • వేపాయు చందంబునన్
జలదఁభోళి మృగాగ్ని తస్కరరుజా • శత్రోరగ వారితముల్
దొలఁగున్నీదగు దివ్యమంత్రపఠనన్ • దోషఘ్న నా... 32

మ. కలుషాగాధ వినాశకారి యగుచుం • గైవల్యసంధాయియై
నలినోప్పారెడు మంత్రరాజమగు నీ • నామంబు ప్రేమంబుతో
నలరన్నవ్వని వాక్కునం బొరయదే • నన్నీచఘోరాత్ముయుర్
వెలయంభూరుహ కోటరంబది యసూ • వేదాత్మ నా... 33

మ. పరమంబై పరతత్త్వమైనకలసం • పత్సారమై భవ్యమై
సురసిద్ధోరగ యక్షపక్షిముని ర • క్షోవ్యాఘ్రమహాంతస్ఫుర

ద్వారసుజ్ఞాన కుటీరమై మఱిశరీ వ్యాప్తి • సారమై సిద్ధమై
పరిలేకెప్పుడు నీదునామ మమరున్ • సత్యంబు నా… 34

మ. అధికాఘౌఘతమో దివాకరమునై • యుద్రేకవద్రీ జిహ్వకున్
సుధయై వేదవినూత్న రత్నములకున్ • సూత్రాభిధానంబునై
బుధసందోహ మనోహరాంకురమునై • భూదేవతాకోటికిన్
విధులై మీబహునామరాజి వెలయున్ • వేదాత్మ నా… 35

మ. ఒనరన్ముక్తికిఁ బ్రోవపుణ్యములకుం • బుట్టిల్లు మోదంబునం
దనికిస్థానము యిష్టభోగములకున్న • తృప్తిరయొ ప్రోద్ధనున్
ఘనపాపంబుల వైరి మదిప్రపులకున్ • గాలావసానంబు మీ
విమలాంఘ్రిద్వయపద్మ సేవనగదా • విశ్వేశ నా 36

మ. భవరోగంబుల కెందు పాతకతమో • బాలార్క బింబంబుల
ర్మవిమలజ్వాల సుధాంశువాతు రతమా • రవాశ్రుపాథోధిమా
ర్తవిశ్వైకవల్య ధనావలో కనకళా • దివ్యాంజన శ్రేష్ఠమై
భువిలో మీదగునంత్రరాజ మమరున్ • భూతాత్మ నా… 37

మ. వనసన్ గర్మపిపీలికాకృత తనూ • వల్మీక నాళంబులోఁ
బరగంగా వసియించి యుండెడు మహా • పాపోరగశ్రేణికిం
బరమోచ్చాటనమై రహస్యమహిమన్ • బాటింపుచున్నుండు మీ
తిరుమంత్రంబగు మంత్రరాజ మమరుం • దివ్యాత్మ నా… 38

మ. హనుమన్నద్రిజ నాంజనేయుని గుహ • హనున్నయ్యంబరీషున్ ధ్రువుం
గరిఁబ్రహ్లాదు విభీషణాఖ్యుని బలిన్ • ఘంటాకర్ణు నారదున్
గిరమొప్పన్ శివదున్ బరాశరసుతున్ • గాంగేయునిన్ ద్రౌపదిన్
నరుసక్రూరుని బాయకుండును భవ • న్నామంబు నా… 39

మ. శ్రీకృష్ణుందిరమైన వక్షముసురజ్యోత్ • స్నోద్భవస్థానమా
భీకంజాతము చంద్రకాంతరసుధా • భివ్యక్తనేత్రంబులున్
లోకస్తుత్యమగున్న దీపనితయా • లోలాకృతియున్ గల్గుమన్
లోకారాధ్యుఁడవైన నిన్నుపుడు నా • లోజూతు నా… 40

మ. విందుల్ విందులటంచు గోపరమణుల్ • వేవిల్లలోఁ జన్నుగాం
డందెల్ మ్రోగఁగ ముద్దుమోములర • నిస్సారింగెతున సేయుచో

డెందంబుల్ దనివార రాగరసవీటీ•లీలలన్ దేల్చుమీ
మందస్మేరముఖేందుకోమలు మను • న్మన్నించు నా... 41
మ. వింటుల్వచ్చిరి మీయశోదకడకు • న్వేగంబెపొమ్మయ్యయో
నందానందన! చందనాంకురమ! కృష్ణా! • యింకఁబోనేమి మా
మందంజాతరసేయ బోదమిదెర • మ్మాత్రయుంచు మిమ్మెత్తుకో
చందంబబ్బిన నుబ్బుకుండుదురె ఘోష • స్త్రీలు నా... 42
మ. అన్నా కృష్ణమనేఁడు వేల్పులకు మీఁద • న్నార మీచట్లలో
వెన్నల్ ముట్టకుమన్న నాక్షణమునన్నీ • లాకృతి స్ఫూర్తివై
యున్నన్ దిక్కులు చూచుచున్ బెగడిసిన్నో • లిన్నతుల్ సేయుచున్
గన్నుల్ మూయ యశోదకున్ జికితవై • కన్పింతు నా... 43
మ. ఉల్లోలంబులుగాఁ గురుల్ నుదుటిపై • నుప్పొంగ మోమెత్తి ధ
మ్మిల్లంబల్లలనాఁడ రాగరసమి • శ్రింబుగానీవు వే
పల్లందాడుచు గోపగోనివహగోప • స్త్రీలయుల్లంబు మీ
పిల్లంగ్రోవిని బట్టిరాదిగుననీ • పెంపొప్పు నా... 44
మ. కనవొప్పన్ వసిమేసి ప్రొస్సగలుగం • గాంతారముం బాసి య
ప్పసియున్నీవును వచ్చుచో నెదురుగాఁ • బైకొన్న గోపాంగనా
రసనవ్వృత్తపయోధరద్వయ హారి • ద్రాలేపనామోదముల్
పసిఁగొంచున్ బసిగొంచువచ్చుటలు నే • భావింతు నా... 45
శా. చన్నుల్ మీఁదికి చౌకళింప నడుముం • జవ్వాడ కందర్పనం
పన్నాఖ్యంబు నటింపఁ జూడ్కి కబరీభా • రంబులూగాడఁగా
విన్నాణంబుల నొప్పు గోపికలు గో • బృందంబుతో వచ్చుమీ
వన్నెల్ కన్నుల మ్రుంచి గ్రోలుటలు నే • వర్ణింతు నా... 46
మ. పెరుగుల్ ద్రచ్చుచు నొక్కగోపిక మిముం • బ్రేమంబునం జూచి రా
గరసావేశతరిత్త పవ్వనిడియెం • గవ్వంబు నీవున్మనో
హరలీలం గనుఁగొంచు ధేనువనియ • య్యాబోతునం బట్టి తీ
వరవృత్తాంతము లేను పుణ్యకథగా • వర్ణింతు నా... 47
శా. కేలంగోలయుఁ గూటిచిక్కము నొగిం • గీలించి నెట్టంబుగాఁ
బీలీపింఛముఁ జుట్టి నెన్నడుమునం • బింఛావళిన్గట్టిక

ర్గాలంకారకదంబ గుచ్ఛమధుమ • త్తాళీస్వనం బొప్పనీ
వలగ్నాచిన భావమిట్టిదని నే • వర్ణింతు నా... 48

శా. కాళిందీతట భూమినాలకదుపుల్ • గాలూదిమేయన్ సము
త్తాలాలోల తమాలపాదపశిఖాం • తస్థుండవై వేణురం
ధ్రాళిన్ రాగరసంబు నిండ పిలువన్ • దాగంబు సంధించి గో
పాలవ్రాతము గిందుగోయిలలుగా • వర్ణింతు నా... 49

శా. రాణింజెన్నడునంచు నీసహచరుల్ • లాగ్రిగిల్లి పోలంగ మీ
వేణుక్వాణము వీనులన్ బడి మనో • వీథుల్ బయల్ ముట్టఁగా
ఘోణాగ్రంబులు మీఁదికెత్తుకొని లేఁ • గూలంబులల్లార్చి గో
శ్రేణుల్చిందులు ద్రొక్కి చూడుటలు నేఁ • జర్చింతు నా... 50

మ. పసులం గాపరి యేమెఱుంగు మధుర • ప్రాయోల్లసద్వృత్త వా
గ్విసరారావము మోపి దావెనరుగోరి • విం బెట్టినాఁడంచు నిన్
గినరుల్దోఁపఁగ నాడు గోపికల త • ద్గానంబులన్ మన్మథ
వ్యసనాసక్తలఁ జేయు చందములు నే • వర్ణింతు నా... 51

మ. జడిమెంతోఁ దడవయ్యెఁ జెయ్యియలసెన్ • శైలంబు మా చేతులం
దిడుమన్నజ్జెలునవ్వుతో వదలినన్ • హీనోక్తిగీ పెట్టినే
ద్కడుగోవుల్ బ్రియమందనిందుఁడడలం • గోవర్ధనాద్రీంద్రమున్
గొడుగై యుండఁగఁ గేలఁ బూనితిగదా • గోవింద నా... 52

మ. లలితాకుంచితవేణి యందడవిమొ • ల్లల్జాలు, ఫాలస్థలిన్
దిలకం బొప్పలరంగఁ గుండలరుచుల్ • దీపింపలేఁ జెక్కులన్
మొలకన్నవ్వుల చూపులోరగిల మే • న్మువ్వంకలవొప్పఁగా
నలిగై కొందువుగాదె నీవు మురళీ • నాట్యంబు నా... 53

మ. మాపాలం గడు గ్రొవ్వి గోపికలలోఁ • ముత్తిల్లి వర్తింతువే
మాపాలంబలె వచ్చి యుండుదువెన • న్మాపాలలో నుండు మీ
మాపాలైన సుఖాత్మ వీవె యనుచో • మన్నించి తా గొల్లలన్
మాపాలం గలవేల్పు వీవె యని కా • మన్నింతు నా... 54

మ. ఒకకాంతామణికొక్కఁడీవు మరియు • న్నొక్కర్తెకొక్కండవై
సకలస్త్రీలకు సంతసంబలర రా • సక్రీడతన్మధ్యక

ల్పకమూలంబున వేణునాదరస మొ • ప్పంగాఁ బదార్వేలగో
పికలం జెంది వినోద మొందుననెడనీ • పెంపొప్పు నా... 55

మ. లలితంబైన భవత్తనూవిలసనా • వణ్యాదివ్యామృతం
బలుఁగుల్వారఁ గటాక్షకుడ్యములుగా • బందంబగోపాంగనల్
తలపుల్వాకులుగట్టి కందళితమూర్త్న • స్త్రీలు వాటింతురా
నెలతల్తీవెలు చైత్రవిస్ఫురణమా • నీయొప్పు నా... 56

శా. లీలన్బ్రాతకి ప్రాణవాయువులు పా • లిండ్లందు వెళ్ళించిదు
శ్శీలుండై చను బండిదానవు వెసం • జిందైపడం దన్నియా
రోలన్మద్దులుగూల్చి ధేనుదనుజు • న్రోఁజంగవీల్గించిపే
కూలంగంఱునిగొట్టి గోపికలకో • ర్కుల్ దీర్తు నా... 57

మ. రసనాగ్రంబున నీదునామరుచియున్ర • మ్యంబుగాఁ జెప్పకున్
వనలారంగ భవత్కథాభిరతియున్ • హస్తాబ్జయుగ్మంబులన్
వెసనీపాదసుపూజితాది యుగమున్ • విజ్ఞానమధ్యాత్మకున్
వెసనింపొందనివాఁడు దాఁబశువుసూ • వేదాత్మ నా... 58

మ. వరదుగ్ధాబ్ధితరంగ డోలికలలో • వైకుంఠలోకంబులో
వరవాప్రాంత నయోధ్యలో మధురలో • వ్రేపల్లెలో ద్వారకా
పురిలోనాడెశుభాంగి నాదుమదిలో • భూరిప్రసన్నాననాం
బురుహంబొప్ప నటించుటొప్పును సితాం • భోజాక్ష నా... 59

మ. చల్లల్వేఁతాలకయూర నమ్ముకొను నాసం • గోపుచోఁ ద్రోవతో
పుల్లాసంబున వడ్డకట్టి మదనోద్యో • గానులాపంబులన్
చల్లన్జల్లనిచూపు జల్లుమని గోపస్త్రీల • పైఁజల్లుమీ
చల్లంబోరుతెరంగు జిత్తమున నే • జర్చింతు నా... 60

మ. కలయన్వేదములున్పురాణములు బ్ర • ఖ్యాతంబుగాఁ దెల్పినీ
వలనంభక్తివిహీనుఁడైన పిదపన్ • వ్యర్థప్రయత్నంబెపోఁ
గులకాంతామణి గొడ్డువోయినగతిం • గ్రొవ్వారు సస్యంబుదా
ఫలకాలంబున నీచపోవుపగిదిన్ • పద్మాక్ష నా... 61

మ. స్నానంబుల్ నదులందుఁజేయుట గజ • స్నానంబు చందంబగున్
మానంబొప్పఁ బఠించు వేదమటవీ • మధ్యంబులో నేడ్పగున్

నానాహోమములెల్ల బూడిదలలో ♦ నన్వేల్చునెయ్యైచను
న్నీనామోక్తియు నీపదాబ్జరతియు ♦ న్లేకున్న నా... 62

మ. అలనీటందగు రొంపిపైఁజిలికిన ♦ న్నానీటనేపాయు నా
కిలపాపంబుల దుర్భరత్వముమహా♦హేయంబునంబొందినం
బలువై జీవుని దొప్పఁదోగినవి యీ ♦ బాహ్యంబునంబాయునే
పొలియుంగాక భవత్సు పాదజలముం ♦ బ్రోక్షింప నా... 63

మ. తనచిత్తాబ్జము మీపదాబ్జములకున్ ♦ తాత్పర్య సద్భక్తితం
తున బంధించిన బంధనంబుకతనన్ దుష్పాపపుంజంబు లె
ల్లనుపీడ జ్జనితాలవాల మహిమో ♦ ల్లాసాఘ్రియైనట్టిదా
సున కింపొందును మోక్షవైభవము దా ♦ సుశ్లోక నా... 64

మ. తనువుంజీవుఁడు నేకమైనపిదపం ♦ ధర్మక్రియారంభుఁడై
యనయంబున్మది దన్నెఱుంగక తుది ♦ న్నామాయచే మగ్నుఁడై
తనుతత్వాది వియోగమైనపిదపం ♦ దానేర్చు నేనీదు ద
ర్శన మింపారఁగ భక్తవత్సల సితా ♦ సంకాశ నా... 65

మ. తనకున్ సాత్వికసంపదాస్పద మహో ♦ దాసోహభావంబునన్
ననయు బున్మది నైన దైవభజనం ♦ బారంగ దూరింపుచున్
జనితాహ్లాదముతోడ నీచరణముల్ ♦ సద్భక్తిపూజించి నిన్
గనుఁగొన్నంతనె కల్మషంబులడగుం ♦ గరమ్రఘ్న నా... 66

మ. పరికింపన్వలిభక్తి శేషజనకు ♦ న్సభ్యంబుగామీఁద మీ
చరణాంభోరుహ దర్శనంబుగలదే ♦ సద్భక్తి లేకున్న ని
ద్ధరలో చోరుఁడు తన్ను డాఁపక పర ♦ ద్రవ్యంబుపై నాసలం
బారయన్నేర్చునె దుర్లభంబునఁ గృపాం ♦ భోజాక్ష నా... 67

మ. పరమజ్ఞాన వివేకపూరితమహో ♦ భవ్యాంతరాళంబున
న్పరగన్నీనిజ నామమంత్రమొనర ♦ న్భక్తిన్ననుష్ఠింపుచుం
దురితాన్వేషణకాలభూతము వెనన్ ♦ దూలంగ వాకట్టివాఁ
డరుగు న్సవ్యపదంబు నొందుటకునై ♦ యవ్యక్త నా... 68

మ. సరిఘోరాంధక బోధకారణ విప ♦ త్సంసార మాలిన్యమున్
వరమానంద సుయోగనిర్మల లస ♦ ద్భస్మంబుపై నూఁది యా

నిరతజ్ఞానసుకాంతి దర్పణమున • న్నిస్సంగుఁడై తన్నుదా
నరయం గాంచినవాఁడు నిన్నుగనువాఁ • డబ్జాక్ష నా... 69

మ. పరుషాలాపములాడనోడి మదినీ • పాదార్చనారంభుఁడై
నిరసించేరికిఁ గీడు చేయక మది • న్నిర్ముక్తకర్ముండునై
పరమానందనిషేధముల్ సమముగా • భావించి వీక్షించునా
పరమజ్ఞాని భవత్కృపంబొరయు నో • పద్మాక్ష నా... 70

మ. ఒరుఁ దన్ను నెఱుంగు నయ్యెరుకయు • న్నొప్పార నేకాంతమం
దలయంబై పడు నన్యభామినుల నా • కాంక్షించు దూరత్వము
న్మరణావస్థను నీదునామములె స • న్మానంబునం దోఁచుటల్
ధరలోనన్నివి దుర్లభంబులు సుధా • ధామాక్ష నా... 71

మ. వెరవొప్పన్బహుశాస్త్రమర్మము లొగి • వీక్షించి వే తెల్సి మీ
వరనామామృత పూరమానుచుఁ దగన్ • వైరాగ్యభావంబున
న్నరిన శాంతముఁ గోరువారు పిదప • న్సంసారమాతుః పయో
ధరదుగ్ధంబులు గ్రోలనేరరు వెసం • దైత్యారి నా... 72

శా. వేదంబందు సునిశ్చయుండగు మహా • వేల్పెవ్వఁడోయంచు నా
వేదవ్యాసపరాశరుల్ వెదకుచు • న్వేఱొండు లేఁడంచు మీ
పాదాంభోజము లెల్లప్రొద్దు మదిలో • భావింతు రత్యున్నతిన్
శ్రీదేవీ పదనారవింద మధుపా • శ్రీరంగ నా 73

మ. సుతదారాప్తజనాది విత్తములపై • శూన్యాభిలాషుండునై
యతనోద్రేకయుతంబులై పొదలున • య్యైయింద్రియవ్రాతముల్
మృతిఁబొందించి దమంబున న్శమమున • న్మీరంగవర్తించు ని
ర్గతసంసారి భవత్కృపంబొరయు నో • కంజాక్ష నా ... 74

మ. ప్రమదం బారఁగ పుణ్యకాలగతుల • న్భక్తిన్ననుష్ఠింపుచు
న్నమరన్నన్నసువర్ణగోసలిల క • న్యాధారుణీగ్రామదా
నములామ్నాయ విధోక్తి భూసురులకు • న్ననాతుర్గుఁడై యిచ్చు వాఁ
డమరేంద్రాశ్రిత వైభవోన్నతుఁడగు • న్నామీఁద నా... 75

మ. ఇలనెవ్వారి మనంబులం దెఱుకి దా • నెంతెంతఁ గల్గుండునా
కొలఁదిం జెంది వెలుంగుచుండువు వెసన్ • గోవిందనీరూపులన్

యలరన్నంబుధితంబులై సరసిలో • నంభోరుహాంబుల్ దగ
న్నిలనొప్పారెడు చందమొందదెపుడు • న్నీలాంగ నా... 76

మ. మదిలో సంతతభక్తి శీఘ్రమువయి • నాత్మనాథమీపాదముల్
గదియం జేర్చినవానికే నొతయుఁడ • న్గానంచు నత్యున్నతిన్
పదిలుండై సమవర్తి భృత్యుచెవిలో • భారంబుగాఁ బల్కు మీ
పదపద్మార్చకు లెంతపుణ్యులో కృపా • పారీణ నా... 77

మ. కలమున్నం గొలఁ జేల యోములజుఁడుం • గోత్రిదాభిమానాభిలా
షలు నజ్ఞానము బాసి జ్ఞానము మది • న్సంధించి శుద్ధాత్ముఁడై
యలరారం బరసంబుసోఁకు నిమముఁన్ • హైమాకృతిస్తోమమై
కలయున్నాకృతి వాఁడు ముక్తి కరుగుం • గంజాక్ష నా... 78

మ. నిరతానంద వియోగులై నిరసులై • నిర్భాగ్యులై నీచులై
కరుణాహీనమనస్కులై కఠినులై • కష్టాత్ములై నష్టులై
పరువ్యాధినిబద్ధులై పతితులై • భగ్నాంగులై మ్రిగ్గువా
రరయ న్నిమ్మొగ్గి నాత్మయుం దిడనినా • రక్షాక్ష నా... 79

మ. ఘనభోగాస్పదులై గతౌఘమతులై • కారుణ్యులై పుణ్యులై
ఘనకీర్తిప్రియులై దయాభిరతులై • ధర్మాత్ములై నిత్యులై
మనుజాధీశ్వరులై మనోజభులై • మాన్యస్థులై స్వస్థులై
వనరన్నొప్పుడువారు నీపదతతుల్ • వర్ణింప నా... 80

మ. విదితామ్నాయ నికాయ భూతములలో • విజ్ఞానసంపత్కళా
స్పదయోగీంద్ర మనస్సరోజములలో • బ్రహ్మేంద్రదిక్పాలక
త్రిదశవ్రాత కిరీటరత్నములలో • దీపించుచున్నట్టి మీ
పదపద్మంబులు భావగేహమునసే • వర్ణింతు నా... 81

మ. వెలయన్ యౌవనకాలమందు మరుఁడున్ • వృద్ధాప్యవేళంబుల
న్బలురోగంబులు నంత్యమందు యముఁడుం • బాధింపఁబట్టైన యీ
పలుజన్మంబులు చాలదూరితి ననుం • బాలింపవే దేవ మీ
ఫలితానంద దయావలోకనము నా • పైఁజేర్చి నా... 82

మ. బలుకర్మాయత పాశబంధవితతి • న్బాహోపరిశ్రేణికిం
జలయంత్రాన్వితబంధయాతనగతి • న్సంసారకూపంబులో

కలరం బ్రిమ్మరపుచుండు నన్ను నకటా! • యార్తుండనై వేఁడెద
న్వాలయ న్నీకృపచేతఁ జేదుకొనవే • విశ్వేశ నా... 83

మ. మమహంకారవికారసంకుల మహా • మత్తాలిలో కంధకా
రముచే ముక్తికినేఁగుమార్గ మెఱుఁగ • నారిదింక నాలోనికి
న్విమలాపాంగదయాదివాకరు వెస • నీక్షింపఁగాఁ జేయు మీ
కమలానంద విహారవక్షు లలితా! • కంజాక్ష నా... 84

మ. పరిపంథిక్రియనెత్తి వెంటఁబడు సంసారాళికిం దూలి మీ
చరణాబ్జస్థితి పంజరంబు శరణంబంచుం జొచ్చితిం గావుమీ
బిరుదుండాడుము మీరలు నూడఁగ భవద్భృత్యుండు దుఃఖంబులం
బారయ నీకపకీర్తిగాదె శరదంభోజాక్ష నా... 85

మ. సతతాచారము సూనృతంబు కృపయు • న్సత్యంబును న్శీలము
న్నతి శాంతత్వము చిత్తశుద్ధికరము • న్సధ్యాత్మయు న్ధ్యానము
న్ధృతియుం ధర్మము సర్వజీవహితముం • దూరంబుఁగాకుండ స
మ్మతికిం జేరువ మీనిఁ గాంచ సుఖము • నామ్నాథ నా... 86

మ. భవనాశి న్గళతుంగభద్ర యమున • న్భాగీరథిం గృష్ణవే
త్రివతిస్నర్మద పెన్నబాహుదపయో • రాశిన్వియద్గంగయుం
దవగాహంబున నైన పుణ్యములొగి • న్నాకంగ నేఁ డిచ్చట
న్భవదంఘ్రి స్మరణంబునం గలుగునో • పద్మాక్ష నా... 87

మ. ధరగ్రామాధిపు నింటిదాసుఁ డొరు కెంతో ద్రోహముం జేసిన
వరగం జెల్లుట సూచితే భువన సంపాద్యుండవై నట్టి మీ
వరదాసావలి దాసదాసినయి దుర్వారాఘముల్ జేసితిన్
కరుణంజేకొని కావుమయ్య త్రిజగత్కల్యాణ నా... 88

మ. గణుతింపం బహుధర్మశాస్త్ర నిగమాంశముం జెప్పెడు న్నిన్నకా
రణబంధుండను నత్తెఱంగు కడుదూరంబయ్యె నేమైనినం
బ్రియాతుల్ జేసెదఁ గొంతయైన గణుతింపం బాటిలేకుండినన్
బుణమా నానుతిసేవ శ్రీపతివి నీకేలవ్వి? నా... 89

మ. కరినాథుండు బలగ్రహాణ దుఃఖాక్రాంతుఁడై యాశమీ
శరణంబన్న కృశానుభాను శశి తేజస్స్ఫూర్తియైనట్టి మీ·

శరచక్రంబున నక్రకంఠము వెసన్ ♦ ఖండించి మించెందయా
పరసద్భక్త భయానకప్రకర సంత్రాణకార నా... 90

మ. ఏభావంబున నిన్దలంచె గజయూథే ♦ ద్రుండు, ఆపన్నుఁడై
యేభావంబున ద్రౌపదీయెడ రమాధీ ♦ శాయనేన్వాయసం
బేభావంబున నీశరణ్యమనెనో యీ ♦ శాకృపాదృష్టిచే
నాభావంబున నీతలంపుఁ గలుగ ♦ న్నాకిమ్ము నా... 91

శా. నీలగ్రీవుఁడు చేతిపుఱ్ఱ విడిచె ♦ న్నీయింతిభిక్షంబునన్
నీలగ్రీవుఁడు యీశ్వరాఖ్యదనరె ♦ న్నీనామజప్యంబునన్
నీలగ్రీవుఁడు మించిత్రుంచెఁబురముల్ ♦ నీప్రాపుసేవించినన్
నీలగ్రీవముఖాబ్జ భాస్కరకృపా ♦ నిత్యాత్మ నా... 92

మ. నినువర్ణింపనివాఁడు మూఁగమదిలో ♦ నీసత్కథాలాపముల్
వినిమోదింపనివాఁడు చెవ్వుమరిగిన్ ♦ వేడన్మ్రోపీకినిన్
గనిపూజింపనివాఁడు నాశకరుఁడౌ ♦ కర్మక్రియారంభుఁడై
తనలోఁగాననివాఁడు నీచమతియౌ ♦ తత్త్వజ్ఞ నా... 93

మ. నినువర్ణింపని నీచబంధమతి దా ♦ నిర్మగ్నమూఢాత్ముఁడై
పెనుదైవంబులఁ గోరితామసమునం ♦ బ్రీతిన్సుశీలంబుగా
నవలం బౌరిన భూతియంమవెలయ ♦ న్నాజ్యాహుతుల్ పూనివ్రే
ల్చిన చందంబున వ్యర్థమై తనరుజూ ♦ చిద్రూప నా... 94

మ. నినువర్ణింపని జిహ్వదాఁబదటికా ? ♦ నీలాభ్రదేహాంగకా
నినునాలింపనిచెవ్వు దాఁబదటికా ? ♦ నీరేజపత్రేక్షణా ?
నినుబూజింపనికేలు దాఁబదటికా ? ♦ నిర్వాహకస్తోత్రలా ?
నినుఁజింతింపని యాత్మదాఁబదటికా ? ♦ నిర్వాణ నా... 95

శా. నీవేతల్లివి నీవెతండ్రివరయ ♦ న్నీవేజగన్నాథుఁడౌ
నీవేనిశ్చల బాంధవుండవరయ ♦ న్నీవేమునిస్తుత్యుఁడౌ
నీవే శంకరమూలమంత్రమయుఁడౌ ♦ నీవేజగత్కర్తవున్
నీవేదిక్కనువారలే కొఁడునిను ♦ న్నీవారు నా... 96

మ. అపరాధంబులు నిన్నునమ్మివినుమే ♦ నాజన్మపర్యంతమున్
విపరీతంబుగఁ జేసినాఁడనిఁక నీ ♦ వేదిక్కనాలోనికిన్

గపటంబింతయులేక దండధరుచుం • గట్టీక రక్షింపుమీ
కృపకుంబాత్రుఁడనయ్య ధర్మపురిల • క్ష్మీనాథ నా... 97

శా. చెల్లంజేసితి పాతకంబులుమదిన్ • శ్రీనాథమీనామముల్
పొల్లుల్ప్రోవనిసమ్మనాఁడనిఁక నా • పొంతన్గృపామూర్తివై
చెల్లంబోనను సమ్మెవీఁడనిదయం • జేపట్టి రక్షింపుమీ
తల్లిందండ్రియు నీవుగాకయొరులే • తర్కింప నా... 98

మ. నరసింహాచ్యుత వాసుదేవ వికస • న్నాళీకపత్రేక్షభూ
ధరగోవింద ముకుంద కేశవ జగ • త్త్రాతాహి తల్పాంబుజో
దరదామోదర తార్క్ష్యవాహన మహా • దైత్యారి వైకుంఠమం
దిర పీతాంబర భక్తవత్సల కృపం • దీపింపు నా... 99

మ. కడకంటంగడవేని సంపదలొఁగం • గావింపులక్ష్మీశ పా
ల్కడలిన్బన్నగశాయివై భువనముల్ • గల్పించుసత్పుత్రునిన్
బొడమంజేసిన నాభిపంకజ జగ • త్పుణ్యాత్మ భాగీరథీ
వడతింగన్న పదారవింద మిమునే • భావింతు నారాయణా. 100

ఇది శ్రీపరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర
కేసనమంత్రిపుత్ర సహజపాండిత్య
పోతనామాత్య ప్రణీతంబైన
నారాయణశతకము

సంపూర్ణము.

శ్రీరస్తు.

మహిజామనోహరశతకము.

శ్రీరమణీమనోహర య
శేషఋషీశ్వర దేవతాశ్రితా
పూరిత సారపద్మముల
కున్ ప్రణమిల్లి రచింతు నేఁడు సం
సారగభీరఘోరతరసాగర మేను తరించఁగోరి నీ
తారకనామ కావ్యము యథావిధిగా మహిజామనోహరా. 1

ఉ. రేమెలవంశసంభవుఁడ రేశిగ నార్వెలగోత్రజుండ నో
రామ సురారిభంజన సురార్చితవిగ్రహ రామదాసుఁడన్
కామమెలర్ప నొక్క శతకం బను గానుకగా నొనర్చి మీ
నామపదాబ్జముల్ గొలుతు వ్యాసనుతా మహిజామనోహరా. 2

ఉ. అప్పయసూరి సౌమ్యగుణి సంచితశీలిని వెంకమాంబనున్
ఒప్పుగఁ బెండ్లియాడి ధర నుత్తమచర్యలఁ గీర్తిఁ బొందె యా
కప్పురగంధికిన్ చతురగర్భజ రామయ నామధేయుఁడన్
దప్పకఁ జేతుమీభజన దాసుఁడనై మహిజామనోహరా. 3

ఉ. ధైర్యమును న్మహత్త్వమును ధార్మికము న్ధనధాన్యసంపదౌ
దార్యమహాతపస్విభయదాకృతి పండితకోటికి న్సదా
వార్యము సూరిసత్త్రిపత్రివాది భయంకరయార్యణంఘు రా
చార్యుల శిష్యుఁడ న్విమల చరిత్రధరా మ. 4

ఉ. బాధలుమాన్ప ధీరపతిపక్షభయంకరులైన రావు గం
గాధరరామరావు కరుణారసభావముఁబూని ప్రోవఁగా
మాధవ దుర్గను త్రిపురమందు నివాసముఁజేయుచుండు మో
రాధమనోహరా కలుషరాగహరా మ. 5

ఉ. శ్రీరమణీయ మీచరణసేవయు మా కనయంబొసంగుమీ
తారకనామమంత్రమును దాండనమాడఁగ నామజిహ్వపై
ధారణఁజేసి నాయఘము తర్లఁగఁజేయుము శేషశాయి మీ
బారికిఁజేరినాఁడసుమి పాపహరా మ. 6

ఉ. పావనరామమంత్రమును పాటిగఁబొందుట యెన్నఁడబ్బునో
భావమునందు మీచరణపద్మము లెప్పుడు నిల్చునెన్నఁడో
భూపర మీద యారసము పూర్ణముగా మరివచ్చునెప్పుడో
పావనుఁజేయ శక్తుఁడవు పాపహరా మ. 7

చ. పదములునమ్మినాఁడ నతిపామరుఁడంచుఁ దలంపకయ్య మీ
సదమలపాదపద్మములు సారెకుఁ గొల్చినవారిదోషముల్
పదపదమంచుఁ ద్రోతువట పాయక నామొఱయాలకించి నీ
వదనముఁ జూపవేమిటికి వాలిహరా మ. 8

ఉ. రమ్మిఁక జాలమేల నను రాపులుఁబెట్టకు దాసకామ ని
న్నమ్మితిరామ నీదుదయ నాపయి నించుకరాదేమి మీ
కమ్మతి దేహమింకనిజ మారడిఁబెట్టకు సూరికామ ని
న్నమ్మికచేతఁ గొల్చెదను నామదిలో మ. 9

ఉ. ఓరఘురామయంచుఁ బలుకోరికఁబిల్వఁగ నేలరావు రా
నేరము చాలఁగల్గినను నీరజనాభ సహింపఁగాఁదగున్
గూరిమిచేతనీవు నను ఘోరభవాంబుధిలోన వేసటల్
దూరముఁజేసి యేలుమిఁక దోషహరా మ. 10

ఉ. కాముకుఁడంచు నీవునను గాలభటాళికిఁ జేర్పకయ్య యో
తామరసాక్ష దీను నిటుఁ దాపమునొందఁగ నేచ నాయమా
కోమలదేహ నామనవిఁ గూరిమితో వినరాద నావయిన్
దామస మేలనీకు నిటు దాసునిఁగా మ. 11

చ. ఘనుఁడవటంచు నమ్మితి నఘాఘుఁడఁదోలుము రామదాసుని
న్ఘనతగఁ బ్రోవరావ ననుఁగంజదళాక్ష నిరాకరించుట
న్మనమున నెన్నఁడెంచకు రమాపతి యెట్లుఁదలంచినావొ యా
తనువును నమ్మలేనుర సదామదిలో మ. 12

ఉ. వాసిఁదొలంగి నీభటులు వ్యాధినిబొందినఁ గీర్తియేరిదో
రోసములేక దాసునెడ రూఢిగఁ బ్రోచెడివాఁడవంచు నే
దోసిలియొగ్గి సంస్తుతులు దోషహరా నినుఁ జేయుచుందు నీ
దాసులలోన నేనొకఁడ దాసుఁడనై మ. 13

చ. కరివరునేలినావు మునుఁ గొంతయొకింతయు లేక కాకమున్
శరణనివేఁడఁగానె దయశాలివియై కరుణించినావు నా
మొరవిని కావవేమి నిను మోదముతో స్తుతిసేయుచుందు నో
తరణికులేశ యీభవము ధన్యతకై మ. 14

ఉ. చూడఁగ నీపదద్వయముసొంపు నుతింపఁగ నెంతవాఁడ నే
వీఁడను నీదుభక్తియును వేమరపాటునునైన నామదిన్
వేఁడెద రామరామయని వేడుకతోడ భజింపుచుందు నీ
వాఁడను నన్నుఁబ్రోవు మిఁక వాలిహరా మ. 15

ఉ. వాదముజేసి దానవరివార జనంబులలోన నుండె ద
న్మాదననీవు యేవిధము మాయలుజేసిన నీదుభక్తిచే
వాదరిజేరకుండఁగను నొరనిదాసులు మెచ్చరో లెద
న్వాదమె మీకునాకు మరివాలిహరా మ. 16

చ. మరణమునొందువేళ నినుమాటికిపన్నగశాయి యంచునే
దిరముగఁబల్కఁజాల ననుదీనదయాపర యేమిచేతువో
యిరవుగనిప్పుడేమదిని యీశ్వరపూజిత నీదునామము
ల్వరచి తరింపఁగోరెద సదా మదిలో మ. 17

ఉ. జాలముసేయఁగాఁదగదు చాలురనాపయి సంతసేమిలరా
జాలియొకప్పుడైన ననుఁ జాలఁగనమ్మిన వాడటంచు నా
పాలిటఁబుట్టదాయె భవబంధములేగతిఁ బాపువాడవో
మాలితబాధ బెట్టకిక దోషహరా మ. 18

ఉ. దాసులవెంట పత్తురని దానవమారణ వైనతేయునిన్
వాసిగఁజూచి నీవతని వాహనమౌటకుకి గారణంబగున్
భాసురహస్తిగుణ్యములు పల్కియుండఁగ వైనతేయునిన్
వాసిగనెక్కుటేమిటికి వాలిహరా మ. 19

ఉ. నారదగానలోల తను నామముఁబీనుల నాటదాయెనో
తారకరామనామములు దాసులుపాడుచు చుట్టుకుందిరో
పారములేని పాతకని భారముఁగావిని యూరకుంటివో
నేరములేదు యుండినను నేఁగదే మ. 20

ఉ. విన్నపమాలకించు పరవీరభయంకర నీదునామముల్
సన్నుతిఁజేయుదాసులకు సాదరమొంతు మొసంగినావు నీ
కన్న మహాత్ముఁడున్ గలఁడె కానకపోయితి నిన్నినాళ్లు నా
కన్న దురాత్ముఁడున్ గలఁడె కంసహరా మ. 21

ఉ. చిత్తమునందు నీవయిని చింతయొకప్పుడు మాన లేదు నీ
చిత్తమునందు నన్మరచి చిక్కులుబెట్టఁగనేల రామ మీ
చిత్తమునింత బింకముగఁజేసితె దాసుఁడుమెట్లునోర్చు మీ
చిత్తము కెట్లుఁనో చివదో చిక్కదురా మ. 22

ఉ. ఎంతని వేడుకొందు నిను యేమని దూరుదు యేమి చేతురా
పంతము కెంత వాఁడ బలుపంతము జేయక మోర్వజాల నీ
వింత శిలాత్మకుండవని యెన్నడెఱుంగక పోయినాను నే
నింతటిలోనె తెలిసెని యోచకు మిా మ. 23

చ. కరివరునిన్ విభీషణుని గాకమునున్ గుహునిన్ గుచేలునిన్
మరియునుగుబ్జనున్ రవికుమారుని నాదిగఁగాచినావు గా
నరమరలేక నీవుఁటుఁ నన్నొకనిన్ దయఁజూడకుందువా
పరమ మునీంద్రయోగి జనపాపహరా మ. 24

ఉ. ఏమిర రామ నన్నిటుల నేచుట ధర్మముగాదు యోరరా
పామరుగాచుటే బిరుదుగాదన రామతలంచి చూచినన్
బామరుగాని వాని పాలనఁజేయుట గాదు కేశవా
నీమది నెంచి చూడు మిఁక నిక్కము రా మ. 25

ఉ. ఒక్కొకవేళ నిన్మదిని నో రఘువీర దలంపకుందు వే
రొక్కొకవేళ మీ సొగసు రూపము జూపుమటంచు వేడుదున్
మక్కువచేత వీనిని సమత్వము జేయుము నీమనంబులో
తక్కినకోరికేల పటు దైత్యహరా మ. 26

ఉ. నీదయ రాదు నాపయిని నే డెవరిన్ కరుణించ మంచు నో
యాదవవంశ పావనుఁడ యాదరమించుక పుట్టదాయె నీ
పాద సరోరుహంబులను భావములోపల వేడువారికిన్
నీదగు సన్నిధిచ్చితివి నే నెరుసా మ. 27

చ. సనకసనందనాది మునిసంఘము చాలు సటంచు నామొర
ల్దినమును వీనులన్వినియు దీక్షవహించియుఁ బ్రోవకుంటివో
ననుసటుకాక చాలగను నాపద కట్టదలంచినాడవో
మనమున కుంచుబెట్టనిక మాన్పగదే మ. 28

చ. పరులను వేడనంటి నినుఁ బ్రార్థనఁ జేయుచునుంటి నిత్యమున్
దరగని పాదసేవయును దాసునకిమ్మనుమంటి శ్రీహరీ
పరమపదంబొసంగుటకుఁ బాత్రుఁడనైతినొ లేఁగొ దెల్పవే
పరమదయాంతరంగ బహుపాపహరా, మ. 29

చ. పటుతరమైన మాయలను పన్నగభూషనుత ప్రతాప నే
నెటువలె నోర్చువాఁడ జగదీశ్వర నన్ను నుగావకున్న యా
చటులతరమ్ము నన్నుడుకు చిమ్ముచునుండెటి పాపవారధిన్
యెటుదరిజేరువాఁడ నిఁక నేలగదే మ. 30

ఉ. ప్రోచిననీవు నన్ను విడఁజూచిన నీకృపఁగోరి యుండితిన్
భూచరఖేచరాళికిని బోషకకర్తవు నీవె రామ నైఁ
జూచి కృపాకరుండవని నంతనమొంద భయంబుగోరితే
మోచనబుట్ట దిమ్ముటయొ గిసుతా మ. 31

చ. శరణని మిమ్ము వేఁడఁగను శత్రునితమ్ముఁడటంచు నీమదిన్
నిరసన బుట్టకుండగను నెమ్మదిగా దయనేలినావు నే
నిరతము నిన్నుఁగోరి కరుణించుమటంచు భజించివేఁడఁగా
కరగదు నీమనంబెటులు కంసహరా మ. 32

ఉ. భావజశత్రుమిత్ర భవబంధవిమోచన శస్త్రదీపికా
పావన నీలగాత్ర నవపద్మదళాయతనేత్ర శ్రీకరా
బావన మాలసూత్ర ఘనపంకజధామర మాకళత్ర నా
భావమునందు కల్మషము బాపగదే మ. 33

ఉ. రంగదరాతి క్షేమమణి రాజవిరాజితభూష గోపికా
సంగసముగ్రనేమ ననయంబున దాసజనాళిపోష ని
ర్భంగతరంగ సంఘములపావ భవాంబునిధి శోషకాముడు
స్సంగతిఁ బొందకుండగను జేయఁగదే మ. 34

ఉ. దానవసంహారాయ రణదర్పిత శూరవరాయ సేవకా
ధీనదయారసాయ జగదేక విరాట్పురుషాయ | శ్రీరమా
మానసపద్మభృంగ యతిభావిత మంగళవిగ్రహాయ సా
మో నమయంచు మ్రొక్కెదుదుఁ బ్రోవగదే మ. 35

ఉ. దీనజనాళిఁ బ్రోచుటకు దిక్కెవరింకను సామియీవిధిన్
దీనతఁ బెట్టనేల భవదీయకటాక్షము రాద, నావయిన్
కానిర నిన్ను నమ్మగను కష్టము బెట్టఁదలంచినావు గా
కానక చేసితి న్నఘము గావగదే మ. 36

ఉ. ఎన్నగరాని యాయముని హింసకులోఁబడకుండ మున్నెవో
పన్నగశాయికా యముని బల్మియుదప్పక మున్నెవో మహా
పన్నశరణ్య కాలభటబాధలు జెందక మున్నె రామ మీ
సన్నుత పాదపద్మములచాటున నుంచుము ప్రేమతోడ నా
విన్నప మాలకించు మతివేగముగా మ. 37

ఉ. రామయనేక రాక్షసవిరామ సదానుగుణాలలామ నీ
నామ సుధారసంబు మరి నాకు సుదృప్తిని బొందనియ్యవే
సామజరాజరక్షకుఁడ సంతతము న్భజియించి నమ్మితిన్
కామ వికారముల్లణఁచి కావగదే మ. 38

ఉ. చేసితి దుష్టకృత్యములు జీర్ణవయస్కుల జూచినవ్వితిన్
రోసితి సజ్జనుల్పయిని రోసము జేసితి రామరామ నేఁ
జేసిన నేరముల్దలఁచి చిక్కులు బెట్టకు దాసకామ నీ
దాసులలోన నేనొకఁడ దాసునిగా మ. 39

ఉ. పాపములన్ని నీవు మడఁబాపెడి సామివటంచు నమ్మితిన్
యాఁకుదఁ బాపవే పరమయార్తశరణ్య కృపాకరుండవై
జూపుము నీదురూపమిటు సూరిజనస్తుత నీవెదిక్క నే
ద్దీపిత శత్రుమూర్ధ్నచర దివ్యశరా మ. 40

చ. మనవిపరాకుగా వినకు భాసురతేజ మదీయదోష ము
ల్లునిమి నిరంతరంబుకృపతోఁ బరిపాలనఁజేయుమయ్య మీ
తనయుని మీఁదనింత దయదప్పిన వేరెని కేమనందు నీ
మనమున కిట్లు దోఁచినద మంచిదటే మ. 41

ఉ. నీసరి దైవముల్గలరె నిశ్చయమహాధర మానవాళిలో
నాసరిపాతకుల్గలరె నమ్మిన దైవము నీవెపాపము
లీవసము జెందకుండ నను వేంకటనాయకజేయుమయ్య యా
బాసను జేయకయ్య భవబంధహరా మ. 42

చ. అనిశమున్గనీవు బహుళాపద బొందినవాఁడ నేను నీ
మతిమును జాలిబుట్టదెటు మంచిది బంగరురంగశాయి నా
పతితముమాన్ప వేరొకరు భారకులెవ్వరు నీవుదప్పన
న్నితరులు లేరు గాదుటకు నేలగదే మ. 43

చ. దినముదినంబునందు యతిదీనుఁడనై ప్రతిమాలుచుండఁగాఁ
గనికరమింత లేదొ కఠినకంటివి నైననుఁజూడవైతి వే
ఘనఁగలదీర్ఘకోప మింకమాని ననున్ గృపఁజూడుమయ్య మీ
తనయుఁడగాన నేను ఘనదైత్యహరా మ. 44

చ. సలలితనీదునామ జపమంగ తెలుంగ గిరీశగాను స
ద్విలసిత పాదపద్మభవదింపుక రేణు మహత్త్వ భావమున్
దెలియ నహల్యగాను జగతీవర నీమృదుసత్యభాషలన్
దలఁపఁగ రావణానుజుని తమ్మునిగాను భవద్విలాసముల్
దెలిసిస్తుతింప నాతరమె దేవనుతా మ. 45

ఉ. నీదగు రాకగోరి ధరణీతలమందున స్వాతివానకున్
మోదముతోడ శుక్తివలె భూమిజనాయక నున్నవాఁడ నా
మీఁదను నీకు నింతచలమెందుకు నిన్నునునమ్మియుంటి రా
రా దరిఁజేర్చి యేలగదరా కృపచే మ. 46

ఉ. ఫుల్లసరోజనేత్ర ఘనపుణ్యచరిత్ర విభూతిరాజి తా
వల్లవ రాజపుత్ర శశివంశజ నష్టసమిత్ర గోపి కా
యుల్లసరోజమిత్ర ఘనయోగిజనస్తుతి పాత్ర రామ నా
యుల్లములోపల న్నిలుము యోగినుతా మ. 47

చ. దురితభరంబు దోలి మరి తుచ్ఛమతంబు వధింపఁజాలి ని
బ్బరపు సుబుద్ధి నేలి పటుసానుజదూతలఁ బారద్రోలి శ్రీ
ధరతవ పాదపద్మ సుఖధారలు గోలి భజించువాఁడె రా
తరగని పుణ్యశాలి ఘనదైత్యహరా మ. 48

ఉ. భావజకోటిరూప భవబంధవిదారణరూప పాండు రా
జీవయశఃకలాప పరచిత్తభయంకర చాప యో మహా
దేవనుతప్రతాప జగదేకవిరాజిత భూపరాగ దే
కాపగదే నను బ్రోవను కంసహరా మ. 49

చ. వలదు చలంబు నాయెడను వారిజనేత్ర దయాసముద్ర న
న్నలసటఁ బెట్టనీకు మరి నాయము గాదని యెంత వేఁడినన్
పలుకవు యింకనే నెవరిపాలికిఁ జేరుదునయ్య యయ్య నీ
తలఁపునఁ జాలిఁ బుట్టఁదేల దైత్యహరా మ. 50

ఉ. నీపదభక్తి సల్పను ననేకములైన దురంతకార్యముల్
పాపమనంబుచేత పరభామల కౌఁగిటఁ జిక్కఁ జేసితిన్
పాపుఁడటంచు నన్ను యెడఁబాయకు సామి తరింపఁజేయవే
తాపముఁ నొందఁజాల పటు దైత్యహరా మ. 51

ఉ. నీదరిఁ జేరినాఁడ బహునేరములెన్నక నాదరంబు చే
నాదుభయంబుదీర్చి శరణాగతచిహ్నను గొంటివయ్య రా
మా దయమేలరాదు పరమాప్తుఁడవంచును గోరియుండితే
ఖేదము బెట్టుచుండితివి క్రూరహరా మ. 52

ఉ. కోరినకోర్కెలిచ్చెదని కుంభినిలోపల యార్యులందఱున్
భూరిగఁ జెప్పుచుండఁగను బొందుగ వింటి నిజంబునైతె సం
సారభయంబు వాపి జారుతరంబగు మోక్షమార్గమున్
నేరములెన్నియున్న నిఁక నియ్యఁగదే మ. 53

ఉ. ఎన్నటికైన నిన్ను మదియందున సంతసపాటుతోడ నా
కన్నులనిండఁ జూచుటకుఁ గల్గునొ కల్గదొ దెల్పవయ్య యా
పన్నతఁ జెందెమనయ్య భవబంధముచేతను బ్రోవవయ్య రా
వన్న పరాకదేల వినుమా మొరనున్ మ. 54

చ. దురితపయోధిలో మునిఁగి దోఁగకమున్నె జరాదిరోగముల్
బిరఁబిరవచ్చి యీతనువు బింకమునొంచకమున్నె కుత్తుకన్
గురగురలాడుచున్ కఫముఁగూడకమున్నె భజించ దోషముల్
శరమునఁ గూల్పవయ్య పటుచక్రధరా మ. 55

ఉ. ధీరత నిన్ను వేడుటకుఁ దివ్యచరిత్ర ధ్రువుండఁగాను దై
త్యారిజనార్దనా పరమదైవమయంచు నుతింపసాగ న
క్రూమునిఁగాను పామరుఁడ కృష్ణ భవద్వినుతేనుఁజేయఁగా
నేరనుఁజాలమేల కరుణించఁగదే మ. 56

ఉ. చేసినదుష్కృతిన్ దునిమి చింతను బాపిటుఁగారవంబుచే
దాసజనాళిలోఁ గలపి ధన్యత నొందఁగఁజేయుమయ్య యో
భాసురచక్రధారి పరభాసురశౌర్యహత స్వరూప నా
దోసము కొట్టివేయుటకుఁ దోచదుగా మ. 57

చ. పరమకృపానిధే విమలపంకజనేత్ర హరే యటంచు ని
బ్బరమతులై నినున్ భజనపాయకఁ జేసినవారిపుణ్యముల్
తరమె వచింప శేషునకుఁ ధాతకునైనను నీదునామముల్
మరవనివాఁడె పుణ్యుఁడగు మాన్యుఁడునౌ మ. 58

ఉ. కానుక లివ్వఁజాల కతికంఠిగిరీశ ... లట్ల నీ
మానితపాదపద్మములు భావమునందు భజింపజాల నా
దీనతఁ బాపవేల జగతీధవచాలఁగ నమ్మియుండితిన్
దానవసంహరా దురిత దైత్యహరా మ. 59

ఉ. దండధరుండుఁ గొట్టు పటుదండనకేను భయంబుఁ జెంది నీ
యండనుఁ జేరియుంటి నభయంబు ఘనంబుగ నివ్వవేమి కో
దండకళాప్రవీణ భవదండనుఁ జేరినఁ దానకోటికిన్
దండిగ మోక్షమిచ్చితివి దైత్యహరా మ. 60

చ. మునునిను వేడువారిని నమోఘముగాఁ దయఁజూచినావు న
న్నును నటుఁజూడవేమి శరణో రఘురామ యటంచు వేడుచున్
దినములు దుర్భరంబుగను దీనదయాపర త్రోయుచుండు నీ
వినవున దేమి నామనవి వేదనుతా మ. 61

ఉ. తల్లిపితండ్రివంచు మరిదాత గురుండవటంచు యేను శ్రీ
సల్లలితంబులైన పదసారసముల్ మదినమ్మియుండితే
నల్లసి మేనువాఁడ కరుణారసమొందుకు బుట్టునయ్య నీ
యుల్లమునిండ కల్మషమె యోగినుతా మ. 62

చ. మిముపిటు వేడుచుండగను మ్రొల్లఁగఁ బ్రాణము లెప్పుడో పునో
కమలదళాక్ష వారిఁకకాలభటుల్ గొనిపోవుచుండఁగా
శమనుని కాజ్ఞసేయుము విశాలబలున్ దరి కావలుంచ వే
మమ యిసువంటకుండ భవబంధహరా మ. 63

ఉ. రమ్యవిహంగ వాహననిరంతరవైరము నీకు నాకు వీ
సమ్మును లేదు నుండినను జక్కగ రామ క్షమించి నన్ను మీ
సమ్ముఖమందునున్న మునిసంఘములో పల నుంచి వేయ దో
షమ్ము లడ్డంపవే దురితసారహరా మ. 64

ఉ. బాములునెత్తఁజాల ననుభావములోపల నుంచవేల నా
సామివి నీవుచక్కఁగను శాంతముచేతను రావదేల ని
ష్కామునిఁ జేయవేల భవసాగరనీచుల నీదఁజాల నీ
ధామమునందు దాచగదె దైత్యహరా మ. 65

ఉ. కోపమునాపయిన్ మదినిగూరిమిఁ బుట్టదుగావరావు నా
పాపముయే మొగాని యొకమారిటుఁ జూడకనుంటివేమి యో
తాపసబృంద యీరితసదాకరంబు సహించియుండి తే
నంపద లెట్లు బాతు మనుసందసుతా మ. 66

ఉ. ఎంతటివాఁడవయ్య నినుమెన్నటికిన్ నినునమ్మరాదు నీ
చెంతనుఁ జేరియుండితెను చిక్కులు బెట్టఁదలంచితౌర నే
నింతకు నేమిజేసితిని నీవుయెఱుంగని ఘోరకృత్యముల్
పంతముమూను నాపయిని పాపహరా మ. 67

చ. నినుమరినమ్మరాదనుచు నేరములెన్నుచు బల్కినాఁడ నీ
మనమున ముద్దువాక్యముగ భావనఁజేయుము రోషగించకే
ననుఁగృపఁజూడు దాసుఁడ ననాదరణీయుడనైతి బ్రోవరా
తనువుననీకేల నిత్యమిది దైత్యహరా మ. 68

ఉ. పొందరి కాంతులన్విడిచి పూజలొనర్చిన వారిదోషముల్
కొండలవంటివైనఁ దరఁగూలి హరించకయున్న నిత్యమా
ఖండలసంపదల్ భువిని గల్గకయుండునె ముక్తికాంత కై
దండను నివ్వకున్నె తుది దైత్యహరా మ. 69

చ. దశరథరాజగర్భమున ధామశియుంమునఁ బుట్టి యేపునన్
మశకములట్లు దానవుల మారణఁజేసి సురాళికిన్ సదా
కుశలము నొందఁజేసి జనకోటికి సంతసమిచ్చినట్లుగా
దశదిశలెల్ల నేలితివి దైత్యహరా మ. 70

ఉ. ఏటికి రామ యీవరుస హింసను బెట్టెదు వోర్వఁజాల నీ
పాటికినైన నన్నుఁ దమపాలికిఁ బిల్వుము రంగశాయి నా
కాటలఁబ్రోచినట్లు ననుఁగావఁగరాద చలంబదేలరా
తాటకసంహరా దురితదైత్యహరా మ. 71

ఉ. శ్రీయుతమోములో పరమసేవకసాధుజనాళితో లస
చ్ఛాయలనీను హార సముదాయముతో నతిశాంతమూర్తివై
రా యభయంబులియ్యఁగదవే యపరాధినిఁగావవే జగ
ద్గేయ గుణాలవాల ఘనకీర్తిధరా మ. 72

చ. పరభయచక్రధారి భవబంధవిమోచనకారి యేలరా
కరగదు నీమనంబు కనకాంబరధారి యిఁకేమిజేతు యే
తెరగున నాపదల్ గడుతు దీనతఁబెట్టుట మంచియేకదా
వరమునియోగివంద్య బహువ్యాధిహరా మ. 73

ఉ. స్నేహితుఁడైన యావరకుచేలునకున్ ధనసంపదల్ బహూ
త్సాహముతో నొసంగి మరి దాసునిఁగాఁ గృపఁజూచినావు వై
దేహివిభుండ యాకరణి దివ్యముగాఁ గరుణించకున్న యో
శ్రీహరి యెందుఁబోదునిఁక నింతిలుచున్ మ. 74

చ. కరుణయొకింత రాదొ ననుఁ గాచుటకున్ మరివేళగాదొ నా
మొరవిన నీకు నాదరముఁబుట్టకయున్నదొ యిట్లుగాక నన్
గరుణనుఁజూడకుండుటకుఁ గారణమేమి దయాసముద్ర నీ
దరిసెన మెప్పునెన్నగును దైత్యహరా మ. 75

ఉ. ఘోరములైన పాపములఁ గూల్పఁగఁజాలిన మేటివయ్య సం
సారులకెల్ల నీవు సిరి సంపదలిచ్చెటివాఁడవయ్య నిన్
భూరిగఁగొల్చు భక్తులకు మోక్షమునిచ్చెటివాఁడవయ్య న
న్నేరుగఁ జేసితేమనుము వేదనుతా మ. 76

చ. పలుకవదేల యో పతితపావన రామ యటంచుఁ బిల్వఁగా
నలిగినయట్లు నుంటివిఁక నాదరమెప్పుడుఁ బుట్టునయ్య నీ
తలఁపున శంకమాని భవదంఘ్రులఁ జూపుము నమ్మియుంటి స
త్ఫలమునుఁ బొందఁజేయగదె పాపహరా మ. 77

ఉ. ఇప్పుడు బ్రోవకున్న మరియెప్పుడు బ్రోతువు రంగశాయి మా
యప్పవునీవు చాలఁగను యాదరముంచి ఘనంబులైన నా
తప్పులు గావుమీ మొనను దైన్యముఁ బెట్టఁగ రాదు దీనుఁడన్
దప్పకఁ జేతు మీ భజన దాసుఁడనై మ. 78

ఉ. బంటను దాసపోషబిరుదాంకిత రామ పురారిమిత్ర నా
జంటను బాయకుండగను చక్కఁగ రమ్ము వేడుకొంటి నీ
వింటివొ లేదొ నాదుమొర వీనులసోక పరాకదేల నా
దంటకు రావదేల ఘనదైత్యహరా మ. 79

ఉ. ఎంతనివేడుకొందు జగతీశ్వర నాపయిఁ బ్రేమలేకఁ గా
సింతయునైన లేక మరిచిక్కులఁ బెట్టఁగ రాదు నామొరా
లింతువటంచు నమ్మితి నిలింపులగుంపుల నేలు నేటి క
త్యంతము భారమా నను దయామతిఁ బ్రోచుటఁ గాన రామమున్
దంతినిఁ గావ వేకృపను దైత్యహరా మ. 80

ఉ. పాపపుబుద్ధిచేత బహు పాపములార్జనఁ జేయుచున్ దురా
లాపములాడుచుండెనని రాఘవ రామ తలంపకయ్య నీ
దాపునఁ జేరియుంటి నను దాసునిగాఁ గృపఁ జూచి నేరముల్
కోపములేకఁ బాపఁగదె కూరిమితో మ. 81

చ. కరివరదా రమారమణ కారుణికోత్తమ భక్తపాల నీ
మరుగునఁ జొచ్చియుంటి నను బంటుగ నెలవు శాశ్వతంబుగా
పరమపదంబునందు యతిభాతిగ నన్ను నొసంగఁ గోరితిన్
సరగున నీవె యీవరము శాంతముచే మ. 82

ఉ. ఏమిర రామచంద్ర నను నేలినవాఁడ నటంచు వేడితే
కామితదాసుకోరికెను గైకొనకుంటివి యించుకైన నే
నేమియుఁ జేయువాఁడ నిను నిష్ఠుర వాక్యములాడఁజాల రా
మా మనసందు వాదమిఁక మానవుగా మ. 83

ఉ. శ్రీవర మీపదాబ్జములు సేవ యొనర్చుచు నమ్మియుంటి నా
భావములోన యో పరమపావననామ పురారిమిత్ర న
న్నావఁగ రాక యుండి చిరకాలముఁ జిక్కులఁ బెట్టుచుండితే
నావశమౌనె యోర్చుటకు నాయమకే మ. 84

చ. చిలుకను నొక్కవారసతి చేరికఁ బెంచియు దాని మాటికిన్
బిలిచిన రామరామయని భేదము సేయక నీవు నంతనా
లలనకు మోక్షమిచ్చిన పురాణకథల్ నిజమైతె రామ నేఁ
డలఁచఁగ రావదేమి ఘనదైత్యహరా మ. 85

ఉ. నాయముగాదు యింతకఠినమ్ము వహించుట రంగశాయి నేఁ
బాయని మోహజాలములు బంధముచేతనుఁ జిక్కి బిల్చితే
నోయని బల్కరావ శరణొందిన దాసులఁగావ మేరగా
దా యదువంశపావన రథాంగధరా మ. 86

ఉ. పాఁతకిఁ గాచుటే పతితపావనరామ ధరిత్రిలోన వి
ఖ్యాతిఁ బొందు సామికని గానకఁ జేసిన దోషసంఘముల్
యాతన బెట్టకుండఁగ దయారసమున్ మదినుంచి బ్రోవవే
పూతకిసంహరా దురితపుంజహరా మ. 87

ఉ. మానవకోటిలో దురితమానవుఁడంచుఁ దలంచి నీమదిన్
హీనతఁ జేయుచుంటివి యింతియెగాని దయాపరుండవై
బూనిన దోషముల్ దునిమి మోదమునియ్యవు యింతపంతమా
దీనుఁడ నీదు నామమును దేల్చఁగదే మ. 88

ఉ. నాసరిమైనపాతకుల సార్తులనెందఱిఁ గాచితో జగ
ద్వ్యాపిని గాను మిమ్ముఁగను దాసవసూతి తలంచినంతనే
భాసురరూపుతో వెడలి భక్తునిఁ గాచియు నేడునన్ను నా
యాసముఁ బెట్టుటేల దురితాళిహరా మ. 89

ఉ. నేనొనరించుపాపము లనేకము గుంపులుగూడియుండె రా
మానుజ వానినెవ్వరును బాపెడివా రెటు లేరుగాన రా
నే నఘసంఘముల్ దునుమ వేల్పువు నీవె పరాకదేల లే
నే ననుఁగావరమ్ము యతివేగముగా మ. 90

ఉ. మేలుగ దాసకోటికి సమేరుఫలంబులు నివ్వఁజాలి నా
పాలికిరాక నీవు పరిపాలనసేయక రామనామ మే
మూలను దాచుకోఁగలవు ముక్తిప్రదాయక నాకుఁ దెల్పవే
చాలగఁజిక్కులన్నిడకఁ జక్రిధరా మ. 91

ఉ. ఏనిఁకయెంతవేఁడినను యేమనవైతివి రామచంద్ర యీ
దీనతఁ బాపి చక్కఁగను దిక్కయి ప్రేమనుగావకుండినన్
దీనులఁగావ నీవె మఱిదిక్కనుమాట లబద్ధమౌనుగా
గాన చలంబుమాని ననుఁ గావఁగదే మ. 92

ఉ. రామయనేకనామ బహురాక్షసగర్వవిరామ యోపరం
ధామ గుణాభిరామనృప తాంకసోమపినీల నీరద
శ్యామశమాభిరామ భవసాగరమగ్నత నొందకుండఁగా
క్షేమముగాను నన్ను దరిఁజేర్చఁగదే మ. 93

చ. జలచరరూపమై వడిగసాగరమున్ జొరఁబారినుగ్రతన్
దలములుచేత యాగమతస్కరవీరునిఁ జీరివైచి రం
జిల్లుచును నాల్గువేదములుఁ జేకొని చిక్కులు వాపిధాతకున్
దెలిపియొసంగితీవెకద దేవనుతా మ. 94

చ. ఘనముగ మందరాచలముకవ్వముగా ఫణిరాజు రజ్జుగా
నొనరించి దేవ దైత్యులు పయోనిధిఁ బూని మథింపుచున్నచో
చనియదు గంటకూర్మమయి శైలముదాల్చిన వాఁడవీవె శ్రీ
కనకవిశాలచేలధర కంసహరా మ. 95

చ. ధరఁగని చాపఁజుట్టినవిధంబునఁ జుట్టియుఁగొంచుఁబోయి సా
గరమున డాగియున్న కనకాక్షునిఁదుంచి వరాహమూర్తివై
ధరణినితొల్లిచందముగ దక్షిణకొమ్మున నెత్తి గ్రక్కునన్
పరివిగఁజేసితీవెగద వేదనుతా మ. 96

చ. కనుఁగొన దేవబృందముల కద్భుతమైన నృసింహమూర్తిచే
దనుజుల ప్రాణముల్బెదర స్తంభమునం దుదయించి వక్షమే
పునవిదళించి హేమకశిపు న్విదళించివడిన్ సురారి నం
దనుగృపఁ జూచితీవెగద దైత్యహరా మ. 97

ఉ. పదయుగళంబు భూగగనభాగము నందిడి శౌర్యధైర్య సం
పదుఁడగు నబ్బలీంద్రు నొకపాదముచే తలఁక్రుంగఁదొక్కి పెం
పొదవఁ ద్రిలోకముల్ నముచిసూదనుకిచ్చ్య వటుండవైన రో
షదమల్లమూర్తి వీవెగద చక్రధరా మ. 98

చ. ధరఁగల క్షత్రజాలములఁ దారుణ వీరపరాక్రమంబుచే
యిరువదియొక్కమారు పృథివీస్థలిఁ గూల్చియు వారిరక్తముల్
త్వరితముగాను పైతృలకు తర్పణమిడియు భూసురాళికిన్
ధరను నొసంగితీవెగద దైత్యహరా మ. 99

ఉ. ఆలమునందు తాటకినియంతము నొందఁగ నేసి యాగమున్
పాలనఁజేసి గౌతమునిపత్నికి శాపముమాన్పి రామసీ
తాలలనన్వరించి యతిదర్పితు రావణకుంభకర్ణము
ఖ్యాళి వధించితీవెగద ఖ్యాతిగనో మ. 100

ఉ. నందునియింట కృష్ణహలినామములొప్పుచు వృద్ధిఁబొంది గో
బృందముఁగాచుచుండి వృషభాసురుఁడాదిగ క్రూరదైత్యులన్
మందునిభ్రాతృవీరక సమందముఁగా వసియింపఁజేసి గో
విందుఁడవైతి వీవెగద వేధనుతా మ. 101

చ. ఇలఁగలమానవాళి కినచింత్యవిరాట్పురుష స్వరూపముల్
సులభముగాను నెల్లపుడుఁ జూపఁదలంచి దయాలవాల శ్రీ
లలితపు బుద్ధమూర్తివయి లక్షణధామ సుభద్రఁగూడి భూ
నిలయుఁడవైన స్వామి కరుణించఁగదే మ. 102

చ. కలియుగమందు సంకరనికాయజనంబులఁజూచి పాపసం
కులమెడలించ రౌద్రముగ ఘోటకమెక్కి కరాసిఁబూని దు
ష్టులఁబరిమార్చి వేగమున తొల్లియుగంబులధర్మపద్ధతిన్
నిలిపినకల్కి వీవెగద నేరుపుగా మ. 103

ఉ. ఏలినవాఁడ నీవయినిమేను బొనర్చిన వృత్తజాలముల్
మాలికఁగానుఁగైకొని యబద్ధములున్న క్షమింపవయ్య గో
పాలకృపాలవాల భవబంధవిమోచన నిన్నునెవ్వఁడున్
చాలభజింపుమందు పటుచక్రధరా మహిజా మనోహరా. 104

సంపూర్ణము.

శ్రీరస్తు.

నమశ్శివాయ శతకము

గీతపద్యములు.

శ్రీమదఖిలజగజ్జాల జీవనాయ
భక్తజన హృదయాంభోజ భాస్కరాయ
నిన్ను సతతంబు మదిలోన నిల్పితయ్య
మథితగజదనుజాయ నమశ్శివాయ. 1

గురువు లేకయుండెట్లు పరమసుఖము, గాంచునెట్లన్న నదినీదఁగాఁదలంచు
వానికిఁ బ్లవంబులేకున్న వశమె చెపుమ, మథితగజదనుజాయ నమ
శ్శివాయ. 2

జనములెల్లను భవపద స్మరణమాని, యితర వేల్పులఁ గొల్చెద రెట్ల
టన్న, క్షీరమొల్లక కలుఁద్రావఁ గోరినట్లు, మథితగజ. 3

చంచలాత్మున కుపదేశసరణిఁ దెల్ప, వినయశీలుఁడుగా డదెట్లనిన శు
నక, వాలమును దీర్చికట్టిన వంకవిడునె, మ. 4

ఎంతదృఢమతినైన బోనింకుముఖులు, కరుగదీసి గులాముగాఁ బరపు
టరుదె, మరులుగొల్పదె విప్రుని మధురవాణి, మ. 5

దుష్టులకుబలమిచ్చిన శిష్టమతుల, నష్టమే గోచుచందము భ్రష్టమతిని
పులుఁబెంచిన గోవుల పొలచకున్నె, మ. 6

చనవుగలిగిన నవరససరణి లేని, పలుకులింపౌనె రతుల దంపతులు బె
నఁగు, లేల తనయులగుమి చెవిటిట్టగాదె, మ. 7

బలిమిగలిగినవానితోఁ బగ ఘటించి, చేతఁగానియుం డెట్లుఁ జెడక పో
వు, నిన్నుఁ జేకొనిన మదనుఁ డేనేర్పుగాంచె, మ. 8

వచన మిచ్చితొలంగినవాని ఘనము, హీనమనఁదగు బోగముదాన ప
గట, నొకనిరమ్మని రేలు వేఱొకనిఁ గూడు, మ. 9

చనవొసంగిన జవరాలు చంక కెక్కు, మిగుల శిరమెక్కియాడు సా
మీరి జనక, నీకుఁ బ్రీత్యకు మిబ్భంగి సేవచింప, మ. 10

ఎంతపాపాత్ముఁడైన యాపంతమిను మ్రొగ్గ దలఁచినంతనె విమలుఁడౌ ధరణి
కతక, రేఁగువంటిన నీరంబు రీతిగాదె, మ 11

ధార్మికుఁడుగాక కూర్చినధనము పరుల, పాలుగాకున్న మాక్షికపంక్తి
గూర్చు, తేనె పరభోజనంబు గాదే దలంప, మ. 12

జ్ఞానహీనుండు మరి పుణ్యనరులలోనఁ, గుఱ్ఱంకులాడిన నేమి బలఱ్రంకు
లాడి, విభుఁడను రతంబుచేత పవిత్రిపానె, మ. 13

చపలచిత్తుఁడు దక్కవిజ్ఞాని చెలుల, వలపులకు మోసపోవునె ప్రవరవి
ప్రుఁ, డవ్వరూధికి లోఁబడెనా తలంప, మ. 14

తననుదా మెచ్చుకున్న సార్థకత్వ మేమి, గలుగునరునకు తమిమీని కాం
తబలిమి, స్వకుచమర్దన మొనరింప సౌఖ్యమగునె, మ. 15

ఐహికాంతరసామగ్రి నాశ్రయించి, ధన్యుఁడనటంచుఁ దల్చు నిద్రాత్రి
జడుఁడు, బుద్ధనమ్మక నీతకు బద్ధయట్లు, మ. 16

కానికార్యం బదెంతటి వానికైన, కాదు నీకొడు కెంతటి ఘనుఁడు కాడె
యేల సేయవు వెనకయ్య కింటితనము, మ. 17

వసుధ నాపన్నులకుఁ గూర్చు వాంఛితంబు, సార్థకంబగువాఁడు సస్య
ములపైన, గురియు వ నలఫలము చేకూరునట్లుల, మ. 18

స్త్రీలమాటలు వినిన నశ్రేయ మొదవు, నెట్టులన రాజరాజనరేంద్రుఁ
డాలు, పలుకులకు ముద్దువట్టి సేవగిదిఁ జేసె, మ. 19

దుష్టజనసంగతంబున శిష్టుఁ డైన, నపయశంబిచ్చు నెట్లన్న విపులజలధి
లవణసంసర్గ నుప్పజలంబు లయ్యె, మ. 20

కుటిలనృప సేవఁజేసిన కొలువు వెతలు, సమయమందైన హానిదా సంభ
వించు, చంక్రిపై గవ్వ నన్నంపు చలువపగిది, మ. 21

అవనిదీనుఁడు భావజ్ఞుఁడైన నృపతి, నాశ్రయించిన వాంఛితమంతగల్గు
వహ్నినంటిన లోహంబు పగిదివిూను, మ. 22

ప్రజ్ఞగలవాఁడు తనయిల్లు బాయకున్న, వాసికెక్కఁడు నిజశాఖవదలకు
న్న, పుష్పగుచ్ఛంబు యోగ్యత బొరయునట్లు, మ. 23

సత్యవచనఁ గలదభిరుచి సర్వజనుల, కవని పెల్లాటకత్తె వాక్యములగర
గు, ... మాటల మరగునటవె, మ. 24

విమతుఁ డొక చిన్నవాఁడని వేచఁదగదు, మొసలికే త్రుంపవలె సర్పము
ను వధించి, దానిపిల్లలపై దయఁదల్పఁ దగునె? మ. 25

బుద్ధిహీనున కెటువంటి బాధసేయు, మనసుకుదరదు జనియూదుమూని
యున్న, నేలపైఁగోడకచ్చులు నిల్చునటవె, మ. 26

దక్షుశీలైనగృహము నిర్ధనము మూన, హీనమైజెడదెట్లన్న నేర్పరింతు
గండిబడిన తటాకంబు కరణిపుడమి, మ. 27

మంత్రి కుటిలత్వమూనిన మాట వేర్వ, రుపకు హానిదొలంగదు రూ
ఢిగాను, శల్యసారథ్య మర్కజుఁ జంపలేదె, మ. 28

అధికునవడమున త్రుదప్రేఁ డహారికరింప, మానహీనుండుగాడు సన్మాని
గాని, కేతువంటిన కరణివిఖ్యాతి గనెనె, మ. 29

లంచగొండికి రాజ్యపాలన మొసంగ, నేలికకుపైకమిచ్చునె సీలకంఠ, క
డఁగిత్రోడేలు మేకలఁగాచినట్లుల, మ. 30

అపరిమోజకునకును త్రిమూర్ధికార, మశ్వనేనియు మిగులఁ బరిహాస్య
తిగనడు ధర నపుంసకునకు రంభదొరకనేమి, మ. 31

మునులమంచని కనులరమోడ్చినపుడె, మోసమబ్బదు జలచరములకు
కొంగ, మొకవము దావంచుకొని కనులుమ్ర యదటవె, మ. 32

ధూర్తమనుజుండు తనతావుఁ దొలఁగినపుడె, దూరమైపోవుపదుగురిలో
ర యమున, నెలవువదలి నదంతిమసింద్యమవదె, మ. 33

పరసతులకాసఁజెందు భూపతికైన, మోసమొనఁగూడు గౌతమ ముని
వరేణ్య, తిరుశిగ్గికొన్న నజరికిదప్పెనటవె, మ. 34

తానసమర్థుండుగాక విద్యలను ధిక్క, రించు మందుడదెట్లన్న వృద్ధరా
లు, మంచి కంచుకములను నిందించుకరణి, మ. 35

మూర్ఖమనుజుని మతిదుష్టబుద్ధులకును, సరగునను సాగిపోవ యుస్కాంత
మునకు, లగ్నమగుపట్టి లోహశలాకకరణి, మ. 36

పూర్ణభాగ్యంబుఁగలిగినపురుషుఁడవని, మిట్టిపడకుండు శిరమునఁబెట్టికొ
న్న, నిండుకలశంబు దొడుకునే నీరములను, మ. 37

తనసెలవుదప్పిన నంతనె తథ్యముగను, మిత్రులే శత్రులగుదురు మిహి
రరుచుల, వనజములుడిగ్గియును బాసివాఁడకున్నె, మ. 38

అవనిలోనెంత మంచివాఁడైన కొంద, ఱికిని శత్రుఁడుగాకున్నె రేవి
భుండు, కోకనీరజముల నొంపఁగోరడొక్కొ, మ. 39

చాలదినములు నెటువంటిజాణకైన, రాకయుండునె భువిధార్తరాష్ట్రు
లకును, పాండవేయులుముందు బల్ బాధవడరె, మ. 40

దొంగతనమొనరించిన దొరలకైన, భంగమొనగూడు నెట్లన్న పంక్తి
గళుఁడు, సీతనెత్తుకపోయి దాఁజెడమెయుండు, మ. 41

శాస్త్రకుఁడు వృద్ధజెందును ధర్మవర్త, నుండు నాశంబునొందుగా పుండ
రీక, ముంకి శోరము లెసాక్షి మ ఖ్యముగను, మ. 42

తనవలనఁ గాని కార్యంబు తానొనర్పఁ, బోవఁదగ దెన్నటికి మూలమున కెస
    దించు, సప్పవెడలించి కోతియేచందమయ్యె, మ. 43

కదనసంసర్గ మొందినఘనుఁడు దండ, నార్హుఁడగు లోహఖండమందగ్ని
    జేరి, చెదరి చెదరుచు సమ్మెటపెట్లవడదె, మ. 44

సాధువులఁ జూచి వదులుహాస్యంబు సేయు, చుందురుదుష్టవీధిఁ జదువ వేదం
    డరాజ, మునుఁగనుంగొని కుక్కలు మొఱుఁగు కరణి, మ. 45

ఎట్టిఘనుఁడయిన ధనబలమెడలిబలము, నెఱిఁగి బోరంగవలెనని నరుని
    సుతుఁడు, కురుబలము నొంటిగాఁ జొచ్చి కొట్టుఁబోడె, మ. 46

ఆపదలఁగల్గు వైరాగ్యమప్పుడె విడుతు, రిలమి పిల్లనుఁగను వేళ జాబ
    నేత్రి, పలుకు పలుకు మరునాఁడు గలవె చెప్పుమ, మ. 47

బాల్యశిశువు మనుజుండు ప్రౌఢిఁ గాంచు, తథ్యమెట్లన్న పాలకిదండె దో
    మ్మ, రీఁదుఁ గదలి గురుత్వంబుఁ జూడ సాక్షి, మ. 48

కుంటెనలు లేక సఖులు చేకొనరు విటుల, నెట్లటన్నను వెలిగారమింత
    లేక, కలియునే ? పసిఁడితునుకలకుఁ జోడు, మ. 49

కొలువునమ్మిక వృత్తులఁ గోలుపెట్టి, దూరదర్శిత్వమొల్లడు దుర్జనుం
    డు, జలదమును నమ్మి చే నీరుజల్లినటుల, మ. 50

నీచునకుఁ జేయు నుపకృతి నీచమగును, గానిమేల్గాదు భువి పన్నగములకెం
    త, పాలుఁబోసిన విషమయి బలయువటవె మ. 51

వచనములతేనె హృదయము వట్టివిషము, వనితలకు నెట్లటన్న పై వన్నె
    గలుగు, గండుమీరిన పెనుముష్టి పండు సాక్షి, మ. 52

నరసుని రసజ్ఞతావృత్తి సరసుఁడెఱుఁగు, గాని మొఱకుఁడెఱుంగడు గా
    నసేయ, గొడ్డురాలికిఁ దెలియునె బిడ్డకట్లు, మ. 53

కీర్తియుంగల్గ హతయోగశాలియైన, మోక్షమబ్బునె గబ్బిలములకు జ
    దల, వేల్పులగా నేమి గలుగును ఫాలనేత్రి, మ. 54

మానపుత్రుఁడు పుడమి సంతోషించుఖులు, పురుషసింహాలు నెట్లన్న బో
యపలలుఁ, బెట్టిపడఁగొట్టడే యుటవిత్యాగములు, మ. 55
లోగపుంజెలి మాటలుఁ బొంతుపడడె, హెచ్చాధీశుఁ డదెట్లన్న నిందఁ్రజా
లుఁ, డెంకసభనై నన్నైపై వెలాహింపఁజేయు, మ. 56
అవనిలోపల జనుఁడు ముఖ్యానికారి, తోటిపగఁగొన వలవదు పోటరి
యగు, మదకరీంద్రంబు విశిబద్ధమాన్పనశమె, మ. 57
అవనిమనోగ్య సమాను సౌఖ్యంబు నిర్గ, మావసరదుఃఖ మెవ్వారికైన
విడద, దెట్టులనశ్వాసనురత మహీనసాక్షి, మ. 58
ధనికుఁడుదరిద్రుఁడయి పురార్థములు బలుక, నపహాసింతురు ముదివెల
యాలువయసు, తులుతులాడిసభవి నవ్వకొన రెజనులు, మ. 59
స్వామికార్యార్థియైనట్టి సాధుమతికి, నచదయముఁగల్గద సహాయుఁ డని
ల సుతుఁడు, లంక మర్దించి రాడెనిశ్శంకతోడ, మ 60
ధైర్యసాహసములుగల ధన్యమతికి. దైవసాహాయ్యమైయుండు ధార్త
రాష్ట్రి, బలముగెల్చి నరుం డొంటి పసులదేడె, మ. 61
ఎంతనేర్చినశూద్రుఁ డావంతమైన, భూసురుఁడుకాడు పన్నిరుబోసి పెం
ప, నుల్లి మల్లికయాశెటె తెల్లముగను, మ. 62
శరణనిన బోవలేవి పినాకిదైవ, ములభజించిన ఫలమేమి వనములోన
రోదనముఁ జేసినట్టుల వేదవేద్య, మ. 63
దైవమున కాశ్రితావన ధర్మయశము, దెచ్చునీరధి మొసలిని దెంచి
కరినిఁ, బోచి దామోదరుఁడు జగత్పూజ్యుఁడయ్యె మ. 64
సర్వజనకంటకంబున శౌర్యశాలి, యైన నాశంబునొందు నహీనదోర్బ
లుండు రావణుఁ డేమయ్యె ఖండనమున, మ. 65
మనుజపతిసభలోన దుర్మంత్రి జేరె, నేని రాజ్యంబుఁజెడు సవిబూని పె
ద్ద, పక్షివాలినగృహ మెట్లు పాడుగాదు, మ. 66

బలిమిగలవాఁడ ననిగర్వపడుట గూడ, దుర్విలో నెల్లటన్న నొక్కొ
క్కవేళ, చీమలకుఁ జిక్కదే ఫణి చిత్రముగను, మ. 67.

దండిపాముమ్రింగఁ బెట్టిన కుంభరాలు, ముండయగుఁగాక మదనాలు మ
దితగాదు, కాకి కాకియెగాక బల్కుకోకిలౌనె, మ. 68

సత్యవంతులు గల్గర సాధువులకు, హీనగుణులె జనించెద రెట్లటన్న
మందరగబ్బున బుట్టదె మొందరికిచ్చ, మ. 69

మూర్ఖజన చిత్తమెంత సద్బోధసేయు, విమలమెటుల తా నదెట్లన్న వే
పచెట్టు, తేనె పడవిచ్చినంతనె తియ్యనగునె, మ. 70

దైవకృప భూమినెవరిపై దప్పెనేని, యపుడె హీనుఁడై పోవు నైదుమ
గల, మోమురక్కసి కపులచే మోసపోడె, మ. 71

హద్దుమీరఁజరించినయతివ భువిని, భంగపడకుండఁబోదు శూర్పణఖ
ముంను, ముక్కుకోఁతలఁ బడిచిక్కి మిక్కిలియును, మ. 72

దాత బిలుపింపవలవదు తమకుదామె, యాచకులు వచ్చి యాచింతుర
వనిలోన, కుంధముల కేగు తేఁటుల చందముగను, మ. 73

మంజుభాషణములుబల్కు మనుజవరుఁడు, ధరగురుత్వంబుగాంచు పంజ
రములోన, చిలుక మధురోక్తులను గాదె చెలువుగనియె, మ. 74

కఠినములు బల్కువానిపై కనరుబుట్టు, జనములకు నదెట్లన్న శ్రవ
ణములకు, గాని రొదజేసి ఖరమేమి ఘనతఁగాంచె, మ. 75

ఎంతదూర నాశ్రయించిన నేమి తనదు, ప్రాప్తిసూత్రంబు కాలేదు నంశ
యముగాంచు, నజుని మోపరిహాంస కేమయ్యె భుక్తి మ. 76

దాతధర్మంబుసేయ నాతంకపడుపఁ, గూడదితరుల కెందు శుక్రుండుబ
లికి, నడ్డపడి వామనునిచేత గ్రుడ్డియయ్యె, మ. 77

పడుల కాత్మధనంబిచ్చి పందుకొన్న, లంజ మగనాలిజన్మ మేలాగటన్న
జెను మాధుపరిత విప్రుని జిహ్వపగిలె, మ. 78

వండినభక్ష్యమైన వెన్నటి రుచితండు లేక, యుండదెట్లన్న చేతికి నండబాయ, కుండునట నంటదములు బల్లిండుమీఁద, మ. 79

ధరగులాపుట్టిపోయిన దాల్చి విల్వ, బాదుషాగాఁడదెట్లన్న సరగ కుక్కకెంతమై దోలుకట్టిన దంతియగునె, మ. 80

పట్టిభ్రమల మరంగిన వారు జగతి, చెడకయుండరు దీపంబుఁ బెడఁగుఁ గాంచి, ఫలమనుచుఁ గోరు పెండబుత్తల విధమున, మ. 81

ఇహపరంబులు దానవ నిశ్చయించి, బ్రాహ్మ్యవృత్తుల కాతంక పరముఱు జనుఁ, డకట పరభుక్తికేగు మక్షికమనంగ, మ. 82

ఇహముసాధింప లేని వాఁడెట్ల పరము, సాధనము సేయు నప్రయోజకుఁడు ధరణి, నింటగెల్వక రచ్చదానెటులు గెలుచు, మ. 83

సైన్యపతి లేక సేనలు చక్కఁబడవు, భూమియెటులన్న కాపరిబోయ లేక మేకకదుపులు నిల్వ నేర్చునొకతోడ, మ. 84

అర్థమెఱుఁగని చదువు బల్ వ్యర్థమగును, గానివాసికి నెక్కుడు గణన సేయ, ఖరము మొయ్యదె చందనఖండములను, మ. 85

కలిమిలేమి దలంపక గర్భయాచ, కుండు దాతను పీడించ నిందదింతి, కడుపునొప్పి గణింపకఁ గదియు పగిది, మ. 86

వావివరసఁ దలంపక వారివారి, తొయ్యలులఁ గూడు మదమున దుర్విటుండు, పొగరుపట్టిన బలుదున్నపోతుకాడె, మ. 87

పతుని గుణవంతుఁడని నమ్మి చోరవానర్పఁ, గూడదంతఃపురంబున కోవిదుఁడకు, సురగురునిపత్ని సోములసొబగు వినమె, మ. 88

ఖలుఁడు దుర్మార్గవృత్తికిఁ గాలుద్రివ్వఁ, గాని వెనకకుఁదియ్యఁడు కడఁగి మాంస, భక్షకుఁడు ప్రాణిహింసకుఁబడునె భయము, మ. 89

అతిదరిద్రుఁడు విద్వాంసుఁడైననేమి, నుంఛవృత్తికి లోఁబడునొక్కవేళ పుండరీకంబు లాకటపంచుదినవె, మ. 90